మాగ్గురమంత్రులు తీసుకొచ్చినారూ, అంతటమంత్రులు రాజుచేరినారు
దండముమీకు మహారాజుగారూ, రావయ్యనీవు మంత్రిశేఖరుడ
ప్రాణసఖియగు మాతల్లి దేవమ్మా, పోయినతర్వాత యిన్నిదినములవరకు
యిట్లువుంటినే యెన్నాళ్ళువుండుంది, యెరిగినచిన్నది యెక్కడున్నగాని
మీరుగట్టిగవిచారించవలెనూ, మాగురికి బహుసంతోషమాయెనూ
నాయుభారము కదిలికిఅవేళా, దేశదేశము వెదకసాగిరయ్యా
కడపటి నయనాదిపట్న మొచ్చినారు, ధవళరాజును విచారించిరయ్యా
యేపూరయ్యా! బ్రాహ్మణులారమీరు, ఎందుండిమీరు యిందొచ్చినారు
మాదిభూచక్రపట్నమన్నదేమి, యీడకుమీరు యెందుకొచ్చినారు
విన్నారామహారాజుగారూ, మీయింటికి పప్పు అన్నానికి వస్తిమనిరి

యెందుకుపప్పుఅన్నమయ్యమీకు, యెవరికియేమని తానుఅడిగినాడు
మాపట్నముయేలు నవాభోజునకు, మునుపటివివాహం తప్పిపోయినాది

వ. గనుక మీయింట్లో చిన్నదున్నదని వర్తమానం తెలిసిమీయింటికి పప్పుఅన్నానికివచ్చినాము, మేము ఆరాజునుకొలిచే మంత్రులమని చెప్పగా దానిమాబిడ్డకునగలేమిపెట్టుతారు, పడవళ్ళు యేమిస్తారనగా ఐదుపట్టుచీరలు ఐదు పట్టురవికెలు, యేడువరహాల సొమ్ములు నాలుగు వందలు ఖర్చుయిస్తామని యనగానె బ్రాహ్మణుల పిలిపించి మేలు

వ. పేరుబలములు లగ్నముహూర్తం విచారించమనెను, భోజరాజునకు మాణిక్యాలదేవికి పేరుబలాలు యెనిమిదవరోజునకు బలమైన అగ్నిముహూర్తమున్నది చెప్పగావిని అదేకాయంచేసుకొని మేలు, మంత్రులుమరల తిరిగివచ్చినారు, పోయివచ్చిన సంగతులయితేను భోజరాజుతో విన్నవించిరయ్యా. మహాప్రభోయీపేరినచిన్నదిదొరికింది ఏడువరాలసొమ్ముకొప్పినాము, నాలుగువందల ఖర్చుకొప్పినాము నేటికిఏడోరోజులగ్నమున్నదిగా, అట్టురాజుకు చెప్పగానెవిని పెండ్లిభారము మీదేనన్నాడు, అప్పుడుమంత్రులు తిరిగివచ్చినారు తాలూకాపొడుగున జాబులు వ్రాసిరి తందాన రాజనందనాన.
పూరిపూరంమేళాలు వేయించిరి, కళావంతుల పిలిపించినారూ వాతికపుట్టిపయ్యమొదలినారు, అన్నప్రదానము చేసినుహోరాజా పెండ్లికొడుకును చేసిరి రాజును అప్పుడువాలకి వచ్చినారూ పన్నెండువందల బలముగలదయ్యా, పల్లకీలో తీసుకన్యకా యేనుగులు కూతుళ్ళకునా రాజా గుర్రపువారిలు నారింజిరాజు సకలమయినసంభ్రాలతో మహారాజా, సయుసవాదపట్న మెప్పనా పూరిముందరా సవారిపెరిగినారూ, ధవళివాద్యము రాజవిన్నపమయ్యా వాసికమప్పుడు దావామిల్లకైన కావిళ్ళుమరుగ పంపించినారు దావామాతాముపుచ్చుకొన్నకేము, పెండ్లికొడుకునూ విడుదులు మాపిరి విడుదలలోనే ప్రవేశించినారు అప్పుడు బ్రాహ్మణులు చెప్పుచున్నకేమి తంద్రిభాషికముబిడ్డలుచూడరామిప్రాబ్రాహ్మణులయినగులాగుచెప్పగాను ఆమాటలురాజావిన్నదయ్యా, బిడ్డలనయిన విడిదింలోనెవుంచి వాదులనక్కడ కావలుంచిరయ్యా, లగ్నానికిపెళ్ళైను మహారాజా యెదురుకోలు సంభ్రమమున చేసిరి తందాన రాజనందనాన.

—:భోజరాజు రెండవవివాహము చేసుకొనుట.:—

పరిమళగంధము లద్దుకున్నరయ్యా, తలంబ్రాలవో పందిటకొచ్చిరి
బ్రాహ్మణులంతా చదువుతున్నరేమి, భట్రాజులు పాడుతున్నారేమి
భోజరాజువో దోసిటతలంబ్రాలేమి మాణిక్యాదేవి శిరస్సున వుంచిరి
తలంబ్రాలుగా పోసిరి ఆవేళా, పెండ్లిమీద కూర్చుండబెట్టిరి
కానుకకన్నాలు చిడిపించిరప్పుడు, అప్పుడురాజు యేమన్నాడయ్యా
బిడ్డలందరు వేడుకలయితేనా, చూడనేలేదు యేమిసేతునయ్యా
ఆమాటను యెవరువిన్నారూ, పెండ్లికుమార్తె తల్లివిన్నదయ్యా
ప్రొద్దుని తాను పిల్లలంటడమ్మా, బిడ్డలబిడ్డలకు కలువరి స్తదేమి
నాబిడ్డను యెందుకిస్తనమ్మా, నాకూతురికెక్కడినుంచువచ్చేనమా
ఈమనువుము చెడనంపగానూ, అంభోయని అడలసాగెనమ్మా
అయితేయేమి కాపిత్వమనెనా, ఇంతమాత్రము తెలవకపోతానా
ఆబిడ్డ పేరు మందులమాదేవి, మందుచేత మరువకపోతానా
ఆవేళలగ్నమాయెనయ్యా, మన్నాదుప్రోహిత దాదులందరును
మాణిక్యదేవితో చెప్పుతున్నారేమి, నీమాపటిబిడ్డలు విడిదిలోనున్నారు
చూతామంటే చూతామంటారు, తెందాన రాజనందనాన.
తానునిండుముసుగులు పెట్టుకున్నదేమి, చిన్నబాలలావద్దకివచ్చేనూ
దాదులతోటి నిలువబడ్డదేమి, బాలలైనమరి మాటలాడుతారు
మగదచ్చి బారాలాడుతున్నరయ్యా, ఐదుగురిని చూచిరి బాలలు
అప్పుడు యెడమచేతినే కంకణమున్నది, తెందానాంరాజనందనాన.

వ. చిన్నబాలలు ఒకరికొకరు చూచుకొని అప్పు ఈరాత్రి
పట్నములో లెన్నివివాహములైనవని కొల్లలనుగుట అదృష్టంతక్కువైన
మనబాలు మనవా యింకెవ్వరికీ కాలేదు,
యీమెగనుక తనతల్లికాబోలు, యెడమచేతను కంకణమున్నది
దిగ్గుదిగ్గున లేచిరి బాలలుగా, కూర్చోవమ్మా సిన్నతల్లిగారూ
యిటనగాని మాణిక్యాలదేవి, కూర్చొనితల్లి బిడ్డలనుచూచి
మీకుపాపలెవరుతీర్చేరేనాతల్లి, మీయెదుగురికి యేమిపేరులమ్మా
మాపేరుగనుకనే చెప్పెదమమ్మయ్యా, సూర్యనాగమ్మ చంద్రనాగమ్మ
ఉత్తరకన్యక దక్షిణకన్యక, పగడసంగమ్మ మునికన్యకమ్మా
కడగొట్టుమా బాలనాగమ్మ. యిట్లనగాను మాణిక్యాలదేవి

మీకు కాటుక చుక్కలు యెవరు దిద్దినారూ, కుంకుమ రేకలు యెవరు దిద్దినా
మీకు కొప్పులు యెవరు పెట్టిరమ్మా, అయ్యోయపిన్న మాణిక్యాలదేవి [రు
మాకు గనుక మరి తల్లి వున్నదా, వుడ తానే తల్లి విపోగొట్టినాము
మా తండ్రి మాకు కొప్పుపెట్టినాడు, మా తండ్రి మాకు తిలకము దిద్దేనూ
మా తండ్రి మాకు కోకలు గట్టేను, అంభోయని అడలసాగినారు
తల్లి వి తలంచుక దుఃఖపడలేరమ్మా, మాకు యెవరు దిక్కేనా తల్లి
కొలకలాది కన్నీరుంచినారు, మాణిక్యదేవి దిగ్గున లేచింది
బాలల నప్పుడు వోదార్చినాది తన పైటచెంగులో కన్నీళ్లు తుడిచినాది
దాదులచేత వుదకము తెప్పించి, బాలలందరికి నీళ్ళుపోయించి
పాపటతాను దీర్చెనమ్మయ్యా, యేడుగురికి కొప్పులు బెట్టేను
కస్తూరితిలకం దిద్దేను బిడ్డలకు, చెక్కిళ్ళకు గంధముపూసేనూ
యేడుగూరికి చీరలు కట్టేను, గుత్తంపు రవికెలు తొడిగించేనమ్మ
యేడువరుస నగలు ధరించేను, నీటి పుష్పము చేతికిచ్చినాదీ
అద్దములో పల నీడ చూచినారూ, యిప్పుడు వున్నావలెను పిన్నమాకు
ఆడవారికి అమరికే వుంటుంది, మొగవారికి యేమి తెలుసునమ్మ
మాణిక్యదేవి తిరిగవచ్చినాది, అయిదేండ్లజూన కంకణములు తేను
కంకణంబులు విప్పిరి రాజునకు, పిల్లనకోసన ముహూర్తము చేసిరి
మూడునిద్రలు చేసెనట రాజు, అక్కడనుంచి లేచెనమ్మలారా
మాణిక్యదేవిని తీసుకపోయిరేమి, పిడిసిలోకమున వచ్చెను రాజు
తెల్లవారుజామున మహారాజు, పన్నెండువన్నెల బలములోను రాజు
భూచక్రపట్నము చేరవచ్చినాడు, పట్నము వెంబడి కోసుండన్నదయ్యా
జోడాలవారు ఖబురుతెచ్చినారూ, రాజుగారిది పెద్దయేనుగేమి
పెద్దయేనుగ నకటిచచ్చినా యిన్నికబురులు రాజుపిలిపించె
రావయ్యా మంత్రిశేఖరుండ, మంత్రులుగాదా మనువు వచ్చినారు
యేమి వచ్చినమంత్రులకే కాదా, యిదయేమి కారణమన్నాడు మహారాజు
అక్కడ మంత్రులు మర్మం పెట్టినారు, దాని కాలపక్వమూ మొను మహారాజు
అది యెప్పుడు మనకు చెప్పేది కాదా, అనుమానము మరియుంచవద్దు
ఆడకు రాజు వూరుకున్నాడయ్యా, పట్నములోకి వచ్చినయూ వేళా
నాలుగువీధులు ప్రవేశించిరి, సింహద్వారము దాటి వచ్చేను
డేరిబంది కివచ్చెను పల్లకి, మొగమూలము పెరపెరమన్నాది

యిదియేమోయిమంత్రిశేఖరూడ, అక్కడమంత్రులు మర్మంపెట్టినారు
మహాప్రభోతుమ్మెదలైనచాలతోలిచీనావి,పట్టులేకమరిపటపటమన్నాది
ఆడకురాజు పూదుకున్నదేమి, దొడ్డోపల్లకి తగ్గనుఆరాజు
పదిమందిపేరాంట్రాండ్రుగూడి, పెండ్లికూతుర్ని పట్టుకున్నరేమీ
పడకటింటికి తీసుకవస్తారు, కుడికాలయిన పెట్టమన్నరమ్మా
కుడికాలుమరి పెట్టెమాణిక్యమమ్మ, దొంతులన్నియు దొర్లసాగె
ఇదియేమోయి మంత్రిశేఖరూడ, పందకొక్కులు క్రిందతివ్వినాది
పట్టులేకమరీ పెటపెటమన్నాది, ఆడకురాజు పూరకున్నడయ్యా
నాలుగుఘడియల రాత్రియాయెను, పాలకుండగా ఫక్కునపగిలింది
ఏమికారణముండ్రాదుమహారాజా, అదిపిల్లిమెక్కయు బోర్లతోచినాది
ఆడకురాజుసమాధాయించుకొని, తెల్లగాప్రొద్దు తెల్లవారువరకు
దొడ్డిఆవులుపడిచచ్చెనేమి, యిదియేమోయి మంత్రిశేఖరూడ
ఆడకుమంత్రులుచెప్పలేకపోయిరి, మాణిక్యదేవిపైమనసువిరిగెరాజుకు
నిన్నటిరోజునుయింతమాయెనయ్యా, యీవేళరోజున బిడ్డలుచస్తారు
రేపటిరోజున నేనుసెచ్చేతాను, దీనికర్మము కాగావుంటుంది
దీనిభాగ్యము యింతేచాలునయ్యా, యేడుగూరి బిడ్డలతీసుకొని
తూరుపుమేడకు ప్రవేశించెరాజు, తనదగ్గరానౌకర్లుంచి
మాణిక్యపుదేవిదగ్గర నగలేవి, బాదోబస్తుగా తెప్పించెనురాజూ
దానికినిలకు గ్రాసమూలేదేలు, యిందాన రాజనందనాన.
మంగళసూత్రము యేమైపున్నదయ్యా, కట్టుబట్టతో విడిచిపెట్టినారు
మాణిక్యదేవితెన మేడయందుమా, గోడఫ్రుగాదులు కట్టించెనురాజు
మాణిక్యదేవి మేడమీదనేగానూ, అక్కడవారికి వాలతేనేమయ్యా

వ. మాణిక్యదేవిమీద రాజు విరోధముగా నుండగా.

అదిలేచితెన మేడమీదకొస్తే, దానిఅంబున వేయించెరాజు
ఇట్లుకొన్నదినములు గడచిపోయెనమ్మా, దానికియేమి గ్రాసములేదయ్యా
మంత్రులురాజుకు చెప్పుతున్నరయ్యా, మాణిక్యదేవినిఅష్టపాస్తిగాను
నీవుగనుకనే పెంచియుండినావు, అనుభవించేరాజు లేదయ్యా
అన్నానికికష్టపడతావుంటే, గ్రాసానికి యేమిచెప్పినారు
ఆమాటలన్న మహారాజువిని, నాచేతిమీదుగా యివ్వనంపడేమి
మొదియింటల్లో చెప్పమనండోయి, అక్కడనెతానేమిచెప్పెరాజు

మూడుసోలల మొక్కజొన్నలయిన, భత్యంరోజుకు యివ్వమన్నడయ్యా
మోదియింటికి చీటివ్రాసినారు, తనబిడ్డలబాగా బెంచుతున్నడయ్యా
యింతలోనె మహారాజుగనుకాను, ఢిల్లీనుంచి స్వార్లువచ్చీరి
ఢిల్లిజమాబంద కెళ్ళుతాకురాజూ, లేవయ్యావో నవాభోజరాజా
కట్టినవదురులు విప్పుకున్నదేమీ, ఆరాతురయింటికిబోవమంటారు
భోంచేసి వెళ్ళుకమంటాకురాజు, తందాన రాజనందనాన.

వ. అట్లయెంతమాత్రమక్కర లేదు, కట్టిన నగురువిప్పకంలేదు దారిలోరాజు భోంచేయవచ్చు, యట్లనగానే మంత్రులను జూచి

వ. ఓయిమంత్రిశేఖరుడా! నేను ఢిల్లి జమాబందికివెళ్ళుతాను. బిడ్డలయెవరికి వొప్పగించిపోదునూ, నాకేమియు తోచకయున్నది.

వ. ఓమంత్రి! మనచిన్నబాలలను నావెంబడిగా ఢిల్లీపట్నానికి తీసుకపోతాను మీరందరును నావికిడలోనే యుండుడని నియమించగా అమాటలువీని బిడ్డలున్న మేడకువచ్చి మాణిక్యదేవిచిన్నవాండ్లను కను సయిగచేసి పిలచె మేలు మేలు.

అంతలోనె యాచిన్నబాలలయిన, పరుగునవచ్చీరి పిన్నమ్మవద్దకు

వ. ఓసూర్యనాగమ్మా! ఓచంద్రనాగమ్మా ఓబాలనాగమ్మా మీబాబు ఢిల్లిపట్నముబోతాడు మిమ్ములపిలుచుకపోవలయునని యున్నాడు గనుక నావెంబడిరమ్మని చెప్పితే, అయ్యాబాబు యీవరకుసీతో కూడా మాతల్లివచ్చి నిండాదినములుకాలేదు గనుక మేమురాము, యింటివద్ద నుండెదము నీవు ఢిల్లిజమాబందికివెళ్ళితమ్మని చెప్పండి మీరెవరిదగ్గర నుంటారని అడిగితే మాపిన్నమ్మదగ్గరనుంటామని చెప్పండి మీపిన్నమిమ్ము లబాగాచూచునాయని యడిగితే మాయమ్మకన్నను బాగాపోషించునని చెప్పండియని చెప్పిపంపగా,

మంచిదబాగన్నావమ్మయని, ఆబాలలయిన మరిదిగ్గి వచ్చినారు
తండ్రికొలువునవచ్చి చేరినారు, రాగానె బిడ్డలతాను జూచెనయ్యా

వ. ఓకొమరా సూర్యనాగమ్మా, ఓకొమరా చంద్రనాగమ్మా ఓకొమరా బాలనాగమ్మాయని పిలచి,

అమ్మారండే చిన్నబిడ్డలార, తందాన రాజనందనాన.

వ. నేను ఢిల్లిపట్నానికి పోవలేను ఓసూర్యనాగమ్మా మీరు కూడారావలెనని చెప్పగావిని మేమెందుకురావలెనుతండ్రీయనిచెప్పగా

నేను ఆజమాబందికి వెళ్ళుతాను మీరుఅక్కడ నావిడిదిలోయుందురని చె
ప్పగా అయ్యోబాబూ మాతల్లివచ్చి నిండాదినములుకాలేదు గనుక
మేముయిక్కడనేవుండెదము నీవుబోయిరావయ్యా యనిచెప్పగాఅయితే
మీరు యెక్కడనుండెదరని యడుగగా, తండ్రీమేము మాపిన్నిదగ్గర
నుండెదము. అమ్మామిమ్ములమీపిన్ని బాగాచూస్తుందా యనియడుగ
మాతల్లికన్న బాగాచూస్తున్నదని చెప్పిరి,

వ. అయితే మీకెప్పుడుమనసుకుదిరెనో నాకప్పుడేమనసుకుదిరె
ను. ఐనను వప్పగించిబోతానని మాణిక్యదేవి మేడకువచ్చి మేలు

వ. ఎవరో యింట్లోమాణిక్యమనిబిలువగా, యేమనినడిగెనంతనేను
ఢిల్లికివెళ్ళుతున్నాను ఈచిన్నవాళ్ళు నీదగ్గరనుండవలెనని భ్రాంతిపడ్డాను
గనుక ఈచిన్నవాళ్ళను యెటులపెంచుతావో అనుకొనుచుండగా భూల
క్ష్మివినగా నేటివెఱ్ఱిరాజాచిన్నవాళ్ళకేమితక్కువ ఏమికొదువలేదుగనుక
ఖర్చుకిచ్చిపొండనగా పదివందలరూపాయలు ఖర్చుకిచ్చెను యివ్వగానే
ఢిల్లిపట్నము జమాబందికయి, నీవుబోవయ్యానా ప్రాణనాధా
అన్లనగానే పల్లకిలోరాజు, కొలువుతీరెమున నవాభోజరాజూ
ఆపల్లకిచుట్టు గిడ్డలంజరూను, చుట్టుకొన్నాను తండ్రిదినగడుకాను
నాయనకోమమ్ముగన్నతండ్రి, నీవు ఢిల్లిపట్నమెళ్ళి యేమితెస్తావు
నేనేమితెచ్చేది సూర్యనాగమ్మ ఢిల్లికోకలు తేవయ్యాబాబూ
నీవికలుతెమ్ము నవాభోజరాజా, ఢిల్లిబొమ్మలు తేవయ్యాబాబూ
పటికిబొమ్మలుము తెప్పించుమరాజా, పంచపారవోక కూతురడిగినాది

వ. ఢిల్లిలో మంచిమంచి బొమ్మలున్నవట తండ్రీ,
బొమ్మలయినమరి తెచ్చిపెట్టవయ్యా, మంచిదంటనే వెళ్లెను మహారాజు
గుర్రాలమీద ప్రాకాలయి తేను, గుబులుగుబులని వేయుచున్నరయ్యా
యేనుగలయిన ముందునడువగను, ఢిల్లిపట్నము చేరవచ్చినారు
యిల్లువెళ్ళగా నొకదినమందునను, అమావాస్యయా దినమొచ్చినాది

వ. రాజు ప్రాను కళ్ళినమరునినము అమావాస్యవచ్చిందిఆరోజున
ఆయమ్మ చిన్నవాలలచూచి అమ్మారండి బిడ్డలారా యీవేళనిండు పు
న్నమిగనున్నది గనుక నేటికిమీరు వక్క ప్రొద్దువుండండిఅనగామేమెం
దుకుపిన్ని వక్క ప్రొద్దువుండేదనగా అమ్మామీరు ప్రొద్దాక వక్క ప్రొ
ద్దుండి ప్రొద్దుగుంకినతరువాతి అపున్నమచంద్రుని చూచి భోంచేసితే

వున్నమచంద్రునివంటిపెనిమిటిగా, మీకువస్తాడే మాతల్లులారా
యిల్లనిబిడ్డలకందరికయితేను, చెప్పగానవిని సంతోషపడ్డారు
ఆబిడ్డలయిన రెండుజాములుగను కాను వక్క ప్రొద్దువారువున్నారయ్యా
మొదటితూరిగాపినతల్లినిజూచి యికమతాళలేము మమ్మ్మగన్నమ్మ
మాకు ఆకలిఅవుతుందఅన్నముపెట్టవేమాకు, పెండ్లిండ్లులేకపోతెమానె
వుండరెవుండరెయుండలారా, ప్రొద్దునేను వండివార్చినానా
అని, కటికికటికియని మొట్టిపట్టులారా, అంభోయని అనసాగినారు
తండ్రివెంబడి పోకపోతిమమ్మ, మనకుయెన్నిశ్రమలు వచ్చేనేను
మనతండ్రియెన్నకుకొట్టకుయే మనలాతల్లియెన్నకుకొట్టదాయె మనలా
దీనిచేతనే దెబ్బలుపడితిమి అంతలో మాణిక్యం యేమిచేసినాదే
ఏడుగూరికియేడుబిందెలయిన ఆబిందెలకన్ని చిల్లులుపొడిచి
ఏడుగూరికి యేడుబిందెలిచ్చి, అమ్మరండే చిన్నబిడ్డలారా
ఉపవాసముండి ప్రాణముండరాదు, కొంచుకడవనీళ్ళు తెచ్చెను
దాహముయినమాకు యియ్యవేమా యిన్ని మళ్ళీవచ్చియున్నానమ్మా
బిందెలుపట్టుక బయలుదేరినారు తల్లిపిలిచెలంచుక దుఃఖపడతారేమి
నీళ్ళుయెన్నడు తేలేదేఅప్పా తేవడిమెల్లాగో
నేటికిమనకు ఇంతకష్టమొచ్చె అంబోయని అనలుచుందురేమి
మాతికాడికివచ్చిరి పిల్లలుగా, అయ్యోతల్లి లక్ష్మీదేవి
మమ్మ్మలయెందుకు కంటివోతల్లి మాకుయెన్ని శ్రమలువచ్చెనమ్మ
నీళ్ళుమేమెట్లుతోడుదుమమ్మయ్యా, యెన్నడుమేము తోడుగలేదుగమమ్మా
ఆకలిచేత నిలువలేమితల్లి, అంబోయని అనసాగినారు
అప్పుడుకినతల్లిగానాయమ్మా యెనమ్మా, అంటిపండ్లపోవృక్షాలకావించె
అక్కడనే మామిడిపండ్లవృక్షాలుకాపించె అన్నిఓమూలక్కడవుండగాను
ఎడుగూరును యెక్కసాగినారు చెట్టుయెక్కి పండ్లుతిన్నారు [జూచి
నూతిలోనికియూ నీళ్ళుతాగినారు, కొంతఆకలి సముదాయించెను
బిందెలుయెత్తుక నీళ్ళకొచ్చినారు, బిందెలునిండా నీళ్ళుతోడుకొనిరి
బిందెలోగంటుకు నీళ్ళులేవాయె, చిల్లులుద్వారా నీళ్ళుకారిపోయె
ఒంటిలోబట్టలు బాగాతిగతడిపేను పిన్నియేమి మాణిక్యాలుదేవి
బిందెలకన్ని చిల్లులుయేమే, వుండరెవుండరె కుఃఖముండలారా
నూతికిపోసికొట్టుకొచ్చినారా, మారెడుతుంటూ కర్రతీసుకొనెను

ఆపాపిష్టియు బిడ్డాలనయితేను పడంగలేవంగ బాదెనమ్మలారా
విలవిలవిలవిల లిన్నుకున్నరేమి అయ్యోపిన్ని మాణిక్యాలదేవి
నిన్నును మేమేమి చేసినామమ్మ నేరకను మమ్మగొట్టుతావు
అంబోయని అడలసాగినారు యేడ్చి అలసటపడ్డారు
ఏమనుగూరును దాహముగొన్నారు నీవు అన్నముపెట్టకపోతెపోయెనమ్మ
మాకుదాహమున్న యివ్వవేపిన్ని దాహంయిస్తా కూర్చోమన్నాది
మాణిక్యదేవి తిరిగిపోయినాది బిడ్డలందరికి దాహానికపుడు
బొంతజెముడుపాలు తెచ్చినాది జిల్లేడుపాలు దెచ్చెనమ్మలారా
కూలకర్మిగా కుల్రదోహిభామ పావుసేరు వసనాభి దెచ్చినాది
ఎల్లమందుబిళ్ళలు తెప్పించి పాలలోనె కలిపెనమ్మలారా
ఏమనిపిన్నలు తమాయుచేసెను రావేరావే సూర్యనాగమ్మ
రావేరావే చంద్రనాగమ్మ దాహంయిస్తు రమ్మన్నదేమీ
ఏమనుగూరను ఎనుగొచ్చినారు అమ్మాగంటే చిన్నబిడ్డలారా
అన్నముగట్టిగ అవుతువున్నది యీపాలుగనుకనే దాహంతాగండి
నేమివెనుగసి బిడ్డాలునాదాహముకు గుటుకుగుటుకుమని తాగిరమ్మలారా
తాగిన కొద్ది క్షణములోపలను కొమ్ముల్లోనేమో బయన్నులేచెనేమి
హ్వాలునెనకు తియ్యనాగినాది నేమేమాణిక్యాలదేవి
మా జేవామంతా త్రిప్పుచున్నదే మెవ్వండరెవ్వండరె రండముండలారా
మీకు నాకేసిపాలు విషమైపోయినా మీతల్లికిక్కినేను విషమైపోయిన
మీకూసీను విషమైపోయినా నానా చెయ్యి మీకు విషమైపోయిందా [టు
మెడనుకాలిలో ఏడకన్నెనమ్మ పడమటింట్లో త్రోసినాదియేమి
తెలువులకు తాము లేసేను తల్లి లేని యీ బిడ్డా లెల్లనేమి
తల్లడించిరి బిడ్డాలునాయనా యీరామైన రాకపోయెనమ్మలారా
బిడ్డాలకు ప్రాణాలు పోయేసని వచ్చె కన్నతల్లిని తలచుచున్నరేమి
కన్నతల్లిగా వృశిమా యెనమ్మ యీకోటిని విషమును నాతల్లి
అమృతసారముచేసెనమ్మలారా కొంతసేపటికి తెలువుతీసెనమ్మ
ప్రాను ప్రానుగూకినాది అంతలో బిడ్డాలు కండ్లు తెరచిచూచి
పిన్ని మేము ప్రానుగూకినామా యనగానే యప్పుడిమాణిక్యాలదేవి
ఈముండలకెక్కడి గట్టిఆయువమ్మ ఇక్కడినావకపోయినారి
పిన్నిపున్నమచంద్రుడుపొడిచినాదో ఇప్పుడే చంద్రుండు పొడిచినాడు

కానీపుగపండుకొండిమీరు, మిమ్ములచంద్రుడు పొడవగానె లేపుతాను
పడమటింట్లోమరల పండుకున్నరోయి, అయిదుతట్టల బొగ్గులు తెప్పించి
వట్టింటనేపోగుపోసెనమ్మ, నిప్పులువేసి రగలవూదెనమ్మ
మణుగుమిరపకాయలుపోసిందీ, తలుపులకును తాళాలు వేసేను
ఆయింటినిండా కారుపుట్టేను, దగ్గనాగిరి బిడ్డలునాయనా
వూపిరిఆడదు బాలలకైతేను, తల్లినిగట్టిగ తలచుకున్నరేమి
కన్నతల్లిపొడగట్టేనమ్మ, మిరపకాయలు కారూ లక్ష్మి
సాంబ్రాణియూ పరిమళమాయేను, బిడ్డలందరు పోయినారనుకొని
కొంతసేపటికి తలుపుదీసెనమ్మ, అంతట తెల్ల తెల్ల వారవచ్చె
పిన్నియేడే పున్నమచంద్రాయి, పున్నమచంద్రుడు పొడవపొడచెనేమి
మల్లాచంద్రుడు కూరగూరకేమి, అల్లయితేమాకు అన్నముపెట్టనే
ఇప్పుడుమీరు అన్నముతింటే, మీకు ముసలిపురుషులువస్తారెఅన్నయ్య
ఈవేళకూడ వుండమంటదేమి, ఇకను మేము వుండలేముపిన్ని
అలాగైతే షష్ఠిపుణ్యకం చెప్పుకోమన్నాది, స్నానంచేసుకొని భోంచేస్తును
యీవేళకూడపోలేమిపిన్ని, ఇంకా కొంతఘడియలు రాత్రివున్నాది గాని
అడవిలోదెయ్యం యెత్తుకపోతుందా, నేనుకూడ వస్తానుపదండి
ఏడుగూరిని వెంబడితీసుకొని, పూరికిమది దక్షిణమందూన
అడవిలోవాడు దేవళమున్నాది, ఆదేవళానికి తీసుకొచ్చినాది
దేవుడుగుడిలో దేవుడువున్నాడు, మీకుదెబ్బనా పెట్టకావలెనూ
దేవునికిమీరు దండము పెట్టండి, యేడుగూరిని లోపలికిపిలిపించి
తలుపుగట్టిగా తాళమువేసెను, మాణిక్యదేవి యింటికొచ్చినాది
యేడుగురుబిడ్డలునాయనా, అంధోయని అడలనాగినారు
తొమ్మిదిరోజులు గుడిలోవున్నారు, అన్నము లేదు దాహము లేదయ్యా
పొప్పొపానగులుఅయిరబిడ్డలుగా, రుసురుసు ప్రాణాలు కుత్తుకలోవున్నావి
ఘడియకుఘడియకు ప్రాణముపోతుంది. మాకింతకష్టము వచ్చెనయ్యయ్యా
మేమెంతపాపము చేసితిమమ్మా, కన్నతల్లిని తలచుకున్నరపుడు
కన్నతల్లియప్పుడు జూచెనమ్మ, చీకటిమిద్దెలో పుట్టతేనలేమి
పుట్టతేనెలో పుడకతేనెలేమి, మిద్దెలనిండా తేనెలుపుట్టించె
చిన్నవాండ్లనోట్లోకి అతిల్లికి తేనెదారలు కురువనాగెనమ్మ
గుటుకుగుటుకున తాగిరిబిడ్డలుగా, తాగినవెంక ఘడియకునాయనా

ప్రాణాలుమరి చేరుకున్నవేమి, సిమ్మెటలక్ష్మి తానేయోచించి
డిల్లిపట్నము వెళ్లెనులక్ష్మి, భోజరాజుమరి నిద్రపోవుచుండ
లేలేవయ్యా నవాభోజరాజా, నీకుకడిపెడుబిడ్డలు వప్పగింతు తేను
బిడ్డలను అడవిపాలుచేసినావా, రాజువీపున చరిచెనమ్మలారా
అంతటరాజు త్రుళ్ళిపడిలేచి, రావోయి మంత్రిశేఖరూడ
బహుదినములాయె లక్ష్మిజచ్చిగా, యెప్పుడు నాకలలో రాలేదు
చూడబోయినా పిల్లగట్టిగాను, అయిదు వేళ్ళ హస్తమున్నాది
బిడ్డలకేమో శ్రమలువచ్చినావి, కాగానెకలలో వచ్చిందిలక్ష్మి
జమాబంధనీవు దిద్దుకపద్దునా, భూచక్రపట్నము నేను వెళ్లుతాను
మాటలాడి బహుమానించినన్నదేమి, రాజువారికి సైటపెట్టినారు
డిల్లిరాజను చూడకనేరాజు, ప్రయాణమయ్యి వస్తున్నాడేమి
చంగావి అంగళ్లకు వచ్చినాడేరాజు, బిడ్డలకప్పుడు చీరలుగొన్నాడు
యేడగూరికి నగలుకొన్నాడు, యేడగూరికి రవికెలుకొన్నాడు
పట్టెమంచము పంచదారకొనెను, శీశగప్పులు కొన్నాడురాజు
బాలనాగులకే బొమ్మలుకొన్నాడురాజు, తందాన రాజనందనాన.
బిడ్డబిడ్డలకు కలవరించేమి, భూచక్రపట్నం తిన్నగవచ్చినాడు
గుర్రాలమీద షికారాయెనిగా, మేడలుకట్టు పాడిమూచెరాజు

వ. లోపలికి రాజు యెనక ... ప్రయాణముపోయి తల్లియింటికి
వచ్చేటప్పుడు గుర్రాలమీద షికారాయెనగానే బాబు వస్తున్నాడని
మేడలెక్కి మరిబిడ్డలగట్టిగాను, వారిజూచుచు తండ్రిదిగను తాను
అలాంటిబిడ్డల జాడలు, మేడమీదా తానుజూచతేను
బిడ్డలకేమో పేరు..., తెల్లవారముగ పల్లకిపట్టుమనెనురాజు

వ. ఓ కొమరా చంద్రవదనాగనామ్మ!
మీరెక్కడుంటిరి నా బాలలారా, ...లంటుమరి కలవరింపుచూను
యింటికొచ్చెను నవభోజరాజు తందాన రాజనందనాన.

వ. అంతటరాజు యెనకేమాణిక్యమునడుగగా పలుకకపోయెను
తలుపునావలికిత్రోసి యెనకేమాణిక్యమనగా నేమనిపలికెను.
బాలలెక్కడున్నారనియడుగగా బాలలనడిగితినేకాని నన్నడగకపోతివి
గిదాయని చెప్పగ ! ఓభామా ! చూడనేమూస్తిగాని బాలలెక్కడని
యడిగను, సిగ్గులేక బాలలనడగ వచ్చినావు కడుపెడుబాలికల కనిన

లక్ష్మిదేవి చక్కగావచ్చిదొంతికుండలన్ని పగులగొట్టినా దేహమంతా రక్కి, నీవెవతవే నాబిడ్డలపెంచటానికి నీవెక్కడిదానవని నానాహాయి రాముచేసి, పడుకున్న బిడ్డల తీసుకవెళ్ళినాది తందాన రాజవందనాన.

వ. మాణిక్యాలదేవి చెప్పినమాటలన్ని రాజునిజమనుకొనిమును పునేను పెండ్లాడక వ్రతముపట్టియుండె ఆవ్రతమువిడిచి మరల మారు పెండ్లి యాడితివని నా బిడ్డలను దీనిదగ్గర వుంచకూడదని తీసుకవెళ్లెను కాబోలు తీసుకవెళ్ళిన యెక్కడుంచునోయని,

ఘోరుఘోరుమన దుఃఖపోయెరాజు, పట్నమంతయు వెతకించినాడు సందులుగొందులు వెతకుతున్న దయ్యా,ఆపట్నమంతయుయిల్లిల్లు జూచిరి నౌకర్లుజూడగ వారికి జాడదొరకలేదు, మరలారాజు పాలకినైతేసు బయటపెట్టుమని అరణ్యానికైన, మూకువందల బలముతీసుకొని ప్రయాణమయ్యి అడవికివచ్చినారు,అడవియంతట మరివెతికిజూచినాను యెక్కడబిడ్డలజాడ దొరకలేదు, ప్రొద్దుపోయెనని యింటికొచ్చిరాజు వుడుకుదాహముతానువుచ్చుకొని, బిడ్డలెక్కడ నాబిడ్డలెక్కడని దుఃఖపడుతా పండుకున్నదయ్యా, తెల్లవారని లేచెనుభోజరాజు గబ్బీరముగా మనముపోయివస్తాము, లేవండోయి సుంకతికేళువులారా రాజుకు పాలగరువుదీర్చిపోయెను, సకలధైర్యము రాజుకొచ్చినాది కొంతమార్గము సాగిపోవరాజు, తందాన రాజవందనాన.

వ. అక్కడనుంచి సవితిపాలంయాదచిన్నబాలలుపోయినఅడుగు జాడలుజూచి, ఓమంత్రి బ్రమ్మయ్యా ఇదిగో ఈమార్గముగా పోయి యుండరయ్యా చిన్నబాలలు ఆ పాటుగా పాలకిదిగి కూర్చుంచి అడు గులులెక్కపెడ్తె యెవమంద్రు అడుగులున్నవి. అదిజూచి మంత్రి బ్రమ్మయ్య మాణిక్యాలదేవి చెప్పినమాటలు నిజమేనని తల్లితీసుకపో యింది ఈకొప్పయడుగులు లక్ష్మిదేవి యెక్కడుంచెనో బిడ్డలవని అడు గుజాడలబట్టి వస్తువుంటారు చీకటిబిద్దవాలా అలాగు జాడదొరికింది. ఇక్కడనుంచి యేమిసేయుదుమయ్యాజాడదొరకదు తియగలేము మేమని చెప్పగా వినిరాజు వోకొడుకా సూర్యనాగమ్మ, వోబిడ్డలారా యెక్క డుండిగమ్మా యిట్లని దుఃఖపడుమాటలైన, బిడ్డలచెవులకు వినబడినాది

వ. అంతలో బాలలు బాబూయని పిలువబోతారు, యంతమాత్రము మాటలురాలేను, సొప్పసొరుగులు అయిపోయినారు

చేతిగాజులు కదలెబిడ్డలాకు, గాజులుచప్పిడి విన్నాడురాజు

వ. అంతలో ఓమంత్రి బ్రహ్మయ్యా తలుపుతీసిచూడు ఒకవేళ యీమిద్దెలో వుండారేమోయని చెప్పగా, తలుపులు తాళాలువేసి వున్నది యడవిలో పాడుదేవళాని తాళాలు యెవరు వేసిరి పగలగొట్టించుమన్నాడు తాళాలు పగలగొట్టిచూడగా

సొప్పసొమగులైవున్నారు బిడ్డలు, ఘోర ఘోరమున దుఃఖపోయె అభయహస్తములందయ్యవయ్యా, చేతులపట్టగ లేవదీసినాడు బాలలనుగా కండ్లచూచినాడు, సవారిలో వుంచుకున్నడయ్యా తిరిగియింటికివచ్చెనునవభోజరాజు, దారకమిచ్చెను బాలలకై తేను

వ. అంతటబిడ్డలు రోజురోజుకు ఒకచాయగావస్తువుండారు తన చేతిమీదగానీళ్ళుబోసి యన్నము పెట్టుచున్నాడు యిట్లునెలరోజులు జరిగినతర్వాత, ఒక్కనాటి సమయమందున రాజుతనక భోంచేసివెనుక, తాంబూలము వేసుకొనుచుండ

వ. కడగొట్టుకుమార్తె బాలనాగమ్మవచ్చి బాబూనాకువిడెము పెట్టుమనియడుగగా విడెముపెట్టినాడు మరలరాజుకు రెండోతూరిఇవ్వ మనియడుగగాతియ్యగానేరాజుకు కోపంవచ్చి శ్రమపెడుతారే నేనుఢిల్లీపట్నంవెళ్ళితె మిమ్మలమీతల్లి తీసుకుబోయి పాడుదేవళములలో తొమ్మిదిరోజులువుంచిందె అప్పుడు మీతల్లి మీకేమయినా తెచ్చిపెట్టిందమ్మా సూర్యనాగమ్మ యనిఅడగ అయ్యోబాబూ మమ్ములమాతల్లితీసుకుపోలేదు మాతల్లితీసుకబోతే మరలయగుబ డతాము బాబు నీవుఢిల్లీపట్నముకెళ్ళిన మరుదిన మమావాస్యవచ్చింది మాపిన్ని యేమిచేసిందంటె ఈవేళపండుగున్నము ఒక్కపొద్దువుండండి యనిసకలశ్రమలుపెట్టి నీళ్ళుపాయ్యాన చేసేవరకు దాహానికిఅడగి తెశాల కోటివిషములు దాహానికిచ్చెను యక్కడకి చావబోతిమి, పిమ్మటఇం టివిండా మిరపకాయలు పొడిపొగలుపెట్టింది యక్కడకుచావబోతిమి తెల్లవారిజామునమాతికాడికివెళ్ళినీళ్ళు తెమ్మనికుండలుచిల్లులుచేసిపం పెను. నీళ్ళునిలువలేదనిచెప్పగా మమ్ములకొట్టెను తరువాత స్నానము చేదురరండని మమ్మునుదేవాలయము కాడకితీసుకువచ్చి యందులో తోసితాళాలువేసివచ్చి మాపిన్నియని చెప్పగారాజువిని

వ. హోయీ మంత్రిబ్రహ్మయ్యా యెంతసాహసరాలో చూచితివా

యీబిడ్డలు నేను రాకబోతె చచ్చిపోదురుగదా బిడ్డలను నేనుచూడనూ
నన్ను బిడ్డలు చూడరని,

ఏడుగురిబిడ్డల్ని తీసుకొని, తూర్పుమేడకు ప్రవేశించెరాజు

, వ. ఆమాణిక్యాలదేవికిలోవయినంచెప్పిన మోసమూనని ఇంటికా
డికీ చీటివ్రాసి నవాభోజరాజు యిచ్చుటనే వేయించెను.

తనబిడ్డలను సుభోపాయముగా పెంచుతున్నాడు నవాభోజరాజు

వ. అంతలో మాణిక్యాలదేవి నయనవారిపట్నమునకు కబురు
పంపించినాదీ యది యేలాగుననగా,

అమ్మానాకు మంచిమనువుకొన్లి, భోజరాజు నామేడకురాడమ్మ
పలుకడు నాతో భాషించడమ్మా, నేను బావిలో దూకనమ్మయ్యా
ఆలాగని కబురుపంపినాది, యీమాట్లమాటను మహాదేవి విని.

వ. ఆకబురువింటనే మంగమహాదేవి అమ్మానీవు మొదుకు
బావిలో దూకనవు తగినట్టు వినాబాన్నానాయని యనివికిబోయి 8
చెంబుఆకులు నోసుకవచ్చి వండిపూజ చెయ్యగావారి మూకుముడుచేసి
కాగితములో వ్రాసించి ఆయిం భోంచేయుఅన్నములో నకమున్ద
కలువు, కూరలో వకమ కలువు ... నకముద్దకలువు, నీవు సుక
మీదకుర్చివేసుకకూర్చొ ... నవాభోజరాజా
ఈలాగున జాబులు వ్రాయి పంపెను మంగమహాదేవి.

ఆజాబుగనుకనేచూచుకొన్నా ..., ఆముద్దలు తీసుకున్నకయ్యా
ఎప్పుడు సమయమువచ్చెనని, ... మాయమనుమను

వ. భోజరాజు ... అన్నము ... ప్రవేశించి
తాను స్నానానికి బయలు ... మాణిక్యాదేవి
తనచేతమంచిగా ... చిన్నబిడ్డను
రాజుభోంచేయుచున్నఅన్నములో ... వకటిగా
ముద్దగలో వకటికలిపినేసినాది, తనమేడమీదకి పోయియున్నాది.

వ. తర్వాత రాజు స్నానము చేసి భుజించి యంతఃపురములో
పండుకొని నిద్రపోతున్నాడు.

నిద్రపోతూనే మాణిక్యమని, మాకలువట్టును ఆ రాజు కేమి

వ. యంతలో ... లేదని మాణిక్యదేవి మేడకు వస్తూవున్నాడు
యతడు రావడం చూచి,

తలుపుక్రిరున వేసుకున్నదయ్యా, మెవరేమాణిక్యం భామరోలేమ
తలుపుతియ్యావే భామరోలేమ, యిట్లుచెప్పగా మాణిక్యాలదేవి
యిక్కడేమి పనివుండివచ్చినావు, పోయినీకుమార్తెల దగ్గరనేవుండు
నీ మీదప్రేమచే నేను వచ్చినాను, యింతవరకులేని మీదాక్షిణ్యం
యిప్పుడెట్లునుగలిగెనుమహారాజా, నీవురాకబోతె నేను చావలేను
పోపొమ్మన్నది మాణిక్యదేవి, తియ్యవేభామ తలుపుతియ్యవేమి

వ. అనగా నీయేడుగురు కూతుళ్ళను గొంతుకకోసివచ్చితె ఇక్కడికిరావలయునుయని చెప్పగా హరిహరి శ్రీరామా కనుకున్న కుమార్తెలను ఏలాగు గొంతుకకోసేది యనిచెప్పగా నీవు గొంతుకకొయ్యలేవు గనుక యరణ్యమందు విడచివచ్చితే నామేడకురావతెను లేనిపక్షమున కుమార్తెలదగ్గరనే వుండమనగా రాజు గిరునతిరిగి చక్కావచ్చి చిన్నవాండ్లు నిద్రపోతూ వుండగా,

అమ్మాలారండే చిన్నబిడ్డలారా, ఓకొడుకా సూర్యనాగమ్మ
ఓకొడుకా చంద్రనాగమ్మ, ఉత్తరకన్యక దక్షిణకన్యకా
మాణిక్యకా పగడాలనాగమ్మ, ఓకొడుకా బాలనాగమ్మ
అమ్మలారా లెండే చిన్నబిడ్డలారా, మీమేనమామలపట్నముకుపోదాము

వ. ఇప్పుడు పిలువగా అందరున్ను నిద్రలేచి యెందుకుబాబా మేనమామలపట్నమనగా కలకాలము మీకునీళ్ళుపోసి అన్నము పెడుతూ యుండేది మనకెన్ను జరుగుతూ వి. పానుగంటి పట్నములో మీమేనత్త యున్నది అక్కడికి మిమ్మల్ని విడిపించినట్టాను మిమ్మల్నిను కోపాయంబుగాపెంచుకొంటు అనగా ఎక్కడి మేనమామలు బాబూ ఎక్కడమేనత్త మాకు మేనమామలేయుండి యెన్నడూ చెప్పినావు రాజోయిరి మాతల్లి చచ్చినప్పుడు రాకపోయిన మాకొరకెప్పుడైనా రాక ఇప్పుడెక్కడిమేనమామలయ్యా, యిప్పుడెక్కడి మేనత్తబాబా అని పోయిరి.

వ. మీకు మేనమామలు యుండియున్నారుగాని పదిసంవత్సరములనుంచి వారికిమాకు జగడాలువచ్చి వారింటికి మేమువెళ్ళలేదుమా యింటికి వారురాలేదు నేటికి మీతల్లిచచ్చిపోయెనుగనుక చెప్పిమనవారింటికి వెళ్ళవలసివచ్చింది అనగా అలాగైతె పోదామన్నారు చిన్నవాళ్లను ప్రయాణంచేసి దీసుకవెళ్ళుతానుఅనిచెప్పగా రావయ్యానాప్రాణనాథా అడవిలో నీకుఅన్నమెవరు పెడుతారు గనుక భోంచేసిపొండని

నాలుగుకూరల యన్న మొండినాది, యడ్డదుబియ్యం నానబోసినాది
కోమటింటికివచ్చెను పినతల్లి యర్ధశేరు వసనాబి తెచ్చినాది
పిండిగొట్టిమరి కలిపెనమ్మలారా యేడుగూరికి యేడురొట్టెలేమో
యేడురొట్టెలు కాల్చెనమ్మలారా భోజరాజును భోంచేయబెట్టి
సద్దియన్నముకూడ కట్టినాది, యేడురొట్టెలు రాజుచేతికి
తందాన రాజనందనాన.

వ. ఏడుగురుబిడ్డలకు యేడురొట్టెలు ఇవ్వండి రొట్టెలు వక వేళనీవు తినపొయ్యేవు తింటే యది భాగ్యముకాదు ఫలస్తుకాదు నారొట్టె విరిగి పోయిందని వకరికొకరు పోట్లాడుతారు యని చెప్పగా,

రొట్టెలుతీసుక రాజువచ్చెనమ్మ, యేడుగురివో బిడ్డలకిచ్చేను
ఆరొట్టెలులతీసుక నడిగట్టినారు, ఏడుగురివి వెంటపెట్టుకొని
భోజరాజుగా బయులుదేరెనయ్యా, పట్నంబైటికివచ్చెను మహారాజు

వ. ముందరతండ్రి పోతున్నాడు వెనకబిడ్డలు పోతున్నారు బాల నాగమ్మ యందరికన్నా వెనుకపోతూయున్నది పట్నంబైలువెళ్ళగా బాల నాగమ్మ తనవడిలోనున్న రొట్టె కొంచెంతుంచి అక్కడ కాకియుండగా ఆకాకికివేసింది యది ముక్కునకరచుకొనితింటూనే గిరగిరతిరిగిపడిచచ్చి నది దానినిచూచి దీనికి ఆయువుతీరిచచ్చెనో లేక యిందులోవిషముండి చచ్చెనో అని కొంచంతుంచి యక్కడకుక్కయుండగా ఆకుక్కకుకూడ వేసింది యది కరకరనమిలి గిరగిర తిరిగిపడిచచ్చెను యంత,

అప్పరావే సూర్యనాగమ్మా మనపిన్నిగారు మాణిక్యాలదేవి
ఈరొట్టెలేమో విషముపెట్టినాది, పుణ్యానికి వచ్చిపోదుమమ్మ
దీనిపొట్టనూ పెట్టుకున్నానమ్మ, విషమెక్కి మరిచచ్చిపోదుమమ్మ
చెల్లివినవే బాలనాగమ్మ, ఈరొట్లు పారవేసి నేను
యెన్నెన్నో జీవాలు తింటూనేమి ఆయుసుకు మూడుచుట్టుకొనునుచెల్లె
మోకాలిలోతున గొయ్యితీసినారు, రొట్టెలు గొయ్యిలోపాతిపెట్టినారు
ఇసుకబోసి మరిదగ్గ్రదొక్కినారు అక్కడనుంచి పోతుయున్నరేమి
మూడుక్రోసులు అడవికివచ్చిరి అప్పా వినవవే సూర్యనాగమ్మా
నాకుగట్టిగ ఆకలిఅవుతుంది, అడవిలో యన్నము యెక్కడున్నదమ్మ
లేకపోతే నేనడువలేనుతల్లి, బాబుమూటలో కూడువుండాదేమో
నాకు కొంచము పెట్టించుమనెను, వినబడిరాజు పోతున్నాడయ్యా

వ. ఓబాబూ నవభోజరాజా బాలనాగమ్మ నడవలేదురా ఆకలి
వేసినది కూర్చుంటాలేస్తూయుండాదిఅనగా ఇక్కడకూడు ఎక్కడయుం
డాదమ్మ యిదుగో జేరువనే మేనమామ పట్నంపోతేగాని కూడుదొర
కదు నేనుబాత్తిగానడవలేనుర నీమాటలోనుండుకూడు కాస్తపెట్టుము
బాబుకూడుగాదమ్మయడవిలోవెళ్ళుతూవుంటె మొలుగొడ్డుబకవేళవచ్చి
వైవబడునేమోయని మూడుముటుకరాళ్ళు మూటగట్టుకొంటిని నేనేమి
సేతునుబాబూ బాత్తిగా నడువలేను.
గిర్రునతిరిగిచూచాను మహారాజు. కూర్చుంటు లేస్తువస్తుయున్నాడమ్మ
తంగేడుమల్లెలు చేతవిరిచుకొని, బాలనాగునే రెండుసందించె
అంభోయని అడలసాగనేమి, అంతలోయేమనెను సూర్యనాగమ్మ
బాబూమమ్మ యెందుకుకొడతావు, చెల్లెనడకపోతే యెత్తుకుంటనేను
తల్లిలేని యీ బిడ్డలాముబాబు, అంబోయని అడలసాగినారు
సూర్యనాగమ్మ చంద్రనాగమ్మ, బాలనాగును యెత్తుకొనినారు
అరణ్యానికివచ్చెనమ్మనారా అధ్వానడవిని ప్రొద్దుగూకినాది
వ. ఓసూర్యనాగమ్మ యీవేళప్పుడు మీమేనమామలపట్నంబో
తిమా వారిముఖము మనకుకానరాదు తెల్లవారినతరువాతనే వెళ్లుదాము
అద్వానడవిలో పండుకొనినారు, అవతలముగ్గురు ఇవతలనలుగురు
నడుమతండ్రి పండుకొసినరేమి, బాలలకైన నిద్రపట్టదయ్యె
ఆకలిచేతబిడ్డాలువుండారు. జాములన్నలవరకు నిద్రపోయినారు
బాలలనిద్రపోనిచ్చిరాజు, దిగ్గున రాజులేచెనమ్మనారా
వొకబూరుగమొద్దు తీసుకొచ్చినాడు, తెనపాగదీసి మొద్దుకుజుట్టెను
నడుమమొద్దు పరుకొనిపెట్టెను, బిడ్డలనప్పుడు మోసగించిరాజు
తిరిగిపట్నమువస్తుండెరాజు, అంతలో తూరుపురేఖలు ఆరుతుండాది
నేను ఇంటికిపోనపోతాను, అంచాన రాజవందనాన.
వ. అనియాచర్యకాడ మొకమార్జనచేసి కూటిమూటవిప్పుచూ
డగా యందులో మూడుముటికరాళ్ళుయుండినది దానిజూసి.
నేనుయెంతపాతకుర్మునన్న, బిడ్డలకయిన బెట్టకబోతిని
యట్లనుకొని యింటికివస్తుండె మాణిక్య మాణిక్యమంటరాజు
భూచక్రవోపట్న మొచ్చినాడు, భోజరాజుమాణిక్యాలదేవి
సకలమైన సంబాలయుండిరిగా యేకశయ్యపై యిద్దరుయుండారు

తందాన రాజవందనాన.

వ. అక్కడ బాలలవృత్తాంతము యీ బాలనాగమ్మతండ్రి యింత కొట్టిన యింతతిట్టిన తండ్రిపక్కనే పండుకొనేది గనుక అలాగు నావేళ తండ్రిదగ్గరపండుకొని యెడమవైపునుంచి కుడివైపున పొర్లేటప్పటికి ఆబూరుగు మొద్దున యెర్రతేలుండి బాలనాగును చిటుకునఅంటిపొడిచింది అబ్బఅమ్మఅంటులేచెను. ఆ యేడుగురు లేచిరి యేమే చెల్లెయని యడిగిరి యంతయప్పా యిక్కడయేమొకుట్టిందె యింకా చీకటిగా యున్నది యడవిమీద యెదురుయెదురుగాపాడి యెరవలపడెను కొండలకు యడవులకు దీపముగా యగుపడుతుయున్నది అంతటయొకముని శ్వరుడుఅక్కడనుండి తపస్సుచేస్తుయుండెను యిక్కడికి ఆగురు పోయినిప్పుతెచ్చి మంటవేసి జూడబోయ్యేసరికి తెల్లవారుతూ వున్నది యెక్కడజూచినా తేలు అగుపడ లేదు యీ కొంపను విడిపెట్టలు కీచుకీచుమని యనుస్తుయున్నవి గనుక, గింజ్రాడి లెవ్వుచున్నారు.

బాబూ లేరా నవభోజరాజా, తెల్ల తెల్లగవారెను బాబు
తెల్లవారితె యెడమవకాము, మనవానమలపట్నము పోదాము
యన్నపిలిచిన లేనమునపర్రాజు, పైమప్పర తానుజూచిరిగా
బూరిగ మొద్దుండియుండగాన, అయ్యొ చెల్లె యిదేమున్నాది
మనతండ్రిగారు ముద్దియ్యనారు, కొమ్మ కొమ్మ గుమ్మనన్నదియ్యొ
మనతల్లి చెప్పినమాటవినకదమాయె, బిగలుయడవివాలవుమనన్న
అయ్యొతండ్రి నవభోజరాజా, ఎక్కడమొరదాం వచ్చెనవోబాబు
మాకుతిప్పలెన్న నీవుపెడితివిబయ్యా, అడవినిమేము యెట్లాబతుకుదు
గోడుగోడనకుండనాలతో, బాలనాగమ్మ చెప్పుతున్నదియ్యొ (మరిగా
అప్పావినవే సూర్యనాగమ్మ, రాజకొమార్తైన మనమేము
కొమార్తెలము నమనవోయప్పా, మన బాబును వానముచేయుచున్నాము
ఆరుగురును అడవికిపోయిరి, మనమెకెనందుకు వెళ్ళలేదినాడు
యేరణ్యమందున కాముకొచ్చెనె, యక్కడికి వెళ్ళి నిప్పు తెచ్చినారు
నారాయణనారాయణంటూను. ఆయనగదమని యెత్తుకున్నారేమి
బూరగమొద్దును దాసముజేసిరి, కొలనులో స్నానముజేసిరి
తల్లినిగట్టిగ తలచుకున్నారేమి. తలలుగనుకని అప్పుకుంటరేమి
మేమెట్లాబతుకుదుమొగల్లి, మాకుచెడ్డ యాకలియవుకుంద

కన్నతల్లిగా సాయమాయెనమ్మ, ఖండవృక్షాలె కావించ
యరిటిపండ్లవృక్షాలెగావించె చెట్లుయెక్కగా పండ్లుతిన్నారు
ఆకొలనులో నీరుత్రాగిరి, యిట్లాపదిహేనురోజులు యక్కడయుండిరి
యన్నమంటే మరిసిలవరు బాలులుగా, బిడ్డలయన్నము మరపించెతల్లి

వ. ఆచొప్పునబిడ్డలు యిట్లాయుండగానే వంగపట్నపురాజుయక్కడికి వేగ వేటకు వచ్చినాడు యంతట రెండుజాములైనది తన వెంబడి యున్న రెండువందల సిబ్బందితో రాజుకూడా దాహము గొన్నాడు దాహముయుంటేగాని తిరిగి పట్నముచేరలేము యీయడవిలోఎక్కడ నీరుదొరుకుతాది అయినా ఇక్కడ మునీశ్వరుడు తపస్సుచేస్తువుండెను ఆతపస్సుస్థలానికి వెళ్ళితాము యనిబయలుదేరివచ్చి ఓమునీశ్వరుడా ఈవేళ మేమంతాచచ్చిపోతాంగనుక మాకుదాహమాతున్నది నీరు యెక్కడున్నాదో చెప్పవయ్యాయనగా మునీశ్వరుడు పలుకకపోయెనునీవుతపస్సు మీదయుంటివద మాకు తెలిసేటుంటాది నీవుపలుకకపోతేమానెనుచేతి సంజ్ఞయైన జూపించవయ్యాయనగా చేతిసాజ్ఞకూడ జూపకపోయెను రాజు కుచేసిందవోళివంప్పట్టి యెవడివురా గుర్రంలేరు వేంగడంవెండికట్లతుపాకీకి ఎన్నిపెళ్ళ బాయపట్టినావురా ఆ కేళ్ళబాయపట్టినాను మహాప్రభో వెయ్యిరాయడివిమృగాని ఆపమేకను అనగా … పడ వేసినాపారుటా కుదొప్పగిట్టిలమేగొంతుగోసిలరక్తముయొకదొప్పనిండాబట్టియామునీశ్వరునిమీద పోయించెను అదిమునీశ్వరునిమీదపడగానే ఆతనిపంచ్రాణం … తపస్సు వ్యర్థమైపోయెను. మునీశ్వరునికి చెడ్డకోపమువచ్చి కండ్లెర్రజేసి జపమాలపెళ్ళగించుకొని పట్టుకొనిరా ఎవడవురాదుర్మార్గుడా పట్టపగటిపూట … హానికరుడవైయుందువు, పొద్దుగూకితే నీవు మగవులి యవుదువు నీరాణులంతా కోతులు కొండముచ్చులు యేడాదిగా మీరు యిల్లునాకిలికూడా లేక యడవులలోనే మీరు సంచారమౌదురుగాక యని శపించెను.

వ. అంత రాజు ఆశాపమువల్లను యేమని పదిదారులుతిరిగరాగానే అక్కడికొలను యగుపడెను నీరు దొరికెనని దాహంపుచ్చుకొనినారు చెట్టునీడను కాసేపు కూర్చునితర్వాత పట్నంపోదామని ప్రయాణమై రెండుక్రోసులమారము పోయివుండగా ప్రొద్దుగూకెను యంతటరాజుపులియాయెను. రాణులంతా కోతులుకొండ ముచ్చులైయుటు

లనే యడవులపట్టుకపోయిరి. తెల్లవారినతరువాత వరులయి యడవిని యెదురుబియ్యపు యన్నము వండుకుంటున్నారు,

వ. నడవిలో బాలనాగమ్మ మొదలగువారుచెట్లెక్కి పండ్లుఫలాదులు తింటున్న యప్పా మనబాబు మన మేనమామలపట్నం యిక్కడ చేరువనే యున్నదనుచెప్పెను. కనుక ఇక్కడే మోపాగ కానవస్తుందేమో జూడండేయని యడవినిపారజూచేవరకు అందుకొలపొడుగునపొగ లేసెను దానిజూచి అదిగోనే మన మేనమామలపట్నమని చెట్టుదిగి పరుగెత్తుక వస్తూయున్నారు పొగజాడబట్టి యీవంగపట్నపు రాజుదగ్గరకువచ్చి చూడగానే ప్రాణలేక పత్రలేక అయ్యోపదమూలమనన్న వాళ్ళను యటులనేయుండక యేలవచ్చితిమని వెలవెలపోయి యటులనే చెట్టు క్రింద నిలువబడ్డారు.

వ. అంతటవంగపట్నపురాజు చూచి ఈచిన్నవారు యెక్కడనుంచి వచ్చిరో వీరలు వనకన్యలువలెనున్నారు నేనుప్రొద్దుగూకితే పురినా తాను అడవియంతా తిరుగుతూయున్నారువీరలు యెక్కడనాకు కావరా లేదని రాజువారిదగ్గరకువచ్చి అమ్మామీరు యేప్రాంత మీతండ్రిపేరేమి మీతల్లిపేరేమి మీవంశమేమి అనియడుగగానే,

మాతండ్రిపేరు, మేము యెరుగమయ్యా మాతల్లిపేరు మేము యెరుగమయ్యా మావంశము మేము యెరుగమయ్యా, మాతో మీకు యేమిపనిబలయ్యా విన్నెవరు ఇక్కడకు వచ్చినారు రాజా, తిండిదాని రాజనందనాన.

వ. అనగానే రాజువొంగి అమ్మా మీరు యేయింటిలో డబుట్టినవారలు. మీకునేనున్నాను మీకువచ్చినభయము యేమిలేదు గనుక మీతల్లిదండ్రులపేరు చెప్పండిపోగానే మీపేరేమిరా యని యడిగెను. నాపేరు వంగపట్నపురాజు అనిచెప్పగా అన్నయ్యా వంగపట్నపు రాజా,

మాతండ్రిపేరుగా నవాభోజరాజు. మాతల్లిపేరుగా లక్ష్మిదేవమ్మా మావంశము సూర్యవంశమయ్యా, కాపురము ధూచక్రపట్నమయ్యా అవగా వంగపట్నపురాజు, అయితే అక్కవినీయాకు యెందుకొచ్చినారూ వినవయ్యా నో అన్నయ్య, మేముపుట్టిన తొమ్మిదినెలలకు మాతల్లిలక్ష్మి చచ్చిపోయినాది, మాతండ్రి మరల పెండ్లిచేసినాడు మారుటితల్లి మాదగ్గరవుంటేమాకు, యేమిద్రోహము వస్తావాని

మా బాలుగనుకనే నవాభోజరాజు, మా మేనమామల పట్నముకైన
మమ్మందరిని తీసుకవస్తుండె, అరణ్యమందున ప్రొద్దుకూకినాది
అధ్వానఅడవిలో పండుకున్నమయ్యా, తెల్లగాన మరి తెల్లవారెను
మాతండ్రి మొద్దుపోయినాడు తందాన రాజనందనాన.

వ. మేము అనేవుల పాలయితి మని చెప్పి
గోడుగోడున దుఃఖపోతరయ్యా, యేడుగురిని సముదాయించెరాజు
తనబసకాడికి తీసుకొచ్చెరాజు, అన్నముగనుకను తయారుఅయినాది

వ. అప్పుడురాజు చిన్నవాండ్లకుముందరభోజనముపెట్టించిమరల
వారు అన్నంతయారుచేసికొని భోంచేసేవరకు నాలుగుఘడియల ప్రొద్దు
వున్నదిగనుక పిల్చించినాళ్ళనుపిలచి పొద్దుగూకవచ్చెనునేనీ చిన్నవాళ్లను
తీసుకవస్తిని ఇక నేను ఫలిసాతాను చిన్నవారుచచ్చిపోతారు గనుక మ
సిమివోక్కనాలుగోయినేను నంతముకూడా నంకలవాసంగోటినారు ఏ
డుగడలపోయించముచేసి రాజునకిచ్చునంతసుఖము నేనుపరచిచిన్నవాళ్లను
మెక్కించినవెనుక ప్రొద్దుకూకెను యంగేట రాజుపులిసూయెనునౌకరు
లంటా కోశులు కొంపెముచ్చుటెరి నవపులంతమ తెల్లవార్లు తిరిగి
తిర్వాతి వునయుంనస్తై కుమంచముకాడికివచ్చినన్నమానందుకొనిబాల
లకు పెట్టివారుభుజించినతరువాత ప్రొద్దుగూకగామరల మంచముఎక్కిం
చేద రాజువ్రీ పైనపోయ్యిచేద తెల్లవారిన వనులు యతాతుయుండేది
యాప్రకారముగా పదిహేనుదినములైన తర్వాత
చిన్నవాళ్ళ మేనమామగారేమి, నాయనగారూ పట్నముచుంచి
యపిని పాటకు వచ్చినారువారు. యనవియరణ్యం తిరిగినారు వారు
వేటాకిన అందుచేతనయ్యా, రాజుగట్టిగా దాహముగొనినారు

వ. ఓయీ యరణ్యమందున నిల్చెక్కడదొరకదుగనుక
తిరిగిపట్నము వెళ్ళతేమయినము, మనకిచావు సిద్ధమాయెనయ్యా

వ. ఐనా వంగపట్నపురాజుగాపలచేతి యిాయడవిలో యుండారని
చెప్పిరి, గనుకనె తిరిగిపోయి నౌకర్లకుచెప్పిబంపెను వారుచూస్తురాగా
మర్రిచెట్లగాన పిల్లలఅన్నముగండుకుంటువుండాగు యక్కడకువచ్చిఏమ
య్యాఇక్కడవంగపట్నపురాజు వున్నారాయనియడగెను. ఇక్కడనే
యుండారనిచెప్పిరి యిదివినినౌకరు తమరాజుతో వంగపట్నపురాజు
యిక్కడనేయుండారని చెప్పి. తర్వాత రాజక్కడికివెళ్ళి వరఎయ్యా

వంగపట్నపురాజని యడుగ మీరెవరయ్యా యనెను నేను సాహుకారి వద్దిరాజును యిక్కడకు యేమిపనిగా వస్తిరయ్యాయన మేము యడవి వేటకువచ్చినాము గనుక నాకున్ను మానౌకరులకున్ను దాహమౌతూ వున్నది జలముందుటావు మాకుదొరకలేదు చూపవయ్యా యనిఅడిగిరి. యిదిగోనయ్యా కొలనుయనిచెప్పిరి వారందరును యక్కడికివెళ్ళినాళో ని పుచ్చుకొని మరల ఆరాజుదగ్గరకువచ్చి యిక్కడమంచమువెకల్పు గావున్నది. నీడబాహుచక్కగాయుండగా ఆమంచముపై రాజు జమ ఖానా పరిపించుకొని కూర్చుండెను.

వ. యచటయూచిన్నబాలలు పైయంతస్తులోకూర్చుండి మాట లాడుతూయున్నారు ఆమాటలువిని యెవరయ్యావంగపట్నపురాజా పైన మాటలాడుతూవున్నారనగానాతోడబుట్టినవారేను మంచమీదయు న్నారనిచెప్పెను ఆడవారా మొగవారాయనగా ఆడబాలలేయనగా యెందరుండారని యడుగ యేడుగురుండారనెను.

వ. ఐతేపిల్లవాడుమొదటికి వివాహమైనవదా యుంకాలేదయ్యా ఐతే మాచిన్నవాండ్లకుయిస్తారా అట్లాగేయిస్తాను, యిప్పుడేమి కాలం మిం చిపోయింది. ఐతే బాలికలనెప్పుడు చూపిస్తారనగా ఏడుగురినిక్రిందికి దింపించెను, ఆఏడుగురిని రాజుచూస్తాకే రాజా మీతోడబుట్టినవారేనా యనగా అవునయ్యా మాతోడబుట్టినవారేను మీచె[illegible] నాకుతోచుచున్నది నీవు [illegible] యున్నాది, యూవి న్నవారలపూర్వోత్తరము చెప్పవయ్యా యనగా నాపూర్వోత్తరం చిన్న వాండ్లపూర్వోత్తరం చెప్పగా [illegible] వంగపట్నపురాజు నేనుగాక [illegible] గనుక చిన్నవాండ్ల పూర్వోత్తరం చెప్పవయ్యా యనగానే [illegible] వీరిద్దరు [illegible] దేవి [illegible] వంశం సూర్యవంశం [illegible] దొరికినారు [illegible] యుండాను యనగానే వంగపట్నపు రాజావీరందరిని [illegible] భోజరాజుమా [illegible] దేవి నాతోబుట్టినమెలుగా [illegible] పదిసంవత్సరములనుంచి మాకువారికి రచ్చవచ్చినది వారింటికిమేమువెళ్ళలేదు వారివృత్తాంతముమాకుతెలియ

లేదు వీరందరును మామేనకోడండ్రుయని చెప్పెను.

వ. అంతటనా బాలలు అయ్యో యాపది హేనురోజులనుంచి మనలను సుఖముగా పెంచుతూయుండెనే ఇతనువచ్చినమనలను మాయచేసితీసుక వెళ్ళువాడుగాబోయి అని చింతపడుతూయుండారు ఇట్లుండగా ఏను గురిలోను మునికన్యకికయేమిజ్ఞాపకమనగా తల్లియుండేటప్పుడు అమ్మా మీ మేనమామ రామవద్దిరాజువస్తె పానుగంటిపట్టణం వెళ్ళుమురుగాని చెప్పియుంటాఅనేది అమాటలుజ్ఞాపకముపుండి రాజునుచూచి ఓరాజా మీదేవూరు మీవంశ మేమిమీపేరేమి అనిఅడిగిరి మాదిపానుగంటిపట్టణాం వంశము చంద్రవంశం నాపేరు రామవద్దిరాజు అనగానే ఏను గూకుబిడ్డలయినా, గోముగోమున దుఃఖపోతరయ్యా మేనమామపండిట్లోవారికిరి అయ్యోమామరామవద్దిరాజా మాతల్లి చచ్చేను తండ్రి మొన్నాయే, అడవులపాలయితిమయ్యా మేము మాకు యెవ్వరు కావరాలేదు, బిడ్డలేదువా రాజు యేడుచాను కొంతసేపుగా దుఃఖపడ్డారూ, చిన్నవాండ్లనోదార్చినారు పానుగంటికి తోకవ్రాబంపి, సవారీలు మరి తెప్పించెనూరాజు ఏనుసవారీలు నాటించుకొని, పానుగంటికే తీసుకొచ్చినారు పట్నములోనికి తీసుకుపోనానే. చిన్నవాండ్లనో మేనత్తగనుకాను కాంచిచూచి సంతోషపడియె, బాలలచక్కగా పెంచుతుందయ్యా వారవారముగా గెలంటిబోసూనూ, ముమ్మాటమురి అన్నముపెట్టును

వ ఈవిధముగా పిల్లను సుఖముగా పెంచుతూయున్నారు ఈరా మవద్దిరాజుకు ఏనుగురుకుమారులు వారిపేరేమనగా, మొదటికుమారుడు సూర్యవద్దిరాజు, రెండవకుమారుడు చంద్రవద్దిరాజు మూడోకుమారుడు పావద్దిరాజు, నాలుగోకుమారుడు శరభవద్దిరాజు ఐదోకుమారుడు కామవద్దిరాజు, ఆరోకుమారుడు రామవద్దిరాజు యుండరికన్నకపగొట్టువారుగా, కార్యవంతాజే అమ్మయ్యా

వ. ఏనుగురుఅన్నదమ్ములును ప్రవేశాలుపట్టినారు పతివీర కంక ణం కట్టుకుండారు యెందుచేతనంటే మనమేనుగురును వకతల్లిగర్భమం దున వకసారిజన్మమైనబాలలు వొకికతే పెండ్లి చేసుకుంటాము లేకపోతే యిటులనేయుందాము అని నిముంచట్టివుండారు తండ్రికి విచారమేమంటే కొడుకులకు పెండ్లికాలేదని యెక్కడయినాదారకకబోతారాఅనినాలు

దేశాలకు నలుగురిప్రధానుల పంపించినాడు యెంతమారంచూచినాదొ
రకలేదు వకగర్భములోపుట్టినవారలుచాలాజాగాలోయున్నారుగానివివక
సారికిజననమైనచిన్నిబాలలు దొరకనందునవారు నానాసంస్థానంలుతిరిగి.
చక్కావచ్చికొన్నిదినములకుభూచక్రపట్నములోభూలక్ష్మిదేవిగర్భమం
దునపుట్టినాసనివర్తమానమువిని రాజప్రయాణమౌతూయుండగానె ఆ
మాటలుకొమారులువిని బాబూ నీవుభూచక్రపట్నం వెళ్ళనక్కరలేదు
పదిసంవత్సరములనుంచివారికిమనకుశ్రద్ధవచ్చి వారింటికిమనముబోలేదు
మనయింటికివారురాలేదు మాకువివాహముకాకబోయెనని విచారము
చేత వెళ్లుతావా ఆడపిల్లలుగలవారు వక్క సారిమనయింటికివచ్చిచూచె
బోతే అప్పుడువారింటికిమనముబోవలెను యనితండ్రిప్రయాణంమాపు
జేసిరి అప్పుడు యీచిన్నబాలలు మేనత్తపుత్రులు ప్రశాలుపుట్టినం
దుకున్న నేటికితగినచిన్నవాండ్లుదొరికినందుకున్న సంయునిబహుసంతో
షపడుతూయుండారు ఆ మరుదినం బ్రాహ్మణునిపిలిపించి యేనుగురి
యున్నదమ్ములకును వక్కముహూర్తమువిచారించి లగ్ననిశ్చయగచేసిరి
ఏనుగూరికిన్ని కంకణాలుకట్టి తలంబ్రాలుపోసి పెండ్లిపీటలమీద
కూర్చుండబెట్టి రాజబంధువులు కట్నాలుచదివించిరి చిన్నబాలలకు
పెండ్లికుమారులు యెవరంటె,

సూర్యవర్ధిరాజుకు సూర్యనాగమ్మ, చంద్రవర్ధిరాజుకు చంద్రనాగమ్మ
శరభవర్ధిరాజుకు ఉత్తరకన్యక, పాపవర్ధిరాజుకు దక్షిణకన్యక
కామవర్ధిరాజుకు పగడసంగిమ్మ, రామవర్ధిరాజుకు ముసికన్యకేమి
కార్యవర్ధిరాజుకు బాలనాగమ్మ, తనిగిచివొప్పునవివాహమైనాది
అయివొరోజున కంకణాలైతేను, తందానరాజనందనాన.

వ. కంకణాలువిప్పిరితగ్గాతి పానుగంటికోసుఖముగాయుండారు
యిక్కడ భోజరాజువృత్తాంతంయేమాయెనంటే అడవిలోచిన్నబాలల
ను విడిచిపెట్టియింటికివచ్చినతిర్యాతభోజరాజున్ను రెండవభార్యయున్ను
సౌఖ్యముగాయుండారు లోనవాభోజరాజు ఢిల్లి జమాబందికి వెళ్ళిన
ప్పుడునాలుగుదినములుఢిల్లిపట్నములోనేయుండిఢిల్లిపాదుషాదర్శనానికి
వెళ్ళి,మరలభూచక్రపట్నంవచ్చిచేరిన వర్తమానంఆఢిల్లిరాజువిని జమా
మదారునకుఇంతపరాకా! నాలుగుదినములిచ్చటనుండి నాదర్శనానికిరా
కుండాపోయినాడా ఆరాజుఅర్థం చాలబాకీయున్నాడని దివానులపిలు

పెంచి భూచక్రపట్నమునకు సిబ్బందితీసుకపోయి వారికోట వేలంవే యించి మనపైకంసరిపో తెతిరిగివచ్చేది లేకుంటే తాలూకాఅమానిచేసి వానికోటలోనుంచి మీరుఇక్కడికివచ్చేదియని పదివేలుతూరుపుగుర్రం దివానులనుముసల్దీలపంపించెను. వారుభూచక్రపట్నంవచ్చికోటగవనిలో దిగి కోటలోవుండు వస్తువాహనాదులు దరోబస్తుఅమ్మించిలెక్కచూచ వరకు అర్థంచాలకపోయెను, తర్వాత తాలూకా అమానివేసి భోజరా జును మాణిక్యాలదేవిని కోటబైటికిసాగనంపిరి గనుక వారుకోటబైట పేదరాసిపెద్దమ్మ ఇంటికాడ భోజరాజున్ను మాణిక్యాలదేవిన్ని దాసీ వెంకటలక్ష్మిన్ని సేవకుడు సీతారాముడున్ను యీనలుగురు అక్కడ ప్రవేశించి తిమనొకర్లువచ్చి చుట్టునిలబడితె మేముకట్టుబట్టలతోవచ్చి నాము పూటగ్రాసం లేకుండాను నేనుమరల ప్రభుత్వంచేయునంతవాణ్ణి అయితే మీరుఅప్పుడువస్తురుగాని మీరుపొండని చెప్పిపంపెను, అంత రాజుకు కష్టమొచ్చెనని పట్ణములో భాగ్యవంతులయినవారు నెలదిన ములు భోజనాలు పెట్టించిరి.

వ. ఈ నెలదినములలోగా ఢిల్లీపట్నమునకు అనేకవృత్తరములు వ్రాసుకొనినారు రాజువ్రాసుకొసినదానికిఅర్జీలు నాడుపాలకించినవా డు కాడు సైనపట్నములోన వీరిని భోజనానికి పిలుచునారే లేకపోయి నారు సేవకుడు సీతారాముడుపిలిచి స్వామీ మనము జరుగుబాటుయే లాగు మహాప్రభో మనము ఈవేషముగాయున్నందున మనకు కాసు గవ్వలు అప్పుయిచ్చువారులేరని అన్నసంగ్రాసం యనేయిచ్చినడపెను, నేనుయేరాజునైన కొలువుచేస్తే యంతఅన్నంకద్దు యిక్కడయుంటెయిక నాకు యేమియున్నదని సీతారాముడు వెంకటలక్ష్మి చెప్పగనే తెల్ల వారుజామున లేచిపోయినారు తెల్లవారినతర్వాత రాజువిన్నావా నా మాణిక్యదేవి మనకు కష్టదినములు రానేవచ్చినవి. వుప్పాయమ్మెకాడ కట్టెలుయమ్మతిగను ఇక్కడ మంచితీర్థం యిచ్చేవారు లేరని అడవికి పోయి చెరివాకి మోపుకట్టెలను, మోసుకువచ్చి దాని అమ్ముకొని కాల క్షేపం చేస్తు తర్వాత పానుగంటి అడవికి వచ్చినారు.

వ. అచ్చట నొకమోపుకట్టెలు కొట్టుకొని పానుగంటి పట్నము నకు వచ్చిరి అచ్చట బహువిస్తారముగావుండాది మనము ఇక్కడ కాల ముజరుపవచ్చునని మాణిక్యదేవితో నీవుతూర్పువీధినివెళ్ళుము నేనుపడ

మరవీధి వెళ్లితాను మనకిద్దరికి తూర్పు వేపమ్మ(ఱి) చెట్టుముందునీవువచ్చినా అక్కడ నేయుండుము ముందు నేనువచ్చినాఅక్కడ నేయుంటానని సందు వీధిని వస్తువున్నాడు. ఆవీధిలో రాజుకట్టెవని కేకలువేయుచు వస్తువు న్నాడు ఆసందువీధిని కోటమీద ఒంటిస్తంభముమేడలో ఏడుగురప్ప చెల్లెండ్రుదురుగవచ్చి బారాఅని పగడశాలనాడుతున్నారు.

వ. యీరోజు రాజు కట్టెగోఅని కేకలుబెట్టగా తండ్రిమాట లాడినట్టుగా అలుకుడు కనిపెట్టి బాలనాగమ్మ ఆపడదానైపు తొంగి జూచి, యప్పసూర్యనాగమ్మ మనబాబువచ్చి యెన్నిదినములాయెనే ఎక్కడచూతామన్న మనబాబంటిమనుష్యుడగుపడలేదు ఆకట్టెలెత్తు కొచ్చే అతడుమనబాబు కదలికేనే అయ్యోచెల్లెమనముతల్లిదండ్రాదు లను పుట్టగానే మింగినాము మనుష్యులనలె మనుష్యులు లేరా అన గానే, అయినను అప్పు చూతాముయెవరోయి బండ్రటోతు ఆకట్టెలు మోసుకొని పోవువాడని యిటుల పిలుచుకరాపోయి అనగానె పనుగున వెళ్ళి పిలుచుకవచ్చెను యేడుగురువచ్చి పట్టుకొన్నారు ఆమోపులు దించిరి అయ్యో మీదేవూరు నీపేరేమని అడిగితే నాకు ప్రాపులేదు పల్లెలేదు అడవి వూరుఅయింది పుచ్చుకుంటె నెత్తితావనగా, తండ్రిని బాలనాగు నిండాగుప్పెట్టింది కండ్లారి పుట్టుమచ్చనుచూచెను, గట్టిగా నీపేరుచెపితేగాని నిన్నుబోనియ్యమనగా అమ్మానాపేరుముందరిభోజ రాజందురు యిప్పుడు కట్టెలరాజందురు, యెట్టిసుఖానికి కష్టమొచ్చె నని చెప్పగావితే, రాజా, నీకేమి కొమాళ్ళ కొమార్తెలు లేరా, కొమా రులు లేనలేరు. కుమార్తెలు ఏడుగురుండారమ్మా ఆచిన్నవాండ్లుపుట్టిన తొమ్మిదినెలలకు తల్లిచనిపోయింది నేనుమరలమూరుపెండ్లి యాడినాను తర్వాత ఆఏడుగురుబిడ్డలను అడవిలో విడిచిపెట్టినాను, ఆ బాలలు పోయినతర్వాత నాకు యింతకష్టమువచ్చెను అనగా

ఓరి పాపిష్ఠుమ్మడా నవభోజరాజా, ఘోరకుట్రదోహా నవాభోజరాజా మీబిడ్డలమూకామంట్రామేమూ,అర్థానఅడవిలో పండుకుంటేమేము బూరముద్దు మాపక్కలోపెట్టియు నీవుమాశిక్కెదేవి మీదకువెళ్ళితివా తెల్లవారగాను, మేముచూడగాను మాతండ్రి ముద్దయిపోయినాడు అంతలోఅని అడలసాగినాము, మావుసురు నీకు తప్పకతగిలేనా పెద్దకూతురు సూర్యానాగమ్మ రెండోకూతురు చంద్రానాగమ్మ

మూడోకూతురు ఉత్తరకన్యక, నాలుగోకూతురు దక్షిణకన్యకా,
ఐదోకూతురు పగడాలసంగమ్మ ఆరోకూతురు మునికన్యకేమి
యేడోకూతురు బాలనాగమ్మ, యేడుగురిని చూచెను ఆరాజు
కుప్పటంబువదెకు [illegible] మహారాజు, కం[illegible]ళ్ళు రాల్చెనుమహారాజు
బాలనాగకు [illegible] పుదకము తెమ్మనెను
కాగినవుదకము తెచ్చి [illegible], యేడుగురుకూతుళ్ళు వచ్చిరేమి
తండ్రికి [illegible], తలయంటిమరిస్నానము చేయించి
పట్టుదోవతులు [illegible], చేస్నుకట్టు [illegible]
బంగారుపళ్ళెము [illegible], [illegible] పగడనొక్కకూర
నెయ్యి [illegible], [illegible] భోంచేసినాడు
తాంబూలము [illegible], [illegible] పయపువేయించి
యేడుగురు [illegible], సుఖముగాను పెంచుతున్నదయ్యా

వ. [illegible] గా, అక్కడ మాణిక్య
దేవి [illegible] రాజు చెప్పిన మట్టిచెట్టు కింద కువచ్చి
[illegible] మగ [illegible] రాదు. యొకరి
మూల [illegible] దొరుకుతుంది, వకరిమూల
ముగా [illegible]. తన తో నేను పంచుకుతింటానని
[illegible] కట్టులమోపెత్తు
కొని మ [illegible] సాగిపోయెను.

[illegible] కార్యవర్ధిరాజుకును అర్జిపాడు
[illegible] బాలనాగు [illegible] తో చెప్పి
[illegible] అర్థానికి మీరు
[illegible] అంతట
రాజు [illegible] పన్నెండువందల
సిబ్బంది [illegible] కచ్చేరికిబోయి
సలాములు [illegible] ఓహో కార్య
వర్ధిరాజా [illegible] వచ్చినావా
లేక [illegible] వచ్చినావా అని అనగాను నిన్నుజూడవలెనని వచ్చి
నాను. అనగా [illegible] శీఘ్రముం సెలవిస్తామనెను.

వ. అంతట [illegible] రాజు మామగారి తాలూకా మీరేమో

ఖుమానీ చేసుకున్నాడట, అవర్తమానం విని ఆపైకమునకు నేను జామీను
నుండి తాలూకాజప్తి విడిపించవలెనని వచ్చినాననగా కార్యవర్ధి రాజా భోజ
రాజు మీ మేనమామా యెల్లానీకు మామ ఆయెను. ఆయనకుమార్తెను
నాకు ఇచ్చినందున మేనమామ ఆయెననగా, మీ మామ యాలోచన
తెలియనివారై అతను నాపట్నములోకి వచ్చి నాలుగు రోజులుండి
కచ్చేరికి రాక తిరిగి తనపట్నం వెళ్ళినాడు వాని తాలూకాను జప్తు చేయిం
చినాను. కోటను వేలము వేయించినా పైకము నేను తీసుకున్నాను. నీవు
వానికి జామీనుగ నుండనక్కర లేదు మా పైకము మాకు రాకపోతుం
దా గనుక ఎప్పటివలెనే వాని తాలూకాను జాగీరు చేసుకొమ్మనుమని
భోజరాజు పేరట పరమానాలు వ్రాయించి ఇప్పించెను.

వ. అంతట కార్యవర్ధిరాజు తనపట్నము వచ్చి ఆకాగితము తన
భార్యయగు బాలనాగు చేతికిచ్చెలు అది తీసుకొని తనతండ్రిని పిలుపించి
బాబూ నీవు వెళ్ళవద్దు తాలూకా మరల వచ్చింది యిదిగో పరమానా
తెప్పించినాను భూచక్రపట్నం నీవిక వెళ్ళవద్దు ఆ తాలూకా మీమీద
నుడంనించి అర్ధపానుగంటికి తెప్పిస్తానని నలుగురు తానేదార్లనుకుదర్చి
నాలుగుపరగణాలకు నలుగుర్ని పంపించి సాలుసాలుకి స్తీలుపోగా మిగిలి
నపైకం పానుగంటికి తెప్పించి భోజరాజుకిచ్చును.
కొన్నిరోజులు ఈలాగుజరగగను, రాజుగనుక మాణిక్యదేవి
పెట్టినమందులు యిరబారనేమి, దేహమంతా వుబుకపుట్టెనూ
గూర్చుండి మరి లేవలేకు రాజా, గుణము స్థిరము లేకపోయినాది
మందులచేత మంచమెక్కెరాజు, ఘనమైన వైద్యులు తీసుకొచ్చినారు
అనేకమందులు వేయించినారు, మందులమీదా మందు బారదేమి
కొన్నిదినములు మంచానయుండి, వక్కనాటివో కాలమందుగనుక
ఏడుగురియా కూతుళ్ళ పిలిచి, యికను ప్రాణము నిలువదమ్మలారా
అల్లుండ్లనప్పుడు పిలుపించమనెను, యేడుగురు అల్లుండ్రు దగ్గరకు వచ్చిరి
శిఖామోరులు ఇచ్చెను ఆరాజు, అపుకుతులసితీర్థము తెప్పించినారు
ఆతులసితీర్థము యిచ్చిరి రాజుకు, తెల్లపారజూచెను ఆరాజు
యేడుగురకూతుళ్ళజూచేను, యేడుగుర అల్లుండ్లజూచెను
కూర్చుండి మరి లేపలేకు రాజు, గుణము స్థిరము లేకపోయినాది
తన దేహం చాలించె రాజు, యేడుగుర కూతుళ్ళగను కాను

నాయనావోరి మమ్మాగన్నతండ్రి నీవయినవుఁటావు అనుకొంటిమయ్యో
నీకుమరణసిద్ధమాయెనని, గోడుగోడున దుఃఖపడుతారు
మంచిగంధపాతరువును తెప్పించి, రాజునుచక్కగ దానముచేసిరి
పదిరాత్రులుచేసెనమ్మలారా, దినవారాలు వెళ్ళబుచ్చినారు
సూర్యవంశమీరాజుతో సరిపోయె, అంతటకొన్నిదినములకై తేను
వారికి ఘుండికోటలోకార్యమొచ్చినాది, యేడుగురిమరి అన్నదమ్ములైన
ఘుండికోటకార్యానికిపోతారు, భోంచేసివారు ముస్తాబులయినారు
పల్లకిలైనా తయారుచేయించి, బైటపెట్టిరి బోయీలుగనుకాను

వ. అంతతలారివానిని పిలిపించి ఓతలారిరాముడా! మేమందర మున్ను ఘుండికోటకార్యానికి వెళ్ళుతున్నాము కనుక ఇక్కడ జంగమొచ్చినా, జోగివచ్చినా, అరదేసిపరదేసి ఫకీరువచ్చినా, భట్టువచ్చినా బ్రాహ్మణులువచ్చినను, సేరుబియ్యముడబ్బుయిప్పించి, పావుసేరుపప్పు యిప్పించు యింతకుమించి కోటలోనికిపోవడానికి యెవరికిన్ని సెలవి వ్వద్దు. యట్లాసెలవిచ్చి తేసీతల్లద్రుంచి హనుమంతుబురుజున కట్టివేస్తాము గనుక బహుజాగ్రత్తగా వుండవలసినదియని తలారిరామునికి దట్టంచేసి బాలనాగు పెనిమిటి కార్యవర్ధిరాజు తనభార్యవుండే మేడముందర ఏడు గిరులువ్రాసి, ఓభామా బాలనాగు దాసరివచ్చినా, జంగంవచ్చినా, భట్టుబ్రాహ్మణవగైరాలుభిక్షుకువస్తే ఈయేడుగిరులుదాటి భిక్షముపెట్ట వద్దు అట్లనేచెప్పిన హద్దుజెప్పి భిక్షముపెట్టితెకాశిలో గోహత్యచేసిన పాపానబోదువు మీతల్లిభూలక్ష్మిదేవిని చంపినపాపానపోదువనిదిట్టపరచి బాలనాగమ్మ పెనిమిటియగు కార్యవర్ధిరాజు తనయన్నలతోగూడి ఘుండికోటకుపోయెను, బాలనాగమ్మకథలో లక్ష్మీదేవమ్మ కథయును,

ప్రథమభాగము సమాప్తము.

శ్రీరస్తు

బాలనాగమ్మ కథ

ఉత్తరభాగము

వ. అదివరకు బాలనాగమ్మభానుగంటి శివునిపూజ యాతని మహిమచేత గర్భిణియైయుండగా, తనపురుషులు మొదలగువారు

ఘుండికోట కార్యానికైన, రాజులుగనుకనె తర్లిబోయినారు
ఏడుగురు మరివద్దిరాజు లేచి, మూగ్గురుమంత్రుల వెంబడిపెట్టుకొని
పన్నెండువేలా బలముదీసుకొని, ఘుండికోట కార్యానికి వెళ్ళిరి
రాజులు యేలే భూమిలోపలానా, నాగళ్ళపూడి గట్టుపుట్టినాది
గట్టుపుట్టగా ఫకీరుపుట్టేను, వానికిపక్క కోటనాయనా
లోపల, యేడువెండికోటలు, పదునాలుగుపైడికోటలేను
పైడిమేడలా పట్టనమూను, పన్నెండు స్తంభాల మసీదువున్నది
మసీదులోన మాయలఫకీరు, ఆరుపుట్లలో ఆర్వాంచదివేను
ఏడుపుట్లయేకాంతంచదివేను, మూడుపుట్లదేశు కాంచదివేను
వాడుయంత్రగాడు భల్ మాయగాడురా, నాలుగక్క భూతాలురనాయరా
ఏడువందలే యెంత్రభూతాలు, మూడువందలే ముక్కిడి భూతాలు
చిటికవేసితె దయ్యాలు లేచును, చిటికవేసిమంత్ర దయ్యాల లేపెను
చాకలిదెయ్యం దివిటిపట్టింది, మంగలిదయ్యము అద్దముచూపింది
కుమ్మరదెయ్యమే కూడువండెనేమి, గొల్లదెయ్యాం మేకలదెచ్చెను
ఎట్టిదెయ్యమే కట్టెలదెచ్చెంపే, లంగిదెయ్యమే కాళ్ళుగుద్దింది
ముసలిదెయ్యమే ముచ్చటచెప్పేనా నాగళ్ళపూడి గట్టుమీదనేమి
గంగురేగు వృక్షాలేవున్నవి, తూర్పునుంచి వకపక్షివచ్చినాది
పడమటనుంచియొకపక్షివచ్చినాది. ఆవృక్షముమీదకూకునగనూర్చుండె
ఆపక్షులతట్టుచూచెనుఫకీరు, వానికెట్టుండగా గాంధర్వసంగమ్ము
భామారావేగాంధర్వంగుభామా, నినుసేనువుండానుఫకీరా
అరెరెతూర్పేరి ముసలిదానవు ముసలిముసలిగద్దే గొణుగుతుంది
సన్నా నేనుగావల్లనులమిడికి, నేనుకీకి దయ్యాలవిధిని తెస్తాను
మీరాడెక్కకిలహాయిపెడతాను, ఇష్టముమీద తిన్నులమూతాను
పిల్లిపిల్లినే చంపెరఫకీరూ, కాల్చిగట్టిగ భస్మముచేసేను
యెడమకంటికి కాటుకపెట్టినా, అందేతిలో అంజనచేసేను
ఉత్తరభూమికి అంజనమేసినాడు, ఉత్తరభూమిలో తగినభామలేదు
దక్షిణభూమికి అంజనమేసినాడు, దక్షిణభూమిలో తగినభామలేదూ
తూర్పుభూమికి అంజనమేసినాడు, తూర్పుభూమికి తగినభామలేదు
పడమటభూమికి అంజనమేసినాడు, ఆభూమిలో భామదొరికినాది

పన్నెండామడ దూరమందున, పానుగంటివో పాట్నమందునను
పేకి యునిజనలోపల బాలమెఱసెనేమి, రావేరావేగాండ్లసంగోజి
నేను, పానుగంటివో పట్నముపోతాను, నీకుకులుకుకులుకుసవితిని తెస్తాను
ఎక్కడసవితి యేమిఫకీరా, భామరోరావే భామరోలేమా

వ. అరరేభామా యిక్కడికి పన్నెండామడదూరాన పానుగంటి
పట్నమందున భోజరాజుకూతుళ్ళున్నారు ఏడుగురుఅప్పచెల్లెండ్రు, వారి
పేరు సూర్యనాగమ్మ చంద్రనాగమ్మ బాలనాగమ్మ మొదలైనవారు
యేడుగురున్నారు

కడగొట్టుదె బాలనాగమ్మ, ఆ బాలనాగును చెరలో తెస్తాను
నోరీహంతికూడ నీఆయుసుకుంగాను, ఆరాజులుసుహ చెడ్డవారోయీ
నిన్ను మొద్దుయీటిలాకుమ్మిపోతారు, అరరెమాత్ లమిడగాండ్లసంగోజి
నీవునాకు యెదురుచెప్పతావా, మొలలోవున్న చూరిదీనినాడూ
అరెముక్కలగోసునా చెప లేగోతునా, అబ్బబ్బానీమనసురా ఫకీరా
నీవుయెక్కడపోతె నాకేమి, పొంగేపెల్లా కుంగేకొరకూకూ
దానియింటికే వెళ్లెనుసంగమ్మ, తాదాన రాజసందనాన.

వ. యీప్రకారముగా గాండ్లసంగోజి చెప్పినమాట వినకపోయి
నందున, నాగళ్ళపూడి గట్టుకిందనె మాలాలిపేట ఆపేటలోనే గాండ్ల
సంగు కాపురం

సంగాముమేకకు వచ్చెనుఫకీరు, ఫకీరురాగా సంగోజిచూచేను
పట్టుమంచం వాలీసువేసింది, యిదరా జి [illegible] జిఫకీరు
ఫకీరుతాను కొలువుకీరినాడు, మితాఫానా ఖావుసంగోజి
నకోనకో ఫకీరుసాహెబు, అరె రెమాత్ గోకానసంగోజి
బంగారునాసికపోయిమీరుపెట్టినూ, రెండువుట్లుగాగోధుమ విసిరేనూ
గోదుమపిండి నైన వంచేసేనూ. రెండువుట్లనో గొట్టెలువండింది
పందుంపెసరా పప్పువండినాది, రెండువుట్లనో గొట్టెలుతిన్నాడూ
పందుంపెసరా పప్పుదిన్న నేమి, ముష్టింనా నె తానెరఫకీరు
అమవడల్యొట్టాలు కళ్ళపట్టినాడు, అందునవారికి కైపేలేదాయె
తాటికాయంతా నల్లమందువినాను, అందునవారికి నిషాలేదోయీ
మొండికోట బంగ్యాకుపట్టెను, అందునవారికి మత్తే లేదోయి

పూసలపాటి గంజాయి తెచ్చేను, మూడువుల్ల గంజాయినలిపేనూ
బంగారువుక్కా చేతికితీసేను, భంగిచిలుముతే రెండుకొట్టినాడు
అదిమూడువుట్టుల వకభంగిచేసి, గటగటగట గంజాయిపట్టేను
పకీరువాడు గంజాయిపడుతుంటె, పడమటభూమిని సోకుపల్లెలోయీ
యేడుపల్లెలే యెండిసట్లువుండె, గంజాయిపట్టిన గడియకుసాయసా
మంచిమంచిడాహిరిబుట్టెను. అరెరెవహ్వారె బాలనాగోజి
కోమలాంగి నాకోర్కెదీర్చేవా, అరె ముద్దుకోమలి ముద్దుపెట్టెనా
నేను వేషాన నాగును దెత్తునూ, వారికి వేషాము కూడివుంటదేమి
కులవృత్తివేషము తానువేసినాడు, ఫకీరు వేమందీర్చికట్టినాడు
డోరీలకుళ్ళాయి నెత్తికిబెట్టేనూ, కంబలిచింపి మెడకుజుట్టెనూ
లుంగీగుడ్డా మెడకువేసినాడు, భంగీనూరేక క్రరచేతపట్టెనూ
బంగరువుక్కా చేతబూనినాడు, చేతిని పాలాపూస కట్టినాడు
కాలికిపాలాపూసకట్టినాడు, ఫకీరుపూసలు మెడనువేసినాడు
అద్దములోపల నీడచూచినాడు, అరే యీవేషాన నాగును తేలేను
యీవేషము కూడియుండలేదు, యిదినాకు తగివుండలేదు
మల్లా మంచివేషమేసినాడు, బ్రాహ్మణవేషం తీర్చికట్టినాడు
ఆరుపోగుల జంజ్యమేసినాడు, బుడ్డిచెంబుగా చేతబట్టినాడు
కుళ్ళాయిగుడ్డ మొలకుజుట్టినాడు, పంచాంగమూ సంకబెట్టినాడు
అద్దములోపలనీడచూచినాడు, అరెమాత్ బాపనవేషంతగివుండలేదు
మల్లామంచి వేషమేసినాడు, కోమటివేషం తీర్చికట్టినాడు
రెండువేళ్ళా గంధముపెట్టెను, మూడుపోగుల జంజ్యమేసినాడు
చిల్లరమల్లర సంచికిపట్టెనూ, దండితెరానూ చేతబట్టినాడు
అద్దములోపల నీడచూచినాడు, యీవేషము తగియుండలేదు
మల్లాయొక్క వేషమేసినాడు, పాములవేషం తీర్చికట్టినాడు
వెంకటగిరి పాగజుట్టెను, మూడుపేటల పూసలుగట్టెనూ
కాలికి నీలిదారముగట్టెను, పాములపెట్టెలు కావిడిపెట్టెను
నాగస్వరము నోటబట్టినాడు, యద్దములోపల నీడచూచినాడు
యీవేషాన నాగును తేలేను, ఆవేషము కడగా తీయించె
మల్లామంచి వేషమేసినాడు, బాల్యపాయం జంగమునేమి
జంగం వేషం తీర్చినాడు, చంద్రాకాంతి తలపాగజుట్టినాడు

చేర్చుక్క వోబొట్టుపెట్టినాడు, సూర్యబిళ్ళలూ చంద్రబిళ్ళలేమి
రుద్రాక్షలకిరీటమమ్మయ్యా, రూఢిగశిరమున ధరియించినాడూ
నీమాజామాయుంగిదొడిగినాడూ, బంగారుజరీలుపల్లవయి తేను
నడుమునగనుకా వాడుకట్టినాడు, విభూతిజోలెలు చంకబెట్టినాడు
యుద్ధములోపల నీడచూచినాడు, నదేమూర్ఛగొని దబ్బునపడ్డాడు
తనమూర్ఛతే తానుదెలుసుకొని, అరెవహ్వారె బాలనాగోజి
నాకుజిక్కినావె బాలనాగోజి, అరే, యీవేషాన దక్కినాదినాకు
హరహర, శివరాత్రియాజంగాలమంటాడు, సంకరాత్రిజంగాలమంటనేమి
ఈవేషాన భామను తెస్తాను, ఆవేషంతీసి [illegible]
రావేభామా గాండ్లసంగోజి, నేను పానుగంటివో పట్నంపోతాను
నామేలుభద్రం మసీదుభద్రదాము, నాకోటల్ కొగల్పదినమన్నడేమి
నీపాగరంతాయణుగుతుందపోరా, నిన్నుపానుగంటిలోపూడ్చిపెడతారు
పచ్చితురకలావంటి రాజులేమి, యమనూత్ నమిడి గాండ్లసంగోజి
జాతిలేకో మారోయన్నాడు లకిడీతీసుక మారోయన్నాడు
యబ్బబ్బాపీ మనసురఫకీరా, నీవుయెక్కడ బోతేనాకేమి
వాడు, మాయపల్లికె సవారిసాగించె, వెనుకకొమ్మల బోయిలున్నారు
ముందరకొమ్మలబోయిలున్నారు, వాడుమంత్రకాడు బలమ్రయకాడేమి
సవారిమార్గము ఆమొరఫకీరు, నాగళ్ళపూడి గట్టుదిగినాడు
పానుగంటికి బాలుడుదిగెను, చిక్కచీకటి వనములు గడిచె
వ్యాఘ్రపులులు వనందాటెనూ, ఎయనవాది పట్నమొచ్చినాడు
చిలుకవాడియా పట్నమొచ్చినారు, గంగవాది పట్నమొచ్చినారు
పులిరాజుయా పట్నమందేమి, పానుగంటి చేరవచ్చినాడు
పానుగంటివోపడమటతట్టూన, బోడకాయువో వనములో దిగినాడు
జంగంవేషం దాల్చుకున్నడేమి, శంఖూగంట చేతబట్టినాడు
వెండిబెత్తాము పైడిబెత్తాము, రాగిబెత్తాము జోలిలోపెట్టేను
హరహర, సంకరాత్రిజంగాలమందురు, శివరాత్రియాజంగాలమంటారు
పానుగంటి దరవాజకొచ్చెను, బొంబోమ్మని శంఖుపూరినాడు
కోటలోపల రాజులుతేరోయీ, వారుకళింగమేలే ఘుండికోటకేమీ
కార్యానికి వెళ్ళిరిరాజులూ, తలారిరాముడు కోటకావిలయ్యా
మళ్ళిబో[illegible]వగాదనాడు, ఘణఘణఘణఘంటవాయించినాడు

యాశంభునాదమే విన్నాడురాముడు, యక్కడనుంచిపరుగెత్తివచ్చి
శరణ్యమయ్యావో జంగమదేవరా, యల్లనగానే మాయలఫకీరు
వర్ధిల్లరాతలారిరాముడా, మాశివునికిని శివపూజలేదురా
మాగురువుకేగురుపూజలేదురా, నేను కాశీయాత్రను వెళ్ళుతున్నాను
నాకు కొంచెము బిక్షమిచ్చేవోరి, యబ్బానేను సెలవియ్యలేను
మారాజులు చెప్పినభాయిదున్నదయ్యా జోగివచ్చినా జంగంవచ్చినా
భట్టువచ్చినా బ్రాహ్మణుడొచ్చినా, సెలవియ్యకుడ చ్చేయిస్తాను
యింతకుమిక్కిలి సెలవుకున్నదయ్యా, యబ్బావినరా తలారిరాముడా
యిక్కడ నేను కలకాలముండగా, నేనుయిచ్చుగా భిక్షమె తవలె
ఈపూటకువుండి వెళ్ళితానయ్యా, యింతమాత్రము సెలవిస్తావయ్యా
రాజువింటే నన్ను చంపుతాడు, నిజముగా చెప్పుతానురాముడా
నీకుగట్టిగా చెప్పుతానోయి, గట్టిగాను తలారిరాముడా
నాకుబిడ్డలు లేకుయున్నారు తెలిసినాను, పూర్వకాలము శంభునా పేరు
భాగ్యవంతుడనయ్యా, నేనుబిడ్డలులేనిరాముడా
బిడ్డలు పుట్టితేజంగమయ్యా, కొడుకులు పుట్టి
కొమాళ్ళవచ్చే కొడుకుజంగమయ్యా, ఆంటూన రాజవందనాన.

వ. ఇట్లని మాయలఫకీరువాడు మర్మముగా చెప్పగా, అయితే
జంగమదేవరా! యిటువంటి యెవరికి యిచ్చినావయ్యా సంతానమనగా
నేనుయెవరికిని యిచ్చినది సకేమిలేదు, యిది ప్రత్యక్షముగానే
సగుణముకలగుచున్నది నేను యిచ్చినాను సంతానమిచ్చినది నేనేరా,
యిందుకు దేనికిదెనములు కావలెనారావలెనని చెప్పగా, మాకోటలోని
ఘటుపు వైద్యముచేయుటకు మాచెల్లెలు నాగమ్మకు సంతానముగలగవలెనని
కోరుచున్నది యిందుకు నాకొక శక్తి మూలము కొరకు
శరణుయిచ్చు జంగమదేవరా నాకేమున్న సంతతియిస్తావు
నీమహిమ చూపక కోరిన రాముడా నాకుయింకా దానికి రారా రాముడు
కోరినంత సంతోషమున్నను వొప్పినంతలో ఫలముయిస్తును
బిడ్డలకుపండు అరిషడ్వర్గము భిక్షమునకు పరుగొచ్చినాడు
జోలెలోని విభూతితీసినాడు తలారిరాముని నోట్టబెట్టాడు
గుప్పెడు విభూతి చేతిలోపోసెను యేర వోరి తలారిరాముడా
నీకు యేమగు భాగ్యలువుండేగా యేమగూటికి నోట్టబెట్టవో

యేదుయింతలు నోట్లోపొయ్యారా, నీమేడలోమిద్దెలో కొంతచల్లరోరి
కోటపెడల్పు చల్లరవిభూతి, బావులనిండా వెయ్యరవిభూతి
నీగంపలోగాదెలో కొంతవేయరోరి, యిండ్లమీదనే కొంతవేయరా
తలారిరాముడు పరుగువొచ్చినాడు, యేదుగూరి భార్యలబిలచేను
నేటికి యివకు ఫలము దొరికినాది, దేవుడువలెను జంగ మొచ్చినాడు
ఆపద లేని సంతుయిచ్చెభామా, యేదుగూరికి నొష్ట బెట్టినాడు
యేదుయింతలు నోట్లోవేసెను, మేడ మిద్దెల చల్లుకున్నడోయీ
కోటబరణము జల్లెను విభూతి, భావులలోనె కొంత వేసినాడు
గంపలగాదెల కొంతచల్లినాడు, యిండ్లమీదనే కొంతజల్లినాడు
కావుపామరమీద కొంతజల్లినాడు, చేతులవిభూతి దులుపుకున్నడేమీ
తననుగట్టిగా నదుముకున్నదేమి, తలారిరాముని జుట్టొనమ్మయ్యా
జుట్లొత్తొమ్మిదిమంది పుట్టినారు, వాళ్లుపుట్లుతానె బువ్వఅడుగుతారు
బాబూమాకు ఖునాడాలురె నాయనానాకు పప్పులుబెట్టరా
ఓయెక్కడిపిల్లలు యేడపిల్లలోరి, పుడతానె వీరు బువ్వఅడుగుతారు
జుట్లుకొంచెము గులగులబెట్టేను, నెత్తినిగుడ్డదీసి నేలకొట్టెను
పరుగుపరుగుల యింటికివస్తుంటె, మూడువందలే యెదురుగవస్తారు
బాబూమాకు పప్పులు తెచ్చేవా బిడ్డలుగలవారికి యిల్లాగెగాబోలు
సంతులేకుంట సుఖముగ నాయన పరుగుపరుగున యింటికొచ్చేడు
యేదుగురివో భార్యలొద్దాను నాలుగుమూడు వందలుండెను
అమ్మామాకు అన్నంపెట్టవే బాబూమాకు పప్పులుపెట్టర
అవతలరాగా యివతలరాగాను, పన్నెండుపుట్లు శనగలు తెచ్చారు
నడివీధిలో పోగుచేశాడు, మనిషికియొక్క గింజరాలేదు
కోటలుయెక్కి కేకలుపెడతారు నూరెలవెంబడి వేలాడుతారూ
దూలాలునిండా యిరుక్కవుంటారూ, వోరిసీబిడ్డలు గెడ్డాలుచేరాను
వక్కనాటికే మాసుకతిన్నారు దేశంతిరిగె జంగందేవరా
నాకొంపకుయేమోసిభృపోసేనేమీ నాకొంపకుయేమో వంపులుతగిలేను
పాతికపుట్లా బియ్యామొదంచాడు, బంటుకుగుప్పెడు పెడదామంటాడు
గంపమెత్తి తీసెనురామూడూ, బియ్యములేవు యేమిలేనయ్యా
గంపలనిండా పిల్లలెవ్వుండారు, వీళ్ళుయెక్కడ బిడ్డలునాయన
నాకు వొంటికిధర్మ మొచ్చెనేమి వీండ్లకుయేమి పెట్టుదునునేను

పదిపుట్లవో పాతరయున్నాది. అదైనమరి తియ్యండోయి
తలారునొచ్చి పాతరదీసిరి, బెత్తుకాడికి తీసిరమ్మలారా
ఒక్కొక్కడుగ బయటికివస్తారు, పాతరనిండాపిల్లలునాయనా
బాబూమాకు పప్పులుపెట్టూరా, మీబాబుచచ్చాడనుకోండి
వీళ్ళుయెక్కడ పిల్లలునాయనా, నన్నుగట్టిగ బ్రతుకనివ్వరేమి
నేనుబావిలోపల దూకుతానంటాడు. బావికాడికిపరుగువవచ్చేను
ఆ నూతినిండుగ పిల్లలునాయన, బాబూబాబూపప్పులంటరేమి
వాండ్లకూడా వెంబడిపడ్డారు, మొలలోవున్న బాకుతీసినాడు
బాకుతీసుకొని పొడుచుకోబోయేను, బాకుఇద్దరు పిల్లలాయెనేమి
చావనివ్వరు బ్రతుకనివ్వడోయీ, వానికిచెడ్డకోపమొచ్చినాది
జంగమదేవరబసకువచ్చినాడు, జంగమునిమీద పురిమిచూచెనేమి
అబ్బీరారా తలారిరాముడా, నీకేమైన సంతుగలదయ్యా
నీవంతుమరి కొల్లకోనుతండ్రి, వక్కనాటికే సుకతిన్నారు
నీబిడ్డలు గెడ్డలుజేరాను, బిడ్డలువద్దు జంగమదేవరా
నీకుకోటలోనికే శల్యాలుయిస్తాను, సంతుమిచ్చుటచాలిందా రాముడా
వక్కనాటికే చాలునయ్యతండ్రి, జోలెలోదివిభూతిదీసినాడు
తలారిరామునినొష్టబెట్టినాడు, నీవు పరుగుపరుగున యింటికివెళ్ళరా
నీకుతగినంత సంతేవుంటుంది, వాడుత్వరముగనుయింటికొచ్చినాడు
యెక్కడిపిల్లలు అక్కడపొయ్యేరు, యేడుగురికో భార్యలొద్దాను
ఏడుగూరిపిల్లలున్నారూ, యింతెచాలు సంతురనాతండ్రి
జంగమదేవరవద్దకొచ్చినాడు, రావయ్యావో జంగమదేవరా
నీకుకోటలోనికి శల్యాలుయిస్తాను, రద్దిలేకుండా వెళ్ళవయ్యానీవు
రద్దిలేకుండా వెళ్లిపొయ్యేది, రద్దిచేస్తే తలలేపోతావి
యిట్లనిచెప్పగ మాయలఫకీరు, నీకుభయమును లేదురరాముడ

స. ఐతే జంగమదేవరాఉదరవాదకాడ నేను శల్యాలుఇస్తిగదా యికఆరుదరవాజలున్నవి, మొట్లుగడచిపోతావవగానే, అక్కడ యేమిఅడ్డువున్నదనగానే, రెండోదరవాజా పెద్దపులికావలి, ఐదో దరవాజా ఈనినఆవుకావలి, ఆరోదరవాజాసింహముకావలి, యేడోదరవాజాబాందిలీలుపారా, యివిమొటు గడచిపోతావసగా, మాయలఫకీరు

తలారిరాముడ పోగలిగిన పోతాను, లేకుంటేతిరిగిమళ్ళివస్తానురా
రాముడా అనిచెప్పి మాయలఫకీరువాడు
చిటికవేసి దయ్యాలలేపినాడు. అడవులమీదికి పంపెను ఫకీరు
అడివిమేకలా తెప్పించినాడు, పుట్టకూడుమరి తెప్పించినాడు
చాపకట్టలే తెప్పించినాడు, పెరుగన్నము తెప్పించినాడు
పొగడతీగలే తెప్పించినాడు, యివియన్నియు జోలెలోపెట్టెనూ
పానుగంటి దరవాజదాటెనూ, పెద్దపులుల దరవాజకువచ్చెను
అదిగోండ్రమంటూ పైకిదూకినాది, మేకపిల్లనే నోటికిచ్చినాడు
యెలుగుబంటు దరవాజకువచ్చెను, అదిగోండుమంటూను పైకివచ్చినాది
పుట్టకూడుగ ముంగలపోసెను, ఆదరవాజ గడచివచ్చినాడు
చిరతకుక్క దరవాజకువచ్చెను, భూభుమంటను పైకివచ్చినాది
పెరుగన్నము ముందువేసినాడు, ఆదరవాజకడకువచ్చినాడు
యీనినఆవు దరవాజకొచ్చినాడు, రంకువేసి అది పైకిమికినాది
చాపకట్టు నోటికిచ్చినాడు, ఆదరవాజగడచివచ్చినాడూ
సింహామున్న దరవాజకొచ్చినాడు, అదిఘోరమైన గర్జనవేసింది
పొగడతీగెలు నోటికివేసెను, ఆదరవాజా గడచివచ్చినాడూ.
బొందిలీల దరవాజవచ్చెను, సభాకట్టు కట్టెనుఫకీరు
ఆసాకుక్కవక్క విభూతివేసెను, వాళ్ళకు నిలువుకండ్లబడ్డావి
దరవాజకడకువచ్చినాడూ, పానుగంటివీధికివచ్చేడు
వీరిమేడలముందర బావియున్నదేమి ఆబావికాడనేశంఖుపట్టినాడు
పిల్లలంతా గుంపులుగూడిరి, యిసుకాపట్టి పప్పుచేసినాడూ
చిల్లరపెంకుల వరహాలుచేసెను, చిల్లరరాళ్ళుమరి మొహరీలుచేసెను
పుల్లపట్టిమరి పాములచేసెను, దొడ్డవాడవు జంగముదేవరా
నీపేరేమని పిల్లలడిగినారు, నాపేరుమరిగాడిపాపయ్యా
దిగ్గునరావయ్యా గారడిపాపయ్యా, రాజులులేరు బహుమానందొరకదు
మీరాజులూమేడకుపోయారి, ఘండికోట కాన్యానికిపోయారి

వ. అంతట ఆరుగిండ్లకుపోవలయునని జంగందేవరముస్తాబవు తున్నాడు ఆరోజుకు బాలనాగమ్మ యేడుదినముల బాలింత వీరణాలవు రిటిలోయున్నది. యీఆప్తులప్పలు దగ్గరవుండేదాసీలు బాలనాగమ్మదగ్గర కావలియున్నారు. వీరికి మంచినీళ్లులేకపోయినవి. తెమ్మంటె తెచ్చేది

వారు కానామందికలరు, మనవాకిటనే బావియున్నది. మనమేనీళ్ళకు వెళ్ళుతామని ఆరుగురున్ను వెండిబిందెలు చేతపుచ్చుకొని బావికాడికి వస్తుయున్నారు.

వాడుమంత్రకాడురా మాయలఫకీరు, ఆరుగురుని రాకలూనూచేను
ఆబిందెలునిండా వరాలుచేసేను, యెంతవొడ్డవో జంగ ... ప్పయ్యా
యింకామనకు భాగ్యమిచ్చేను, ఓరుగంటిలో శంభుడుకాబోలు
బాలుడుపుట్టిన వేళమంచిదమ్మా, బిందెలుతీసుక వెనక్కుతిరిగిరి
తోడుపట్టుకొని బిందెలుపంచిరి, బిందెలునిండా చిట్టిపరాళ్ళోయి
బిందెలునిండా చిల్లపెంకులేమి, అంతమాయ జంగమన్మాలా నా
వీడికియెవ్వరు సెలవులిచ్చినారే, ఆలాగున అనుకుంటేను
సూర్యనాగమ్మ మేడకొచ్చినాడు బొంబొంబొమ్మ శంఖుపట్టినాడు
చాటకొంగున చారెకుముత్యాలు, జంగమదేవర భిక్షమన్నాడు
జోలెలోని విభూతితీసినాడు, తందాన రాజనందనాన.

వ. గారడివానికి, కట్టుమోతువానికి, బాలింతరాలికి పసిబిడ్డ తల్లికి మాబసవన్నవిభూతిపెట్టితే, భూతప్రేతపిశాచములు పారిపోతవి బ్రహ్మరాక్షసులణగిపోను సాంబమూర్తి కరుణాకటాక్షంకలిగి గురు కటాక్షంకలిగి వర్ధిల్లవలెనని గోరెను విభూతి నొసటబెట్టెను

ఆరుగూరియా మేడలకొచ్చేను, ఆరుచోట్ల భిక్షమడిగినాడు
కడగొట్టుది బాలానాగమ్మ, బాలనాగు మేడకొచ్చినాడు
భొంభొంభొమ్మని శంఖుపట్టినాడు, దాదులుగట్టిగ భిక్షముతెచ్చిరి
యింటికిని యిల్లాలనన్నాడేమీ, నేనుయింటికి యిల్లాలనుగానయ్యా
నగరుకునేనూ దాసీనన్నాది, ఆరెహూత్, దాదులచేతను భిక్షముట్టను
మాసాంబమూర్తికి అర్పితములేదూ, నాకుబాగా అర్పితములేదు
నేను గట్టిగ కొంచకపోవాలె, యిట్లనిఅడుగగ దాదులుగనుకాను
ఆయ్యోబాబూ జంగమదేవర, అంటుముట్టుతో నాగమ్మవున్నాది
నీకెట్లాగు భిక్షంపెడుతుంది, మీజంగాలకు అంతేనన్నాడు
అరె, బాలనాగమ్మకు సంతుయిచ్చినాను, నాకుముష్టి పెట్టకపోతేను
యిచ్చినసంతు తీసుకపోతాను, దాదులుగడగడ జంగముకాదమ్మా
బాలనాగుతో విన్నవించినారు, యిన్నాళ్లొచ్చే జంగములుకాదమ్మా
నీవు ముష్టిపెట్టితె పట్టుకపోతాడు, లేకుంటేను మరి బాలునుచంపూను

అట్లని అందరు పలుకుచున్నరమ్మా, ఈమాటలువింటాన బాలనాగమ్మ
గడగడగడ వణికెనమ్మలారా, అయ్యోరండే దాదులారమీరు
దేశంతిరిగే జంగందేవరా, వారితో మనకు పంతమెందుకమ్మా
నాబిడ్డను చంపిపోతడేమో, నేటికినాకు రవ్వగలిగెనేమో
దాదులారమీరు వుదకముతోడండి, అప్పుడు భామాస్నానమాడెనమ్మ
తన యేడువరాల నగలుపెట్టినాది, నారబందము చీరగట్టినాది
చాటకొంగున సేరుముత్యాలు, జంగమయ్యకు భిక్షంతీసుకొని
ఘల్లుఘల్లున వస్తావున్నది, బాలుడు యేక పోరుపెట్టినాడు
నాయనపూరుకో బాలవద్దిరాజా, జంగమదేవర ముష్టికొచ్చెనయ్యా
భిక్షముపెట్టి దబ్బునవస్తాను, దాదులారమీరు జోలలుపాడండి
చిచ్చోల్లా చిన్నవద్దిరాజా, నాయనపూరుకో బాలవద్దిరాజా
బాలుడుయేమని దుఃఖపడుతుడయ్యా, అమ్మావినవే బాలనాగమ్మ
జంగమదేవర వాడేనాతల్లి, నాగళ్ళపూడి గట్టుయేలేవాడు
మాయలగాడు మాయలఫకీరూ. వాడికినీవు భిక్షంపెట్టవద్దు
ఫకీరువాని పాలైపోతావు, మాతండ్రులా దూరాననున్నాడు
మాకూతల్లికి దూరమాతదేమి. ఘోడుఘోడున దుఃఖపడుతాడు
బిడ్డమాట తల్లికితెలియావు. తల్లిమాటలె బాలకు తెలిసేను
నాయనపూరుకో బాలవద్దిరాజా, యేడుగిరుల కాడికివచ్చేను
ఆగిరిలోపల ఫకీరువున్నాడు, యివతలగిరిలో నాగమ్మవున్నది
ఇందవయ్యా ఓజంగమదేవరా, భిక్షంపట్టుము జంగందేవరా
యేడుగిరిలె దాటిరావలెనూ, నేనుగట్టిగా భిక్షంపట్టాలె
గిరిదాటినే భిక్షముపెట్టుము, నాది పజ్ఞచూడమంటడోయీ
బాలాతొట్లో చావగావలెను, నేవిచ్చినసంతు తీసుకవెళ్ళేదను
అయ్యోబాబు జంగమదేవరా, నీవుతండ్రివి నేనుబిడ్డనయ్యా
నీమనుమడు పోరుపెట్టనేమి, స్తన్యపాలము నిలుపలేనుబాబూ
గట్టిగనీవు భిక్షముపట్టుము, మరల తిరిగి వచ్చెనాగమ్మ
బాలునితొట్టికాడకొచ్చేనేమి, కావుకావున పోరుపెట్టినాడు
మొన్నడులేని పోరువచ్చెనేమి, తనిచిటికవుంగరం తీసివేసేను
బాలునిచేతికి యిచ్చెనునాగమ్మ, తందాన రాజనందనాన.

వ. అప్పుడు బాలుడు ఏడుపులో యేమనిచెప్పుతున్నాడు మా

తాతజమామునిరాజు అడవి వేటకు వెళ్ళినాడు, ఆఅరణ్యమందు మహాంకా
ళిదుర్గికి అనేకదినములమంటపోరుబడిపోట్లాడుతుండగా, ఆమార్గముగా నె
వెళ్లుతూ వారియుద్ధము చూస్తుపోతుయుండగాఅక్కడ బ్రహ్మవిష్ణుమహే
శ్వరులుఅంతకుముందు ఆయుద్ధముచూస్తుయున్నప్పుడై పోజమామునిరా
జాయీదుర్గిన్ని మహాంకాళిన్ని నిర్నిమిత్తముచేత కలహం చేస్తువున్నవి
వారికలహము నివారణచేసి పోవయ్యాఅనగానే, ఆదిశక్తులే వాటికల
హము. నేనునివారణచేయబోతె. నన్నుచంపితే నేనుఏమిచేయగలను.
పడమటపొలిమేరనుండేదిదుర్గి తూర్పుపొలిమేరనుండేది మహాంకాళిగను
తూర్పుపొలిమేరకుదుర్గినిరాకుండా మనపొలిమేరకుమహాంకాళినిరాకుం
డా వాటికివొక హద్దుఏర్పరచినయెడలవాండ్లా యిరువురికీ కలహముకుదు
రుతుందిఅనగానే అప్పుడుఎనబై మూరలపద్దం తెప్పించి తూర్పుపొలిమే
రకు పడమరపొలిమేరకు సరిసగముగాకొలిపించి నడుమపొలిమేరరాయి
పాతించి ఓదుర్గి ఓమహాంకాళీ, ఈనిలువురాయిదాటి నీవుతూర్పు పొలి
మేరకువెళ్ళవద్దు పడమటిపొలిమేరకునీవు వెళ్ళవద్దు మహాంకాళిఅని చెప్ప
గా అక్కడికిద్దరుసమ్మతించిరి తరువాతరాజు చక్కావస్తున్నాడు, అ
ప్పుడుపైన యుద్ధమునిమాపాజాస్తుండే బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు
ముగ్గురువచ్చిఒకచంద్రాయుధము మాతాతగారైన జమామునిరాజుకు
తెచ్చినారు. అది తెచ్చి లక్ష్మివిలాసములోనుంచిన బాకునుక అదితీసుక
వచ్చి నాతోట్టిలోనుంచితివా,

ఫకీరుడాణ్ని వరుకుతానన్నాడు, యీమంత్రకాణ్ని పొడిచెదనన్నాడు
యీబిడ్డామాట లేత లిక్కి తెలియావు, నాయనపూకుకో బాలవద్దిరాజా
దాదులారసముదాయించండే. నాలుగుగిరులుదాటివచ్చినాది
యిక నైనానేనుభిక్షపెట్టవలె, మూడుగిరులుదాటిరానలెను
నేనుగట్టిగభిక్షముపెట్టవలె, మూడుగిరులుదాటివచ్చినాది
బాలనాగు నేచూచెనుఫకీరు, మూర్ఛపోయిదిగునపడ్డాదూ
తనమూర్ఛ లేతాను తెలిసికొని, అప్పుడుభిక్షముజోలిలోపెట్టెను
జోలెలోనివిభూతిదీసెను, బాలనాగుకేనొసటపెట్టెను
నిన్ను శాంభమూర్తిరక్షించుగాక. భిక్షముపెట్టిగిరుదమళ్ళింది
వాడిదగ్గరమూరడే బెత్తాము, వెండి బెత్తామునుశిరస్సునమంచెను
భగ్గునభస్మందా యెనాగమ్మ, భస్మమయ్యిబూడిదయ్యెనయ్యా

ఆబూడిదనంతా పోగుజేసినాడు, రాగిబెత్తము పైన బెట్టేను
నల్లకుక్కగా నాగును జేసేను, కుక్కనుజేసి విడిచిపెట్టినాడు
బాలునియొక్క తొట్టి చుట్టును, కంయో కంయో అరవసాగెనేమి
అరేబైరి అవుమన్నడయ్యా, ఫకీరువద్దకి పరువునొచ్చినాది
డాల్ రోటి ఖావుమన్నాడు, పప్పుముట్టదు రొట్టెముట్టదు
వానికిచెడ్డా దిగులుపుట్టినాది, దానిమెడకు కోడంపెట్టెను
కుక్కకోసం చేతపుచ్చుకోని, పానుగంటి దరవాజకొచ్చేను
తలారిరాముడక్కడవున్నాడు, బాగావున్నది జంగందేవరా
నిన్నటనుంచి అల్లెయున్నావా, రాజులు[illegible]
పోయేటప్పుడు కుక్కలేదేమి, వచ్చేటప్పుడు కుక్కయున్నదేమి
మాకిక్క పోనివ్వనన్నాడు, అబ్బివిరా తలారిరాముడా
నేను కాశియాత్రపోతువున్నాను, యిక్కడనీవంటిన్యాయస్తుడున్నాడు
కూడపోదము రమ్మనియంటేను, నాకు ఘట్టిగా తీరిక లేదనెను
నేనుకుక్కని స్తుతీసుకపొమ్మనెను, దీన్ని కాశిలోపల ముంచుకరమ్మనెను
పెంచునందుకు కొంతపుణ్యమేమి, కొంతపుణ్యము నాకుజెందునయ్యా
అలాగంటూ కుక్కనిచ్చేనూ, యింత లేదు నీకుక్కను బోనివ్వను
చెడిపోతావు తలారి రాముడా, చెడిపోతేనె ముందుపేచెడ్డాను
పన్నెండువుల్ల కనగలు చెడ్డాను, పాతికపుట్లబియ్యం చెడ్డాను
ఇంక నేను యేమిచెడుతాను, జోలెలోని విభూతితీసేను
తలారిరాముని పైనజల్లినాడు, తలారివక్క రాముని కమ్మయ్యా
వెట్రివెట్రి భ్రమలు పుట్టెనయ్యా, పోలేరమ్మ శివారు పట్టేను
అడవులమీద పసువులుతోలేనూ, వానికిదెయ్యమువచ్చిపట్టెనమ్మలారా
అడవులవెంబడి రాముడెళ్ళినాడు, ఆసందడిలోనే జరిగి వెళ్ళినాడు
కుక్కనుతీసుక జరిగిపోయెనయ్యా, మూడోనాటికి నాగళ్ళపూడి
నాగళ్ళపూడి గట్టుకొచ్చినాడు, ఆగట్టుక్రిందనే మాలాలిపేటా
పేటదగ్గర మఱ్ఱిచెట్టున్నాది, తందాన రాజనందనాన.

వ. ఆమఱ్ఱిచెట్టుక్రిందకుక్కను నిలువపెట్టెను వెండిబెత్తముపైన బెట్టెను.అంతలో భగ్గున భస్మమై బూడిదఅయినది,ఆబూడిదనంతాపోగుజేసి,
పైడిబెత్తము పైనాబెట్టేను, ఘల్లుఘల్లునా గాజులుకదిలేను
అందెలమువ్వల బాలనాగమ్మ, కొమరుగన్న కోమలాంగిభామా.

[illegible] బాలింతరాలు, బతుకుతున్నది బాలనాగమ్మ
[illegible] ముద్దుగారి మున్నుదెబ్బ [illegible]
[illegible] బాలనాగమ్మా, అయ్యో బాబూ నన్ను విడిచిపెట్టరా
నీవు [illegible] [illegible] [illegible], నీ మాయ [illegible] బాబూ
[illegible] బాబూ నన్ను విడిచిపెట్టరా
అని, [illegible] నిన్ను [illegible] నాకు గొంచెపు వరములు [illegible]
ఆ యెన్నాళ్ళకైనా మాయలఫకీరు, నీ మాయల మర్మము నాకు దెలిసెనయ్యా
నేను పన్నెండేండ్లు వ్రతము జేస్తినాను, నా పన్నెండేండ్ల వ్రతము చెల్లి నేను
నీవు చెప్పినా మాటలు వింటాను, నీకైనా పాణము నీకే అవుతుంది
ఇతరులకైనా కాబోమరోరి, కాదు కూడదని మూర్ఖంగా వో స్తను
వరణిగోరకే శాపం పెడుతాను, పుటుక్కుమని తలపగిలి చస్తావు
బాలనాగువో మాటల కమ్మరయ్యా, ఫకీరువాడు గడగడ వణికేను

వ. వాడి దగ్గర కానా మంత్రాలున్నా వి రమ్మంటే వచ్చేది పొమ్మంటే పోయ్యేవి, లాటీ కర్రా యుద్ధము చెయ్యమంటే చేస్తాయి గోటికి చిప్పకట్ట మంటే కడుతుంది మేడలు కావలసంటే అవుతున్నవి వెండి బెత్తము, పైడి బెత్తము, రాగి బెత్తము ఈ మూటిలో మాయలున్నవి మనిషి అవుతుంది మిద్దెలు కావలనంటె అవుతున్నవి. బూడిద అవుతుంది కుక్కలవుతుంది యీలాంటి ప్రజ్ఞ వన్ను వున్నవిగాని స్త్రీలకు పురుషుల అనుకూలముగా నుండే మంత్రమున్ను, చెట్టు క్రియలున్ను యీ రెండు వీనిదాపున లేక బాలనాగమ్మ చెప్పిన ప్రమాణానికి గడగడ వణకి

మరల, వెండి బెత్తము నెత్తిన బెట్టెను, భగ్గున భస్మమైబూడిదాయె నేమి
ఆ బూడిద అంతా జోలపట్టినాడు, గట్టు మీదకె వస్తువున్నాడు
వాడి పెద్ద లంజరా గాండ్లసంగోజి, మసీదునెక్కి చూస్తువున్నాది
ఫకీరువాడు వక్కడె వస్తుంటె, యెటువంటి మొఖమూ ఆమెను తెచ్చేది
దొడ్డరాజుల గూతురు నాగమ్మ, వీనికి యెట్లా చిక్కుతుందియేమొ
ఆక్షేపణలు చేస్తువున్నాది, ఫకీరువాడు మసీదుకొచ్చేను
రావే భామా గాండ్లసంగోజి నీకు కులుకుకులుకు సవితిని దెస్తిని
ఆ రేమీ కిద్దగికిని లడాయిపడుతాది, యిద్దరి తమాషా కన్నుల చూస్తాను
యేదిర డారి మాయలఫకీరా, బూడిదనంతా పోగిచేసినాడు
పైడి బెత్తమూ పైవగొట్టినాడు, ఘల్లుఘల్లున గాజులు కదిలేను

అందెలమువ్వలబాలనాగమ్మ, వీకి మేకలుమిద్దెలు మెరవసాగెనయ్యా
అతివశక్తిని బాలనాగమ్మ, మసీదంతకళలుకుబుట్టెనయ్యో
ఓరిఅంధకుడ నీఆయుస్సుకుంగాను, ఓరిపాపకర్ముడా మాయలఫకీరా
ఈమెను యెందుకుచెరలుదెచ్చినావు, ఈమెనుఅంటితె నీవుబ్రతుకుతావా
నీవు యెందుకున స్త్రీవేనాగన్ని వీనిపాలనే మేమేపడ్డాము
అరె మాత్ లమిడిగాంక్ష సంగోజి, దానికినీవు యెక్కల్ పెడుతావా
అరే ముక్కుగోతు నాచెవులేగోతునా, అబ్బబ్బా నీమనసురఫకీరా
నీవు యెక్కడపో తేమిరోరి, బాలనాగును మసీదునుంచాడు.

వ. బాలనాగును మసీదులో నుంచగానే యిట్లన్నాడా మాయలఫకీరు
నాయొక్క పన్నెండేండ్లవ్రతము చెల్లువరకున్ను గడపదాటిలోపలికి
వస్తివా నేను ధరణీదేవిని తలచి, శాపంపెట్టితినా
నీతలపక్కనపగిలి చచ్చేవు, అట్లనగానే చూచాడుఫకీరు
గడగడగడగడ వణకెసాగెనయ్యా అరెఇంకానీకు దయఃలురాలేదా
పన్నెండేండ్లు వోర్చవయ్యా, నీకైనప్రాణం నీకేయవుతుంది
ఇతరులకైనా కాబోదురోరి, ఫకీరువాడు తిరిగివచ్చినాడు
అక్కడనుంచి యెవ్వరిముచ్చటా, పానుగంటివో పట్నములోపల
బాలనాగమ్మ పోయినతర్వాత, ఆరుగురును అప్పచెల్లెండ్లు
అమ్మారండేదాదులారమీరు, ఈబాలుని నెట్లాపెంచుతామెమనము
ఇంటికిమొదలు ఒక్కడెవున్నాడు, అయ్యోనాయన బాలవర్ధిరాజా
నీవుపుట్టగాన తల్లిబంపావు, పుట్టకమునుపే తండ్రులుగనుకాను
గండికోట కార్యానికిపోయిరి, మీతండ్రులురాలేకపోయెనయ్యా
అంభోయని అడలసాగినారు, యెంతఅదృష్టమంతుడు వీకమ్మ
గోడుగోడున దుఃఖపడుతరయ్యా, దాదులచేత చిన్నవానికైన
స్తన్యపానమే యిప్పిస్తున్నారు, అట్లబాలుని పెంచుతుండగా
అపట్నములోని కాపులుకరణాలు, కమ్మయల్మా దొరలేగూర్చుండి
ఈ, ఫకీరువాడు యెట్లవచ్చెనయ్యా, యట్లెవచ్చినురియేలాగుపోయినాడు
మాకెవ్వరికి తెలియకపోయెను, ఈపట్నములోపల యెవ్వరెరుగరేమి

వ. గనుక రేపు గండికోటనుంచి మనరాజు ఇంటికివస్తె మనము
యెరుగక పోయినామనుకుంటారా, మాయిల్లు గత్తరఅవుతుందే మీా
కందరికిన్ని చూడవేడుకగా వున్నదా అని రాజులనిపోతాగ

లోగానే రాజులకు తెలియచేయవలెనని కరణంగురువర రాజునుపిలిపించి గండికోటకు జాబులు వ్రాస్తున్నారు ఓమహాప్రభువులారా! సూర్యవద్ది రాజు చంద్రవద్దిరాజు మొదలగువారికింత యేమిపానుగంటిపట్నమున్నది ఇప్పుడు నాగళ్ళపుగట్టు యేలువాడు మాయలఫకీరు వచ్చి మనబాలనాగమ్మ ఏడుదినాల శాలింతరాలైయుండగా బాలనాగమ్మను ఎరతీసుక వెళ్ళినాడు వాడువచ్చింది పోయిడిది మాకెవ్వరికన్న తెలియదు గనుక కార్యవద్దిరాజు కొమారుడు కలిగెను ఆచిన్నవానికి దాదులచే స్తన్యపానమిస్తున్నామని జాబువ్రాయించి పట్నములో రాజుగారినౌకర్లుకొందరుండగా వారినిపిలిపించి, మీరీజాబుల తీసుకొని గండికోటకు వెళ్ళండని చెప్పగా వారు మహాప్రభో! మాకురాజులిచ్చేవరహా జీతం లేకపోతే మానెనుగాని తోమ్మిదామడదూరము సూర్యరశ్మికానరాదు. ఆయడవిని ఎవరుపోతారు పెద్దపులులు జోరాడుతూవున్నవియని ఎవరిని వెళ్ళమన్నా పోమని చెప్పిరి.

అప్పుడు రాజుపెంచినమన్నడేగలేమి, ఆడేగలనప్పుడు తీసుకొచ్చినారు డేగలమెడను జాబులుకట్టించి, వూరుబైటికివచ్చిరివారేమి గండికోటలో దారిలోనిలచిరి, చక్కగవినుడి డేగలారమీరు మిమ్మేలిన రాజులు గండికోటలోను, కార్యానికిపోయివున్నరయ్యా వారికిమీరు వేగమందుగను, జాబులుయిచ్చిత్వరగారమ్మనిరి డేగకుమునుకులు దీసివిడచినారు, మేఘాలమీద డేగలుకలిచేను మూడుఝాములకు గండికోటవచ్చె, రాజులడేరామీదాగనుకనూ డేగలయిన వాలియున్నదయ్యా, కార్యవద్దిరాజుడేగలచూచేను అన్న మనము పెంచిన డేగలొచ్చెనయ్యా, మనమీదధ్యానముపుట్టెను డేగలుగనుక వినబడివచ్చింది, తందాన రాజనందనాన.

వ. అప్పుడు రాజులందరు ద్వారాలముందర గంగ రేగులకాడపగడశాలలాడు తున్నారు అప్పుడు కార్యవద్దిరాజు దిగ్గునలేచి డేగలపిలిచేవరకు రాజులయొక్క మేడమీదనయ్యా, డేగలుగనుక వాలినదప్పుడు అన్నావరులవమ్మితే యేమున్నదయ్యా, పానుగంటిలో పట్నంనుంచేమి మనమువచ్చిన చావుబ్రతుకేమి, యెవరయినమరి తెలుసుకున్నారా నోరులేనియీ పక్షులుఅన్నయ్యా, మనమీదవోధ్యానముచేరిను ఎనుబదిపక్షులు వచ్చిందన్నాడు, మెడలుమీదనుచేతులు వేశాను

తేగలగట్టిగదువ్వినాడుయేమి, మొదలో జాబులుజూచిరిరాజులుగా
మనకు, మేలోకీడోవచ్చెననుకొని, చంద్రవద్దిరాజులు జాబులుచదివెను
ఆరుగురున్ను వింటూవున్నారు, వింటునే బాకులు వారదూసిరిగా
బాకులుమీదవరగబోయినారు, మంత్రులుబాకులు నిలువబెట్టినారు
వైరిరాజులు మహాప్రభో మీరు, ఇక్కడమీరు పొడుచుకచస్తేను
అక్కడఫకీరువాడికియేమిభయములయ్యా, మీరేచస్తేమీరేపోతారు
చచ్చియెవ్వరిని సాధించపోతారు, మనముండిసాధించవలెను
మీరిలైనను మొదసిరివుంటేను, మనకు పన్నెండువేల బలమువున్నదేమి
రెండువందలఫిరంగులున్నావి, ఫకీరుమీదికి యుద్ధానికిపోయి
మీరువాణ్ణిసంహరించవలెను, బాలనాగమ్మను తీసుకరావలెను
అదిగనుక మీరు మొగసిరిరాజులు, విన్నావమంత్రిశేఖరుడా
మనముపోగలము రాగలమేమి, ఫకీరువాణ్ణిసంహరించగలము
బాలనాగును తేగలముమనము, తెచ్చియిక్కడనేమిసేతుమయ్యా
యిల్లువెళ్ళిమళ్ళీవస్తేను, యీడువారిలో జోడువారిలోను
అదిఅంతయు అపకీర్తిగాద, వైరిరాజవు సూర్యవద్దిరాజా
శ్రీరాములు యేమిచేసినాడు, రావణబ్రహ్మ అమ్మవారినేమి
సీతమ్మను చెరలుపెట్టలేదా, ఆరునెలలువనవాసమందు
సీతాదేవిఅక్కడుండలేదా, అయోధ్యనుంచిరాముడెల్లలేదా
రావణబ్రహ్మను సంహరించలేదా, అమ్మవారినిమళ్ళీతేలేదా
అంతిపతివ్రత బాలనాగమ్మ, అలాగైతే పోతామన్నారు
తీవ్రముగానే భోజనాలుచేసి, రాజులందరు లేచిరితర్వాత
పన్నెండువేల దుంఢుగనుకాను, పైనముగను చేయించినారు
రెండువందలఫిరంగూలతోను, యేడుగురువో రాజులుగదలిరి
మూగ్గురుమంత్రులు కూడవెళ్ళిరి. ధవళశంకులా మోదలన్నయ్యా
దండుగనుకనే ప్రయాణమైనది. గుర్రాలమీదఢంకామ్రోగెనుగా
దండుబూరలె చూచియాయెను, గండికోట బైలువెళ్ళినారు
పులిరాజువో పట్టమిచ్చినారు, గంగావాదియూపట్నమిచ్చినారు
వయనవాదిపట్నమిచ్చినారు, నాలుగోదినమున నాగళ్ళపురికి
నాగళ్ళపురి గట్టుకొచ్చినారు, కోటకు, నాలుగుపట్లా ముట్టడేసినారు
ఘడియప్రొద్దునా యెక్కువరకేమి, ఫిరంగులంతా ముదైస్తానాది

ఫెళ ఫెళమటూ మోగించినారు, కోటను గలవుకో టగోపడవు
నడుమాగుండ్లుపగిలిపోతవయ్యా, మూడుఅగాదులు వేసినారేమి
కోటనున్న బెత్తిదువ్వూడదాయెనయ్యా, నాడుమంత్రిగాడు బలాయకాడే

వ. ఏమిరావోరి ఇన్నిఫిరంగులు మూడుపంజలు లేకితిమి ఇదిపాడుకోటవలెవున్నది, మనుష్యులున్నట్టయితే బురుజులమీ ఎక్కిచూతురు మనుష్యుల మెదలికలేనట్టుగానున్నది గనుక వెయ్యరామూలబురుజుకు నిచ్చెనయనగా నిచ్చెనలువేసిరి దానిగుండా మూలబురుజుమీదికెక్కి కోటనాలుగుతట్లపారజూచిరి మొగపురుగు కానరాలేదు నూరుమందిస్త్రీలను చెంప దచ్చినాడు యేనూరుమందాడవాండ్లుకోటలోనగపడుతున్నారు. ఏమిరా ఫకీరువాని జాడెక్కడగుపడలేదు యెవరిమీద మనము యుద్ధముచేసెదమని విచారించుతున్నారు అంతటి గుబేలుకాడు అనేవాడు ఫకీరువానిచూచి అదుగోరా మసీదుబైట ఫకీరువాడు పండున్నాడూ గనుకవాడికదొరకడు యిదేరా వాణ్ని కొట్టడానికి సమయమని నెరుకజేసిరి అంతట వారు రెండుఫిరంగులు బురుజుల మీదికెక్కించి జోడుగుండ్లబారులుపెట్టి ఒక్కసారిగానేతోపగాలెగరవెయ్యమన్నారు. గిలకమీదచేదుకుంటున్నాడు ఫిరంగులు మం... ము స్త్రలవావచేయించుచున్నారు. ఫకీరువాడు పంచకాడనే రెండుపుట్లరొట్టెలు పండెం పెసరపప్పు మూత్తుంనూన అరవైలొట్లుకల్లునుప్పుయిపీసాలసారాయి ఆహారము పుచ్చుకొని తాటికాయంతనల్లమందుతిన్నాడు. గుమ్మడికాయంతమాజనంతిన్నాడు మూడుపుట్లగంజాయిదమ్ము వేసి పదహారుచేతులపొడుగు మొనిమిదిచేతులవెడల్పు పట్టిమంచంమీద దూదిపరుపులు వేయించుకొని చల్లగానిద్రపోతున్నాడు సందెకాడపండుకుంటు తెల్లవారి ఆరుఘడియలప్రొద్దుయెక్కేపర్యంతము లేవడు యీలోగావానితోనేమైనపనివుండి లేపవలసివచ్చిన కేకలు వేసిన లేవడు అందుకుగెడ్డపారలెత్రగాకాల్చి వానిచెవిలో త్రిప్పిన కదలడు మెదలడు ఆరుఘడియలప్రొద్దుయెక్కవలె ఫకీరువాడు లేవవలె.

వానిపెద్దలంజరాగాండ్లసంగోజి, బురుజులమీదవారలజూచెను
లేవరా లేవరాఫకీరుసాహేబు, నీనిద్రను నీరుగాను లేరా
నాడేవద్దనిమొత్తుకొంటివయ్యా, పగవారొచ్చి ముట్టడేసిన ...ప
సి, పొగరంతమరిఅణుగుతాదిపోర, మొంత లేపిన ఫకీరు

కమ్మరవాన్ని పిలిపించినాది, అక్కడ చక్రిబాగ్గులే కొలిమిపెట్టింది
గడ్డపారలేమొర్రికాగదీసి, ఫకీరువాని చెవులలో త్రిప్పించె
కదలడాయెను మెదలడాయెనేమి, వీసపాంగుకుంగ లేదయ్యా
ఆరుఘడియల ప్రొద్దయ్యేవరకు, వాడు యివతలవతలకదలకున్నాడు

వ. అంతట యీరాజులు ఫకీరువాన్ని చూచి
ఫకీరువాడు కదులుతున్నాడు, శస్త్రమునకు దొరకడనిజూచిరి
ఫకీరువానికుడిప్రక్కకైన, ఫిరంగులప్పుడు గురులుచూచినారు
గప్పుగప్పున ఆవాజాలేపిరి, కుడిడొక్కలో గుండుతగిలినాది
ఫకీరువాడు ఏమనంటడయ్యా, అబ్బాయేమోనల్లికరచినాది
ఎడమప్రక్కకుమల్లివేసిరి, అరెరెయేమోనుసల్కుడుతావి
రామెభామాగాండ్లసంగోజీ, నల్లులనుచుమల్కుడుతావున్నావి
నీనిద్రనీరుగావలేరా, బాలనాగమ్మను కొరితెచ్చావు
నాడెవద్దన మొత్తుకొంటినేమి, పగవాడొచ్చిముట్టడిజేసినారు
ఆమాటవినినిద్గుపలేసెను, రావేభామా బాలనాగోజి
అరెరె,మీదికొంచెం బలమువచ్చెనేమి, మాదికొంచంబడాయిచూడవే
మీబలమునుచూతుగానిరావె, మసీదుకప్పుడు నిచ్చెనవేసినాడు
నిచ్చెనగుండా నెక్కమంటడేమి, నీవొకనిచ్చెన వేసుకోమంటుంది
అరెనన్నుచూడకచేరనియ్యవేమి, మీవారొచ్చిరిధైర్యమొచ్చిందా
పన్నెండేండ్లుదొర్చుకోరానీవు, మసీదుపైకెక్కరమ్మలారా
అంతట అక్కడ బాలనాగమ్మ, యీరుగుదు యీబాలనుచూచేను
తనపెనిమిటిమొఖంచూచేనునాగమ్మ పన్నెండువేలాబలముచూచెనమ్మ
గోడుగోడునతలపోసెనునాగమ్మ, ఫకీరువాడుఅదిచూచియును
ఎందుకు నీవుదుఃఖపడతవేమే, బలమునుజూచి ఝడిసినావనీవు
నేనుయుండగ నీకుభయమేమి, మసీదుక్రిందికి క్రిందకుదిగినారు
రావేభామా బాలనాగోజీ, జూదుకొంచెం లడాయిజూడవే
అరె లకిడి అవుమన్నాడు, అలాటికర్రకే జీవంపోనేను
తూరుపుదండుకు మారో అనెను, తూరుపుదండ్లో మాకెనమ్మలారా
తొలివీధియు మల్లించినాది, మళ్లీ వీధిగ సాపుజేసింది
మూడుఘడియలయుద్ధముజేసింది, మూడువందల బలములచంపింది
అరేలకిడీఅవుమన్నాడు, దాసిజీవంతీసి మూలవేసినాడు

మూచేతులుమీదగ లడాయిచేయ్యాలేదు, దొరలకుళ్ళాయినె త్రికిపెట్టాడు
కంబళిదించినదుముకుచుట్టెను, లింగీగుడ్డపైన వేసినాడు
భంగినూ రేకఱ్ఱపట్టి, గుప్పెడువిభూతివుచ్చుకున్న దేమి
తూరువుదరవాజా బైలుదేరినాడు, అదిజూచియూరాజులుగనుకొను
అదుగోవచ్చెర మాయలఫకీరు, బలములన్ని కమ్ముకొను మి
పన్నెండువందలు ముట్టడేసినారు, కత్తులతీసుకు నరుకసాగినారు
మూరెడుమూరెడు కండలూడనేమి. నాలుగుఘుడిదులుకొట్టిరివాణ్ణిగా
తూయవుదండ్లోతలగొట్టేసిరి, అల్లానాకుతోడై యున్నాడు
కూడానాపతోడై యున్నాడు, పడమగదండ్లోవుట్టెనుఫకీరు
పడమటదండ్లోతలకొట్టేసిరి, దక్షిణవుదండ్లోవుట్టెనుఫకీరు
అక్కడవానితనకొట్టేసిరి, ఉత్తరవుదండ్లో వుట్టెనుఫకీరు
అక్కడవానితలకొట్టేసిరి, కాల్చినవాని భస్మముచేసిరి
బూడిదంత జలమలోకలిపిరి, జలములోన పుట్టెగఫకీరు

వ. ఒరే వద్దిరాజు, సూర్యవద్దిరాజు, చంద్రివద్దిరాజు, శగభవద్దిరాజు అరేనిదివరకు మీదిలడాయి, ఇకనుంచి మాదిలడాయి తమాష దేకోభాయి.'

గుప్పెడువిభూతి చల్లెరఫకీరు, యేనుగలన్ని నల్లరాళ్లాయె
గుఱ్ఱాలన్ని నావబండలేమి, ఒంటెలన్ని మొఱ్ఱబండలాయె
ఫిరంగులన్నిసీళ్ళకుండలాయె, పన్నెండువేల బలముఫకీరు
రాళ్ళగుట్టలుచేసెనమ్మలారా, యేడుగూరివో రాజులదేరాలు
గోరింతపొదలా చేసెనుఫకీరు, నడమూరాజులువుట్టలుచేసెను
ముగ్గురుమంత్రులుశిలలై యునారు, అంతబొత్తుగమాయముజేసెను
తిరిగివాడుమసీదుకొచ్చినాడు, రావే రా వే బాలనాగోజీ
కోమలాంగినాకోరికదీర్చవే, మాద్దుకోమలిముద్దుబెట్టవే
మీబలమునుహతిముచేసినాను, నీకుపచ్చినభయము లేదుగ
నీవుదగ్గరకురాబోకురోరి, ఫక్కునతలపగిలిచచ్చేవు
అరె, ఇంకానీకుదయారాలేద, పన్నెండేండ్లు వోర్చుకోరనీవు
నీకైనప్రాణముసీకేలవుతుంది, ఇతరులకైనాకాపోదురోరి
వాడుఝుడిసిపెనక్కుపోయినాడు, అక్కడినుండి మొన్నాముచ్చట
తందానతాయి రాజనందనావ, యీరాజువచ్చిన వర్తమానమేమి

యీబలములువచ్చినవర్తమానమేమి, పానుగంటికెజాబులు వ్రాయును
ఆరుగూరుఅప్పచెల్లెండ్లు, అయ్యోచెల్లి యికనేమున్నాది
మనగలగొడుగులుపడిపోయెనమ్మ, మనమెట్లింక బతుకుతామెచెల్లె
వుర్లువేసుకొని చస్తామంటారు, రాళ్ళుతీసుకగుద్దుకుంటరేమి
అంబోయని యడలసాగినారు, అప్పవినవె సూర్యనాగమ్మ
మనమారుగురుమిప్పుడు చస్తెను, యీబిడ్డయెవ్వరిపాలయిపోతాడు
ఇంటిపేరుగనుండకపోయింది, మనమెప్పుడయిన చచ్చేదెకాద
ఈచిన్నవాని పెద్దవాణ్ని జేసి, మననాయునకుయిల్లుచేసియేమి
అవలమనముచస్తామిప్పయ్య, భూమిమీదనుడీపరివృంటుంది
మనకుగట్టిగనీళ్ళుచల్లును, అలాగంటాఆరుగురై తేను
రాతిగుండెలుచేసుకున్నరేమి, వెఱ్ఱటుకబట్టుకొనికొండ్లకాకుతారా
బాలునిమీదప్రాణముంచుకొని, బాలునిచేతులమీద పెంచుతున్నరేమి
వారుదినములుగడుపుతున్నారు, యీఖబురుపట్ణమంతయును
అందరికిన్ని తెలిసెనమ్మలారా, పన్నెండువందలబలములు నాయన
పానుగంటిలో కాపురస్తులేమి, వీండ్లవచ్చినవర్తమానమేమి
వాండ్లస్త్రీలంతవిన్నారు, యెక్కడచూచిన దుఃఖమునాయున
పట్ణమంతకాకిలోకమేమి, అంబోయని అడలసాగినారు
పదిరాత్రుల్లువెళ్ళబుచ్చినారు, దినవారాలు తలపెట్టినారు
పన్నెండువందలస్త్రీలుగనుకనయ్యా, ఈఆరగూరుఅప్పచెల్లెండ్లు
పక్కరేవుకు వచ్చిరమ్మలారా, అంభోయని అడలుకుండరేమి
బ్రహ్మదేవుడా యింతచేసినావా, మాకుప్రక్క రేవున వ్రాసినావా
మూడువుట్ల నల్లగాజలోయి, ముప్పదితూములనల్లబూసలేమి
వక్కరేవునా తెంపిపోసినారు, దినవారాలు జేసిరమ్మలారా
బాలునిబాగ పెంచుతున్నరయ్యా, దినమొక్కనీమము పెంచుతున్నరయ్యా
ఆరుగురియ్యాప్రాణాలుగనుకాన, బాలునిపై యుంచిరమ్మలారా
దారిగొమ్మదూదుపాన్పునందు, సూర్యరస్మిగతగలకుండనయ్యా
బాలునిగనుకా పెంచుతున్నరమ్మ, యేడాదిరెండేండ్లాయెను
మూడోయేడుసమీపించగానే, అప్పవినవే సూర్యనాగమ్మ
చమువుబడిలోనేకాను బాలున్ని, చిన్ననాడికియీడు లేదుగదవే
ఐదోయేటవేతమున్నారు. నాలుగుయేండ్లు వెళ్ళిపోయెనమ్మ

ఐదుయేడుసమీపించగానె, చదువులబడిలో వేయమంటరుగ
చదువుచెప్పనో బ్రాహ్మణునిపిలిచి, తూమెడుబియ్యంనానబోసినారు
కుడుములుండ్రాళ్ళుజేయించినారు, వినాయకప్రార్థనజేయించినారు
విఘ్నేశ్వరునికి వుండ్రాళ్ళుపోసి, ఓనమాలువ్రాయించినారు
నాలుగుపుట్లా బియ్యంవొండినారు, అన్నప్రధానముచేసిరిఆవేళా
చదువులబడికి తీసుకెళ్ళినారు, తల్లులవెంబడి వెళ్ళినారమ్మయ్యా
నాయనవినుము బ్రాహ్మణుడపీవు, తల్లితండ్రిలేని బిడ్డవయ్యావాడు
దట్టముగాను చదువుచెప్పండి, నీకునిత్యంవరహాజీతమన్నరేమి
ఆయగురువో తిరిగివచ్చినారు, చిన్నవానికి ఓనమాలువ్రాసే
మోస్తానే బాలుడుగల్గించినాడు, మూడువక్కవోఘడయకున్నయ్యా
ఐదు ఘడియలరాజేసినాడే, కాఖాలగుణింతము గుణకారమే
బాలరామాణం రాజేసినాడు, ఐదుఘడియలు పూర్తిగనాయన
అమరత్రికాండమంత చదివినాడు, ఆరోఘడియ సమీపించగానే
గజేంద్రమోక్షంచదివెనుబాలుడు, తందాన రాజనందనాన

వ. ఎనిమిదిఘడియల పూర్తిఅయ్యేటప్పటికి భరతి భాగవతరామాయణాదుల సంపూర్ణముగా చదివెను 11డో ఘడియకు భారతశాస్త్రంజదివెను 12డో ఘడియకు కావ్యాలుచదివెను 13డో ఘడియకు అలంకారాలుచదివెను అంతలోపంతులవారిని యింకొకటి కొత్తది చెప్పుమనగానేయింతే బాలవద్దిరాజా! నాకువచ్చినచదువనిచెప్పగా యేమయ్యామాతల్లితో పన్నెండుసంవత్సరములలు చదివేచదువు యున్నదంటివి లోకులకు పన్నెండుసంవత్సరములకు వస్తున్నదటయ్యా గనుక యీచదువుమీరువిద్యాదాన చేసుకున్నారు. గనుక మీకుపన్నెండుఘడియలకేవచ్చింది మీకునయం నాగవష్టిఅనిచెప్పగా అదేమయ్యాపంతులుగారుఅనగా మేముదారపుత్రాదులతో జీవింతుము నీకింతలోనెచదువు వచ్చినందుచేత నేనుమరలపోయి ఏరాజైనను జూడవలెను అలాగుజూచితేనేగాని నాకుకాలంజరుగదనగా పంతులువారు నన్నుందినీవు మొందుకుచెడిపోకావీక నాలుగునెలలు బడిలోవుంటూను నీజీతంనీకు ముట్టుతూవుంటుంది గనుక నన్నుకనిపెట్టుకవుండయ్యా అనిచెప్పెను అంతట బ్రాహ్మణుడు కనిపెట్టుకునియున్నాడు.

నాలుగు నెలలుజరిగెనమ్మలారా, అమ్మారండేతల్లులారమీరు
చదువులబడికిపోనేఅమ్మయ్య, పంతులకై తెసెలవులిప్పించు
జూరుగులుగొలుసుపాదుకులుయేమి, పంతులకావేళబహుమానమిచ్చిరి
సెలవుదీసుకొని ఇంటికొచ్చినాడు, అమ్మారండేతల్లులారామీరు
నే, సాదనాలలో గారిడికివెళ్ళెద, నాయనవినరా బాలవద్దిరాజా
మనకుయెందుకుసాధననాతండ్రి, యింటికె మొదలు వక్కడెయున్నావు
గట్టిగమనముబతుకుతామతండ్రి, అమ్మావినరేతల్లులారామీరు
బ్రతికిననాలుగుఘడియలేకాని, కీర్తివహించిబతికితేనుతల్లి
వాడు. చచ్చినకీర్తే బ్రతికినకీర్తేను, గరిడికినేనుపోకమాననమ్మా
జట్టిలముగ్గురుపిలిపించినారు, విన్నారండో జట్టిలారమీరు
మాచిన్నవానికిసాధనచెప్పండి, పైగాతల్లిదండ్రిలేనిబిడ్డడయ్యా
మీకు, నిత్యంవరిహాజీతమన్నడయ్యా, లోకమువారుచెప్పినట్లమీరు
మాచిన్నవానికిసాధనచెప్పండి, పైగాతల్లిదండ్రిలేనిబిడ్డడయ్యా
రెండుమరుగుచేతులు చెప్పండినాయన, బాలునిగనుకజట్టిలై తేను
గరిడికినప్పుడు తేసుకొచ్చినారు, తందాన రాజనందనాన,

వ. ఓచిన్నవాడా! మాకువమికీర్తి తె[illegible]సాధనయెట్లావస్తుం
దో నీకుదేహమంతా నలగవలెను [illegible]చవలెననగా
అందుకు నన్నేమిచేయమంటారో [illegible]నగా
మూరుదండులుతీస్తివానీవు, నీకు [illegible]
అంతేనమరితీసెదనన్నాడు, లేక[illegible]
అంతేనామరితీసెదనన్నాడు, య[illegible]గెలిపు[illegible]
ఏడువందలదండంతీసేను, మూడు[illegible]
నేనుతీస్తుంటేలెక్కపెట్టండి, ఐదువంద[illegible]
మూడువందలాగుంజీయితేను, గుంజల్లప్పుడుపెట్టెనుబాలుడు
ఇంకేమోయిసాధనలంటాడు, జోడీలుమరితిప్పవలెనయ్యా
తిప్పిమూరంగావేసినమ్మలారా, డాలుకత్తిచేతికిచ్చినారు
డాలుకత్తియూసాధనచేసేను, కాళ్ళుకాళ్ళుపెనవేసిరయ్యలారా
బాలునికప్పుడుజట్టిలై తేను, బాకుపట్టుగబట్టించినారు

వ. అంతలోపన్నెండుఘడియలుపూర్తియాయెను సాధనమందు
బహుప్రజ్ఞావంతుడాయెను, తర్వాత వారినాముద్దుకుమారునిజూచి

నేర్చినసాధనగదా, ఇప్పుడుమీరు ముగ్గురు నొకతట్టున్న నేనొకతట్టు
న్న నిలిచి,
ఒక్కచెయ్యిమాతామురండి, కరుతకట్లవలె తీసుకొన్నరయ్యా
సాధనమీదా ముగ్గురువచ్చిరి, ముగ్గురు దెబ్బలు తప్పించుకొనెను
తప్పిముగ్గురిని వేసెనమ్మలారా, నీవెంతవాడవు బాలవర్ధిరాజా
మేమెరుగక నీమీదకొచ్చితిమి, మీరువిద్య యేమన్నాదాచినారనుకొని
మీమీదకి నేనువచ్చినానూ, ఇకనుమీయొక్క మర్మములేదయ్యా
నాకు అంబు తరకముచూడా కావలెనూ, నూరుఅంబులు తెప్పించినారు
ఎదుటబావుటాలుతట్టించినారు, అంబుగురుతులు చూచుకున్నదయ్యా
తప్పకగురి వేసెనుబాలుడు, అంబులతరకము కూడవచ్చినాది
ఒక్కనాటివో సమయమందునా, యింటికిబాలుడు వస్తువున్నాడు

వ. అప్పుడుదారిలో శెట్టిసలుపోజుకొముకు వీథిలో బొంగరాలా డుతున్నారు బాలుడుదానినిజూచి అబ్బీ అబొంగరమివ్వరా వేసిచూస్తాన నగా మీరుభాగ్యవంతులు మీకుకూడకరువేగా వెండిదన్నాబంగరు దన్నాచేయుంచుకోరాదా మేము పేదవాండ్లముగనుకకొయ్యబొంగరము లాడుకుంటూయున్నాము, నీకెందుకనగా, ఒక్కసారివేసి మరలయిస్తాన నగా బొంగరము మాతండ్రి సెలవులేక నేనివ్వనెను. అంతబాలుడు నీ వివ్వకపోతె మానెనని తల్లిమేడకువచ్చి,

అమ్మారండే తల్లులారమీరు, మాతాతలాడిన బొంగరాలెక్కడ
మాతండ్రులాడిన బొంగరాలెక్కడ, అయ్యోనాయన బాలవర్ధిరాజా
మీతాతలాడిన బొంగరాలుగనుక, మూడువుట్ల బొంగరాలున్నవి
ముప్పందూము జాటితాడులైన, వూరికినిమరి వుత్తరానైతేను

వ. ఉజ్జనీమహాంకాళి దేవళమున్నది దానిముందటనాలుగువిలు వులలోతున పాతుకపోయియున్నవి నాయనఆబొంగరంమీతండ్రులుకద లించలేకపోయిరి, నీవెట్లాతెస్తావో తండ్రీ

నాకు ముప్పదివుట్లబియ్యము సెలవియ్యండి, ముప్పయిరెండుదున్నపోతు
ముప్పందూము కొబ్బరపప్పిమి, సెలవిస్తివా తెస్తానుబొంగరము [లేమి
భాగ్యానికి యేమితక్కువయ్యా, బజారుమీద బియ్యంచెప్పినారు
ముప్పయిరెండుదున్నపోతులుయిచ్చిరి, గొర్రెపోతులాతయారుచేసుకొని
మహాంకాళి గుడికొచ్చిజేసినాడు, వుప్పరవారిని పిలిపించినారు

బొంగరంబుచుట్టు బైలుచేసినారు, మూడునిలువులు త్రివ్వీరమ్మలారా
ఇకనిలివెడుపాతు అంటియున్నదేమి, ఇకను అట్లే నిలుపమన్నదయ్యా
యీముప్పందూము గొబ్బరికొప్పేమి, ముప్పిగనిగిలకతాడు వేసి
పైగానించి చుట్టుకొచ్చినారు, బొంగరము మొదటికి చుట్టించినారు
గాడిపొమ్మెలు పెట్టించెనుబాలుడు, ముప్పయిపుట్ల బియ్యమువండించి
మహంకాళికి కుంభముపోయించి, పైనవకజ్యోతి వెలిగించినాడు
ఈముప్పయిరెండు దున్నలగొట్టించె. ఈగొర్రెపోతులి కొట్టించినాడు
దానికి ధూపములేవేయించెనేమి, సాష్టాంగముగ దండముపెట్టెను
మాతల్లి మహంకాళీ వినవే, మాతాతయు చచ్చినతరువాత
నీకు ఆహారము ఎవరుబెట్టలేదు, నేటికినీకు ఆహారమిచ్చితిని
నాకుబొంగరంమీదబుద్ధియున్నదమ్మ, నాబొంగరమెళ్ళిపానుగంటిలోను
పూలతోటలో బొంగరమేలాడే. దానికాహారము పూర్తిఆయెనయ్యా
చిన్నవానిమీద దయలుపుట్టినాది, యీశక్తిసత్తువ బాలునికిచ్చేను
బాలునిదేహం గుబగుబపొంగేను, బొంగరము తాదుపట్టినాడు
చేతినిండాలాగివిడిచినాడు, మింటికిలేసి బొంగరమెగసెను
భూమికినిలువుపాడుగున తిరుగసాగినాది, అక్కడవిడచినబొంగరమైతేను
పువ్వులతోటలోవాలెనమ్మలారా, పట్టణమంతి ధ్వనిపుట్టినాది
ప్రజలందరు చూడవచ్చినారు, వంశపాటనుడు వకడైనాచాలు
ఈ బాలునితండ్రులు ఏడుగురైతేను, ఒక్కరైనను తేగలిగినారా
వారికడుపున పుట్టినబాలుడు, తండ్రులకు పేరుదెచ్చినాడు
ఐతే తండ్రులులేకపోయినారు, వుంటేవారికి ఎంతముచ్చటయ్యా
అట్లాప్రజలు అనుకుంటున్నారు, బాలుడుతిరిగి ఇంటికొచ్చినాడు
అమ్మారండే తల్లులారమీరు, పన్నెండుపుట్ల బియ్యానికైన
కెలవివ్వండి మాతల్లులారా, బజారుమీద తెప్పించినారు
పూలతోటలో పందిళ్ళువేసిరి, ప్రొద్దుగూకినదాక మహారాజు
అన్నప్రదానం చేసెనుఆవేళ, మరునాడుప్రొద్దున రాజుగనుతాను
అంబులతరిపి వీపునగట్టుకొని, మరలపూలతోటకు వెళ్ళుతున్నాడు
వంభివారినరసమ్మగనుతాను, మంచినీళ్ళకు వస్తువున్నాది
తూలెటిమెడచూచెనుబాలుడు, నేను యిన్నివిద్యలు నేర్చుకొంటిని

పకనాడునేగురిచూడకపోతి, ఆనంబివారి వరసమ్మబుజాన
నిండుకడవకు బాణమెక్కుపెట్టి, చేతివుండాలాగివిడిచినాడు
బుజానకడవ ఫక్కునపగిలేను, ఆమెబొటవ్రేలికినాటెను బాణము
నెత్తురుచుక్కలు కాళ్ళనుకారేను, ఆయ్యోరారా బాలవర్ధిరాజా
తల్లిదండ్రిని చెరలోబెట్టించి యిందుకేనీవు బ్రతికినావురోరి
ఆటువంటియానాగామ్మపోగాను, నీకుయెందుకుచావుకపాయా
పెళ్ళు పెళ్ళున సాపించెనమ్మ, యీమాటలుబాలుడు వినియు
అమ్మావినవే వరసమ్మనీవు, నీవేతల్లివి నేనుబిడ్డనమ్మ
ఇప్పుడన్నమాట మళ్ళియాడమనెను, నేను యెరుగనుపోరాబాలుడా
నీవుసరసుడవైతే మాటలాడవచ్చు, మూర్ఖుంతోటిమాటలేమినాకు
అమ్మావినవే యమ్మగన్నతల్లి. మాతల్లెట్లు చెరలుపోయినాది
మాతండ్రెట్లు చెరలుపోయినాడు, యీనవిస్తారము చెప్పవమ్మనీవు
నేనుయెరుగనుపోరా బాలుడా, అడ్డుతిరిగి బాకుదూసినాడు
శాకుగుద్ది పండబెడుతానాడు, గడగడగడవణికెవరసమ్మ
ఆయ్యోనాయన బాలవర్ధిరాజా, నన్నెందుకు చంపుతావునీవు
నీతల్లియు బాలనాగమ్మ, నీతండ్రియు కార్యవర్ధిరాజు
నిన్నుయేడుదినాలపురిట్లోనుండగ, నాగళ్ళపూడి గట్టుయేలేవాడు
మాయలఫకీరు మీతల్లిగారిని, బాలనాగమ్మను చెరలుపెట్టినాడు
మీతండ్రులు వానిమీదికేమి, యుద్ధానికివారువెళ్ళినారు
నీతండ్రులహాతముచేసినాడు, వెనుకపెద్దతల్లులు నిన్నుపెంచినారు
వంగి రెండుపాదములకైవ, దండములు పెట్టెనుబాలూడు
అమ్మావినవే వరసమ్మానీవు. తిట్టకువమ్మ దీవించమన్నాడు
వర్ధిల్లరా బాలవర్ధిరాజా, నీతల్లిని తేగలవునీవూ
వానిచేతిలోనీకుచావులేదు. నీచేతిలో వానికిమరణము
దీవించగా తాంబూలమిచ్చింది, గరడీకాడికి వచ్చెనుబాలుడు
గరడీకప్పుడు తాళమువేసెను, మళ్ళాతిరిగి యింటికొచ్చినాడు
చిన్నవాడుగవచ్చేటప్పటికి, కాసాలప్పుడు వుదకముతోడిరి
స్నానముచేయుము బాలవర్ధిరాజా, యిన్నాళ్ళవలెస్నానముచేయుము
అంతఃపురంలో పండుకున్నడయ్యా, దాదులప్పుడు లేవసాగినారు
ఎవరుపిలచినా పలుకడుబాలుడుగా, తల్లులతోటి విన్నవించినారు



బాలవద్దిరాజు వరసమ్మ బుజముపై కుండను వాడి బాణముతో గురిపెట్టి బద్దలు గొట్టుట.

(చి॥గంపి)

ఆరుగురును పరుగవచ్చిరీ, నాయన తేరా బాలవర్ధిరాజా
స్నానముచేసి భోంచేస్తువుగాని, పలుకరేదు భాషించదుబాలుడు
తనలోతానుదుఃఖపడతడయ్యా, నాయనయెందుకు దుఃఖపడతివయ్యా
ఎవరైననిన్ను కొట్టినారా. ఎవరైనను తిట్టినారచెప్పుమా
పందెమేమైన వోడిపోయినావా, చదువులోన పరీ . క్షించిందా
సాధనయందు పరీక్షలొచ్చిందా. ఘట్టిగమాలో చెప్పమంటరయ్యా
ఏమిచెప్పను బాలుడుగకాను, అంభోయని అడలసాగినారు
తల్లులేదవాబిడ్డ లేదవాను. కొంతసేపుకాతత్తరపడ్డారు
బాబూయెందుకు నెపమునాతండ్రి, అమ్మాదినరే పెద్దతల్లులారా
మనతండ్రియెవరు తల్లియెవ్వరమ్మా, నీతల్లులము మేమేరాతండ్రి
నీతండ్రులుచచ్చిపోయినారు. ఆరుగురిలో మాతల్లియేదమ్మా
మీతల్లులము మేమేరానాతండ్రి, మీఆర్గురికి నొక్కడేనవుతావ
ఒక్కరికడుపున పుట్టినానతల్లి, ఆరుగురిలోమాతల్లియేదమ్మా
ఇట్లనిబాలుడు అడుగుచుండగానే, తల్లివచనము చెప్పకపోయారి
మొలలోనున్న బాకుమాసినాడు, ఆరుగురిని పొడుస్తాననూ
నీవుయెందుకు చస్తావురకొడకా, యేముందని నీతో చెప్పనయ్యా
బిడ్డలగన్నతల్లి చెప్ప లేమా, గొడ్డుబోతువో తర్మిచెప్పేనా
ఒకరినియెందుకుతిట్టెదరుమీరు, మాతల్లితండ్రాదుల పేరు చెప్పవమ్మా
మీకువచ్చినభయములేదమ్మా, ఇకచెప్పకపోతె విధిలేదనకొని
నాయననీతల్లి బాలనాగమ్మా, నీతండ్రియు కార్యవర్ధిరాజు
మీతల్లినిబాలనాగునేమి, ఏడుదనాలపుటింట్లోవుండగాను
నాగళ్ళపురిగట్టుయేలేవాడు. మాయలఫకీరు చెరలుపట్టినాడు
మీతండ్రులూయుద్ధమునకెళ్ళిరి. మీతండ్రులనుహతముచేసినాడు
మాగొడుగులుపడిపోయెనయ్యా, నిన్ను మేముపెంచుతున్నమయ్యా
అమ్మమీకువచ్చినభయములులేవమ్మా, మాతల్లిసిజాదివ స్తనమ్మా
ఘట్టిగనాకు శెల్వియ్యమనెను, అయ్యోనాయన బాలవర్ధిరాజా
నీవుయాడకు బోతావుతండ్రి, నీవుబోతే బ్రతుకనిస్తాడ
పన్నెండువేల బలమ చంపినాడు, యేడుగూరి మీతండ్రులనుచంపాడు
నీవుబోతే మేము బతుకలేమా, బోతేనేను అట్లైవుండనమ్మా
ఘట్టిగ నీవుపొయ్యేటట్లయితే, నూకారుగురికి విషముపెట్టుము

నీచేతిమీఁదుగ మన్నుచేసియేమి, ఆవలనీవు వెళ్ళరనాతండ్రి
అంతటమీఁద సెలవివ్వవద్దు, మీకుగట్టిగ ధైర్యములేకుంటె
నేను నాగమల్లెవిత్తులు దెస్తాను, మనఅంతఃపురములో చెట్లువేస్తానమ్మ
నా కెన్నిమారులు అన్నము పెడుదురో, అన్నిమారులు నీళ్ళుపోయ్యండి
అది కాయలు పువ్వులు విర్రవీగుతుంటె, నేనుగట్టిగ బ్రతికితిననుకోండి
ఆమల్లెచెట్టుగా యెండిపోతేను, ఘట్టిగ చచ్చితిననుకోండు
యెన్నోఅన్ని నమ్మ కాలిచ్చేను, నాయననిన్ను పంపలేముతండ్రి
గడ్డముపట్టుక బ్రతిమాలుతారు, యెంతజెప్పిన వినలేదు బాలుడుగ
నాయనఅల్లాగె బోదువుగాకేమి, స్నానముజేసి భోంచేయవయ్యా
దిగ్గున లేచి స్నానముచేసేను, భోంచేసియో కూర్చున్నాడేమి
తెల్లవారుజామున పైనమంటడేమి, నాకుకొద్దిఅన్న మేనయానుచేయండి
సోలెడుబియ్యము వండించినారు, బాలునికప్పుడు సద్దిగట్టినారు
సందుకపెట్టెల తాళాలుతీసి, తండ్రిగారిది నగనిచ్చిరయ్యా
చారడేసియో పోగులుబెట్టేను, చంద్రకావి రుమాలుకట్టినాడు
మురుగులు గొలుసులు చంద్రహారములు, రవలహారాలు ధరించినాడు
జాటర్ వరహాలు కట్టుకున్నడేమి, తనతాతగారిది చంద్రాయుధము
అప్పుడు బాలుడు నడుములో నెట్టేను, రత్నకంబళి తీసుకొన్నడయ్యా
అరుగురి పెద్దతల్లులకా వేళ ఆరుగురికి దండంబెట్టెను
దీవించి తాంబూలమిచ్చినారు, తందాన రాజనందనాన,

వ. ఇట్లనితల్లులచేత ననుజ్ఞవడసి బాలవద్దిరాజు ప్రయాణమై బాలనాగమ్మను చెరవిడిపించబోతుంటె నెటువలెననిన,

—♦ బాలవద్దిరాజు తల్లిని చెరవిడిపించ బోవుట ♦—

పానుగంటిలో పట్నముదాటేను, పొద్దుగూకులు తియ్యగనడిచేను
యెనిమిదామడ వచ్చెనుబాలుడు, యెక్కడజూచిన వూరు లేదయ్య
ఆహారానికి లేకబోయెనయ్యా, మర్రిచెట్టుక్రింద కంబళిపరచెను
ఈశ్వరా పరమేశ్వర యనుకొని, నీవెకలవు మహాప్రభో నేను
సన్నపుపల్లా ముసుకుపెట్టుకొనెను, చెట్టుక్రిందనె నిద్రబోతాను
పైనగాలి సాకెనమ్మలారా, చిన్నవాణ్ణి గాలికనుకనయ్యా
కొండలకప్పుడు పసిపట్టెనేమి, కొండచిలువలు పెంజీరలేమి
పన్నెండు శిరస్సులాది శేషుడైన చిన్నవాణ్ణి మ్రింగాలంటనుగ

యా, మూడుతోవాలు వస్తువున్నదయ్యా, వీటాకునేను దక్కనిస్తానా
వాటివెనక్కు దిగద్రొక్కినాది, ముందుకువచ్చెను కాలసర్పమేమి
చిన్నవాణ్ణి కన్నులజూచేను, యీచిన్నవాని తల్లిగనుకాను
మానాగమునేంద్రమునివరానపుట్టెను, చిన్నవాడునాకుసునమడు కావలెనూ
పడగాయెత్తినీడాపట్టెను, చిన్నవానికి మంచుకురవకుండ
గొడుగుసర్పం పట్టివున్నదయ్యా, అంతటబాగా తెల్లవారినాది
బాలుడుదిగ్గున లేచికూర్చున్నాడు, సర్పమడవికి పోతువున్నదయ్యా
ఆకలితో నేను పండుకొంటినేమి, నీవునాకుతటస్థపడ్డావా
కత్తిమూసుకొని వెంబడిపడ్డాడు, ముందుబోడు వెనక్కురాలేదు
అప్పుడుసర్పము వెనక్కుతిరిగింది, విన్నావా బాలవద్దిరాజా
నిన్నుమ్రింగవలెనంటెనేను, వచ్చినాను యీతల్లినాగమ్మ
మానాంగేంద్రునివరానబుట్టెను, కావుననిన్ను దయచూసినాను
నీవు, ఫకీరుమీదికి బోతావుగాబోలు, నీచేతిలో వానికిమరణము
వానికిమరణముగట్టిగ సిద్ధమయ్యినాది, నీతల్లినినీవు తెస్తావు బాలుడ
నీకుముందుగండమున్నదయ్యా, అదేమిగండము చెప్పమంటదేమి

వ. నాగళ్ళపూడిగట్టున నయనవాదిపట్నమునందు పొలిమేరవు
మీద మాయలఫకీరు శక్తిని కావలిపెట్టినాడు పగవాడెవడైన కోటమీ
దికివచ్చేవారిని మ్రింగమాసివుత్తరవుచేసియున్నాడు నీవువెళుతుంటెమా
యబాలింతవేషము వేసుకొని ముసిముసినగవులు నవ్వుకుంటూసొక్కుచు
సోలుచు నీయెదురుగుండా చక్కావస్తుంది అక్కడనీవు,
జాగ్రత్తగాను వెళ్ళమన్నదేమి, లోడనే భూమినవడియును
నాగేంద్రునికి దండంపెట్టెను, దీవించియువెళ్ళమన్నదేమి
అక్కడనుంచి లేచెనుబాలుడు, ప్రొద్దాకమరి నిలువకనడిచేను
ప్రొద్దుగూకె వఱకుగనుకాను, పులిరాజయూపట్న మొచ్చినాడు
పట్నంలోకి తానువెళ్ళినాడు, పూటకూళ్ళ పెద్దమ్మయింటికేమి
విన్నావో పేదరాలనీవు, పరహాయిస్తా అన్నముపెడతావా
నాకుస్నానమునకు నీళ్లుతోడుతావా, పట్టుమంచము బారీసుయిస్తావా
మంచిదినాయన యుండుమన్నదేమి, వరహానప్పుడు చేతికిచ్చినాడు
నాలుగుకూరల అన్నముపెట్టింది, భోంచేసినో పండుకున్నడేమి
తెల్లవారగా లేచెనుబాలుడు, విన్నావమ్మా పేదరాలనీవు

నిన్నటిదినము చాలాదూరము నడచినచ్చితి నమ్మయ్యా నేను
ఇప్పుడు, భోంచేస్తేగాని నడవలేను, మరల అన్నముచేయుమన్నాడోయి

వ. అప్పుడు వగపాటు చేతికిచ్చాను అన్నము పంపుతూయున్నది. ఆసమయంబున బాలుడు ఓపేదరాల పెద్దమ్మ యీపట్నములో ఏమివర్తమానాలనగా ఏమివర్తమానమయ్యా, యిక్కడ ఆరునెలలనుంచి మంచినీళ్ళరుగము ఉన్ననీళ్ళు దాగి బ్రతుకుతున్నామనగా యెందునుంచి పేదరాలి పెద్దమ్మా అనగా, అయ్యా! ఈపూరునీళ్ళబావి కాడ పెద్దపులియొకటి చేరింది అది నిత్యమైదుగురిని చంపుతున్నది గనుక దానినెవరుచంపలేకుండాయుండారు సహాయము [illegible] లేనట్టుగాయున్నది యీకోటరాళ్లు పడగొట్టుతుందనగా అందుకు [illegible] యనననగా మారాజుగారు చేసినదేమంటె పదినెనిమిదిశాలములలో నెవ్వరైనసరే ఈపులిని చంపినట్లయితే వానికి నాకుమారెను సుభద్రాదేవినిచ్చి పెండ్లి చేస్తానని నాలుగువీధులసాటింపుచేయించి మూడుమూరలకాగితం వ్రాయించి నడివీధిలో గెడపాతించి ఆగెడకు ఆకాగితంకట్టించినాడు. తర్వాత యేమంటె నేనాడినమాటతప్పితే కాశిలో గోహత్యచేసినపాపాన పోదునని రాజు దీక్షవహించినాడు దానినిదివరకున్ను నెవరుచంపేవారగపడ లేదు. ఇదేవర్తమానమయ్యా [illegible] యనగా, ఐతే, తీవ్రముగాను అన్నముకానిమ్మా, స్నానము చేసి భోంచేసినాడు చంద్రాయుధము తీసుకున్నదేమి రత్నకంబలి చేతపుచ్చుకొని

పుత్తరపుదరవాజాకొచ్చెను బాలుడు, అక్కడ తలుపులు [illegible] మీసిరిగ
పారాచౌకీలు పారాలిచ్చేరను యెవరోయి బంట్రోతులు [illegible]
తలుపులు తాళాలు తియ్యమనెనేమి, ఈదరవాజ నడవడము లేదు
తూరుపుదరవాజ వెళ్ళుమన్నరయ్యా, నాకి దేమార్గము తెలుపనియ్యండి
[illegible]ముచెప్పకపోతె మాకుదోషమయ్యా, ఈదోవమునుముందు వెళ్ళితేను
పెద్దపులివకటియున్న దయ్యా, అదినిత్యమైదుగురిని మ్రింగుతున్న దేమి
కావున తూర్పుదర్వాజాపో రాదన్నారు, నెల్లాపోయునదప్పదన్న దేమి
ఈదోషము మాకులేదనిరి, తలుపులుదీసి పైటంపించిరి,
మరల తాళము వేసుకున్నరయ్యా, మంచినీళ్ళబావికి [illegible]
అన[illegible]యనతల వెళ్ళెను బాలుడు, పెద్దపులికాడ దారి [illegible]
[illegible] పోయింది, పులిపసుపంచే పడు[illegible] దినాడు

పడకలోన కంబళిపరచేను, సన్నపుసల్లామునుకు బెట్టుకొనెను
చంద్రాయుధం పక్కలోవుంచేను, సన్నపునిద్రా పడుతూవున్నాది
పెద్దపెలి వస్తువున్నదిగా, తందాన రాజవందనాన.

వ. యిన్నాళ్లు పెద్దపులి నిత్యము నైదుగురిని మింగేది ఆవేళ ఒక్కడైన దొరకలేదు. నాకు పుట్టినదినమువచ్చింది ఈవేళ బసలోపండుకుందామని తిరిగి బసకువస్తూయుండగా అంతట యీచిన్నవాడగుపడెను, నాకు పుట్టినదినమువచ్చిందిగనుక భగవంతుడు నానట్టింటికే ఆహారము తెచ్చినాడని సంతోషముగా వస్తున్నది. ఇంతలో దానిగుండెలో యేమోదిగులు పుట్టినది గమ్మని దూరముగాయుండి గర్జెపెట్టుకొని కూర్చొనియున్న బాలునిజూచి

యెవ్వడవురా నా బసలోయున్నావు కూర్చుండిమరిగర్జనచేస్తుంది

వ. తర్వాత తనకుతానే యోచనచేసుకొనెనదేమనగా ఇతను శ్రీరాములంతప్రభువైతె అతనిచేతిలో నాకు మరణముసిద్ధము వరుడైతే నాచేతిలోనేఅ తనికి మరణముసిద్ధమని యోచించి

—♦ బాలవర్ధిరాజు పులినిజంపి రాజకూతురిని పెండ్లిచేసుకొనుట ♦—

ఎవరయ్యానీవు పలకకవున్నావు, యిట్లనగానే బాలుడు నిద్రలో
నిద్రలోన విన్నాడు బాలుడు, దిగ్గునలేచి కూర్చున్నదేమి
ఓవ్యాఘ్రము రమ్మనిపిలచేను, బాలునిమాటలువిన్నాది పులిరాజు
శ్రీమహావిష్ణువలెయున్నవయ్యా, సాంబమూర్తివలె నీవుయున్నవయ్యా
నీదగ్గరకు రావెరతునయ్యా, నీకు భయములేదు రమ్మనిపిలచెనూ
గడగడవణకుచు దగ్గరకొచ్చింది, యెడమచేత రుమాలుజుట్టినాడు
యెడమచెయ్యాగా నోట్లోపెట్టెను, కుడిచేతనే బాకుదూసినాడు
తెల్లంబంకలో వేసెను బాలుడు పులినిజంపి వెనక్కుపడద్రోసె
ఆపులివక్కవో యొద్దుపోడుగులైన, లోకులోతొమ్మిదిమూరలు
పులినిచంపి పాపమెట్లబాయు, క్రిందటిపెద్దలుచెప్పియుందురేమి
పువ్వుగోళ్ళు పువ్వులోకలైన, కోసుకపోతే పాపములేదనిరి
ఆగోళ్ళతోక తెగగోసుకొనెను, ధట్లాగట్టిగ కట్టుకున్నదేమి
కత్తివరలో పెట్టుకున్నదయ్యా, తూర్పుదారిని తిరిగివచ్చినాడు
పేదరాసిపెద్దమ్మ యింటికొచ్చె, నాయనవీవు యెక్కడికెళ్ళితివి
పట్నంతమాషాచూడబోయినాను, ఏమంతమాషా బాగాయున్నది

నాకు వొంట్లోయేమో భారముగున్నాది, యీవేళకు వెళ్ళలేమునేను
నాయన నీకు యిల్లేమున్నాది, ఈవేళ రేపుయుండి వెళ్ళండి

వ. ఇట్లుండమనిచెప్పగా బాలవద్దిరాజు పేదరాలిపెద్దమ్మ ఇంటికాడ పూటకూళ్ళు భోంచేస్తూవున్నాడు. అక్కడ పులిరాజుకుమార్తెసుభద్రాదేవి యేమనిదుఃఖపడుతున్నదంటె నన్ను మాతండ్రి పదునెనిమిది కులాలవాండ్లలో యెవరు ఆపులినిజంపినవారికి నన్నిచ్చి పెండ్లిచేస్తాననెను. ఆ పులిని యెట్టివాడు చంపునో నావ్రాతెట్లున్నదో యని అన్నాహారాలుకూడా విడిచి మేడమీదనుంచి కనిపెట్టుతూయున్నది. చిన్నవాడు పేదరాలిపెద్దమ్మ యింటికాడనుంచివచ్చి నడివీధిలో కాగితంచదువుకొనడమున్ను పెద్దపులిని చంపడము పూటకూళ్ళపెద్దమ్మ యింటికి మరల రావడమును చూచుచునేయున్నదిగాని. యొకరితో చెప్పినదిగాదు, తన మనస్సులోనే తానుంచుకొన్నది తర్వాత

అక్కడనుంచి యెవ్వరిమెచ్చట, ఆ పట్నములోనే చాకలివాండ్లలో
తిప్పడనువాడొక్కడుండెనయ్యా వాడు మూడునెలలనుంచి బట్టలవుతు
పట్నములోనే నమ్మచేసినాడు రయితువాన్ని సమ్మతిజేసిరి [కడు
ఆవేళరోజున బట్టలకొచ్చెను, రారావోరి చాకలితిప్పన్న
నేటికినీకు దయలువచ్చిందా, మూడువీధుల బట్టలువేసిరి
గాడ్దెమీదను లద్దెలుగట్టెను, సలికూడు పులికూడు తిప్పడుగా
మల్లెతిప్పడు వాడేతిన్నాడు, సొడుసున్నమే వీపునగట్టెను
చంద్రకావి రుమాలుజుట్టినాడు, మొండిగొడ్డలి భుజానిపెట్టెను
మంచినీళ్ళబాన మీదుగాను, తారామకోలనుకాడికైన
చాకలవాడు వెళ్ళుతున్నడయ్యా, అంతలెక్కతాపోయి తిప్పడుగా
మీదుచూపులే చూచిపోతాడు, అంతటపులిని అదుటుగాచూచి
తెప్పునకేకేసి వెనక్కుచూకెను, యీపాటికి నాకు పెండ్లిజేసూ
దీనినోట్లోకివో చాలునునాయనా, అదినిద్రమీదనేవున్నదికాబోలు
పులిరాజుమరితానడుకాబోలు, చంపేవాడికి ఋదిసమయమయ్యా
బల్లెముదా పొడుతునన్నడోయి, పెద్దపులినిగా నేనుచంపితేను
నేను దొడ్డరాజు అల్లున్నైతాను, సుభద్రాదేవిని పెండ్లియాడుదును
యీరాజ్యానికి రాజునౌదునునేను, అంతా నాతో మనవికొస్తగని
మైలకోకలు అడవిలోకలిపేను, పరుగుపరుగున ఇంటికివచ్చెను

మచ్చునవున్నది మొండిబల్లెమేమి, ఆమొండిబల్లెము ఘల్లునదూసేను
వానిభార్యగా సీతాగమేను, యాడకుబోతావు చాకలితిప్పడ
నేను దొడ్డరాజు అల్లుడౌతాను. సుభద్రాదేవిని పెండ్లియాడుతాను
నీకు మంచి సవతిని దెస్తాను, నీవు పొంగకూరవో చాకలితిప్పడా
పొంగేదల్లా కుంగేకొరకేను, నేశుభమంటను పులినిచంపబోతె
నీవు మంగళారతులు యిస్తువున్నారా, రోకలిబండ తీసుకొన్నదేమి
తిప్పించి మళ్ళించి కెంపుకాదినాడు. అంభోయని అడలసాగెనయ్యా
ఇంతఅనుభవము నీకౌతుందిరా, యొకమచేత రుమాలుచుట్టెను
అప్పుడు బల్లెం భుజానపట్టెను, మంచిషిళ్ళబావికాడకొచ్చె
అంతటపులి పడివున్నదయ్యా, అక్కడవొకకోరిందపొద
ఆ పొదచాటుకే వచ్చెనాతిప్పడుగా, ఆవలయావల తొంగిచూచెను
కొంగత్తేసి పడుకున్నదోరి, రాజుకూతురుని పెండ్లిచేసుకోను
ప్రేమతో నేను పోతూయున్నాను, నాపెండ్లిగా యిదిచేస్తోందేమో
వెనక్కి వెనక్కివచ్చెను తిప్పడుగా, వెంగచెట్టుకె బల్లెముఅమరచి
చెట్టుపైకి యెక్కెను తిప్పడుగా, జానెడుజానెడు తుంటలువిరికేసు
చెట్టుమీదనుంచి రువ్వసాగినాడు, రువ్వినపులి కదలకవున్నది
ఇట్లానేను వేస్తువుంటినా, అది దిగ్గునలేచి చెట్టుకాడకొచ్చి
దిగుతావా ।మింగుతామంటుంది, చెట్టుకిందనే గద్దెపడుతుంది
చెట్టుమీదనే నాపెండ్లి అవుతుంది, ఇట్లనుకొని చెప్పసాగినాడు
బంగ్రటోతుబిడ్డలకు లక్షణమాయిది, నాధనాలు నరుళ్ళుచేసేను
చచ్చినపేరే బ్రతికినపేరాని, యంకించినాడు మాడుపోట్లుపొడిచెను
చింతాకంతా దానికిదిగలేదు, తుప్పుపట్టగా బల్లెమున్నాది
బల్లెం దూరముగా పారవేసినాడు, దానిపొట్టమీదఎక్కి కూర్చుండె
తలకాయగట్టిగ అదిమితడతడయ్యా, కదలడామెను మెదలదామెను
మొలలోవున్న కత్తిదూసినాడు, దాని గొల్లజంకలో గెగ్గోసినాడు
దానికంఠరక్తం బైటికితీసేను, బల్లెమునిండా రక్తంబూసేను
వొళ్ళంతాను రక్కుకున్నదయ్యా, పులిసిచంపిన ఆనవాలయితేను
తెండుగోసి చేతబట్టినాడు, పులిరాజుకచ్చేరికొచ్చుచుండె
దొనక్రైసను అడ్డమువస్తేను వడితోసుకపోతువున్నదయ్యా
యొడకిపోతివి చాకలతిప్పడా, యొనగురసీసా [illegible]

నేను దొడ్డరాజుల అళ్ళున్నాతాను, తిప్పరాజని నన్నుపిలవండి
నీకు యెక్కడభోగమువచ్చెరయీవేళ, రాజుగారికచ్చేరికొచ్చినాడు
నెత్తురుబల్లెము కచ్చేరినుంచేను తిందాన రాజవందనాన.

వ. ఆ పులియొక్క మొండిగోళ్ళు మొండితోక కచ్చేరిలోనుంచిసా ష్టాంగముగా దండప్రమాణంచేసి నిలబడి పులిరాజుగారు నీదగ్గరయిరు వయివందల సిబ్బందివున్నది నెలసరివచ్చేవరకు ఇరువయి వందలవరహాలు తింటున్నారు నీసొమ్ము నేనెంతమాత్రమెరుగను పట్నములో మైలగుడ్డ లెత్తుకొని బ్రతికేవాన్ని నేనుచాకలిరేవుకుపోతూయుండగ పెద్దపులివచ్చి నాపైపడ్డది నవోళ్ళుచూడండి దానిగోళ్ళుతోకొట్టింది వెనకబల్లెము తోపొడిచి పులినిచంపానయ్యామహారాజా ఇదిగోగోళ్లు ఆనవాలు తెచ్చి నానండని చెప్పగావిని రాజుకు బహువిచారముకలిగెను రాజునుచూచి దగ్గరయున్న రాజబంధువులు ముసల్దీలుజూచి మహాప్రభో ఆపులిని వీడు చంపినదికాదు, యెవరో పైరాజులు చంపినట్టుగా నగుపడుతున్న దనగా మీరేమిచూచి చెప్పెదరనెను అయ్యా ఈమొండిగోళ్ళు మొం డతోకనుజూచి మాకనుమానముగావున్నదనగానే చాకలితిప్పడేమంటా డంటేతాను తాళయ్యాఅప్పుడేచెప్పి నాకు మహాప్రభోరోజుకుకోటఇటికె రాళ్ళురెండుమూడుపగలకొడుతూయున్నందున చేతిగోళ్ళరిగినవనగారా జుముసల్దీలతో యేమనంటే ఓయీయిప్పుడు ఈపెండ్లి తప్పించినట్టయితే నాకు కాశిలోగోహత్యచేసిన పాపము సిద్ధించును నేనాడినమాటతప్ప రాదు రాజవంశమందుగనుక యీచాకలితిప్పడికీ నాకుమాత్రెనిచ్చి పెండ్లిచేయడమే నిశ్చయమనెను. తర్వాత రాజుకెవ్వరు సమాధానంచె ప్పలేకపోయిరి అంతట బ్రాహ్మణుని పిలుపించమనెను. వారు బ్రాహ్మ ణులపిలిపించిరంత బ్రాహ్మణులరాజుజూచి ఎవరయ్యా! బ్రాహ్మణులులగ్న ముహూర్తంవిచారించండనగానే, వారికేమితోచక మహాప్రభో ప్రొద్దు పొడుగువ లగ్నమౌతుంది గువ్వలతిరువేంగళండంబికి వేసినాలుగువీధులు చాటింపుచేయించమనగా, యేమనిసాటింపజేసేది మహాప్రభో యనగా యీ వూరిలో కాపులుకరణాలుకమ్మయల్మదొరలెవరయిన దొరలుచౌ దరుమంత్రులు విద్వాంసులు పచ్చబండరవారుఉక్కురధాలవారుకంచు రధాలవారు చాకలతిప్పడాయని నెవరుపిలుస్తూరో వారిని వీపుబద్దలుగా

కొట్టిస్తునని చాటించవోయియనగా, మరేమని పిలువమనిచెప్పేది సా
మీయనగా తిప్పరాజని పిలిచేటట్లు చాటించవోయీ
నాతాలూకా వానికి యిస్తాను, వరభూమినే నేలుకొందునయ్యా
యెవరేమీరు దాదులారరండే, తిప్పరాజును పెండ్లికొడుకునేమి
పెండ్లికుమారుని చేయుమన్నడయ్యా, తిప్పరాజును తీసుకొచ్చినారు
సంపెంగనూనెతో తలలుఅంటినారు, శీకాయపిండితో నలుగుపెట్టినారు
శీకాయగలపి తుమ్మెనీళ్ళు, తిప్పరాజుకు తలలు అంటినారు
తలంటి తలకురులు జవ్వాజివదలిరి, పట్టంచులా దోవతిగట్టిరి
రెండుచెవులలో పోగులుపెట్టిరి, చంద్రకావి తలపాగాలుజుట్టిరి
చంద్రహారాలు పూలహారాలేమి, వాడికంఠమందు ధరియించినారు
నీమాజామా అంగీలుదొడగిరి, జరీకండువ నడుమునుజుట్టినారు
రాజగారిది పావుకోళ్ళుయేమి, దంతపుకోళ్ళను తిప్పడుదా
ధరించుకొని చాకలితిప్పడుదా, యెడమచేత రుమాలాబట్టెను
మడుపులుచుట్టిచ్చేవారుకొందరయ్యా, పెండ్లికొడుకును ముస్తాబుచేసిరి

వ. యెవరో యీ కరణంవీరన్న పద్దెనిమిదిమేళాలు, పట్టపగలు వ
త్తులు, కొమ్మదివిటీలు, కొత్తలావిపోంజులు, రకభరాటకస్త్రీలు, తాషా
మస్తాన్ ఢంకా, నగరా, నౌబత్, నఫీరిపిళ్లంగోవులు, గంటవేసేవరకు
తయారుచేయించవలెను చాటింపుచేయించగానే బ్రాహ్మణులు భజం
జులు, ఆటపాటలవారు భజంత్రీలు బందోబస్తుగతయారై కోటగమిణి
లోకివచ్చినారు అంతట ఏనుగమీద అంభారీవేయించి అంభారీలోను
త్యాలపందిర ఆపందిట్లోపెండ్లికుమారుడుకూర్చోడానికి కుర్చీవేయించిరి
మహాప్రభో అంతాసిద్ధముచేయించినామనగా, ఐతే పెండ్లికుమారున్ని
అంభారిలో నెక్కించమని రాజగారి శల్వాఅయినది తర్వాత
రావయ్యావో తిప్పరాజగారు, అపుడా యెక్కు తిప్పరాజగారు
ఇట్లనిపిలువగ తిప్పడుగనుకాను, ఇంటికిపోయి మళ్ళీవస్తాను
ఆబైలుమీదనె ఇంటికొచ్చినాడు, యెవరుభామా సితాలినీవా
నేను దొడ్డరాజు అల్లున్నయినాను, సుభద్రాదేవిని పెండ్లాడుకొస్తాను
నీ సవతి నేనూకూడావస్తాను, మేము వచ్చేటప్పుడు మరచిపోక నీవు
మూకుడుతోటి యెర్రనీళ్లుగనుక, యెదురుగుండా పట్టుక నిలువవే
మేమురాగానే తియ్యుమన్నడేమి, నీ పొంగంతా అనుగుతాడపోరా

నేను శుభముఅంటా అవురయెక్కపోతె, నీవుమంగళార్తులేఇస్తావున్నావ
రోకటిబండా తీసుకున్నడేమి, తిప్పించి మళ్ళించి కొట్టినాడు
అంభోయని అడలసాగెనేమి, యింతనుభవము నీకవుతుందిపోమ్మా
అవుదాకాడికి వస్తావున్నడేమి, తందాన రాజనందనాన.

వ. ఆపట్నములో కాపులు కరణాలు వెంబడిగా వస్తువున్నారు.
యేమో తిప్పరాజుగారూ మూడుసంవత్సరములనుంచి పంటలులేవు ఈ
సంవత్సరము మీరు ప్రభుత్వానికివస్తిరి మమ్ములను నెట్లాకనిపెడుతారో
అని చెప్పిరి ఆమాటలువిని తిప్పరాజు,

ఇప్పుడుమాటలుకావుపోండోయి, అవుదాకాడికి వచ్చెనుతిప్పడుగా
బాగాబాగా మేళాలంటాడూ, మీరు బాగుగా వాయించుమంటాడు
మీకుకుచేలమాన్యం ఇప్పిస్తనంటాడు, బాగాబాగా భోగమోళ్ళనేమి
మీరులెస్సా ఆడుమంటడేమి, తందాన రాజనందనాన.

వ. అవుదామీద కూర్చొని యెవండ్రాచాకలవాడు దివిటీ వేమి
రా దివిటిబాగా వెయ్యమంటడేమి, నాలుగువీధులు పూరేగేవరకు
మూడుకట్టల ఆకులునవిలాను, సవాశేరు వక్కలునవి లేదు

వ. అప్పుడు పులిరాజుగారు దాదులపిలిపించి, యెవరేబాదులు
పెండ్లికొమారుడు యూరేగి వస్తువున్నాడు శీఘ్రముగా నాకుమార్తెను
చెయ్యండేయనగానే దాదులు చక్కావచ్చి,

అమ్మావినవే సుభద్రాదేవి, యంధవారికడుపున పుట్టితివి
నీవు దొడ్డరాజు కూతురుఅమ్మయ్యా, నీకుబ్రహ్మయేమి వ్రాసెనమ్మా
చాకిబుట్టగా చంకకొచ్చేను, ఇట్లనిచెప్పగ సుభద్రాదేవి
అదేనమ్మా దాదులారమీరు, చాకలితిప్పడు పెనిమిటేటితల్లి
నాలుగువీధులు, పూరేగొచ్చినాడు, నిన్నుపెండ్లికుమార్తెను చెయ్యవస్తిమి
ఆమాటలువిని సుభద్రాదేవి, అప్పుడు దాదుల చంపలువేస్తాను
గోడుగోడుమంటు వచ్చినదాదులు, వచ్చిరాజుకు చెప్పినారయ్యా

వ. ఈప్రకారము దాదులువచ్చిచెప్పగాను కొమార్తెకెవ్వరు సమా
ధానముజేయలేరని రాజే పయానమై కుమార్తెనగరుకువచ్చినాడు ఈరా
జురావడంకుమార్తెసుభద్రాదేవితండ్రిని జూచికలమును కాగితంతీసుకొని
ఘూనుమాటలువ్రాసివేసింది ఆదేమని వ్రాసిందంటువిన్నావాపులిరాజా
నీ అల్లునుపులిరాజుచాకలిరాజుకొమారుడు పేదరాలిపెద్దమ్మఇంటికామన్నా

డుచచ్చినపులిని చంపినవాడు చాకలితిప్పడు ఈ మాటలు వ్రాసితయారు
గానున్నది తండ్రిగారు చక్కావచ్చిసుభద్రాదేవిఅంతఃపురానికేతెంచి
అమ్మాయేమే సుభద్రాదేవి, దాదులయెందుకు చంపవేసినావు
చాకలివాడని సందేహపడ్డావా, నీకుయేమితక్కువజేస్తాను
నారాజ్యమునీకు యిస్తాను, అర్థమంత నీ పరమేజేస్తాను
పెండ్లి జేయకుంచ హాత్యనుపొందుమువు, ఆడినమాట తప్పరాదుతల్లి
శీఘ్రముగాను లేవమన్నదేమి, కాగితమప్పుడు చేతికిచ్చినాది
రాజుగట్టిగా చదువుకున్నదేమి, తందాన రాజవందనాన.

వ, ఆ కాగితం చదువుకొని యెవరో యీబంట్రోతులు మీరాసాహే
బు, షేకుహుసేను. రామరామ మాగ్గ... ...బు... ... పన్నెండుమంది
చక్కావచ్చినారేమండిమహాప్రభో అంగా, ఆ చాకలితిప్పణ్ని ఇక నా
కన్నులతో చూచేది లేదు అంబారికాడనుంచి కోటకాడికి తీసుకవచ్చే
టప్పటికి పన్నెండుకడవలరక్తము చాకలివాడు కక్కవలెనన్నాడుగనుక
పన్నెండుమంది చక్కావెళ్ళినారు.

ఎవరయ్యావో తిప్పరాజుగారు, అవుదా దిగు తిప్పరాజుగారు
ఎవరోయిమీరు అవుదాదిగేరా, రేపుప్రొద్దునమీకు బలరతీగా స్తంటాడు
బాగాబాగా యేళాలంటాడు, చదువుచిమమ్మన్ను చెప్పి సేవకులు
అక్కడికైవ దిగకపోయినాడు, యేనుగనప్పుడు పండబెట్టినారు
తుపాకిమడమలు తిరగవేసినారు, రెక్కలనదుమా మూనుపోట్లుపొడిచి
పొడిచినపొడువున చాకలివానికి, తమలపాకులుగక్కేను తిప్పడుగా
నన్ను యెందుకు కొడతారుతండ్రి, మీబట్టలు బాగానగరుచేస్తాను
యీ పెండ్లివద్దురానాయన నాకైనా, పెండ్లిగా పిన్నలోకులనేను
ఇంతకన్న యెరుగకపోతిని, తందాన రాజనందనాన,

వ. అప్పుడు తిప్పన్ని రాజుగారినగలున్ను బట్టలున్ను విడిపించి
కోటలోని రవాణాచేసినారు తర్వాత కంసలబత్తుని పిలిపించి నాగటి
కర్రులు గుంటకలవలుగులు తెప్పించి పెద్దమామిడిచెట్టుకాడ ముల్లుకొలిమి
బెట్టించి, యెర్రగ కాగతీయుంచుచున్నారు తొమ్మిదిమోవుల చింతబరి
కెలు తయారుగానుంచి, వారు తిప్పన్ని చెట్టుకాడికి తీసుకెళ్ళినారు
చింతబరికెలు చూచెనుతిప్పడుగ, యివిఅన్నియు యెందుకంటదయ్యా
వ ౯ తిప్పరాజుగారు నీ పెండ్లికి దొంగాదోమసోసువస్తే కొట్టించే

టందుకు రాజుగారు తెప్పించినారు,
ఇంకాకోసెదు లేకపోయినారా, పంటిరెక్కలకె గుగ్గపోసిరి
పద్దకొమ్మకే లాగదీసినారు, తొమ్మిదిమోపుల చింతబరికెలేమి
వాడిదేహమంత పెళ్ళగొట్టినారు, నాగటికర్రలు గుంటకపలుగులతో
వానివొళ్ళంతాన కాల్చిరమ్మలారా. వానియింటి మన్నానికెళ్ళిరి
ఎవ్వరేవోసీ సీతాలినీవు కట్టుకొనున్నం బైటపెట్టుమనిరి
ఇంకాపట్టుకపట్టుకపోవయ్యా, మనుగగొట్టి సంపుమన్నదేమి
అపుడుసున్నము తెచ్చిరివారేమి, మూతులోకళ్ళ మొత్తగదాక్కించి
వానియొంటినిండా సున్నము కొట్టించి, తిప్పనిప్పుడు పిడిచిబెట్టినారు
గోడుగోడునంటు యింటికొచ్చినాడు, వాడిభార్య సీతాలిగనుక
మూకుడుతో [illegible] తెచ్చి, [illegible] ఈయ్యనా నాది
నీ [illegible], [illegible]
[illegible]
[illegible]

వ. అక్కడనుండి పులిరాజు [illegible] యింటికి
వచ్చి [illegible] మూాడు
[illegible]
యింటికివచ్చి. [illegible] మూా
[illegible]
పులిరాజు [illegible]
[illegible]
ఓరాజకుమారుడా మాపట్నంలో [illegible] తెలి
సిందిగనుక [illegible]
దమేమి [illegible] పులిని
జంపినారు [illegible]
త్రాంటము [illegible]
వాడవు [illegible] లేచి
పల్లకిలో [illegible] రాజ
[illegible] చేసి
నాడు [illegible]

అంతట తెల్లవారెనుపిమ్మటరాజుగారు బ్రాహ్మణులపిలిపించి చిన్నవాని కిన్ని పేరుబలాలుచూచి లగ్నముహూర్తమువిచారించమంటారని అడుగగా నీవుపెద్దపులించంపినావుగనుక నీకునాకుమార్తెనిచ్చి పెండ్లిచేసెదనవ పులినిచంపినమాటనిజమనితనదట్టిలోనున్నపులిగోళ్లుచదురపయుంచి,మీరునన్ను పెండ్లిజేసుకొమ్మనుచున్నారిపుడుమాతల్లిగారగు శ్రీ బాలనాగమ్మ నాగళ్ళఫూడిగట్టున ఫకీరువానిచెరలోయున్నది వాన్నిజయించడానికిపోతున్నాను ఇప్పట్లో నేనుపెండ్లియాడేదిసరికాదు గనుక మరలవచ్చేటప్పుడు పెండ్లాడుతానను అదివినిపులిరాజుసరేయనిబహుసంతోషపడిఇతనుముందు మనఅల్లుడేకాపోతాడని చంద్రహారాలుపువ్వులహారాలు చిన్నవానికిజేయించెను. ఓచిన్నవాడా నీవునాగళ్ళఫూడిగట్టుకెళ్ళుతావుగద,నాతావునిరువైవందలసిబ్బందివుంది ఇచ్చెదనునీవెంటతీసుకెళ్ళవలసినదిగారాచకుమారుడు నాకెవ్వరున్నువద్దునేనువక్కడ్నే వెళ్ళుతాననగానే, మాకోటలోనాగంభొట్లనే బ్రాహ్మణుడున్నాడతని వెంబడియిచ్చెదను నీకుసహాయముగా తీసుకవెళ్ళుమనగా రాజకుమారుడాలాగేపంపించండి సహాసముగా తీసుకొనివెళ్లుతాననగా, నాగంబొట్లనే బ్రాహ్మణుని పిలిపించి, అయ్యా ఈరాజకుమారునివెంబడి పైనముజేసిరి అంతనిద్దరున్నుబయలుదేరి పులిరాజుపట్నానికి గంగవాదిపట్నానికిన్ని పన్నెండామడదూరము వారిద్దరును లేదిరక్కడను, రెండుజాములు తియ్యకనడచీరి [న్నది నడచినయలుపునేను కుమారుడు, దాహమైయగొన్నాడు అపుడు పినవయ్యవో బ్రాహ్మణుడనీవు, నాకు చెదుదాహమౌతుంది నీవు నీళ్ళున్నతావుజూపుమనగా, తప్పదోవనుపట్టెను బ్రాహ్మణుడు మంచినీళ్ళ బావికాడికొచ్చి, తెంటాన రాజనందనాన.

వ. బావికాడికివచ్చి అయ్యో!నీవురాజపుత్రుడవునేను బ్రాహ్మణునిగనుక ముందరనన్నునూతిలో దింపించుము నేను దాహంపుచ్చుకొనివచ్చి తదనంతరం నిన్నుదింపుతాననగానే, సరేనని ఇద్దరితలపాగాతీసి బ్రాహ్మణునినడుముకుగట్టి నూతులోదింపెనుఅంత బ్రాహ్మణుడు కడుపునిండా దాహంపుచ్చుకొన్నాడు బ్రాహ్మణుడుమరలపైకిచేరెనునీళ్ళయితేబహుఅనుకూలమైనదేగాని దాహంపుచ్చుకోవడానికి సాధ్యముగాకయున్నదిఅక్కడగంగరేగుచెట్టు నీళ్ళకడ్డముగాపెరిగియుండున దాహముపుచ్చుకోపోతివా నిముగాక [illegible] పోగులు చె[illegible]నపడుతాం గనుక అవితీసి గట్టునపెట్టండనెను.

ఈమర్మమెరుగక బాలుడుగనుకానా, మురుగులుపోగుగట్టునపెట్టును
చంద్రహారాలు గట్టునపెట్టెను, నీమాజామాగట్టునుంచినాడు
తనచంద్రాయుధము గట్టునుంచినాడు, రాజునడుముకు పాగాజుట్టెను
రాజును నూతిలోదింపెనమ్మలారా, కడుపునిండా దాహంవుచ్చుకొనెను
మరలగట్టుకు చేరుతున్నాడు, చేరిసగానికి చేరుకున్నదేమి
పాపిష్టియా బ్రాహ్మణుడై తేను, గట్టునయున్న కత్తిదీసినాడు
పాగానడుమకుకోసెను బ్రాహ్మణుడు, కోయగరాజు బావిలోపడ్డాడు
మునుగుచుతేలుచుగాజుచున్నాడు, తనముత్తవతల్లిని తలచుకుంటడేమి
అయ్యోతల్లి లక్ష్మిదేవమ్మ, మాతల్లిని యెందుకన్నావె
మాతల్లినన్ను యెందుకన్నాది, నాకుయెన్ని శ్రమలువచ్చెనమ్మ
ముత్తవతల్లి సాయమాయెనమ్మ, నూతిదడున చెట్టుపెరిగినాది
మోకాటిలోతు నీళ్ళాయెనయ్యా, ముత్తవతల్లి గొడుగుపట్టినాది
ఆనూతిలోపల యేమాయున్నాది, రెండువందల తేళ్ళువున్నవిగ
నాల్గువందల మండ్రగబ్బలు, రెండువందల నీరుత్రాచులేమి
చిన్నవాణ్ణి చుట్టుకున్నవయ్యా, జీవరాసులకు వాక్కులేవాయె
అట్లనేడురోజులానూతిలోవున్నాడు, నాగంబాట్ల బ్రాహ్మణుడై తేను
ఆబట్టలునగలు తీసుకున్నడయ్యా, చంద్రాయుధము తీసుకున్నడయ్యా
గంగవాదిపట్నమొచ్చినాడు, భోగంరంగసాని యింటికొచ్చినాడు
ఆరంగసానకి నగలిచ్చినాడు, మనరంగసాని బ్రాహ్మణికేమియిచ్చినాది
సవాయిరోగముదయచేసినాది, అక్కడబ్రాహ్మణునకు కూలబడ్డడయ్యా
అంతకంతకు బ్రాహ్మనుడుగనుకానా, కూర్చుంటిగా లేననేలేడు
దేహమంత చెడ్డదిబ్రాహ్మనికి, యెవ్వరింటికి చేరనివ్వరేమి
గోపాలస్వామి దేవళముకాడ, రధమువద్దనే చేరెనుబ్రాహ్మనుడు
ఆగంగవాదిపట్నపు రాజులారుగురు, అడవి వేటకుబయలుదేరినారు
యేడుజాములు వెళ్ళేనమ్మలారా, వేటకుక్కలే దాహముగొన్నావి
వీటినిరాత్రిపూట నడువనియ్యనయ్యా అప్పుడుగల సేవకులబిలచి
వేటకుక్కలే చచ్చిపోతవేమి, మ్రిమృక్షపు బావియుందిగద
బావికాడికి బీరుపొండి, మా వేటకుక్కలకు నీళ్ళుపొయ్యండి

మహాప్రభో తాళ్ళులేవయ్యా, పాగాల్ తీసి తోడిపొయ్యమనెను
చెంబుకుఅప్పుడు పాగాగట్టిరి, ముగ్గురుకాసాలు వెళ్ళిరిబావికి
నూతిలోను చేదవేసినారు, చేదగట్టిగ పట్టెనుబాలుడు
సిరు ఎంతలాగినా రాకవున్నదయ్యా, బాలునిదుఃఖము వినువిస్తున్నది

వ. ఇంకావిస్తారముగాలాగితె పాగ తెగిపోతుందని అక్కడ కొందరుండి ఇద్దరుమాత్రము రాజుదగ్గరకువచ్చె మహాప్రభోఆనూతిలో యెవరో వున్నట్టున్నది, దుఃఖమువినుపిస్తున్నది. వేసినచేద రాకుండావున్నది. మరికా స్తవిస్తారముగాలాగితే పాగ తెగిపోతుందనిచెప్పగా, ఎవరైనగానిమనకేమిపుణ్యమువస్తాదితప్పజారిమనసిబడ్డాడుకాబోలువానినిపదమనెను మహాప్రభో తాళ్ళులేవు ఎల్లాచేసేదిఇంతకన్నప్రయత్నం కాదు కావున్నదాయనివారితలపాగాలుతీసికాసాలచేతికిచ్చిరి, అసినాబంట్లుతీసుకవచ్చి మల్లితీగెలుతెచ్చి వుట్టిగట్టి బావిలోకిదింపగా అవుట్టిలోపలికి పొరగిల్లినారు
అంతలో బాలుడుగట్టుచేరుకున్నరయ్యా,వళ్ళుగాకయు ముక్కుపోయినాదు
బాలుని దేహమందునగనుకాను, గిల్లినాను రక్తములేదయ్యా
యెంతచక్కని బాలుడంటనేమి, ఆగులస్నియూ మాటలువేసిరిగా
బాలుడుమిక్కిలి ఏడ్చుకుచున్నాడు, కాళ్ళుజెరుగుతే ముందకప్పలేమి
బాలునియెంటను కరచుకనున్నవి, మొలలోవున్న బాకుచూసిరి
బాకుమొనలా వదలించినారూ, పల్లకిలోనేవుంచినారు బాలునిన్ని
గంగవాడిపట్నమొచ్చినారు, చిన్నవానికి దారకలజేసిరిగా
అంతకంతకు తెప్పరిల్లినాడు, మూసముల్రోజులు అయెనమ్మలారా
బాలుడుబాగా తేటగవున్నాడు నారుకరాజులు బాలునిజూచిరి
వప్పారయ్యా చిన్నవాడమీరు, నీతలిదండ్రులపేరేమున్నారు
యిల్లానీవు యెందుకొచ్చినావు. విసంచ విద్యాసాగరగారుమీరు
పానుగంటిలో కాపురమునేను, మాతండ్రిగారు కార్యవర్తిరాజు
మాతల్లిగారు బాలనాగమ్మ నేను యేడుదినాలు పుట్టినప్పుడు గంగ
నాగళ్ళపూడిగట్టుయేలేవాడు, మాయలఫకీరు చెరలుదచ్చినాడు
మాతండ్రులు యేడుగూరుగనుక, వాడిసూచిక యుద్ధాని కెళ్ళిరి
మాతండ్రులనందరి హతముచేసినాడు, మాకెల్లిలిహంసనుపోతున్నాను
ఆబావిలో నీవు యెందుకుపడ్డావు, అడవిచూచుచు వస్తుందగాను
సుడిగాలొచ్చి బావిలోపడ్డాను, తందాన రాజవందాన.

వ. ఈప్రకారం రాచకొమారుడుచెప్పగా, అయితే నాకొమార్తె నిచ్చి పెండ్లిచేసెదను పెండ్లాడిపోవచ్చుననగా పరేమాతల్లిచెరలోయుండ డం నేనిక్కడ పెండ్లాడంబాగానేయున్నది, రేపుమరలవచ్చేటప్పుడు పెం డ్లాడుతానయ్యాఅనితానాదినములు గడచిపోయెను శీఘ్రముగా సెలవి వ్వండి నేపోయివచ్చెదననగా, ఓబాలవర్ధిరాజా! మాపట్నములోకివచ్చి నీవునెలదినములయినది మేము గోపాలస్వామికి క్రొత్తగా దేవాలయము కట్టించినాము నీవొకరోజైన స్వామివారినిజూడకపోతివి ఈపూటమనము కోవెలలోనికి వెళ్ళివచ్చెదము మనము మరలవచ్చుటప్పటికి అన్నమైవుం టుంది భోంచేసిచక్కాపోదువుయనగా, మంచిదని రాజులాసుగురున్ను ఈచిన్నవాడున్ను స్వామివారిదేవాలయమునకు వస్తువున్నారుఆకోవెల దగ్గిరరథముకాడ నేవున్నాడుబ్రాహ్మడు దండమయ్యానాగంబొట్లయ్యా వెలవెలబాయెను బ్రాహ్మనునికైనను కుప్పటంవువలెకూలెను బ్రాహ్మడు నెంబడియున్నా రాజులుగనుకాను, యేమయ్యానీవు బాలవర్ధిరాజా అనిర్భాగ్యునికి దండముపెడుతావు, వానికులమేమని యెంచినారుమీారు అయ్యో వరాన బ్రాహ్మడయ్యాఇతడు, బ్రాహ్మన్ని యెట్లానీవుఎరుగుదువు

వ. ఈప్రకారం యారాజులడుగ బాలవర్ధిరాజు అయ్యో! ఇక బ్రా హ్మడుచేసినపనులుచెప్పితే ఈబ్రాహ్మన్ని అన్యాయముగా చంపిపోతా రని అపకారికివుపకారమే చేయవలయునని వినండి రాజగారు ఈబ్రా హ్మడిదిమాపానుగంటిపట్నమే కాపురమితడు నాస్నేహితుడనిన,అయితే ఇక్కడికెందుకొచ్చినాడు బ్రాహ్మనుడనగా, నేనునాగళ్ళపూడిగట్టుకునే న్ప్రయాణమౌతుండగా, బ్రాహ్మనుడా నీవుముందుపోయి పకీరువాని దగ్గరయేమాత్రముసిబ్బందున్నదో తెలుసుకరావయ్యాయనిపంపితిననేను అయితే ఇట్లా కాయలాగాయుంటే యెట్లుపంపించినావయ్యా యనిరి. అతని పంపనప్పుడు బాగాయుండెను.మనుష్యులకు కష్టానికివచ్చే దేవరికి తెలుస్తున్నది. ఈనడుమనే ఇతనికిలాటిరోగముఘట్టినదనిచెప్పెనుతర్వాత వారందరున్ను దేవళమునకుపోయి సామివారినిజూచి తిరిగిబాలుడాబ్రా హ్మనుని వెంటపెలుచుకొనితనబసలోకివచ్చెను ఆవేళప్రయాణము చాలిం చుకొని పదునైదుదినములిక్కడినేయుండి తగినఔషధములు జేయించి బ్రాహ్మనునికిప్పించెదరను దేహముకుదుర్చుకొని వంటికిబలము వచ్చి బాగాయుంటె చాలదినములు గడచిపోతివని ఓ గంగాపట్నపురాజా

ఈ బ్రాహ్మణుడు బహుకష్టపడ్డాడు వీడు కోరినవరకు ఖర్చు కిప్పించి చక్కగా పోషించండి తర్వాత ఖర్చయినది మొత్తం లెక్క వ్రాయించితె నేనుమరలవచ్చి ఆ ఖర్చు మొత్తం ఇచ్చెదనని వారికి బ్రాహ్మను నొప్పగించి సద్దన్నము తీసుకొనెను. అంతట గంగాపట్నము రాజు ఆచిన్న [illegible] చంద్రహారాలు పూలప[illegible] చేయించి వేసెను తర్వాత [illegible]

తెల్లవారుజామున లేచెను బాలుడు, పొద్దోకను తియ్యకనిచేను
చిలుకవాదియూ పట్నమొస్తాడు, పట్నము రెండుకోసులున్నదయ్యో
అక్కడికి పొద్దుగూకినాది అడవిలో బడి యెటుపోదునయ్యో
లేనియున్నమూ లెక లేదేమి యెక్కడనేను దాచుకొందుననుచు

వ. ఇక్కడ తలదాచుకోడానికి ఆధారము లేకపోయెనని విచారిస్తు ఇవతలవతల వెదకిచూచేవరకు అక్కడొక పాడు దేవళ మగుపడినది ఇంతే చాలును తలదాచుకోవడానికి ఆధారమున్నదని యీ దేవళములో పండుకొనియుండి ఆకలిచే నిద్రపట్టక మేలుకొనియుండెను,

వ. అట్లుండ యక్కడికి జాము వేళలో నాలుగు [illegible] వరాసులు వచ్చిన[illegible] కవయువున పెద్దపులి, వకవయువున ఎలుగుబంటు, వకవయువున కొంక నక్క వకవయువున నాగుపాము లున్నా గుడికి బైట నాలు[illegible]క్కల నాలుగున్నూ గూర్చుండి ఆలోచన చేస్తున్న విసక్క నేమన్నదంటె ఓపులి బావా ఈ వేళనీకేమి భోజనమనియడిగెను. నేనడవికిపోయి చిన్న పెయ్యగొడ్డును కడుపునిండా తింటినని చెప్పెను. తర్వాత ఓ యెలుగుబంటు బావా! నీకేమి భోజనమనెను, నేను కోటవుట్టలు గొ[illegible]రె చీమలు భక్షించినానని నెను, ఓ నాగు పామూ! నీకేమి భోజనమని యడిగెను. నాకు పెద్ద కప్పలు చెరువులో తెప్ప గాదొరికినవియని చెప్పెను. పిమ్మట పెద్దపులి యడుగుచున్నది ఓ నక్క బావా! ఈ వేళనీకేమి భోజనమనెను. ఓపులిరాజా! నేనేమి చెప్పుదును. వనమల్లమ్మ చెరువులకుపోయి చిన్న చిన్న కర్కాటకాలు, మొగ్గ[illegible] కాయలు చాలతిన్నాను. ఇదిగాక ఓపులిరాజా

విన్నావా ఓ పులిరాజా నీవు, రేపునాకు మంచి భోజనమూ
యెక్కడ యేమి నక్కబావనీకూ, చిలుకవాడియూ పట్నమందునమూ
రాజుకూతురికి రాచపుండుపుట్టి, ఆరునెలలాయెను రాచపుండుపుట్టి
అనేకవయిద్యులు వచ్చిచూచినారు, యెవరివల్లా నయము[illegible]
నేను రోజురోజు ప్రారుదగ్గరకుపోయి, రెండు [illegible]

రేపుప్రొద్దున ఆమెఅవుతుంది, కడుపునిండా నేనేతింటానూ

వ. ఈప్రకారముగా నక్కచెప్పినదివిని దీనినోట్లోమట్టిగొట్టవలెనని యెంచి, అయితెలివినక్కబావా! ఔషధములేదాయని అడిగెను. ఓపులిరాజా! దానికిఔషధమున్నది ఒరులుకానరు ఆదెక్కడనున్నది చెప్పమనెను, యెక్కడనోవున్నదా ఆఔషధము మనమున్న దేవళముమీదనే తెల్లాకులు నల్లనిపువ్వులు యేడాకుల వృక్షమున్నది అందులో ఏడాకులుకోసుకొని ఆ మాసి క్రిందనే సంజీవిపుడకయున్నది అదితీసుకొని చప్పునీళ్ళలో గాచరణముకడిగించి ఏడాకులరసమును పదిమినిదిఆకుమీద ఆకువేసికట్టి మూడవరోజున దాన్ని విప్పిచూచితే గాచరణమెక్కడబుట్టిందని రాజులంత వెతకులాడుదురని చెప్పెను.

ఇన్నిమాటలు బాలుడువిన్నాడూ, అంతలోపల తెల్లవారినాది
యెక్కడికీవాలక్కడ పోయింది, దేవళంపైకి యెక్కెను బాలుడూ
యేడుఆకులా చెట్లువున్నాది, యేడుఆకులు కోసుకున్నడయ్యా
సంజీవిపుడకా దీసుకున్నడేమి. అవి ధట్లోగట్టిగ వుంచుకున్నడయ్యా
కరకరప్రొద్దు పొడిచేవరకైన, చిలుకవావియా పట్నమొచ్చినాడు
పేదరాలి పెద్దమ్మయింటికేమి, వచ్చినాడుగా బాలనాగిరాజు
వినవమ్మనో పేదరాలనీకూ, వరహాయిస్తా అన్నముపెట్టవా
యీనాటిమాకు వంటతీరదమ్మా, అదియేమమ్మా పెద్దమ్మనీకు
వరహాకన్న యెక్కువపనియేమే, నీవుపూటకూళ్ళ పెద్దమ్మవైతే
నీవీమూలముగా బ్రతికేదానవూ, తందాన రాజనందనాన.

వ. నాయనావినుము ఈమూలముగా బ్రతికేదాన్నే. కాని ఇప్పుడు మాపట్నమురాజకుమార్తెకు గాచరణముబుట్టింది. అది ఆరునెలలనుండి అట్టిట్లగ నేయున్నది. రాత్రిరెండుజాములనుండికంట్లచూపైనా నిద్రమాట కనాలేదు. నేలదంపినారు అంతాబసూ చింతగయున్నారు నేనుకాస ముస్తానంనమ్మియున్న దాన్ని నేనుఆపదలప్పుడు లేనిదియావల అందుకుగనుక నేనక్కడికి వెళ్ళుతున్నాను అందుచేతనాకుదీరదు ఇంకా యెవరింటికన్నా వెళ్ళవయ్యాఅనగా ఓపెద్దమ్మానాకురాత్రిమిలేదు గాచరణమునే నుకుదిరించెదను. కానినాకు ఈపూటన్నము పెట్టుమనెను. నాయనానీచేతౌతుందా! వెనుకబహుమందికికుదర్చివచ్చినానవగాతానమూపటి ప్రొ[illegible] అన్నమూ చిన్న వానికివడ్డించెను రాజకుమారుడుభో

దుపుట్టింది. వొకచిన్నవాడుపానుగంటిపట్నంపదేండ్లవాడు ఆచిన్నవాడు
ఆరాచపుండుకు కట్టుకట్టెను. అదిమూడురోజులకే పుండుమానింది ఆ
యనపేరు బాలరాజట అతనికి మాసూర్యవద్దిరాజుతనకుమార్తెనిచ్చి పెం
డ్లిచేసెదననెను అతడిప్పుడు వివాహమక్కర లేదనెను ఆయనతల్లినాగళ్ళ
పూడిగట్టునచెరయున్నదట. గనుక తెల్లవాగుజామున భోంచేసి వెళ్లుతా
డని పేదరాలపెద్దమ్మ చెప్పగా, విని బ్రాహ్మణుడైతే తెల్లవారి వెళ్ళు
తాడా అమ్మా! అతనికేమైన మీరాజుగారు బహుమానమిచ్చినారా
యనిన నగలకేమికొదవ నాలుగువందల వరహాలు శెలవుచేసి సొమ్ము
లిచ్చినారనెను. అంతట కపటాత్ముడగు బ్రాహ్మణుడు
ఎంతచల్లనికబురువింటినమ్మ నాకు తెల్లవారుజామున అన్నమొందుతావ
సావాసముగా వెళ్లుతాము మేము, మంచిదనియూ బాగున్నదయ్యా
ఇప్పుడునేను బజారుకుపోలేను, చాలఅలసిగా పడుకున్నదయ్యా
తెల్లవారుజామున లేచెను, బ్రాహ్మణుడు లేవమ్మావో పేదరాలనీవు
తెల్లగామరి తెల్లవారవచ్చె, వంటప్రయత్నము చేయవమ్మనీవు
మాయింట్లోనుబియ్యము లేవయ్యా, బియ్యము తెస్తెపొయ్యిమీద పెడతాను
బజారుకెళ్ళి తీసుకరావయ్యా, ఇట్లనగానె బ్రాహ్మణుడైతేను
వ. దక్షిణపువీధిలో కోమటియింటికివచ్చి యెవరోయికోమటితలుపు
తియ్యమనగాఎవరయ్యానీవు నేనుబ్రాహ్మణ్ని బియ్యంకావలసియున్నదిఎం
తమ్మాత్రముకావలెను వక శేరుబియ్యంకావలెను. మహాద్దలాపుబేరము
వచ్చెను. కొలిచేటందుకు శేరునుఅర్ధసేరు ఎక్కడవున్నదోచీకటిలో అగు
పడవుగనుక తెల్లవారినతర్వాతఇస్తాననెను. అంతబ్రాహ్మణుడు తెల్లవారె
వరకుకూర్చునివుండివో శెట్టీ నాకుబియ్యమిమ్మా వెళ్లుతాననెను. బోణిచె
య్యమన్నాడు, ఇప్పుడుపోజరులోనావద్దడబ్బులేదు. ఇకదాముప్రొద్దెక్కి
నతరువాతయిస్తాను. గనుక ఈబుడ్డిచెంబునీదావునడబ్బుయిచ్చువరకు పె
ట్టుకొనినాకుభత్యమివ్వుమనెను. బోణికానియ్యిఅలాగేయిస్తాను ఇట్లాఅ
నుకుంటూవుండగా రెండుఘడియలపొద్దెక్కెను. అక్కడఆవేళ తెల్లవారి
జామున బాలవద్దిరాజు భోంచేసుకొని,
ముస్తాబయ్యి బయలుదేరినాడు, రాజులందరు సాగనంపినారు
రాజవీధిగా వస్తువుండాడు, బియ్యంపప్పు తీసుకబ్రాహ్మణుడు
సంధువీధిగా అడ్డమువచ్చెను, బ్రాహ్మణునిగా చూచెను బాలుడు

నాగంబొట్లునలెమన్నాడు, దండమయ్యావో నాగంబొట్లయ్యా
ఈడకుమీారు యెందుకొచ్చినారు, అక్కడనిన్ను వప్పగించుతేను
అక్కడయేమి పనికివచ్చితివి, తందాన రాజనందనావ॥

వ. అంతలో బ్రాహ్మణుడు యెత్తిగా అంటాడుమహాప్రభో! ఇప్పుడే వచ్చినానురావడంలోనుమీాకచ్చేరికివచ్చినీదర్శనందొరికేటప్పటికి జామవుతుందినీచేతశలవుపుచ్చుకొనివచ్చేవరకు వకజామాఅవుతుంది నేనుబియ్యాం పప్పుతెచ్చుకునేసరికి నాలుగుగడియలౌతుంది. వకరిని వండిపెట్టమని బతిమాలేవరకు నాలుగుగడియలుఅవుతుంది నేనుభోంచేసేవరకు ప్రొద్దు గూకుతుంది అని బియ్యముపప్పు తెచ్చుకుంటూవున్నాను, పెందలాడె భోంచేసి నీకచ్చేరికివస్తినా మాపటికి అన్నమువుండినా సరే లేకపోయిన సరే అని శీఘ్రముగా వస్తువున్నాననెను.

వ. ఈమాటలువిని బాలరాజుఅన్నిసరేగాని నీవువచ్చినపని చెప్పుమనెను ఇక్కడసూర్యవద్దిరాజు కొమారైకు రాచపుండు నీవల్లకుదిరినదని యావత్తమానము పులిరాజువిన్నాడు. పిదపపులిరాజుపట్టములో ఆయన మేనమామకుమార్తెకుయిటువలెనే రాచపుండుపుట్టినదంట ఆవర్తమానము వింటేనే గంగాపట్టణపురాజుకు ఖబురుపంపినారు వీరేమన్నారంటే ఆయనతల్లినితీసుకురావడమునకు పోతూయున్నాను మేముంరమ్మనుమనిన కబురుపంపితేవస్తాడానీకు ఆయనకుసహవాసముగదా ఆబాలరాజుకు ఈ బ్రాహ్మణునియుక్తి దెలిసి నేనేమిరావడమేమి నాగళ్లవ్రాడిగట్టుకుపోతూ తిరిగివస్తానా ఆరాచపుండుకు ఔషధముచెప్పెదను నీవుతీసుకవెళ్లెదవా అవగా మంచిదిచెప్పుము తీసుకవెళ్ళెదను. ఇదైవశూలే యెక్కడనైనా బాగుచేయుంచితే మాటపడవాళ్లుదొరుకుతుందని చెప్పుమనిఅడిగెను. అదుగోదిలుకవాదిపట్టము ఆవలరెండుకోసులలోగా అడవిలోవాడుదేవళముచున్నది నీవుభోంచేసి ప్రొద్దుగూకేవరకు అక్కడికివెళ్ళి ఆదేవళములో కూర్చొని తలుపుబాగాతీసివుంచుము జాముగాత్రిపోయినతర్వాత దేవళానికి నాలుగుతట్లజీవరాసులు ఆలోచనచేయుచుందును అట్టిసమయము లోనీవువోపులిబావారాచపుండుకుమందుఏమని అడుగుముఅదిచెప్పునని చెప్పిబాలుడూ సాగివెళ్ళినాడు, బ్రాహ్మణుడప్పుడు భోంచేసినాడు ప్రొద్దుగూకేవోసమయానికైతేను, దేవళానికివచ్చి కూర్చొనెను తలుపుతీయను భయముచేతనేమి, రెక్కతలుపులు దగ్గరతోస్తాడు

గెడగట్టిగా వేసెను బ్రాహ్మణుడు నాలుగుజీవాలొచ్చెను అక్కడికి.

వ. అన్నియు ఒక్కటొక్కటిగాచేరి వొక్కటొక్కటి వాటి వాటి ఆహారసమాచారములు మాట్లాడుకొనుచున్నవి.

పులిబావా నీకు యేమిభోజనము, అడివినవాకాహారము దొరికింది
నక్కబావా నీకేమిభోజనము, కర్కాటకాలు భక్షించినాను
విన్నావోపులిబావానీవు, యిక్కడేదో మనిషికంపుగొట్టు
వెఱ్రివాడవు నక్కబావనీవు అడవిలో యెక్కడ నరుడువచ్చు నీకు
పెద్దపులులంటే అదిగాదన్నాది, అట్లాగాదు పులిబావానీవు
నీవు గట్టిగా వాకిట్లోవుండు, లోపలికిపోయి చోరపెట్టివస్తాను
వాకిటలోకివచ్చెనునక్కేమి, ముట్టెతోటి తలుపుతోసినది
తలుపుగట్టిగా గెడపెట్టునున్నాది, నక్కజిత్తులువిన్నారామీరు
తలుపుతొరలో దానితోకపెట్టి, తోకవంకరమునగడతీసినాది
వెనక వెనక జరిపెనమ్మలారా, వకతట్టుగాడి తొలగదోసినాది
రెండురెక్కలు బార్లాయెను, నాగంబొట్లు కూర్చునియున్నాడు
నాకు మంచిఆహారముదొరికింది, నాగంబొట్లు తి త్తిదీసినాది
అంతటపులి మ్రింగివేసినాది, నాగంబొట్ల తంటావదిలింది
అక్కడనుంచి బాలుడుగనుకాను, ఆ బైలుదేరడం ఎక్కడకొచ్చారు
నయునవాదిపట్న మెచ్చినాడు అక్కడబాలుడు భోంచేసుకొని
నాగళ్ళపూడిగట్టుకువస్తుంటె మసీదులన్ని అగుపడుతున్నవి.

వ. దానిచూచి ఆమసీదులోనేగదా, మాతల్లివున్నది ఆగోడచుట్టు కదా మాతండ్రులందరు హతమైపోయిరి అని అనుకుంటూవస్తువుండగా పొలిమేరమీద ఫకీరువానిశక్తి కావలివుండి యెవడైనా పగవాడు నా కోటమీదికివస్తె మ్రింగమని దానికిసెలవిచ్చియున్నాడు ఈబాలుడు రా వడంచూచి ఆహాహా ఎన్నడు ఈలాంటిచిన్నవాడు నాకుఅగుపడలేదు నే నీవేషములోపోతె నన్నుచూచి దిగులుపడిచస్తాడు చచ్చినవానితింటె రుచితక్కువయునిమారువేషమువేసుకొనిపోయి ప్రాణముతో యున్నవాణ్ణి కరకరనమిలిమింగితె నాబుద్ధితిరుగుతుంది అని బాలింతవేషమువేసి కీలు గగంటుశిఖవేసివడికట్టుకట్టుకొని తాంబూలమువేసుకుంటుముసిముసిగ పులుం నవ్వుకుంటూ చిన్నవానికిఎదురుగుండా ఘల్లుఘల్లుమని చక్కావస్తు వున్నాది అంతటబాలుడుచూచి ఎవరునీవని అడిగెను అవ్వ మేముదంపతి

యుక్తముగా ఈమార్గముపట్టుగవస్తుండగా ఈఅడవిలోనే ఈచెట్టుక్రింద
నీళ్ళాడినాను. మొగచిన్నవాడు కలిగినాడు ఆచిన్నవానికి వృస్త్రసమేతం
మాదగ్గర దారుద్యంలేదు చిన్ననొక మహారాజు నాలుగుదబ్బులుఇస్తె
వప్పటికార్యముజరిగింది ఈవేళయేమిఅగుపడలేదు మీరెవరోగొప్పవా
రువస్తువుండగా ఏమన్నాఅడుగుదామని వస్తున్నానండిఅనగానే బాలుడు
పొలిమేరశక్తి రావమ్మానీవు, యీవరదాకా ఆవేషమేమి
ఇప్పుడునీకు ఈవేషమేమి, ములలోవున్నా బాకుదూసినాడు
శక్తిగడగడలానువణికినాది, వినవయ్యావో బాలుడానీవూ
నిన్నుప్రేమింగనానేనువచ్చినాను, నిన్నుచూడగాదిగులువుట్టెనునాకు
నీమీదనాకుమోహమున్నదయ్యా, మోహంనీవుతీర్చిపోవలెసుమా
చిన్నవాడనే ఖర్మురాలనేను, పచ్చికాయను కోరికితేనునీకు
నీకెక్కడమోహముతీగునే, నాతోనీవుకూటమిచేసితివా
మీతల్లిచిక్కేదోవచెప్పతాను, చిన్నవాణ్నిగా ఖర్మురాలనేను
శక్తిసత్తువ బాలునికిచ్చేను, బాలునితోటి కూటమిచేసేను
చిన్నవానిమీద మోహముచేతాను, తనచేతిబెత్తము బాలునికిచ్చింది
వినవేవోసీరాతుసినీవు, మాతల్లెట్లా చిక్కుతుందినాకు
వాగళ్ళపూడి గట్టుకుపోవయ్యా, ఫకిరువానికి దండలుకట్టేది
తంబళ్ళపెద్దని పేరుపెట్టినాము, దానియింటిపేరు గాండ్లవారేమి
గాండ్లపెద్ద యింటికివెళ్ళామూ, తంబళ్ళవ్వదాహము తెమ్మాను
నాయనీది యేవూరంటుంది, మాదిపడమట రాజ్యమంటచెప్ప
ఇంటిపేరేమి, తండ్రిపేరేమి, తండ్రిపేరు తంబళ్ళశరబయ్యా
తల్లిపేరు తంబళ్ళనాగమ్మ, మాయింటిపేరు తంబళ్ళవారేమి
నాపేరుమరి వీరయ్యాయనాము, ఇట్టుమారుపేరు పెట్టుకుంటేనీవు
మీతల్లిగాచిక్కుతుందిపోమ్మా, ఫకీరువానికి శత్రుడవునీవు
నీతల్లినితేగలవునీవు, అక్కడనుంచి బాలుడుగనుకాను
నాగళ్ళపూడిగట్టుకువచ్చాను, తిందళ్ళవారింటికిదారేది
అడుగుతాబాలుడు వాకిటికొచ్చేడు, తందాన రాజనందనాన.

వ. ఎవరమ్మా తంబళ్ళమ్మా ఎవరయ్యానీవు, యెవరైతేనేమిదాహాని
కిప్పించవమ్మా అనగాదాహమిచ్చాను పుచ్చుకొనగా నాయనమీదేవూ
రోయిమాదిపడమటరాజ్యం మీయింటిపేరేమి మాయింటిపేరు తంబళ్ళ

వారు మీతండ్రి పేరేమి మీతల్లి పేరేమినీ పేరేమి మాతండ్రి పేరుతంబళ్ళ
శరభయ్యతల్లి పేరుతంబళ్ళనాగమ్మ నాపేరు వీరయ్యయనెను
నాకూతురుకొడుకు మనుమడంటనేమి, చేతులారయెత్తుకున్నదయ్యా
చుట్టుచుట్టు అందరొచ్చినారు. యెవరువీరు తంబళ్ళపె...
నాకూతురుకొడుకుమనుమడువీడమ్మ. యెన్నాళ్ళకువ...తండ్రి
మీతల్లితండ్రులు బాగాయున్నారా, మాతల్లిచచ్చెనమాతండ్రిచచ్చెను
ఇట్లనగానె ...లునిచూచి, దుఃఖముతోటియేమన్నదయ్యా

వ. నాకూతురుపేరుతంబళ్ల బాలనాగమ్మ అల్లునిపేరుశరభయ్య ఇంటి పేరుతంబళ్ళవారు దానికివొక్కడేకొడుకు వానిపేరువీరయ్యపూర్వమువా రుఇక్కడబ్రతుకలేక దక్షిణానికిపోయిరి. గనుక నాకూతురికొడకవు గ నుక నాయనా ఎక్కడికిపోతూ వచ్చినావనగా అవ్వాతల్లితండ్రులుచ చ్చినతర్వాతనాకు ఎవ్వరులేరు మామ్మ త్తవతల్లినాగళ్లపూడిగట్టున యు న్నదనినాకుజ్ఞాపకముండిపూరూరుఅడుగుతునీదగ్గర వుందామనివచ్చినా నుఅనెను. నాయనానాకు ఎవ్వరులేరు ఫకీరువాడికిదండలువప్పుకున్నా ను అందువలన నిత్యము ముప్పందుజొన్నయిస్తాడు వక్కపూటఅర్ధ అ న్నముతింటాను. రెండోపూట పూ...కినేయుంటానునను...గనుక ని పెట్టినేనుయుంటాముయుందుము, నాయనాయనగా మంచిదన్నాడుఆ వేళమరునాడు మూడురోజులుగడిచెను తర్వాత నాలుగోరోజున వోతం బళ్ళవ్వానీవుకట్టుదండలు నేనుకట్టుదననగా నాయననీచేతగాదు. అవ్వా ఇన్నాళ్ళదాకామేము బ్రతికింది యె... అక్కడయి...నేదండలుకట్టిబ్రతి కినాము ఇంకాఅక్కడపనియుండ చేయున్నది తల్లిదం...లు పోట్టి యిక్కడికివచ్చినాననగానే,

నీచేతవయితే కట్టుమన్నాది, పువ్వులన్నియు పోగుపోసింది
మంచిలాహిరిగాను కట్టుతున్నాడు, ఫకీరువానికి యేమిగట్టినాడు
మల్లెమొగ్గలా రుమాలుగట్టెను, మల్లెమొగ్గలా నీమా...
నిలువెడు నిలువెడు దండలుకట్టెను, పువ్వుదారమే యొకటితీసినాడు
తనతల్లియూబాలనాగుకేమి, టిక్కిరిటిక్కిరి దండాకట్టినాడు
తనచిటికెనవేలి వుంగరముతీసెను, దండలోపల యిమిడించికట్టెను
రావేరావే తంబళ్ళఅవ్వా, ఈదండలునీవు పట్టుకపొమ్మనెను
...రిదండి బాలనాగుకియ్యె, దండలు...

ఫకీరువానికి దండలిచ్చినాది, దండలువాడు కన్నులారజూచి

వ. అరేతంబళ్ళపెద్దా! అరేఇన్నాళ్లదాక యెక్కడికిపోయింది ఈదెఝ్యదండలు చక్కదనము నేనేమనిచెప్పుదుమరి ఓ హో బాగావున్నవి అరేతంబళ్లపెద్దా యెవ్వరుకట్టినారు అయ్యానాకూతురు కొడుకు మన మాదుకట్టినాడు ఎప్పుడొచ్చినాడు. నేటికిమూడు దినములాయనండి వచ్చిఅరేతంబళ్లపెద్దా ఈవేళకన్న రేపుహెచ్చు, రేపటికన్న యెల్లుండి హెచ్చు చిన్నవాడు శ్రేయస్సుగలచిన్నవాణ్ని, బహుబాగా పెంచావె ఏమి పెట్టిపెంచేదయ్యానీవుముప్పందుయిస్తేనాకువకపూటకే సరిపోతాది చిన్నవాడు ఇాట్లోవున్నాడని రెండోపూట యింత పెట్టేదానికి గతిలేక యున్నది. నాకాపురం. అరేఇస్తారా అని [illegible] వచ్చి రెండుపుట్లబియ్యం, కందిపప్పు, యేదుం చింతపండు, మూడుమణుగుల మిరపకాయలు వకసిద్దెనేతిబొట్టుయిప్పించి చిన్నవానికి నెయ్యికత్తుకత్తుగా బెట్టిబాగాపెంచ వెళ వేళవరకది తీసుకొనిసంతోషముచేత బాలనాగమ్మమేడనకువచ్చి ఆదండలిచ్చిందిఆదండ చూచుకొని నాగమ్మసరేతంబళ్లపెద్దమ్మ నేనే వేషముగాయున్నానో ఆవేషమునకుతగినట్టుగానీవుదండలుతెచ్చినావుగానినాకుదండలుఅక్కరలేదు నాదండ లెవరుచూచెదరు. నాభోగ మెవరుచూచెదరు. నాయొద్ద మెవరుచూచెదరని పుచ్చుకొని విసిరి మసీదుకేసికొట్టినది. దండదారం తటుక్కున తెగి యుంగరం క్రిందబడ్డది క్రిందపడిన యీ యుంగరం కన్నులచూడగానే,

గుబగుబమని స్త్రవ్యపాసమేమి, స్త్రవ్యపానమే పొంగెనమ్మలారా
అయ్యోకొడకా బాలవర్ధిరాజా, మానాయన జేతి ఉంగరమేమి
యిక్కడికి వచ్చెనమ్మలారా, జాడకన్నులు లేవే ఉంగరమా
పూజశేషులు లేవేవుంగరమా, నీవెట్టవస్తివె నాముద్దుటుంగరము
లేక మానాయనవచ్చెనుగాబోలు, ఉంగరము పంపెను కాబోలు
నీవుయెందు కేవస్తివినాతండ్రి, పాపకర్మమమాయలఫకీరా
మీతండ్రులనూ అందరినీజంపేను, తనలోతాను దుఃఖపడ్డదోయి
అప్పుడుంగరము వ్రేలబెట్టుకొని, గుప్పుగుప్పు మనకాయున్నది
యీతంబళ్ళపెద్దయింటికొచ్చేనేమి, నాయనరావోయినీవుతంబళ్ళయ్యా
ఫకీరువాడూదండలుతెచ్చెనూ, బియ్యంపప్పు మనకేయిచ్చినాడూ
యింకాడండలు బాగాకట్టవయ్యా, యింకామనకె యిస్తువుంటాడు

ఆవేళకూడా దండలుకట్టుతూ, యేవిధంబుగా కడుతూవున్నాడు
వ. ఒకఅంతస్తు తెల్లపువ్వులు, ఒకఅంతస్తునల్లపువ్వులు వకఅంతస్తు యెర్రపువ్వులు గుత్తులుకట్టినాడు. నిలివెడుదండలుకట్టి తంబళ్ళవ్వ పట్టుకవెళ్ళుమనెను. ఆమెవండలుతీసుకపోయి ఫకీరువానికిచ్చునుదండలు చూచుకొనిబహుతమాషాలుపడ్డాడు ఆరేతంబళ్ల పెద్ద నిన్నటికన్న ఈవే ళహెచ్చు ఓహో బాగావున్న వేదండలు చిన్నవాణ్ణిబహుబాగా పెంచ వలెనుసుమాయనెను ఏమిపెట్టిపెంచుకుమయ్యా నిన్నయిచ్చినదినిన్నటి కేసరిపోయెను ఎప్పుడుకూడు అంటనేకలవరిస్తావు అనినిన్నటి మోస్తరు ఇప్పించెను ఆరేతంబళ్లపెద్ద నీకూతురుకొడుకు మనమడివి నాకు చూపించవె అయ్యో వాడేనగునుచూచి వెలవెలపోతాడు గుర్రాల జూచి గుబులుకొంటాడుజకుసుకుంటాడయ్యా! ఆరేజానునుకంచెకా స్త విభూతి పెడుతానే, రేపుతనకుపెట్టేది నెరుగడుకాబోలు అట్లాగే రేపు తీసుకొస్తాలేవయ్యా యనితంబళ్లపెద్ద ఇంటికివచ్చెను. తంబళ్లవీరయ్య ఫకీరువాడీవేళ మెచ్చుకున్నాడు. దండలింకాబాగాకట్టవయ్యా అనగా, ఆవేళ తమాషాగా కట్టినాడు.
తంబళ్లవ్వా పట్టుకపొమ్మనెను, నాయనానిన్ను కూడారమ్మనెను నీవుపోగా నేనుయెందుకవ్వా, నిన్నుఫకీరువాడు చూడవలెనంట గట్టిగనాతో చెప్పినాడుయేమి, యట్లయితేనీవు ముందరపొమ్మనెను ముందరపెద్ద వెనకాబాలుడూ, ఫకీరునివాని మసీదుకొచ్చారు ఫకీరువానికి దండలిచ్చినాది, దండనుజూచి మాయలఫకీరూ అరే వచ్చారె తంబళ్లపెద్ద, దండలుబహుబాగా వున్నయిరే అరె మొన్నటికన్న నిన్న హెచ్చెను, నిన్నటికన్న ఈవేళహెచ్చు నీకూతురుకొడుకు మనమడు ఏడానే, తీసుకపోయి యెదుటనిలిపింది వాడు చిన్నవాన్ని కన్నులజూచేను, అరె దీనికొడుకువలెవున్నాడు దీనికొడుకవ మాయలఫకీరు, అరె బాలనాగుకొడుకాయన్నాడు నా కూతురుకొడుకు మనమడువీరయ్యా, గట్టిగా నీకూతురుకొడుకేనా స్వయముగ నాకూతురుకొడుకయ్యా, తందాన రాజవందనాన
వ. అరెరెతంబళ్లపెద్దగట్టువనున్నదుగ్గితోడునాతోడు ఘట్టిగ నాకూ తురుకొడుకేనయ్యా తంబళ్లపెద్ద మీకూతుహెవున్నదానాకూతురుచచ్చి పోయినదయ్యా అరెతల్లాకేతల్లాఅరే తంబళ్లపెద్ద నీకూతురుకొడుకే

యింతచక్కనోడు నీకూతురు ఎంతచక్కనిదో నీకూతురువుంటే నీకూతు
ర్ని కూడ చేరదెస్తుగదె. నీఅల్లుడు లేడా అంతా వంశనాశనమైపొయినారా
య్యా అసగా ఓచిన్నోడ మీాఇంటిపేరేమి వోఫకీరు మాఇంటిపేరు తంబళ్ళ
వారు మీాతల్లిపేరేమి తండ్రిపేరేమి తండ్రిపేరు శగబయ్య తల్లి పేరునాగ
మ్మనాపేరు వీగయ్య యనెను అరెచిన్నోడా నేను మెచ్చినాను కానినీకు యే
నుగులుగుర్రాలు మంచికాల్బలం కావలెనా రాజ్యం కావలెనా వోఫకీరునా
కేమివద్దు, నీకుపన్నెండు స్తంబాల మక్కా మసీదువున్నదట ఆమసీదులోన
వెండి ఏనుగులు పైడిగుర్రాలు చిలుకలు పావురాలు విచిత్రాలు చెక్కియున్న
వట సెలవిస్తే జూచివస్తాను అరెఅవి జూచి తెచ్చేమి వస్తుంది రాజ్యంఏలాలె
భూమిఏలాలె అన్నంతినాలెకదు వుపింఛవలె ... చిన్న
వాణ్ని గనుక జూడవలెనని బుద్ధిగాయున్నది అరెఅక్కడికి పొయ్యేడందు
కువల్ల లేదు అదేమి ఫకీరు పడమట పానుగంటి పట్నానుంచి బాలనాగ అనేదా
న్ని చెరదెచ్చి ఆమసీదులో వుంచినాను అదిపన్నెండేండ్ల నోముపట్టిందట
నేనుదగ్గరపోతే చస్తానంటుంది ఇంకానానికి మూాకు మూాడేండ్ల గడువు
వున్నది ఆపర్యాంతమక్కడికి పొయ్యేటందుకువల్ల లేదు వోయిఫకీరా నీ
వురాకుంటె నేనన్నా బోయిచూచెదను. అరెనీవుపొయ్యేటందుకు వల్ల లే
దు రామం తాలతో తలుపులు బిగియుంచియున్నవి వోఫకీరా! నన్నయెం
తతమా పాదండలు కట్టినావో జూచిరావు ఇంకనుమంచి మంచిదండలు కట్టి
చ్చెదను నాకు అదియున్న నీవుదగ్గర పిలుచుకబోయి చూపించవలెను. అ
యితే చిన్నోడా దానికి యొకమాటయున్నది చెప్పుతాను జ్ఞాపకముంచు
కుంటావా ఫకీరు జ్ఞాపకము పెట్టుకుంటాను గరవాజా కాడికి వెళ్ళి ... నదు
ర్గమహాంకాళి అనగా తలుపులు తెరచుకొనును లోపలికి వెళ్ళియావి ... తలన్ని
చూచి మరల ఫైటికివచ్చి "క్యారెయ స్త్రీ ఇటో రే," అనుము. తలుపులు బిగిసి
కొనును పోయి గంటవేసేవరకే వచ్చునమ్మని చెప్పిపంపును. తర్వాత చి
న్నవాడు దరవాజా కాడికివచ్చి నరుగట్టునయున్న దుర్గమహాంకాళివని
యనగా తలుపులు తెరచుకొనగా మసీదులోనికి వెళ్ళెను.

మసీదులోన పోయెను బాలుడు, తనతల్లియా బాలనాగమ్మ
తలవంచుకొని కూర్చున్నదయ్యా, చిన్నవాడు దగ్గరపోతుండె
తలయెత్తిగా జూడదాయెనయ్యా, నీలజూపులు జూచుచున్నాది
మానిషియు... నాగమ్మా, నీవు దగ్గరకు రాబోకు ఫకీరా

నీ శిరస్సుపగిలి యిప్పుడేచచ్చేవు, ఆమాటలువిని బాలవర్ధిరాజు
మాయలఫకీరు నేను కాదమ్మా, నీవొక్కవోకొడుకును నేను
నా పేరుమరి బాలవర్ధిరాజు, యిప్పటికి నమ్మదాయెనమ్మ
ఘడియకు యెన్నివేషాలేతావు, నీమాయలమర్మము నాకు తెలుసుకోర
యింతలోకెనమ్మవునాతల్లి. యెన్నిజెప్పిన నమ్మదు నాగమ్మా
అప్పుడు బాలుడు ఏమంటడయ్యా, నేనన్నిజెప్పినన మ్మకున్నదేమి
ఆకాశవాణి నీవయినజెప్పావె, భూమిదేవతా నీవయినాపలుకవే
పరమేశ్వరుడా నీవయినజెప్పావు. పార్వతితల్లి నీవయినాపలుకవే
వ. ఈబాలుని మొరఆలకించి పార్వతీ పరమేశ్వరులు బాలనాగమ్మ
నుజూచి వినవమ్మా బాలనాగు నీకునీగర్భమందుద్భవించిన బాలుడునీవు
ఏడుదినాలబాలున్ని విడిచిపెట్టివచ్చినావు వానిపెద్దతల్లులార్గురు పెంచి
నారు మేము కాపాడినాము కడతేర నేటికినిన్ను చూడవచ్చినాడు వాని
కన్నులారజూచి చేతులార యెత్తుకొమ్మనిచెప్పగా ఆమాటలువిన్న

—♦ బాలనాగమ్మ కొమారునియెత్తి స్తన్యపానమిచ్చుట ♦—

తలయెత్తగా జూచెనాగమ్మ, గుబగుబమంటా స్తన్యపానమేమి
చేతులార యెత్తుకున్నదేమీ, కన్నులారా జూచెను నాగమ్మ
చెక్కిలినొక్కి చేరముద్దులాడె, తొడమీద గూర్చుండబెట్టుకొని
నాతండ్రి నీ వెంటకొచ్చినావు, నీ తండ్రులందరు మణిగిపోయినారు
తల్లియంటా జూడవచ్చినావా, నేను నీకు తల్లినిగాదయ్యా
నీ ముద్దుమారిపేము యెవ్వరుచూచేరు, నిన్ను యెవ్వరు పెంచినారయ్యా
వారేనీకు తల్లులునాతండ్రి, నీ వెంటకు వస్తివికొమారా
పాపకర్ముడు మాయలఫకీరు, మంత్రిగాడు బహు మాయలవాడయ్యా
వీడు మనుష్యులందరిని రాళ్లుచేస్తాడు. మనపన్నెండువేల జలములయి తేను
రాళ్లగుట్టలు జేసివిడిచినాడు, నిన్ను గట్టిగా చంపిపోతడయ్యా
నీవుడబ్బున వెళ్ళుమునాతండ్రి, నా ఆరుగురు అప్పలకయి తేను
వారివారిగొడుగులుండిపోయినాయి, వెర్రిటుకపట్టుక కొమ్మపాకుదాము
అలాగంటూ నిన్ను పెంచినారూ, బాబూడబ్బున దాటివెళ్ళిపోరా
వ. యిటు తల్లిచెప్పిన మాటలువిని అయితే నీతోమాటలాడడానికివీలు
లేదు నన్ను ఫకీరువాడుఘంట వేసేవరకురమ్మన్నాడుగనుక శీఘ్రముగా నీ



బాలవద్ధిరాజు తన మాతృదేవి బాలనాగమ్మను కలియుట.

[చిత్రం 4.]

వెళ్లుతాను రేపటిరోజున ఫకీరువాడు పూలతోటకు షికారుపోతాడు అ
తనుమరలఇంటికిరాక్పేలోపల వాడుయుండే మసీదంతా అలికించి వాడు
భోంచేసేభోజనమేమిటో అదితయారుచేయుంచి వాడుభోంచేసికూర్చొ
నగాఅప్పుడునేను మల్లిమొగ్గలామాజానూ దిండుదివా[illegible] పంపిస్తాను
అదిచూచి బహుఉషారుగావుండును తర్వాత రేపటిరోజున [illegible]తంత్రముల
నుచూచిఎంతసంతోషముగావుంటావో అంతసంతోషము తెచ్చుకొని
తలంటి స్నానముచేసి నీవగలధరించుకొని తాంబూలంవేసికొని ముసిముసి
నగవులునవ్వుకుంటూ ఫకీరువానిఎదుటికి చక్కావచ్చినిలువుము, వాడు
నిన్నుచూచి ఓబాలనాగునేడేమిబహుకుషాలువచ్చిందనిఅడుగును అం
దుకు నీవేమంటావంటెఓఫకీరా నాపన్నెండేండ్ల వ్రతము తీరిందిఇక రెం
డ్మూడురోజులున్నది దగ్గరకువచ్చిందని సంతోషపడుతున్నాననుము వాడు
బహుకుషాలుపడుతాడు అప్పుడునీవేమంటావంటె ఓఫకీరా నేను ఇన్ని
దినములనుంచి నీదగ్గరవుంటినేనీయాయువు నాకేమి చెప్పకపోతివియని
యడుగుము అదేనీయాయువ ఎక్కడవున్నదంటె ఫకీరా నాయాయువ
నీవెరుగవా పానుగంటిపట్నానికి పడమటిభాగాన పన్నెండుకొమ్మలపట్ల
మర్రిచెట్టు ఉత్తరపు కొమ్మకొట్టితే నేనువచ్చెదనని చెప్పును. అందుకు
బహుకుషాలుతో ఏమంటాడో అదివిని నీవునాకువేరేదిక్కులేదనినిన్ను
మినహాజీవనములేదు అనికొంతపరిహాసముగా వానితోమాట్లాడి వాని
తో వానినోటిగుండా ఏవర్తమానమువస్తుందో ఆవర్తమానం తంబళ్ళ
పెద్దుయింటికి త్వరగా పంపించుమనిచెప్పి దరవాజాబైటికివచ్చి "క్యారే
అస్తినికలోరో" అనగా తలుపులు బిగించుకొనెను మరునాడుచిన్నవాడుఫకీ
రువాని మసీదులోకిపోయివచ్చుపర్యంతము తంబళ్ళపెద్దను కదలిపోనివ్వ
లేదు దానితో ఏమనెనంటె ఓతంబళ్ళపెద్దు ఆచిన్నవానిని మంచిశ్రే
యస్సుగలవాడు మంచివ్యూహగలవాడుగనుక ఆచిన్నవానిని మొత్తుకు
మొత్తుకు నెయ్యిపెట్టి బహుబాగాపెంచుము ఫకీరా నేనెట్లాపెట్టిపెంచు
దును నీవు రెండుపూటలకిచ్చేదవు ఆవేళకేసరిపోతవి ఈవేళకుమల్లా
తికానాలేవనే అదియిచ్చెదరాయని కోటుకాడికి తీసుకవచ్చి మూడు
మానికెలవరహాలు కొలిచి కొంగులోపోసెను పదుటకొంగున మూట
గట్టుకొని దానికి [illegible]తగూసికలదు, ఆమూటవుంచుకొని బహుకుషాలుగా
[illegible]తూరుకొడుకు మనుమని

పుణ్యానవాకు వరహాలుదొరికింది, గూనువంచికొని తంబళ్ళపెద్దు
పరుగుపరుగున యింటికొచ్చినాడె, వెనకాముందు తిరిగిచూచినాది
కూతురుకొడుకు చూస్తాడనుకొని, యింటివెనకలా పాతరపెట్టింది

వ. అక్కడనుంచి చిన్నవాడు ఫకీరువానివద్దకివచ్చెను. ఫకీరుచూచి ఏమిరాతంబళ్ళవీరయ్యా రెండుమూడురోజులు ఏమేమి వింతలుచూచి నావనెను అయ్యా అన్నమెందుకుఆవేడుకలుచూచి తెలుకలితీరుతుందిమీా సెలవులేదని నబ్బుణవచ్చితిని లేకపోతె ఇప్పుడురానననెను. అరేఅదిచూచి తెపమినిఁడుతుంది అన్నముతినవలె కడుపునిండవలె రాజ్యంచేయవలె సుఖపడవలెను. నేను చిన్నవాన్నిగనుక ఇటువంటి బుద్ధివున్నది ఐతే నీవింటికిపోయి మంచిమంచి దండకట్టి పంపుతూ యుండుమని పంపెను. అంతట చిన్నవాడు యింటికివచ్చెను.

వ. అక్కడమరునాడు ప్రొద్దున ఫకీరుపూఁతోటకు షికారుపోయెను వాడుమరల వచ్చునంతలో బాలనాగమ్మ ఆమసీదులన్ని అలికించి వాడు భోంచేసే భోజనము తయారుచేయించిపెట్టెను. అంతఫకీరువాడు వచ్చి స్నానంచేసి,

అరె రెండుపుట్లకొఱ్ఱలుతిన్నాను, పందుంపెసలపప్పుతిన్నదేమి
ముత్తుంనూనె తాగెరఫకీరూ, అరవైలొట్లు కల్లుపట్టినాడు
నిప్పువపోసితె భగ్గునమండేది, మూడ్పిప్పసీసాల సారాయిపట్టెను
తాటికాయంత నల్లమందుతినెను, గుమ్మిడికాయంత మాజనంతిన్నాడు
మూడుపుట్ల గంజాయినలిపేనూ, బంగారువుక్క చేతికిలిసేనూ
వక్కలొదిలును వేసెరఫకీరూ, గుటగుటమని గంజాయిపట్టేను
గంజాయిపట్టిన ఘుషియుకునయితేను, మంచిమంచిలాహారిగొన్నాడు
లవంగిమొగ్గలాలాహారి కొన్నాడు, అప్పుడుతంబళ్ళపెద్ద ఏమితెచ్చినాది
వీరయ్యగట్టిన పువ్వులమునుపులు, ఫకీరువానికి వేగిరముగాను
నీమాజామా అంగితెచ్చినాది, దిండుదివాసి తీసికొచ్చినాది
మల్లెమొగ్గలా బంతులుతెచ్చింది. ఫకీరువాడు చూచెనమ్మలారా
బంతులచూచి ఉషారుపడ్డాడు, కుషీభుజంబున తంబళ్ళవీరయ్యా
నాకుతగినవాడు దొరకెనన్నదేమి, ఉషారుమీాద కొల్వుతీరినాడు
అప్పుడెల్లాయున్నదినాగమ్మ, తనతలంటి స్నానముచేసింది
తననగలన్ని శృంగారించుకొని, నాగబంధముచీర గట్టినాది

తాంబూలము వేసుకున్న దేమి, హంసనడకలతో బాలనాగమ్మా
ఫకీరువాని యెదుటికొచ్చినాది, తందానభాయి రాజవందనాన.

వ. అంత ఫకీరువాడు బాలనాగునిచూచి యేమిబాలనాగమ్మా ఈ వేళబహుబహుపారుగా వచ్చితివి ఓఫకీరా నాకు పన్నెండేండ్లవ్రతం తీరింది యికతొమ్మిదిరోజులతో సరిపోతుందని సంతోషపడదనని చెప్పెను.

తందానభాయి రాజవందనావ వహ్వారేవో బాలనాగోజి
కోరికదీర్చవె కోమలాంగి భామా, ముద్దుబెట్టవే నాముద్దుకోమలీ
చలీ, దూరంగా వుండుమంటదేమి, దగ్గరకొస్తె తలపగిలిచచ్చేవూ
అరేయింకా నీకు దయరాలేదా, తొమ్మిదిరోజులు వోర్చుకోరనీవూ
నీకైన ప్రాణము నీకేలవుతుంది, యితరులకైనా కాబోదురోరి.

వ. ఓయిఫకీరా యిన్నిదినములనుండి నీదగ్గరవుంటిని నీయాయువ నాకేమిచెప్పకపోతివిగదా అదిచెప్పవలయుననగా అరే బాలనాగు నీఆయువ ఎక్కడవున్నది!నాఆయువనీవెరుగవా పానుగంటిపట్నానికి పడమటితట్టు నపన్నెండుకొమ్మల పట్టుమర్రిచెట్టువున్నది ఆమర్రిచెట్టు వుత్తరకొమ్మకొట్టితెనేను చచ్చెదను అరెనీవు చాలబాగా చెప్పినావుగాని నేనుచెప్పతానా అనగానీవుచెప్పకపోతెఎవ్వరైనానాకు ఎవరైనావున్నారా నన్నురక్షించేవారిని పోషించేవారిని నీవు సంహారము చేసితివి ఇకవేరేనాకుదిక్కునన్నెవడైనా చంపిపోతారేమోయని దిగులుగా వున్నది నీఆయువనాకు తెలిసివుంటే నిన్నెవరైనాచంపితె నిన్ను బ్రతికించుకుంటాను అనగానీవు బ్రతికించుకొనుటకునాకే తెలిసియుండవలయునుగాని ఇతరులకు తెలియకూడదను గనుక గట్టిగ నీకు ఆయువు చెప్పవలెను నేను.

అరెవహ్వారే బాలనాగోజీ, కోమలాంగినా కోరికదీర్చావే
ముద్దుకోమలి ముద్దుబెట్టవే, నీకు పన్నెండేండ్ల వ్రతముతీరినదా
నామీదనీకు దయపుట్టిందా, నాఆయువు నీకేచెప్పెదా
గట్టిగనీవూ చెప్పరఫకీరా, నీకయినప్రాణము నీకే అవుతుంది

వ. అరెబాలనాగూ ఇంకాఎన్నిదినములున్నది తొమ్మిదిరోజులున్నది ఫకీరా బొంతికంతియులికివేసుకో బాలనాగు దగ్గరకొచ్చింది నాడు నేడుగాకనదుమ యెన్నిదినములున్నదే అదినముగాక ఈదినము గాకపదు దినములన్నవి అట్లయితె ఆయువనీకు చెప్పెదవినుము పాలసముద్రము, పెరుగుసముద్రం, నేతిసముద్రం, చెరకుపాల ... డిసేళ్ళసము

ద్రము ఉప్పునీళ్ల సముద్రము, కల్లుసముద్రము ఈ ఏడుసముద్రాలు దాటి
వతరువాత జీవిగడ్డ ఆజీవిగడ్డలో రాతిగోడ, రాతిగోడలో రాతికోటనడు
మవృక్షకోట ఆవృక్షకోటలో ఏనూరు వెలగచెట్లు మున్నూరు ములగచెట్లు
నన్నూరు తాటిచెట్లు, ఏనూరు వేపచెట్లు, వీటినడుమ ముంతమామిడిచెట్లు
ఆముంతమామిడితొర్రలో ఏడుదొంతర్లు ఆ ఏడుదొంతర్లో బంగారుపం
జరం ఆపంజరములో పంచవన్నెలచిలుక ఆచిలుక కంఠమందునా ఆయు
వున్నది. ఆచిలుకచస్తె నేను చస్తానుగదేభామా మేలు
ఇన్నమాటలు విన్నాదినాగమ్మా, అయ్యోకొడుకా బాలవర్ధిరాజా
నీవెళ్లాబోతువు నాతండ్రి, ఆ సముద్రాలమీదా యాలాపోతావు
నే నెనిమిదిరోజులు గడువుపెడితినేమి, ఇంకానాలుగురోజులు పెట్టకపోతిని
యీ తొమ్మిదిరోజు వెళ్ళినదరువాత, వీనుమూర్ఛానికి పైకివస్తాడు
నా వతయి గట్టిగాచెడనలెను, నీవు రాకపోయిన మేలుగవుండూనూ
గోడుగోడున దుఃఖపడుతుంది, తిరిగితాను మసీదుకొచ్చింది
ఫకీరుచెప్పిన వృత్తాంతమంత, చీటిలోనె వ్రాసెనమ్మలారా
ఆ చీటివ్రాసి దగ్గిరవుంచుకొని, తంబళ్ళపెద్దా వచ్చెనమ్మలారా
వినవమ్మవో తంబళ్ళపెద్ద, నీ మనుమడు వీరయ్య బాగావున్నాడా
అమ్మాఅంతా బాగాయున్నాము, తందానభాయి రాజవందనాన.

వ. ఏతేవినవమ్మా తంబళ్లపెద్ద నీ మనుమడు తంబళ్ళవీరయ్యాదండలు బహుసొగసుగాకట్టుతాడు మీరావాడుకట్టెదండలు ఫకీరుకూడామెచ్చుకున్నాడమ్మాసరేకాని తంబళ్ళపెద్ద మొన్నరోజునాకు తీసుకొచ్చిఇచ్చిన దండనీమనుమడేకట్టినాడా అవునమ్మాఅట్టిదండ నాకెన్నడుకుదరలేదుసుమాఅటువంటిదండ నీమనుమడుతో చెప్పి ఒకటికట్టించుకురమ్ముమునుపటి దండవున్నదంటదమ్మాఆదండమో స్తరుగావకటికట్టించుకురావమ్మాఆదండఅప్పుడేబోయుందే అట్లయితేమాకెట్లు తెలుస్తుందమ్మా, తెల్లవారలేచి పదిదండలుకట్టివాండ్లము యేదండయెట్లుకుదిరిందో యేదండకుదరలేదో దండలపువ్వులు లెక్కలేదంటె మీదగ్గరసుమారుపకదుతామమ్మనాకు పంపించినదండపువ్వులనినేను లెక్కబెట్టితిని యేనువందలపైపదమూడు తోళ్లపువ్వులుగాని యీలెక్కమీవీరయ్యతో చెప్పితె యిట్లాగట్టిపంపిస్తాడుఅమ్మా నేను పెద్దదాన్నియయినాను నాకు జ్ఞాపకముండదు యింటికాడికిపొయ్యేవరకు మరచిపోతాను నీకు అంతజ్ఞాపకం లేకపోతె ఆపువ్వుల

యొకలెక్క ఈచీటిలో వ్రాసినాను ఈచీటిమీవీరయ్యకిచ్చి ఈచీటిలో
యెట్లువ్రాసినానో ఆ ప్రకారముగా కట్టింపుమని మీవీరయ్యతో నోటి
మాటచెప్పుమని చీటిచేతికిచ్చును ఫకీరువాడుచూడకుండా పట్టుకవెళ్లుమ
నెనుఫకీరువాడుచూస్తెఅందులోఏమితప్పువున్నదితప్పు లేదుగానినామీద
దీనికిభయమయున్నదనిఅనుకుంటూనుఫకీరువాడుజూడకుండాగనుక యిస్త్రీవా
రేవుపొద్దున్న నేనుకట్టుకున్నకోకారవికె యిస్తాననుఆశపడి చాటుగాతీసుక
వచ్చిదిన్నవానిచేతికిచీటియిచ్చి నాయన ఆచీటిలోఎట్లువున్నదోయట్లుదం
డలుకట్టిపంపించమన్నది బాలరాజు ఆచీటి చూచుకుంటూనె విమర్శగా
చదివి చించిఅవతలపారవేసి పూర్వోత్రాలుగుచదువుగా బదులలోకిబోయి
తీసివేసినకాగితాలునాలుగుపందిళ్ళుపోగుచేసికొనివచ్చినవకచెట్టుక్రిందకూ
ర్చుండియున్నిమడతలుబెట్టినాడు రెండుబొక్కసాలుకట్టినాడుతంబళ్ళపె
ద్దుఏనుకలేకుండ యింటిలోదాచిపెట్టినాడు తెల్లవారి పొద్దున్నఏమిజేసినా
డంటెతంబళ్లవ్వాకొండలవంటివి నిత్యమువకరాయితీస్తెతరుగుతుంది ఇట్ల
మనంతింటూవుంటె యెన్నాళ్ళుజరుగుతూవుంటుంది. మనకునాలుగుకో
జాలు ఫకీరుదండలుకట్టగలవాడు నీవుఎక్కడికి వెళ్ళితావునాయనయవ్వా
నాగళ్ళపూడిగట్టుక్రిందనైనాలవారిపట్నములో మాతండ్రికీపదివేల వర
హాలుబాకీయున్నారుఈపత్రాలు యిట్టపసియేనుస్తుయున్నవి పోయిజమ
చేసుకవచ్చేదననెను యంతట,

అంతటమంచిదినాయన వెళ్ళమన్నదేమి, వద్దికట్టిగ విడిచిపెట్టబోకు
వడ్డిమొదలుజమచేసుకరమ్మ, సద్దయన్నము గట్టుమన్నదేమి
సద్దియన్నము తయారుచేసింది, తెల్లారిజామున లేచెను బాలుడు
పాతికవరహాలె మూటకట్టుకొనెను, యీకాగితాలమూటతీసుకొని
నాగళ్ళపూడిగట్టుదిగినాడు, పొద్దుగూకేవరకు బాలుడు
దొంతరాజపట్నమొచ్చినాడు, పూటకూళ్ళ పెద్దమ్మయింటికేమి
యెవ్వరెనీవు యింటిభాగ్యశాలి, యెవ్వరునాయన కూర్చొమన్నది
వరహాయిస్తా అన్నంబెడుతావా, మంచిదినాయన బెడుతానన్నది
యప్పుడువరహా చేతికిచ్చినాడు, స్నానానికి నీళ్ళుతోడింది
నాలుగుకూరలయన్నముబెట్టెను, పడుకోవడానికి స్థలముచూపెను
ఆవేళరాత్రి పండుకున్నదేమి, తెల్లవారి ప్రొద్దునలేచెను బాలుడు
మళ్ళీవరహాయిచ్చి భోంచేసినాడు, భోంచేసిగా నడుముకట్టినాడు

ప్రొద్దుగూకుతు నడిచెనమ్మలారా, ప్రొద్దుగూకేవరకునై తేను
రక్తకొల్లయూ పట్నమొచ్చెనేమి, పేదరాలి పెద్దమ్మ ఇంటికాడ
వరహాయిచ్చి భోంచేసినాడు, ఆవేళరాత్రి యక్కడవుండెను
తెల్లవారగా బాలుడుగనుకాను, వరహాయిచ్చి భోంచేసెనమ్మ
చద్దియన్నము కట్టుకున్నడేమీ, రెండుఝాములు నడిచెనమ్మలారా
వకచెరువుకాడ భోంచేసిరాజు, అక్కడకొంతసేపు నిమ్మళించెరాజు
మూడుజాములకు బాలుడుగనుకనే, సముద్రాలవొద్దు కొచ్చెనేమి
యట్టెయెత్తి పారజూచెనుగా, తందానభాయి రాజవందనాన.

వ. ఈయేడుసముద్రాలు యేకమైయున్నది సముద్రాలమీదనే నెట్లు బోదును పడవలులేవు సంగళ్ళులేవని మహావిచారపడుతున్న ఆసముద్రాలవద్దునే పంద్రెండుకొమ్మల వకమర్రిచెట్టు క్రింద ఏమిశోచికపండుకొన్నాడు ఏమిమాతల్లి తొమ్మిదిరోజులు గడువుబెట్టెనే గడువువెళ్ళిన తరువాత ఫకీరువాడు మూర్ఖానికోవాడు మాతల్లివానిచేతిలో వ్రతం చెడితుందని ఏవిధముగావిచారించిన యోచనలేదు ఆచెట్టుమీదగండబేరుండపక్షులు ఏటాపిల్లలుబెట్టుకొని జీవిగడ్డకు మేతకుబోయ్యేవియక్కడ పన్నెండుశిరస్సుల నాగేంద్రుడుచక్కావచ్చిఆగూటిలోని పిల్లలుతినబోతూవుండేది యట్లమూడునాలుగుసార్లు జరిగినది ఆపడుమరలపిల్లలబెట్టుకున్నవి గూటిలోనే కకవకళంనా మేకలవలె బెదుగుతూవున్నవిఆతెల్లులు జీవిగడ్డకు మేతకుబోయునవి తరువాత నాగేంద్రుడాపిల్లలతినడానికిచెట్టు యెక్కుతూయుండగా, పిల్లలుచూచి కీచుకీచుమని అరుస్తుండెను. ఈ బాలవర్ధిరాజు ముసుగుతీసి చెట్టునుపారచూచేవరకు నాగేంద్రుడాచెట్టు యెక్కుతూయున్నది. విషజంతువును జూచిగదా ఈపిల్లలరుస్తున్నవి ఈపామునుయిప్పుడు కొట్టిచంపితె పుణ్యమేగాని పాపము లేదుగదాయని చంద్రాయుధముదూసి మాతల్లి ఫకీరువానిచేతిలో వ్రతంచెడితె నాచేతులోపాము చావకపోవలెను. వ్రతంచెడకవుంటె పన్నెండుశిరస్సులు తెగి అట్లపడుగాకయని,

చంద్రాయుధము తీసుకవేసెను. పన్నెండుశిరస్సులు వూడిపడ్డవయ్యా
అందులోవకటి శిరస్సుగనుకాను, బాలుడికంఠం వచ్చిపట్టెనేమి
పట్టికరచి ప్రాణముదలినాది, లాగితీసిన రాకపోయెనేమీ
కత్తితోడుతాని కోసివేసెనేమి, అంతకంతకు బాలుడికమ్మయ్యా

శామ్మ్రలోయేమో బహువుమెక్కనయ్యా, నోటంబడి నురగళ్లుయేమిం
చెట్టుకిందనే విరుచుకపట్టాడు, పండ్లుగట్టిగ కరచుకపోయింది
కుంకుడుకాయవిధమునగనుకాను చెవులవెంబడే నురగలువచ్చింది
బాలుడు ప్రాణంవిడిచెనమ్మలారా, ఇక్కడ బాలుప్రాణమిచువగానే
పానుగంటిలోపట్నమందునను, బాలుతల్లులకప్పుడేపరీక్షలిస్తాను
నాగుమల్లిచెట్టు యెండిపోయెనమ్మ, ఆరుగురుతల్లులూచూసిరి.
అయ్యోనాయన బాలవద్దిరాజా, యింకామనకు యేమివున్నదమ్మ
మనబాలుడుయయిపోయెనమ్మ, రొమ్మేరొమ్మేగుద్దుకుంట రేమి
గాజులస్థంభాలుతాకిరి, వుస్సూబెట్టుకొని చచ్చెనమ్మలారా
మాకెవ్వరుయున్నారునగాతండ్రిడి అతిగారవంబున పెంచుచుంటిమయ్యా
వద్దనగానీవుబోతివినాతండ్రి. యీచంద్రవంశమే దీపములేదాయె
అంభోయని యడలసాగనారు, పట్నమంతయు శాకిశోకమాయె
వారిపౌరోహితులు బ్రాహ్మణుడుగనుకాను, ఆయనకూడవచ్చెనక్కడికి
విన్నారమ్మా సూర్యనాగమ్మ, మీరెందుకు దుఃఖపడతరమ్మ
నేనుగట్టిగ ప్రశ్నజూచితివి, బాలునికేవో చిక్కువచ్చింది
నామనవినివింటారామీరు, యేమయ్యా చెప్పవయ్యానీవు
మూడురోజులు చూడండమ్మయ్యా, బాలునిచిక్కు తెలుస్తుందిగాని
అనికెమీరు చెప్పెదనునేను గడ్డంపట్టుక బ్రతిమాలినారు
కొడకాకొడకా బాలవద్దిరాజ, ఇట్టినవుతలవంచుతారు
అన్నహారము విడిచిపెట్టిరేమి, తర్వాతను యెవరిముచ్చట
నాగేంద్రుడు చచ్చినతర్వాత, భూమియుంత యీవిరిగమ్మేను
నాగేంద్రునిరక్తముగనుకాను, కొండకాలువను మోకాటిలోతు
మోకాటిలోతున పారుతున్నదేమి, నవిగొట్టుకుంచి పక్షులువస్తుంటే
యేనుగప్పుడు ముక్కునకరచుకొని, పిల్లలకు మేతలు తెస్తువున్నావి
వ. ఇక్కడపిల్లలేమియోచనచేస్తుందంటె మనతల్లులుమనలనువిడిచి
పెట్టిమేతకువెళ్ళెను మేతలుతెచ్చేవరకు మనమిచత్రిమంటె ఆమేతలేమి
చేయబోతివి ఈచెట్టుక్రిందనరుడుమనపాలిటదైవమైవచ్చిపామును సంహ
రించి మనలను బ్రతికించెను. తనప్రాణమును పోగొట్టుకొనెను ఉపకా
రానికివస్తే నపకారమువచ్చెనుగనుక తల్లులువచ్చునప్పుడుమనముచచ్చి
నట్లు పడియుందాము మనలను బ్రతిమాలిన తిసకూడదు లేస్తిమా

మేతలు తినకూడదు. ఈచిన్నవాడేమిపనికివచ్చినాడో యతని బ్రతికించి యాతని నెరవేర్చిపంపితె మనమప్పుడు మేతనుదిందాము లేకబోతే వతనితో బాటుమనము చచ్చెదమని
చచ్చినట్లు పడియున్నదయ్యా తల్లులు మేతలుదెచ్చె నమ్మలారా
ఇన్నాళ్ళుగా తల్లులువచ్చితె కీచుకీచుమని యరచునుపిల్లలుగా
గూటిలోబిడ్డలుపొదలిక లేదాయె, అడపక్షిగా దుఃఖపడుతుంది
నాబిడ్డలయొక్క మాటలు లేవని. ముందుబిడ్డలతో కలసిరి కాబోలు
గూటిమీదికి వచ్చెనుపక్షులుగ, చచ్చినట్లుపడియున్న వేమి
అమ్మాలెండే చిన్నబిడ్డలారా, మీకుమేతలు తెచ్చినాములెండి
యెన్నిజేసిన లేవరుబిడ్డలుగ, బిడ్డలనప్పుడు బ్రతిమాలినారు
కొంతసేపటికి పిల్లలు లేచెను, యెందుకమ్మ మమ్మి లేపెదరు
మీకు మేతలుగనుక తెచ్చినామమ్మ మాదివనాలుజేయవచ్చినారా
మీకు యింతకష్టమెందుకమ్మ, యీనాటికి చచ్చిపోదుమమ్మ

వ. ఇల్లనిబిడ్డలడుగ మేముపదిపంద్రెండుసంవత్సరములనుంచియీచెట్టునయున్నాము. నాటినుంచిమీరుకన్నబిడ్డలంతా ఎక్కడనెను ఓబిడ్డలారా మేముకసిపెంచిరెక్కలువచ్చేసమయాన మేముజీవిగడ్డకు మేతకుబోయి తిరిగివచ్చులోపల రెక్కలువచ్చిపారిపోవునో లేకెవ్వరైన నెత్తుకొనిపోదురో లేక యేమన్నా మింగిపోవునో అబిడ్డలపోకలు మాకు తెలియదనగా అమ్మా యెవరున్ను ఎత్తుకబోలేదు ఇదుగో యీచెట్టుక్రిందచూడమనగా చూచిరి పన్నెండుసిరిస్సులు నాగేంద్రుడు తలలు తెగిపడియున్నారు ఆనాగేంద్రుడిక దుఫలో పడుతూయున్నారు మీరిప్పుడీచెట్టుక్రింద దొరకవరుకు మాపాలిటిదైవమైవచ్చి ఈపామును సంహరించి మమ్ము బ్రతికించినాడు తన ప్రాణమును బోగొట్టుకొనెను గనుక మీరాతని బ్రతికించి అతిదేమి పనికివచ్చెనో అపని కడతేర్చిపంపితే. మేము మేతలుతింటాము లేకపోతే ఆచిన్నవానితో మేమున్ను చచ్చెదమని పిల్లలుచెప్పగావిని ఆచిన్నవాని మీదపక్షులకుఎక్కడలేనిదయబుట్టిపోతుపక్షి చక్కావచ్చి చిన్నవాన్ని కదిలించిజూచెను కట్టెమాత్రమున్నది ప్రాణము యెట్లా బ్రతికించుదుమని అక్కడ కేడామడదూరం. సంజీవియాపర్వతమున్నది
యాపర్వతానికి పక్షివెళ్లెనయ్యా. సంజీవిపుల్ల ముక్కునకరచుకొని

తెల్లవారేసరికి పక్షివచ్చినాది, చిన్నవాని చుట్టునన్నై తేను
పుడకతీసుకొని ముమ్మారుతిరిగె. దిగ్గునలేచి కూర్చున్నదంత
బాలుడప్పుడు బ్రతికెనమ్మలారా, ఇక్కడ బాలుడు బ్రతుకగానేమి
ఏనుగంటివో పట్టణమందునను, నాగమల్లి చెట్టుచిగురు పెట్టినాది
ఆరుగురుగా తల్లులుచూచిరి, మాతండ్రికి గండమొచ్చెనేమి
మరలగండము తప్పిపోయినాది, ఇకనుమనము బ్రతుకుతామమ్మ
వారిసంతోషము చెప్పతీరదయ్యా, బాలుడు బ్రతికిన సంతోషంచేత
ఆవేళ యనేక దానాలుచేసిరి, అమ్మావినవే సూర్యనాగమ్మ
మనబాలుడువచ్చు పర్యంతము, నిత్యంమూటి బ్రాహ్మణులయి తేను
అన్నదానము చేసెదమంటూరు, అందరుదానికి యనుకూలించిరి
తర్వాతనక్కడ పక్షులుగనుకాను, బాలునిజూచి నీపేరేమనిరి
నాపేరుగా బాలవర్ధిరాజు, రావయ్యావో బాలవర్ధిరాజా
నీవెక్కడికి వెళ్ళుతావయ్యా, నేసంజీవిగడ్డకు పోవలెనన్నాడు
నీకేమక్కడ పనియున్నదయ్యా, బాలుడప్పుడు యేమనుచున్నాడు

వ. ఈపక్షులను ఫకీరువాడుంచెనో వీటితో మర్మము చెప్పితే నాకు మూలముదొరకదని నాకక్కడ పనివున్నది వెళ్ళుచున్నానని అనివిని

పక్షులు నిన్నేలాగు తీసుకపోదుము, మేఘాలమీద వెళ్ళవలెను తండ్రి
పరిసగానికి వెళ్ళిన తర్వాత, విషగాలి కొట్టుచున్నదయ్యా
ఆగాలికొట్టితె నీవుచచ్చెదవె, ఆవెనుకనిన్ను బ్రతికింపలేము
పక్షులకేమి తోచకపోయెను, యెల్లయిన మీబారమన్నాడు
యీతబొండు తీసికొచ్చినాది, ముక్కుతోటిదాలిసెనమ్మలారా
చిన్నవానిని దాంట్లోమార్చేను, పోతుపక్షిగా రెక్కలుదాపింది
పెంటపక్షి బొందుమెత్తినాది, పోతుపక్షి రెక్కలనడుమాను
విషగాలిగా కొట్టకుండనయ్యా, రెక్కలనడుమా వుంచెనమ్మలారా
పెంటపక్షిగా రెక్కలుపొదిగింది, మేఘాలమీద లేచెనుపక్షులుగా
పాలసముద్రదాటెనమ్మలారా, సముద్రాలన్ని దాటియుపక్షులుగా
సంజీవిగడ్డలో దింపెను బాలుణ్ణి, ఘోరమైనయడవిజూచేను
తోటనిండాయడివియున్నాది, చంద్రాయుధము చేతిలోతీసుకొని

వ. ఫకీరువానిచేతిలో మాతల్లి వంటము చెడకుండావుంచుక వేటుకు చట్టుతెగిపోవలెను లేకపోతే తెగకూడదని వేటువేయగా తెగిపడుతుండెను

అట్లుమూడువందల వెలగలుబనరికెను, యేడువందలయేవలకొట్టెను
అరువైనాలుగు తాళ్ళుగొట్టెను, ముంతమామిడి చెట్టుకొట్టెను
బైలుదేరెను బాలుడుగనుకాను, ముంతమామిడి చెట్టుకొట్టెను
వెట్టుపడగానే దొంతలుకనబడెను, అపక్షులప్పుడేమనుచున్నాది

వ. ఓచిన్నవాడా! ఆముంతమామిడి చెట్టుగొట్టిఆదొంతులజోలికిబో
తూవున్నావు, ఆదొంతులు మాయలఫకీరువానిది వాడువచ్చినా నిన్ను
చంపిబోతాడనగా, నేనువాడిసెలవుమీద నేవచ్చితిని ఎందుకుసెలవుయివ
స్తివినేనుఫకీరువానివద్దనౌకరుగాయుండానుచిన్నవాడా, నేనువృద్ధునైతిని
సముద్రాలవడుమ జీవగెడ్డలో వుక్కుకోట, ముంతమామిడిచెట్టు వున్న
దిదానితొర్రలో ఏడుదొంతులున్నవి ఆడుగుదొంతులో బంగారవుపం
జరంవుంది, ఆపంజరములోపంచవన్నెలచిలుకవున్నది ఆచిలుకను తెచ్చి
పెట్టమనిఫకీరునాతోచెప్పెను దానిచేత వచ్చినానుఫకీరువాడునీతోజెప్ప
డంసరేనీవు రావడంసరేమేమువచ్చేవరకు సహాయ్యముజేసి మాబిడ్డల్నిబ
తికించినావుగనుక నిన్నింతసహారము తీసకరావడమైనది ఈచెట్టును సా
ధించి పంజరంబెల్లు తెచ్చేదవనగా దొంతులన్ని పగలగొట్టి పంజరము
తెచ్చెదను ఆదొంతులపగలగొట్టి, పంజరముతేబోతేదొంతికి యేడేసి
మంత్రిసంబంధమైన గాడ్దెలంతతుమ్మెదలు గావలియున్నవి అది ఒకటి
కుట్టినానీవుచచ్చెదవుఅది కుట్టవచ్చితే నాయాయుధముచేత నొక్కొక్క
దాని రెండేసితునకలుగాఖండించెదను వాటిసంహరించితే దానిరక్త
బిందువులు క్రిందపడితే వెయ్యితుమ్మెదలువుట్టునని చెప్పగావిని బాలుని
కేమిదోచక కూర్చునియుండెను,

వ. తర్వాతిఆపక్షులుఅడవికి మేతకుబోయి కడుపునిండా మేతలుదిని
పిల్లలకుమేతలుముక్కునకరచుకొనిచిన్నవానిదగ్గరకువచ్చి ఓచిన్నవాడా
అట్లేకూర్చొనియున్నావు బోదామురమ్మనిరి నేనెక్కడకివచ్చెదను. ఫకీ
రువానితో గట్టిగాదెచ్చెదవనిచెప్పి మళ్ళిపోయినావల్లకాకబోయిందనిచె
ప్పేదా! దీనికన్న ఇక్కడచావడమేమేలు అదికాక నేనుపుట్టినమక్కడ, గి
ట్టినమిక్కడని బ్రహ్మవ్రాసివుండగానే, మీకుదయారసంపుట్టినన్నుతీసుకవ
చ్చిఇక్కడవిడచితిరి దబ్బునమీరువెళ్ళండి మీబిడ్డలెంత యాకలిగొని
యున్నారోయనగా, పెంటపక్షికడపటబడిపురుషపక్షితోనేమిజెప్పెదనం
టెమనబిడ్డలుమనముసుఖముగానుండిరిగిన్నవానిని ఈసముద్రాలనడుమ

పారవేసివెళ్ళడము మనకుమంచిదికాదు ఎట్లనైనసాధించితీసుకవెళ్ళవలె
వనిపెంటిపక్షి చెప్పగాపురుషపక్షి ఏమిచేసిందంటే చిన్నవాన్నితీసుకబో
యికీరువాకటమైన యిల్లెంపాదలోకూర్చుండబెట్టి చక్కావచ్చి,
యెగసిమూను తిన్నులుతన్నేను, ఫక్కుపక్కున దొంతలుపగిలింది
గంపుతుమ్మెదలు రివ్వునలేచెను, చెట్టుకుచెట్టుకు కమ్ముకున్నాది
పెంటిపక్షి రెక్కలువిసరెను, రెక్కలువురవడిని తుమ్మెదలన్నియ్యా
కుచ్చెలమేలా కొట్టుకబోయెను, పోతుపక్షిపైగా వాలింది
పంజరమప్పుడుము క్కునకరచుకొని, యిల్లెంపాదలో బాలునిదగ్గరను
పంజరముంచె పక్షులుగనుకాను, తందానభాయి రాజవందనాన.

వ. ఓచిన్నవాడా! ఫకీరువాడప్పుడేకదలివుండవలెను. వచ్చితేమమ్ము
నునిన్నుచంపుతాడు చిలుకనుభద్రముచేసుకొమ్మని చిన్నవాణ్ని చెవులు
అంటిపోగులుజోడుయుండగ పోగుదీసిరెండింటికిలంకెవేసి రెండుకాళ్ళకు
రెండుతగిలించికొక్కెంపట్టును అక్కడఫకీరువానికి సంకెళ్లుతగుల్కొన్నవి
నాదిఆయువయెవడో తెస్తాడు, లేక నా చిలుక మేతకుబోయుందో
అడవినిచిక్కతిరిగ చుట్టుకున్నదేమో, ఇల్లనిఫకీరు అనుకుంటున్నాడు
అక్కడనుంచి బాలుడుగనుకాను, ప్రయాణము నడుపుచున్నదయ్యా
పక్షులుఈతిబాండు తెచ్చినాది, యీతిబాండులో మారమున్నదయ్యా
చిలుకపంజర మక్కడవారవేసినాడు, తందానభాయి రాజవందనాన

వ. చిలుకయేలాటిదంటె, కెంపులు, పచ్చలు, వజ్రవైడూర్యనీల
గోమేధిక పుష్యరాగాలతో నవరత్నఖచితమైపతక మెంత దీప్తిగావుండు
నోఆలాగునేవున్నది. చిలుక కేను చేసినాడంటె, వళ్ళంతిమసిపూసినాడు
వల్ల చిలుక జేసినాడక్కడఫకీరువానికిమందమతిబుట్టిఆడిసమాటలాడుతూ
వున్నాడు, జిన్నవాడీతిబాండులోమారి చిలుకనుముందర నుంచుకోగానే,
ఆపెంటిపక్షి బాండుయెత్తి పోతుపక్షి రెక్కలనడుమపెట్టి నాబాండు
కానరాకుండా పెంటిపక్షి రెక్కలుపాదుగుకొని,
మేఘంమీద లేచెనుపక్షులుగా, మొయిళ్ళగుండా తీసికొచ్చినాది
సముద్రాలన్ని గడచివచ్చినాదీ, మర్రిచెట్టుకాడ దించెనుపక్షులుగా
బిడ్డలకప్పుడు మేతబెట్టకొనెను, జిన్నవాడు బైటికివచ్చెను
జిన్నవాడా లేవయ్యాసివు, యెండయెక్కుతుంది బోదాములెమ్మ
వారు యెందుకువచ్చెదరుయికను, నీవెంతదూరము బోదువునారింద్రీ

అంతదూరము తీసుకవచ్చేదము, అక్కడనుంచి నేనువెళ్ళుతాను
బిడ్డలనుయిక మీరు బాగాసాకండి, పిల్లలప్పుడు యేమంటారయ్యా
అన్నానీవు వూరికివెళ్ళేదవా, యీసారేమన్న పనియుండివస్తేను
యీమీదుగారమ్మా అన్నయ్యా, నీవు వచ్చినపని కడతేర్చేదము
మంచిదిమా బాగనన్నాడుబాలూడు, అక్కడనుంచి లేచెనుబాలుడు
మూడుదినములకు శాలుడుగనుకాను, రత్నకోల్లుపట్న మొచ్చినాడు
పేదరాలిపెద్దమ్మ యింటికాడ, భోంచేసి పండుకున్నడేమి
మరునాడు ప్రొద్దుగూకేవరకు, దొంతిరాజు పట్న మొచ్చినాడు
వూటకూళ్ళింట భోంచేసుకొని, తెల్లారిబయలుదేరి ప్రొద్దుగూకేవరకు
నాగళ్ళపూడి గట్టుకొచ్చినాడు, ఆవేళకు నేడురోజులాయెనమ్మ
రెండురోజులు గడువుయున్నది, తంబళ్ళపెద్ది యింటికొచ్చినాడు
తంబళ్ళవ్వాదాహము తేవమ్మా,దాహం తెచ్చివుచ్చుకున్నడయ్యా
నాయుడయేమన్నా వరహాలు తెచ్చితివా, అప్పులవాండ్లు పారిబోయినారు
పత్రాలన్ని చింపివేసినాను, అంభోయని యేడలసాగినాది
రెండేండ్లపాటు బ్రతుకుదుమనుకొంటి, పత్రాలెందుకు చించివేసినావు
యీవేళగాకుంటె రేపుయిస్తురయ్యా, అవ్వానేను పొయ్యేవరకైన
వ. వాండ్లు మొకంతిప్పించినారట్లవాండ్లిచ్చి చెడేదాయనినాకుకోపంవచ్చి
చింపివేసినాననగా, కొంతసేపేడ్చి మొత్తుకొనెను అవ్వానాకుకాస్తబువ్వ
పెట్టుఏడురోజులకు సంపాదించకవచ్చినావునాయననేనుతింటాను అవ్వా
ధనములన్నిమనవా ఈకోటలోయర్ధమంతాయెవరిది అవ్వా! ఈవేళరేపు
ఓర్చుకొంటివా అంతామనదేఅని దానికిచెప్పేవరకు అదిస్నానానికినీళ్ళు
దోడిందిఆయనలేచి స్నానముచేసుకొని భోంచేసిపండుకొనెను. తెల్లవారి
ప్రొద్దునలేచిఅవ్వా బహుఆకలౌతుంది ఆడుకోబోతాను సద్దన్నంపెట్టు
మనెను. సద్దిభోంచేసి చిలుకనుసంకలోబెట్టుకొనిఫకీరువానిపెద్దలంజగాం
డ్లసంగింటికివచ్చి నూవులగానుగ ఆడుతూవుండగా, పెద్దమ్మా నేనుగానుగ
తోలుతాను, నాకుకాస్తపిండి పెడుతావాఅనెను. తోలురతంబయ్యా
నువుపిండినీకేపెడుతాననగా,చిలుకనుగట్టిగచంకలోపెట్టుకొనిచివుక్కున
బాలుడుగానుగనెక్కిజావ్ అంటనుగానుగతోలెను. ఫకీరువాడువూలతో
టలోవాడుపచారిచేస్తువున్నాడిక్కడగానుగ గిరుననతిరుగంగఅక్కడఫకీ
రువాడుతిరగసాగెను. గిరగిరతిరుగుతూయున్న నడవపోతాడుబోర్లపడు

తాడు, పడతాలేస్తాడుఫకీరుసాహెబు
గాండ్లసంగు యింటికివస్తుండె, గానుగకైనచేరవస్తుండె
ఫకీరువాణ్నిచూచేను బాలుడు, వడిగగానుగతోలెనమ్మలారా
వాడుబాగాతిరుగుతున్నదేమి, గాండ్లసంగుచూచెనమ్మలారా
తాళరతాళర తంబళ్ళ వీరయ్యా. ఫకీరు కేమోవాయునవచ్చింది
బాలుడప్పుడుయేమిచేసినాడు, ఫకీరువాణ్ని కాల్చివెయ్యాని
అలాగఅంటూగానుగనడిపెను, గానగకాడికివచ్చెనుఫకీరు

వ. అరె గాండ్లసంగోజి, నాకువళ్ళంతాభారంగావున్నాది. కాళ్ళకుబందా లేసినట్లుకాళ్లునడువనీయవునాయాయునవనెవడో తెచ్చినట్లుగావున్నది నామేడమీదెలన్ని సంకవుడతాడువాఆయువుసరిపోయినట్లుందనీదానితో చెప్పతూయుండగా, బాలుడేమిచేసినాడంటేసంకలోయున్న చిలుకను తీసిమీదపెట్టి నాడిస్తున్నాడు ఫకీరువాడుజూచి,
అరేఅబ్బీచిలుకనాదిరా, నాచిలుకయెట్లువచ్చెనీకు
అరేఅబ్బీచిలుకనాదికాదు, నాదీపంచెవన్నెలచిలుకరానాయన
నీదిమంచినల్లచిలుకయేమి, మల్లాగానుగత్రిప్పెనుబాలుడు
ఫకీరువాడుగిరగిరతిరిగేను, అరేబాబుచిలుకనాదిరా

వ. ఫకీరా!నీచిలుకయితే నీకేయిస్తాను నాకెందుకు, బాలనాగమ్మ నీకేమికావలెననగా
అదినాకులంజకావలె, చిలుకగొంతుకాయబిగపెట్టినాడు
ఫకీరువానికివూపిరాడలేదు, అబ్బచిలుకనుచంపబోకురోరి
బాలనాగుకేతల్లిగావలె తందానభాయిరాజవందనాన
ఐతేఫకీరా!నీదగ్గరమంచిమంత్రాలున్నవట నాకుజెప్పు రమ్మంటె వచ్చేవిపొమ్మంటెపొయ్యేవి మూడువందల ముక్కిడిభూతాలు, ఏడువందలమొత్రభూతాలు, నాకగుపడచవు అబ్బా!నాజీవనంనేనొకరికిజెప్పను లేకపోతె చిలుకను చంపేస్తాను అరేఅబ్బీ చంపవద్దుబాబూ
నీకుమంత్రంజెప్పతానన్నాడు నీకుమంత్రములువుపదేశించెదను

వ. అయితెఫకీరు నీదగ్గరలాటికర్రవున్నదట యిక్కడనీవుగూర్చుండి పోయియుద్ధముచేసి రావెఅంటే పోయియుద్ధంజేసివస్తుందట అదినాకు యిస్తావా అబ్బాయిఇదినారెండోప్రాణం, అదినేను ఎవ్వరికియివ్వనెను లేకపోతెచిలుకనుచంపుతాను అరేఅబ్బీచంపవద్దురా బాబూ

నీవుతంబళ్ళపీరయ్యా గావురనాయన చెడ్డవాడవురా దొంగపీరయ్యా
నాదీ ఆయువ సంకటెడితివి, చిలుకనునీవు చంపవద్దురోరి
నాప్రాణంపోతే నీకే మోస్తుంది, లాటికర్రలు తెప్పించియిచ్చే

వ. ఓ ఫకీరా! నీదగ్గరగోటిచిప్పవున్నదట నీవుబోతూబోతూదానిలో కూర్చుండిగోటిచిప్ప ఇక్కడకోటకట్టుమంటెకడుతుందట మేడలుకావాలంటేకడుతుందట అదినాకుయిస్తావా అబ్బాదానిని నేనుయివ్వను.

లేకబోతె చిలుకనుచంపేను, అరేఅబ్బి చంపబోకుబాబూ
నాప్రాణముంటె కానాకలవయ్యా. గోటిచిప్ప యుద్ధరిస్తావా
ఆగోటిచిప్ప చేతికిచ్చినాడు, తందానభాయి రాజనందనాన.

వ ఓఫకీరా! నీదగ్గరపైడిబెత్తమువెండిబెత్తన్నదట. ఆమూటిలో బహుమాయలున్ననట, వకటికొట్టితెబూడిదవుతుందట, ఒకటి కొట్టితే మసిఅవుతుందట ఒకటికొట్టితెకుక్కఅవుతుందట, అవినాకుయిస్తావా అరెఅబ్బా అదిమంత్రంకాదు మాయకాదు కంసాలలింగోజీఇచ్చినచెట్టుకియ్య, నాప్రాణమెటువంటిదో అలాంటిది అదియివ్వజాలమనగా

లేకపోతే చిలుకను జంపేను, అరేఅబ్బి చంపవలదుబాబూ
నాప్రాణానికే యముడువచ్చినాడు, యివియిచ్చియుద్ధరిస్తావా
నాప్రాణముంటె కానాకలవయ్యా, అనిమూడుబెత్తాలు చేతికిచ్చినాడు

వ. ఐతెఫకీరా! కోటవెలపట ఆముట్టుబండలుసులుసురాళ్లుఅవిఅన్నిఏమి అయితెపీరయ్యా యేమగుమవత్రరాజులు నామీదికి యుద్ధానికివచ్చినారు వాండ్లనందరిని ఈవిధముగాజేసినాను. పాపం వాండ్లుఎందుకు అట్లారాళ్ళు గప్పలుచేసినావు లేపరా ఫకీరువాండ్లు చావవలసిందె వారంతా నాపగవారు వారిని లేపను.

లేకపోతెనేను చిలుకనుచంపేను, అరేఅబ్బి చంపబోకుబాబూ
చిలుకనుచంపితే నీకే మోస్తుంది, వారినందరిని లేపుతానునేను
నేనుజూడగ లేపరఫకీరూ, గుప్పెడువిభూతి చల్లెనమ్మలారా
పొడువుపొడువుమంటు లేచిరిరాజులు, ముగ్గురుమంత్రులులేచిరమ్మలారా
పన్నెండువేలా బలములేచింది, పకీరువానితరుమకొచ్చినారు
కోటలోపలికి వచ్చిరిరాజులు కత్తులుదూసుక నరకబోయినారు
చిన్నవాని చాటునదాగాడు, వుండండయ్యా రాజులారమీరు
దాగినవాణ్ణి కొట్టవచ్చినారా, నీదేవూరంట రాజులడిగినారు

నాదిపానుగంటివో పట్నమన్నాడు మీతల్లిదండ్రులు యెవ్వరన్నారు
మాతండ్రియు కార్యవర్ధిరాజు, మాతల్లియు బాలనాగమ్మా
పెద్దతండ్రులు బాలునిగనుకాను, చేతులారాయెత్తుకున్నారేమి
నాయనసీవు పుట్టబట్టిమమ్ముల లేపితివి, లేకపోతె మాబ్రతుకికంతెనూ
ఈమాటలే ఫకీరువిన్నాడు, అరె యెంతవాడవుర చిన్నవాడనీవు
మసీదులన్ని చంకపెడితివా, నాకుప్రాణమెచంగను పెడితివా
నాయింటికి కేలవచ్చినావు, తంబళ్ళపెద్దు యిప్పుడేచంపెదను
తంబళ్ళపెద్దు యింటికివస్తుండె, అప్పుడుబాలుడు యేమిచేసినాడు
చిలుకకాళ్ళు సాగతీసినాడు, ఫకీరువాడుబోర్లపడ్డాడు

వ. మరలతిరిగిరారా ఫకీరుసాహెబుడనగా. తిరిగిచిన్నవానిదగ్గరకు పకీరువచ్చెను. పకీరా ఇక్కడకూర్చోరా. నేనువెళ్ళివచ్చెదననిచెప్పి తంబళ్ళపెద్దుయింటికివచ్చి అవ్వానీవిక్కడుంటివా పకీరువాడుచంపబోతాడు మావూరికి దీసుకువెళ్ళెదవచ్చెదవా, నీవువచ్చేపర్యంతం అన్నవస్త్ర మిచ్చెదను నీదేవూరునాయన మాదేవూరై తెనీకేమి, నావెంబడివస్తె వూరికె అని తంబళ్ళపెద్దుకు సవారిసాగించిదేశాలుకాడికి పంపించెనురాజులున్న వారివారిదేశాలలో వారుప్రవేశించినారప్పుడు పాలకితెప్పించి పాలకిలోతవతల్లియైన బాలనాగమ్మను కూర్చోబెట్టె ఆ వెనుక

రావేరావే గాండ్లసంగోజీ, యెంకకొమ్మా యెత్తుకోమంటాడు
వీనితలపంచుపగలపకీరు, నాదేవద్దని మొత్తుకుంటినేను
నాకు యెక్కడికర్మ మొచ్చెనయ్యా. యెనకకొమ్మకాడికొచ్చింది
రారావోరి పకీరుసాహెబు, ముందరకొమ్మ యెత్తుకమన్నాడు
ఇంతబ్రతుకు నేనే బ్రతికేమి, ఆవశాన్ని పల్లకిమోసేదా
లేకబోతే చిలుకనుచంపేదా, చచ్చినబ్రతికిన యెత్తుకోనునేను
చిలుకగొంతుకా బిగబట్టినాడు, పకీరువానికి ప్రాణికిలేదాయె
అరెనాయన యెత్తుకుంటనేను, బలిమిచేతనన్ను యెందుకు చంపేవు
వెనకకొమ్మ గాండ్లసంగమ్మ, ముందరకొమ్మ పకీరుయెత్తెను
పాలకియెక్కి రవానాజేసిరి, నాగళ్ళపూడి గట్టుదిగినారు
దేశాలకాడ దింపిరిపాలకి, అరుగురుపెత్తండ్రులు జూచేను
తమతండ్రి నేజూచెనుబాలుడు, బాలునిచేతులార యెత్తుకున్నదేమి
చెక్కిలిముద్దులాడినాడు, ధరణికిరాజు దింపుతున్నదేమి

బాబు లెండి బోదామన్నాడు, దండ బూదలే కూతలాయేను
గుర్రాలమీద ఢంకా వేసిరి, రాజులందరు లేచిరియావేశంబున
పన్నెండేండ్లు బాలవర్ధిరాజు, నేనుకోటమీదనే మోసెలుబం పెనుగా
నేను, మళ్ళితిరిగి వచ్చుదాకను, మీరు జాగ్రత్తగానేయుండుమన్నదేమి

జ్ఞానైన వెనుకను సారెకును జపస్నానమేలన్నా – స్నానంబు దెలిసిన
వారె పుడమితో = రాజయోగన్నా – నారదాది మహామునీంద్రులు–
తరచి బుధులచే క: రిమంత్రము – మర్మమెరిగి నిమిషమైనను – మ
రువకుండగ పరము జేరిరి ।తా। అండపిండబ్రహ్మాండమంతట – నిండినది
నిజగురని మహిమ – పండితజ్ఞానులకు భాషము – ఖండితంబుగ దెలు
సునిలో – యుండెభూతములై దుముకుమన్నా – వాకిళ్ళుమూసి మండ
లంబులు దాటవలెనన్నా – ప్రణవంబువినువరకు – కొండనెక్కి తేది
చూడన్నా – వజ్రాలురాసిన మంటపంబుల – మహిమగనుమన్నా –
తరచంగ పిమ్మట పండువెన్నెల ప్రబలమున్నా – దండిగను పెంకె
కటవ్వాల – యుండెబయలు ప్రభావమెరిగి – కొండవలె ముందుండు
భవమది – మండిభస్మమై పొయ్యేటట్లు ।తా। ఆత్మరాముల గానలే
కను–మూ–త్రికోంపలో మునిగి చెడుదురు నేత్రిద్వారమందు వెల్గిన
మూర్తిధారుని గానలేకను – క్షేత్రములకు బోదురేమన్నా – ప్రేతా
యుగము – పాతివ్రతములు గల్పింపబడెనన్నా – మూఢులకు ము
ఖ్యము – భూతపూజలయందు ప్రేమన్నా – తివలోయున్న తత్వెఱు
వ్వరు తరచిగనరన్నా – పాపిష్టిజన్మము యెత్తినందుకు ఫలముఏదన్నా
మోతగల రుద్రాక్షమాలలు నీతితో ధరియుంచి గొణిగిన – సత్యముగ
జ్ఞానంబు గనకను–నిత్యమోక్షము చెందజాలరు – ।తా। కామక్రోధము
లారు మరచి త మరత్వము పాడుచేసి–సోమరివైచెడక యిలలో నీకు
నిష్టలులేని ఆత్మరాములను ధ్యానింపవలెనన్నా – దశరథపుత్రుని –
రాముడని దలచేరుసుమ్మన్నా – యోగులను మదిలో స్మరించినాడే
రాముడగునన్నా – జన్మాదు లాత్మారాము డెన్నడు – యెరుగబోద
న్నా – పామరు తెలియు। యముని మాయలో జిక్కపడన్నా బొ
మ్మలాట ప్రపంచమునుగని నమ్మిచెడుదురు నాణ్యమెరుగక – నమ్మ

తిగ శివనామమంత్రము - నమ్మదిగ అనుదినముజరిగెడి ।తా। ఎక్క
డెక్కడ వెదికితిరిగిన - నక్కడనే వేదములు బల్కెను - నిక్కముగ
జ్ఞానంబు గనుకను - మక్కువతో పాషాణప్రతిమకు - మ్రొక్కెదరు
యెటువంటి తెలివన్నా - విగ్రహములుజేతను - తిక్కబుద్ధులువిడువ
కోరన్నా - మాటికి కోటికి వొక్కడొక్కడు జేరునేమన్నా - అస్థిర
ములు తనువుగ - గక్కురికి - వాజేరికవరన్నా - పరస్త్రీలజూచి కుక్క
వలె చెడి తిరుగబోకన్నా - మొక్కవలెపరమాత్మను గనుగొని -
త్రొక్కవలెఅజ్ఞానవృత్తులు - వెక్కసములేకుండా రాములు - మిక్కి
లిగ కొనియాడెనమయము ।తా। చదువు శాస్త్రములేని చిత్తము
నిలిపితే - నిజఛందఃదారుకును - మదగజమువలె - పలువిధంబుల -
మనసు చెదిరినవారికెవ్వరు - కుదురునా యోగంబు వినరన్నా
వైరాగ్యముంచి - బుధులచెంతకు చేరవలెనన్నా - దర్పణముగను
గొని పదిలముగ సాధించవలెనన్నా - నేత్రద్వయంబులు - తుదకు
రెండును యేకమానన్నా - ఆమధ్యమున నొకటి - కలను ఆకాజ్యోతి
గవరన్నా - పెద్దలసాంగత్యమున ప్రసిద్ధమైనా బోదకమగొని - వద్ద
నున్న వికారగుణాలు - వదుల మనెరు పీర్ మొహిదీన్ ।తారక।
మున్నొకర జన్మంబనియో మన్నా ప్రభుపదుట ధర్మమగునాయదినీ
తెలంగ లేరు సర్వము నున్నదనినిజమెరింగిన చూచినపిదపన్ ।

కళ్యాణి—ఏకతాళము.

తొమ్మిదితూటులగుండా। నేనగిసిపోతుయుండా - హరహర
తొమ్మిదితూటులగుండా । నేనగిసిపోతుయుండా ।తొ। శివశివాశివ
శాశికిపోతుండా । ఆ తావుజూచి నేనుండా । వను సద్గుకుండంవె నెర
గడా । నిచెతగాదె గుడ్డియుండా ।తొ। గూడమూబొందిలోవెలుగు
నుండా । నేబిట్టా సావకుండా । నెనెన్నొపగలేకుండా - యిరికట్టక
డా । నరికుండా । నీవు శాన లేవ గుడ్డియుండా ।తొ। ముండా మూకిల
బొమ్మలోనే నేనుండా - నీనాసికలో కాసిగయుండా । దశనాదానంద
మైయుండా । నీ కంటిలోనే గూర్చుండా నీవు కనము కదలకుండా
।తొ। కొండపాల్గుంట పురములోయుండా నాకు చంచయ్యా గురుడే

అండా—జగమంతా వెలుగుచునుండా — నే జన్మరహితుడేరండా — వీరాస్వామిని గనవే మనసా మునుండా ।తో॥

శుద్ధసావేరి—ఆటతాళము.

రాజులేని రాజ్యమందున — రాజుచిన్నది యున్నది — తేజరూప స్వభావమెవ్వరు — తెలియలేనటువంటిదీ ।రా॥ ఐదుచుట్లుకోటలోపల మేడకట్టించుచున్నదీ ఆ మేడలో దశవిధములైన — నాదమినబడుచున్న దీ — రాజు వెయ్యికాళ్ళ మంటపంబులోన — కొలువైన యున్నదీ — శయ్యపై పవళించు — నిద్రహార మేమియు లేనిది ।రా॥ లెక్కలేని కోటరాణుల — చుట్టుపక్కల యున్నది—నిక్కముగ బుద్ధియు ప్రధాని రాజు మనసైయున్నదీ ।రా॥ రాయబారమునకిది వైరాగ్యమైనాదిన్న దీ — దూతునరికినవారిని — నేమరులుకొంటూనన్నదీ ।రా॥ పంచభూతములకానిదీ — ప్రపంచములోనున్నదీ — మంచిగురుని ఆశ్రయించితే — కొంచము వశమౌనదిరా । మొద్దులకు కనరానిదీ — గజ్జులనారాయణ కన్నది — అర్థములో నీసర్గమంతయు — సిద్ధముగ జెప్పుచున్నది రాజులేని రాజ్యమందున ।

నాదనామక్రియ—ఆటతాళము.

దున్నపోతులకేమి తెలుసును — సన్మార్గమహిమ — దున్నపోతులకేమి దెలుసును — దున్నపోతులకేమి తెలుసును చంచయ్య సద్గురుని వాక్యము — వన్నగా పరమాత్ముడున్న — భావము తరచగానేరని ।దు॥ అన్నిమతముల ఉన్నతంబుగను — ఉన్నట్ట చెంచయ్య — పాదమునూ సేవచేయకనూ — అన్నిరకమూ గల్గినపుడే — కన్నులకు పొరకమ్ముకొనునా — కన్నుమిన్ను సంధిగనిరా నున్నతత్వము — తరచిచూడని ।దు॥ బుద్ధిలేకను భూమితిరిగేరూ బుద్ధులయి వేశ్యలపొందును — ముద్దుగాను చేయుచుందురు — రద్దుచేయుచు ధర్మములనూ — హద్దుమీరి పరుగులారి ।దు॥ పరమపదమార్గంబునలేరూ — పరమాత్మ నెరిగిన పరమసద్గురునామరుగు చేసిరా — ధరను శ్రీపాల్ గుంటపురమున దాసు వీరాస్వామి నేలిన — నిరతము సద్గురునివచనము — స్థిరము దెలియంగనేరని ।దు॥

ముఖారి—ఆటతాళము.

అంతా తారకమాయెరా - కాంభముద్రదించితా మనసు నిల్చెరా॥అం॥ అంతా తారకమాయె అండపిండము యేకమాయెసాహార్ధ భావము శూన్యమాయె - సూర్యచంద్రులు తేరాయె ॥అం॥ మూడు మూడు ఒక్కటాయె - కంటివా వసంటిపోయె - మోహమెల్లను దహనమాయె — కామక్రోధము భస్మమాయె ॥అం॥ పూరక యరేకమాయె వచతరేక బంధనాయె - కుంభములో ప్రణవశబ్దము - గుమ్మ గుమ్మను వాదమాయె ॥అం॥ పంచతత్వము యేకమాయె - పాపముపోక్కటి కాలమాయె - పంచవన్నెలో వెలుగుచుండ - పరమగుర్తుని చేరవాయె ॥అం॥ విప్రవలోనిలకడాయె నిటలమందే ఆటలాయె ముద్రలన్నియు మునిగిపోయె - మోహపుజాలక బాసిపోయె ॥అం॥ గురు శిష్యుడు ఒక్కటాయె - గురిలోనె కలిసిపోయె - యమునిబాధలు తొలిగిపోయె - మూగుగను సవరించనాయె — పదదువన్నెల చిన్న రూపము - రూపమే శివలింగమాయె ॥అం॥ పూరువాకిట కూతలాయె - వినగ వినగ వింతలాయె — దాసుడగు నీ దాసుడాయె = బాలబాలకృష్ణుడు లీనమాయె ॥అం॥

మోహనరాగము—ఆటతాళము.

ఎక్కడ తిరిగిన లేదురా జీవన్ముక్తి తనలోనే తన్మయమంది చూడరా ॥యె॥ యెక్కడా తిరిగిన లేను - తనలోతానై - మనసుచెదరక ధిక్కరించి - చూపులోపల - మక్కువాయె మనసునిలిపితే - వాక్క ఆరు మూడు ఏడు తొమ్మిది యెనిమిది - పంద్రెండునాలు ఐదు రెండు ఒకటిలోపల జలమందున సెలవు దెలిపితే ॥యె॥ పదియు యిరువైయయిదు ముప్పయియారు తత్వజ్ఞానమందున - కమలమధ్యము గూర్చి చేర్చియు - కంటిబొమ్మల కలసిమూచితే ॥యె॥ జాగ్రతా స్వప్న సుషుప్తిజాగ్రములలో జాగ్రమందియు తురామాతురమూ ఒకటిగ గురువదంబున గురుతుదెలిసితే ॥యె॥ సూక్ష్మరూవ్యం ఆత్మ మరువక - సమయము దెలిసిన విశారణమున - శాశ్వతంబై సమ్మతం

ము । మనసుకంటిలో చోద్యమైతే ।మ। యోగభోగసమానమైనది పురుకుచుండె మనసుబట్టి జీవశక్తి శివుని తేర్చియు । జీవభాగము తనలో దెలిసితే । మ। కొండలూ ఏడింటి నడుమను । నిండుయేరులు ! పారుచున్నది । రెండు ఒక్కటి యుండుచుండే । చందువెన్నెల ప్రభయుకలసితె ।మ। తేజరూప ప్రబలమాయె । కోటిసూర్య ప్రకాశమాయె । రూపు చూపులో తనలోతానై । బాలకృష్ణుడుగురుతు దెలిసితె ।మ।

తత్వం—నాదనామక్రియరాగము.

కామక్రోధము వీడవలెనన్నా । పరిశుద్ధుడైన గురుకారణంబును బొందవలెనన్నా ।కా। కామక్రోధము లణచలేకను గోమలాంగులజూచి భ్రమసి । నీమమును చెడి ఘోరనరకంబేలగా మదికిచ్చగింపక । తొమ్మిదిద్వారముల బొమ్మను దొంగలాయిరు కాలపాశము । లేయుచు సద్గుణంబులు నమ్మనేయుచునుండ గనుగొని ।కా। యెవ్వడో యేవేళనో మరియెక్కడనో యేయూరనో । చెప్పకుండనె జూచుచుండగ గప్పమనితా యెగిరిపోవును ।కా। ఆలుబిడ్డలు తావబావను లన్నదమ్ములు బుద్బుథంబులు । తోలుబొమ్మా యనిత్యరూపము దృష్టి భ్రూమధ్యమునవిల్చి ।కా। అస్థిరంబైనట్టి తనువిది యరయుదింకను గురునికృపచే సుస్థిరంబైనట్టి యాళాజ్యోతిజూపును సూటిదెల్పును । పరిమిలో తెనాలిచంద్రయ్య గురునికృపచే యచలతత్వంబెరిగియున్న రత్నదాసుని దలచితే పరమార్ధం శేషము ।కా।

(ఓహో రాక్షసులారా అనువర్ణమెట్లు)

ఏమి మనస నిద్రశ్లేషమని యున్నావు । కామజనకుని పాదకమల మెన్నవె మనసా ।ఏమే। నదయనిద్రలో నీకుగద ఆయుసగమాయె । తుదమొదలెరుగక నిద్రలోనుంటివి మనసా।ఏమి। ప్రథమమందు హరినెంచు దుదియందె గురిపుంచు సాదసెల్ల పడ ద్రుంచుభగవంతుడీతడంచు ।ఏమే। నిద్రబొందినవారు ముద్రగన్ గానలేరు । క్షుద్రబాధలణచి ముద్రగోరవె మనసా ।ఏమే॥ తరముగాని సంసార। సారముతో

దెలిసి । దరిజేర్చే గురుపాదమీరవుగోరె మనసా ॥ఏమే॥ భువిలో జన్మ
ములెత్తి । చవిగనుగొనలేక । తనగూడివిషయాల భవమునొందరే
మనసా ॥ఏమే॥ జనులలోనున్న । అనుమానములుమాని । తనుగో
బ్రహ్మమయున్న వనరువేగమే మనసా ॥ఏమే॥ ఎన్నిజన్మములెత్తి
తన్నావు ఫలమందు । పన్నగగురుజేరి సన్నుతింపవేమనసా ॥ఏమే॥
తోలు తొమ్మిదికలతిత్తి మేలనిదెలియకు । యావ్వనస్వనములు నిలువ
వటయేమనసా ॥ఏమే॥ జలబుద్బుదమైనట్టి దేహము దీనిపాటి యెన్నగ
యిల బూటకమిది మనసా ॥ఏమే॥ సతులసుతుల ప్రేమ అతిశయములు
మీరి । గతియైన యతిరాజవ్రతముగోరవే మనసా ॥ఏమే॥ ధనము
ఘనముగను తనవెంట గొనబోరు । మునుగొని ఘనమైన ముక్తిగోరవె
మనసా ॥ఏమే॥ పంచభూతములాజ్ఞ పంచలనియెంచి । త్రుంచేయవలె
మూటి నెంచబోకె మనసా ॥ఏమే॥ మూటిని విడగొట్టి మూటిని గను
గొని మూటిలోపలనున్న నూటిగనవె మనసా ॥ఏమే॥ అష్టపాశము
లాచే గొట్టుబాందనేల సృష్టిపాలకుడైన విష్ణుగోరవేమనసా ॥ఏమే॥ తెల్ల
వారితె నీకు యెల్లసుఖములు భామవల్లయియున్నప్పుడే త్రుళ్ళణచవే
మనసా ॥ఏమే॥ స్థూలసూక్ష్మమునందె మూలాధారముదెలిసి కలకాల
మందు వాలలాడవె మనసా ॥ఏమే॥ యెనిమిదక్షరములు ఘనమైన
ధనమానితనువుయున్నప్పుడే । వినయమొందవే మనసా ॥ఏమే॥ సురులు
అసురులు కిన్నరులు అజహరులాను । వరవితో దుత్రబోచు గురునిగోర
వేమనసా ॥ఏమే॥ చాలుచాలు ననీకు సతముగాదికనింద । మేలయ్యేమది
దెలిసి । కాలవ్యర్థమే మనసా ॥ఏమే॥ యికను జన్మములెత్తి సుఖముం
దిక వినుమా ప్రకటితశతగోపవరుని గోరవేమనసా ॥ఏమే॥ స్థిరమను
కొనుమింక త్వరగ తమ్మయ్యాదాసు । హరివైరి స్మరణసేయవేమనసా
॥ఏమే॥

మంగళం—సురటరాగం—ఆదితాళం

మాయకులోనాయె మాయకు మీదాయె । మాయాయిరువై
అయిదుమర్మములాయె । మాయాయిరువై అయిదుమర్మముదెలిపితే
మాయలోనగుట్టుదామరినిల్వదాయె । మంగళం మంగళం । మాయా

అంగలింగమాయె లింగఅంగమాయె — అంగలింగమునందు అనుభవమాయె, అంగలింగమందు అనుభావమెరిగితే — లింగమే లేదాయె జని రంజనమాయె — మంగళం ॥మా॥ నాదు బిందాయె బిందునాదాయె బిందుబీజమునందూ భేదము లేదాయె — బిందుబీజమునందూ భేదము దెలిసితే — సందేహం లేదాయె సంబాధమాయె మంగళం — మంగళం ॥మా॥ యెంతో వింతలాయె చింతాలు లేదాయె అంతరంగమందు అనుభావమాయె — అంతరంగమందు అనుభావమెరిగితే — చింతాలు లేవాయె సంతోషమాయె — మంగళం — మంగళం — ॥మాయా॥ చూపురూపాయె రూపుమాపాయె — చూపురూపునందు పాపతాలాయె — చూపురూపునందూ పాపతాన్నై తేను పాపము లేదాయె పరమపదామాయె — మంగళం మంగళం ॥మాయా॥ అండపిండమాయె— పిండ మండమాయె అండపిండముదుందూ — అనుభావమాయె — అండపిండమునందూ అనుభవమెరిగితే పిండము లేదాయె బ్రహ్మాండమాయె — మంగళం — మంగళం ॥మాయె॥ సత్తుచిత్తాయె — చిత్తుసత్తాయె — సత్తుచిత్తునందు సారాములాయె — సత్తుచిత్తునందు సారాము దెలిసితే — సతిలేనిజ్యోతి వెలుగుచునాయె — మంగళం మంగళం ॥మా॥ గురువు శిష్యుడాయె । శిష్యుడు గురువాయె — గురువు శిష్యులనందూ గురుతెక్కడాయె । గురువు శిష్యులందు గురుతుంగ దెలిసితే— తెరుకే నిజమాయె యేమి లేదాయె మంగళం మంగళం ॥మాయా॥

శ్రీ ఆత్మబోధామృత తత్వములు

సంపూర్ణము.

కాళహస్తి తమ్మారావు అండ్ సన్సువారి స్వకీయ శ్రీ రాజేశ్వరి ముద్రానిలయమందు ముద్రింపబడియె. రాజమహేంద్రవరం—1950

శ్రీరస్తు

ఆరుమరాటీలకథ

క. శ్రీగౌరీభారతులన్ బాగుగనేజాలందలంతు భక్తినినెపుడున్
గొలబడి నుతియించెద వేగమెమోక్షించుకొనక వేడుకలలరన్.

గీ. సకలదేవతలను నెల్ల క్రమమున ప్రకటితంబుగగొనియాడిభవ్యము
రంగుమీరంగనారుమరాటీలకథ జెప్పెదనునేనులోక ప్రసిద్ధిగాను [గను
కవులలోగలబుధులీక్షతిగల తప్పులుదిద్దిమీరు గాంభీర్యముగా
వెలయుంగ జేయవలెనని చెలువుగగోరెదనుమిము ప్రసిద్ధమునాగన్

కథా ప్రారంభము

ఈకథ ప్రతిపదము చదివేటప్పుడు స అనేచోటున సై సై అనిజెప్పవలెను

మరాటీల దేశమున్నదీ స ఆరేవాండ్ల దేశమున్ననీ స పడామ ఉప్పరిపల్లె దేశమందునా స ఆవతి కొండ తాలూకాఅయిన స అక్కడ పన్నెండు కోటలున్నవి స అక్కడ ఆరేవాండ్ల భూములున్నది స ఆ కోటలు యేలే దొరలుయున్నారూ స వాడు భాగ్యభజేరావున్నాడు స భజేరావు కొడుకులున్నారూ స భాయి భజేరావుకొడుకులు స వారు ముగ్గురు అన్నదమ్ములు స వారిముగ్గురికి పేరున్నదిగా స పెద్దవాడుగా నారాయణరావు స చిన్నవాడుగా సిద్ధోజిరావు స కడగోటివాడు కంఠీరాయుడు స వాండ్లు అన్నదమ్ములు భాగాలుబోయిరి స వాండ్లు దాయాది భాగాలుబోయిరి స వాండ్లు భాగాలు బోయిన వెనుకాను స కుక్క భాగాలు యివ్వరా స మీకు [illegible] స అరవంగ గొంతులుకోసినా స అన్నా యిప్పుడైన భాగ్యమియ్యకపోతెర స మందుగనైని భాగ్యమివ్వవా స వాండ్లకు దాయాదిపగలే గలిగేనా స దాయాది పోరుగలిగినతర్వాత స అరవై యేండ్లు పగలున్నావి స ఇరువయేండ్లు యీర్ష్యమున్నాదీ స మొదటిభూములు వారలుయేలిరి స ఎవరై

కోటలు వాండ్లుయేలిరీ స సిద్ధోజిరావుకు సంతానములేదుగా స కంటోరాయుడికి సంతానము లేదుగ స నారాయణరావుకు సంతానముకలిగెనూ స వాండ్లకుమ్మరికి పేరువున్నాది స కొడుకుల్లుపుట్టిన వేళలు స వాండ్లకుమరాటీ పేరువున్నది స చెప్పులపోడు ఫిరోజీ స చేతులకడియాలా సుబందిరావు స ఇద్దరకి పెద్దవాడుగ స సోమాజీ రావుగావున్నాడూ స వాండ్లకు పన్నెండుయేండ్లు వెళ్ళెను స భజే రావుగా కండ్లచూచేను స పడమటికి యా భూమియందునా స బంగిసింగిరావు కూతురుగా స అంతుబాయి తెచ్చిరీ స అప్పుడుపెద్ద వాడికి పెండ్లిచేసిరిగా స పెండ్లిఅయిన మూడుయేండ్లకు స కొడుకుశా శేరావుకలిగేను స కొడుకుకలిగిన ఆరునెలలకు స అప్పుడు కోటలకు కరువొచ్చింది స పాసిష్టిమించాని కిరివుస్తూ స ఆకరువుకు పెద్దలంతా చనిపోయిరీ స అక్కరుక్మిణీచనిపోయింది స చెల్లెలురుక్మిణిచనిపోయింది స చెల్లెలు జెగ్గాబాయి చనిపోయింది స తాతభజేరావు చనిపోయెను స వాండ్లతండ్రి నారాయణరావు చనిపోయెను స వాండ్ల పెద్దలంతా చనిపోయిరి.

వ. అప్పుడు ముగ్గురుపిల్లవాండ్లు కొలువుకూటమునకు వచ్చి ముగ్గురు అన్నదమ్ములు కుర్చీలమీద కొల్వునేరి యిద్దరితమ్ములు చేతులు బట్టి పెద్దవాడు సోమోజీ యేమని బుద్ధులు జెప్పుతున్నాడనగా,

మనము ఎవ్వరిజేటికిపోతాము స మనము ఎవ్వరినౌకరిసేతాము

వ. ఓరియున్నా మనతండ్రికి తమ్ముడు మనకు పినతండ్రి భజే గాముపట్టములోకి పోతామనుకొనిరి.

మనతండ్రిజేటికే బోదామా స మనపినతండ్రి తావుకు పోతామా స అప్పుడుతండ్రికి జాబువ్రాసిరీ స పినతండ్రికి జాబులువ్రాసిరీ స కాళ్ళమీద చేతులేతుమ్మే స కడుపులోను తలబెట్టేగా స ఇప్పుడు మమ్ము సాకితేనుగా స మేము ముందుకుమిమ్ము సాకుతాముగా స

వ. అనిజెప్పి పినతండ్రిగారికి జాబువ్రాసి యూదారి వెళ్ళువానిని బిలిచి వాడిచేతికి జాబువ్రాసి యిచ్చి యీ పినతండ్రిగారికి జాబియ్యుమని పలికిన వాడాయెను.

యాదారి వెళ్ళువాడుగా స గుర్రాల షావిసికొచ్చెనుగా స గుర్రాన్ని బయటకుతీసేను స దానికి నాలుగుకాళ్ళకూ నాగటండెలుగా స దానికి వుమాయి పెట్టివేసెను స దానికి కలికితురాయి పెట్టెను స దానికి జవరజంగీలువేసెను స దానికినోటికి కళ్ళెమేసెను స చేతులని ప్వాల్ కొరడాపట్టెను స అప్పుడు గుర్రము మీద కాలుకూర్చొని స కరిసౌకల్లు పట్టమిడిసేనూ స వాటుబడేగాంపట్టం ధారిపట్టెనూ స మోదుగాంష్ల కమ్ముదాటెకా స సింహెరాయుడు కొండదాటెనూ స కాలువచెరువులదాటెనూ స ఉప్పుసుపవాగుదాటెనూ స సిద్ధోజీబేటికివచ్చెను

స ఓసిని రా సిద్ధోజీరాయుడా మీఅన్నకొమాళ్ళు నారాయణరావు కొమాళ్ళు షిరోజీ, సుబ సోమోజీఅను వారుముగ్గురుమీకు జాబులు బంపివారు.

అన్నకొడుకుల జాబులుచేసును స వాడు యొకమచేత జాబులు ఇందేను స అప్పుడు గరగరయుని జాబుచదివేను స అప్పుడువాడుభాగ మియ్యకపోను స ఇప్పుడైన భాగమియ్యడా స నమ్మిన అన్నకొడుకులా నా అన్నకొడుకలా నేను నాలుగు దోవలుచేసేనూ స అప్పుడు అన్నకొడుకులమీదికి స వాడు అరవైవేల దండుగట్టెనూ స అరవైవేల దండుతోనుగా స వాడు కరిసౌకండికి జేరవచ్చెనూ స కరిసౌకండ్లకాడా సేరాలు స కరిసౌకంటి మీదుకోటలో స వాండ్లు సేరాలువేయించిరి స రణభేరి వేయించిరి స అక్కడ అన్నకొడుకుల బిల్వానంపిరి స వెనుకనే వాండ్లువచ్చిరి స అప్పుడు వాండ్లు చావిడికివచ్చిరి స వాండ్లను చావిడిస్తంభాలకు విరియగాగట్టిరి స పట్టగలురానాయనా స వాండ్ల పట్లమంత కొల్లపెట్టిరా స కోటవాండ్లను కొల్లాలునాటిరి స వాండ్ల రంగు దవిడిగొట్టిరి స వాండ్లరాజవీధి కొల్లగొట్టిరి స అప్పుడు అక్కడ స ముంగురులు ముక్కుపోగులున్న స మూడుబండ్లు బరువుగట్టిరి స అక్కడ వెండిబంగారము స వాండ్లు యేనుగుల బరువుగట్టిరి స వాండ్లను యోగూలజేసెను సిద్ధోజీ స వాడు జోగులమే నేను సిద్ధోజీ స.

మ్ముడా ఫీరోజిరాయుడా స మనకు తినబోతె కూడులేదురా స మనకు కట్టబోతె గుడ్డలేదుర స మనము యేమిజెట్టి కోటకడుతాము స . బారీ సాహుకార్లు వున్నారు స అరివైలహొలు పైకము తెస్తాము స కొండలు పింశిచేతాము స దేవకరిణే కల్లుకడుతామూ స ముగ్గుబోసి కోటకడుతామూ స మొంరమోసి పూడుకడుతామూ స తమ్ముడా ఫీరోజిరాయుడా స మనము యప్పు తెచ్చి కోటకట్టుతామూ స కోటతీరిన తెల్లవారికి [illegible] సాహుకార్లు మన నగరికి వస్తాడు స కోటలన్ని యియ్యాలనంటాడు స వారికి పైకమన్న యియ్యవలెనా స లేక కోటలైన యియ్యావాలెనా స

వ. మనము యిప్పు తెచ్చి కోటకట్టితే అది బాగాయుండెదని [illegible] చూచి [illegible] కోటలోపల [illegible] దేవాలయంబులో [illegible] జెప్పినవాడాయెను.

అప్పుడు [illegible] స [illegible] స [illegible] స [illegible] దండమ్మే స [illegible] దండమూ స ఇటి [illegible] దండమూ స [illegible] స

వ. అప్పుడు [illegible] సిద్ధసము మా చేతికి [illegible] కోటలు [illegible] తెల్లవారి [illegible] చినవారైరి.

[illegible] స కొలువు [illegible] చేసినా స

[illegible] జేతికి [illegible]ను. యపుడు [illegible] [illegible] కోట వద్దకు చేరవచ్చినవారైరి.

[illegible] జాబులు వేసిరి స బేల్దారులకు జాబు [illegible] నాలకు జాబులు వేసిరి స కగనాలకు [illegible] జాబులు వేసిరి స [illegible] యరకై వేలకు బేల్దార్లుగా స [illegible] కంసాలబత్తులు [illegible] నాండ్లకు జాబులు వేసిరి స యప్పుడు [illegible] కి జాబులు వేసిరి స

బొంబాయి వడ్డెవాండ్లుగా స ఇరువై వేలకువచ్చిరి స వడ్డెవాండ్లు మొరం
బోసిరి స కంసాలవాండ్లు ముగ్గుకుబెట్టిరి స అప్పుడు బేల్దారులునగరు
లుకట్టిరి స కోటలు పేటలుకట్టిరి స కొత్వాలు చావిళ్ళుకట్టిరి స యనుగు
యడుగు కోటలుగట్టిరి స అగడ్తల కోటలుగట్టిరి స యప్పుడు మరా
టీల కోటగట్టిరి స మూలమూలకూ నంగరీగట్టిరి స యప్పుడు ముత్యాల
బురుజులు కట్టిరి స

వ. యప్పుడు కోటతీరిన తెల్లవారి యెల్లమ్మ దేవళంబుగట్టి వెండి
కొయ్య స్తంభముయెత్తి గుడియంతా బంగారుపూత పూయించి యెల్లమ్మ
కొలువుచేసిరి మరాటీవాండ్లు కోటలు తీరినవెనుక కవులు సంతోషపె
ట్టించిరి అన్నిజాతులకూ భోజనములు పెట్టించి యపుడు కవులుజాబులు
నామోజు యేమిరి రాగా వ్రాస్తూవనగా,

తమ్ముడా ఓరీతమ్ముడా స మా పట్నముజేరినవారికి స యేమి
యెండ్లగాక పోదట స మాకునమ్మకమైనా యియ్యనద్దురా స యెవరు
వచ్చి మీదజేరతే స నా రేపులు రాదవును స ఇట్లా కవులు జాబు
పెట్టి పంపెనూ స దేశము దేశామువంపెనూ స ఆ జాబులుచూచిన
కమ్మవాండ్లు స కమ్మవాండ్లు కాపువాండ్లు స ఇంతకన్నా సుఖ
మున్నదా స యింకయినా మేలువున్నదా స

వ. యప్పుడు కాపువాండ్లు, కమ్మవారు, కోమట్లు, బ్రాహ్మణు
లు మొదలయిన వారందరును పట్నంబుజేరినవారయిరి. బందరు దేశ
మునుంచి ఆనెకెల దండులో భాగమనుండగ కనలెను. పగలుచూచిన్న
పట్నమా మల్లెపూవునట్లు రేయిచూచిన పట్నము రేలపూవునట్లుండెను.
ఇట్లా యున్నకాలాను.

రయితులు బలసాయిలెకి స మనమే కాపువాండ్లు యితివిరా స పిన
తండ్రి తోవునకూ పోదాము స మనతండ్రిబేటిక బోతామా స తండ్రి
మా భూమియివ్వరా స ఓకి పినతండ్రి మా దెశమివ్వరా స కాళ్ళమీద
చేతులు వేతాము స మనము కి దుప్పులోను తలబెడతామా స

వ. అప్లాదేశము ఋవ్వకపోతే మనభూములు మనకుయివ్వకపోతేతాము దాదావారూ యెవ్వరికితండ్రి శ మనము ఎవ్వరికి తండ్రి శ మనము దట్టిపొరలో చెయ్యివేతాము శ మనము రోమ్ముమీద కాళ్లువడతాము శ గొంతుమీద శ త్రిపెడతాము శ విరగలీసి గొంతుకోతాము శ తండ్రీది గొంతునూగోతాము శ కరణకల్లు నింపుకేతామా శ వాడిబడేగాము పాడుచేతాము శ

వ. ఇల్లాపింప్లు మాటలాడిన మాటలు యెవరుగాని ఇరుగుపొరుగువాండ్లు విన లేదు అక్కడికి ఎనిమిది ఆమడలు బవేగాముపట్నములోవున్న సిద్దోజియొక్క యశ్వంబు వినినదాయెను.

ఆయశ్వము నీళ్లుమేలతాగదు శ మేతవేళ జేతిమేతాయందాదు శ దానిబట్ట యెటులగాదుగ శ దానికిరోగమున్నదని జూచెను శ యశ్వమనకూ కీలుకీలుపట్టిజూచెనూ శ దానికరోగములేదుగ శ అశ్వములదద్దినిరచి జూచెను దానికిరోగము లేదుగా శ దీనికి రోగములేదుగ శ దీనికపొగలేబల్లెను శ యపుడుగుర్రాన్ని వాడుయెక్కనా శ నవభూమండలము త్రిప్పెను శ వాడు గంగదారి మడుగుకొచ్చెనూ శ వాడుగుర్రాన్ని ముందునంచిపట్టె శ వాడు మూడుమాటులూనీళ్ళముంచెను శ మూడుమాటులు ముంచగా శ ఆగుర్రానికి కోపమువచ్చెను శ ముందరపాదము ఎత్తెను శ ఎల్లుగా పినెత్త పెట్టెను శ యపుడు ఎల్లుగాడిని నీళ్ళలోతొక్కె శ వాడు గుర్రాన్నినా కేవాడికి శ గుర్రాలు సముగములుసూను శ యపుడు కాలుగీకీ సయిగచేసెను శ ఎల్లుగాడుగుర్రం జెటికొచ్చింది శ అమ్మా యశ్వము దండము శ నీకు ఎవ్వరి బగలున్నారె శ

వ. ఓఅశ్వమూ నీకు ఎవ్వరయినా పగవున్నార ఇదికాకతూర్పు దక్షిణము, పడమర, ఉత్తరము ఈనాలుగు దేశములలో ఎవ్వరయిన నీకుపగవారలున్నారా యని యాదాయెల్లుగాడుయడుగగా యశ్వము యేమాత్రమును వాను కోపముజెందలేదు. అన్నకొమాటతారా

యుణారావు కొమారులు మరాటివాండ్ల భిన్నవాండ్రు) వాండ్లకు మా మీాదయేదైన పగలున్నావా యని యడుగగా,

మరాటీల పేరుయెత్తగా స కచ్చలాకు కాశాదువ్వేను స అప్పు డు భూముజూచి ఆకిలించెను స అశ్వంబు పటసట పండ్లుకొరకేగా స ఎ ల్లుగాడు కండ్లచూచెర స అప్పుడువాడికి అనుమానముతోచెను స వా డు సిద్ధోజి బేటికివచ్చేనూ స దాదాసిద్ధోజి రాయుడా స మీా యన్న కొడుకులు వస్తారు స రేపోమాపో వస్తారు స నిన్ను పండజెట్టి గొంతు కోస్తారు స

వ అప్పుడు యాదారి యెల్లుగాడిని సిద్ధోజి యేమనియడుగుతా డినగా ఒకే నాయన్న కొమాళ్ళమీాద అబద్ధముగా కొన్నిసంగతులుజె ప్పినావు అని అప్పుడు సిద్దోజి గుర్రాన్నికొట్టె కొరడాతో అయిదు దెబ్బలు యాదారి యేల్లుగాడిని కొట్టినవాడాగును. కొట్టగానే చలిజ్వ రము వచ్చినదాయెను. యెల్లుగాడు గుర్రాలచావిట్లో గొంగలికప్పుకొని నవాడాయె యెల్లుగాడామాట అబద్ధమని సిద్ధోజి యశ్వంబు కాడికివచ్చి ఓ యశ్వమా నీకు యెవరు పగలున్నారు అని సిద్ధోజి యశ్వంబు నడు గగా.

మా యన్నకొడుకులు పగలున్నారా స మాదాదాబిడ్డలు పగ లున్నారా స ఆరుమరాటీల పేరుయెత్తగా స అప్పుడు యశ్వంబు పట పట పండ్లుకొరికేనూ స గుర్రాలసావిడికొచ్చేను స గుర్రాలపాల చూచెనూ స

వ అయ్యోనిజముజెప్పిన యెల్లుగాడిని నేను వృధాగా కొట్టినా ను. అని తన మనస్సులో తానుతలంచుకొని అప్పుడు యాదారి యె ల్లుగాడిని పిలువనంపి వోకి యాదారి ఎల్లుగా నిన్ను అయిదుదెబ్బలు కొ ట్టినాను. నేను నీకు అయిదునూరు వరాలుయినాముగా యిస్తానని జె ప్పినవాడాయె

అప్పుడు చెంబెగాడిని పిల్వనంపెనూ స మంచెగాడిని పిల్వనంపెను స సరదాల గిరమీజీగాడిని స మర్త్రాల మహిమగాడిని స వారు ఙ్లసలుగురికీ పెద్దవాడుగా స వాడున్నా అనరాబు దొంగనూ స అయిదుగురుదొంగనుపిలువనంపేనూ స

వ. అయిదుగురు దొంగల పిలువనంపి అన్నగోపకు నారాయణరావు కొమాళ్ళు తావుకుపోయి మీరు యేవిధముగానయినా వారి శిరస్సులు తెచ్చినట్లయితే మీరు పంటబువు పెకమిస్తాను. అని సిద్ధోజి జెప్పగా దొంగలు అలాగే పోతామని జెప్పినారెరి.

అప్పుడు దొంగలుఅయితేనూ స సదిభత్యములు కట్టికొని వారు కరిగొకల్లు దోవపట్టిరి స మూడుకాళ్ళసమ దాటిరి స మోకాళ్ళ తిప్పలుదాటిరి స కంచెరాయుడు కనమకొచ్చిరి స ఓ దేవుడా కంచెరాయుడా స దేవుడా మాకు శిరస్సులు దొరికేటట్టుగా స నిన్నుగంధా కటగింతుముగా స నిన్ను పువ్వులామ పూజింపుచుమూగ స అప్పుడు దొంగలు దేవుని ప్రార్థింపజేసిరి స అప్పుడు కటనేకంటి సోవబట్టిరి వారికి దోవలోనే ప్రొద్దుగూకెనూ స అప్పుడుదొంగలు కోటకాడకొచ్చిరి

వ. అప్పుడు దొంగలు అయిదుమంది అయిదుకాండ్ల మోసుకొను తోలుతొని కోట గవినికాడికివచ్చి వో ధర్మంగిరాయుడా మాకు కోటలోకి దారి విడిపింపుమని యడుగగా యవ్వా మీకు యెవరో నేను ఎరుగకపోతిని. యర్ధరాత్రి కాలముగనుక కోటలోకి పోకూడదని జెప్పినవాడాయెను. అందుకు దొంగలు మేము సోమోజిరాయుని సేవ్యముచేసేవారము. మేము ప్రొద్దుగూకలు చేసుటాముని యెనుల కడవాలలో తోలి మేపుతూ వస్తిమి. అని ధర్మసింగ్రాయునితో దొంగలు చెప్పినారయిరి.

మాకు కోటలోనికి దోవవిడవరా స మాకు పేటలోనికి దోవ విడవరా స అప్పుడు ధర్మారాయుడూ స తలుపుజరిలున తీసెనూ స కో

టలోనికి దొంగలు పోయిరి ॥ అయిదుగురు దొంగలు కోటలోనికి పోయిరి ॥ [illegible]

వ. అప్పుడు దొంగలు కోటలోపలికి పోగా సందులు గొందులు వెదకి చూచినారు గాని ఎక్కడచూచినా వీండ్లు దాగి వుండడానకు చోటు కనపడలేదు. మరాటీలకోటకు పడమటిభాగమున నొక పాడు బావివున్నది. ఆ పాడుబావినిచూచి ఆ బావిలోపలికి పోయి మనిషికి ఒక గుంట త్రవ్వుకొని ఆగుంటలో యీ అయిదుగురు దొంగలు దాగినా రయిరి. ఇట్లుండగ సోమాజిరాయుడు తాను యర్ధరాత్రికాలము తన యింటికిపోయి తనభార్యను పిలచి ఓచిన్నదానా నేను బయటదేశము పోతున్నానని తనభార్యతో జెప్పనవాడాయెను.

అప్పుడు చెంబుచేత బట్టుకున్నాడూ ॥ భామబాలుడు బాగానా కరే [illegible] దాబాబాలుని సాకవే ॥ ప్రాణవల్లభా సకుదంకమూ ॥ జీవితేశ్వర సకుదంకము ॥ [illegible] బుద్ధులు చెప్పితివి ॥ ఎక్కడికిపోతావు ॥ భామానీకు ప్రా[illegible]ంతేయున్నాదె ॥ నాకు యదృష్టమూలు యింతేయున్నా[illegible]రె

వ. అనసరించి సోమాజీ యెక్కడికి బయలుదేరి వస్తాడనగా.

భోగసుందరి ఇంటికొచ్చెనుగా ॥ భామాభోగము సుందరీ ॥ లలనాభోగము సుందరీ ॥ భామా తలుపుతియ్యనే ॥ లలనా తలుపు తియ్యవే ॥ యప్పుడు భోగముసుందరి లేచెనూ ॥ అదిజక్కిలున తలుపు తీసెనూ ॥ పట్టెమంచము పాన్పువేసెనూ ॥ దొరలకుదంకము పెట్టెను ॥ బారాపగడసాల పంచిమెయ్యవే ॥ పగడిసాలపంచిమామదాము ॥ తోడియాడి భామగెలిచెను ॥ భామానేను రాజులచేతవాడను ॥ నేను దాని చేతులోనుగా ॥ నేను యన్యాయముగ వాడిపోతిని ॥ నాకు పాపి[illegible]యింతే యన్నాదీ ॥ నాకు యదృష్టమింతే యన్నాదీ ॥ భామానాడే తమ్ముడు లేన్నాడూ ॥ నీకు మరుదులు యున్నారు ॥ నీవు మరుదుల భాగానాకవే ॥ నీవుతమ్ముల భాగానాకవే ॥ స్వామీ

వస్తు సాకమంటావు స నీవు యేదేశం పోతావు స

వ భామా యీసారి కానరానికకునము గంటి యీవేళ యెవరో దొంగలువచ్చి యీకవస్తు వురితీసినట్టు నేను స్వప్నంబు గంటినని భోగము సుందరితో జెప్పినవాడాయెను.

అడనుంచి సోమాజియన్న స గుర్రాలసావిడికి వస్తాడు స గుర్రాలసావెడి కొచ్చేనూ స గుర్రాలసాల జూచెను స అట్టి గోడుగోడున దుఃఖపోతాది స అప్పుడు అయిదుగురు దొంగలొచ్చిరి స కోటలోపల దాగియున్నారు స అన్నా వేళగా ప్రొద్దునా స నీవు యెందుకు పోతావు స గుర్రాలకు చెప్పబోతే నోరులేదుగా స చూడడానికచెయ్యి లేదుగా స ఓరియన్నా యదారియెల్లగా స నీవుగుర్రాలకు నానాపెట్ట రా స ఒరేయీదారి యెల్లగా స అప్పుడుకుక్కల చావిడికొచ్చేనూ స కుక్కల కన్నులచూచెతు స ఆకుక్కలు గోడుగోడున దుఃఖపోతావి స అది గోడుగోడునా శోకపోతాది స అన్నా వేళగాని వేళ ప్రొద్దున స నీవుయెందుకు బయలుదేరి పోతావు స అయిదుగురు దొంగవాండ్లుగా స ఆకోటలోగా దాగివున్నారూ స భూమిచూచి యవి కూతలుపెట్టెను స ఆకుక్కల భాధలయితేను స సోమాజియన్నకు తెలియనేమా స అన్నాకుక్కల యెల్లాగా స నీవుకుక్కలకు కూడుబెట్టిరా స ఆడనుంచి సోమాజ స వాజ నిమ్మతోటలోకి పోయెను స

వ అప్పుడు సోమాజి నిమ్మవనములోకి పోయి తాను తొడుగుకున్న నిజారువిప్పి బహిశ్శంకకుపోయి కాళ్లుశుద్ధపరచుకొని మూడు నిమ్మపండ్లుకోసీ తన ఫిరోజకేరడ నొకనిమ్మపండుకోయగా ఆనిమ్మపండునుంచి పాలునేతులు కారెను సుగంధిశావుపేరట కోయగాసాలు నేతులుకారెను. తనపేరట ఒక నిమ్మపండు కోయగా రక్తంబు కారసాగె.

తాను దొడ్డిలోవ వస్తాతూ స తనమేతకే కదలి వస్తాడు స అప్పుడు అయిదుగురు దొంగలు స సోమాజని కన్నులచూచిరి స

వ. అప్పుడు దొంగలు ఎట్లాఉన్నారంటె అప్పుడు వర్షముగురిసి రేత్రి ఉమ్మదము తగిలినందున నల్లతేళ్ళు ఎఱ్ఱతేళ్ళు బయటకువచ్చి యీఅయిదుగురు దొంగలను తేళ్ళుకుట్టినవి ఆకుట్టిన బాధాకోర్వజాలక నిమ్మతోటలో కూర్చొనియున్నారు.

అప్పుడువచ్చే సోమోజినిచూచిరీ స అయిదుగురు దొంగలుచూచిరీ స లెయిరా లెయిరా అన్నయ్యా స సోమోజిరాయుడు వస్తాడు సా ఆయిదుగురు దొంగవాండ్రను స సోమోజికంట చూచెనూ స మీరు వేళకాని వేళను స మీరు యీాడ కెందుకు వస్తిరీ స మీరు ఎవరుబంట్లు తెవస్తిరీ స మీరు యేపనికివచ్చినారు స మీనపితండ్రి సిద్ధోజిరాయుడు స మమ్ముల బంపితే మేమువస్తిమీ స నిన్ను ప్రాణములతో పోనిత్తుమా స నిన్ను జీవముతో పోనిత్తుమా స

వ. అప్పుడు సోమోజి యేమని యోచనజేయుచున్నాడనగా అయ్యో నేను భార్యజెప్పిన మాటవినక అర్ధరాత్రికాడ వచ్చినందుకు అయిదుగురు దొంగల పాలయితినిగదా యని యేవిధముగా నేను వీండ్లతో యుద్ధంబుచేతును అని ఆలోచన జేసినవాడయి కాని మంచి దని ధయిర్యంబు వదలక యేమిచేయుచున్నాడనగా.

చెంబెడాలు యున్నాడు స చేతులెకత్తులన్నాడు స ఆ ఐదుగురు దొంగవాండ్లను స ఒకరిమీద నొకర్ని వేసెను స పడవేసి దిగువ కొట్టెనూ స బొడ్లో బాకు తీసుకున్నాడు స గిరజాల గిరిమోజిని స కొంకి రాలు కోశాను స యప్పుడు కోటలోకి ఎగిరిచూకేనూ స పాగతోట లోపడ్డాడీ స సోమోజి కోటలోదూకేను స నాకు ప్రాణముపోయినా మేలు స నాకుపాగా పోయినదిపోని స తిరుగా పాగాకాడికివస్తాడు స

వ. అప్పుడు దొంగలు యిట్లాదొరకడు సోమోజిని మంత్రించిన ఎడల సోమోజి దొరుకుతాడని చెండెగాడు మంతరాల మహిమగాను విభూతి చాతబట్టియుండిరీ పాగ కాడికివచ్చే సోమోజిన్నిచూచి విభూ

తిక్షన్నైనవేసి ఆవిభూతి పయున బట్టగాని కాళ్ళుచేతులు కట్టుకొని భూమిమీద వొరిగినవాడాయెను:

అప్పుడు ఐదుగురు దొంగవాండ్లుగ శ సోమాజీని పట్టుకున్నా రూ శ పడవేసి జంపాలుపట్టిరీ శ పడవేసి గిరజాలు పట్టిరి శ రొమ్ము మీద కాలుపెట్రి శ గొంతుమీద కాలుపెట్రి శ అప్పుడు సోమాజి గోడుగోడున దుఃఖపోతాడు శ

శ్లో॥ దొంగలార దండము హారహార నన్నుజంపుతే మీకురయే మిగస్తాది దొంగలార. నేనువొక్క బిక్షతం త్రిగా వుర్నానే దొంగలార నాకొడుకున్న నాకంత్తెమాపంపి దొంగలార, మీకు కావలసిన ధనము యిస్తాను దొంగలార, నన్ను ప్రాణముతో మీకు విడవండి దొంగలార, పాపిష్టి దొంగవాండ్లకు పాపపుణ్యాము తెలియని దొంగలయితే అప్పుడు సోమాజిని పుడిలసి గొంతుకోసిరి దొంగలయితే

వ. ఇట్లు సోమాజీని గొంతు గోసినతర్వాత దొంగలు శిరస్సు కోసి ఆశిరస్సుకు ఇనుములుగ చెరబున్న జవిరగిలపెట్టి దానికి పాపాచుట్టి పసుగలదెలో సోమాజిని పండబెట్టి బంగారుశాలువ ముసుగుపెట్టి శిరసుతీసుకొని దొంగలు వెళ్ళినవారయిరి. దొంగలు పన్నెండామడదాటి ఉప్పునీళ్ళ వాగుకాడికి వచ్చి దోవనపోతె మరాటీ కుక్కలుమాచి మనములకనుకొండాదని నీళ్ళలాదిగి 1-2 ఆమడనచ్చేవరకు అగిర దాల గిరుమోజగాడికి సోమాజని కత్తితోగోసిన గాయమునల్ల గొంతి లోచీములు బోసి లోలో బిళ్ళలుగట్టిఓరియున్నా నేనునిలువలేను, అని యికనేను నడవనని వచ్చుగొంటల పొదకాడికి వచ్చి శిరస్సు పొగమీద పెట్టి వాండ్లు ఆపొదలో పండుకొనియుండిరి. అల్లావుండగా చనిపోయిన సోమాజి బంగారుచిలుకలైయు భార్యదేటకివచ్చి తన స్వప్నంబులో యేమని చెప్పెతాడంటె నన్ను ఐదుగురుదొంగలువచ్చినాగొంతుకుకోసి నా శిరస్సును యెత్తుక నిపోనారు. అని చెప్పగా త్రుళ్ళిపడిలేచి తనకు

కది ఫిరోజి తొండికి వచ్చి స్వప్నములో జరిగిన సంగతులు చెప్పినదాయెను తర్వాత ఫిరోజి లేచి అన్నయ్య ఎక్కడికి పోయినాడని కోటలో వనములలో చూడగా ఎక్కడ దొరకలేదు పాడు బావివద్ద ఏనుగులద్దెలు గుర్రాల లద్దెలు ఒంటెల లద్దెలు వేసియుండేచోటున సోమోజీని పండబెట్టినది జూచినవాడాయెను. అప్పుడు ఫిరోజని సోమోజీని రెండుచేతులు పట్టుకొని పయికి ఎత్తితా పాగా చెంబు క్రిందపడిపోయి మొండెముమాత్రము పయికి లేచెను. అప్పుడు ఫిరోజి తనయొక్క ఐదుకుక్కలు గొలుసులువిప్పి వేగ సుబంధిరావు ఫిరోజిరావు గుర్రాలుఎక్కి యన్నను చంపినవాండ్లను చూపించమని యడిగినవాడాయెను,

అప్పుడు దొంగజాడ పట్టుక కుక్కలు పరుగున వస్తాది స ఉప్పునీళ్ళ వాగుకాడ కుక్కల్ మొగిచీమాకేనూ స కుక్కలు అనీళ్ళలో జాడలుదీయంగ స యప్పుడు నీళ్ళలెంబ్రాల్ నొక్కుబోతాది స ఆవెంబడి నీళ్ళలో కుక్కలు పోతాది స గోరిదిపాదలు జూచెను స కుక్కలు జువ్వున మొరిగెనూ స కుక్కలతట్టు దొంగలు కంటజూచిరి ను తెయ్యారా తెయ్యారా తిమ్మడా స మరాటీల కుక్కలొచ్చేరా స ఆకుక్కలు మనప్రాణం బోయువదాక విడువదూ స మనలను పూచిపెట్టి వున్నదాక విడువదూ స అప్పుడు దొంగలాను జూచెను కుక్కలూ స యపుడు దొంగలమీందికి దూకెనుగ కుక్కలూ శ ఐదుగురు దొంగవార్లు ప్రకరూ స ఏకుకుక్కలు పట్టుకున్నవి స దొంగలాకు కుక్కలాకూ చాలాయుద్ధంజరిగెనూ స అతిఘోరయుద్ధం జరిగెనూ శ కుక్కలు-దొంగలుగొంతులు కరకరమంటూ నమిలేను స

" అప్పుడు కుక్కలు దొంగలతో యుద్ధంజేసి వార్ల శిరస్సులను నోళ్ళతో కరచుకొని వచ్చి ఫిరోజిరావుకు యెదురుగ రాగా కుక్కలను ఫిరోజిజూచి యీదొంగవాండ్ల శిరస్సులేని సోమోజీశిరస్సు కాదు అని మళ్ళాదొంగలుపున్న చోటికివచ్చి అన్నశిరసు ఎక్కడ

...పున్నదో చూతామని పీరోజి ఒకటిరెండడుగులు పాదకట్టుదాటి ఇవతలికి మురిగెను. పాదముమీద శిరస్సువున్నది. ఆశిరస్సు క్రిందికి దింపించి చూడగా అన్నగారి శిరస్సుగానే యున్నది. ఆశిరస్సు తీసుకొని తిరుగ కోటకుబోయి అపుడు సోమోజి శిరస్సు మొండెము నొకటిగాజేర్చి గంధపుష్పములతో యలంకరించి దహన కృత్యంబులు మొదలయిన కార్యంబులు చేయించినవారయిరి తర్వాత తమ్ముడగు పీరోజి సుఖముగ కరిణెకల్లు రాజ్యమును పరిపాలనము చేయుచుండెను.

ఆరుమరాటీలకథ సమాప్తము

ఊర్మిళాదేవి నిద్ర



శ్రీరస్తు

ఊర్మిళాదేవి నిద్ర



శ్రీరామభూపాలుడు పట్టాభిషిక్తుడై కొలువుండగా భరతశత్రు
ఘ్నులపుడు సౌమిత్రి వరుస సేవలు సేయుగా మారుతాత్మజులపుడూ రాఘ
వుల చేరి పాదములొత్తగ సుగ్రీవుడా కొలువులో కూర్మితో వగ్రుడై కొలు
వుండగా తుంబురులును నారదులును యేతెంచి నిలిచి గానము సేయగా రం
భాదులా సభలలో యింతిమధురమ్యమున నాట్యమాడా సనకాదిమహాసం
యములు కొలువులో శాస్త్రములు తర్కించగా సకలదేవతలు కొలువ ఉవ
దయాన పుష్పవర్షము గురిసెనూ సభయంత కలయజూచి యేతెంచి సంతో
షమున జానకీపతిముఖమును జూచి నిలచి వినయముతో బట్టి అంజలి గక్కునా
దేవదేవేంద్ర వినుమూ మా విన్నపము తెలిసెదు త్రగంపు ధర శేషు నవధ
రించ ఒకచిన్న మనవిగల్దని పలికెను ముందు మనము వస్తు కుతు పోగాను ము
ద్దుమురదీ వెంటను పయనమై రాగజూచి తన చెలియ పయనమా యెతుఊర్మి
ళా వద్దు నీవుండుమనుచు సౌమిత్రి మరల సేవింప వచ్చు నాను మొదలుగ
శయ్యపై కనుమూసి నాతిపవళించుచున్న యుశమైన అవతిద్విరమ్మని
ళిందుము ఉక శకంవుని ప్రాణపతి రాలాగు కూర్మితో పలుకంగ వినరా
ముందు తపసిచూడ నెంతేతవమది! తగువిచారము బుట్టెను ఆశ్చర్యపడి
రాముడు గక్కున అన్న లక్ష్మణ రమ్మ వరమ్మి లక్ష్మణ గక్కున యుచితమా
రమణి నెడబాసి యుండగా తిరువా తెయుకవను ప్రియురాలిదగ్గరకు నీవు
పోయి సరససల్లాపములచే దుఃఖోపశమనెల్ల మాన్పవయ్య అన్నమాట
లకు రామానుజుడు మహాప్రసాదమనుచుదూ అనిపించుకుని గక్కునా సభ
విడచి దను దించి తనగృహమునకు వచ్చి లక్ష్మణుడు చలనాన్న రంపు వాకిళ్లి
గడచి వచ్చి కేళిగృహమున వచ్చి ద్వారా లక్ష్మణ్ణ కిరణాలు [illegible]

కోమాలిపాన్పుపై సీతోడవత్తి కోకపవలించివేగా తొడుగులను ధరించి వేగా చల్లనినీళ్ళు పూరించమేనా ప్రాణనాథునికిపాన్పుజాగూర్చుండి భా వించెవిరహమ్మునాకొమ్మ నీముద్దుముఖము సేవింపగోరిగాదె చంద్రముఖా తాంబూలమెడబాయను ఓపెననగుమోవిచిగురుకోసయా అమృత ధారలు కురియగా పలుకవే అత్మచల్లనకాయవే చిట్టితామరబోటి పాదములుకీలించవే స్వరమునాతన్నుతామరచియున్నా ఆకొమ్మతమక ముస వణకదొడగేఅయ్యామీరెవరయ్యామీరింతయాగడముకొ స్త్రీసం దుగాందులువెదకుచూమీరింత తప్పుకాయగవ స్త్రి ఎవ్వరులేని వేళా మీరిపుడు ఏకాంతముల కొ స్త్రిరా మాతండ్రి జనకరాజానింటే మిము ఆజ్ఞసేయకమానరూ మాయక్క జావవిన్నా మీకిపుడు ప్రాణములకు హానివచ్చు మాఅక్కమరిదివిన్నా మిమ్మిపుడు బ్రతుకనివ్వరు జగతిలో హెచ్చైనవంశానికిఅపకీర్తివచ్చెనేనేమిజేతూకీర్తిగలయింటబుట్టిఅపకీర్తి వచ్చె నేనేమిజేతూ ఒకదాలికోరెగదా ఇంద్రునిబడలెల్ల హీనమాయెపర పతినికోరెగదా రావణుడు మూలతో హతమ్మాయెను ఒకదాలికోరెగా దాకీచకుడు ప్రాణాలుగోలుపోయె ఇట్టిద్రోహములు మీరూ యెరుగుండి యింతద్రోహముకోస్తురాఅడతోడబుట్టరామావంటితల్లి లేదా మీకును అనుచు ఊర్మిళపలుకగా లక్ష్మణుడువిని నగచి యిట్లనెను శ్రీరాము త మ్ముండనె అతిడనగసృష్టిలోనొకరుగలరాజనకునల్లునిగానటేభూమిలో జనపులనగా నెవ్వరు కతకులమునబుట్టినా చేడరోసీతకు మరిదిగానా సీత యునగా నెవ్వరు భూమిలోసృష్టి నేను యెరుగా ఊర్మిళావందురే నీపో కుబాంకదూ యీపట్లను దశరథులనడబాసిరా అక్కడజానకి చెరలో యెను రాకణుని సంహారించి ఆధరణిదేవి తోడుకవస్తిని చేకొవనీయిందు వదనారో కోపకీర్తికే లోనాదును సీతమరిదివిగానటే చేడరో దయ యుంచి మేలుకోవే విన్నా కానిది మొదలూ ప్రాణసఖ ని

ఘోరము లెరుగనే నీవు లేపాకున్నను నోసఖ ప్రాణము నిలలేకే అనుచు
కన్నీలజలములూ శారంగకలక్ష్మణుడు తాబలికెను కత్తివరదీసి యువు
లక్ష్మణుడు తా వేసుకొంచునపెను అనుమనావనుకానుగా ఊర్మిళాగద్ది
ల్లిపడి లేచెను ప్రాణేశుడగుటదెలసి కోమలికి ప్రాణము శేఖరిల్లెపతిపాద
పద్మములకు కోమలీపంకజాక్షి మొక్కెను పాదములపైనియున్నా తన
పతికనికరమునా లేవనెత్తిగుచ్చి కౌగిటజేర్చుకూ శాంతకుకళ్ళజలముల
తుడిచెను మాతండ్రి జనకరాజు నీమునమ్మి మరచికళ్యాణమిచ్చి మా
నావతిల్లుడనుచూ తెలియక మదిని యుప్పొంగుచుండె చిత్రముకది
ఓక్కనుంచీ సమయమున చిన్నబుత్తునియువతులూఅనుచు ఊర్మిళ బలు
కగా లక్ష్మణుడు మనసులో చింతింపుచూ దుఃఖరసమునబలికినాయుండెసి
సుదతిభావమ్ము దెలసి చింతింపనిక నేటికే ఓ బాలఅని యుట్లులాలింపుచు
తరుణిపమునాలుగేండ్లు నినువిడచి ధరియుస్తినే ప్రాణము అహోరనిద్రలూ
నుమెరుగనే అతిపమోదయానపుణ్యపురుషల స్త్రీలను యెడబాసి పూర్వ
జనను సమనమూ ఎన్నెన్నియుగములైనా ఇది మనకు అనుభవించక
తీరదూ పతిపతులచింతజూచి కౌసల్యానంపెంగనూనె దెచ్చి రత్నపీఠముల
నుంచిరొూ కౌసల్యదంపతులశిరంబునుగంధమలకల దెచ్చిరొూ ఓచెలి
యపన్నీరుజలకమార్చు మేలయిన పలిపట్టులో లక్ష్మణునికి మెనవళ్ళొత్తి
రపుడు బంగారుపూలపట్టు ఊర్మిళకు బాగుమీరాగకట్టెను కోటిమార్యది
ప్తితో పలిగేటిమేలయినరవికదొడగె అభరణములసొమ్ములుయాదిలక్ష్మి
కేయులంకరించిరి ముత్యాలతిరుమూర్నము లక్ష్మన్న ముద్దుముఖమున దీ
ర్చునరత్నాలకంఠమాలా లక్ష్మన్న రండిల్లధరియించెను వెలలేనిమాణి
క్యముపతిగూడి నిలువుటద్దముజూచెను సిగ్గుపడిశిరవొంచుకుఊర్మిళ చిరు
నవ్వుతోనిలచెను భోజనపుహాలలోను ఆయాగెముత్యాలపీఠమీదా రా
జ శేఖరులప్పుడు దేవేంద్రభోగములో గూర్చుండెను మరదలా మాణి
క్యరమాదేవ్మని తోడుకవచ్చును మురిపెంపుసిగ్గుదే రాచిలుకగొలి

ముఖమటువంచుకు ఘంటనదశలచే తాపాదముల అందెలటురవము
కాయ వయ్యారముచూపుతూనుండ నొకరయిప్పలాకుప్పవలెనుకులు
కుముద్దులగుమ్మను సుమిత్రకొడుకుపాత్తునయుంచెను బంగారుపళ్లెర
ములా పంచపదార్థములు వడ్డించెను వెండిగిన్నెలనేతులు కౌసల్యా వేకుత్
తో వడ్డించెనుఆవునెయ్యితో రసములు సూమిత్రకోమరునికివడ్డించెను. కొ
పల్యాగారాముంగాపట్టి పువ్వులకాంత తానుపలికెఅన్న పదునాలుగేండ్లు
అడవిలో ఆహార నిద్దలును ఉన్నబడలికదీరా నేను మనయూర్మిళతో
నారగించు పిండివంటలు నేతులు బొబ్బట్లు దండిగానారగించుమిగాడా
పెరుగుమీగారు మజ్జిగలు వాంఛదీర తాగుడిఆరగించి లేచి సంపూర్ణమా
రగించీనిలచిరి గంగజలమున హస్తమూకడిగి తాంబూలములు కాయు
చంద్రి చేడవినవేడాకి నీచెలియయూర్మిళాబుద్ధులన్ని భమిడిపానుపున
సారసీయుండ నొకపదువాలు గేండ్లపణతి కుంగనవృ్రపతిమలూ ఈమక
కళలుయుంచుండిదాగున్నచో దృష్టితగులాకుండను సీలాలనివ్వాలులివ్వ
రమ్మా అనికాంతబలుకగాను విని సీతవినయముతో నిట్లనెనుస్పష్టంతప
లేటిదొ శ్రీరామచంద్ర లక్ష్మణదేవరా భరతశత్రుఘ్నులు మొదలూ
అయినట్టి పట్టాభిషేకులకూ ఇంద్రాదిచంద్రులను వలపించేటిచంద్రులు
మీతమ్ములు దృష్టితగులాకుండాను సీలాలనివ్వాలు లివ్వరమ్మా అని
సీతబలుకగానువిని కాంతనవ్వుతూఇట్లనెను. అక్కచెల్లెండ్రు మీరూ
మిక్కిలి సౌందర్యశాలులమ్మా మాతమ్ములవలుగురినీవలపించేటివాణ
కు దృష్టితగులూ అని కాంత బలుకగాను విని సీత నవ్వుతూ ఇట్లనెనూ
మాయన్న ఋష్యశృంగు నీమనసులోకూడి మొదటాయకున్నా యేమి
మెరుగనితపసి ఓవదిన కెళించివిడిచినావు తామరా కమలమందుపుట్టి
ఈధరణిపై నిలువలేక శక్త్వరాజనకునింట శక్త్వరాధవసుఖంబించి నే
యాకోమలిసీతనీవు. కోడలవు పావనమూయె గృహామూ ఆలనివచ్చితి
కొమనుమా సూమిత్రపాంనపానువు బరచెనూ పట్టుతలగడలుకర

పాన్పుపైపన్నీరుచిలికించెనువట్టివేళ్ళాసురటియాకీరవాణియక్కడుంచె సుగంధకస్తూరిపునుగుజవ్వాదిగిన్నెలతో తెచ్చుంచెను. పచ్చిపోకలుయాకులూ ముత్యాలసున్నమక్కడనుంచేనూ సంపెంగపూవులగాలివిసరగా తలుపులప్పుడువేసిరీ మల్లెపువ్వుల గాలివిసరగా శయ్యపై కూర్చుండిరీ కీలుకొప్పుమరవిసిచే లక్ష్మణుడు నేర్పుతోదసలల్లెను బొండుమల్లె జాజులూజడపైని శృంగారముగజుట్టెనూ తాంబూలములునూ దంపతులు కలసి ముచ్చటలాడుచూ అక్కచేరబోయునవిధమూ యేమనిచెప్పిగే నప్పుడె ఊర్మిళ సింహవిక్రములు మీరుయుండగా సీతెట్లుచెరబోయెనూ రాజ్యాధిపతులు మీరుయుండగా సీతెట్లు చెరబోయెనూ కౌసల్యముదలయినా సూమిత్రకైకశాంత దేవులూ గద్దెలు పీటలువేసుకూ పురమునా సదుశాయక యందురూ రామలక్ష్మణులు మీరుయుండగా రమణెట్లు చెరబోయెనూఅనుచు ఊర్మిళననుగగా లక్ష్మణుడువిని మగువయిట్లానెను కాలపధగడువవశమూ యెవరికైనా బ్రహ్మకైనాగాని అయోధ్యవెడలి మేమూఅందొకపర్ణశాలనుండి మీకనకింపుమాయమృగమూ ఆపర్ణశాలవాకిలకొచ్చెను ఆమృగము తెమ్మనుచును మీయక్క స్వామికాళ్ళకు మ్రొక్కెను పల్లంబుచెలిబట్టి శ్రీరామచంద్రులు వేటకదలె విల్లంబు తొడగివేయామృగము పంత్రపుకూలెగూసె హా సీత హా లక్ష్మణాయని కూయ అతివభీతిల్లిపలికె తమ్ము బొమ్మనిబలికినా మొగువూరెల్లివద్దంటి నేను కర్కశూలంబయినా యెన్నుమనిమాట లేకనాడెను గిరిగీసి యావ బెట్టబోకని అమ్మఅన్నదగ్గరకిని పోయునంతా వేగమూ రావణుడుమాయ వేషమువేసుకూ నారాయణనుచువచ్చి వళినాక్షి యెదుటానే నిలుచుండెను వారిభక్తుడాసితో చీఅమగువసేతి వేగభిక్షపెట్టు పదిలెలలుచూపగానే అచెడపడ మూర్చలేబోయెను గెడ్డతో పెళ్ళగించి ఎత్తుకొనిపోయెను తన లంకకూపసిడివ్యాఘ్రములనుబట్టకూ శ్రీరామచంద్రులుయతెంది వనమెల్లజా ఉపెడక లపర్ణశాలెల్ల పెటకయు సీమకదపర్వతానా పెటకగాపర

మఖుపిసుగ్రీవుడూ కౌసల్యతనయులాని సుగ్రీవుడు కానుకలను దెచ్చిచ్చె నూ కానుకవిప్పిజూడా అందులో జానకీతొడుగులుండే తమ్ముడారమ్మను చును తనుబిలచి తనకుజూపెను తొడుగులూ ఇన్నితొడుగులు యెరు గనూ శ్రీరామ సూర్యవుదయమునకొక్కా ఇందుముఖ పాదమ్ములా యుండేటి అందెల్లభనమ్మి స్తిని అంజనీసుతునిబిలచి ఆ రాముడుంగరము చేతికిచ్చే ఆనవాలెల్ల జెప్పి అంపెనే దేవినిజూదిరమ్మనీవారాధిదాటిపోయి యశోకవనమెల్ల వెతకిచూచి ఉంగరము దేవికిచ్చి మాణిక్యముగముకొని మాటలాడ తిరిగివచ్చి వేగమూ శ్రీరామచంద్రూలయెదుటనిలచి రాజ భూపాలచంద్రా మీాసతిని యేవిధమ్మున దెస్తును తలలెల్ల జడలుకట్టియు న్నది ఉపయమున వెనురుమొలచితనయుండేటివిధమూ తలచిన తాళశ క్యముగాదయా దుఃఖవశమున జెప్పినా రాఘవులువినిమూర్ఛబోయిదెలసి ఆలంకచుట్టువెలసి పణువిఅక్షోహి బలమూలార్చే శృంగారముజేసిరామా తెమ్మనెను సీతను తనయెదుటకీ తెచ్చి శ్రీరామునెదుటానిలిపితే అచ్యు తుం డిల్లానెను పదినెలలు చెరయున్నది భామతో భాషించవనిబలికెను వట్టిసత్యలేమిటికి ఓరామచిచ్చుగాపించుమనెను ఆకాశమంతపొడవ్వూ మంటలో మావదినె మాటలాడెజగములునిండినట్లు జలములుతాటాక మైరయొప్పెను పరమపతివ్రతగనుకను మావదినెపట్టెనెరాముచెట్లా సీత శ్రీరాములకును సృష్టిలోకనెరయోధ్యపురము తాబడ్డక్లేశములూఊర్మి ళతో తప్పకుండాజెప్పెను. అక్కరో వింటిరటరే నేడు మనచక్రధరుసతి బుద్ధులూ నీలవర్ణుని జానకియెడబాసి ఘోరమాఅడవిలోను పాపకర్ముని లంకలో పదినెలలు భామ చెలయున్నదటవే అనుచు అందరు బలు కుచూ చింతించి సంతోషము చేరిరి. అయిన కార్యమునకు మనము చింతించ గారణము లేవారిని పట్టాభిషేకులయినా రాఘవులుజూది పొంగుచునుండిరీ ఊర్మిళావిరహమ్ములూ, ఇది యెవరుపాడినా, విన్నా గాని శ్రీవిష్ణుకైవల్యము సామ్రిత విష్ణులోకము నిచ్చునూ.

ఊర్మిళాదేవి నిద్ర—సంపూర్ణము

స్త్రీల వ్రత కథలు

(1, 2, 3 భాగములు)

రచన: శ్రీబాలాంత్రపు వేంకటరావుగారు

ఆంధ్రదేశమంతటను, బాలాంత్రపువారి నోములకథలు ప్రతియింట చెప్పుకొనుట వినియుండవచ్చు. ఇప్పుడు స్త్రీలంతా సులభముగా చదువుకొని యీ నోముల పుస్తకమే చక్కని విస్పష్టతతో సులువైన శైలిలో వ్రాయబడెను. ప్రతి ఆంధ్రస్త్రీ హస్తాభరణముగ అలంకరించదగిన గ్రంథరాజము. ఇట్టి గ్రంథము ప్రతియింటనుండుట సౌభాగ్యమన్న వింతలేదు. మూడుభాగములు కలుపబడిన ఈ పుస్తకమునందు శ్రావణ మంగళవారముకథ, వరలక్ష్మివ్రతకథ, దంపతుల తాంబూలం కథ, మాఘపు ఆదివారంకథ, పాలి స్వర్గమునకు వెళ్లుకథ, పోలాలమావాస్యకథ, కుంకుమగౌరి నోముకథ, వంద తాంబూలాలకథ, గంధం తాంబూలంకథ, కైలాస గౌరినోముకథ, భాగ్యాదివారము నోముకథ, అట్లతద్దినోముకథ, కన్యాగౌరి నోము కథ.

మున్నగు ౪౦ కథలు ఇందు పొందుపర్చబడెను. మంచి పేపరుపై, చక్కని అచ్చుతో ప్రింటుచేసి ఆంధ్రలోకానికిస్తున్నాం. ఇట్టి అదను జారవిడువక వెంటనే ఒకకాపీ తెప్పించుకొనుడు.

వెల రు 1—0—0 మాత్రమే

వలయువారు :—

కాళహస్తి తమ్మారావు అండ్ సన్సు

సంస్కృతాంధ్ర బుక్ డిపో, రాజమహేంద్రవరము.

శ్రీ రాజేశ్వరి ప్రెస్, రాజమండ్రి. — 1951

కోలాటకీర్తనలు



కాళహస్తి తమ్మారావు సన్సు

[illegible] బుక్ డిపో, రాజమండ్రి.

స్త్రీల వ్రతకథలు

(1, 2, 3 భాగములు)

రచన : **శ్రీబాలాంత్రపు వేంకటరావుగారు**

ఆంధ్రదేశమంతటను, బాలాంత్రపువారి నోముల కథలు ప్రతి యింట చెప్పుకొనుట వినేయుండవచ్చు. ఇప్పుడు స్త్రీలందరూ సులభముగా చదువుకొని యీ నోములు పట్టుటకై చక్కని విపులతిలో సులువైన శైలిలో వ్రాయబడెను. ప్రతి ఆంధ్రస్త్రీ హస్తకరములందు అలంకరించదగిన గ్రంథరాజము. ఇట్టి గ్రంథము ప్రతియింటనుండుట సౌభాగ్యమన్న వింత లేదు. మూడు భాగములు కలిపిన్ని ఈ పుస్తకమునందు శ్రావణమంగళవారముకథ, వరలక్ష్మీ వ్రతకథ, సంపత్తుల తాంబూలంకథ, మాఘపు ఆదివారంకథ, పోలి స్వర్గమునకు వెళ్ళుకథ, పోలాలమావాస్యకథ. కుంకుమగౌరీ నోముకథ, పండుతాంబూలాలుకథ, గంధం తాంబూలంకథ, చిలుకుముగ్గులనోముకథ, నిచ్చిదాసంకంకథ, కైలాసగౌరీనోముకథ, సహస్రపదాలుకథ, భాగ్యాదివారమునోముకథ, అట్లతద్దినోముకథ, కళ్యాణగౌరీనోముకథ. మున్నగు 26 కథలు యిందు పొందుపర్చబడెను. మంచికాగితమున్ను, చక్కని అచ్చుతో ప్రింటుచేసి ఆంధ్రలోకాని కిస్తున్నాం ఇట్టి అదను జారవిడువక వెంటనే ఒక కాపీ తెప్పించుకొనుడు. వెల రు 1—0—0 మాత్రమే.

వలయువారు:—

కాళహస్తి తమ్మారావు సన్సు

సంస్కృతాంధ్ర బుక్ డిపో, రాజమండ్రి.

శ్రీరస్తు.

కోలాటకీర్తనలు.

విఘ్నేశ్వరకోపు. ౧ నాదనామక్రియరాగము. ఆదితాళము.

శివశివమూర్తివి గణనాథ-నీవుశివునికుమారుడవు గణనాథ-గణనాథస్వామి లోకనాథ సకలవిద్యలకెల్ల స్వామినాథ ॥౨॥ కోమట్లువిన్నగొల్తురు గణనాథ-గొప్పకోటిలాభమందురయ్యాగణనాథ ॥౩॥ బ్రాహ్మణులెల్ల గొల్వగణనాథ-నిన్నుబ్రహ్మదేవుడందురయ్యాగణనాథ॥౪॥ వడ్డీలుగొల్చువేళ గణనాథ-నిన్ను దొడ్డదేవుడందురయ్యాగణనాథ ॥౫॥ రాజులుగొల్వగాను గణనాథ-నిన్నురాణివానమందురయ్యాగణనాథ॥౬॥ కోటన్న గట్టుమీదగణనాథ-నీవుకొలువుదీరుదువయ్యాగణనాథ॥

కృష్ణునికోపు. ౨ ముఖారిరాగము. ఆదితాళము.

మెడలో ముత్యాల పేరు ముద్దుగుమ్మా బంగారుబొమ్మ చక్కనిగోపాలకృష్ణుడమ్మ-వేణుమాధుడమ్మ ॥౧॥ ఉట్లపాల్ పెరుగుదొంగ జాణరాయుడేగోపాలరాయుడే-వెన్నముద్దలగావేటిరంగడే-కస్తూరిరంగడే ॥౨॥ రాతిరివచ్చినవాడు బాలుడమ్మ-గోపాలుడమ్మా- మేటిచాల్ మీది పోయెనమ్మ గుమ్మపోయెనమ్మా ॥౩॥ పట్టుపీతాంబరము దెచ్చినాడే చలికిచ్చినాడే-సిగమునంపెంగపూలు జుట్టినాడే నాడుముడిచినాడే ॥౪॥ జోగిజగ్గయ్యపేటవాసుడమ్మా-వాసుదేవుడమ్మా - తిరుపతికొండమీద యుండువాడమ్మా వెంకటేశుడమ్మా ॥౫॥

వాదిరికోపు. ౩ పంతువరాళిరాగము. ఆదితాళము

మల్లెపందిరదిగో- సుందరి-మాధవుడల్లదిగో- ముల్లసుగందాలు-మొనసికొల్వగా- కల్లకాదువో- వల్లవపాణిరో॥మా॥ ౧ ॥ అంగనమువిరిచి చెంగులచారమురమూచేసి-అబ్బురముగబిగిగుబ్బలుబ్బుచును ముబ్బుదీరు మదనశారిరో॥మా॥౨॥ చందనరసమువలకా-నీకల- కేమురల్లయనను

దశావతారములంత తోడనే పొందుగానుమిక-రందమునొప్పేటి ।౩। ము
క్కరతోరణములు మెరుగల-విరులకల్యాణముల-రారకృష్ణయనిరమణులు వి
ల్వగవోరకృష్ణయని పొలతులుగొల్వగ ।౪। చెయ్యిచెయ్యిగలసి- మరి
యొకచేతులుపై కెత్తి-హరిగోవిందని అడుగులు వేయుచు-భజగోవింద
ని-పదములుపాడుచు ।మ। ౫। చెలియరతుల గలసి-మరియొక-చెలి ర
మ్మనిబిలచి-చెలియరో-మోహముల-పేటకొరియాట అక్షయమొసగిన-వెం
కటపతియాట।మల్లె।

మొరకులకోపు- ౪ నాధనామక్రియరాగము-అటతాళము

మొరకువారిచిన్నది । మంచిమొరపైకెత్తి తాదెల్పుచున్నది - వ
ట్టిమాటగాదు - వనితకొవ్వుకొట్టు - ఓకట్టు లోగుట్టు పడికట్టుగాదెల్పు
।మొ।భక్తిగలిగిన-వారిభావను లోపల-బయిలయి యుండేదిన్నది ।౧।
ఒట్టుబయలు దానిరూపురా అదికట్టుకదొరకనిపావరా ।౨। బ్రహ్మాండ
మంతయుమట్టెరా- దానిచేతులో జామెర్లుబుట్టెరా ।౩। చిత్రామసైకలో
న్నది దానిచిత్తముతోనాడుచున్నది।౪।నేడునాదపకుండా - రత్నాలభ
రణిలో కదలివర్థిల్లుచున్నది।౫।నరలోకసురలోకనాగలోకముల- అటలా
డించుచున్నది ।౬।యేడుమేడలమీదచిన్నది అదిఎక్కిదింటనుయాడుచు
న్నది ౭। మట్టుఅంటులేని ముదిత మోహనాంగి-గట్టిగ కోటయ్య
కరమందువెలసిన।మొర।

నయగారికోపు ౫ నాటనామక్రియరాగము. అటతాళము

మీనాక్షీనావయ్యారి।మరుచేతబల్లె।వనాక్షినావయ్యారి।అదిమితా
రి మరునికతారి-దేశభోగవతియీగొల్లగొల్లవె।మీ।సొగసగునేవగు మె
గముప కాంతియుఘగాల్దగాల్మనదబ్బునరాగదె ।౨। అటుయిటుచూడ
కచటుకునరాగదె-చిటికవేయునంతటిలోగూడవె।౩। పల్లవాధరీ - పాద
ముగజ్జెలు ఘల్లుఘల్లు మన-ఘల్లునరాగదె।౪।ఆదిపురమున వెలసిన రంగని
మోములపురిలో వెంకటపతియని ।మీ।

నరసకోపు ౬ వంతువరాళిరాగము. ఆదితాళము

గొల్లవారివాడలకు కృష్ణమూర్తి నీవు యేమిపనుల కొచ్చినావు
కృష్ణమూర్తి ।౧। పాలుకొనవచ్చినాను గొల్లభామ।మంచి।పాలుపోసిన
న్మ బంధుగొల్లభామ।౨। కొత్తకోడలనయ్య కృష్ణమూర్తి మాయత్త

గారినడుగవయ్యా కృష్ణమూర్తి ॥౩॥ కొత్తకోడలైనట్టి గొల్లభామ నీకొ
క్కమిత్రువుచ్చుకోవె గొల్లభామ ॥౪॥ చక్కనైనమాకుపద్దయ్యా కృష్ణ
మూర్తి కోటవ్రతన్న యవ్వనయ్య కృష్ణమూర్తి ॥గొ॥

జలక్రీడకోపు ౭ వ భైరవిరాగము. ఆదితాళము

చీరలు లేవుగదె యికమనసిగ్గులు బోవుగదె చీరలు లేకటు నేర
ము లెంచక । కోరికదిందిన కోమలితోడను। పొంగిచూడరమ్మా కృష్ణు
నికోవలుగవరమ్మా। వంగివంగి వాపొచ్చినవిధమున। రంగుగనాట్యము
లాడెడుస్వామిని॥ చీరలుతేమా రాము మనసంచారము లేమాదు । కోరి
నోరిక నోముఫలములు । దూరముననరాదు వోయమ్మా ॥దూర॥౨
చీరలువిడుచును యమునా తీరమునందుంచును । చోరులురారని । దూ
రముచూడక।నేరక పోతినవోయమ్మా ॥నే॥౩॥ యొక్కడివాడవు కృచీరల
కొక్కడిదొంగవమ్మ । చక్కనివనిగాదక్కరోవినవె । యొక్కడివోయ
మ్మ । వోయమ్మ ॥౪॥ మానపోతిమమ్మ । చీరలు కానలు లేవమ్మ
చూచితిమన్న । వానికిదోసెము ! కానులిస్తుమమ్మవోయమ్మా॥౫॥తో
గరవువ్వులచీర । నాదినెనులిక న్నులరవిక। పెళ్లినాడునా పెనిమిటి దెచ్చిన
మొగవుపట్టుచీర । వోయమ్మా॥౬॥ తరుణిరోయిటుజూడు వానియడుగు
లుమలలు పొన్నపొగడలవువ్వులతోటలమొగవారెవ్వరేవోయమ్మా ॥చీ॥

పాలక్రీడకోపు ౮ ధన్యాసిరాగము, ఆదితాళము.

గోవమ్మనీకొడుకిటుజేసినకొంటిచేష్టలవినేమమ్మా । వోవలేము
మాయూరికిదండము రేపుపోదుమమ్మ ఓయమ్మ ॥౧॥ బుర్రకాయవలె
యున్నాడు కానిబుద్ధులుపెద్దవి-వోయమ్మా-పిల్లలువుట్టెచోటు చెప్పుమ
ని-కొల్ల- బెట్టుతాడోయమ్మ ॥౨॥ దుడుకు తనములకు తూగినాడుబల్
దొరకొడుకులరీతో ఓయమ్మా-పట్టనగలుమా-బట్టలుమొత్తుక - పట్టుకె
సినాడో యమ్మా॥౩॥గొల్లభామలము చల్లలమ్మ దేయంగ-మెల్లగపాలు
లమ్మటించె॥కుర్రమనగమము క్రిందవేసి మొగ బిరుదుజూపినాడో య
మ్మా॥౪॥ దంటకొలికిబట్టినాడుబల్ పట్టుదుడుకువాడో యమ్మా। వినవ
కమామల పేటచోరు నరఘుడియు విడువడుకోయమ్మా॥౫॥

దధిమథనకోపు ౯ వ భైరవిరాగము. ఆదితాళము,

కొరుగుతరువగడలచేరమ్మా । అమ్మ ఓయమ్మలారా ॥కొ॥

[illegible] | నడుంటుబడి పెందుర [illegible] | [illegible] రా | [illegible] | కుంభము నెరయుచు | బంగారు మేనుల [illegible] | కంకణములు ఘల్లు మనగా | [illegible] | కటకములు [illegible] | [illegible] | కదలగ |3| [illegible] | [illegible] | [illegible] | [illegible] |౪|

విరహాపు కోపు ౧౦ జంఝూటి రాగము, ఆటతాళము.

నామాట వినవమ్మ కోవెల - పాణ - నాధుని దేవమ్మ కోవెల |౧| చీరలు నీకిత్తు కోవెల - నారని కెలు నీకిత్తు కోవెల |౨| [illegible] కోవెల - [illegible] కోవెల |౩| సూర్యుని దేగ దేకోవెల - సూర్యవర [illegible] నీకిత్తుకోవెల |౪| చందురుని దేగ దేకో వెల - చంద్ర [illegible] నీకిత్తుకోవెల |౫|

రావకీ దకోపు ౧౧ కాంభోజిరాగము - ఆదితాళము

వాలలాడిరి - చెలులు వాలలాడిరి - కోలలాడిరి కృష్ణుని కేళి గూడిరి |౧| ఆటపాటల చక్కని - కేటమాటపూలతోటల చక్కని పూలబంతుల |౨| [illegible] - లలన - చను వృతోడు క్రీడనల్పిరి మురుని - కేళి కొచ్చిరి |౩| [illegible] బంతుల - నరుల చిన్నిగంతుల - ఎన్నో హితవుల - మనకు ఏ వంతం [illegible] |౪| [illegible] సాగను కాడే - చంగు చంగున రాడే - [illegible] |౫| [illegible] దనపురి [illegible] - మనయూరిరచ్చలింకా [illegible] |౬| విశ్వ [illegible] - [illegible] |౭| హైదరాబాదుదాటి - సికిందరాబాదు [illegible] |౮| [illegible] - [illegible] |౯|

[illegible] ౧౨ మ భూరిరాగం - ఆదితాళము

[illegible] లారా - [illegible] - [illegible] లారా [illegible] గావరే |౧| [illegible] లారా [illegible] లారా [illegible] గావరే |౨| [illegible] - [illegible] లారా [illegible] లారా [illegible]

గావరటే ।౩। బింబకల్లులారా ఓటి జంబురముల్లారా జంబీరము లారా రాముని నభమునగావరటే ।౪। తుంగవీకలారా ఓసారంగకలు వ్రులారా గంగరాఖలారా రామునినామంబు గావరటే ।౫। మొలకలు వ్రులారా చక్కని పొన్నగున్నలారా అలుక తరు లారా రాముని ఆతివనుగావరటే ।౬। వరనరులారా ఓటి సురనరులారా కరు వకంబులారా రాముని తరుణినిగావరటే।

నొవ్వకోవు ౧౩ వంతువళిరాగము-ఆటతాళము

నొవ్వలధికంబాయెనమ్మా నోయమ్మనేనివ్వ డేయితాళనమ్మ నోయమ్మ ।౧। కన్న పెంచిన తల్లులారా నోయమ్మ నాకష్టముకడ తేర్చరమ్మా నోయమ్మ।౨। మంత్రసాన్ని బిల్వరమ్మా నోయమ్మ నాకు మంత్ర తీర్థము లివ్వరమ్మ నోయమ్మ ।౩। పాలుజావలు గాచర మ్మా నోయమ్మ పట్టి-వణతికినోటి కివ్వరమ్మ -నోయమ్మ ।౪। చెలులారా నేనేమిసేతు - నాళ్ళను మొనరికి మొరుకసేతు ।౫। తలకురులవి వ్వరోయమ్మా నోయమ్మ నానోటికందివ్వరోయమ్మా ।౬। పిండమేకదా నోయమ్మ అడంబాయనుండరమ్మా ।౭। ఆటుయిటునాలుగడుగుయి వద్దు నడపించరే మున్దుగుమ్మ దూరభారము చూడరమ్మా నోయమ్మ దూలాన్ని బాడచ్చొయ్యరమ్మా నోయమ్మ ।౮। ఉరువు లేయురిమి నట్టారొ గోపాల-దేవ్రదేవుడయించెనమ్మ ।౯।

ప్రివవకోవు ౧౪ ఆనందభైరవిరాగము ఆదితాళము.

ముగవానుగర్గినమ్మా మోహనాంగికి నోయమ్మ మోహనాం గికిఅమ్మయ్య ।౧। కాంతలారమీరందరు కలినిజల్లరే నోయమ్మ కంచ ము గొట్టరేఅమ్మయ్య ।౨। భామలారమీరందరు సీర్పుపొయ్యరే పో యి మ్మనీళ్ళుబొయ్యరే అమ్మయ్య ।౩। బొటిరోపాటించిచూచి బొడ్డుగో య్యరేఅమ్మయ్య ।౪। బొడ్డుకోసి లాలబోసి షోరుమాన్పరేబిడ్డని పో రు మాన్పరే।౫। అదివారము అష్టమిరోజున కృష్ణుడు గర్గెగదే నోయ మ్మ ।౬। బగములతోడాయె శంఖు చక్రములున్నావే నోయమ్మ।౭। కందర్పునకు చారదేనికన్నులుగలవాడేనోయమ్మా ।౮। మందగమనయి ముగో కామ్మువమచ్చలుగలవాడే అమ్మయ్య ।౯। అరికాలున తామర మొక్క మమురియున్నాడేనోయమ్మా ।౧౦

లాలికోపు. ౧౫ పున్నాగరాగము ఆదితాళము

రామలాలి మేఘశ్యామలాలి తామరసనయనదశరథతనయలాలి ।౧। అబ్జవదన ఆటలాడి అలసినావుర బొజ్జలోపాలరుగుగాని నిదురపోవరా రామయ్య ।౨। జోలలు పాడిజోకొట్టితే ఆలకించేవురామ । చాలించి మరియూరకుంటే సాజ్ఞచేసేవు ।౩। ఎంతోయెత్తుమరిగినావు దేమి సేతురా రామవింతగాని కొండసుందు వీరరాఘవా రామయ్య ।౪।

ముండి కోపు

సుందరసఖులారా । చందనతరులారా । సీతజాడలుగంటిరటే చిలుకహంసల తెల్లవలుకల పక్షులారా । పులిసింహములారా సీతజాడలుగంటిరటు నానతిజాడలు జూచితిరా సీతా నన్నుదబాసితివా మూనమూ మొగదె లక్ష్మణ చేసెవింతగదవే హారమురత్నముపూబన్నస్వరము లుదాల్చినది కురుకుచములమీదగంధము పరిమళింపుగలది కేతకితరులారా పారిజాతవృక్షములారా చూతమల్లెలారా సీతజాడలుగంటిరటే కైకచేసెక్రిత్రిమట్టికర్మములు గలిగె అడవికివచ్చితిమిచాల అనుభవములుగలిగెజూచిరా మీరుసీతను శృంగారముగాను పాపాత్ముండెవడో సీతను చెరపయికపోయె మేలుగకిష్కింధా మహిమలు వదానదా భాసురాద్రిజాడజటాయువతి చెప్పగరాదగడే, కలువరేకులవంటి కన్నుల భ్రమగకాంతిగలదూ అమితభామినులు సీతజాడలుగంటిరటే,

కత్తెర కోపు

భామామణులారా మీరు నయినకైనారేమీరంతా నయినా కైనారే ప్రేమమీరా భద్రాశైలా రామునిజాతాము ।భా। చైత్రశుద్ధానవమీనాడు చిత్రమాగవుత్రులావివాహము సామిత్రిగాల్వగా ।భా। సురలుమెచ్చిజూడగా కిన్నరులుమ్రోయగాగురుతుగా రాముడు పెండ్లికొడుకైనాడుగా ।భా। చాలాగాగౌతమీనదిలో స్నానముచేసి మేలయినా ప్రసాదములుమెనగావచ్చును । వేడుకతోదూత మూమునారసింహుడే బాల శ్రీభద్రాద్రిలోనిదాసుడైనాడే ।భా।

కోలు కోపు

కోలుకోలుకోలేకోలన్నకోలుకోలేకోలుకోలన్నకోలుకోలే। రాక తపోధనాది వాకిట రాటంబెడితే పెదరాల్లెనుమిన్నా సీతక్కల్లరాక

లమ్మా! నీయింటి ముందర చింతా నీయింటి వెనుక వెంటానా వెంటరావేగుంట! నీమగడువింటె కంటూపొద్దుపొడువుల మొందానువ పేరు పూనలదండా మల్లెపూవులదండా నీమెడకుచ్చురీవండా॥కో॥ అరుగుమా మానీడామనకిద్దరికిజోడా పొద్దుపోయినకాడా బొబ్బిళ్ళసాగనుకాడా॥ కో॥ నీలవంటివాడే కదిలొచ్చినాడే పెద్దలనాటివాడే నరిపొద్దెక్కదా కాపోడే॥కో॥ అల్లంపూడిచిలకా నల్లాంటిముద్దులగులకా రావేపెను కొండలోరాయుడుండేదాకా ॥కో॥

వుయ్యాల కోపు

రామలాలి నీలా మేఘశ్యామలాలీ తామారసమైన దశరధతన యాలాలీ ॥రా॥ ఎంతో యెత్తుమరగినావూయేమి నేతురా యింతులాచే తాకామెనెంతోగుండెరా ॥రా॥ వల్లవాధరుల్గాజూచి చారలజూచేవుర ల్లరివనులెల్లాజేసి ఆటలాడేవు ॥రా॥ అద్దాలతొట్టిగోను అనుమానించే వుముద్దుపాపాడున్నాడనముంరిసిజూచేవు॥రా॥ అంకటీకమూలమైనఆదివిష్ణ దవు వింతగావినుకొండా పట్టణ రాఘవా ॥రా॥

పటాలపు కోపు

వువులవసంతమూలాడిరీగోపాలునిభామలుగూడిరీ॥వు॥ చందన్‌గో లుగోలుచేసిరీగోపాలునిభామలుగూడిరి॥వు॥లాల్ గులాల్ జేసిరీగోపాలు నిభామలుగూడిరీ ॥వు॥ అటునిటురాశదజూచిరి గోపాలుని భామలు గూ డిరీ॥వు॥నిండుగభక్తులగూడిరి గోపాలుని భామలుగూడిరి॥వు॥నిండుగ వాకిట నిలచిరీ గోపాలునిభామలుగూడిరి ॥వు॥

గీత కోపు

దూర్వాసువాల్మీకచందమామచురాజు మేటిరెక్కవాల్మీదచంద మామ ॥మే॥ అందారుగూడిరయ్య చందమామస్వామిభజనేమి జేసిర య్య చందమామ ॥మే॥ పూరెల్లవల్లకీలుచందమామ రాజువేలానుతిరి గేను చందమామ ॥మే॥

హర్చి కోపు

నామాటవినవమ్మకోమలీ యోగినాధుని దేవమ్మకోమలీ చంద్రు ని దేవమ్మకోమలీనీకుచంద్రహారములిస్తుకోమలి! సూర్యుని దేవమ్మ కోమ లి నీకు సూర్యహారములిస్తు కోమలి॥

కుశలప్రశ్నల కోపు

ఆటలాడిరి చంద్లాటలాడిరి వాటముగా గొనగోటు మీటుచు నూటిదప్పుకను నేటుగిగుళలవు ॥లా॥ సలలితముగ దచ్చరణములను గజ్జలరవములు ఝుంఝుంఝుణ ఝనగను॥ఆట॥ క్షితిసుత తన వరసుతుల నగనుగాని హితమతితో నమ్మతినొంద గెండ్లాటా ।ఆట। గగనముపకు జెండ్లగరవేయుచు వరనిగమాద్రిముని నమ్మదిదలచుచు ।ఆట।

రామలక్ష్మణు కోపు

బాణానంధాన లక్ష్యములు చాపాభ్యాసము తెరుగరింతైరా।బా నాదుప్రాణములయినా ముచ్చిదను రాముని నేనివ్వజాలను చిన్నరాముని నేనివ్వజాలను।బా। :దాక్షిణ్యాభావము చేత మమ్ము రక్షించవో విశ్వామిత్రా ఘోరరాక్షసయుద్ధాముకొరకు రాము నేనివ్వజాలను ।బా। దేవాదిపతికైనావశమా వారిని దెగటార్చ వారెవ్వారసినావినుస్వామిబంపెనాథ టుగా।రాము। ఏవు మారీచసుబాహులు మహాశూరలు బహుమాయాకులూ వార్ని తెగటార్చ లేతయ్యావీరూ ।రా।

మంగళహారతి కోపు

రామచంద్రాయ జనకరాజజా మనోహరాయ । మామకాభీష్టదాయ మహిత మంగళం ।రామ। ౧ కౌసలే యాయమంద హాసదాస పోషణాయ। వాసవాది వినుత సాద్వరదమంగళం ।రా। ౨ చారుకుంకుమో పేత చందనానుచర్చితాయ । హాటకటక శోభితాయభూరి మంగళం ।రా। 3 లలిత రత్న కుండలాయ తులసివనమాలికాయ జలజసదృశ దేహాయ చారు మంగళం ।రా। ౪ దేవకీపుత్రాయ దేవదేవోత్తమాయభావ జాగురు రామభవ్యమంగళం ।రా। ౫ పుండరీకాక్షాయ పూర్ణ చంద్రాననాయ। అండజ వాహనాయ యతులమంగళం॥రా। ౬ విమలరూపాయ వివిధవేదాంత వేద్యాయ । సుముఖచిత్తకార్చితాయ శుభదమంగళం ।రా। ౭ రామదాసమృదులహృదయ । తామరసనివాసాయ। స్వామిభద్రగిరివరాయ సర్వమంగళం రామచంద్రాయ ।రా।

సంపూర్ణము

శ్రీ రాజేశ్వరి ప్రెస్, రాజమహేంద్రవరము.

నాగమ్మ ★

కర్త: శ్రీ పాపయ్యాలింగ దేవర.

ఇది యొక బాల్యవితంతువుయొక్క విషాదగాథ. తన పవిత్రమైన ప్రేమను అర్థంచేసుకోలేని ఒక నిర్భాగ్యునిచేజిక్కి ప్రణయవేదనతో క్రుంగి కృశించిపోయినటువంటి స్త్రీ జీవిత గాథ   వెల 0—12—0

మీరాబాయి (డ్రామా)

గ్రంథకర్త: బాలకవి అష్టావధాని బ్రహ్మశ్రీ నూకల సూర్యనారాయణమూర్తి.

మీరాబాయి సాధ్వి. హిందూదేశ భక్తశిఖామణులలో అగ్రస్థానంవహించి ప్రఖ్యాతిజెందిన మహిళ. చరిత్రరూపమున వెలువడుభాగ్య మాంధ్రలోకమునకు కలిగినది యీ నాటకమును చదువుచున్నప్పుడు పాషాణహృదయుడుసహితం కన్నీరు కార్చకమానడు. ప్రదర్శనానుకూలం. వెల 1—4—0

బాలనాగమ్మ (నాటకం)

రచన:— శ్రీ చెముకుపల్లి వేంకటాద్రిముదల్యారు.

బుర్రకథగాపాడు యీ చిత్రగాథ నేటి... నాటకరూపమున వెలువడినది.   వెల 1—4—0

వలయువారు:—

కాళహస్తి తమ్మారావు సన్సు,

గ్రంథప్రకాశకులు : రాజమహేంద్రవరము.



రివైజడ్ & ఎన్లార్జిడ్
ప్రింటు,
చక్కని పేపరు 125 పేజీలు
క్రౌన్ సైజు,
పోస్టేజితోసహా 1-4-0

అభిప్రాయాలు

ఇది చిన్న చిన్న పదాలు మొదలుకొని పెద్ద పెద్ద వాక్యాల వరకు హిందీకి చక్కని తెనుగు అనువాదం కలిగిన పాఠాలు ఈ పుస్తకములో వున్నవి. దేవనాగరలిపి లేకుండగనే హిందీలో మాట్లాడే జ్ఞానం సంపాదించాలంటే బాగా ఉపయోగిస్తుంది.

ఆంధ్రప్రభ ది 16—12—1945

అన్ని విధాల సులభంగా తెనుగువారు స్వయంగా హిందీ నేర్చుకోడానికి పూర్తిగా తెనుగులిపిలో. [illegible]లో రచింపబడిన గ్రంథము. ఆంధ్రపత్రిక ది [illegible]3—12—45.

సోదరా!

నీ జీవితంలో వారంరోజులు శ్రమసహించి మాతృభాషని ఎందుకు నేర్చుకోకూడదు? కొన్నికోట్ల భారతీయులు వాడు భాషను వారంరోజుల శ్రమఫలితం నేర్చుకోగలవు. లే! వెంటనే రాజా హిందీ తెనుగు బాషాబోధిని ఒక కాపి తీసుకొని చదువుము. ఇది కేవలం మా వ్యాపారమట్టుకే కాదు మాతృదేశాభివృద్ధియే మా ఆశయం. ఇట్లు

కె. తమ్మారావు సన్సు. రాజమండ్రి.


శ్రీ రామకృష్ణా ప్రెస్, రాజమహేంద్రవరము.

శ్రీకృష్ణునిజననము



శ్రీరస్తు.

శ్రీ కృష్ణుని జననము



లాలిపాట. శ్రీకృష్ణుని జననము—కంస సంహారము

కస్తూరి రంగరంగా నాయన్న కావేటిరంగరంగా శ్రీరంగ రంగా నినుబాసి యెట్లునేమరచుందురా, కంసుణ్ని సంహారింప సద్గుణుడు అవతార మెత్తెనపుడు దేవకీగర్భమునను కృష్ణావతారమై జన్మించెను ఏను రాత్రులన్ని ఒక్క రాత్రిగ యేకరాత్రిగచేసెను ఆదివారముపూటను అష్టమిదినమందు జన్మించెను, తలతోటిజననమైతే తనకుబహు మోసంబు వచ్చుననుచు యెదురుకాళ్ళనుబుట్టెనూ యేనుగురు దాదులను బంపెనపుడు నెత్తురుతో ఉండి అపుడు ఆ బాల కావున యేడ్చుచు, వన్నెలఎత్తుకొనవేనాతల్లి దేవకీవందనంబువాళ్ళైళ్ళహీనంబుతో ఈరీతినున్నావుకన్న తండ్రి నిన్నెట్లు ఎత్తుకొందు నీవొక్క నిమిషంబు తాళుకన్నా గంగను ప్రార్థించెను జలనిధులు గంగతానుప్పొంగెను గంగనదిలోనపుడు దేవకీ జలకంబులాడె తాను ఇకనైన నెత్తుకొనవే నాతల్లి దేవకీ వంధనంబు, కాని బాలునివలెను నిన్నెట్లు యెడబాసియుండదగునా, నీపుణ్యమా యెకొడుకా యింకొక్క నిమిషంబు తాళుమనుచు కామధేనువు వచ్చెను దేవకీ మదియందు దలచగాను పాలవర్షము గురిసెను, అప్పుడా బాలపై జల్లగానే తడివస్త్రమునువిడిచి దేవకీ పొడివస్త్రమునుగట్టెను, పొత్తులమీద నపుడు బాలుండు చక్కగా పవళించెను, తనరెండుహస్తములతో దేవకి బాలున్ని యెత్తుకొనెను, అద్దాలపై నేసి ఆ బాల చక్కదనము చూచెను, వసుదేవపుత్రుడమ్మా యీబిడ్డ వైకుంఠవాసుడమ్మా నవనీత చోరుడమ్మా యీబిడ్డ నందగోపాలుడమ్మా సీతాకళత్రుడమ్మా యీ బిడ్డ

శ్రీరామచంద్రుడమ్మ శిరమున చింతామణి నాతండ్రి నాలుకమునక్షత్ర
ము పండ్లను పణసువేవి భుజమందు శంఖుచక్రములుగలవు వీపునవింజా
మరంనాతండ్రిబొడ్డునాపారిజాతంఅరికాళ్ళతామరములన్నియుఉన్నవిక
నాకుతండ్రి నీరూపుచక్కదనమూ ఆబ్రహ్మ ఎన్నాళ్ళువ్రాసెతండ్రి
అన్యకారిగర్భంబున యేలజన్మిస్తివయ్యా మాయన్న కంసుడువచ్చువేళా
యెరన్న నిన్నునెత్తుకొని యేతోవపోదురాకన్నతండ్రి ఆ చక్కదనము
చూచి దేవకీ శోకింపసాగెనపుడు తల్లిశోకముమాన్పగ మాధవుడు తా
నిల్లజేసెనపుడు పెద్దబొబ్బలుపెట్టుచు మాధవుడు గట్టిగా ఏడ్వసాగెను
శోకంబుచాలింపతా దేవకీ బాలుణ్ని యెత్తుకొనెనునాయన్న వూరుకోరా
నాతండ్రి గోపాల పవళించర అల్లదుగో బూచివాడు నాతండ్రివస్తాడు
బవళించరా బూచి నినుమర్దించును నళినాక్షి బుద్ధిమంతుడు నన్ను బూ
చేమిచేయునమ్మ నాతల్లి బూచి వన్నెరుగునమ్మ నీపుణ్యమాయెకొడుక
నీవొక్కనిమిషమందు తాళురన్న అల్లదిగో జోగివాడు నాతండ్రివస్తాడు
పవళించర, జోగిమందులుసంచులు యేవేళ నాకడనుండగాను జోగేమి
చేయునమ్మ నాతల్లి జోగివన్నెరుగునమ్మ నాకు భయమాయె కొడుకా
నీవొక్కనిమిషంబు తాళురన్న అల్లదిగో పామువచ్చె నాతండ్రిగోపాల
పవళించర పాములకురాజుఅయినాదిశేషుండు పాన్పైయుండగాపామేమి
చేసునమ్మ నలినాక్షి భయమువిూకేలనమ్మ మేఘములు నీమేనునీలాల
హారములు పద్మరుడు వ్రాసినాడు నాతండ్రినీరూపు నీచక్కనానిన్నునే
నెత్తుకొని యేతోవబోదురా కన్నతండ్రి మాయన్న కంసుడు వచ్చు
వేళాయె చిన్నబాల నాకేమిభయములేదటతల్లి నాకేమికొదువలేదు,
మామామ కంసుడు తెమ్మనినన్నడిగినవు డెదురుకాళ్ళతో అందియ్యావె
దూరము వనిలుచుండిచూడువమ్మ కాళ్ళచక్రములుగలవునాపేరుఘనుడు
శ్రీరాఘవుండు మామనన్నెంచడు యీవేళనన్ను వెరపించవస్తేమా
మామామ నాచేతమరణమైపొయ్యేది నిజముసుమ్మ వచ్చువేళాయెనమ్మ

చునాతల్లి వసుదేవుబిలువనంప గోపమ్మబిడ్డనవుడుశీఘ్రముగ తెచ్చివుంచి అమ్మ అంతలో వసుదేవుడు బాలుణ్నితలమీద యెత్తికొనుచు రేపల్లె వాడలోనూ గోపమ్మయింటనువుంచెనవుడు గోపమ్మపుత్రికనవుడువసుదేవుభుజముపై నెక్కించుకొని అతిత్వరితముగవచ్చి దేవకీహస్తమునను౦చెనవుడు దేవకీతనయుడప్పుడు పుట్టెనని కంసునకు కబురాయెను. ఝల్లుమని గుండెలదర కంసుడు పీఠంబు దుమికెనవుడు జాతకంబుజూచెను గండంబు తిగిలెనంచుకంసుడు చక్రాయుధంబుబూని శ్రీవసుదేవ దేవకీవద్దకొచ్చి తెమ్మనిసుతునడిగెను దేవకిఅన్నదిఅన్నతో మగవాడుకాడురన్న ఈబిడ్డ ఆడపిల్లన్నకరో ఉపవాసమునోచియు పుత్రికనుకంటినన్న పుత్రిదానముచేయుగా నాయన్న వుణ్యదాపతుడవుకమ్మ దేవాదదేవులైన బ్రహ్మేంద్రాదుల పూజచేసిపూజఫలముచేసెను నాకృపపుత్రికనుగంటినన్న నీపుణ్యమూయెనన్న పుత్రికనా నీదయ నిర్దయాత్ముకుడవగుమ నీవిట్లు చేయతగదురన్న ప్రేమతో చెల్లెలవుడు అన్నను చేయిబట్టి ప్రతిమాలెను. గంగానదులయందు పుత్రీదానముచేయుమని వేడెను కాదు కాదని కంసుడు దేవకీపుత్రికను అడిగెనవుడు యద్దాలపై బాలనువుచ్చుకొని ఎగరవేసినరకబోయె అంబరముకెగరవేయునవుడు ఆబాలకంసుని జూచి వన్నెలజంపేవు నీయబ్బ రేపల్లెవాడలోను పెరుగుచున్నాడు వినరా కృష్ణావతారమైజన్మించెను నిజముగానోచెనవుడుకంసునకు గుండెదల్లుమనియె నేయుపాయముదోచక కంసుడుయోచించి పవళించెను రేపల్లెవాడలోను పెరుగుచున్నాడని దిగులొందెను నీయబ్బ నీతాతరా కంసుడు కృష్ణుండు పుట్టెనుచు చల్లమ్మ గొల్లసతులు యీ కబురు చెప్పగాను భూతికీకబురాయెను అప్పుడా భూతకి చనుదెంచెను. శృంగారముగ భూతకీ స్తనముల విషధారనుంచికొనెను. చక్కగా నాటలందు కృష్ణుండు తిరుగుచున్నచోటకు చనుదెంచి విషపుపాలు యివ్వను వమ కట్టియుండగాను బాలునితో బంతులాడ కృష్ణుని బాలులందరు

కొట్టగ కావుకావుమని యేడ్చుచుపరుగెత్తి వీధినదుమనిలిచెను ప్రేమతో కృష్ణునిజూచియు భూతకి ప్రియముతో బుజ్జగించి నాయనా ఆడుకోరా నాతండ్రి పాలిత్తునురారా మూడు గుక్కలు పీల్చరా భూమిపై కొరిగి పడగ గోపమ్మచూచి యపుడు బంగారుగిన్నతో బువ్వపెట్టిప్రొద్దునొత్తు పుగ్గుపోసి కృష్ణునిఒడిలో పరుండవేసి అంతలో కంసుడు బండిరూపై యెదురుగావచ్చెనె పాదములదన్ని వేయపిడుగువలెదడదడనివిరిగెనపుడు వృషభమై వచ్చినలువ నొకలగువునను జంపివేసెను. చల్లమ్మువార లతో చక్కగాతిరుగువార్లతోను, చల్లనికనులచే యాగోపికలు గోపమ్మతో జెప్పిరి మాయిల్లు చొచ్చునమ్మ కృష్ణుండు మమ్మ రవ్వజేయు నమ్మ తాళలేమమ్మమేము మీసుతునులాలిమితో నుండడమ్మ మగనివలె పనులుసేయు మీసుతుడు మాయిండ్లకురాకుండయికనైనబుద్ధిచెప్పివిను పదిలముగనేసేయుమమ్మ అప్పుడుగట్టిగానుమనమంతపట్టుకొని గోపమ్మ చెప్పుదామనుచు వారు చక్కెర చెలగుచుండిరంత, సందడిసేయకుండ వెన్నంతచక్కగా మ్రింగుచుండ ఒవ్వగా వారందరుకృష్ణుని పరుసగా పట్టుకొని గట్టిగాకట్టివేసి గోపమ్మకడకుబోయి చెప్పిరి. గోపాలకృష్ణుడపుడు అచటనే పాలుత్రాగుచుండెను. అంతట వారందరు గుమిగూడి యిండ్లకువచ్చిరపుడు నడిమి స్తంభమునందు కృష్ణునిజూచి ఆశ్చర్యపడిరి. సిగ్గుపడిలేచి తాము తమదమయిండ్లకువేగవచ్చి అదియేమి ఆశ్చర్యమే చెలులార యిదియేమి చోద్యమమ్మ చెలి మనము జాలమనుచు వస్తిమమ్మ. గోపమ్మబిలిచియపుడు కృష్ణుండు ఆగడపుపనుల జేసినాడనుచు తాను గోపికలు గోపమ్మచెప్పగా అమ్మ నేనెరుగనమ్మ నాత్రోవనే పోవుచుండగాను, ననురవ్వజేసిరమ్మ నేనంత భయపడివస్తినమ్మకొబ్బరి వుండలని ననుగొబ్బునగోపికలుపిలువబోవ, గొబ్బరివుండలివిగోయను చుతమగుబ్బలనుజూపినారమ్మపౌర్ణమిరో జనందుబలజాక్షులందరుగూడి.

కొని చీరలుతీసివేసి గోపికలు జలకమాడుచుండగా తీసివుంచిన చీరలు కృష్ణుడుతీసి యాపొన్నమీద వేసి వేణునాదం పూరించుచుండ నా మాధవుడు జలజాక్షులు దర్శింపుడు జలకంబుచాలించి వచ్చిచూచి మనచీర లేమాయెనె ఓ చెలీ యెంతపని చేసెనమ్మ ఓ చెలియ యేమియాశ్చర్యమమ్మ వెదకుచు కొందరుండె నీళ్ళలోమునిగియుండిరి కొందరు అప్పుడు గోపికలలో వొకయింతి తాజూచె శ్రీకృష్ణునిజూడుడో యమ్మలార చెలులార చెలులార రారె యోకొమ్మలార యీపొన్నమీదనున్న చిన్నికృష్ణమ్మను అడుగుదాము ఇవ్వరామా చీరలు ఓకృష్ణ యివ్వరామారవికలు దండంబు పెట్టెదమురా కృష్ణయ్య దయయుంచి దయసేయరాఅందరు న్నొక చేతితో దండముపెట్టగాచూచి తానుపొందుగామీరందరు దండము రెండుచేతుల బెట్టరే యింతపనివచ్చెనను చుగోపికలుమాన భంగమునొందిన ను తనయునకందరు రెండుచేతుల బెట్టిరి పొందుగావలువలన్నికృష్ణుండు వేరువేరుగయిచ్చెను నాయత్తెట్టునే మొయనుచు నొకకొకరితో వగచి రపుడు మా యాదుబిడ్డ యివుడు కొట్టునో మాబావ దండించునో నామగడు నన్ను బ్రతుకనివ్వడిక నేనేమిసేతునమ్మ కస్తూరి రంగ రంగా



ఆనందం పాట

ఆనందమానందమాయెను శ్రీరాముడు పెండ్లి కొడుకాయెనుఅల జానకి పెండ్లికూతురాయెను యిలజనుల సంతోషమాయెను సురమును లకు విన్నవేడుకలాయెను ఆనందమానందమేమందునే ॥ఆ॥ సీతారాముల పెండ్లిజూడ పతిపతుల స్త్రీపురుషులెల్లగూడెను చతురంగబలములెల్ల చేరెను అతిమోదముగ విప్రవరులెల్లపొగడుచుండ ॥ఆ॥ వశిష్టవాల్మీకాదు లొచ్చిరి వేగఅర్పించి బ్రహ్మములేసిరి అరుంధతినిజూపిమ్రొక్కించి అంగ

నామణులెల్ల సంతోషించిరి ॥ఆ॥ కట్నంబు లాకానులిచ్చిరి కట్నముల్ బంచిరి కోమలులంతగూడి భూసురాంగనలెల్లగూడిరి ॥ఆ॥ పుష్పతాంబూల చందనముల్‌గూర్చి పసిడిపళ్ళెముల చేతబూనిరి దశరథాత్మజునకు రయముతో హారతులొసగిరి ॥ఆ॥ పంకజాక్షుని పెండ్లిజూడను శంకరబ్రహ్మాదులెల్లగూడెను యిరువంకలజేరి కూర్చుండెను మంగళం వీరభద్రస్వామిదాడుతో నింక చూతమూ ॥ఆ॥

సతిపతి సంవాదంబను తలుపుదగ్గర పాట

చిలుకలకొలికిరో చిత్రకవాటము బిగియించుటలేగవేమి ఈవగలగుందపనియేమి పగలు అడుగుటకు యెక్కడదాంగవు వదలర వదవోవోయి నీవనితలజరగదోయి ॥చి॥ నీకు మించినవనితలు నాకిక యెవరు లేరుగదె యింతికాంతుడన్ పూబంతి నీబూటకంబుమాటలు బాటలు దెలిసెను ఏటికిబొంకేవో యికనాటదు నామది పోవోయి ॥చి॥ కలలోనైనను కల్కిరో నినువినా నన్యకాంతనెరుగనే భామా నేజేసిన సత్యాలేమాయె సత్యాసత్యములకు నీకై యుంటివి సత్యముజెప్పుటకేమినీవుబలు యుక్తులబన్నకుస్వామీ ॥చి॥ భామరో నీపై ప్రేమచేతనే పట్టుపీతాంబ్రములు దెస్తి బహుప్రీతిచేత నిటులొస్తి పీతాంబరములు రాతిరి తగిలిన నాతికియ్యదగవోయి బహుప్రీతిచేకొనవోయి ॥చి॥ కనకపు సొమ్ములు కమ్మలు జమికీలు కానుకదెచ్చితి కొమ్మనుచుకొని, బంగారుబొమ్మా కనకపుసొమ్ములు జమికీలు కల్కికిచ్చిరావోయి దానిపల్కులు వినగదోయి ॥చి॥ గడచినవెనుక గడబిడకాయక కాంతరో ననుకరుణించి ననునీచెంతనుచేర్చి మన్నించు కోరుచు వాకిలిక్రుదనదీసెద వరవరసింహాపురవాస తప్పులన్ని మన్నించుమను యీశా ॥చిలుకల॥

లాలిపాట

రామలాలీ మేఘశ్యామలాలీ, తామరసనయనదశరథతనయా లాలీ శ్రీరామ లోకనాయక, శేషశయననారాయణాచ్యుత ననుగన్న

తెం(డి ॥రా॥ చిన్నిమద్దుల నాయన చిన్నికృష్ణమ్మ నాయన్నరార నీకు స్తన్యపానమిచ్చెదను వెన్నపాలు నేయి ... లూ నీవుతిన్నగ సేవించ వయ్యతియ్యగానుండు సంపంగమాన తెలంటి స్వామిరోనీకు యింపు తోడగాంచుము పైకిరా నేనుకర్పూరధూమపాన దోగకాపులు మేనేను మబ్బబ్బ విదురజిమ్మ యచ్యుతలాలీ ॥రా॥ అద్దాలతొట్టిలో యనుమా నించె ముద్దులపాపమున్నావనుచు ముసిముసిగ నవ్వు సద్దుచేసి లేవమ్మ సంజ్ఞచేసేవు దగ్గరకురమ్మ యెంతో నగలుపోయేవు గజ్జెలు అందెలు ఘల్లుఘల్లున (మోయగా ఝణఝణటకీయని లాళిగతాలు ఠంకరేని నీయింపు చెలగిచూచేవు పొంకముగ సొమ్ముతీసి పొల్పుగ లేవు ॥రా॥

మంగళము

రాజగోపాలునకు మంగళం రాధాలోలునకు మంగళం
పూజితరామునకు ధన్యాకరీటునకు పురరాజసుతునకు మంగళం ॥రా॥
దోషరహితునకు సుధామానుజ్యునికి శేషశయనునికి మంగళం ॥రా॥
భూసురమణునకు దశరథరూపునకు శ్రీవరదునకు మంగళం ॥రా॥
మారజనకునకు మంగళాకరునకు మంగరధునకు మంగళం ॥రా॥

సమాప్తము.

శ్రీ రాజేశ్వరి ప్రెస్, రాజమహేంద్రవరము—కాపీలు—2000.

వరహావతారచరిత్ర



పండితులచే పరిష్కరింపబడియె.



ప్రకాశకులు:

కాళహస్తి తమ్మారావు అండు సన్సు

సంస్కృతాంధ్ర బుక్ డిపో [స్థాపితం 1862] రాజమండ్రి

1949 వెల 0-8-0

స్త్రీల వ్రతకథలు.

(1, 2, 3 భాగములు)

రచన :- **శ్రీ బాలాంత్రపు వేంకటరావుగారు.**

ఆంధ్రదేశమంతటను. బాలాంత్రపువారి నోములకథలు ప్రతియింట చెప్పుకొనుట వినేయుండవచ్చు. యిప్పుడు స్త్రీలంతా సులభముగా చదువుకొని యీనోములు పట్టుటకై చక్కనిపద్ధతిలో సులువైన శైలిలో వ్రాయబడెను. ప్రతి ఆంధ్ర స్త్రీ హస్తకరములందు అలంకరించదగిన గ్రంథరాజము. ఇట్టి గ్రంథము ప్రతియింటనుండుట సౌభాగ్యమన్న వింతలేదు. మూడుభాగములు కలసివున్న ఈ పుస్తకమునందు శ్రావణమంగళవారముకథ, వరలక్ష్మీవ్రతకథ, దంపతుల తాంబూలంకథ, మాఘపు ఆదివారంకథ. పోలిస్వర్గమునకు వెళ్లుకథ, పోలాలమావాస్యకథ, కుంకుమగౌరీ నోముకథ, పండుతాంబూలాలుకథ. గంధంతాంబూలంకథ, చిలుకుమొగ్గలనోముకథ, నిచ్చిదానందంకథ, కైలాసగౌరీనోముకథ, సహస్రపదాలకథ, భాగ్యాదివారమునోముకథ, అట్లతద్దినోముకథ, కళ్యాణగౌరినోముకథ మున్నగు **96** కథలు యిందు పొందుపర్చబడెను. మంచిపేపరును చక్కని అచ్చుతో ప్రింటుచేసి అట్టలోకానికిస్తున్నాం. యిట్టి అవకాశము జారవిడువక వెంటనే ఒక కాపీ తెప్పించుకొనుడు. వెల రు 1—0—0 లు మాత్రమే.

☛ 1 రూపాయి మనియార్డరు పంపించువారికి పంపబడును.

ప్రకాశకులు:

కాళహస్తి తమ్మారావు అండ్ సన్సు.

సంస్కృతాంధ్ర బుక్‌డిపో, (స్థాపితం 1882) రాజమండ్రి.

శ్రీరస్తు.

శ్రీ వరహావతార చరిత్రము.

శ్రీరామరామ రామరామ కోదండరామ రామ పాహిహారి రామచంద్ర, అఖిలాండకోటి, బ్రహ్మాండనాయకుం డాదివిష్ణు సింహాచలమందున, పరశురాముడే వరహావతారం, నరకాసురుని సంహారించిన, కార్తవీర్యార్జునికోసం స్వామివారు అవతారమెత్తెను యే విధమున అవతారమెత్తెను, అరికాలునా తామరపద్మం, వీపునాను వింజామరలండి కల్వాతో కనొస్టాచుక్కండి, కన్నులాను చింతామణి గలదు, తిరుమణిచూర్ణంబులు మొందు, శంఖు చక్ర గధాదారుండై, తొండ మొక్కటిలేదామృగము దొడ్డయేనుగంతాలావండి ॥ రామా ॥

1 అటువంటి అవతారమూర్తి, అహోబల పర్వతమందునా, ఆదివిష్ణు సింహాద్రియప్పుడు, అవతారమనే కొమ్మపంది, యటువంటి అవతారంమీదికి, శ్రీశైలాపర్వతమందున, కార్తికవీర్యుండను మహారాజుగారు, సహస్రబాహువుల్ కలిగినవాడు, శివభక్తుండనే దురంధరుండు, చకుర్ నాలుగు పర్వతంబులు, ఏకచక్రముగ యేలుచున్నాడట ॥ రామ ॥

2. రాజుక్రింద సరదార్లుయున్నరు. చీకటిపాలెం చినరాయుండు నాగసముద్రం వెంకటప్పారావు. గండబిల్లి భయ్యన్నలింగమూ, భయ్యేడంటే సామాన్యుడుకాడు, కూర్చుంటే వకగున్నాచింతా, లేచితేను వక తాటిపొడుగు అజానుబాహువులు గలిగినవాడు, అతనిపేరు భయ్యన్నలింగమూ ॥ రామ ॥

3. రాజుగారు వకకాలమందున, రారనోరి భయ్యన్నలింగమూ కందువలున్న గజకోవళ్ళో, పందులుపరు గట్టుమన్నుడు, పంది వేట బయలుదేరుమన్నాడూ, యామాటకు భయ్యన్నలింగము, మహాప్రభో

పందియుసంగ మాకెంతమాత్రము, సెలవిస్తె యాకొమ్మ పందిని, ప్రాణముతోటి పట్టిదెత్తును, కొట్టి సంహరించివత్తునూ ॥ రామ ॥

4 ఈవిధమునబల్కెను భయ్యన్నా, రాజువద్ద సెలవందుకొన్న దూ, చలువలాది చడ్డీలుతొడిగెనూ, బిల్లలాది మొలతాడును వేసెనూ, పాలపూలనల్కీలుదొడిగెను, మూపునా పిడిబాకుగొచెను, ఓక్కలాది జండాలుగట్టెను, కత్తిబట్టినా నాయుడుగారు, కఠారిబట్టిన బంటూ గాడూ, బల్లెంబట్టిన దొరగాడండి, కొరగల్లజంతువులకెల్లనూ, తొమ్మిది మణుగుల గడాబూనెను ॥ రామ ॥

5. ఆ సమస్తానముండేటి, డక్కైబ్బగెండు యేపులదిండి, కుంటి యేపుకుందేళ్ళకువయురీ, మట్టియేపు మనుబోతులువైరి, జొజలబట్ట శివంగులదిండ్, పిల్లకీల తూలాకుచుండేను, భట్టవాది యేపులదింపి ఈసుకులుబట్టె ఏపులదిండి, వృత్తరాది ఏవులదిండి, పందిగమీద కుం తును దొడి పైపకపికగూను దెంపి ॥రామ ॥

6 ఈ విధమున వస్తాదులందరు, నాలుగువందల ఏపులతోటి నవబత్తూషంకాతో, నవధీలు శిల్లా. గోవులగా, నాగస్వరమూపన్నా యీలు, నారదత్తమూ, దేవదత్తమూ ధమి ధమి ధమి ధిమి ధిమి యనుచును శంఖధ్వనలూ బూరలుతోటి, పందులేక శివభక్తులంద రూ, యెటుచూచినా పన్నెండామడ, పరువడిగట్టుక శోధించిరి ॥ రా ॥

7. అంతపక్క వెదకిరిప్పటికి. వరహావతారం జాడలేమగా పందిజాడమరి దొరకదాయెను, కుందేళ్ళను మరిదొవలొలిరి, గుట్టంగాడి పడగొట్టివేసిరి, లేళ్ళుదుప్పులు లెక్కలేవు, మనుబోతులు బహుమా రణమాయెను, వెదకివెదకి వేసారిబటూ నిలువలేక పీడాలుచేరిరి నిలిచి యున్న మధ్యాహ్నవేళను కోడివారిలో దేటికాడకు, నీళ్ళుతాగమ్మంచి పండ్ ॥ రామ ॥

8 అంతటవచ్చే జెట్టీలనంకనూ, వోరకంటా జూచిందాతారం పందియున్న అవతారమూర్తిని, వారజూచి వస్తాదులందరు వెనుకతో క్కులాతొక్కుతున్నార, రండయ్యా వస్తాదులువీరూరు, ఋయందు యిటు ఉంటి ఇందిని యెన్నడుగన్నులజూడగలేదు, యనివస్తాదు మాటల

అవతారం బహుసన్యాసకొన్నది రాకురాకు, రాకురాకు వస్తాదులు మీరు, ప్రాలుతిరిగి మీరేలదిగివస్తిరి, తల్లివింటె దుఃఖించిపోవును, రాజులువింటె దుఃఖించిపోదురు, ఆడనుండి మాట్లాడుమన్నది, మళ్ళి పోతిరా తమ్ములార, మీరాలుపిల్లలు జేరుతున్నారు ॥ రామ ॥

9. ఆ మాటలు వస్తాకులందరు, ఆత్తేరి నీ యమ్మాముండాగరి కివేళ్ళ నమి లేటిదానవు, పరగటదిరిగే మృగజంతూవు, పందియొంత ప్రజ్ఞంతమాత్రమూ, ప్రక్కలన్ని చెకనకివేతుమూ, అడుగుదాటి పోనివ్వమన్నారు ॥ రామ ॥

10. రావయ్యా వస్తాదులుమీరు, నిలువలేరె నా ప్రతాపానికి తాళలేరు నాథాశకుమీరు, మిమ్ము పంపిన రాజెవ్వండో, యారాజుపేరు నాతోడచెప్పితే, మళ్లిపోయి మీవూరుమీదికి, మీపిల్లలుజూతురు॥రా

11. ఆ మాటకు వస్తాదులందరు, ఆత్తేరి నీయమ్మాముండా, ప్రాణములతో నిన్ను పిడువనన్నారు, గండుబల్లి బయ్యన్న బట్టెదూ, పాంచారది బాయమోపల, పట్టెసంత బాల్యేట్టి జోడుగుండ్లుదట్టె చెకబంటు, దబ్బునాను రొమ్ముపయికెత్తి గొబ్బునాను పొగలెసగపె ల్లున వానివెంబడి రెండువందలు, తుపాకీలు పెళ్ళుపెళ్ళునా అగ్నివర్ష ముగురిసినట్టుగా, పెళ్ళుపెళ్ళునా మోతలు మోయగ ॥ రా ॥

12. తుపాకిదెబ్బలు చెవులవిన్నాది, పొగవెంబడి యాలాగు దుమికెను, చప్పుచప్పునా చప్పరించెను, గప్పుగప్పునా గంతువేసెను, చప్పుచప్పునా చప్పరించగా, సప్తయేడులోకములు గదలెను, దేవేం ద్రాది దేవతులెల్లరు, వెలపట లోపట దివిటీనైచిరి, ఆదివిష్ణు బ్రహ్మే దులెల్లను, పందియందు ప్రత్యక్షమైరి, సూర్యుండును చంద్రుండును, పందికి వింజామరలు వేయబూనిరి ॥ రామ ॥

13 అంతట యాదివిష్ణు సింహాద్రియప్పను గదగడగడగడ గడాయించెను, రెల్లుగడ్డి దండిగ కప్పుకొన్నది, నరులు ప్రజ్ఞగను గొన దామనయెను, అడాయించి యా కొమ్ముపంది, అయిదు బారులు పుమి నిలిచింది ॥ రామ ॥

14. అంతట పందియొక్క ప్రతాపానికి, పిడుగువచ్చి మీదపడ్డట్టు పర్వతంబులు బయిపడ్డట్టూ, కన్నులు చెదరి, గుండెలు పగిలి, కాలును వొనుకుచున్నట్లు తుపాకీలు పొదమాటు బెట్టిరి, బాకులయివ పారేసుకొన్నారు. ఈటెకర్రలు విడుచుకొన్నారు, చెట్టుకొక్క బంటయిపోయెను పుట్టకొక్క బంటయిపోయెను, గాతికొక్క బాటయిపోయెను దురంధరుడు భయ్యాన్నలింగమూ, పారిపోతె పనికిరాదని, యెదురుగనున్న మద్దివృక్షము, యేడుకాగిళ్ళ నల్లామద్ది, యూటవాలుగా చొకలించి, చెట్టెక్కెను బంటూలంతా ॥ రామ ॥

15 అంతట చెట్టుమీద గూర్చున్నా బంటూ, కోనమీసము వడివేసెను బంటూ, యాత్రేరి నియమ్మామూండా, గరికవేళ్ళు నమిలేటి దానవు, పరగడ దిరిగే మృగజంతువవూ, చేతనయుయుంటే నాతో చెట్టు కొట్టి పోగ్లాడుమన్నాడు ॥ రామ ॥

16. ఆమాటకు అవతారమూర్తి రారవోరి భయ్యాన్నలింగమూ చెట్టుయెక్కిన మొనగాడవు, యేమా తము యుద్ధము చేసేవు, చెట్టుయెక్కిన భయ్యాన్నతోటి, నిలరోరి భయ్యాన్నలింగమూ, చెట్టుయెక్కిన మొనగాడో కాక, పక్షితోటి సమానమన్నది, పాడుపట్టినవాడు తమ్ముడు, పరమభక్తునితో సమమాటుంది, వెన్నుయిచ్చి పారిపోయినవాడు అన్నతమ్మునితో సమానమన్నది ॥ రామ ॥

17. కొట్టనోరి భయ్యాన్నలింగమూ, తిట్టనోరిభయ్యాన్నలింగమూ నిను చంపనోరి భయ్యాన్నలింగమూ, మనసులోనున్న పరమేశునితోడు ఆదివిష్ణు పాదాలతోడు, యీశ్వరుని పాదంబులతోడు, కొట్టను తిట్టను ముట్టను నిన్ను, చెట్టుదిగిరారా బంటూ ॥ రామ ॥

18. ఆమాటకు భయ్యాన్నలింగమూ, ప్రాణముతో చెట్టు దిగువనన్నాను, చేతనయితే యీసమయమందునా చెట్టు కొట్టి పోగ్లాడుమన్నాడూ ॥ రామ ॥

19. ఆమాటకు అవతారం బలికె వకటరెండ తెలియాజెప్పింది వివరంగా మూకింట జెప్పెను, వినకపొయ్యే భయన్నలింగమూ, పీడి ప్రజ్ఞ చూతామని యవతారం, పడిమటవయిపుకు తిరిగిసదండి చాల

నమ్మి రాతికి వెళ్ళింది కుడికోరకూ పదును బెట్టెను యెడమకోరకూ పదును బెట్టెను, కాలి డెక్కలకు పదును బెట్టెను, రోమరోమముకు పదును బెట్టెను, కట్టమీదను గానుగవృక్షం, ముట్టెతోటి తెగనరికివయిచెను యెదురుగనున్న చంద్ర మొగ్గులు, యీటవాలుగా తెగనరికింది, పదునుచూచి బయల్వెళ్ళిందండీ, కుడియడమలనే మర్రివృక్షములు, కుంకటివేళ్ళతో పెళ్ళగించెను, గదగదగదగదమని గద్దాయించెను మ్రాను మీద పడధూకెను పంది, కాటుపెట్టు జెక్కట దీసింది, ఏను కాగిళ్ళ మద్దివృక్షము పిండిపిండిగా నధియించినదండి ॥ రామ ॥

20. అంతట చెట్టుమీద భయ్యన్నలింగమూ, భూమియందున జెట్టు పడగానే, రెక్కలులేని పక్షిచందమై గడగడగడగడ వణకెను బంటు, మొలలో దస్తాతుపాకితీసి, పంది [illegible] పారవేసెను పంది రెండు పాదాలు పట్టుకోని, సాష్టాంగ [illegible] ॥ రామ ॥

21. అంతట పందియొక్క [illegible]ము ముట్టగా, [illegible]యులేచి విడిచెను బంటూ, శిష్యభూతి విజ్ఞ[illegible] హృదయమందున సాక్షిభూతులయి, వె[illegible] రామ [illegible]

22. రావయ్య అవతార[illegible]టి, పంపిన [illegible] బోతివి పందిగావు నాపాలిటి పరమాత్మ[illegible]త్రము [illegible] వినవయ్యా అవతారమూర్తి, పుష్పవాస్తవము [illegible], నన్ను పంపిన రాజులపేరు చీకటిపాలెం చినరాయుడు, నాగసముద్రం వెంకటప్పారావు, కార్తవీర్యార్జునుడనురాజు, రాజుకింద సరదారును నేను రాజులున్ను, కోరి పంపగా నేవస్తిని ॥ రామ ॥

23. ఆమాటకు అవతారము పలికెను, తెల్లవారేటప్పటికి నేను కార్తీక సోమవారమందున పూరిమీదికి ముట్టడివత్తునుచుట్టురాతికోట కట్టండని ముందుమాట గోచరమయివున్నది. తెల్లవారేటప్పటికినేను పూరిమీదికి ముట్టడివత్తును, కంచుకోట కట్టించుమన్నది, కంపకోట కట్టించుమన్నది, నాలుగుచుట్టు కోటలకోటి, జానడుకొక్క ఫిరంగి తోటి బందోబస్తుగ యుండుమన్నది, భల్లున తెల్లవారేవరకు. పూరుమీదికి ముట్టడివత్తును, ఆమాటకు భయ్యన్నలింగమూ, రావయ్యాఅవ

తారమూర్తివి, ప్రొద్దున్నే నే వచ్చియుంటిని, సూర్యోదయం కా
వచ్చినది, యిప్పుడు నేను వెళ్ళి నేను చెప్పితే నీమహిమలు వారందరు
నమ్మరు దొరలందరు నామాట నమ్మరు, నీయొక్క గురుతు లేశమా
త్రము, నిశానిశిమ యిన యిమ్మన్నారు, నమురుబెట్టి కేమని జెప్పెదును
రారవోరి భయ్యన్నలింగమా, మెయ్యలేవు నాగోమము నీవు పట్టుకు
వెళ్ళె మొనగాడా పట్టుకో, వెళ్ళెదానికి వోపికవుంటె పట్టుకుపోయె
మొనగాడంటా ॥ రామ ॥

24. పొర్లి పొర్లి దిగ్గున లేచిందండి. మేఘము వీధిని పారజూ
చెను దేహము గడగడ గద్దరించెను, గజ్జగోది కస్తూరిరోమము, ఎడమ
కాలిదే పుల్లారోమము, వెన్నుమీదన బెగడపురోమము, శిరమీదిదే
పిరంగిరోమము చతురునాలుగు వెట్టుకలు బెరికెను, పట్టుకువెళ్ళు
భయ్యన్నలింగాడి ॥ రామ ॥

25. దురంధరుడు భయ్యన్నలింగమూ, పందిరోమము పారజూ
చెను. భుజము మీదన గండగొడ్డలి, యెడమచాయన తీరియున్నది,
మండిగట్ట వస్తాదునాయుడు, తాలింఖానా చేసినవాడు, వస్తాదులలో
పేర్పొందినవాడు, కోడురెను తుండెములు సరికెను ॥ రామ ॥

26. వకితుండెము ఎత్తించుకొన్నాడు, అవతల యిద్దరు, ఇవ
తల యిద్దరు, సగినికాడికి మోపుపెట్టుకొని. పొద్దుగూకిన ఝామువేళ
కు కచ్చేరికి తెప్పించి రక్కడను, దురంధరులు యీరాజులందరు, కచ్చే
రిలో కొల్వుదీరిరి, పందిరోమము పారజూచిరి ॥ రామ ॥

27. దురంధరుడు భయ్యన్నలింగమూ, మండిగ్గిపలామి చేసెను
వినరయ్యా మీర్మహాను భావులు, వొంచి నేను మనవి జేయుదునా, వెర
వకుండ చేమనవి జేయుదునా, యెక్కడనుండో కొమ్ముసంగీ, మనపర్వ
తమందున జేరుకున్నది, దాని ప్రతాపము యేమని జెప్పెదు, అరికాలునా
తామరపద్మం, వీపునాను వింజామరలండీ, కల్వలోన నొష్టామక్కండి,
కన్నులాను చింతామణిగలదు, తిరుమణి తిరుచూర్ణంబులుగలవు, శంఖు
చక్రగదాధరుండయి, లొండముక్కటి యని మృగము దొడ్డదేను
గంతా లావండి ॥ రామ ॥

28. దానియొక్క ప్రతాపానికి, నావెంబడియున్న రెండునూర్ల గండి, మెడమచేసుకొని పారిపోయిరి, నాల్గువంద జాగిలాలుఎడము లేకను పారిపొయ్యేను, నాప్రాణమయిన తప్పించుకొంటిని పారిపొయ్యి జెట్టెక్కితిని నేను మెక్కనా మద్దివృక్షము యాటవాలు ఖండించింది ॥ రామ ॥

29. తెల్లవారేటప్పటికి, కార్తీకసోమవారమున,మీపురిమీదికే ముట్టడివస్తుంది, రాతికోట కట్టియుండేది, మందేదానికి గోచరమైనది తెల్లవారేటప్పటికి మీపురిమీదికి ముట్టడివచ్చును, కంచుకోట కట్టించుమన్నది, కలపకోట కట్టించుమన్నది, నాలుగుచుట్ల కోటలతోటి జానెడు కొక్క ఫిరంగితోటి జబరదస్తుగ యుండుమన్నది బాదోబస్తుగ యుంచుమన్నది ॥ రామ ॥

30. పందియనుచు యనుకున్నారేమో, పందిగాదు పరమేశ్వరుడండి, ఆమాటలు వినా దొరలు, దురంధరులు శివభక్తులందరు నెమలిపన్నెల బిరుదులవారు, పులిగోరు పతకంబులవారు, భూతిల హారం వేసినవారు, కాలికిచిరివెండ్లు వేసినవారు, వీరముఖాసాలనేటివారు, వీటెలు బట్టిన మొనగాండ్లందరు, రావుతోటి ఏమని బలికిరి, మహాప్రభో పందియనగా నేమి యంతమాత్రము, రానివ్వండి పూరిమీదికి ॥ రామ ॥

31. నిలువబెట్టి వీటెలతో పొడిచేము కత్తిగట్టి యుద్ధము జేసెదము కాలుగదలి పోనివ్వమన్నారు ॥ రామ ॥

32. ఆమాటలువిన్నారాదొరలు, సంధ్యవేళమాటలు అన్నారు, భల్లున తెల్లవారేవరకు ఆభయహస్తములు తప్పకుండగా, అబద్ధము లేకుండా మృగము, పవిధమున పడిపడివస్తున్నదీ, కోడికూసె సమయమప్పుడు. పున్నకావు బయల్వెళ్ళిందీ డెబ్బైరెండు ఫిరంగులతోటి, అరవైనాలుగు గడపందులు, నన్నూటికి వెలుగులు, పులుగులు, నాలుగువేల పులిసింహంబులు, వెనుకముందుగా వేసుకున్నదీ, నాలుగు గుంపులు పలుగులతోటి, నాట్యమాడుచు బయల్వెళ్ళిందీ ॥ రామ ॥

33. భల్లున తెల్లవారేవరకు అభయహస్తములు తప్పకుండెను, అబద్ధము లేకుండామృగముపన్నెండామడ ధవుడుజేసెను, చెరకుతోటలే

తెగనరికింది, ఆకుతోటలే హతము చేసెను, పసుపుతోటలే భక్షించింది పూరి ముందర పూలతోటలో, చమురుదీర్చి గూర్చున్నది, పంది ॥ రామ ॥

34. కోటవంక గన్నులజూచింది, కోటలోకి పడదుమికిబోతినా దొంగపోటు అనిపోదురు నన్ను, మెచ్చిబంటు చందమందురు, రాజు ప్రజ్ఞ గనుగొనవలెనని వూరికిముందర పూలతోటలో, బారుతీర్చి చలవనుపండింది ॥ రామ ॥

35. అంతట పందివచ్చిన వర్తమానము, రాజుగారికి తెలియనే లేదు, ప్రభువులెవ్వరికి యెరుకే లేదు, ఆపట్నము శివబ్రాహ్మణుడు మల్లెపూలతోటకు బ్రాహ్మణుడు, స్వామివారి పూజారి బ్రాహ్మణుడు పుష్పాలకున్నైన వస్తున్నాడు, పూలబుట్ట చేతబట్టుకొని, వెలపల జంధ్యము వేసుకొన్నాడు, ఆయిదుమూళ్ళ అంగవస్త్రము తోటి, విభూతి రుద్రాక్షలతోటి శివధ్యానము జేసుకొంటూను, పుష్పాలకున్నైన వస్తున్నాడు, వచ్చేటి ఆ శివబ్రాహ్మణుని, ఓరకన్నుల జూచిం దాతారం ॥ రామ ॥

36. రాకురాకు శివబ్రాహ్మణుడా, ప్రాలుతిని నీవేల వస్తివి, నీవు వచ్చే వర్తమానము, ముందుమాకు గోచరమైయున్నది సరప్పర్క మాకు, తగకూడదు, యాగముగుండి మార్గాదుమన్నది. నీ చేతులో నున్న పువ్వులబుట్ట, నాచేతులోకి విసరివేయుమన్నది, చాలినన్ని పువ్వులు గోసి స్వామివారికే సమర్పింతునన్నది । రామ ।

37. అంతట ఆమాటలు విని బ్రాహ్మణుండు ఆగ్రహుండై మండెనక్కడ, ఆత్రేరసియమ్మా ముండా, గరిగ వేళ్ళు నమిలేటిదానవు పరగడ దిరిగే మృగజంతూవు, అడవులన్ని దిరిగేదానవు, బురదలోను పొర్లేటిదానవు నీవు అనగా నీప్రతాపమెంత ॥ రామ ॥

38. రాజు విన్న తక్షణమందున, నిలువబెట్టి యీటెలతోటిబొడిపింతురు. కత్తికొక్క కండగజేతురు, బాకులతో బొడిచివేతురు, తోలనిపోతె బహుమంచిదిగాని. యెదిరించి బోట్లాడవస్తివా పూలు గోసి పుష్పాలబుట్టతో, జోడుగోరలు, పూడేతునన్నాడు ॥ రామ ॥

39. ఆ మాటలువిన్నది అవుతారం, శివబ్రాహ్మణుడన్న మాటకు నవ్వుకొన్నది కొమ్ముపంది, తనప్రజ్ఞజూపుతామని పంది యేవిధమున పడదుముకుతున్నది, చప్పుచప్పునా చప్పగించెను, గప్పుగప్పునా గంతువేసెను, అంబరవీధిని దండుదరిగెను కుప్పించిపైన దుమికినది, యెగరగానే జూచెను బ్రాహ్మణుడు వాలుగాయను జూడనే లేదు ॥రా॥

40. భూమియందు మూర్ఛిల్లిపడ్డడు, పడిన బ్రాహ్మణుని పార జూచెను బ్రాహ్మణుని నే చంపిబోతినా, బ్రహ్మహత్యను జెందిబోదును శిశుహత్యలు బ్రహ్మహత్య లెందుకని పడియున్న శివబ్రాహ్మణుని, వెనుకజుట్టు తాపట్టుకున్నద, జట్టుపట్టుకొని లెగకొరికింది ॥ రామ ॥

41. వినవయ్యా శివబ్రాహ్మణుడా, బ్రాహ్మణుడవని వదలి పెట్టితిని, శివునియందు భక్తిగలవాడవు, గొరిగినజుట్టు నిదియు గాదు, నీ రాజజుట్టు గొరిగితినన్నది ॥ రామ ॥

42. ఆ మాటలు విని శివబ్రాహ్మణుడు, హరహరా ఇదియేమి చోద్యము, శివశివ యిదియేమివింతయని సదాశివుని ధ్యానించెనక్కడ ప్రాణమూ దెప్పించుకొన్నాడు పొర్లిదిగ్గునా లేచి బ్రాహ్మణుడు వీవు మన్ను తా దులుపుకొన్నాడు, అంగవస్త్రము సవరించుకొన్నాడు వెనక లగువునా వూరికి జేరవచ్చెను ॥ రామ ॥

43. రాజువద్దకి జేరవచ్చెను, బ్రాహ్మణుడువచ్చే సమయమందునా దొరదొరలు గూర్చుండియున్నారు, రాజుకొలువుకెవెళ్ళి బ్రాహ్మణుడు వినరయ్యా రాతులు రాసువులు యెక్కడనుండో కొమ్ముపంది మన పూలతోటలో చేరుకున్నది యేలాగునవున్నది పంది అరికాలునా తామరపద్మం వీపునాను వింజామరలండి కల్పతోక నొష్టా చుక్కండి కన్నులాను చింతామణిగలదు తిరుమణి త్రిమార్గంబులు గలవు శంఖు చక్రగదాధరుండయి తొండమొక్కటిలేదా మృగము దొడ్డయేనుగంతాలావండి ధాకధాకమని ధాకజేసితే తట్టోఫిరంగి చందమాయెను ॥ రామ ॥

44. మహాప్రభో పుష్పాలకు సేబోయివచ్చితిని దరోబస్తు మీ పూలతోటలను హతము జేసినది కొమ్ముపంది పసుమతోటకే

పాడుచేసెను తోటలన్ని మరిమాడ్చివయిచెను, నా మీదను కపటము లేదండి, జాముున్నరపోట్లాడివచ్చితిని, అంతట దాని ప్రతాపానికి వెనక తిరిగి వస్తుండగా వెంబడించి నావెుుబడింది వెనకతిరిగి జుట్టుకొరికింది కొరికినజుట్టు నీదిగాదురా, నీరాజుజుట్టుకొరికితినన్నాది ॥ రామ ॥

45. ఆ మాటలు విన్నారుదొరలు. ఆగ్రహులయిన కోపము జేసిరి ఆత్తేగి దానమ్మదియ్యా, పందికెంత ప్రజ్ఞాతమాత్రము, విడిచిపట్ట వక రెండువేలకు నాలుగువేలకు సెలవివ్వండి నిలువబెట్టి వీపులు బొడి చేము, కలబడిబాకుల బొడిచివేతుము, తారకూరగా నరికివేతుము ఈ విధమున రాజులురౌతులు రాజుగారి సెలవడుగుచున్నారు ॥ రా ॥

46. ఆమాటలు విన్నారక్కడను, గండుబిల్లి భయ్యసలింగమూ భయ్యశంబె సామాన్యుడుగాడు, దాని ప్రతాపము లెరిగినవాడు పారిపోయి చెట్టెక్కినవాడు రాజుగారితో యేమనిబలికెను రారయ్యా మీరు చక్రవర్తులు, అది పందిగాదు పరమేశ్వరుడండి ఆదివిష్ణు సింహా ద్రియప్పుడు అవతారంబది యెత్తివచ్చెను ॥ రామ ॥

47. దానిమీదకి వెళ్ళినమీరు యెన్నివేలమంది పంపిన, ఎఱ్ఱ చీమలనలిపినట్టుగా, కాలిరెక్కల నలిపివేసును పక్కవేసుక సంహా రించును, పౌజుఅయిన నమ్మవద్దండి మొనగాళ్ళను నమ్మవద్దండి, అది విష్ణువరమునా పందివచ్చెను ఈశ్వరునివరమున బుట్టింది భైరవుండు సామాన్యుడుగాడు ॥ రామ ॥

48. క్షణమందున యేలూరిపట్టణమందుండి, పట్టణములోపల జలకంఠేశ్వరుచేతను భూమియందుపుట్టెను భైరవుడు, భైరవుండు సామాన్యుడుగాడు పుట్టె వక్కరుద్రాక్షలతోటి వీభూదిరేకలతో ప్రకా శించేటట్టు, తల్లిగర్భమున బుట్టియున్న, దానిమహిమ నేనేమని జెప్పెదు మూడామడ ముచ్చటగోచరము యేడామడ యేకాంత మర్మము యరిగినట్టులా జూచి జెప్పును దివ్యజ్ఞానము లెరిగియున్నది పాలు త్రాగేటప్పుడు భయిరవుని పదివెయ్యిల రూపాయలుబోసి కొనితెచ్చి పోషించుచున్నారు సెలవుఅయితే తీసుకవచ్చేము ॥ రామ ॥

49. ఆ మాటలు విన్నారు ప్రభువులు, శీఘ్రముగా తెప్పించుమన్నారు శీఘ్రముగ చనుదెంచి రచ్చటకు భయిరవున్ని తయారు చేసిరి, యెంతెంతో బిరుదలవేసిరి, నాలుగుకాళ్ళకు అందెలు వేసిరి, అందమయిన బిరుదులుకట్టిరి, కలికితురాయి బసవంచంబుబిరుదులుగట్టిరి యిరువైరెండు వెండి దొలుసులువేసి భయిరవుని తీసుకవచ్చిరి, పన్నెండుకాళ్ళ యెడ్లమీదను బండిమీద గూర్చుండబెట్టుకొని అరవైనలుగురు బెస్తాబోయీలు, వింజామరలు వేయదెచ్చిరి ॥ రామ ॥

50. దానికి రాజు మనో గ్రాసము, పన్నెండుశేర్లబియ్యమన్నము పదునాలుగుసేర్ల మాంసము యిరువదినాలుగుసేర్ల పాలు, సేరున్నర మాజజమామలు యీ విధంబుగా రేపు మాపును, దినము గ్రాసము పెట్టుతున్నారు, యిరువయినాలుగు బెస్తాబోయీలు, వింజామరలు వేయుచుండగ, కచ్చేరికి తెప్పించిరక్కడ, భయిరవుండు రాజుల జూచింది రాజగారికే దండముబెట్టింది ॥ రామ ॥

51. భయిరవుండు ఏమని బలికెను, రారయ్యావస్తాదులు మీరు రాజులందరు మనవి వినండి ఇన్నిరోజులు నన్నుబెంచి యీ రోజున నన్నేలదెస్తిరి కాసిరోజున చంపనేదెస్తిరి ॥ రామ ॥

52. ఆమాటలకు వస్తాదులందరు రాజసభలో నేమనిబలికిరిరావే నీవు పుల్లభయిరవా, యిన్నిరోజులు పెంచినందుకు యీప్రొద్దున సమయమువచ్చినది, చేతు రెండు కోరలతోటట్టు, యెక్కడనుండో కొమ్ముపంది మనవూరిమీదికే యుద్ధానికొచ్చెను దానిమీదికి యీ ప్రొద్దున నీవు యుద్ధానికి వెళ్ళవలసినది. దానిజయించి మళ్లివస్తివా పగటి గ్రాసము పన్నెండుకాళ్ళు వున్నమట్టుకు జాగిరిచ్చేము ॥ రామ ॥

53. వినవె నీవు పుల్లభయిరవా, పారిపోయిమళ్లిన్నివస్తివానిలువబెట్టి యీటెలబొడిపింతుము కత్తికొక్కకండాజేతుము చెల్లిపోతే మహామంచిదిగాని మొగముదిప్పి నీవు మళ్ళివస్తివా, యిలయందున నిను బ్రతుకనివ్వమని వున్నవాస్తవము జెప్పిరక్కడ ॥ రామ ॥

54. ఆ మాటలువిన్న భయిరవుడు రాజువంక పారజూచెను, రావయ్యా మహారాజుమీరు యిన్నిరోజులు నన్నుబెంచి యీప్రొద్దున

యీ దుర్దినమందు కానిరోజున చంపదెచ్చిరి, అది పందియనుచు అను కున్నారేమో, పందిగాను పరమేశ్వరుడండి, పరమాత్ముండవతార మెత్తెను, వినరయ్యామీరు మహాప్రభువులు, దానిప్రతాపము మనవి జేతును, హిరణ్యాకశిపుని సంహారించెను, నరకాసురుని సంహారించెను॥ విష్ణు కీర్తనునికి భేదమెంచిన శత్రువులాను సంహారించుటకయి మిత్రు లను పోషించుటకయి బయలుదేరి మన పూరికివచ్చెను ॥ రామ ॥

55. దానిమీదికి ప్రొద్దుననున్న, యుద్ధానకు పంపిస్తున్నారు దానిచేతులోనే హతమయిపోదును, నా చేతులో హానిము గాదండి, దానికి నవగ్రహములు చాలియున్నవి, సూర్యచంద్రాదులు చాలియు న్నారు, దానికొరకు యీ వేళయము, నా కొరకు జయములేదండి, దానికిచిత్రగుప్తులు చాలియున్నారు నామనివిచి త్రగించండి ఈప్రొద్దును లేవునుతాళండి, విష్ణుబలముపూరాయున్నది నాకును సబలము బహు తక్కువయియున్నాది, పంచమి సోమవారమురోజున యుద్ధమునకుపంపిం చమన్నది, యేనుగుతావు కొమ్ముపందితో, ఘోర ఘోర యుద్ధంబు జేసి యెకమకర్ణమె పట్టుబట్టి మీకిచ్చెదనని దెలుపనన్నది ॥ రామ ॥

56 ఆ మాటలు విన్నారుదొరలు, ఆ భైరి సీయమ్మాముండా, పిరికిమాటలు ఆడిపోతివి, పన్నెండేండ్లు పెంచినందుకు, పాలిమాలిన మాటలాడితివి, ప్రభువులమాట కెదుగాడబోతివి, శునకబుద్ధులు వినుక వయితివి సమయంబున యక్కమంటివి, ఆమాటవిన్నది భైరవుడు ఆగ్రహుండై మండెనక్కడ జలకంఠేశ్వరుని మనమునదలచి, మహాదే వునిమదిలోసలిపిన పార్లిదిగ్గున లేచియక్కడ, దిక్కులుపారజూచెను॥ రా

57. రావయ్య వస్తాదురాజులు, కానిరోజున పంపుతున్నారు, చెప్పినమాటను వినకపోతె, వెళ్లుతాను అవతారంమీదికి ప్రాణంతో మళ్ళీరానండి, కత్తికట్టినా మొనగాడెవడో కబురుతప్పి యీ కోటలో వుంచే, స్త్రీలతోటి సమానమన్నది ॥ రామ ॥

58. ఆ మాటలు విన్నారు దొరలు, చదురుదిగ్గున లేచిరక్కడ, యెవ్వరెవ్వరి దివానులకు వేగముగా వెళ్లుతున్నారు బాలవృద్ధుల విడిచిపెట్టిరి బారులుతీర్చి తయారుపడ్డారు రాజుగారు సెలవైపోయినది,

దండంతా దండూరబెట్టిరి, రౌతులు రాజులు గూడుకున్నరు, యేవిధ మున బలమెళ్ళుతున్నది, ఆకాశంమీద వెళ్ళుతున్నది, ఆరువందలపెద్ద ఫిరంగిలు, వెనుకను వెళ్లుతున్నది, ఆరువందల చిన్నఫిరంగీలు, వెయ్యి రెండు బల్లాలవారు. కత్తిబట్టినా మన్నీలండి, కఠారు బట్టిన పాలే గాండ్రు, వెండికర్రలచోపుదార్లుగా, వేరువేరుగా బయలుదేరిరి ॥రామ॥

59. బసవశంఖాబిరుదులవారు, రౌతులురాజులురాణువులూను అందరు రాజుగారి వెంబడి నిలిచిరి, బొందిలీలు మరిక్షత్రియు లందరు, వీరైన వీటెలు పట్టేటివారు. చువ్వీటులు పట్టేటివారు, చెయ్యివీటె బరిసీలవారు ముకుంద పురబల్లాలవారు, అరబ్బులు రోహిలాలు మూరుబాసతురకలు మన్నీలు, ఆరువేల దండుతోగూడి నౌబత్తుఢంకా తోటట్టు నపీరులుసిల్లాల్గ్రేవులు నాగస్వరమున సన్నాయిలు, నాగ దత్తము, రణభేరీ నగరాతోటి, శంఖములే పూరించిరక్కడ, తాంబూ రాలు వాయించిరక్కడ, బేరిధ్వనులు శంఖధ్వనులు భూమి ఆకాశము నిండిపోయెను, పర్వతములు ప్రతిధ్వనులు బలికెను, కోలాహలమై పోయెనక్కడ, ధిమిధిమిధిమిధిమిధిమి యనుచును, రణమరణ కోరుతు న్నారు, చుట్టు ఆరుకోసులపై నిబారుగట్టి చుట్టుకున్నారు ॥ రామ ॥

60. వచ్చేటి మానవులవంకను, ఓరకంట చూచిం దౌతారం, అంతట రాజుగారు ప్రయాణమయిరి, - విధమయిన ముస్తాబులాయెను పదుకొండు ఏనుగులమీదను, నిజరదమున వర్నించి రక్కడ, వొక వైపున విద్వాంసులతోటి, ఇరుపక్కను భోగస్త్రీలు, వింజామరలు విసరేటివారు, భట్రాజులు, శాసలుజల్లుచు, భళిభళి యనుచుపొగడుచు వచ్చిరి, కన్యకాదులు, కవీశ్వరులు, జోరుసల్పగా రాజువచ్చెను, పూల తోట తిరుమార్గాన్నారు ॥ రామ ॥

61. వచ్చేటి మానవులవంకను, ఓరకంట జూచిం దవుతారం, యంతచక్కని రాజులుమీరు, ఏతల్లులు మిమ్ములం గనినారో, అంత దొడ్డదేవమానవులు యెవరి పూజచేసి పుట్టిరి, అడవిలోతిరిగేమృగము చేతిలో, అన్యాయముగా చెల్లవస్తిరి ॥ రామ ॥

62. ఆ మాటలు విన్నారు దొరలు. అగ్రగసాలులము మండెనక్క డనె ప్రాణముతోటి విడువనన్నారు, పరగటతిరిగే మృగజంతూవు నీప్రజ్జలు మాకెంతమా తము, పక్కలన్ని చెడనరికించేము, కత్తి కొక్కకండ జేతుము, నిలువబెట్టి యీాటెల బొడిపింతుము, బాకులతో బడగుమ్మి వేతుము, బారుగట్టి బల్యాల బొడుతుము, అడుగు దాటి పోనివ్వమన్నారు ॥ రామ ॥

63. ఆమాటలు విన్నాదవతారం పచ్చిశరీరముర క్తమాంసము కళేబరములు గలిగినవారలు, మానవదేహంగలిగినవారు, మాకోపానికి నిల్వాలేరు, నామీాదను యీావేళకోజన, యెంతమంది నాపయికివచ్చిన నిల్వజాలరు యీారోజునకిదోడు, తుపాకిదెబ్బలు తోడబుట్టువులు, బాకు దెబ్బలు బావమరుదులు, పీటిపోటీలు పియ్యంకుళ్ళు, పట్టాదెబ్బలు బంధుపుట్టలండి, తోపుదెబ్బలు తోడల్లుండ్లు, కత్తి నరుకులు గన్నా తండ్రి, యివిగాక నా మహిమలు, శెప్పెద వినరయ్యావీరు కుడికోర గుర్రాలకు వయిరి, యెడమకోర యేనుగులకు వయిరి, చక్కపుతో చుక్కగవెళ్ళితె, సిక్కులాది జంజలీచందము, డాకమనగ ముట్టిదెబ్బలు ిందుఫిరంగి చందమందురు ॥ రామ

64. ఆమాటలు విన్నారుదొరలు, కొంతమంది దేవమానవులు, కొంతమందిబుద్ధిమంతులు, పందిగాదు పరమేశ్వరుడన్నారు ఆదివిష్ణుఅవ తారమన్నారు, కొంతమంది గుర్జను లేమనిరి, పందియనగమాకెంతమా త్రము, పరగటదిగిగే మృగము దీనికి, వెరువనేల భయమొందుకన్నారు, విడుపండి వక రెండు వేలకు, మాగుంపును సెలవివ్వనున్నారు, వారు వారు సరదారులుగూడి ॥ రామ ॥

65. ఆమాటలు విన్నాదురాజు, పీరిప్రతాపం చెప్పమన్నాడు, పీరిమాటలునమ్మగూడదని, బంగారపు పళ్లెము దెప్పించి పదివేలా వరహాలుబోసి తాంబూలం లు నుంచిరిక్కడ, రాజుగారు యేమని బలికెను, మీాసము తిరిగిన మొనగాడెవరో, యీాతాంబూలం చేపట్టు మన్నడు, దండంతా దండూరబట్టిరి ॥ రామ ॥

66. రారయ్యా రాజువదొరలందరూ, బసవశంఖాబిరుదులవారు, సింహతలాటం బిరుదులవారు, పులిగోరు పతకంబులవారు, భూతహారం వేసినవారు, సర్వముఖాన తినేవారు, ఇంతలేసి వస్త్రాములు మీరు, మడమ త్రిప్పని మొనగాండ్రందురు, ఎక్కడవుంచో కొమ్ముపందీ, తయం మూడు నామాలతోటి, శంఖుచక్రములు గలిగియున్నది, శివస్థలములో జేరుకున్నదీ, యెన్నడైన యేమానవుడైనా, దానితోటి యుద్ధంబును చేసి, జోడుగోరిలు సదరుదె స్తిరా, జోడందు రేతాలూకాలిత్తు, జోడు రెండు ఏనుగులిత్తు, వెయ్యి రెండు గుర్రాలలిత్తు, జెప్పమంచు ఆరాజుగారుతా దండంతా దండూర బెట్టిరి ॥ రాము ॥

67. ఆమాటలు విన్నారు దొరలు, వకరిమొగము వొకరుజూచిరి రారయ్యా మీరు మహా ప్రభువులు కొంతవంటి అవతారంమీదికి, గుండెతాళీ ఏలాగుబోదుము, పంది గాదు పరమేశ్వరుడండి, పందిగాదు నారాయణుడండి, దానికి మానవులు జయించ లేరు, ప్రాణములుంటే అంతేచాలును, బలుసుకూర తిని బతికేమండిరి ॥ రాము ॥

68. ఆమాటలు విన్నాడురాజు. హరహరా ఇదియేమి చోద్యమనీ, అంతట రాజు పెద్దభయ్యన్నన్నాడు, గాని ప్రతాపము యెరిగినవాడు, వారపొయ్యి చెట్టెక్కినవాడు, రాజుతోటి ఏమని పలికెను, పంది గాదు పరమేశ్వరుడండి, పందిగాదు సింహాది యప్పడు, పౌజు అయిన నమ్మవద్దండి, మొనగాండ్లను నమ్మవద్దండి, జెట్టీలను నమ్మవద్దండి, ఏనుగులను గుర్రాలను మీరు, యెంతమాత్రము నమ్మవద్దండి, జలకంఠేశ్వరుని వరమున, భయిరవుండు బుట్టినవాడు భయిరవుని డీకొల్పుమన్నాడు ॥ రామ ।

69. ఆమాటలు విన్నాడు రాజు మంచి దనుచు బహుసంతోషించెను, బండిమీదనున్న భయిరవుని, బాగుగాను దెప్పించిరక్కడికి ఇరువై రెండు వెండిగొలుసులు, వేగముగా తీయించిరక్కడ, భయిరవునితో ఏమనుచున్నారు, రావయ్యా వో పుణ్యభయిరవా, మానములే దక్కించుమన్నారు, శివమతమే నిలుపుమన్నారు, భూమియందునా కీర్తించుమన్నారు, ఇన్నిమాటలాలకించిన రాజు, పందిమీద డీకొల్పినాడు ॥ రామ ॥

70. ఏకాగులావున కొమ్ముపందిని భయిరవుండు కన్నుల జూచె భయిరవుని పందిజూడంగా, భయిరవుని బతాయించిరి, నాలుగుకాళ్ళకు నాలుగుఅందెలు బిరుదులన్ని తీసిరక్కడ, తెస్తాలోయీలుయేమసిబలికిరి, రావెనీవు పుల్లభయిరవా, పన్నెండేండ్లు పెంచినందుకు నిన్నుపోషణ జేసినందుకు, నాపౌరుషము నిలుపుమన్నారు, దాన్ని జయించిమళ్ళి వస్తివా. మహాల్‌గట్టి బోషింతుము నీవు, చెల్లిపోతే బహు మంచిది గాని తొలగిపోయి నీవు మళ్ళివస్తివా, వీలెలచేత బాడిచి చంపుదుము ఇలయందున నిను బ్రతుకనివ్వము ॥ రామ ॥

71. ఆమాటలువిన్నది భయిరవుడు, అగ్రగన్యుండైనండెనక్కడ మహాదేవుని మదిలోదలచి, రావయ్యా వసాదులు మీారు, యెంత జెప్పినా వినకబోతిరి వద్దనగా పంపిసున్నారు. కొండవంటి యవతారం మీాదికి, కొరత లేక వెళ్ళుతున్నాను, ప్రాణముతోన మళ్ళి రాను, ప్రాణముతో మీారెల్ల పోరు ॥ రామ ॥

72. అంతట కొమ్ముపందిని, తేరిపారజూచెను భయిరవుడు, ఈ విధమునసే పయికిబోతినా, యెవటికయ్యా పారానివ్వడు నను, యెదమ కోరతో చంపివేసును, కుడికోరతో చంపివేసును. అని తన మదిలో తలుచుకున్నది, భూమియందునా జరిగిపోతుంది, స్థూలదేహాముచంపినదండి, సూక్ష్మరూపముతో భయిరవుండు, నూరు బారలు జరిగిబోయెను, అయిదుబారలు యెదమజేసుకొని యేనుగుమీాదకిసింహాంవలెను యెగిరి మంచి లఘువుపడి దుమికెను ॥ రామ ॥

73. అంబరివీధిని దంకతిరిగెను, లఘువుజేసి పైని దుమికింది, వీరభద్రుని వరముచేతను, జంకంకేశ్వరు బలము జేతన, భూమియందు నిల్వాగలేదు, అంబరివీధిని తిరిగి భయిరవుడు, గడగడగడగడ గదాయించెను. కోరదెబ్బ తప్పించుకొన్నదీ, గిట్టదెబ్బ తప్పించుకొన్నదీ, ముట్టెదెబ్బ తప్పించుకొన్నదీ, మేఘమువలె ఝూంకారము చేసి యెదమ కర్ణమే పట్టుకట్టుకొని, ఝూముపురబంధించె నక్కడ ॥ రామ ॥

74. అంతట దానియొక్క పాదాల్కిందను, వీరయొక్కపాదాల క్రిందను, చెట్లన్ని చదరమయిపొయ్యెను, పుట్టలన్ని భూమిని గలసెను

రాళ్ళన్నీ చూర్ణంబయిపోయెను, గానుగచక్రం తిరిగినట్లుగా, చుట్టు రెరడుకోసూలపైని, బరువడిగట్టి బోరుచున్నది ॥ రామ ॥

75. అంతట బారుగట్టి యుద్ధముజరిగెను ప్రొద్దునపొడిచినా సమయమందున, భయిరవుక డిడుకొనియున్నాడు సూర్యాస్తమయం బయినదాకను ఘోరఘోర యుద్ధంబులుజరిగెను మహాయుద్ధంబయ్యె నక్కడా మండలంబు ఛేదిల్లిపోయెను, రణయుద్ధంబే జరుగుతున్నది ॥ రామ ॥

76. నాలుగుఝాములు యుద్ధమాయెను, సూర్యుడు రవధూళి గప్పెను, ఆకాశంబట్టిపోయెను, చంద్రునియొక్క కాంతిచేతను, యేను గులావు కొమ్మపంది యెడమచెవ్వు తప్పించుకొన్నది ॥ రామ ॥

77. అంతట రవిమరిగి రాత్రిగూడవచ్చెను అంతట సూర్యుండు మరిగేటివేళలో రాత్రిభాగమందు రుద్రభాగము, పగటికాలము విష్ణు దేవునిది అంతట చప్పట్లు మహామెక్కువాయెను రక్తధారలే యెక్కు వాయెను భూమియందు రక్తంబయిపోయెను, మేఘము గర్జిల్లిపోయెను సముద్రములు ఘోషించిబోయెను పర్వతములు ప్రతిధ్వనులుపలికెను, రాత్రి పదునాలుగుఘడియ లాయెను లింగోద్భవకాలం బాయెను, మండలంబు ఛేదిల్లిపోయెను మహాయుద్ధంబై పోయెనక్కడ ॥ రామ ॥

78. అంతట దాని రెండు వెనుకపాదములు భూమియందునా నిలబడియున్నవి, శిరస్సులే కనుపడ లేదండి పాదంబులు కనబడు చున్నవి చూచేటి దేవమానవులు చుట్టు రెండుకోసూలపయినా, దుగ్గు దుగ్గు యుద్ధంబుజరిగెను, వీనిరూపమది కానకున్నది, దానిరూపమది కానకున్నది ॥ రామ ॥

79. అప్పుడు దేవేంద్రాదిదేవతలందరు, వెలపట వాపటసహా యులయిరి సూర్యచంద్రాములు యిద్దరు కుడియెడమ దివిటీలనిలచిరి, కాచవంటి వీరభద్రుండు జలకంఠేశ్వరుండును, భయిరవునకు ప్రత్యక్షం బయిరి, శివబలమే భయిరవునకు గలిగెను, విష్ణుబలమే కొమ్ముపందిది రాత్రి పద్నాలుగు ఘడియలుదాకా ఘోరఘోరయుద్ధంబుజేసిరి శివుని యొక్క వరబలము గలిగెనని నూరుయేనుగుల బలమొచ్చింది,

ఆయొక్క బహుబలము గలిగెనని, ఆదివిష్ణుకె తెలిసిపోయెను, దీని పెంచినమానవులకు దీనిప్రజ్ఞ తెలియవలెనని, యేమఘుడియలే వేళకకు తగ్గెను ॥ రామ ॥

80. అంతట లావుకత్తు నాతోటి భయిరవుడు, అంబరవీధిని దండుదిరిగెను, మేఘమువలె గర్జించెను భయిరవుడు, పర్వతంబులే వుప్పతిల్లెనూ, అక్కడనుంచి ఆ పుల్లభయిరవుడు అడాయించి గుప్పున దుమికెను, పార్లి లఘువునా పకదుమికింని యేనుగనంటి కొమ్ము పందిని వెలకిలను పట్టిదోసివేసెను, చప్పు చప్పున చప్పరించెను. యీ చాతిమీద గూర్చుండి భయిరవుడు ॥ రామ ॥

81. ముక్కంటీశ్వరుని దలచెను, మహాదేవుని మదిలోనలచెను ఈశ్వరునిబలమెక్కువాయెను కాటుకజోక్కను కండికిచేను, నిలువ డెత్తు రాసివేసినది, ఘోర ఘోర యుద్ధంబుజేసి, చాతిమీదగూర్చుండి భయిరవుడు ॥ రామ ॥

82. అంతట క్రిందవున్న వరహావతారము, రావే నీవున్నభయిరవా చెల్లు చెల్లు నీకేతగువన్నది, నాతో సమానముయినదానవు దిన మున్నర యుద్ధంబుజేసితివి, అదురుగుండె లేనిదానవు సిక్కబెదురు లేనిదానవు, పిరికితనములేనిదానవు, యీప్రొద్దున నీ వేలవచ్చితివి కానిరోజున వచ్చిపోతివి, యెల్లుండి నీవు రాకపోతివి, అవతారంపడి మారిపోదును, నిన్నుపెంచిన రాజులనద్దను, తిగినకీర్తి వహించిపోదువే ॥ రామ ॥

83. అంతటజూచేటి దేవమానవులు, తగువంచును బహుమెచ్చి రక్కడ అదేపట్టునా పట్టియుండుమీ ఆ పట్టు నీవు విడిచిపోతి అందరిని సంహారించును, పట్టుపట్టగా పట్టియుండుమీ, నిన్ను మేము నాటుచేసుకొని, యీకెలతో పొడిచివేతుము, యీవిధమున బలికిన మాటలకు వినరయ్యా వస్త్రాదులు మీరు మానవదేహము గలిగిన వారు నిలువలేరు నా ప్రతాపానికి తాళలేరు నా ధాటకు మీరు. వచ్చేటివస్త్రాదులెవ్వరు, ఉపారుతోటి రమ్మనుమన్నాది ॥ రాను ॥

84. అంతట నాలుగువందలవేల యీటెలు, నన్నూట మెద్దు పీటెలు, రెండువందల బల్ల్యాలండి, వెయ్యివీటె వస్త్రాదులు కొందరు, పెద్దలు జలిజీలంది, పన్నెండువందల సువ్వీటెలు, పదునాలుగువందల జనములాతో, బారుకట్టి కలహటమయినారు ॥ రామ ॥

85. అంతట బారినట్టి బల్ల్యాలవంకను, ఓరకంట కన్నెలజూచి కింపద్దినద్దికి శేరవచ్చును, పదుగుపేకకమ్మినదండి, భుజమునిండాకమ్మి కవస్తుంది, వొత్తిపట్టు కమ్మినట్టుగా పందిమీాదికి గలియవచ్చిరి, అంతట అవతారమునకు కోపము వచ్చెను, గదగదగదగద గదాయించెను అంబరవీధిని కండ్లజూచెను, యేనుగులావు భయిరవుని తన చేతిలో నిమిడించకొన్నది, తాటిపొడుగు ప్రమాణమాయెను, పర్వతంబువలె వుప్పతిల్లెను. డాకచేసి పయినురికెనుపంది, యేనుగలావు భయిరవుని యెటువలె నిమిడించుకొన్నదో । రామ ।

86. అంతట మీాదపడద్రూకెనుపంది, కుడియెడమను పొర్లాడి లేచెను, దండుభిరంగి దిగ్గున లేచింది, అంతట కుడిపక్కను వక అయిదువందలు యెడమపక్కను అయిదువందలు, బార్ర్కింద వక నాలుగువందలనూర్లమందిని. బారుగట్టి నిలిపివేసింది । రామ ।

87. అంతట యింతమందిని చంపిగాని మెరచీమల చందమన్నది ఈగలతోటి సమానమన్నది వీండ్లనుజంపిన ఫలమేమున్నది, శివ కేశవులకు శధమెంచినా రాజుయేడి చక్రవర్తియేదని, దండంతా పరిశోధించి, రాజుమీాద పడుతున్నదిపంది । రామ ।

88. అంతట రాజుమీాద వచ్చేసమయంలో, చేతిలోవున్నభయిరవుడు, ప్రాణమానము దాచనివాడు, విశ్వాసము మరువనివాడండి, రాజుమీాదికి రానివ్వకుగా భయిరవుండు సామాన్యుడుగాడు, జాము న్నర యుద్ధంబుజేసెను మూడోజాము కలసివచ్చెను పాపజాతియా బ్రహ్మదేవుడు అకుజించి మీాదేసెనక్కడ । రామ ।

89. అంతట రావుసత్తువా తిరిగిపోయెను, బాహుబలం బహు తక్కువాయెను, ఆ సమయములో పంది కుడికోర గుండెలకునింపెను, యెదురుకోరతో ఖండించిరి, జోడు రెండు తుండెములు నరికెను కొట్టినదాని చెండాడెనక్కడ కోపగించి తలత్రుంచివేసెను । రామ ।

90. అంతట నా యనతారం బెళ్ళెను, నరుల పజ్ఞ మాకెంత మాత్రమని, మీాదమీాద డీకొన్నదిపంది, మీాసముతిరిగిన మొనగా డెవడో నిలచి నాతో యుద్ధముజేయ డి, పిరికితనము గలవారెల్లనుతిరిగి పోయి మీాయిల్లలాగూడండి ॥ రామ ॥

91. ఈ విధమున బలికిన దాతారం, అరువయివేల దండుతో పంది సమానముగా పోట్లాడుతుంది, ఏనుగాను యేనుగులావండి గుర్రాన్ను గుర్రము పొడుగండి. పయిదుగులకు పయినుపొడుగండి ఎక్కడ జూచిన తండోపతండమయి దండతా నిండుకున్నది పంది ॥ రామ ॥

92. ఏనుగులబారుకు తిరిగింది ఏనుగులతొండములు నరికెను, ఏనుగులా గుర్రములనెల్లను గురిపుచ్చుకొని నరికివేసెను రాను-ను రాజుల నరికింది, దుర్గాధిపతులను జంపింది, అలవిదప్ప నా ధురంధరులను అరనిమిషములో చంపివేసెను ॥ రామ ॥

93. ఆ యుద్ధమందు ఏలాగువున్నది ఏనుగరక్తం పీనుగరక్తం కాలువలో పారుచున్నది, జబ్బీలు పీనుగులున్నూ, రక్తకాలవలో పారి పోతున్నది ఆ రణయుద్ధము నేనేమిజెప్పుదు, తొమ్మిదివందల గుర్రములండి, యెనిమిదివందల ఏనుగలండి. పదివందల మూర్ధాభిషిక్తులు పదునాలుగువందల రథములు, శూరులము లు పదునాలుగు వేయిలు నాలుగువందల జట్టీలవగా. నిమిషములో సంహరించింది ॥ రామ ॥

94. అంతట యెంతమందిని సంహరించినా యీగలకోటిసమానమున్నది, పీంక్లనుజంపిన పేరేమున్నది రాజుమీాద డీకొన్నది పంది, రాజుకు రాత్రిపగలు చావు లేనట, కత్తికఠారులతో చావు లేనట, గొప్ప తపస్సుచేసినవాడు, శివభక్తులలో దురంధరుండు, కత్తికిలింగము కట్టిన వాడు కర్రకులింగము కట్టినవాడు, ఆకాశంబున చావులేదు భూమియందున చావులేదు రాత్రిపగలు చావులేదు, యిన్నివరములు తపస్సుచేసి, ఈశ్వరుని అడిగియున్నాడు వక్కవరము వాడడుగ లేదట ॥ రామ ॥

95 ఆ సింహాద్రియప్పనికి మానసంబులో తెలిసిపోయెను ఏ జంతువతో చావులేదని జోడురెండు కొమ్ములతోబట్టు సాక్షాత్తు నారాయణమూర్తి ఆదివిష్ణు దేవరహస్యంచేరను అసురసంధ్యవేళయిటప్పను

పక్షులుగూళ్ళకు వచ్చేటప్పుడు, పిల్లలు పాలు తాగేవేళలో రాత్రిగాక పగలుగాకుండా, మైక్యమంది డీకొన్నది పంది ॥ రామ ॥

96. డెబ్బైరెండు నగరులలోపల, అరవైనాలుగు గడిపందులు నన్నూటికి పులిసింహాములు, నడమజేసుకొని కొమ్మ్యూత్రపంది, రాజు యేడి చక్రవర్తియేడని దండంతా కలయా తిరిగించి, వానియొక్క రథముమ జూచింది, రథముమీదను పడదుమికింది ॥ రామ ॥

97 రథములు యిరుసులు విరుగగొట్టెను రథచక్రములజూర్ణము జేసెను, కాటిసురుములు నురమినట్లుగా, పిడుగువచ్చి పైమూకినట్టుగా మహాయుద్ధము జరిగెనక్కడ ॥ రామ ॥

98. అంతట పిడుగువలె పైబడిందవతారం, వురుము మెరుపులు మెరిసినట్లుగా రాజుమీదనే పడదూకింది, సాయంకాలము గావచ్చినది కార్తవీర్యార్జునను మహారాజునకు రాత్రిపగలు తెలియదాయెను, నిర్జీవుండయి రథముమీదను, ఏమిశోచక నిలిచిపోయెను, ఆసమయము లోన యవతారమూర్తి, పన్నెండుమంది కొచ్చిమాకులున్న, పట్టుపట్టి కూలద్రోసింది, అరువైయిద్దరు జట్టిలాను, అరికాళ్ళను నరికివేసింది పన్నెండుమంది పట్టపుదొరలను, ప్రక్కన వేసుకొని సంహారించెను, వెయ్యేనలుగురు వెంమదొరలను యడమకోరతో ఖండించింది నాలుగువందల జట్టిలాను పదుముకిందనే నలిపివేసెను, పన్నిద్దరు పేరెల్లిన బంట్లను పనువడిగట్టుగ పడద్రోసించి, గడగడగడాయించెను, అందీ బావుల ఘువు మీదను, ఆడకుండా కార్తవీర్యుని, అద్భుతమైన లఘువుతోటి, సహస్ర బాహువులు తెగవిరికింది ॥ రామ ॥

99. కుప్పలించి పయిమూకెను పంది, చౌకళించి పట్టుపట్టిందీనవరంధ్రములు బిగబట్టింది, తనతొడలపైని తాచేరుకున్నదీ, జోడురెండు తుండెములు నరికెను, ఆగ్రహించి తలపిటికివేసెను, వానియొక్క రక్త బీజము, భూమియందునాపడకుండాను, ఒక్కొక్క రక్తబిందువునకు నూరేసిరక్కసులు పుట్టుదురట, ఇది ఆదివిష్ణుకే తెలిసియున్నదీ, ఆది విష్ణు సింహాద్రిఅప్పుడు, తమనాలుక భూమియందునా, పరచి కళ్ళం వెడల్పున పెంపు చేసెనట, వానియొక్క రక్తమాంసములు జిహ్వాయందు నాగ్రహించెనట ॥ రామ ॥

100. కార్తవీర్యుండను మహారాజును, క్షణములోనె హాతము జేసింది తక్కిన జనముల పారజూచెను, ఏవిధమున వున్నది అవతారం, సాక్షాత్తు నరసింహునివలెను, చూడశక్యముగాకున్నదీ, పందినిజూచిన మానవులంతా పరిపరివిధముల పారిపోయిరి, అందులోను బుద్ధిమంతులు వినుమనవారలతోను బలికిరి ప్రాణములుంటె మనమందరము బలుసు కూరతిని బ్రతుకవచ్చును జీవములుంటె యెటుబోయిన, జీవించి బ్రతు కుద మన్నారు ॥ రామ ॥

101. రారయ్యా వస్తాదులు మీరు అటువంటి కార్తవీర్యుని అర నిమిషములో చంపివేసెను, కొండనంటి యవతారము మీాదికి, గుండె తాలి మనము వెళ్ళగలేము, పందిగాదు పరమేశ్వరుండనిరి, పందిగాదు నారాయణమూర్తి, ఆదివిష్ణువు అవతారమన్నరు, నాలుగువైపులపారి పోయిరట. పారిపోయె మొనగాండ్లను జూచి పారిపోయె మొనగాండ్లు మాకు పక్షులతోటి సమానమన్నదీ, పుట్టయెక్కిన మొనగాడొక్కడు పాముతోటి సమానమన్నదీ, వెన్నుయిచ్చి పారిపోయినవాడు అన్న దమ్మునితో సమాన మన్నదీ, ॥ రామ ॥

102. కత్తికట్టి ఢీకొన్నవారిని, కదలకుండ వధియింతు నన్నదీ అంతట నాలుగువైపుల బారజూచెను, కోటవంక కన్నులజూచిందీ ॥ రా

103. కోట ముట్టెతో పడద్రోసింది, ఇనుపతలుపుల విరగద్రో సెను, కోటలోకి, వుప్పులతోటలోకి ఏకదారిగా ఏర్పరచింది, కోటంతా కలదిరిగిందండి, పిల్లవాండ్ల జోలికిపోదండి, ముసలివాండ్ల జోలికి బోదం డి, కోటలోను వెలగుదాడులేకు. ఆరాజు కొలువుదీరియుంటేటి దివాన్ ఖానా మేడలోపల, మూాడుగోజాలె మహా మున్నదట ॥ రామ ॥

104. అంతట డీకొని బోట్లాడుటకు ధీరులెవ్వరు లేకున్నారు, ఆ పట్టణమేలే రాజుతమ్ముడు, అయిదుబారల మనుజుడు వాడు, మున్నూ రేండ్లఆయువువాడు, గడ్డసాము జేసినవాడు, స్తంభము లింగముగట్టిన వాడు కుస్తీలో పేరెల్లినవాడు, అర్ధప్రాణం రెండు యందున, ఆశలేనిబలు వస్తాదండి, ఆదివిష్ణు సింహాద్రి యప్పుడి, పూాటిమీాదికొచ్చే సమయం బులో పన్నెండామడ ధవుడువెళ్ళెను, మళ్ళి తిరిగి వచ్చేటప్పటికి జన

మంతా భూమియందున పడిరి ఏనుగరక్తం పీనుగరక్త, ఏకకాలవై పారసాగెను, దురంధరులు వస్తాదులు చెల్లిరి, యెలమదొరలు ఏనాటికి చెల్లిరి, జెట్టీలందరు చెల్లిపోయిరి పసుగూపేక పరచినట్టుగా జనమంతా మరణాంతమైపొయ్యెను తనఅన్నగారు బోయిరి, యీ రణము చూచి సోమయ్యలింగమూ, శివశివ యిదియేమి వింతయని హరహరామన్యి స్లాగుజేస్తివా కోటలోకి వస్తున్నాడు, కోటలోకి వచ్చే సమయంలో, శంఖుచక్రగదా ధరుండయి, చదురుదీరి దివాణములోనా సాతొత్తు సింహాద్రి యప్పడు కొలువుదీరి కూర్చున్నదీ ॥ రామ ॥

105, అంతట ఏనుగులావు కొమ్ముపందిని, పారజూచిసోమయ్య లింగమూ, అదురుగుండె లేనివాడు, పిక్కబెదుగు లేనివాడు, మరినక్క వస్తాదయితె, ఇంతమందీహతమయిపొయ్యెనదీ మడమత్రిప్పని వస్తాదండి

106. అంతట పందిమీద డీకొన్నాడు, ఆత్తెరపేయమ్మాదియ్యా పరగటినిరిగే మృగజంతువవు, గంకిశ్లళ్ళు నమిలేటిదానవు. తుంగగడ్డలు తినేటిదానవు. పందియనగా మాకెంతమాత్రము, యింతమందినిసంహా రించితివి, యెవరికోసము గూర్చున్నావని, వెనుకరాను నాగరడేవెళ్లెను మేకుమణుగులా బళ్ళెంపట్టెను, అయిదుమణుగులా గొలుపట్టెను అంది చాపుల లఘువులతోటి, యవతారముకే దొరకకుండెను, నాలుగు జాములు యుద్ధముచేసెను, కోరదెబ్బ తప్పించుకొన్నదు గిట్టదెబ్బ తప్పించుకొన్నదు, ముట్టెదెబ్బ తప్పించుకొన్నదు, తప్పించుక బంటు మంచిలఘువులతోటి బంటు అయిదువందల నరుకులు నరికె, నక్క నరుకయిన నాటకున్నదట ॥ రామ ॥

107. చిన్నమెత్తు దెబ్బనాటదు, చింతాకెత్తు నరుకు దగులదు గదా భళ్ళున విరిగిపొయ్యెను, ఏనాడుపెళ్ళునవిరిగిపొయ్యెనో నిలువలేక సోమయ్యలింగము, అవతారములో బోరజాలక, ప్రొద్దుగూకితేనిలువ గూడదని, గచ్చుకోట దాపుచేసికొని తెల్లవార్లు బోర్లాడెనుబంటు॥రా

108. అంతట ఆదివిష్ణు సింహాద్రియప్పడు రారవోరి సోమయ్య లింగమూ, నరులలోన బహుదండివాడవు, అర్ధప్రాణము రెంటియం దునా, ఆశలేని వస్తాదువునీవు, నిన్నుచూచి మెచ్చలేదు, నీ తెగువమాఫ

పము చూచి మెచ్చితిని, అనేకవస్త్రాదుల చూచితి నీవంటివస్త్రాదును నేను యిలయందున చూడనన్నది, రారవోరి సోమయ్యాలింగమూ, నీ ప్రజ్ఞలు నీవు చూపుకుంటివి, నాప్రజ్ఞలు జూపింతునన్నది ॥ రామ ॥

109. ఏనుగులావు కొమ్ము పంది, వెనుకపాటునా లఘువుచేసెను గదగదగద గదాయించెను, అంబరవీథిని దండుతిరిగెను, ఆకాశముపయి యెగిరిపోయెను, లఘువుజేసి పయినాదూకింది, కుస్త్రీపట్టు నామె గదా యించెను, పట్టుబట్టి వస్త్రాదులింగమును, భూమియందుపడద్రోసింది ॥ రా

110. కుడియెడమ కోరతోపట్టింది, చంపడానికేమితిస్కరింపదు వినరోరి సోమయ్యాలింగమూ, నిన్నుచంప చేతులురావు, నిన్నుజంపనా మనస్కరింపదు, అరువై వేలమందిలోపలను, వక్కడే శూరుడవు నీవు, దినమున్నర యుద్ధముజేసితివి, కదిలితేను సంహరించెదను, మెదలితేను సంహరించెదను, ఒక్కమాట నిన్నడుగుతున్నను, సత్యముగా నీవు చెప్పుమన్నది, నీకు విద్యాబుద్ధి చెప్పినవాడు, చదువు సాధనం జెప్పిన వాడు శివకేశవులకు భేదముతెంచి, వీరశైవము యెవరు చెప్పిరి, ఆకుల గురువును చూపించితివేని ప్రాణములతోనే విడుతునన్నది ॥ రామ ॥

111. ఆమాటకు సోమయ్యాలింగమూ, యేమని మరితా చెప్పు తున్నడు, రావయ్య అవతారమూర్తివి, పందివనుచునే కల్పడమైతిని లోకములోని పంది వనుకొంటిని, పందివిగావు నాపాలిటి సాక్షాత్ పరమాత్ముండవు, నన్ను చంపితె యెంతమాత్రము, నాకు విద్యాబుద్ధి జెప్పినవాడు లింగమతము బోధించినవాడు, లింగధారణము జేసిన వాడు కులగురువు కోటయ్యాలింగమూ అతని తమ్ముడు, పిల్లన్నలింగం అతని పేరు కోటయ్యాలింగమూ ॥ రామ ॥

112. నాలుగుబారలు మనుజుడువాడు, వన్నారేం ఛాయవు గలవాడు నాలుగుబళ్ళ భోజనము, వాటముగల్గినచోటునాను, చటా లున నారాతిసును మానసంబున శివుని దలచేటివాడు, వానియొక్క పేరూ తలచితే గుర్రాలక్కడ నీళ్ళు తాగవు, యేనుగలు మేతా తిన వండి, పసిపిల్లలు పాలారగించరు ॥ రామ ॥

113. అంతట శేషాచల పర్వతమునున్న, సింహాచలపర్వతమునున్న, అహోబిలంబనే పర్వతమునున్నా, శ్రీశైలపర్వతమునున్నా, శోణాచల పర్వతమునున్నా, పంచఅయిదు పర్వతములున్న, యేక చక్రముగ ఏలుతున్నాడు, వానిపేరు కోటయ్యాలింగమూ, వినవయ్యా అవతారమూర్తివి, నీ వంటి అవతారములను, అనేకులను తెగటార్చిన వాడు, వానివధించి మళ్ళిన స్త్రీవా, వీరశైవ వికుతునన్నాడు వీరశైవము పుచ్చుకుంటి ననెను ॥ రామ ॥

114. ఆ మాటలు విన్నది యెవ్వడో, మా కంటికి చూపించిన దాకా, ప్రాణములతోనిను విడుపనన్నది, దాని రెక్కలకు తాడుకట్టెను రహదారిని నడుపించుచున్నది, అంతట ప్రొద్దుగూకనిచ్చింది, గూట దీపము పెట్టనిచ్చెను, ఝామునిద్రా బోటుచ్చింది, డెబ్బయిరెండు పలుగులతోటి, అరువైనాలుగు గడీపందులు, రెండువందల పులిసింహములు, వెనుకముందుగా నేసుకొన్నది, నాలుగుగుంపుల పలుగుల తోటి నాట్యమాడుతూ దవుడు జేసెను ॥ రామ ॥

115. బాటకనుమలు దాటివచ్చెను, దారుణమైన కనుమలు దాటిందీ మంత్రాలమ్మ కనుమదాటెను, మూడు కన్యాకనుమలు దాటిందీ మొద్దు గూనకములుదాటిందీ, చంద్రగిరి పర్వతములు దాటెను పద కొండుగాటీలు దాటెను పక్కరివాడ్డలమేనంటు వెనకుతూను దౌడాస్తున్నాది ॥ రామ ॥

116. అహోబిలంబనే పర్వతమునకు ... తీసుకవచ్చె ...కాని నారిసాముకునిరని. వెనుక వాడు ...న్నాడు ... ఐయ్యా సోము లింగమును, బౌతారం కన్నులచూపింది వారిహోక సోమయ్యా ... పారిబోతె విడవనునిన్ను, గురుద్రోహుడవు దుర్మార్గుడవు, గుడువైన చూపించనస్త్రీని, ప్రాణముతో నినా విడువనూడదు, గుడువైన చూపించనేత్రము ఇలయుండుననే యుంచనూడదని, చక్కనైనపుల్ల తోక తోటి, రెండు నేత్రములు తీసివేసెను, అంధుడవయి వర్ధిల్లు మన్నది ॥ రామ ॥

117. వెనుక పాటున సాగనంపెను, వృక్షమిటికే భవుడు వచ్చెను నాలుగున ... ... కోటక ... ...ది,

ముందరలగువున కొమ్మ్మాపంది, కోటమీాదనే పడదూకింది, నాలు గయిదుగా యినపతలుపులు, పట్టుబట్టి పడద్రోసివేసెను, రెండు మూడుగా మూనుతలుప్రలు పిండిపిండిగా నురుమాడిందీ, కోటలోనికి తిన్నగాబోయింది నాలుగువయిపుల పారజూచెను, యేనుగుశాలలు జూచింది, గుఱ్రాలుశాలలుచూచింది, వీటిచేతను మనకేమి భయమని యెంతమాత్రము పర్వాలేదని, దివ్యదృష్టిని పారజూచెను ॥ రామ ॥

118. కోటకయిన సరదారుండేపని, కొదవలేక పరిశోధించింది యెక్కడచూచిన యెవ్వరులేరు యెంతలెక్క వెదకినప్పటికి యెవ్వరు కన్నుకు కనపడలేదు, అంతట వారిమహల్ పరిశోధించగా మహల్ మీాద నిద్రిస్తున్నారు, జోడిద్దరు వారన్నదమ్ములు నిద్రించేటి దురంధ రులను కన్నులెత్తి పారజూచింది ॥ రామ ॥

119. నిద్రపొయ్యేవారినిజంపితే, దొంగలోయనిబోదురపను మ్రుచ్చితిపడ్డ చందమందురు, వారు కొలువుదీరియుండేటి. కచహరి చావిడిమహల్ మీాదను, కొల్వుదీర్చి కూర్చున్నదక్కడ ॥ రామ ॥

120. అంతట తెల్లవార వచ్చేసమయాలో అతనితల్లి పాపమ్మ లింగమ్మ కొమాళ్ళయిద్దరూ పడియుండగా కొమాళ్ళకన్నా ముందర లేచి అయిదుగురుదాసీలతోటి పసిపాటలు చేయొంచగలందులకు అం దరికన్న ముందర లేచెను ॥ రామ ॥

121. అంతట యేనుగులావు కొమ్మపందిని, పారజూచెను మునలివక్కడ, ఆత్తేరి నీయమ్మాదియ్యా యీా శివస్థలములోకివచ్చితివి, శివపూజలు చేసేటివారము శివునియందు భక్తిగలవారము, పిక్కరి టి రిపాలెం మాది, బిరుదుగలవపును పాలెంమాది, కబురుతప్ప వలా గువచ్చితివి, త్రియంమూడు నామములతోటి, తిరుమణి శ్రీచూర్ణం బులతోటి, దాని రెగువ నేనేమనిజెప్పుదు, వునుకదాటునా దాటిం చింది అయిదుమణుగుల బొత్రబట్టను, మూడుమణుగుల డాలుతోటి పెనుకాముందు మూసుకుంటను, మంచిగట్టి సమయాన పందిపయి ॥ రామ ॥

122. రెండుమూడు లఘువులజేసింది నాలుగయిదు గదుములు గదిమింది భూమినికాలు నిలువకుండను, అదాయించి కొమ్మువందిని రెండుమూడు చణుక చణికింది నాలుగైదుహోలలుచూపింది, నాలుగు వందలసరికినా, వక్కసరుకుపై నాటకున్నది, బల్లెంపెళ్ళు విరిగిపోయెను, ॥ రామ ॥

123. అంతట ముసలిదాని ప్రభావం యేమని చెప్పదుమా, అప్పుడా కొమ్ము పందిపై ఝూమున్నర యుద్ధముజేసినది విరిగిపోయి నాబల్లెంతోటి నలుబయి యాబయిదెబ్బలుకొట్టేను, దాని మానుషం జూచిందాతారం, మంచిదానవని మెచ్చుకున్నదట, రావే నీవు ముసలి దానవు బహుమందిని సంహారించితివి, నీ వంటి ముసలిదాననే యెన్న డైన గుర్తెరుగనన్నదీ ॥ రామ ॥

124. రావే నీవు ముసలిదానవు, నీవుగొట్టిన బల్లెంబోటులు, నూలబంతుల చందమాయెను బల్లెంపోటుల పర్వాలేదు, నిన్ను ముట్టుకోని నేనుగొట్టితే, స్త్రీహత్యను నేజెందిబోదును, స్త్రీహత్యలు మాకెందుకన్నది, నిన్నుజంపితే యంతమాత్రము, నీ కొమారుడు కోటయ్యలింగమూ, వానిమీద యుద్ధానికొచ్చితిని, వానిచేతిలోనే చెల్లునో నాజేతిలో వాడు చెల్లునో, పరమాత్మ కెరుకై యున్నది, వానికోసమై వచ్చితిననెను, ఆ మాటలు విన్నాదక్కడను, వెనుక చాటునా లఘువుచేసెను వేగిరంబుగా వెళ్ళిపోయెను, నడుములువిరి గిన చందమాయెను, యీశ్వరా యిదియేమిచోద్యమని యెన్నడైనను యిటువంటిమృగాన్ని, ఎక్కడైన చూడలేమా, హరహర యిదియేమి చోద్యమని, నిద్రించె కోటయ్యలింగమును, వెన్నుజరిచి తా లేపించింది ॥ రామ ॥

125. వినరోరి కోటయ్యలింగమా యెక్కడనుంచో కొమ్ము పంది మన యింటిమీదికి యుద్ధానికొచ్చెను, నీవు కొలువుదీరియుండేటి దివాణఖానలో చేరున్నది అది పందిగాదు పరమేశ్వరుడేమో, అష్ట కాలున తామరపద్మం పీవునాను వింజామరలండి, కల్వతోక నోటి చుక్కండి కన్నులాను చింతామణిగలదు, తిరుమణి శ్రీచూర్ణంబులు

గలపి శంఖు చక్ర గధాధరుండై, తొండ మొక్కటిలేదా మృగము, దొడ్డయేనుగంతా లావండి ॥ రామ ॥

126. తెల్లవారే సమయములో నేను పదిమంది దాసీలతీసుకొని పనిపాట్లు చేయించగలందులకు, పనిమీద నే వెళ్ళుతుండగా, దివానఖాన మేడలోపల, కొలువుదీరి కూర్చున్నదిపండీ, దాని నేను కండ్లజూచితి, ఆగ్రహించి డాల్ బల్లెంబట్టి ఝామున్నర యుద్ధంబుజేసితిని వెళ్ళవెళ్ళన విరిగిపోయెను, డాల్ నడిమికి తునకలయి పోయెను, దాని ప్రతాపము యేమని శెప్పేదు, అయిదువందల నరుకులు నరికినా, వక్క నరుకుపయి నాటదాయెను ॥ రామ ॥

127. నా యుద్ధము కన్నులజూచింది, రావేనీవు ముసలిదానవు యిలయందున నీవంటిదానిని, యెన్నడయిన గుర్తెరుగనన్నది నీకొమారుడు కోటయ్యలింగమూ, వానికోసమువస్తినన్నది, యుద్ధానికి డీకొని వచ్చింది, వాన్నిజంపితె కొడుకునందును చంపలేక తిరిగివస్తావా, కొడుకుగాదు గులాము వాడవు ॥ రామ ॥

128 ఆమాటలువిని కోటయ్యలింగమూ ఆశ్చర్యమునొందెను తనకేయిన పరిపురుషుని తనతమ్ముని పంపిస్తున్నాడు లేమ్మడా పిల్లన్న లింగం ఎక్కడో నుంచో తొమ్మిదండ్ల మనకోటమీదకి యుద్ధానికి వచ్చెను శివస్థలములోకి వచ్చినవాన్ని మనము చంపగూడదు జీవహింసచేయకూడదు కత్తిపొడిచిన పేరేలేదు కర్రాపపొడిచిన పేరేలేదు ఆయుధములలో [illegible] పనూనేడు, తొమ్మిదిమణుగుల గడతీసుకొని, జొన్నకోరలు విరుగగొట్టి మనతలగా తప్పించివేసి పంఘుఘూటికి పంపుమన్నాడు ॥ రామ ॥

129. అన్నమాటకు తప్పకుండను పిల్లన్నలింగము చలవచలా [illegible] విల్లరావడఘూలుగట్టను మూవుసిడి బాకుదోపను తొమ్మిదిమణుగుల గడబూని అయిదుమణుగుల డాలుపట్టను ఎగిరిపోయి పిల్లన్నలింగము పందిమీదకి పరుగున వెళ్ళెను ॥ రామ ॥

130. [illegible]దనిముందుగా చడాయించెను ఆత్తెరినీయమ్మాముండా శివస్థలమని తెలియవయితివి శివభక్తులమని తెలియవయితివి ధీకరింప

యింతచులకనబుద్ధి యెవరుచెప్పేరు చెల్లులా
ఆమాటలింటాది బాలరోమగువా సన్యాసి
దండమురా మాయన్న చాలదండములు మాయన్న
పండిండేండ్లు వ్రతము నేపట్టితిని రా.
నేగడిపి పుట్టినిల్లాకు చేరవస్తునురా మా.
చెల్లులన్నామాటకు సంతోషమాయె రా.
అగ్రహారముతాను చేరవచ్చెనుగా స.

వ. సన్యాసమ్మ వచ్చేరాకలు యెవరుచూచినారు అంతే ఆడబిడ్డలు అక్కమ్మ నరసమ్మ భాయిస్నానమునకువచ్చి యుంటుంది యీవచ్చే దాయి మనసన్యాసమ్మ అని సకలమయిన సంతోషముతోను తల్లి బాలమ్మవద్దకువచ్చి యేలాగున చెప్పతూయున్నాదింతే—

పాట॥ తల్లివద్దకువారు పగుగునెలతాను కుతుళ్లు
దండమే బాలమ్మ చాలదండములు బాలమ్మ
నీవుకలువుసేయనికోడాలు వస్తాయున్నాది దా.
నీముద్దుకోడాలు వస్తుయున్నాది దా.
సారిసామానుతో వస్తుయున్నాది దా.
వరహాలు సంపదలు తెస్తుయున్నాది దా.
మాకుసారియిచ్చి వదిన వస్తుయున్నాది మాయమ్మ
మాకుచీరలిచ్చి వదిన వస్తుయున్నాది దా.
సారెచీరెలతోటి వస్తుయున్నాది దా.
ఆమాటలింటాది అత్తయైతల్లి దా.
[illegible] దా.

వ. యీలాగున కూతుళ్ళు చెప్పడము తల్లి దాలమ్మ ఆలించి యేమంటాదంటే ఆనాడు పెళ్ళయిన మరునాడు పంపించమంటే పంపించనని రామినాయుడు పిలుపుకొయని కొంకదిగాదునా మీరుకూతుళ్లు అయి. కన్నతల్లితో హాస్యం చెప్పొచ్చినారాయని యిద్దరకూతుళ్ళకు—

పాట:- చెరొక్క మూతికింద బొడిచెనుగా దా.
యెవరిమట్టుకవారు వెళ్ళిపోతారు కూతుళ్ళు
అన్నకరిదాలమ్మ అదియారిపోను దా.
పాపికారిదాలమ్మ అదిపాపుకాను దా.
దుష్టకరి మేనత్త అదికోళ్ళికాను దా.
పాపికారికళ్ళతో వారిచూచింది మేనత్త
అన్నికరిదాలమ్మ యెమురెళ్లినాది దా.
అత్త రాకలుచూచి అతివగో బాల సన్యాసి.
చింగునాపాలిక తగ్గిపోయింది ధరపైన
అత్త పాదంబులకు దండంబులుపెట్టె స.
అన్నికరిదాలమ్మ దుష్టాత్మురాలు మేనత్త
చెంకేపి నాదగ్గరా అన్యాయరాలు దా.
ముద్దు పెట్టిందమ్మా ఆముూర్ఖురాలు దా.
చంకలో ఆబాల యేమనంటాది స.

వ, అవునమ్మ అత్త దాలమ్మ నామనవియొకటి గలదు. యింతక మునుపు యిద్దరుకొడళ్ళుగలరు వారుచూడగా కులముకూతుళ్లు అగదురు యిప్పుడువారుచూచిన యేమిటిఅంటారు అంటే తమ్ముడుకూతురు కాబట్టి ముద్దుమీాద యెత్తుకువస్తూయున్నదని—

పాట:- కోటిసంసారముకు పోరువచ్చునుగా మేనత్త
యత్తవే మేనత్త నను దించువమ్మా మే.
మంచిదని దాలమ్మ ధరయందుదించే దా.
ఆయత్తకోడళ్ళు యింటికొచ్చెనుగా ఆవేళ
అకంచుకంచములో పాలు అన్నములు దా.

వడ్డించే దాలమ్మ తినుమూనంటుంది ధా.
భోంచేయి నాతోను భోంచేయవమ్మా కోడాల
పుష్టిదీర అన్నములు భోంచేయవమ్మా కోడాల
ఆమాటలిన్నాది శాలరోమగువా సన్యాసి

వ. సన్యాసమ్మ యట్లాగున ఆలోచించుతూయున్నాదంటే ఇప్పుడు అన్నములు భోంచేసినట్లయిన మాకన్నవారికి యేమి జరగదు గావాలి. కడుపు కన్నముకూడా యివ్వకుండ తోలివేసినారు అని అంటాదని యీలాటిమర్మాలు పెట్టుచున్నదంటే అయ్యో! అత్తదాలమ్మా మా వొదినె పాపమ్మ ప్రయాణమునకు పాలు అన్నములు కట్టితే యీలాగ్ర హారము యేరువద్దను పుష్టిదీర అన్నములు భోంచేసినాను కాబట్టి అన్న ములయందున మనసులేదు అత్తా—

పాట:- నాకు ఆకలెయ్యాదత్తా అన్న మొల్లనుగా దా.
ఆపాలు అన్నములు పైకుంచినాదీ ఆశాల

వ, సన్యాసమ్మ తెచ్చిన ధనము యీనక్షన్ను పద్మాల్లు కొట్టులలో వేయగాను మిగిలిపోయిన సారి మూడు దినములు పంచిపెట్టింది. తన పరి చెల్లులు సన్యాసమ్మయందు ప్రేమచేత పదిహేను దినములురామన్న విడిచిరాడాయెను. సన్యాసమ్మ యేమి ఆలోచన చేసినాదంటే నాయీడు కోడువారు మీకన్నవారు యిచ్చిన సారి యేదంటే యేమనిచెప్పగలను అని అన్నవద్దకువచ్చి యేమంటూయున్నాదంటే—

పాట:- దండముర మాయన్న నీకు దండమురా మాయన్నా
నీవుయిచ్చినధనము యేదిరోరన్నా రా
పరుల కనిపించాని ధనము యేలనురా రా
నాయీడు నాజోడు నలుగురుకూడి రా
మీకన్నవారిచ్చిన మేడలేవంటే రా
బదులేమిచెప్పుదును చెప్పరోరన్నా రా
ఆమాటలిన్నాడు అన్న రామన్నా రా

వ. దివిలికోటకు గమ్ములపేరున జాబులు వ్రాయగా పదిమంది సాకల్లుచేసను నూరువేల వరహాలు పట్టించుకొని తమ్ములువచ్చినారు

ఏడుఅంతస్తులమేడకట్టినారు. ఆమేడదగ్గరను తల్లిపేరున తలంటిమంటపము ఒకటి కట్టించినాడు. కోనేరుఒకటి త్రవ్వించినాడు. ఈమూటిన్ని ఒక్కనారి ప్రతిష్ఠజేయించినాడు. ఈలాగున నెలాపది దినములు వుండిపోయినాడు. తరువాత—

పాట:—కుంనివాడూ కాడు నాలోడు కాడు మాయన్న
సాటడబ్బయిమాన్యాలు యేలుచున్నాడు మా,
యింతప్రేమ నామీద వీడకున్నదిగా అమ్మయ్యా
ఈవేళ ఈప్రేమ తీరగొట్టేనా అమ్మయ్యా
ఇన్నిదినమూలిచట నిలచిపోయినాడు రామన్న
మావొదినె పాపమ్మ యెదురుచూచునుగా పాపమ్మ
వుపవాసములువుండి చెంబుపట్టిందీ ఆబాల
చెంబుతో ఆపశువు నీళ్లుపట్టిందీ ఆబాల
ముసిడిచెట్టుకునీళ్ళు మునితపోసింది ఆబాల
చిగురాకుకొమ్మాలు చేతపట్టింది ఆవేళ
పెల్లునా ఆకొమ్మ జల్లునా విరచే ఆబాల
రాగోరిమాయన్న రమ్మాపిలచే ఆ
వెళ్ళినాడు రామన్న అతివేగమునసూ రామన్న
మనమొచ్చేత్రోవాలు నీవుచూడురన్నా రా
ఆవొచ్చేత్రోవాలు యెదురుచూచెనుగా రా
యిద్దరకీమధ్యమున సరికొమ్మపాతే సన్యాసి
యెందుచేతనుతల్లీయిట్లుచేసేవు చెల్లులా
పుట్టినింటికిత్రోవ మళ్ళిపోరన్నా రా
చెల్లెలూసన్యాసి త్రోవచూపెనుగా సన్యాసి
చెల్లులూమాటలు చెవులువిన్నాడు రా
తనఅన్న రామన్న మనసుయిరిగెనుగా ఆవేళ
తనచెల్లులూసాయ తిరిగిచూడడుగా రా
వచ్చెత్రోవలువట్టి వెళ్ళిపోతాడు రా

వ. మాయన్న హాస్తములలో పెంచిన ప్రేమ కొంచమైనవుందునో లేదోయని యాలాగున వస్తుయున్నాదంటే—

పాట:- పరుగుపరుగూవచ్చే అన్న కెదురుగా ఆబాల
దండమురమాయన్న నీకుదండమురా రా
యవ్వారివ్వనిసారి నీవిచ్చినావా రా
నామీదనీకింత కోపములుయాలా రా
నీవుయిచ్చినసారి నీవుతీసుకోరా రా
నీగర్భమున కనుకుంటే యిట్లుచేసేవా రా
ఆమాటలాలించి అన్న నాయన్న రా
నీకు యేమికావలెనమ్మా నాతోనుచెప్పు నాయిడ
నన్ను యవరుకొప్పచెప్పి వెళ్ళుచున్నావురా రా
ధరయందు చెల్లులను చంకవేసెనుగా రా
మేనత్తదాలమ్మ వద్దకేగెనుగా రా
దండమే దాలమ్మ నీకుదండమమ్మా రా
నాచెల్లులూ యిల్లాడ బాలయిల్లాడ మేనత్తా
నీముగ్గురూకొడుకులలో కొడుకానుకోవే రా
నీయిద్దరూకూతుళ్ళలో కూతురనుకోవే రా
మూడోదాయీ చిన్నకూతురనుకోవే రా
నీయిద్దరుకోడళ్ళలో కోడలనుకోవే రా
వప్పగించిరామన్న ప్రయాణమాయె రా
యేడు అడుగులుబాల దిగనాడతోసె స

వ. ఆహా! దైవమా మాయన్నకు యిదివరకయినా నామీద ప్రేమవిడువదాయెను. యీవేళనుండి మాఅన్నమతిలో నేను పడక పోవాలి నాయొక్క మతిలో మాఅన్న పడకపోవాలి అని—

పాట:- తనసత్యములు తలచుకొ సాధ్యములుపెట్టె ఆబాల
దివిలిపట్నముబాట పట్టియున్నాడు రామన్న
తిరిగిచూడక తాను వెళ్ళిపోతాడు రా
టవిలిపట్నముతాను చేరుకున్నాడు రా
ఆబాలసన్యాసి మేడకేగెనుగా సన్యాసి.

వ. అత్త బాలమ్మ యీలాగున పెంచుతూ యున్నాదంటే ముద్దాముస్నానముమ్ను బొట్టుకాటుకయున్న పాలు పరమాన్న ములు నేతినెయ్యిప్పడములతోను సకల శృంగారముతోను పెంచుకుంటూ యున్నాది, తనకుమాళ్ళుముగ్గురుకు ఏమిపనులంటే పెద్దవాడురామయ్య కచ్చేరిలెక్కలు చిన్నవాడుఅప్పన్న అవులుదొడ్డి లెక్కలున్ను నడిపి నాడు చెంచన్నకు యేమిపనులంటే—

పాట:- యింగ్లీషు తురకామ చదువుతున్నాడు చెంచన్న
కన్నడా అరివాము చదువుతున్నాడు చె.
కాపుచిన్న వాళ్ళాతో చదువుతున్నాడు చె.
రాజుచిన్న వాళ్ళాతో చదువుతున్నాడు చె.
యీసూకాలుచిన్న వాళ్ళు యేమిసంటారు ఆవేళ

వ. ఓరి అన్నలూ తమ్ములూ మనవియొకటిగలమ. ఆలించండి మనకంద్రులు చూడగా ముసలివృద్ధులైనారు. పనులుశాయలేరు యవరి గంద్రులు నౌకరికీ వాళ్ళము వెళ్ళుదము ఆమాట చెంచన్న ఆలకించి యేమంటాడంటే—

పాట:- మీతోను కొలువులకు నేనువస్తాను చిన్నోళ్ళు
నీకేమికొదువయ్యా కొలువుకొస్తావు చె.
24 మాన్యాలు నారితెచ్చిందీ నీభార్య
అవియేలుకోవయ్యా నీకేమికొదువా చె.
పన్నాల్గుకోట్టూలు పండబెట్టిందీ ఆనారి
నూరేండ్లు భువిలోన కరువుపెట్టినా చె.
మీసొమ్ములు బంధుగులు తిన చెల్లమురా చె.
ఆలాగు యీడువారంటుయున్నారు ఆవేళ

వ. ఆమాట ఆలించి చెంచన్న అవునయ్యా నా యీడువాళ్ళు వెండిబంగారముయేమికొదువ లేదు మాన్యాలుయేలుటకు అన్నతమ్ములు యున్నారునాకు యేమి తక్కువలేదుగాని—

పాట:- వేడుకకు సర్కారు కొలువుకొస్తాను మీతోను
సరదారు సర్కారు కొలువుకొస్తాను మీతోను
ఆమాటలిన్నారు ఆచిన్నవాళ్లు ఆవేళ

వ. అవునయ్యా చెంచన్న మేము వెళ్ళేటప్పుడు నీకో చెప్పితామని అప్పటికి పదిహేనుదినములు పూరుకొని ఒకరైనా చెంచన్నకు చెప్పక నౌకరికి వెళ్ళిపోయినారు. చెంచన్న ప్రొద్దుట యిస్కూలుక వెళ్ళేటప్ప టికి యవరు రావడము లేదు పదిగంటలుప్రొద్దుయెక్కె యెవరు రాకపో బట్టి చెంచన్న యింటికవచ్చెను. తల్లి దాలమ్మ జూచి అయ్యో! కొడుకా! యీవేళ వేగమొచ్చిన కారణము యేమి? ఆకలివేసెను. అన్నము పెట్టుమనగా పాలు అన్నములు మార్చినాది, పుష్టిదీర అన్న ములుభోంచేసి విడియంబులంది తల్లివద్దకువచ్చి యేమి అంటూయున్నా డంటె—

పాట;- దండమేనాతల్లి చాలదండములు దాలమ్మ
కొలువెళ్లితానమ్మ కొలువుకెడతాను ఓయమ్మ
ఆమాటలిన్నాది తల్లిదాలమ్మ దాలమ్మ
మన కేమికొలువురా కాపురాజులకు చెంచన్న
వెండిబంగారము యేమితక్కువరా నా
యీవెర్రి బుద్ధూలుయెవరుచెప్పిరు ఓకొడుకా

వ. అవురా చెంచన్న నీభార్య సన్యాసిగాల పద్మాలుకొట్టులు ధనము తెచ్చియున్నాది ఆధనము కొట్లు యిళ్ళల్ల యున్నాది. నూరేం డ్లవరకు కరువు పుట్టినాగాని యీధనము చెల్లదుకాబట్టి—

పాట:- మానుకోర కొలువూలుని మానుకోరా చెంచన్న
చీనదాయికోడలని కొలువెళ్ళితావా చె.
యీడైనకాంతాను పళ్ళి జేతునురా చె.
ఆమాటలిన్నాడు అపుడు చెంచన్నా చె.
అమ్మచిన్నపిల్లాయని కొలువుకెల్లాను ఓయమ్మ
సరదాకు సరకారు కొలువుకెళ్ళితానూ ఓయమ్మ
వేషుక్కా జాతివాడు కొలువుకెడతాను ఓయమ్మ

వ. అవురా కుమారా నీవు సరకారుకొలువుకొలిస్తే నీభార్య సన్యా సమ్మదేవి 24 మాన్యము గ్రామాలు అరణము తెచ్చియున్నాదికాబట్టి

పాట:- యీమాన్య రాజ్యాలు యవరు యేలుదురూ ఓకొడుకా
మానుకోరా కొలువూలు నీవుమానుకోరా చె.
నౌకరీమామకో మాన్యాలేలరా చె.
మాయన్నగమ్మాలు యాలాయున్నారు ఓయమ్మ
నేనువచ్చేవరకూ మాన్యంయేలుకోరా ఓయమ్మ
యంతజెప్పినవేళ నీవువినవేమి ఓకొడుకా

వ, తల్లిదాలమ్మ పెద్దకుమారుడు రామయ్యవద్దకు యేగి అపురా కుమారా మీతమ్ముడుజాతివాడు కొలువువెళ్లితాను అంటూయున్నాడు నేముయెంగచెప్పినా వినడు కాబట్టి నీవుచెప్పితే వినుకుంటాడు అనగాను రామన్న వెళ్ళి యీలాగున చెప్పుతాడు అంటే—

పాట:- మోమెత్తిమాట్లాడు నాముద్దుగాలా తమూడ
కొలువెళ్ళినావక— కారణముయేమీ తమ్మూడ
మనక్రిందకొందారు కొలువుయుండగా తమ్మూడ
కొలువెళుతానంటే పరువుతక్కువురా తమ్మూడ
మీయత్తవారికెంతా చిన్నతనమోరీ తమ్మూడ
మానుకోర కొలువూలు మాన్యం ఏలరా తమ్మూడ
పులకడాయేనువాడు పలకడాయెనుగా చె.
అన్నతో ఒకమాట పలుకడాయేనుగా చె.
కిందనున్న మోము యెత్తిచూడడుగా చె.

వ. "పూనుకొన్నవానికి పూసెందుకని" తల్లిదాలమ్మ వద్దకేగి అపునమ్మా యెన్నిచెప్పినా పల్లెత్తిపలకడాయెను కాబట్టి యవరైనా యేమీఅనవద్దు అని రామయ్య కచ్చేరీకి వెళ్ళిపోయినాడు. అటుమీద చెంచన్న యెటువంటిముస్తాబు అవుతూయున్నాడంటే—

పాట:- బంగారువన్నెలపేటీ పాగచుట్టెనుగా చంచన్న
జరిమాబుజలతాగు చాపుకట్టెనుగా చ.
ఆచంద్రహారములు ధరియించినాడు చ.
ఆగోవగ్రతాళ్ళన్ని ధరియించినాడు చ.
నొష్టకస్తూరిబొట్టూ తీరుగుంచనుగా చ.
మూడువందలురూకాలు పట్టుగున్నాడు.చ,



ముప్పాయివరహాలు గైనమునవుంచే చ.
తనతల్లిదాలమ్మ వద్దకొచ్చెనుగా చె.
కొడుకు ప్రాయాణము కళ్ళచూచిందీ దాలమ్మ

వ. యిద్దరుకుమార్తెలను బిలచి అవున్రా కూతుళ్లు సన్యాసమ్మను తీసుకరమ్మనమని చెప్పగా అలాగే సన్యాసమ్మవచ్చి అత్త దాలమ్మా! నన్ను పిలచిన కారణము యేమనగ ? అవునమ్మ సన్యాసి నీరాజు అనగా కొలువెల్లుచున్నాడు ఆ మాటలవినక వెల్లుతాను అంటూ యున్నాడు కాబట్టి నీవుపిగువదలి మూడుమాటలు ముచ్చటించినట్ల యిన కొలువులు మానుకొంటాడు కాబట్టి—

పాట:- తనరాజువద్దాకి తరలి వెళ్ళింది సన్యాసి
నీకుదండమోయినారా – నీకుదండమయ్యా నారాజ
నీకువందనమునారాజ చాలన దనము నారాజ
యిట్టిబుద్ధులు యవరుజెప్పెరో నారాజ
నీవు యవరుబుద్ధులుపట్టి కొలువెల్లుతావు నా.
మనకేమి తక్కువానీ కొలువెల్లుతావు నా.
వెండిబంగారంబు యేమితక్కువగా నా.
మాక్రింద కొందారు కొలువైయుండిగా నా.
కొలు వెల్లుతానంటె సన్యారా ప్రజలు నా.
అదిగాక నా తండ్రు బతికే గాని పెద్దికోనీ నా
నేను చిన్నపిల్లానాని కొలువెల్లుతావా నా.
నేను గాలపిల్లానాని కొలువెలుతావా నా.
నీకు పసుపు కాంతామీద ప్రేమలుంటే నూ నా.
నేను దేశాలుతిరిగినే రంభను తెచ్చాను నా.
నీకేడయిన చిన్నదానిని పెండ్లిజేతునుగా నా.
గొప్పింటపిల్లాను పెండ్లిజేతునుగా నా.
కొన్నవారు కన్నవారు కలుకొంటే నా.
అత్తవారిల్లాపై ఆసిపడిటివిగా నా.
నేనుతల్లిలేనిపిల్ల సన్నాసించి నా.
పన్నెపరికొప్పగించి కొలువెల్లుతావు నా.

మాటలూ చెప్పాతా శోకించెనేమి సన్యాసి
అన్నమ్మగోదాన అవుతూయున్నాది స
వలవలాకన్నీరు జలజలను రాలే స.
కన్నతండ్రీమానీ నినునమ్మినానూ నా
నాకు యెవరుదిక్కు లేరు నమగన్నతండ్రీ నా
నిన్ను చూడగలేక క్షణముండలేనూ నా
మనకు యింగ్లీషుకొలువాలు మనకచ్చిరాదూ నా
జాతివారు కొలువులకు మనమెల్లరాదు నా
మానుకో కొలువాలు నీవుమానుకోమ్మీ నా
నామాటవినవమ్మా, నమగన్నతండ్రి నా
దుఃఖసముద్రములోన నన్నుత్రోయ్యబోకు నా
తమాటలింటాడు అప్పుడు చెంచన్నా సెంగన్న
కౌగలించిబాలాను పట్టుకుంటాడు చ
చెక్కిళ్ళుపట్టూక ముద్దులాడెనుగా చ
పన్యాటచంగూకో కన్నీళ్ళుతుడిచే చ.
నీవింటివే ఓబాలా సన్యాసిచిలుకా స
మకువగు మగవారు కొలువెళ్లుతారు స
చేతకకు నెలదిరో కొలువెళ్ళుతాను ఓ
పైనాలు వేళందు అపుకాయకుమీ ఓబాల
వెంటతీసుకునన్నూ నీవెళ్ళవమ్మా నా
ఆమాటలింటాడు అప్పుడు చ.
వెంటతీసుకపోతే నవ్వేరు ప్రజలూ స
ఆమాటలింటాది కాలకో సుగువా స
యెత్తిన ఆమొకమూ దించుకుంటాది న
వులకకా పలకకా వూరుకుంటాది
వూరుకున్న బాలను యేమినంటాడు చ
మూడు నెలలకు నేను తిరిగివస్తాను ఓబాల
నీమనసు కోనన్నూ కలవులప్పించమా ఒబాల
కోపముకో సన్యాసి యేమానిపలికే స

నన్నే మిశలవ్వాలు మీరడుగుతారు నా
ఆడపిల్లనునీవు యేమిశలవునడిగెదవ్వా నా
కావుకావునబాల కంకటిల్లేను స.
ననువిడిచిపెట్టూట నాయంబుగాదు నా
భార్యమాటలువాడు చెవులవింటాః చ
ధరయందుబాలాను చంకవేసెనుగా చె
తనతల్లిదాలమ్మ వద్దకొచ్చనుగా చ
దండమూదాలమ్మ చాలదండములు మాయమ్మ
అబ్బమ్మనేనొక్క అందకరిపక్షి ఆగాలా
నీకన్నకూతులాగున పెంచుకోవమ్మ
మీకోడలూ కొలువులకు వెళ్లుచున్నాదిఓయమ్మ
నీకన్నకొడుకు యింటా వున్నాడనుకోవే దాలమ్మ
తల్లి అడ్డాలపై భార్యాను వేసే చె
బుద్ధిలేనిదాయి బాలతో మగువా స
తప్పుఒప్పులుకూడ కాపాడవమ్మా మాయమ్మ
నేనువచ్చినవరకు బాలా యిల్లాడా మాయమ్మ
తల్లికి ద దముపెట్టి జోడెక్కనాడు చ
యింటిలోనూ అడుగు అంగటను వేసే చె
యిరుగున ఒకముండ తుమ్ము తుమ్మెనుగా ఆవేళ
పంచలో ఆపల్లి బల్కనాగెనుగా ఆవేళ
కత్రిపిల్లలు రెండు కాళ్ళడ్డమాయెను ఆవేళ
వీధిలో ఏనుగులు యెదురాయెనేమీ ఆవేళ
పచ్చనీగరికాలో పాముడ్డమాయె ఆవేళ
సకినములు యావత్తు కళ్ళ చూచనుగా స
దండమోయి నారాజ చాలదండములు నా
యీవేళ ప్రయాణాం తప్పించమనెను స
చూడిమీ నారాజ సకినములు చూడు నా

పకీనములకు చంచన్న లక్ష్యపెట్టడుగా చ
కొలువులకు చంచన్న వెళ్ళుచున్నాడు చ
ఆబాలసన్యాసి యేమినంటాది స

వ. నావంటి సత్యవతిని విడిచిపెట్టి కొలువులకు వెళ్ళుచున్నావు. నీవు యెన్ని దేశములు తిరిగినా గాని కొలువులు దొరకవద్దని శాపములు పుచ్చి నన పెనిమిటియందు వ్యాధిచేసుకొని కల్లంపట నీళ్లు కార్చుకొని నన అన్న కట్టించిన గాలిమేడకు వెళ్లిపోయింది. తల్లిదాలమ, సహోదరులు, వదినెలు మర్దళ్లు చిన్నబోయి యవరిమట్టుకు వారు వెళ్లిపోయినారు. నంచన్న అడవిత్రోవపట్టినాడు. ధనము వుంటేను ప్రాణానికి హాని వచ్చునని తీసి మూటగట్టి యూరాగున రాజ్యాలు తిరుగుతాడు అంటె—

పాట:- కాకినాడత్రోవ బాట పట్టేనుగా చ
ఆకట్రా నౌకారీ తప్పించినాది ఆబాల
రాజమహేంద్రాము తావెళ్లినాడు చ
అందయిన కొలువ్వాలు తప్పించినాదీ ఆబాల
చన్నపట్నము కొలువు తావెళ్లినాడు చ
అందయిన కొలువ్వాలు తప్పించినాదీ ఆబాల
దేశములో లేనట్టి చోటు తిరిగెనుగా చ
యందయిన కొలువ్వాలు తప్పించినాదీ
పట్టికెళ్లినధనము చెల్లిపోయిందీ అమ్మయ్యా
తనవంటిలో హారములులమ్ముకొన్నాడు చ

వ. ఆ ర్తలోయున్న చంద్రహారము మాత్రము యున్నవి. తల్లి, అన్న, భార్యా చెప్పినమాటలు వినక వచ్చినాను నా అనుభవము నన్ను దొరకినది. యింక నేను తిరగబోయినది మచ్చ్యాల బందరు యున్నది వెళ్ళుతాను. కొలువులు దొరికినట్లయిన దేశములో ప్రజలు యేమనంటారంటే—

పాట:- నాభార్య సన్యాసిని సత్యరాలు యందురుగా ఓయమ్మ
పాపాత్ముఁ డందురు ప్రజలు నన్నిపుడూ ఓయమ్మ

తన భార్య సన్యాసిని యాడితలంచెనుగా చె
ఆపాలు అన్నములు భోంచేసినాడు చె
వాడద్ది పదిహేను వరహాలిచ్చెనుగా చె
మాయవాడామీద కూర్చునయున్నాడు చె
కదలింది ఆవాడ కాలావలెల్లి ఆవాడ
మత్స్యాలిబందరి క్రోవబట్టెనుగా చె
మూడుదినములాకు వాడదిగినాడు చె
బజారువీధులకు తానెళ్లినాడు చె
జోడునిమ్మాపంట్లు ఎంచికొన్నాడు చె
కచ్చేరిసావిడికి తానెళ్లినాడు
ఆపెద్దగానేరు కొలువైయున్నాడు ఆవేళ
కాలమ్మ దొరసాని ప్రక్కనున్నాది దొరసాని

వ, ఆచుట్టుప్రక్కల పంద్రెండుమందిదొరలు దొరసానులుకూర్చోని యున్నారు. యెంచి జోడునిమ్మపంట్లు నదురుపెట్టియేమంటూయున్నాడు

పాట:- సలాము దొరగారు సాపుసలాము దొరగారు
మారెత్తుసలాము యెత్తుకున్నారు దొరలంతా
యేవ్వూరు చిన్నోడ యేది నీభూమి చినవాడా

వ. యువరోగాని రాజకుమారుడు కావచ్చునని సరివక్కకుర్చీలు యిచ్చినారు. చెంచన్న సరిపైపున కూర్చున్నాడు—

పాట:- మీదేజాతి చిన్నోడా చెప్పమంటారు వారైన
అగ్రహారము మాదీకాపువారలమూ దొరగారు
యెందుచేతను నీవు వచ్చినావయ్యా చిన్నోడా
మీవద్దకొలువులకు నేను వచ్చితినీ దొరగారు

వ. ఓయీ చిన్నవాడా యేమి చదువుకున్నావు చెప్పుమనగాను నాపేరు నేను చదువుకున్నాను అని చెప్పెను.

పాట:- అపుడు చెంచన్న చదువులకు పరీక్షా నడిగే దొరగారు
యింగ్లీషు కన్నడతో మాట్లాడుతారు దొరగారు
అరవమూ తురకాము మాట్లాడు తాను దొ
మాటలకు ప్రతిమాటలు వప్పగించెనుగా చె

అప్పుడే దొరలంతా యేమనంటారు ఆవేళ
మనజాతివాడుకంటె యెచ్చుగా వుండే చె
నాలుగూ విద్యలు నేర్చియున్నాడు చె
నీవు యెన్ని సంవత్సరములు కొలువునుంటావు చె
యేడు యేండ్లు నేనూ కొలువు నుంటాను దొరగారు
యెక్కువకాకపోజు నేచెయ్యనయ్యా దొ
నాగిపట్టీ మూమీద వ్రాతలైనాదీ ఆవేళ
యేడు సంవత్సరములు వ్రాత లిచ్చెనుగా చె
కొలువోయి చెంచన్న మేస్త్రీకొలువోయి చె
అటువంటి నౌకారీ నేను జెయ్యలేను దొ
ఆలాంటినౌకరీలు మాయింటలేదు దొ
యింకేమికొలువహాలు కొలవొచ్చినావు చెంచన్న

వ. ఓయి దొరగారూ 24 కుంపినీపటాలములు వున్నవి. ఆపటాలములో పెద్దబాజీకొలువ యిచ్చినట్లయినా చేస్తాను.

పాట:- లేకుండ అగ్రహారం నేను వెళ్ళిపోతాను దొ
మంచిదంటాదొరలు సంతోషించెరా ఆదొరగారూ
నెల కైదువరహాలు బత్యాము లిచ్చే ఆగౌరిలూ
నెలకు పండ్రెండువరహాలు జీతాము లిచ్చె దొరగారు
యింకేలో చెంచన్న సంతోషమాయె చె
నెలబత్యఖర్చులూ నీకు యిచ్చాము చె
నీగెలువు తీరేవరకు జీత మిచ్చాము చె
జీతబత్యములతో కొలువులున్నాడు చె

వ. నౌకరీకాగానే విరివిగల అగ్రహారము అన్నపేరునజాబు వ్రాసినాడు. అన్నా మత్స్యాలుబందారిలో నౌకరీగాయున్నాను మీసమాచారములు వ్రాయుమని వ్రాసినాడు. ఆజాబులు అన్నరామయ్య చదువుకొని యేమిఅంటాడంటే నేను చెప్పినమాటలు వినకపోయినారు. చస్తే మివుంటేమి అని ఆవచ్చేజాబులు చించివేసి తిరుగ వుత్తరం వ్రాయు

లేదు. చెంచన్న అక్కడ నౌకరీలోయున్నాడు ఇక్కడ సన్యాసమ్మవారి సమాచారములు యాలాగున యున్నవంటే

పాట:- యన్నకూడూపెట్టి యదగ పెడతాది దాలమ్మ
పాలుఅన్నముపెట్టి నీడలుస్తాది దా
రోజుకు ముమ్మారు నీళ్లుపోస్తాది దా
వారాని- ఒకతొడుగు నగలు తొడిగెనుగా దాలమ్మ
హంసతూలిక పెసి పరుండబెట్టి దా

వ. యీలాగున అత్తదాలమ్మ పెంచుతుండగా కొంతకాలము నకు యీడు ప్రాయము యీలాగున అగుపించుతాదంట.

పాట:- చిగురుటాకులుబోలు చిగురించుతాపి హస్తములు
పెసరకాయలుబోలు వికసించుతాపీ నవ్రవేళ్ళు
అనేకమానదుమారెయు బిరుదులు బరువాయె బాలకును
సిరటిపోరులుబోలు అతినపె నొడలూ బాలకును
ఓరచూపులు బాలు వయ్యారినటకా స
రొమ్ములూ బరువాయె సోబనమొచ్చెయు బాలకను
నిమ్మపండ్లూలాగు స్తనలేర్పడెనూ బా
అణిముత్యము పేసు దానిపలువరసా బా
నల్లచీమలు బారు దానికంటుసులు బా
ఒసుగొరుకనడకాలు నిబ్బకలుసులు బా
కోకలజాలులుబోలు దానికంఠస్వరము బాలకను
హంసనడకలకును వయ్యారిబాల స.
నిండుపున్నమనాటు చంద్రుండుగాన ఆబాల
యీలాగుతనవయస్సు పెంపారగాను తల్లికిని
అత్తవారింటిలో యీడేరినాది ఆబాల
యీడేరిఆబాల యింటున్నాది స.
తనకన్యప్రాయముజూచి బాలరోమగువా స.
చంద్రునికి రాహువుగప్పినట్లుందీ నాబ్రతుకు
నాకర్మప్రారాబ్ధ మీలాగున్నదిగా దైవాము

నీనమనస్సులో గాల దుఃఖపడుతుందీ స
యీలాగు మరికొన్ని దినములెల్లెనుగా దైవామ

వ. సన్యాసమ్మ యీలాగున కృషించుచుండగా యున్నాదంటే యింటి పనులు, అంగటపనులు నాకోడుజాడవులు సుబ్బమ్మ, సూరమ్మ, కూలీ వాండ్లులాగున చేస్తుయున్నారు. ఇప్పుడు ఒక్కసోట వృూడగా వారు చేస్తూయున్నారు నాబ్రతుకు నేను బ్రతికినట్టు అన యనవనువచ్చి చేస్తారు—

పాట:— యిద్దగూ జాదవులు చంచలోయనుగా స.
చేతిలో గోరీ తీసుకున్నదిగా దాలమ్మ
సేరుబంగలు బట్టి ఏళ్ళ కెళుతుందే స.
చేతిలో గింజేలు లాగుకున్నదిగా దాలమ్మ

వ. కోడలా సన్యాసమ్మ నీవు యిటువంటి పనులు చేస్తావు. మీా మన్నవిందే సాగుతుంది దాసీలను పంపును. నీకేల యీపాలికాపు పనులు చేస్తావు పనియుకుండుమనగాను సన్యాసమ్మ యేమి అంటూ యున్నాదంటే—

పాట:— ఇప్పుడన్న మాట పలుకుచుంటావే నేను త్తి
అప్పుసుసీకేల వాయుకోవమ్మా కోడాల
ఆ గాలి మేడలకు వెళ్ళిపోయింది స.
మెడలో అగాల పెరుగుచున్నదిగా అగాల
తిండి వే కండాలు దేహములు పెంచే అగాల
యీలాగు మరికొన్ని దినములెల్లెనుగా అత్తయ్య

వ. ఒకనాడు పౌర్ణమివచ్చినది. పౌర్ణమినోములు నోచినారు. అత్త దాలమ్మ నేతికాయి నాలుగు సిండివంటలు వండి నాలుగు కూరలు అన్నము వండినారు. సన్యాసమ్మను యీలాగున పేట్టి పిలుస్తుయున్నా దంటే—

పాట:— నాకోబుట్టావు నాముద్దుగాల కోడాల
అరచేతిలోయున్న ఓనిమ్మపండా కో
అంబరానుండేటి ఓయమ్మిగి న్నే కో
పంజరానుండేటి నారామచిలుకా కో
కోడలునాదుండేటి వయ్యారిముగువా కో

భోజనానికి చాల ప్రొద్దులెక్కేను నాబాల
అన్నములు తిందాము నాబాల రమ్మి కోడాల
పిలిగాని నాతల్లి పరుగునొచ్చేను స
అధిక ప్రేమాచేత పెంచుతున్నాదీ దా
అక్కడికి మరికొన్ని దినములెల్లెపుగా అమ్మయ్య

వ. ఒకనాడు సుబ్బమ్మ సూరమ్మ యిద్దరు తోటికోడళ్లు నీలాటిబావి వద్దను చిన్నక్క సూరమ్మతోను సుబ్బమ్మ యేమిఅంటాదంటే అవునే సూరమ్మమన యిద్దరము పరయింటిబిడ్డలము సన్యాసి అన్నదమ్ముడు కుమార్తె కాబట్టి రెడుచూపులు అత్తదాలమ్మ చూస్తాయున్నాది. యింటిపనులు అంగటపనులు కూలివాండ్రులాగున చేస్తుయున్నాము. భోజనాలువద్ద విశ్వాసము చేస్తుయున్నాది. అనగా ఆమాట అలకించి సూరమ్మ ఏమిటి అంటాదంటే అవునేసుబ్బమ్మ మన కన్న వారింటనుండి వచ్చేటప్పుడు పట్యాటికొంగున పసుపుకొమ్ము తేవడం లేదన్న సన్యాసమ్మ పద్మాలుకొట్టులు వెండిబంగారము తెచ్చినాది అది తెచ్చిన అలంకారమున్ను తొడగి కట్టుచున్నాము అనగా సుబ్బమ్మ యేమిటి అంటాదంటే నిజమేగాని చెల్లులా యింటిలోపనులు దానికిచ్చి అంగటి పనులు మనముచేస్తే బాగుగాయుంటుంది. గాని ఆమాటలు సూరమ్మ ఆలకించి యేమి అంటున్నాందంటే—

పాట:- దండమే మాయమ్మ ఆమాటలన్నది సుబ్బమ్మ
సత్యవతి బాలాకు యిట్టి ధర్మము యింటిపనులు
ఆమాట లింటాది అప్పుడు సుబ్బమ్మ సు
కాదమ్మ చెల్లాల అత్త పడినేను సూరమ్మ
ఒకయిల్లు మూడిళ్ళు నేను కీతునుగా సూ
సూరమ్మ పంతాలు నీవు చూడనమ్మా సూ
యింటిలో సన్యాసి కూర్చునియుంటేను సూరమ్మ
కూలివాండ్రులాగు పనులుచేసేమా చెల్లాల
యిద్దరూ కోడళ్లూ యింటికొస్తారు కోడళ్ళు
నన అత్తదాలమ్మ మేడకొస్తారు కో
దండమే మాయత్త నీకు దండమమ్మా మాయత్త

ఆమాట లిన్నాది అపుడు దాలమ్మా దాలమ్మ
యేమర్ర కోడళ్ళు చెప్పమంటాది దాలమ్మ

వ. అవునే అత్తమ్మ యిన్నాళ్ళు సన్యాసమ్మ బాలపిల్లకాబట్టి యింటనున్నాది. ఇప్పుడు చూడగా మా సరిజాదవకానచ్చినది. ఇంటిలో పనులు అదిచేస్తే అంగటపనులు మేము జేస్తాము కాబట్టి—

పాట:- లేకుంటే మావంతూ మాకిన్యావత్తా దాలమ్మ
లేక దానినంతుపనులెల్లా నీవు సాయవత్తా దాలమ్మ
వూసెట్టి కోడళ్లు వెళ్ళిపోతారు కోడళ్ళు
అన్యకరిదాలమ్మ కనులచూచేను దా
సత్యవతిబాలాను పేరెట్టిబిలచే దా
పిలగానె సన్యాసి పరుగు నొచ్చెనుగా స
దండమే మాయత్త నీకు దండమత్తా నేనత్త
యేమికారణాలు అత్తదాలమ్మా మే
నీ కోటిజాదవులు వంతు వేసిరిగా ఆపనులు
వూసెట్టి యింటిపనులు చేయకున్నారు వారైన
ఆమాట లింటానె సత్యవతిరాలు ఆబాల
గుండెగుబులూను నెను కాళ్ళు గుదులాడెను బాలకును
యేబుద్ధికోచాక యేమాని పలికె ఆబాల

వ. అయ్యో అత్త దాలమ్మ యిటువంటి కారణాలు వస్తాయని నేను పనులు నేర్చుకుంటాను. అంటే యంతమాత్రము చేయవద్దు, అని ఆటంకము పెట్టినావు. కాబట్టి—

పాట:- నీకుదండమే మాయత్త చాల దండములే మాయత్తా
నాయందు కోపాలు నీవుంచకమ్మా అత్తమ్మా
నేను తల్లిలేని బాలాను అత్తదాలమ్మా అత్తమ్మ
నాచేత మీపనులూ కానేరవమ్మా దాలమ్మా
మాయన్నవద్దాకి కబురు లంపెను దా
దాసీలను పదిమందిని పంపించగలడు మాయన్న
కూలిచ్చి నాలిచ్చి చేయించుతాను ఆపనులు

మనకేమి వంతులే అత్తదాలమ్మ దా
వంతులన్నీ వారు కొలువు లున్నారు ఓయత్త
ఆమాట లింటాది అత్తదాలమ్మ గుడిసేటు
యఱ్ఱటికిళ్ళాకు యెత్తేకోపములు దాలమ్మకు
ఆనిత్యపేరంటాల్కు యేమనంటాదీ దా
కూలిచ్చి యీపనులు జేయించగలవా ఓబాల
నాకంటె కలిమివారు నీకన్నవారా ఓబాల
నీకన్నవారి స్వంతాము హెచ్చు చెప్పకుమీ ఓబాల
యింత హెచ్చుబలము గలవారైతేను ఓబాల
మూడు నెలలు కండపుడు నిన్ను దిగనాడే నాయింట
ఆమాట లిన్నాది బాలరో సగువా స
కన్నవారంటేను కలిగే కోపములు బాలకును
నాకన్నవారి బలిమి నీవెంచవద్దు నేనత్తా
ఆమాటలింటాది పాపిష్టిరాలు దా
అన్నికరి దాలమ్మ అదియారిపోను దాలమ్మ
నీకళ్ళకురక్తాలు మించివచ్చెనుగా స
తిండిచేకండాలు పెంచియున్నావు స
నీకన్నవారిబలిమి కండ్లచూతునుగా స
నీకన్నవారికలిమి కండ్లచూచేనూ ఓబాల
నీనుట్టింటిపంతాలు పంగించేవా నాతోను
కోపగించీతాను వెళ్ళిపోతాదీ దా
పంతగించీవంకు పారిపోతాదీ దా

వ. యిద్దరకూతుళ్ళకు యిద్దరుకోడళ్ళకు పిలచి నేనునున్న అలంకారములున్న చీరెలు రవికెలు తీసుకున్నది మయిలవస్త్రములు కట్టుటకుయిచ్చి ఆసన్యాసమ్మను పిలిచి యేమిఅంటూ యున్నాదంటే—

పాట:- అన్నకారిదాలమ్మ అదియారిపోను దా
పాపకరిదాలమ్మ అదిపాడుగాను దా
బంగారుపళ్ళెము చేతపట్టిందీ దా
రావమ్మకోడాల గమ్మా బిలచే దా

నీరాజు లేని శృంగారం యవరుచూసేరు కోడాల
బాలవిల్లవు కావు శృంగారించుటకు కో
పడుచుపిల్లావమ్మ నాణ్యాలెందుకు కో
నీవంటిలో నగలన్ని తీసియ్యవమ్మా స
సత్యవతీరాలు శాలగోముగువా స
ఆవిూయమర్మాలు యెరుగదాయెనుగా స
ఆవిశ్వఘాతుకురాలు మాటవిన్నాదీ స
నాపురుషుడూ లేల శృంగారంయూలా దైవాను
నారాజు లేనట్టి నాణ్యాలెందుకూ దై
దవనంటిలోనగలన్ని తీసియిచ్చేనుగా ఆగాల
మాంగల్య మొకాటి ఆర్తనున్నాదీ బాలకును
అప్పుడేమంటాది పాపిష్టిరాలు దాలమ్మ

వ. అపునే సన్యాసివంటిలో నగలన్నియిచ్చినావు యింక శతమానము ఒక్కటేయున్నది అదికూడా యివ్వమనగా సన్యాసమ్మ యేమి అంటాదంటే—

పాట:- దండనే నేనత్త నీకుదండనుమ్మా నేనత్త
నీకున్ని కరినోటంటగా యేలాగడిగితివే యీమాట
నీపాపికరిజిహ్వాదు యెందుకంటిదిగా యీమాట
కచ్చిదాలమ్మ యిమ్మనంటింది దాలమ్మ
నాప్రాణాలుబోయినా యివ్వనంటాది స
నాపుణ్యపురుషుడుకు యెందుకిస్తాను అత్తమ్మ
పురుకుపుచ్చుకోని పెరికివేసెనుగా దా
నిండుపౌర్ణమిమోము చిన్నబోయింది ఆగాలకును
యెత్తినాఆమోము దించుకుంటాదీ స
వలవలాకన్నీరు జలజలమువా లే స
కట్టుకున్నాచీరె లాగుకొన్నాదీ దా
యేడుమూళ్ళగుడ్డ తానుయిచ్చింది దా
నీవంతుపనులన్ని చేతామంటాదీ దా
ఆమాడలింటాది సత్యవతిరాలు స

వ. అవునే అత్తదాలమ్మ నావంతుకు యేమిపనులువచ్చినావి చెప్పవమ్మా యనగా. ఆమాటవిని పాపిష్టిదాలమ్మ యేమిపనులుచెప్పు తాదంటే

పాట:- అన్నికరినోరు అదియారిపోను దా
దాసిపాపిష్టిపలువరస ధరణిపైవ్రాలా ఓయమ్మ
ఆముద్దురాలతో యేమిచెప్పెనుగా దా
యేడుగురు సైదోళ్ళతో యేమిప్పెనుగా దా
యేడుదొడ్డెల్లు పేడ నీవంతుబడెను ఓ
యేడునావిళ్లుతుడుపు నీవంతుబడెను ఓ
యేడువాకల్లకల్లాపు నీవంతుబడెను ఓ
ఆమాటవిన్నాది మూర్ఛదులాయే ఆబాల
నల్లదబ్బలుపెరికి ధరణిపైబడియే బాలకను
దైవమా నానొష్టఫలము లింతేనా ఓయమ్మ
ఓఅన్నికారిబ్రహ్మ యింత వ్రాసేనా నానొష్ట
వలవలా కన్నీరు జలజలను రాలే బాలకును
యీకంటకన్నీరు ఆకంటబోసే స
కొండగొర్రిలాగ ఘోషపెట్టాదీ స
అన్నమ్మ శోకాన నోటు యున్నాదీ స
యేమిసేతును తల్లి యేగింపలేను దైవాను
నీఅన్నకరినోమ్మాలు యాల నోచితినీ దై
గోడుగోడున బాల ఘోషపెడుతాదీ స
కారినా కన్నీరుతో యేమాని బల్కే అత్తాతో
తట్టియ్యవోయత్తా కంపియ్యవత్తా మేనత్త
నీవు తెచ్చిన తట్టాలినాలున్నావా ఓ బాల
యెరు విన్వర త్తమ్మ అహ విన్వాటమ్మ అత్తమ్మ
యెడువు సరుకులు మాయింటాను లేవు ఓపడుచా
ఆమాట లింటాది బాలతో మగువా స

వ. అయ్యో అత్తమ్మ మాయన్న రామోటి రామునాయుడు రేడుబళ్లు, కొండచీపురులు. ఆరుబళ్ళు గీటుకంపలు నాలుగుబళ్ళు

యింటిచీపురు యిచ్చినాడు ఈసారి యేమి చేసినావనగా ఆమాట విని అన్నికారిదాలమ్మ పొరగటిపెంటలకు బోయి చిరిగిపోయున కాగితాలు తెచ్చి కొట్టులకు అంటించి సన్యాసమ్మను రెక్కపట్టుకతీసుకపోయి యీలాగున చూపుచున్నాదంటే—

పాట:- మన మాన్యభూములు పంట పోయెనుగా ఓ
సర్కారుసొమ్ములు బాకీయున్నాము ఓ
సర్కారు ముద్రలు చాల వేసేరా ఓ
అందులో నీసారీ చాల యుంచితివా అలనాడు
ఆమాయమాటాలు బాలకును చెప్పే దాలమ్మ
అప్పుడేమనంటాది బాలకో మగువా స.
దేనికో నేనిప్పుడు కసనజల్లెదనూ దాలమ్మ
యీలాగు తుడుపూలు నేను తుడగలను నే
ఆమాటలింటాది పాపాత్మురాలు రా
అన్నకరిదాలమ్మ పలుకుచున్నది ఒకపలుకు
నీకొప్పుజటలతో నీవుతుడరాదా స
జానదుకు గలాతో నీవు తుడరాదా స
నీ బారకుకొప్పులో నీవుతుడరాదా స
నీపమ్యాటుచెంగుచే నీవుచల్లరాదా ఆకసవ
ఆవలును ఆలించి ఆముద్దురాలు స
నట్టిరిగి వృక్షము గడ్డపడినట్లూ స
నిలుచున్న పాటూన ధరణిపై వరిగే ఆబాల
యేమిసేతుమ యింక దైవమంటాది ఆబాల
పాసగించి దాలమ్మ యేలుచున్నదిగా దా
నన్నన్న రామన్నకు మదియుందు దలచీ స
అన్నరా మాయన్న అన్నరామన్న రా
నీవు పెంచిన ప్రేమ యీనాడుచూడు రామన్న
నాడు పోతపాలుపోసి యేలపెంచితివి అన్నయ్యా
తల్లి చచ్చేటప్పుడు అన్నరామన్నా
ఆనాడు విషమూలు నన్ను పెట్టుంటే రా

నాకింతకష్టాము యెందుకొచ్చెనుగా అ
యీకష్టకాలములు నీవుచూచితేను అ
యీఅగ్రహారము నీవు తగలపెట్టుదువూ అ
వంశనాశనం నీవు చేతువన్నా రామన్న
సత్యవతీబాల సాగివచ్చెనుగా అ
ఆయేడుసావిళ్ళవద్ద నిలచెనుగా అ

వ. ఈపేడ యెలాగున తియ్యగలను. ఓనాడైనా అరచేతికో నా అలంకారములు పూననేరన్నిదానను ఈకఠినమైన పనులు ఏలాగున చేయగలను—

పాట:- ఈలాగు వర్ణించి దుఃఖపడుతుంది ఆబాల
వదినెరా మావదినే రానిపాపమ్మా పా
నీవయినఒకపని చెప్పనైతివిగా పా
పంతమాడిమాయత్త పనులు చెప్పెనుగా దా
వాదించిదాలమ్మ యీలజొచ్చెనుగా దా
అంతటిప్రేమాలు యింతకొచ్చెనుగా మావదినె
నాముద్దుప్రేమాలు అడవిపాలాయె ఓయమ్మ
నాకువుగ్గుపాలుబోసి నీవుపెంచినావు నాతల్లి
నాకష్ట కాలములు నీవుచూడరావా నాతల్లి
నాసిరీసింగారం నీవు చూడరావా పా
నాకు పెంచినప్రేమలు యికతీరినావి నాతల్లి
అన్నమ్మ శోకములు అవుతాయున్నాదిగా ఆబాల
వలవలకన్నీరు కారుచున్నదిగా బాలకను
గోడుగోడూబాల ఘొషపెట్టెనుగా అ
నానొష్టలికతాము నుదిపితె చెడిబోదు దై
ఆయుష్యయీశ్వర్యులను నిలచుకున్నదిగా అ
దైవామాయీనాటికి యింతజేసితివా ఓయమ్మ
యీజన్మకెరిజన్మాముయీలబుట్టితినీ ఓ
నన్ను పెంచినవాడా నాప్రాణనాథా ఓరాజ

నావక్క భోగట్టు నీవుచూడగమ్మా నా
నేనుతొక్కె భూదేవి తోడుగావమ్మా ఓయమ్మ
మా కోటిసూర్యునికి దండమంటాది ఆ
ఒంగోనిఆపేడ యెత్తబోయెనుగా ఆ
సత్యవంతురాలూ సత్యాలుకలది ఓయమ్మ
తా బేలువర్ణాన తగ్గుచున్నదిగా ఆపేడ
కప్పలాగునపేద దా ఎగ్గుతుంది ఆపేడ
కొండల్లపొడుగూన కొట్టుపడుతుంది ఆపేడ
తనజాని జేసికురులాశో తుడువబోతాదీ ఆతల్లి
ఆపుణ్యవతిపుణ్యములు యేగలాయెనుగా అమ్మయ్య
ఆయిష్టయిశ్వగలు సామాముల్లెరి ఆవేళ
గాలిదేవుడువచ్చి తుడిచిపోగొట్టె ఆవేళ
వరుణదేవుడువచ్చి కల్లాపుచేసే ఆవేళ
అత్తారుపన్నీరు జల్లినట్లాయే ఆవేళ
కస్తూరికల్లాపు లేసినట్లుండే ఆవేళ
తనవంతుపనులెల్ల తా జేసుకోని ఆతల్లి
అత్తచెప్పినపనులు చాలించుకోని ఆతల్లి
ఒకనోజుపనులెల్ల ఒకగడియాయందూ ఆపనులు
నలుగురుపనులెల్లా ఒకర్తె జేసే ఆబాల
నిండుపున్నమునాడు చంద్రుడులాగు ఆ
అత్తనద్దకువచ్చి అతివినోబాలా స
నీకుదండమే దాలమ్మ మముగన్నతల్లి నే
నీవుచెప్పినపనులు చేసివస్తినిగా అత్తమ్మ
నాఆకలికడుపూకు అన్నములుపెట్టు అత్తమ్మ
ఆమాటలింటాది గుడిసేటుఋుండా దాలమ్మ

వ. ఆమాటవిని అత్తదాలమ్మ నిలుచున్నపాటున నిర్ఘాంతురాలై అక్కమ్మ నరసమ్మ యిద్దరమాత్తలను పిలిపించి సన్యాసి యీవేళమన

యేడుదొడ్డెలు పేడ కసవ తియ్యవెళ్ళింది తీసిందో లేదో చూచి రమ్మనగానే—

పాట:- అమ్మక్క నరసమ్మ చూడబోయేరు ఆవేళ
ఆతల్లిచేసినాపనులు కళ్ళచూచిరిగా యిద్దరును
చెక్కటాచెయిజేర్చి చిన్నబోతారు వారైనా
అయ్యయోమనతల్లి యింతన్నికారి ఓయమ్మ
ఆసత్యవతిపనులెల్లా నేము జేతుముగా ఓయమ్మ
యీపుణ్యవతితల్లిని యేలుచున్నదిగా మనతల్లి
యిందదుష్టకారిని యన్నదు చూడముగా ఓయమ్మ

వ. అయ్యయ్యో! చెల్లెలా! యీవేళనుంచి సన్యాసమ్మ వంతు పనులు మనము జేతుము నని వస్తాయున్నారు. తల్లిదాలమ్మ నద్దకు వచ్చి అవునేమాయమ్మ మావదినె సత్యవతి పేరంటాలు సన్యాసమ్మ కాబట్టి—

పాట:- దాసివంతుపనులెల్ల నేము జేతుముగా ఓయమ్మ
ఆసత్యవతిపనులెల్ల నేము జేతుముగా ఓయమ్మ
ఆమాటలిన్నది పాపాత్మురాలు దాలమ్మ

వ. అవునురా కూతుళ్లు సన్యాసిని నేను యేలుచుంటే మీరు దాసి వంతుపనులు చేసారా యని దగరకు పిలిచి—

పాట:-అపడుచు నాసవతికి నేను యేలుచుంటే కూతుళ్ళు
దాసిపక్షముమాట లాడుచున్నారా మీరయిన
పాలు అన్నముతిసి మరికరించేరా మీరయిన
నెయ్యి అన్నముతిసి కొవ్విపోయినారా మీరయిన
నామాటమీకింత లక్ష్యంబులేదా కూతుళ్ళు
పేరుకొక్కమూతి కుందపాడిచెనుగా దాలమ్మ
లంజపిలమిడాసి చాలతిడుతుంది దాలమ్మ
యునిమట్టుకువారు నెళ్ళిపోతారు కూతుళ్ళు
ఆబాలసన్యాసిని చేరపిలచెనుగా దాలమ్మ
యీదవడ ఆదవడ చేరగొట్టింది దాలమ్మ
అద్దటుంపుచెక్కళ్ళు కందుచున్నవిగా బాలకును

శ్రీహరీయున్నాది నవ్వుచున్నదిగా ఆబాల
ముండాని సవితాని కోరితిడుతుంది బాలకును
ముండంటూ ఆబాల మండిపడుతుంది సన్యాసి
ముండానిట్టకే పాపిష్టిరాలా అత్తమ్మ
నీవు సవితాస తిట్టకే దురాత్మురాలా దాలమ్మ
మీాయన్న రామూరు నినుచెప్పగలేదా ఆపనులు
మీానదినె ముండయిన నినుచెప్పలేదా ఆపనులు
మీాయమ్మ నాగవతి నినుచెప్పలేదా ఆపనులు
మీాయమ్మ నాయారాలు నినుచెప్పలేదా ఆ
యనరబ్బసామ్మ నీవుతిరవచ్చినావు ఓబాల
కూర్చుంటె నీక్రింద యవరు చేసేరే ఓబాల
ఆమాటలాలించి బాలకోపగువా స
నాకన్న వారిని నీవు తిట్టకోయత్తా దాలమ్మ
ఒకరోజునీ ... దాహమెరుగరుగా
యవనిసామ్ముతోంటే వారు పుడుతారు అత్తెమ్మ
మాటమాటకు నీవు కన్నెరనరోషు అత్తెమ్మ
నీవాడినా మాటలు వారు వింటేను అత్తెమ్మ
ఊనిరీవిగల అగ్రహారము మండిపోతుంది దాలమ్మ

వ. అప్పుడే దాలమ్మ నాకన్నవారిని యెందుకు తిట్టుతావు అదిగాక నన్ను ముండంటూ యున్నావు. నీగర్భములోను యెందుకు కుమారుడును కనుకున్నావు నట్టి గొడ్రాలువు అయివుంటే కాగూడదా. తిట్టిన దానవు నన్ను తిట్టరాదా కొట్టినదానవు నన్ను కొట్టరాదా అనగా విని దాలమ్మ ఏమంటాదంటే—

పాట:- చెప్పినాపనులన్నీ నీవుచేయులేవా సంన్యాసి
ముండంటే నీకింత కోపంబు గలిగే స
అన్నంటె నీకింత కోప మొచ్చెనుగా స
మూడు నెలలు కండపుకు నిను పెంచినాను స
మీాకన్న వారిగొప్పలు నీవు చెప్పబోకు స
నాకన్న వారు చేసిన తప్పేమికలదూ దాలమ్మ

వ. అదిగాకనుమాయన్న మీయింటిలోదిగనాడేటప్పుడు తప్పవచ్చిన
వేళ కాసుకోమన్నాడు చేయనేరకపోతే చెప్పుకోమన్నాడు కాబట్టి—

పాట:- ఆనాడుమాటలు ఈనాడు లేవా దా
కొన్నవారూ కన్నవారానుకుంటే దా
చిన్నప్రాయమునాడు యెత్తొచ్చినాను నా
పసిబాలమీదాప పంతాలు ఏలా దా
ఆమాట లిన్నాది అన్యాయరాలు వా
అప్పుడేమనంటాదీ వాపిట్టిరాలు నా
నిన్ను చిన్నప్రాయమునుండి చాలా పెంచితిని సన్యాసి
నీవు తిండిచే కండాలు చాలా పెంచితివి స
నీకళ్ళకు కాముబము కప్పియున్నదిగా స
యీడేరీ నాకోసు పంతగించవు స
నిన్ను పెంచిన ఋణము యిచ్చుకుంటాను స
పడితేసు యీవేలిక నీవు పడరాదా స
లేకుంటే యీమనువు తప్పకోరాదా స
వాలెన్ని కరీమాట యాలాడరావు ద
నాకిచ్చక పోస్తే అత్తాఅన్నము పెట్ట —
ఆకలైయీవేళ వంటకాకు స
కోమటింటికెనుషా కొంచెం తాను స

వ. అవునమ్మా అత్త దాలమ్మా స్నానములు పేవు సీకాయ అమ
గాలు యిచ్చినట్లయిన స్నానములు చేసి వస్తాను కాబట్టి సీకాయ అమ
గాలు అడిగిన మాటలువిని అత్త బాలమ్మ నేమియంటాదు అంటే—

పాట:- యీనాడు సన్యాసికి పెండ్లి దా
నలిపిపసుప్రామట్టి చెంబులో న్నా దా
గలన్నా పదినుసూలు నీవుతీసు కెళ్ళి స
సీకాయఅమశాలు నీవుతీసుకోళ్ళు స
యఱ్ఱమన్నాపసుపు కుంకమిస్తాగి దా
కనులారచూచింది బాలకోమగువా స

వ. అవునే బాలమ్మ మాయన్న రామినాయుడు నేనువచ్చేటప్పుడు

సారినామాను యేడుబల్లు పసుపు కుంకమున్ను ఆసుబళ్ళుసీకాయ అమ
శాలు ఇచ్చినాడుగదా—

పాట:— అటువంటినాసారి యేమాయసంన్యా దా
యుర మన్నుకుదాగ నన్నువాసేనా వామ
అన్నికరిచేతుల యెగ్గావిస్తావి మాయ త్త

వ. అవునే సన్యాసి నీవు తెచ్చిన పుంటనిజమేగాని—

పాట:— పద్నాల్గుకోట్లశ్శ సారెయున్నాదే ఓగాల
నీవు తెచ్చినసారి యపరినడిగేవు ఓ
నీయిష్టమయితే యీయింట నీవుండరాదా ఓ
కష్టమయితే యీమనువుతప్పుకోరాదా ఓ
వాడినాకన్నీరు వంతబయవల్ల ఆగాల
తనఅల్లు పాయించిన కోనేరుకేగె ఆగాల
గంగిగోవ్రాపెడ చేతబట్టింది స
నాలుగుభాగములు గావించినాదీ స
అవిష్ణు యీశ్వరలంది స్తోత్రిలుచేసె స.
కవిలేశఃనతక్షిస సం చుకున్నదిగా ఆగాల
తొకా-నామాదేవి సంగావమ్మా యీవేళ
మాకేటేసూర్యుడా ద డంబునీకు దైవాను
నీనాడుపిల్లాగా ఆపదమాన్పండి మీరింతా

వ. యీలాగున సత్యవతి సన్యాసమ్మ స్తోత్రములు చేసి భారస్క—
భాగములు యేర్పాటుచేయగా—

పాట:— ఒకవంతెపట్టాడు గంధమేనా ఓయమ్మ
ఒకపంతు పట్టాడు పసుపాయెనాదీ ఓ,
ఒకవంతుసీకాయ అమిళాయనుగా ఓ.
నాలుగూభాగము కుంకమైనాదీ ఓ

వ. సీకాయ అమళాలతోను సిరస్నానము చేసి పసుపూ గంధము
పైబూసుకోని మానల్లిపేరున తులసినుండపము మానుష్న రామన్న
కట్టించియున్నాడు గనుక గంగతీసుక వెళ్ళెదమంటే చెంబులేదాయను
పరమ్యాదుచేఁబూ ధరణిపైపరచి యీలాగున అంటూయున్నాదంటే

యీచంగులోగ [illegible] కష్టమయిన ధరయందు [illegible]రకుంటునట్టియిన నారాజు స[illegible]వంతుడు. నేను పాపాత్మురాలను అనిగంగ యేప్రకారం మాటగట్టుకొని యున్నాదంటే—

పాట:- వెంగుళ ఆగంగ [illegible]రకుంటేను [illegible]
[illegible] నారాజు పుణ్యపురుషుడు [illegible]
[illegible]లో నేనొక పుణ్యవతినమ్మా [illegible]
వే దుర్దోసులు గంగ [illegible] సన్యాసి
ధరయందు [illegible] [illegible]
[illegible]
[illegible] ఆగంగ [illegible]
[illegible]
పుచ్చుకున్నాదట [illegible] [illegible]రాలు [illegible]
[illegible] [illegible] [illegible]
[illegible]
[illegible] [illegible]
[illegible] దాలమ్మ [illegible]

వ. ఈముండ [illegible] [illegible] [illegible] అని [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]ములో అన్నములు [illegible] [illegible] [illegible] [illegible] [illegible]—

పాట:- క[illegible] [illegible]
[illegible] [illegible] [illegible]
[illegible] [illegible]
[illegible]
[illegible]పలమ్మటూగు [illegible] [illegible]
[illegible]
[illegible] [illegible]
[illegible]ముగిన [illegible] దా
[illegible]

బోలీల్లో ముచ్చె పంచలుంచిందీ దా
సత్యవతిగాలాను చేగబిలిచిందీ దా
ఈపాలుఅన్నాలు భోంచెయ్యరాదా సన్యాసి
ఆపుణ్యావాతీగాలా కన్నులచూచిందీ ఆగాల
ఆ చుగురిగి ఆమన్న నీటవడినట్టూ ఆ
నక్షిగినృత్నాము గడ్డిపడినట్టూ ఆతల్లి
దబ్బునా ఆస్మమూర్చాదులాయె ఆతల్లి
ఊకంటకన్నీరుపు ఒకంటబోసే స
తినఅన్న రామన్నకి తలచిశోకంచే స
న [illegible] ప్రాణను వర్ణించుతాది స
[illegible]గునగాల శోక మొందనుగా ఆగాల.
కాపు కాపుర బాల కంకటిలైనుగా ఆబాల
నలువలా శోకించె గాలకోమకువాస
తినపొందు [illegible] మొలకప్పినట్లా ఆవేళ
[illegible] ధరియుంకుబిరి కే ఆగాల
[illegible] దాలమ్మ దా
[illegible]
ఆమాట [illegible] మగువా [illegible]
పంపె [illegible] దండుము [illegible]
[illegible] గట్టి [illegible] దా
[illegible] పడకమ్మా చిన్నపిల్లనుగా [illegible]
[illegible] మొందా [illegible] నంగానమమ్మా దా
ఆమాటలింటాది అపుడన్న కారీ దా
యింకశోకం [illegible] అన్నాలు నేనుయివ్వలేను ఓగాల
శోకం [illegible] యీమనువు తప్పకుంటావా స
ఆమాటలింటాది పుణ్యాత్మురాలు స
ఆగద్రపురుకువంటి దేహం వాడిపోతుంది బాలకును
అత్తగారిదివాల మూలగడిచేను ఆతల్లి



వ. అవునే అత్తమ్మ మాయన్న రామోతిరామినాయుడు ఈలాటి సారి యిచ్చినాడా ముతకబియ్యము యాభైగరిసెలున్న సన్నబియ్యము నూరుగరిసెలున్నా ఆలాటిసారి యేమాయెను అనగానే ఆమాట అత్తదాలమ్మవిని అవునే సన్యాసి చనువుగోవస్తే వున్నమాటిపోయినట్లు అంటూయున్నావు నీవు తెచ్చినసారి నిజముగాని కంపనీకా [illegible] దాలో యున్నదిగాబట్టి—

పాట:- మాటిమాటికినాతో వాదించుతావా సన్యాసి
యిష్టము లేసిన నువ్వు యీలావుంటావు స
కష్టిబెట్టిన మొగుడికి వదులుతారాదా స
హరిహరీ యన్నాగాని [illegible] అగాల
శివశివాయన్నాగాని [illegible] అగాల
ఆగోసీలు [illegible] వేటబట్టినను [illegible]
యినను యివరి చెప్పినా [illegible] వుపోతుంది వైనాము
[illegible] వుపోతుంది వైనాము
అత్తయిచ్చినసారికి [illegible] యన్నావు సన్యాసి
తనపమ్యాము చంగుచె [illegible] అగాల
కన్నెముకట్టినా [illegible] అగాల
ఆగాలిమేడలో భోజనమువ్వంచి [illegible]
యింతవంటి భోజనము [illegible]
యీఅన్నకరిగి జనము [illegible]
[illegible] మ్మరీయీరన్న [illegible] అగాల
[illegible] మ్మరీయీరన్న [illegible]
[illegible] యమ్మయ్య యీలోచి [illegible]

వ. యెన్నడు రానిదానవు ఈ వేళవచ్చి [illegible] [illegible] యేమి [illegible] యున్నావు [illegible] యీవ త్తమానము [illegible] సంసారము [illegible] అని ఓరనాయన! [illegible] బోలీలు [illegible] మున్నది. కాబట్టి—

పాట:- అక్కమ్మరీయీరన్న పలుకుచున్నావు ఒకపలుకు
యిందాక మీయత్త లీసు [illegible] బోలీలు

యిప్పుడేడు బోలీలు అడుగుచున్నావు [illegible]
యిదియేమి దోద్యాము చెప్పుమంటాడు వీరన్న

వ. అవునా వీరన్నా ఈవేళకార్తీకపౌర్ణమి నోములుకాబట్టి [illegible] లకు అన్నంపెట్టుతాము అన్నమువార్చినగంజి వృధాగాపోతుందిఅని—

పాట:- యేడు దొడ్లయుమాకు అవులున్నాయి వీరన్న
గంజికి బోలీలు అవుసరముమాకు వీరన్న
రాత్రిజాములోన నీవు తేగలవా వీ
మాయ [illegible] నాడక నీవు తీసుకురమ్మా వీ
నాలినేడల నీవుంచిపొమ్మా వీ
అమాట లాలించి [illegible] వీ

వ. రాత్రి యెనిమిదిగంటలలోన యెనిమిది మనుష్యులచేత పట్టించుకొని సన్యాసమ్మ గాలిముడిలోపుంచి వెళ్ళిపోయినాడు. అంతట సన్యాసమ్మ [illegible] యిచ్చిన భోజనములు [illegible]లోపుంచివేసి యీలాగున [illegible]చుచున్నాదం[illegible]

పాట:- నారాజు వచ్చి[illegible] ఈలాగుం చేనా అమ్మయ్య
నాదేము [illegible] సుంచేరా భోజనము
[illegible]
నొష్టలి[illegible] [illegible] ఓ
ఈము[illegible] [illegible] ఓ
అని [illegible]భోజనము [illegible] మ్మయ్య
[illegible] ములు [illegible]
[illegible]లహారములు [illegible]

వ. [illegible] గుల్ల [illegible] [illegible]ములో వేసు[illegible]ని యిష్టయీశ్వరులను [illegible] చుకొని సన్యా[illegible]మ్మ పుచ్చు[illegible]నే

పాట:- [illegible] పుచ్చు[illegible] [illegible]
సన్యసి[illegible] మన్నాటు [illegible]
[illegible] వున్నాలు [illegible] పుంచి [illegible]
ముమ్మాటు[illegible]న్నాలు తిన్నట్లుంటె దేహాయునకు
తులసిష్ట[illegible] [illegible]లున్నావె [illegible]

అరగాలడూ గంగతో వరములున్నాది అ
అత్తవేలికలోన కుందుచున్నాది అ

వ. యింటిలో మంచిపరమాన్న మొండిననాడు యింటందరున్న గారెలు, బూరెలు, అరిసెలు, నెయ్యప్పడములు, నేతిబూరెలు, పరమాన్నములు, పాలు, నెయ్యితో భోజనముచేసి సన్యాసమ్మకు యెటువంటిభోజనములు యిస్తాదంటే

పాట:- పరమాన్న మొండినవేళ సున్నమిస్తాది దా
అన్న మొండినవేళ అగ్గిజావయిస్తాది దా
కుడుములొండినవేళతవిటికుద్దులిస్తాది దా
అరిసెలొండినవేళ పొయిరొట్టెలిస్తాది దా
కాలుకంకణమేసి యేలుచున్నాది దా
చేతికంకణమేసి యేలుచున్నాది దా
ముండాసిరండాని కోటితిస్తాది దా
యిద్దరూకూతుళ్ళకు ఇంటనుస్తాది దా
చేనకోడలినిబట్టి యేలుచున్నాది దా

వ. ఒకనాడు సనాయమ్మాదాన ధాన్యపుదంపులకు పెట్టక పిలుచుకున్నాదు అత్తగారినిపిలచి అప్పటినుద్దేదాలన్న యిద్దరు పెళ్ళ చేయున్నాము లేక మాకో కోడలుకు చకద్ర దంచియున్నావా అనగానే

పాట:- సనకబూపనులన్ని నీవుచేయరాదా అత్తమ్మ
లేక మానంతమూకచ్చి చేస్తారాదా అత్తమ్మ
పిలవమ్మదంపులకు నీకు పిలవనమ్మా దా
ఆమాటలాలించి పాపిష్టురాలు దా
పిలవగానే అతల్లి పరుగునొస్తాది అతల్లి
దండనేదాలమ్మ చాలదండములు దాలమ్మ
నన్నుపిలచినకార్య కారణమేమి దా
రండానీ మూడాసి చెక్కిళ్లుపొడిచీ దా
ధాన్యాలుదంపులకు నీవుదంచబొమ్మి స
నా చేతకానిపనులు చేయలేనమ్మా దా
నీయున్నపా మారాలు మప్పింటకాదా ఓకాల

నీవదినెమ్ముండయున చెప్పింపలేదా ఈపనులు
ఆమాటలింటాది బాలకోమగువా స
నాకన్న వారినినీవు తిట్టకోయత్తా ద్వా
ఆమాటలింటాది గుడిసేటుముండా దా
నీయమ్మ నాసవతి యేలిందికాదా ఆనాడు
నీయమ్మ నాసూరాలు కొట్టిందికాదా నన్నెయిన
ఆనాడుపగలన్ని తీర్చుకుంటాను ఈనాడు
మూతికందంబు పెట్టి మూలపడవేసి దా
చంపచగావులుకొట్టి ధరణిపైద్రోసి దా
ధరయందు ఆబాల మూర్ఛిల్లగాను స
చిన్నక్కసూరమ్మ నీళ్ళుపట్టుతుంది ఆవేళ
అప్పుడేమంటాది అత్తదాలమ్మ దా
దనలాంటి యేలిక నిన్నేలగలదా సూరమ్మ
యుండా కాడినమాట యిప్పుడనబోకు దా
ఒకయిల్లుమూడిల్లు నేనుచేతునుగా దా
సవతిబాలనాక యేలుచున్నావు దా
గురిపెల్లి రామన్న ఈమాటవింటె దా
నీశిరసుకొట్టి కోటగుమ్మానకట్టే దా
నీచర్మమూవలచి రణభేరియెయ్యించూ రా
అంతలో ఆబాల మేలుకన్నాది స
అన్నరా పెద్దన్న మాకు పెద్దన్నా రా
నాకష్టకాలములు కళ్ళచూడుమురా రా
నాశోకవార్తలే నీవుచూడరాదా రా
నీచేతల్లి పెంచినా వదినెపాపమ్మా పాపమ్మ
నాశోకదుఃఖములు నీడచూడరమ్మి పా
కన్నతండ్రిముద్దు నేనుయెరుగనుగా ఓయమ్మ
కన్నతల్లిముద్దు నేనుయెరుగనుగా ఓ
కనుకున్న వారికంటె । ముద్దుగాపెంచీ ఓ

యీ ఘోరఅవ్వాజీలో ననుముంచినారు మీారయ్యొ
యీ అన్నికరియింటిలో ననువేసినారు మీారయ్యొ
అతిఘోరానే దుఃఖపోతాది ఆబాల
యీకంటకన్నీరు కంటబోసి ఆబాల
నలవలాకన్నీరు జలజలస్రవాలే బాలకును
పక్షిలాగునబాల సగుశోకమొందే స
ఆయిష్టయీాశ్వరులను తలచుకున్నాది ఆబాల
పుణ్యావతిసత్యములు సాయమాతావే ఆవేళ
ఆబాలకోకాలి చేతబట్టింది స
ముగు ఆబాల దంపనాని నుగా స
నలుగుపూసను చెల్ల ఒక్కొక్కదేసే స

వ. ఈలాగున అత్తయేలిన యేడికలు పడుచున్నది ఒక్కొక్కటి మరి కొన్ని దినములుపోగా—

పాట:- కడుపుకన్నము లేదు కనులనిద్రాలేదు అమ్మయ్యా
కన్ను కాలుకలేదు నోటిబొట్టులేదు అమ్మయ్యా
వంటపసుపులేదు స్నానములులేవు బాలకును
యఱ్ఱనీదేహము నల్లనై నేయీ బాలకును
నిండుపౌర్ణమికళను చంద్రుండు మోము గా
రాహుగ్రాసములాగు కళలుపోయెనుగా గా
నూరేండ్లకు సతి వర్ణమాయెను గా
కోటిమేడికల్లా గుండుచున్నదిగా

వ. యీలాగున వుండగా పూరింట అపుగక తిన్నదానిలాగున అయిపోయినాది, అత్తపెట్టిన భోజనములు పక్కనకుపెంగు చాలు బట్టు కొని తెస్తూయుండగా మరిచిఅప్పన్న ఆవులశాలనుండివస్తూ యున్నాడు

పాట:- తనమరిది అప్పన్న యెదురాయెనేమి ఆవేళ
తనవదినేనాయము కళ్ళచూచెగా అప్పన్న
యెందుకీతమవదినే యీగతాయెనుగా సన్యాసి
చంకలోబోలీలుతో అదియేమిటిమా అమ్మయ్యా
పాలికుడ్డలుకట్టిన కారణమేమో అమ్మయ్యా

ఈవర్తమానాము వదినవడిగేవా అప్పన్న
దండమే మాయమ్మ చాలదండములే మావదినె
యుండాక తెచ్చినది అదియేమిటమ్మా మావదినె
ఆవ్వాసునీకేల వెళ్ళిపోవమ్మా ఓమరిది
చెప్పితే కారణము తెలుసుకుంటాను ఓయమ్మ
లేకుంటె ప్రాణాము యిక్కడవదిలేనా వదినమ్మా

వ. అవునమ్మా మరిది అప్పన్న మీయమ్మ అన్నము పరమాన్నము మార్చగా భోజనముచేసి తరువాత తిందామని మిగిలినకాడకి తీసుక వస్తిని అవునమ్మా మావదినె మిగిలిన అన్నము తెస్తినంటివి ఆమాట నాకు నిజముచెప్పమన

పాట:- మనకు పుట్టకాదు కాదు పుట్టబ్రతుకుగాదు ఓయమ్మ
నీవు మగ్గాలుకాయాకు మాలక్ష్మి మమ్మా ఓయమ్మ
నీవుచాటుబెట్టాబోకు సత్యవతిరాణి మావదినె
నీయు[illegible]రాటిదేహేము నలువా మొనేమీ ఓయమ్మ
నీజాననేసికులు మట్టాయెనేమీ ఓయమ్మ
నీగారడుకొప్పుమి జటలుకట్టెను ఓయమ్మ
పసుపులేని [illegible] ముకేల నీవుకట్టినావు ఓయమ్మ
నీపచ్చాలువాదలు నగలుపోవమ్మా మావదినె
నీకనుకాటుకలేదు నొసటబొట్టులేదు ఓయమ్మ
నీయింట [illegible] చిన్నబోనేల ఓయమ్మ
[illegible] ఓయమ్మ
[illegible] అప్పన్న
[illegible] అప్పన్న

వ. [illegible] భోజనములు మా లాగున చూపుతాదంకే—

పాట:- మీతల్లి యిచ్చిన భోజనము చూడు నామద్ది
మీతల్లి యిచ్చిన అన్నాలుచూడు నామద్ది
మీతల్లి యిచ్చిన వంటలివి చూడు నామద్ది
మీతల్లి యిచ్చిన కూరలివి చూడు నామద్ది

న్యాయమో ఫలములు యెవరు గప్పించగలరు దైవామ
మీయన్న వచ్చేవరకు చూపనుంచేనా నామర్ది
పక్షిలాగునబాల శోకమాయెనుగా సన్యాసి
ఆమాటలింటాడు అపుడు అప్పన్నా అప్పన్న
కన్నునీరులుకార కటకటస్తాడు అప్పన్న
అయ్యయ్యో నాతల్లి యంతన్నకారీ ఓయమ్మ
ఈమాటమీయన్న రానున్న వింటే ఓయమ్మ
ఈఅగ్రహారమునాకు సెగలబెట్టునుగా అమ్మయ్య
కీ దుఃఖమునబొందె మరిది అప్పన్నా అప్పన్న

వ. అప్పన్న లోగిళ్ళకువెళ్ళి బంగారుచెంబుతో పాలు తీసుకువచ్చి తనవదిన మేడకువెళ్ళి వదిన సన్యాసమ్మగారిని పాలుపుచ్చుకోమంటూ యున్నాడు అయ్యోమర్ది మీతల్లి చూచినట్లయిన అనిందమాటలు అంటాది కాబట్టి నాకక్కర లేదు అంటున్నది. యెవరు ఆదుకుంటే పాపము వారిదిగాని మనదికాదు పుచ్చుకోమనగా సంగూరుపాలు పుచ్చుకున్నాది మిగిలినపాలు పారవేస్తా ఉగా అప్పన్న పుచ్చుకుంటానంటూ యున్నాడు

పాట:- ఆడవారెంగిలీ మగవారికొద్దూ నామరిది
మేనరికమునకు యెగ్గులేదమ్మా ఓయమ్మ
పెద్దనాడుభార్యావు యెగ్గులేదమ్మా ఓయమ్మా
వున్న పాలు అప్పన్న పుచ్చుకున్నాడూ అప్పన్న

వ. అంతలో సన్యాసమ్మ యేమంటూయున్నాదంటే అవునోయి మర్దీ నీవుయెప్పుడు రమ్మంటానో అప్పుడురావమ్మా అనగా విని వెళ్ళిపోతూ యున్న కాలమందున-

పాట:- ఏడుయంతస్తులా మేడలోనుంచీ దాలమ్మ
అప్పన్న రావడం పోవడం కళ్ళచూచేనూ దా
మేడదిగివచ్చింది పాపాత్మురాలు దా

వ. అప్పుడా అప్పన్న చెంచన్న లేసమయకాలమందున సన్యాసి మేడకు యెందుకువెళ్ళినావు పడుచుకాంతమేడకు వెళ్ళుటకుకారణము ఏమికాబట్టి-

పాట:- మీనవదిన సన్యాసితో మరిగియున్నావా అప్పన్న
ఆపడుచు కాంతతో మరిగియున్నావా అ
ఆనయసుకాంతతో పొందియున్నావా అ
సన్యాసిచిక్కులో నీవుయున్నావా అ
ఆవేళ్ళుతో నీవు గిల్లుకున్నావా అ
ఆమాటలాలించి కోపుకు అప్పన్నా అ
అప్పుడె త్తినకోపం అలవిగాదాయె అప్పన్నకు
మూలున్న ముల కాలికర్ర చేతందే అ
చెయ్యచాచి వీపున చాలకొట్టెనుగా అ
దెబ్బతిని దాలమ్మ పారిపోతాదీ దాలమ్మ
తన అన్న రామన్న యెదురుకుంటాడు రామన్న
అన్ననూ తమ్మున్నాడు జగడమాడనుగా ఆవేళ
జగడమాడి రామన్న వెళ్ళిపోతాడు రామన్న
పట్నములో అందరికి యేగు తెలిసింది యేలుకలు

వ. అప్పన్న కోపముచేత స్నానం చేయక ఆవుల శాలకు వెళ్ళినాడు అప్పటి లాగున అత్త యేలుచున్నది—

పాట:- ఒకనాడు కాదురా రెండింటు కాదు అమ్మయ్య
ఒక నెలా కాదురా రెండు నెలలు కాదు అమ్మయ్య
పదాది కాదురా రెండేండ్లు కాదు అమ్మయ్య
పదునాల్గు సంవత్సరాలు యేలుచున్నదిగా దా
ఒకనాడు అన్నము దాహమెరుగదుగా అబాల
ఒకనాడు గర్భముకు అన్న మెరుగదుగా అబాల
యీ దేరిలయి దేండ్లూ నాటికేయిహాదీ అమ్మయ్య
తన నేనుకట్టిన చీరేకట్టయెరుగదుగా అబాల
యెముక యేలుకలేమీ యేలుచున్నాదీ దాలమ్మ
అత్త యేలుబడిలో యేగుచున్నాది అతల్లి

వ. యీలాగున కొన్నిదినములవరకుగా సన్యాసమ్మకు పెట్టిన శలు

గ్రామములోయున్న పెద్దచిన్నలక్కు తెలిసి గ్రామాదులలో త్రోవలలో యేమనుకుంటున్నారంటగా—

పాట:- ఒకనాడు ఒక కాల ఒకదినమునందు అమ్మయ్య
అగ్రహారము స్త్రీలు పురుషులందరునూ ఓయమ్మ
పాల్వాటిపట్నము సంతకెడుతారు వారైనా
సంతకెళ్ళినదారిలో యేమిజరిగెనూ ఆవేళ

వ. ఆవేళ సన్యాసమ్మ అన్నలు యేడుగురు మోకాసీలువచ్చి వున్నారు యేడుదేరాలు వేసియున్నారు సంతకెళ్ళిన స్త్రీపురుషులు చూచి ఒకరితోనొకరు యేమంటూరంటే యీమాన్యరాజులు కడ పుట్టిన సన్యాసమ్మను దాలమ్మను యిచ్చినారు ఘనువంటివారికి అక్క చెల్లెలక్కు దాలమ్మయేలుచున్నది [illegible] సమయమందున

పాట:- రామన్న నౌకరి ఆలించినాడు ఆమాట
పరుగు పరుగునబోయీ రామన్నొద్దకు వాడైనా
వింటివా రామన్న వింతైనమాట రా
నీచెల్లెలు సన్యాసిని యేలుచున్నది రా
[illegible] త్రోవకేడీలు వ్రాసువేస్తిరిగా రా
ఆరుగురుతమ్ములూ వింటుయున్నారు యీమాట
[illegible] కోపం [illegible]
పదకన్ని రామన్న [illegible] కమ్ము రా

వ. యీపండించిన [illegible] రామన్నముద్రలు వేయించి దండా రామన్న [illegible]—

పాట:- [illegible] కట్టుకువాడు [illegible] రా
తన భార్య పాపమ్మ మాలుకొన్నాడు రామన్న
రావటే పాపమ్మా రమ్మానిలిచి రా
నీకుదండమో నారాజా చాలదండములు నారాజ
వేగమొచ్చినవక్కా కారణమేమి నారాజ
నాబాల చెల్లాలు చెల్లిపోయుందీ పాపమ్మ
చెల్లిపోయినవక్క కారణాలేమి నారాజ
నాచెల్లి దాలమ్మ యేలుచున్నదిగా దాలమ్మ

యేలినాకడని కళ్ళచూడరా మీరయిన
వేగముగ పాపమ్మ వెళ్ళుచుంటాదీ పాపమ్మ

వ. నాయిలుకర్నాలు అన్నతమ్ములు ఒక్కక్షణములో ప్రయాణస్తులై అగ్రహారము యీలాగున వెళ్ళుతావుంటే—

పాట:- యెత్తరబోయీలు పాలకెత్తరా బోయీలు
పంపించుచుందపుడు పాలకెత్తేను బోయీలు
అగ్రహారమువారు దాటొచ్చినారు వారైన
అప్పుడేమంటారు నాయిలుకర్నాలు వారయిన

వ. అవునయ్యా రామినాయుడా మనము అక్రమముగా వెళ్ళితే మాటపొందుతాము కాబట్టి—

పాట:- యిద్దరునొకర్తను మనముపంపుదమా రా
నిజముకల్లలు తెలుసుకొస్తారు వారయిన
కల్లమాటలయితే తిరిగిపోదాము రా
నిజమయితే అగ్రహారము నుండగొట్టుదము రా
యిద్దరూబండ్రోతులను పంపించినారు వారయిన
అగ్రహారమువారే నడిదారిలోనా అన్నయ్య

వ. సన్యాసమ్మ కోసం నేను వెన్నాడక వస్తూయున్నది యిద్దరుబండ్రోతులు వారికానక బాలసన్యాసమ్మను యీలాగున అంటూయున్నారంటే—

పాట:- అగుపించెను ముద్దుబిడ్డలు చెప్పుచుంటారు వారయిన
యీకొత్తబండ్రోతులు అంటూయున్నారు బాల

వ. అవునమ్మా యినుమెత్తని కానీ మనకొండలకోనా కాని సాని పిల్లదాలమ్మ కోడలుసన్యాసమ్మను యెరుగుదువా? నేను యెరుగుదును చెప్పమని అడుగుచున్నారని బాలమ్మ చెప్పినమాట నిజమా? అబద్ధమా? చెప్పమంటారు. నేనేసన్యాసమ్మను అని చెప్పగా విని వెళ్ళవమ్మా నీవు బాలవానికంటే చిన్నదైయున్నావు లేదమ్మా సత్యవతి సన్యాసమ్మనని చెప్పగా—

పాట:- మీయిద్దరూలమ్మ వేలుచున్నారా ఓబాల
మీయన్న లేడుగుడు వచ్చియున్నారు ఓబాల

అల్లదిగో దేరాలు వచ్చియున్నారూ ఓబాల
పోండయన్నమీతోటి కలసివస్తాను నేనైన
ముందలాబంట్రోతులు వెనుకను అమ్మయ్యా ఆబాల
వచ్చినాబంట్రోతులను యేమనంటాడు రా

వ. యేమిరాబంట్రోతులు యేమివర్తమానాలు చెప్పమనగా అల్ల దిగో మీచెల్లెలు వచ్చియున్నదనగా రామన్న చూచియేమిరా నాకన్న మాచెల్లెలు దేహము గంద్రునితో సమానము కాబట్టి

పాట:- కాలిదానికిమీరు చెల్లులంటారు వారయిన
మాలదానికి వారు చెల్లులంటారు వారయిన
అప్పుడెదరెండాలో నిలచియున్నది ఆతల్లీ
యేడుగురు అన్నాలు చుట్టునిలచెనుగా వారయిన
చెల్లులనువార్తైన వోల్చలేదాయె వారయిన
పరబిడ్డనూమనము యెట్లుఅడుగుదుమూ శమ్మాలు
అప్పుడారుగురు అన్నాలు పలుకుచున్నారు అప్పుడును
పెద్దన్న రామన్న అడుగుచున్నాడు రా
యెవరుబిడ్డవుతల్లి యెవరురోడలవమ్మా ఓతల్లి
ఆమాటలిన్నాది బాలయమగువా సన్యాసి
భారమైదుఃఖంబు పట్టించలేక స
రావుమనుచునుబాల ధరపై నిలచెనే స
చెల్లులనుపట్టాక దుఃఖపోతారు వారయిన
ఆ మోరరామన్న శోకమాయెనుగా రా
కొండగొర్రెలాగు ఘోషపెట్టెనుగా రా
ధరయందు తనశిరసు గుద్దుకుంటాడు రా
ఏలరా మాయన్న శోకమాతావు రా

వ. అవునమ్మా చెల్లెలా నీరూపురేఖ లేమాయెను నీచీరెలు, రవికెలు, యేమిచేస్తివియనగా—

పాట:- తనఅన్న రామన్న వర్ణించిఅడుగా రా
యింక నేమిటాంకుదూ దైవమంటాది ఆబాల

ఓయిష్ణు ఈశ్వరులార మీరుగలరోయి దైవాము
మర్మాలుపెడుతాది మాలక్ష్మితల్లి ఆబాల

వ. యీాయేలుబడి మాాయన్నతో చెప్పినట్లుయిన మాాయత్తగారిని పొడుచునో కొట్టునో యికను లోకులు యేమిఅంటారంటే గొప్పవారి బిడ్డకు సేయబట్టికదా అత్తవారియిల్లు నాశనము అయింది అంటారు కాబట్టి—

పాట:- ఈలోకనిందాలు పడలేనోయమ్మా ఓయమ్మ
అన్న రామాయన్న మాకుపెద్దన్నా రా
నన్న యేలినవారు కొలువులోయుంటే రా
యెందుకూశ్రృంగారం యవరుచూచేరూ రా
నగలు చీరెలుతీసి దాచిపెట్టితినీ రా
సరిగాను బొంకింది నద్దుగాబాల స

వ. అవునమ్మా చెల్లులా నీగర్భము నిండ అన్నమయినా లేదా వూరంట ఆడుగుక తిన్నదాసిలాగున వున్నావు

పాట:- అప్పుడొకమర్మాలు పెట్టుకున్నా స
సూరుకుసుందిమాకు కంబార్లుగలకు రా
వచ్చిపోయినచుట్టాలు మందిరముమాది రా
ఆవంటల్లనాదన్న సలవారినాది రా
మిగిలితేనాదన్నా తగిలితేనాది రా

వ. అవునమ్మా చెల్లులా మిగిలితేనాది తగిలితేనాది అంటూాయున్నావు కాబట్టి ఎత్తిపలుబడిచేస్తుయున్నాదని నాకు తెలిసింది నిజముగా చెప్పవమ్మా యనగానే—

పాట:- గాదులామీాదను నేనెపెద్దనురా రా
కొట్టిళ్ళమీాదాకు నేనెపెద్దనురా రా
యింటియధికారంబు యంతనాదియురా రా
నన్నుఎత్తియిచ్చివారు యవరుయున్నారు రా
పదవమ్మచెల్లూాల వెంటనొస్తాను ఓబాల

వ. మాయన్న వచ్చినట్లయిన ఈగ్రామములో యవరైన చెప్పి వేస్తారు కాబట్టి ఓరన్నా చెల్లెలుమీద ప్రేమగలవాడనయితే నీవొక్క డవుచూచి పోయియుందువు నీవు లోకములో లేనినాటియిచ్చినావని దొంగిలించుటకు నాయిలు కర్నాలతో వచ్చినావు

పాట:- నావెంట నీవిపుడు రాకూడదన్నా రా
లేకుంటే నాశిరసు ఖండించురన్నా రా
పాదాలుపట్టుకొ సేవచేస్తాది స
ధయందు ఆబాల ఒకగిశోకించే ఆబాల
ఆశోకమిన్నాడు అన్న రామన్నా రా
కేదన్మ చెల్లాల నేనవస్తాను చెల్లెల
నీచేతిఖడ్గముతోను నన్ను వధియించుమా మా
నాయిలు కర్నాలు చూస్తుయున్నారు అక్కడను

వ. ఆమాటలు నాయిలు కర్నాలు ఆలించి యేమిఅంటున్నాయున్నా రంటే అవునమ్మా రామోతి రామినాయుడు మీచెల్లెలుచూడగా ఈలాగున చెప్పుతున్నది. యికను మనము వెళ్ళినట్లయిన సిందమో స్తాము / అనగా

పాట:- మనము వెళ్ళినవక్క కారణముయేమి రా
ఆమాటవిన్నాడు అపుడురామన్నా రా
ముద్దాడిచెల్లెలుకు తిరుగంపినాడు రా
చాలకోలదిగధనము చేతికిచ్చెనుగా రా
వచ్చినాఅన్నాలు తిరిగిపోతారు ఆవేళ
ఆబాలసన్యాసి నేడకేగెనుగా స

వ. అత్తగారాలమ్మ పెట్టెభోజనములు యేలాగునయున్నా దంటే—

పాట:- పుక్కజొన్నాంబలి ములకాటకూరా అమ్మయ్యా
అచ్చోటబోలీలు నిండియున్నవి అమ్మయ్య
అత్తయిచ్చినాబోలీలు కోటిసందేనుగా అమ్మయ్యా
అత్తయిచ్చినసద్దులు కుప్పలాయెనుగా అచ్చోట
యేకుప టలుతాకు యేలుచున్నదిగా దా
అత్తియేలికలల్లా గుందుచున్నదిగా స

అన్ని కోరిదాలమ్మ అదియూరిపోను దా
పెట్టరానీసెరలు పెట్టుచున్నదిగా దా
పెద్దక్క - సుబ్బమ్మ పీసుపెడుతాది సుబ్బమ్మ
యింటిపనులకు దేవి వంతులేస్తాది సుబ్బమ్మ

వ. అవునే అత్తమ్మా యీకోటిపనులన్నీ యెవరుచేస్తురు నీముద్దు కోడలను యెందుకుకూర్చుండబెట్టితివి

పాట:- పిలవమ్మ ఓయత్త నీవుపిలవరాదా దా
లేకదాసవంతుపనులన్ని నీవుసేయరాదా
లేకమావంతుమాకిచ్చి మమ్మంపరాదా దా
అప్పుడేద్దాలమ్మ పేరెట్టిబించి స
అత్తగారుపిలవగానే పోజరాయెనుగా స

వ. అన్నగారు యిచ్చినధనము పయ్యాదుచెంగున మూటగట్టి యున్నాది అత్తగారు కనులచూచి యిది యెవరుయిచ్చిన ధనము చెప్ప మంటూయున్నారి, సంతచేడెలలోను మాయన్న అంపినాడనగా

పాట:- యిరుగునాపొరుగూనా మరిగియున్నావా స
నీమరిది అప్పన్నతో మరిగియున్నావా స
లేక చోరుడైన నీమగడు నీకంపెనా స
నీతల్లిదొంగాగుణము నీకబ్బినాదా స
నీవది కనాసతి వద్దానాదైనా యీగుణము
దొంగడబ్బుకు మావారిదంటగా ఓగాల
మూటికుందాలుపోడిచి మూలపడద్రోసి గొలకను
చేతిలోనాడబ్బు లాగుకున్నదిగా దా
కన్నవారూమీద కోకమాయెనుగా స
దండమేదాలమ్మ చాలదండములు దా
అప్రదిష్టమాటలు అనబోకు దా
పాపిష్టినోటంట కీలుకాల్పవాలా దా
దొంగన్నమాటకు మండిపడుతుంది స
యీమాయతనువుకు జీవుడెందున్నాది దైవామ
కన్నవారసుఖముంతా నాడుపోయింది అమ్మయ్యా

అత్తవారుసుఖమంతా నేకుపోయింది అమ్మయ్యా
నావ్రతఫలమూలు యింతాయినేమి అమ్మయ్యా
బ్రహ్మవ్రాసినవ్రాత బాయదెవ్వరికి దైవామ
నాపూర్వఫలమూలు నేనేమిసేతు దైవామ
తనఆత్మలో తాను దుఃఖపోతాదీ ఆబాల

వ. నేటికియేడుసంవత్సరములు అయినది యీడేరికొన్నావారి చేలికలో యున్నాను

పాట–: ఒకనాడుగర్భమున అన్న మెరుగనుగా అమ్మయ్యా
తులసీపత్రితోను తపసులున్నాను అమ్మయ్యా
అరగుల్లదూగంగలో నరలుచున్నాను అమ్మయ్యా
పెనిమిటీసుఖమైనా నేటికెరుగనుగా అమ్మయ్యా
ఆరోజుభర్తమీద వాంఛపుట్టెనుగా బాలకును
కన్నవారీగాలి మేడకొచ్చెనుగా ఆబాల

వ. యేడుతాలుపులు గ్రమ్మనవేసుకున్నది నేను ముత్యాల బందరు వెళ్ళి వచ్చేవరకు యీతలుపులు యెవరు తీసినట్లయిన వారి శిరస్సు పేలిపోవాలి అని శాపంబులువుంచి—

పాట:– పండుకున్నాదర్రా బంగారుబొమ్మా సన్యాసి
నిద్రించినాదర్రా నీలాలికాంతా
పడుకున్నచోటాను ప్రాణాలువదలి స
ముత్యాలబందరు త్రోవపట్టిందీ ఆబాల
గాలిపటమూలాగు వెళ్ళుచున్నదిగా ఆబాల
పెనిమిటున్నపట్నములో వెతుకుచున్నట ఆబాల
యీమురామముకుబాల వెదకుచున్నదిగా స
యెందుచేతకురాజు యేగులేదాయె అమ్మయ్యా
వాడల్లసోదించే వనితకోబాల స
మేడల్లసోదించే మగువనోబాలా స
వెదకి అలసటబొంది సత్యవతిరాలు స

వ. సత్యవతి సన్యాసమ్మ పెనిమిటినికానక యీలాగున శాపములు పెట్టుచున్నావంటే—

పాట:- యేరూములో నారాజు నిద్రలున్నాడో దైవామ
ఆరూమల్లదీపాలు వెలుగైయుండాలి దైవామ
పట్నములోదీపాలు ఆరిపోవలెను దైవామ

వ. సన్యాసమ్మ శాప్యములు ప్రకారం పట్నంలోదీపాలు ఆరిపోయెను చెంచన్న పడుకున్న రూములో దీపాలు వెలుగుచున్నవి. ఆరూముకు వెళ్ళి నిద్రలోయున్న పెనిమిటికి యేమి చెప్పుతూయున్నాదంటే—

పాట:- పెనిమిటీవాదాలు పట్టుకున్నాదీ ఆబాల
దండమోాయి నారాజా చాలదండములు నా
నిద్రకున్నావయ్యా ఓపుణ్యాపురుషా నా
నన్నుయెవరికి కొప్పగించి నీవువచ్చినావు నా
కొన్నవారూ కన్నవారనుకుంటే నా
కొన్నగోవుకు పేలు హెచ్చిపోయిందీ నా
నేడల్ల నాసుఖము యెవరుచూచేరూ నా
మీాల్ల నాయీడు యెవరుచూచేరు నా
వాడకేకోలువులకు నీవువచ్చితివీ నా
నక్షినితల్లిదాలమ్మ చెల్లిపోయింది నా
మీాయన్న రామన్న గడియలున్నారు నా
లోకాన యిదిగొప్ప నిందమోసేము నా
అన్నకరికోలువ్రాలు అవిమూరిపోను నా
పాపిష్టికొలువ్రాలు అవిపాడుగాను నారాజ
అనిచెప్పిబాల మాయమైనాదీ ఆబాల
దిగ్గునా చెంచన్న నేలుకొన్నాడు చెంచన్న
యెందుచూచిన యెవరు కానరారాయె అక్కడను
దైవమాయిదియేమిమ్మూరమన్నాడు చెంచన్న

వ. తెల్లవారేపట్టుటికి చెంచన్న ముస్తాబులై కచ్చేరిలోకివచ్చి దొరలు దొరసానులు బేటికివెళ్ళి సలాముచేయగా మారుసలాములెత్తుకొని యేమిఅంటూయున్నారంటే—

పాట:- ఉదయానవచ్చినా కారణాలేమో చెంచన్న
యింటిమీదాకలలు నేనుగన్నాను దొరగారు
మాయన్న రామన్న చెల్లిపోయినట్లూ దొరగారు
మాయమ్మ దాలమ్మ అయిపోయినట్లూ దొరగారు
సత్యవతినాభార్య కలలోనేచెప్పే దొరగారు
సెలవైతె దొరగారు వెళ్ళివస్తాను దొరగారు
ఆమాటలింటాడు అప్పుడుదొర లేమి ఆవేళ
మా మీదకావస్తే పైవారమీద చె
రాత్రికాలముకలలు మతినుంచరాదు చె
యీడువాళ్లు చెప్పి దుఃఖపడాతాడు
జోడువాళ్లతో చెప్పి శోకపడాతాడు చె
కలవేదకత్తిము ...లు వేదపల్లె చె
చేతల్ల పనులేమో పడనియ్యదరా ఆబాల
చేతల్లవ్రాతాలు వ్రాయనియ్యకురా ఆబాల
యీలాగున అయిదుదినములాయె అమ్మయ్య
అప్పుడేచంచన్నకు వ్యాధివచ్చెనురా ఆబాల
వ. తల్లిలేనిబాలను తెచ్చి యింటిలోపుంచి వచ్చినాను యేమి అపాయము వచ్చునోయని——
పాట:- తనభార్యమీదాను వాంఛబుట్టేనురా ఆవేళ
దొరలువద్దకువచ్చి నాలాముచేసి చంచన్న
యింటియందు క్షేమాలు నపబట్టినావి దొరగారు
సెలవిస్తేదొరగారు వెళ్ళివస్తాను దొరగారు
కానసక చెంచన్న కచ్చించినాడు చంచన్న
ఆరునెలలు సెలవు చెంచన్నకిచ్చె ఆదొరలు
యేడేండ్లజీతాలు లెక్కచూస్తారూ ఆరోజు
యెక్కువాతక్కువా ఒకదినమూ లేదు ఆరోజుకు
యేడేండ్లభారాము ధనముబరువాయే ఆవేళ
వ. కాటమ్మదొరసాని సన్యాసమ్మకు నగలమూట యిచ్చినాది. చంచన్నకు దొరగారు వోడయెక్కించినాడు——

పాట:.. కదిలింది ఆవోడ కాలూవలెల్లీ ఆవోడ
అయిదురోజులకేమో వోడదిగినాడు చె
రాజమహేంద్రాము బజారుకెళ్ళీ చె

అమ్మతో [illegible] చెల్లెమ్మ చెల్లెమ్మ
[illegible] చెల్లెమ్మ
చెన్నపట్నపు [illegible] అయి[illegible]

చెన్నపట్టపు కొలువై వచ్చినానే చల్లమ్మ
మిమ్ము కన్నులజూడ నేనువచ్చినాను చల్లమ్మ
ఇహములో భత్యము చెల్లినట్లుంది చల్లమ్మ
భూమిలో భత్యము చెల్లినట్లుంది చల్లమ్మ
తెచ్చిన ద్రవ్యము తల్లికిచ్చెనుగా మారయ్య
నీ ముద్దుకోడలు యెటువెళ్ళినాది చల్లమ్మ
పిఠాపురములో పుట్టింటనుండి మారయ్య
కండ్ల చూడవలెను కబురంపగదమ్మ చల్లమ్మ
ఏమి వేడుకలంట తీసుకొచ్చేది ఓ కొడుకా
తిమ్మనకు రెడ్డిని తా జేరబిలిచి మారయ్య
బరగ పిఠాపురము నీ వెళ్ళగలవా రెడ్డన్న
మా పడుచుగారిని నీవు పిల్చుకొస్తావా రెడ్డన్న
కండ్లతో చూడవలెను తీసుకొనిరమ్మా రెడ్డన్న
అన్నమాట తా పైనమాయె రెడ్డన్న
బరగ పిఠాపురము పరుగువెళ్ళెనుగా రెడ్డన్న
అక్కడను కామమ్మ కలగన్నదేమో ఆ వేళ
శుక్రవారముగాను తలసింది సముద్రే కామమ్మ
జాలారి బండెకు జలకమాడిందో కామమ్మ
తూగుటుయ్యాలలో పవళించెనమ్మా
ముగ్గురు దేవతలు సమగూడినారూ ఆ వేళ
కొంచెములో భయ్యాలు కొని తెచ్చినారూ ఆ వేళ
మాట్లాడి దేవతలు మాయమైనారు ఆ వేళ
తన పెనిమిటి మారయ్య కొలువెళ్ళినట్లు అక్కడకు
అనునెల్లా కొలువు తా నడిపినట్లు అక్కడను
అక్కడికొలువును చాలించుకొని మారయ్య
అనునెల్లా జీతం అడిగిపుచ్చుకొని మారయ
సామర్లకోటకు తా వచ్చినట్టు మా మారయ్య
తల్లి చల్లమ్మ తా యెదురొచ్చినట్లు చల్లమ్మ

[illegible] చల్లమ్మ చల్లమ్మ
[illegible]ంటే చల్లమ్మ
చెన్నపట్నపు కొలువు నే వెళ్లుతానే చల్లమ్మ
అప్పుడు చల్లమ్మ తా అడలకుండా చల్లమ్మ
క్రిందట మీ తండ్రి కొలువు వెళ్ళినాడూ పట్నము
ఆ చెన్నపట్నంలోనే చనిపోయినాడు మీ తండ్రి
మాయదారి చెన్నపట్న మేగదా నా తండ్రి
చెన్నపట్నపు కొలువు నీ వెళ్ళవద్దు నా కొడుకా
కన్నతల్లి చల్లమ్మ యిట్లా చెప్పి నా వేళా
తల్లిమాటనగానే యింత పైనమాయె మారయ్యా
చెన్నపట్నపు రేవుకున్న దిగినట్టూ మారయ్యా
చెన్నపట్నపు కొలువు కాకుదిరినట్లూ మారయ్యా
నెలకైదు వరహాలు తా జీతగాడూ మారయ్యో
చెన్నపట్నపు కొలువు కొన్నాళ్లు కొలిచీ మారయ్యా
[illegible]మీద తనకు బ్రమతిరిగినట్లు మారయ్యా
[illegible]రవద్ద సెలవడిగి తా పైనమాయె మారయ్యా
కాకినాడ రేవు తాను దిగినట్లు మారయ్యా
మాయకమపునొప్పి తా బట్టినట్లు మారయ్యకూ
దారిలో మూడు లంకనాలుగా మారయ్యా
లంకనాలతోటి యింటికొచ్చెనుగా మారయ్యా
దారిలో అల[illegible]కుంటా నాయెనేమీ మారయ్యా
నాగుపాము ఒకటి అడ్డము పడ్డదిగా మారయ్యకు
[illegible]కొండ అప్పుడు తొందరపడిందిగా మారయ్యకు
[illegible] తా [illegible] ఆ వేళా
[illegible] బల్లి [illegible] ఆ వేళా
[illegible] అంటూ [illegible]
[illegible]

[illegible] చల్లమ్మ
ఏమిరా కొడుక ఏమొచ్చినావు మారయ్య
చెన్నపట్నపుకొలువు అయివచ్చినానూ చల్లమ్మ
మీయమ్మకన్నులచూడ నే వచ్చినానే చల్లమ్మ
పడమటింట్లో నాకు పడక వెయ్యావే చల్లమ్మ
నీముద్దు కోడలిని పిలువనంపవే చల్లమ్మ
తమ్ముడు రెడ్డిని తా పిలిచినట్లు మారయ్య
మీ వదినగారిని పిలుచుకొనిరమ్మ రెడ్డన్న
అన్నమాట లాలించి తా పైనమాయె రెడ్డన్న
చెన్నపట్నము యేమయ్యెనేమీ మారయ్య
ఇటువంటికలలు నేగననమ్మ అమ్మయ్య
ఇది యేమి కారణమొ నే నెరుగనమ్మ
నా పెనిమిటి మారయ్యకు యేమివచ్చెనో అమ్మయ్య
ఇదియేమి చోద్యము నే నెరుగనమ్మ
నాకలతప్పదు నేనేమిసేతు అమ్మయ్య
నాకు అయిదేండ్లుఅయును పెండ్లియాడి మారయ్య
ఈవరకు నా పెనిమిటిని నే నెరుగనమ్మ అమ్మయ్య
నా పెత్తండ్రి రామన్న యెటువెళ్ళినాడో అమ్మయ్య
నా మరిది రెడ్డన్న వచ్చెనూ యేమి అమ్మయ్య
వెర్రివెర్రి కలలు నే గంటినమ్మ ఈ వేళ
ఇల్లుతనలోన కలగని తల్లడిల్లుచును రామమ్మ
పెదతండ్రి రామయ్య కొలువు కొచ్చింది రామమ్మ
కలగంటి రామయ్య కలగంటినయ్యా రామయ్య
[illegible] కలగన్నావు చెప్పవే నీవు రామమ్మ
[illegible] రామయ్య
[illegible] కలగంటి రామయ్య
[illegible] రామయ్య
[illegible] రామయ్య

కుడికాళ్ళ మట్టెలె ధరణిపైబడెనో రామయ్యా
అత్తిపూసలదండ తెగి నేలబడెనూ రామయ్యా
నొష్టకుంకుమ నేలబడినట్లు రామయ్యా
తులసమ్మదగ్గర నోము నోచినట్లు రామయ్యా
నాయొక్క పెనిమిటి మారయ్యా గణుమా రామయ్యా
చచ్చినట్లు కలగంటి నేనూ రామయ్యా
ఆ యొక్క కలలన్ని అబద్దమనెను రామయ్యా
రాత్రికాలము కలలు మతిసుంచరాదూ కామమ్మ
ఆకురాలే కలలు పాటింపబోరూ కామమ్మ
నీయొక్క కన్యలు కలగంటె సమ్మతమగునమ్మ
నాయొక్క కలలు తప్పదిలేమూ రామయ్యా
రేపుమధ్యాహ్నవేళ నా మరిది రెడ్డన్న
కబురువచ్చె వేళకు కలిపోతాను రామయ్యా
నా కలతప్పదు న్యాయము వినుము రామయ్యా
రామయ్యనమ్మక తెలియూచినాడు రామయ్యా
అంతలో రెడ్డన్న యెదురాయెనేమీ ఆ వేళ
ఇట్లు తాగన్న కలలన్ని చెప్పచుండెనుగా కామమ్మ
ఏమి సమాచారము యెప్పుడొచ్చినావు రెడ్డన్న
మాయన్న చాల మరి లోకాలు పెద్దమామ
వదినెగారిని పంపుమయ్యా రామయ్యా
యేమి వేసుకలసి పంపుదుము కామమ్మను
పెండ్లిచేసిన మొదలు పంపలేదుగా కామమ్మను
యేమి ముచ్చటలని పంపుదు నిపుడు కామమ్మను
పండుగలన్ని అయిపోయినవెనుక కామమ్మను
అత్తవారింటికి పంపిస్తున్నానయ్యా రెడ్డన్న
ఇట్లు మాట్లాడుతూ యింటికొచ్చినారూ యిద్దరు
రెడ్డన్న రావడము కామమ్మచూచె నప్పుడు
చెంబులోను దాహము యిప్పుడిచ్చింది కామమ్మ

నాలుగుకాళ్ళపీట నడ్డముగవేసె కామమ్మ
కూర్చుండు రెడ్డన్న కూర్చుండుమయ్యా వోమరది
యన్నడు రానివారు యేలవస్తిరయ్యా వో మరది
భూవిలో మాయన్న మరిలంకణాలు కామమ్మ
నిన్ను బిలుచుకు రమ్మని నన్ను బంపెనమ్మ కామమ్మ
ఇంతకంటె నాకు యేమి పనియున్నది వో మరది
ఇంతకన్నా నాకు యేమి వేడుకలు వో మరది
పెదతండ్రి రామన్న కొలువుకొచ్చింది కామమ్మ
చాలు నో బాబు బాబు పెద బాబు రామన్న
అత్తవారిల్లు యెటువంటిదో యెరుగను యీ వరకు
అత్తగారింటికి నను పంపుమయ్యా రామయ్యా
అత్తగారింటిలో యేమి వేడుకలు కామమ్మ
నినుగన్న మాయయ్య మరిలంకణాలె కామమ్మ
లంకణాలుండిన నాకేమి తక్కువ పెదబాబు
సొంపుగానిసలతోటి నను పంపరయ్యా పెదబాబు
నేను సారెబంపనికి యేమిలేదె కామమ్మ
నే జేయు కాపురము నీకు దెలియదా కామమ్మ
పసుపబంపు నీకు యేమి లేకుండె బాబయ్యా ?
పసుపు కుంకుమమిచ్చి పంపరాదా నన్ను బాబయ్యా
యెన్నడైన నిన్ను యడిగియుంటినా రామయ్యా
ఇప్పట్లో నన్ను యింపుగ బంపు రామన్న
లోకనిందలు తిట్టలేనుతల్లి కామమ్మ
నీ వియ్యక పోతేను నేవెళ్ళుతాను రామయ్యా
ఇంతటి అపకీర్తి యెదుటవచ్చునని రామయ్యా
నూరు అప్పుచేసి దీర్చినవారు లేరో రాజ్యంబున
నూరు అప్పుచేసి తిన్నవారు లేరో రాజ్యంబున
అప్పుడు సాహుకారింటికి పరుగెత్తినా రామన్న
యీ ఖైపిపోలు అప్పుతీసుకొన్నాము రామన్న

భీమారపుసంతకు పరుగెత్తినాడు రామన్న
కోటబొమ్మంచు చీరగొన్నాడు కావమ్మకు
సుందరమైన రవిక గొన్నాడు కావమ్మకు
నిమ్మపండ్లచాయ భరిణి గొన్నాడు మారయ్య
అయిదుమణుగుల పసుపు తీసెను రామన్న
రెండుమణుగుల కుంకుమ తీసెను రామన్న
తొమ్మిదివందల గొబ్బరికొన్నాడు కావమ్మకు
అయిదు వందల అమృతపాణిలే కావమ్మకు
మూడు వందల చక్రకేళీలూ కావమ్మకు
పదహారె చీరలు, నారచీరెలుగా కావమ్మకు
గంధపుచెక్కలు తానుకొన్నాడు రామన్న
చిక్కట్లు దువ్వెనలు తీసుకొన్నాడు రామన్న
కొప్పునసవరాలుతా కోరికొన్నాడు రామన్న
పెద్దకంచము పెంపుతో తీసెను రామన్న
ముప్పాబెట్టిన చెంబుతీసెను రామయ్య
మూడువరహాల ముత్యాలసత్తు కావమ్మకు
పన్నెండువరహాల బన్నసర మొక్కటి కావమ్మకు
అయిదువరహాల పాపటబొట్టు కావమ్మకు
పదహారు కావిళ్లు యెత్తించుకొని రామన్న
సందవేళ ముస్తాబులాయె కావిళ్లు
పిఠాపురమునకు వచ్చిచేరెను రామన్న
తెచ్చిన కావిళ్ళు కండ్లజూచెను కావమ్మ
రేపు వుదయమున పయనమన్నాది కావమ్మ
కావడివారికి అన్నముపెట్టెను మరునాడు
సోమవారమునాటి ఉదయంబు కావమ్మ
పెదతల్లి వెంకమ్మకు వందనమొనర్చె కావమ్మ
ముప్పయినాలుగు నారచీరెలుగా కావమ్మకు

పినతల్లి అచ్చమ్మకు వందన మొదర్చె కావమ్మ
తనవంటి బాలలకు తానుచెప్పెను కావమ్మ
తనకన్న పెద్దలకు వందనమన్నాది కావమ్మ
యింటిలో కావమ్మ కూర్చుండె నపుడు కామమ్మ
పెద్దకావిడి యపుడు నీ వెత్తుకోనుము రామన్న
పెద్దకావిడి పెత్తండ్రియెత్తె రామన్న
చూడవచ్చినవారిలో మొకతుమ్ము వినిపింప
అప్పుడేమని తలచి నవ్వుతున్నాది కామమ్మ
ఆవేళరోజున అపశకునమాయె కామమ్మ
అట్టివేళచూచి పైనము నిలిపె కామమ్మ
మరుచటిప్రొద్దున తాను లేచినాది కామమ్మ
రెండింటిసందున యడ్డంబాయె కామమ్మ
నంబి తంబళ్ళ వారు యపుడు
మంచిపాము ఒకటి అడ్డముగవచ్చె కావమ్మకు
క్రొత్తకుండలు యెదురాయె కామమ్మకు
వొంటిమాలవాడు యెదురుగాపోయె కావమ్మ
వేపచెట్టున బల్లిపలికింది కావమ్మకు
పెదతండ్రి రామన్నకు అనుమానమాయె ఆవేళ
ఇల్లుదాటగ యిల్లాలు తుమ్మె కావమ్మ
నాపలుకువినవే నాతి కావమ్మతల్లి
భూమిలోన యిలాటి శకునముగా రాదు కావమ్మ
శకునంబువలన యేమి నాకు బాబయ్య
బ్రహ్మవ్రాసిన వ్రాలుండగాను పెదబాబు
దప్పించు యెవరితరము గాదయ్యా రామన్న
బ్రహ్మవ్రాసిన తప్పు నడవరాదు రామన్న
సామర్లకోటకు తాను వచ్చినది కావమ్మ
అత్తవారింటికి చేరవచ్చింది కావమ్మ

గడప ముందుగా తాను దిగినది కావమ్మకు
ఆడబిడ్డ సీతమ్మ నీళ్ళు దెచ్చెను కావమ్మకు
యేమి వేడుకలని పారొచ్చినాది కావమ్మ
నాకు యేమి వేడుకలున్నవి ఓ సీతమ్మ
భుమిలోన పూయన్న బ్రతికేదిలేదె కావమ్మ
పొయేటట్టు వచ్చేటట్టు ప్రాణమున్నది కావమ్మ
పొయ్యేప్రాణమైతే నాకేమి కొదువ సీతమ్మ
అత్తచల్లమ్మ యెదుటకునచ్చెను కావమ్మ
ననుగొన్న అత్తమ్మ నీకు వందనము అత్తమ్మ
శుభము శుభంగా వుంటావుతల్లి కావమ్మ
యేమి వేడుకలన వందన మొసగితివి కావమ్మ
భువిలోన మారయ్య బ్రతికేదిలేదే కావమ్మ
పూర్వపు నా పుణ్యఫలమున్నదో కావమ్మ
నేనునోచిననోము లున్నవో అత్తమ్మ
వచ్చేది పొయ్యేది యెవరు యెరుగుదురు అత్తమ్మ
సారె కావిళ్ళొచ్చి పందిట్లో దిగెను అప్పుడు
ఉత్తరపు యింటిలో వుండమన్నారు కావమ్మ
చూడ వచ్చినాది యొకతె తుమ్మింది అప్పుడు
శ్రీనారాయణ యని నవ్వుకొన్నాది కావమ్మ
పడమటింటిలో ప్రాప్తిలేదాయె నాకుగా
దెచ్చినసారెలన్ని పంచనుచింది కావమ్మ
మరుచటి ప్రొద్దున్న తాను లేచినాది కావమ్మ
చెరిసగముసారె అత్తకిప్పించి కావమ్మ
ఆడబిడ్డ సీతమ్మను వెంటబెట్టుకొని కావమ్మ
మూడు రోజులదాక సారెబంచెను కావమ్మ
నోమైన నోము నే నోచుతానే అత్తమ్మ
ఇట్టి నోము మన కచ్చిరాదె కావమ్మ
ఇట్టినోము నే నోచినాను కావమ్మ

భూమిలోపలను మాయ అయిపోయినాడు కామమ్మ
మారయ్య నోడలు బాగుగా నుంటేను కామమ్మ
వారిజాక్షీ మీనోము నోచవచ్చునుగదా
కమలాక్షీ యీనోము నోచవచ్చునే
కార్తీక పౌర్ణాలు నీవు వుందువుతల్లి
వెధవముండలనోము నోచినానూ అత్తమ్మ
ఇతరనోము ఫలము యధికమౌనె అత్తమ్మ
వద్దనుచు చెప్పగా నోముపట్టింది కామమ్మ
తనయీాడు బాలులకు తలయంటిబోసి కామమ్మ
బాలులతోటి భోంచేసినాది కామమ్మ
ఉదయప్రొద్దున భోజనము పెట్టే బాలురకు
మర్రిచెట్టుకు వుయ్యాలవేసే రెడ్డన్న
తూగుటుయ్యాలపై జాము తూగుతుంది
అస్తమానప్రొద్దు అపుడామె చూచింది
పువ్వులు పత్తిరి కోసుకొచ్చింది కావమ్మ
నేరేడు మారేడు మంచిపుష్పములు కామమ్మ
మెర్రగన్నేరు, మాపులు తెచ్చింది కామమ్మ
అస్తమానపు వేళలో యింటికొచ్చింది కామమ్మ
ఆడబిడ్డ సీతమ్మ స్నానముచేసి యింట్లోను
ఇల్లలికి ముగ్గులు యింపుతో బెట్టె సీతమ్మ
అట్లతద్దినోముకు యేకువడికినాది కామమ్మ
తలయంటి స్నానము సొంపుతో చేసే కామమ్మ
పచ్చనపసుపు దాబూచి చీరగట్టె కామమ్మ
గౌరిదేవిని గొబ్బరితో నిలిపి కామమ్మ
ప్రీతితో అప్పుడు పూజించినాది కామమ్మ
బ్రాహ్మణుని యొక్కని పిలిపించినాది కామమ్మ
నోముకథలన్ని చెప్పుమన్నాది బ్రాహ్మణుని
అక్షంతలిచ్చి తావింటున్నాది కామమ్మ

పడమటింటిలో గల్లంతులాయె
అయ్యయ్యో మారయ్యాయని ఏడ్చినాడు రెడ్డన్న
ఘోరముఘోరమున తా దుఃఖించినాడు రెడ్డన్న
అట్లతద్దినోము కురుచాయెనమ్మ కావమ్మ
మాయన్న దేహము యెటులున్నాది ఓ మరిది
మాయన్ననోట మాటఅణగెను కావమ్మ
వచ్చేప్రాణముగాదు పొయ్యేప్రాణమే కావమ్మ
పూర్వపుణ్యఫలము యిదియన్నది కావమ్మ
చాలించు బ్రాహ్మణ చాలించుమయ్యా నీకథలు
పప్పు బియ్యమిచ్చి బ్రాహ్మణునిబంపె కావమ్మ
గౌరీ దేవిని బట్టనంగ సగవి తెల్పె కావమ్మ
నోమునోచిన నూలు మెడవేసినాది కావమ్మ
మారయ్యయుండేటి యింటికొచ్చె కావమ్మ
ముత్యాలనోటితో ముచ్చటలాడ నాస్వామి
పగడాలకంటితో పతిమారయ్య నాస్వామి
వొంటరిగా నీకు పట్టిందా నాస్వామి
ఈడిడిచి జోడిడిచి నీవు వెళ్ళుతావా నాస్వామి
వనువిడిచి పొయ్యేది న్యాయమా నాస్వామి
విష్ణుమాయలచేయ వింతలాయె నాస్వామి
బ్రహ్మమాయలచేత బళాయెనె నాబ్రతుకు
అన్యాయ బ్రహ్మరా ఆకుచించెనే యిప్పుడు
పాపిష్టి యాబ్రహ్మ బడగొట్టెనిపుడు నాస్వామి
నీపుణ్యభాగ్యాలు నే నెరుగనయ్య నాస్వామి
చిన్ననాడు నన్ను పెండ్లాడినావె నాస్వామి
కంకణముగట్టిన ఘను డెరుగనేమి నాస్వామి
బ్రహ్మముళ్ళు వేసినస్వామి నెరుగలేవె నాస్వామి
పెండ్లయిన వైదేండ్లు కొలువెళ్ళినావె నాస్వామి

ఐదేండ్లకయినాను యిచటికి రాలేదు నాస్వామి
వచ్చినగాని మంచమెక్క లేదె నాస్వామి
యీడేరిగి ఐదేండ్లు యిట నున్నావే నాస్వామి
అయ్యయ్యో నాస్వామి అన్యాయమాయెను నాస్వామి
అప్పుడు కులంవారినందరిని బిలిచింది కామమ్మ
దర్భవేసి నానట్టింట బరచెను కామమ్మ
నారాయణ యనుచును క్రింద దించింది కామమ్మ
పెనిమిటి యపుడు పారిపోయి కామమ్మ
రామతులసినైన కోసుకొచ్చింది కావమ్మ
తులసితీర్థము యపుడిచ్చింది కావమ్మ
తెల్లవారిజాంచి మరగిపోయెనే మారయ్య
నారాయణ యని నవ్వుకొన్నాది కావమ్మ
హరినామకీర్తనలుపాడుచున్నది కావమ్మ
అత్తచల్లమ్మ అడలసాగింది చల్లమ్మ
ఎందుకేడుస్తావు యెత్రిబట్టి అత్తమ్మ
యెన్నాళ్లు యేడ్చినా కొడుకురాడు అత్తమ్మ
చచ్చినకొడుకు మరలవచ్చునా అత్తమ్మ
ఏడవకు ఏడవకు మరలవచ్చునా అత్తమ్మ
యెన్నిదినములు ఏడ్చినా మాయన్న రాడు రెడ్డన్న
భూమిలో పీసముజాగ యిప్పించు రెడ్డన్న
అగ్నిహోత్రమునకు దయచేయుమయ్యా రెడ్డన్న
ఇట్టిబుద్ధి యేల గలిగినది కావమ్మ
వెర్రిబుద్ధి యేల నీకు తోడైనే కావమ్మ
చచ్చినవారితో చచ్చేవారెవరే కావమ్మ
బ్రతికినవారితో బ్రతికే వారెవరే కావమ్మ
మాయన్న భాగ్యము యేమితిన్నావు కావమ్మ
మాయన్నవస్త్రా లేమి గట్టితివి కావమ్మ
మాయన్నలాగున నినుజూచెదము కావమ్మ

అన్నవస్త్రముల కేమికొదువ కావమ్మ
విధవ వైభవము జూపవలెనా వో మరది
పట్టెపు బొట్టుండ పదిలక్షలమ్మా వో మఱది
పసుపుకుంకుమ లేక గడియుండలేను వో మఱది
పోయిన కుంకుమ లేక గడియుండలేను వో మఱది
పదివేయేండ్లుండనా పడకమానను గుణ్ణాన
కంపించకయిగా నమస్తున్నాది రాజ్యములోన
కాకినాడయందు కలకటేరుండు కామమ్మ
కలకటేరు దొరగారు మహాచెడ్డవారు కామమ్మ
అగ్నిగుండమునకు సెలవిన్వాడమ్మా
బ్రతికేవారికి మీకు భయాలు గనుక వో మఱది
చచ్చేదానికి నాకుభయములేదు వో మఱది
మనకోట కొస్తాను సెలవుగావలెను వో మఱది
కోటలోనికి యప్పుడు బయలుదేరెను కామమ్మ
వచ్చెను దొరసాని నాగమ్మగనుక యపుడు
బండెక్కి దొరసాని నాగమ్మగనుక యపుడు
వచ్చావు ఏపల్లె ఎవరికోడలవు చిన్నదాన
యెవరింటి పసుపువు యెవరికోడలు చిన్నదాన
సుకపట్లవా రాడపడుచు నన్నాది కామమ్మ
స్థిరముగ తిరుపతోరి కోడలను నేను దొరసాని
నాయొక్క పెనిమిటి చనిపోయినాడు దొరసాని
అగ్నిగుండముల త్రొక్కించునమ్మా దొరసాని
ఇట్టిబుద్ధి నీకు ఏలకలిగెను కామమ్మ
రెండు కత్తులభూమి మాన్యమిస్తాను కామమ్మ
నీవు కోరిన చీరలు కొనిపెట్టుతాను కామమ్మ
అన్నవస్త్రానికి ఆసించలేదు దొరసాని
మళ్ళు మాన్యాలు మాకేమి చేయు దొరసాని
మాకు పట్టెపు బొట్టుంటె పదిలక్షలమ్మా దొరసాని

పసుపు కుంకుమ లేక ఘడియ వేగలేను దొరసాని
నీకు పసుపుకుంకుమమీద ప్రేమలుంటే కావమ్మ
నీమఅది రెడ్డిని నీవుంచుకోవె కావమ్మ
రెడ్డిని నీకిచ్చి పెండ్లిచేసెదను కావమ్మ
మారయ్య కిచ్చేది మూడు వరహాలు
మారయ్య జీతము రెడ్డికిప్పించెద కావమ్మ
నారాయణంటను చెవులు మూసుకొనె కావమ్మ
నీతికారణమా, జాతికారణమా దొరసాని
కులము కారణమా, గుణముకారణమా దొరసాని
మారుమనువా పెండ్లి మాయింటలేదే దొరసాని
యేడుమనుములుదాక మీయింట కద్దు దొరసాని
నీకూతురు రుక్మిణిని గట్టు కున్నాది కావమ్మ
మనివుండే సత్యాలు చూపుతున్నాను దొరసాని
యిలమీద సత్యాలు జూపవమ్మ దొరసాని
అంతలో మాయకమ్మ వొప్పి కనిపించినాది దొరసానికి
గిజగిజ ఒకజాము కష్టపడ్డాదీ దొసారని
నిలువున ప్రాణాలు పోగొట్టినాది దొరసాని
కోటలోకొస్తాను దొరగారు వినెను యీమాట
చెల్లు చెల్లనే కావమ్మ నీకుదొరగారు వినెను యీ మాట
జగతిలో నీవింత పతివ్రతవౌట మెరుగము కావమ్మ
పోయిన ప్రాణాలు బొందికనెను కావమ్మ
మాతోటలో వున్నావి చావళ్లమ్మ
చావళ్ళుగట్టి గుళ్లుగట్టింగా కావమ్మ
ఒకయేడు తిరునాలు చేయిస్తా కామమ్మ
కొబ్బరి బెల్లాము కొండరిటిపండ్లు కావమ్మ
ఆదివారమునాడా ఫలహారమిస్తు కామమ్మ
చెన్నపట్నపుదొరల సెలవుతెచ్చుకో గుంభానికి
మంచిగంధపుచెక్క మణుగులిస్తాను [illegible]భానికి

చప్పునా కే కేసి లేచికూర్చుండె దొరసాని
వంగొంగి సలాము చేయసాగెను దొరసాని
మనిషి వుండగా నాకు దండం పెట్టొద్దు దొరసాని
నేను చచ్చినతరువాత దండంపెట్టండి దొరసాని
కులము బెస్తవైతేమీ కులమెంచబోరు ప్రజలైన
తిరిగి సామర్లకోట యింటికొచ్చింది కావమ్మ
చచ్చిన శవాన్ని కూర్చుండబెట్టి పెనిమిటిని
తలయంటి తలయూర స్నానంబుచేసె పెనిమిటికి
తిరుమణీ తిరుచూర్ణ తీరుగానుంచి పెనిమిటికి
మంచిగంధంతీసి మారయ్యకు పూసి కావమ్మ
అత్తరు సంపంగనూనె పూసింది కావమ్మ
పట్టుచుక్కోవతలు మొలకుగట్టింది కావమ్మ
ఆనోవ మొలతాడు మొలకుగట్టింది కావమ్మ
మారయ్య రుమాలు తాకీసుకొనె కావమ్మ
మారయ్య శిగబొందు తామెడకువేసే కావమ్మ
గురువు ఆచార్యుల ఆజ్ఞలుంచింది కావమ్మ
పట్టెమంచమువాల్చి పరుపమరించి కావమ్మ
పరిచిన సంపంగిపూలు పరచింది కావమ్మ
పట్టెమంచముమీద పరుండబెట్టి పెనిమిటిని
పన్నీరు, జవ్వాజిపై చల్లింది కావమ్మ
పరికాశ దుప్పటి పైనిండగప్పె కావమ్మ
పగ్గకా మగ్గకా నీవుండవయ్యా మారయ్యా
పాపిష్టి యీదొరలు పడనివ్వరేమీ గుండాన
నేను చెన్నపట్నంబోయి సెలవుతెస్తాను మారయ్యా
తలుపుదగ్గరతీసి తాళాలువేసే కావమ్మ
కుంపిణీదురాయి చాలపెట్టింది కావమ్మ
మంత్రి మావోటోరి ఆజ్ఞలుంచింది కావమ్మ
తలుపు తాళాలైన తీసేరు మీరు అత్తయ్యా

మారయ్యా నిక్కడికి పంపించితేనూ యిక్కడనూ
పిలువపేరు లేకుండ చేతురన్నాది కావమ్మ
రావోయి రెడ్డన్న నా చిన్నమరది రెడ్డన్న
కట్టండి పైనాలు కాకినాడకుగా రెడ్డన్న
పెత్తండ్రి రామన్న పైనమన్నాది కావమ్మ
పినతండ్రి గురువన్న పైనమన్నాది కావమ్మ
మేనమామ కృష్ణమ్మ పైనమన్నాది కావమ్మ
అంతకట్టండి పైనాలు కాకినాడకుగా మీరంత
కాకినాడకు యెట్లుపోతావు కావమ్మ
అంత పెద్దవాన మహాకురిసెనమ్మ కావమ్మ
యేరులూను, కోనేరులూను యేకమైనాయి కావమ్మ
పంటకాలువలన్ని తగ్లినచ్చె కావమ్మ
భీమారపుకాలువ నిండియున్నాది కావమ్మ
యీాటవేసినగాని పాతియ్యాదమ్మా కావమ్మ
తాళ్ళు వేసినగాని పాతియ్యాదమ్మా కావమ్మ
ఒడ్డుమీాద గంగ పొర్లుచున్నాది కావమ్మ
దోవలు లేవమ్మ సంగములేవూ కావమ్మ
బ్రతికే వాండ్లుగనుక భయాలుమీాను రెడ్డన్న
చచ్చేవాండ్లకు మాకు భయాలు యేమీా రెడ్డన్న
నామాట వినవె నాతి కావమ్మ కావమ్మ
కలకటేరు మహాచెడ్డవాడు కావమ్మ
భూమిలో గుండానికి సెలవివ్వడమ్మా దొరగారు
పెదపాటి యెఱ్ఱప్ప మాలవాడుగా యెఱ్ఱప్ప
ఆపెదపాటి యెఱ్ఱప్ప పెండ్లి పెళ్ళాము చిన్నమ్మను
ఆరుయేళ్ళుబట్టి యేలుకున్నాడు చిన్నమ్మ
కుంపినీకొలువులో రానన్నడు యెఱ్ఱప్ప
గండికోటకాడ జగడాని కెళ్ళె యెఱ్ఱప్ప
రణముగడిచెను వాడు వస్తున్నాడు యెఱ్ఱప్ప

అప్పుడు కరకంచు చీరైన కాసెబోసింది కావమ్మ
పెదతండ్రి పినతండ్రి చేరవచ్చేరూ ఆవెనుక
మేనమామ తనమరది చేరవచ్చిరిగా అక్కడికి
కాలేటి సూర్యుడా దండమన్నాది సూర్యునికి
మేము త్రొక్కిన భూదేవికి తోడుకావమ్మ భూదేవి
వేడుకతో వెంకటేశ్వరుని దలంచినది కావమ్మ
ప్రేమతో భీమలింగానికి మొక్కె కావమ్మ
కరకంచు చీరైన కాసెబోసింది కావమ్మ
హరినారాయణ నన్నది అడ్డపడ్డాకాలువలో
చీలమండలములోతు దాటిపోయింది కాలువ
వెనకాల పెదతండ్రి కందకపోయె ఆ కాలువ
మరిది రెడ్డన్నకూ మరీ అందదాయె ఆ కాలువ
రావోయి రెడ్డన్న నాచిన్నమరది రెడ్డన్న
నీ సత్యముండంగ నీ వెళ్ళినావే కావమ్మ
సత్యముండగ నీ వెళ్ళినావే కావమ్మ
పడవలు లేవమ్మ సంగడలు లేవూ కావమ్మ
మే మెట్లువత్తుము నాతికావమ్మా కావమ్మా
మీరు నీళ్ళలో నాశేది నీకులోతులుగా వో మరది
బె సబిడ్డలయితే యీదుకొనిరండీ మీరైన
యీతగొట్టటమాకు చేతగాదమ్మా కామమ్మా
మాయు తెప్పలు రెండు కనిపించినావీ కావమ్మ
మరది రెడ్డన్న తెప్పగట్టెగా రెడ్డన్న
పెదతండ్రి పినతండ్రి మేనమామలుగా ఆ వేళ
యేదుగడియలకుకాకినాడ వెళ్ళింది కావమ్మ
వెల్తానే కలకటేరు మేడకెళ్ళిందీ కావమ్మ
కొత్వాలు సోమన్న యెదురుగుండొచ్చి సోమన్న
చెలిమితో నీకు నే చెలుడగానా సోమన్న
దొరతో నీవొకమాట చెప్పంగగలవా సోమన్న

కామమ్మ కథ

మాబాగన్నాడు మంచిదన్నాడు సోమన్న
మేడమీదనుంచి దొరగారు జూచె కావమ్మ
ఆడకూతురుగా యెందుకొచ్చింది దుబాసి
యేమిపనిమీద అడగమన్నాడు దొరగారు
చెంగయ్యాదుబాసి పరుగునొచ్చెనుగా దుబాసి
యేమిచిన్నదాన యేమొచ్చినావు చిన్నదాన
యేవూరు యేపల్లె యెవరు నీ పేరు చిన్నదాన
కాపురం సామర్లకోట యన్నదిగా కావమ్మ
శుకపట్ల వారా డపడుచు నన్నాది కావమ్మ
స్థిరమైన తిరుపతోరి కోడలను నేను చెంగయ్యా
నాకుభూమిలో పెనిమిటి చనిపోయినాడు చెంగయ్యా
నేను భూమిలో వీసము జాగకై వస్తీ చెంగయ్యా
ఆమాట దొరతోటి తా జెప్పినాడు చెంగయ్యా
కావమ్మ నెదటికి పిలిపించినాడు దొరగారు
యేమే చినదాన యే మొచ్చినావూ చినదాన
నా పెద్దబోయుడు ఘనుడు మారయ్యా
మూడు నెల్లాళ్ళజూతీసుకొన్నాడు పట్టణములో
మీ దేశమునకు వస్తానే చనిపోయినాడు మారయ్యా
ఆమారయ్యాభార్య కావమ్మను దొరగారు
భూమిలో నీవీసముజాగ యిప్పించు గుండానికి
రెండుయిల్లుజాగ యిప్పించుమనెను దొరగారు
ఇంట్లోను గావయ్యా వాకిళ్ళుగావు దొరగారు
మీజాతి న్యాయాన గుండాలులేవు దొరగారు
తెల్లన్యాయములోను గుండాలుగలవు దొరగారు
తూర్పురాజ్యాన గుండాలు తరచు దొరగారు
రెండునిలువుల పొడుగు త్రవ్వుతారయ్యా దొరగారు
త్రవ్వేటి గుండములో కలతపట్టేరూ దొరగారూ
అగ్నిహోత్రములైన అంటించుతారు గుండాన

మూసిబిడ్డలు వారు పగులపేసేరు గుండాన
భగభగా మంటలు మండుచుండునను గుండామూ
మండేటిమంటలో మరిదూకుతాను దొరగారు
అగ్నిలో బడితేను అవస్తగదా దుబాసి
నీకు అగ్నిలో బడియేటి అన్యాయమేమీ కావమ్మా
నిప్పులో బడియేటి అన్యాయమేమీ కావమ్మ
మంటలో బడియేటి మర్యాదలేమీ కావమ్మ
నాకు పట్టెడు బొట్టుంటె పదిలక్షలయ్యా దొరగారు
పసుపు కుంకుమ లేక ఘడియ వేగలేనూ దొరగారు
నీకు పసుపుకుంకుమమీద ప్రేమలుంటే కావమ్మ
మీ బెస్తవర్ణాన మారుమనుముంది కావమ్మ
మారుమనుముల పెండ్లి చేయించుతాను కావమ్మ
మారయ్యకన్నాను మంచివాణ్నిగా కావమ్మ
పట్టినా ఖర్చిచ్చి పెండ్లిచేస్తా కావమ్మ
నారాయణంటను చెవులు మూసుకొని కావమ్మ
ప్రక్కన నీతల ప్రద్దలైపోనూ దొరగారూ
నావంటి బిడ్డలు వున్నారా లేరా నీకైనా
మారుమనుముల పెళ్ళి మాయింట లేదు దొరగారు
యేడుమనుములదాక మీయింటగలదు దొరగారు
నీకూతురు రుక్మిని కట్టుకున్నాది మారుమనువు
దొరచస్తె దొరసాన్ని కట్టుకుంటారా మీయింట
అయితే నీవుచస్తె నీభార్య మారుమనుముగ దొరగారు
పెళ్ళి చేసుకొని బాగావుంటాదా దొరగారు
యీబెస్తదొచ్చి యేలమాట్లాడె నన్నయిన
బంగారుకోటలో రమ్మనగలేరూ నన్నయిన
వర్సావాయి తిమ్మరాజు ఆపలేడు నన్నయినా
శుకపల్లి మాధవరా వాపగలేడు నన్నయిన
అంతే నన్ను ఎదురాడలేదు నన్నయిన

యీబెస్తదొచ్చి యెంతమాట్లాడే నన్నయిన
పన్నెండు పారాలు అప్పగించండి దుబాసి
పైనవచ్చి బెత్తమాడించమనెను దొరగారు
ఆమాట కావమ్మ చెవుల విన్నాది కావమ్మ
మరియొక్కపారా వుంచుమంటూనె కావమ్మ
పారాలో నాకేమి భయము దుబాసి
పారావాండ్లను నిన్ను దొరల బట్టగలను నేనైన
యెర్రగా కాలేటి యేటిసుకలోని ఆవేళ
కావమ్మ నప్పుడు తీసుకెళ్ళిరిగా కావమ్మ
ఏడు రోజులుదాక తాసీరుచేసె కావమ్మ
అన్నహారములులేవు దాహాములేవు కావమ్మ
పెదతండ్రి రామన్న తెచ్చిచ్చె కావమ్మ
పాలుదాహానికి పుచ్చుకోబోయె కావమ్మ
మేడమీదనుంచి దొరగారు చూచి దొరగారె
పాలుతాగితేను నీదు సత్యమేమీ దుబాసి
ఆమాట లాతల్లి కాకలింపాయె అక్కడికి
తెచ్చినపాలన్ని పినతండ్రికిచ్చెనుగా కావమ్మ
పండుటాకులకట్ట తెచ్చియిచ్చెనుగా తనమరది
పండుటాకులకట్ట తీసుకపోయె కావమ్మ
మేడమీదనుంచి దొరగారు చూచి దొరగారు
ఆకుబద్దా తింటెదీనిసత్యమేమి దుబాసి
ఆకుతిని ఆరుసంవత్సరములు బ్రతకొచ్చు కావమ్మ
ఆమాట తల్లి కాకలింపాయె అక్కడికి
తెచ్చిన ఆకులు పెంతండ్రికిచ్చె కావమ్మ
ఉత్తపసుపునీళ్ళతోను బ్రతుకుతున్నా కావమ్మ
పెదతండ్రి రామన్న గొడుగుబట్టేనుగా కావమ్మ
గొడుగు నీడలోనుంటె దానిసత్యమేమీ దుబాసి
ఆమాటలప్పుడు ఆకలింపాయె కావమ్మకు

అప్పుడు పట్టిన గొడుగును తీసినాది కామమ్మ
అంతకంతకు దేహాలగ్గాలనూయె కామమ్మ
నిమ్మపండ్లచాయా వస్తూన్నాది కామమ్మ
తొడిగినరవికి పగిలిపోతుందే కామమ్మ
ఒళ్ళోను పక్కకును తిరుగకున్నాది కామమ్మ
చేతులో గాజులు చిట్లిపోతుంటే కామమ్మకు
అప్పుడు కామమ్మ మరిదిని పిలిపించినాది దొరగారు
అక్కడ మారయ్యను తగలవేసినారా వో రెడ్డి
అక్కడ మాయన్నను పంపించలేనూ దొరగారు
తలుపుదగ్గర పెట్టి తాళాంతీసె మా వదిన
ఇదిగాక కుంఫిణీకుతాము చాలపెట్టిందిగా
మంత్రిమానోటోరి ఆజ్ఞనుంచిరీ మావదిన
యింగిలీషు తాను మాట చెప్పెనుగా దొరగారు
దీనిఆజ్ఞలకు మనము నిలచివుండాలె దుబాసి
సామర్లకోటకూ తాబంపమనెనూ దొరగారు
కొత్వాలు సరయ్య పేరిట్రవాసె జవాబులుగ
తెల్లవారేవరకు జాబొచ్చెనేమీ అక్కడకు
కొత్వాలు సరయ్య జాబు చదివెనుగ సరయ్య
తలుపు తాళాలైన పగులగొట్టిరిగా
అక్కడికి యిరవైనాలుగురోజులాయెను అక్కడకి
తగ్గకా మగ్గకా అట్టేవున్నాదూ మారయ్య
దానిమ్మలోసు పండించినారూ మారయ్యను
మారయ్య నక్కడ పంపించగానే కామమ్మ
పారాలో కామమ్మ ప్రాణముపోయెను కామమ్మ
నారాయణన్నది ప్రాణమొదిలింది కామమ్మ
పెత్తండ్రి పినతండ్రి అనుపసాగిరిగా ఆవేళ
మరది రెడ్డన్న అడలసాగె రెడ్డన్న
అక్కడ మాయన్న అయిపోయెనే రాజ్యములో

అక్కడ మావదినెకూడ వెళ్ళేనుగా యీవేళ
ఘోడు ఘోడున తాను దుఃఖపడతాడు రెడ్డన్న
మేడమీదనుంచి దొరగారుచూచి దొరగారు
దొంగిలియన్నము తింటున్నది దుబాసి
అన్నములేదయ్యా ఆహారాలు లేవు దొరగారు
సారఅన్నములు యెక్కడున్నావి దొరగారు
అన్నములు లేకుంటె చిక్కుదువుగదా దుబాసి
పసుపునీళ్ళతో బ్రతుకుతున్నాది కావమ్మ
అప్పుడు ప్రాణములు పోయెనని దుఃఖపడుతాను రెడ్డన్న
అన్నములేకయే ప్రాణాలు కడబట్టెనూ దుబాసి
అప్పుడు రెడ్డిని పిలిపించినాడూ దొరగారు
అన్నములేకయే ప్రాణాలుకడబట్టేను వో రెడ్డి
ఉమకుజావపోసి బ్రతికించుకొండి కావమ్మ
ప్రాణములేదంటె మారయ్యతోటి తగలెయ్యమనెను
పెత్తండ్రి రామన్న చెయ్యిచూచినాడు కావమ్మ
చేతులో దాతువులు ఆడిలేవయ్యా రెడ్డన్న
పెత్తండ్రి పినతండ్రి యెత్తుకొన్నారూ కావమ్మ
మరది రెడ్డన్న పుల్లెడబట్టగా కావమ్మ
మూడుక్రోసులు నేలదూరము ఎత్తుకొచ్చిరీ కావమ్మను
సాప్పిర సోమన్నగుడికాడ దింపెను కావమ్మ
గప్పున కేకేసి లేచికూర్చుండె కావమ్మ
దేహాలు యేదారి నా పారాలుయేమి పినబాబు
యీవేళదాకను యెందెల్లినావే కావమ్మ
బ్రహ్మపట్నందాక నేచూడబోతి పెదబాబు
ఆబ్రహ్మ దేవుడు సెలవిచ్చెనేమి పెదబాబు
మారయ్య నక్కడా పంపించినారూ అక్కడనూ
దానిమ్మలోను పంపించినారూ రామన్న
మారయ్య తోడను మాట్లాడవస్తి రామన్న

యీావూరి కథికారి యెవ్వారన్నాది కావమ్మ
పెద రెడ్డి పాపయ్యా పెద్ద కావమ్మ
పెదరెడ్డి పాపయ్యాగారింటి కెళ్ళే కావమ్మ
మావారిలోకల్లా నామాట గొప్పా పాపయ్యా
చెలిమితోను నీచెల్లెలనుగా పాపయ్యా
త్రవ్వించు గుండాలు కాళ్ళలోతుగా పాపయ్యా
త్రవిస్తే గుండాలు త్రవించగలరు కావమ్మకు
పైనజాతులోరి కెరుక జేసినారా కావమ్మ
యెక్కడికిపోదూను రావే నేనునూ కావమ్మ
నాకాకు యేండ్లాయెను మోకాళ్లు విరిగింది కావమ్మ
పనివుంటే బండెక్కి బజారుకెల్తా కావమ్మ
పోయినకాళ్ళు పుట్టియిస్తాను పాపయ్యా
నాకువీరి సెలవేమీా దాని సెలవేమీా పాపయ్యా
నేను చెన్నపట్నంవెళ్ళి సెలవు తెస్తాను పాపయ్యా
యేడోరోజుకు తిరిగివస్తాను యింటికి
యీాయేమురోజులకు నీ కాళ్లు వస్తాను పాపయ్యా
సామర్లకోటలోనుంచి కబురంపుతాను నీకైన
సామర్లకోటకు నడచివస్తావు పొమ్మనెను
తిరిగి సామర్లకోట యింటికొచ్చింది కామమ్మ
మారయ్యా కాష్టంకాడ కెళ్ళింది కావమ్మ
ఇంకమారయ్యా కాష్టము వెలుగుతున్నది అప్పటికి
మంటలో ఒకజాము కౌగలించింది కావమ్మ
యెంతచల్లగవుంది నీపూలవనము మారయ్యా
యెంతచల్లగవుంది నీజాజివనమూ మారయ్యా
మూడుదోసిళ్ళ అగ్ని ఒడిగట్టినాది కావమ్మ
సామర్లకోట నడివీధికొచ్చె కావమ్మ
క్రొత్తపిడతా నొకటి తెప్పించినాది కావమ్మ
ఒళ్లోను అగ్నిపిడతలవుంటేను కావమ్మ

గట్టిగా ఆకోశ కాలకున్నాది కావమ్మ
రాగికొమ్మ ఒకటి తెప్పించినాది కావమ్మ
నిప్పులో ఆకొమ్మ పూడ్చి పెట్టింది కావమ్మ
నాసత్యముంటేను బ్రతుకూ పెదబాబు
ఒకనాడు రెన్నాళ్ళు మూన్నాళ్లుజూచే కావమ్మ
నాలుగు రోజులకు నానవేసినాది ఆకొమ్మ
అయిద్నోరోజు ఆ కేరుపడెనూ ఆకొమ్మ
పెత్తండ్రి రామన్న కాపాడవయ్యా యీచెట్టు
రాగిచెట్టుకు అరుగువేసింది కావమ్మ
ఆరాగికొమ్మకూ పూతబెట్టింది అంతటనె
మారయ్యా అస్తులూ యేరుకొచ్చింది కావమ్మ
క్రొత్తపిడతలోను అస్తులుంచింది కావమ్మ
ఆరాగికొమ్మకి వ్రేలాడగట్టికావమ్మ
పడమటిల్లు తాను అలికించినాది కావమ్మ
విసనకర్ర ముగ్గు తాను వేసింది కావమ్మ
దర్భగడ్డికొప నట్టింటపరచె కావమ్మ
రావోయి రెడ్డన్న నాచిన్నమరది రెడ్డన్న
లోపల తాళాలై నేనువేయిస్తాను యింటికి
బైట తాళాలైన నీ వెయ్యనయ్యా రెడ్డన్న
నేటియ్యా మన్నపుడు తలుపు తియ్యవయ్యా రెడ్డన్న
తాళాలచేతులు తలక్రిందబెట్టి కావమ్మ
దర్భగడ్డిమీద పండుకున్నదిగా కావమ్మ
హరినారాయణాన్నది జీవ మొదిలింది కావమ్మ
ఏడు గడియలకు పసిబొమ్మాయెనేమి కావమ్మ
ఏడు గడియలకు చెన్నపట్నం మెళ్ళింది కావమ్మ
బొందె యింట్లో జీవ మక్కడాను కావమ్మ
చెన్నపట్నములో బాలీసు నీ విసుతా కావమ్మ
కామలో కాన కలలోను సెప్పెను కావమ్మ

నైనప్పు మొదలారి కలలో చెప్పెను కావమ్మ
దుబాసి కలలోన చెప్పినాది కావమ్మ
లార్డుదొరగారు బట్టలన్ని పసుపువూసింది కావమ్మ
ఒకనాడు రెన్నాళ్ళు మూన్నాళ్లుజూచి దొరగారు
ఒకనాడు దయ్యమా భూతమా అని అడిగినారు దొరగారు
నేన దయ్యాన్ని గానయ్య భూతాన్నిగాను దొరగారు
మీ పెద్దబోయిడు ఘనుడు మారయ్య మారయ్య
ఆరువేండ్లు కొలువు కొలిచిపోలేదా మీవద్ద
మూడునెల్లాజీతం పుచ్చుకొన్నాము మావద్ద
ఏహోయేటనే యింటికొచ్చెనుగా మారయ్య
వస్తానే మారయ్య చనిపోయినాడు యింటొద్ద
ఆ మారయ్య భార్యను కావమ్మను నేను దొరగారు
నేను కలకటోద్ద సెలవు కెళ్ళాను గంగానికి
నన్ను ఏమకోజులుదాక తాపీలుస్తే ఆ దొ
గొప్పదొరలు అని సీకలవుకొని దొరగారు
ఆ రాత్రిలోను తాజెప్పినాది కావమ్మ
అంతలో దొరగారు మేలుకొన్నాము దొరగారు
యెక్కడజూచినా యెవరులేరైరి అక్కడను
అప్పుడు దుబాసిని పిలిపించినారు దొరగారు
అకే యిదేమి చోద్యము యింతచోద్యము దుబాసి
బంగారుబొమ్మ యీ కలలోకి వచ్చె కావమ్మ
తెల్లవారు ప్రొద్దున్నే మేలుక్కొనారూ దొరలంత
ఇంగులీషునవారు చెప్పుకున్నారు దొరలంతా
మనపెద్ద బోయీడు మారయ్య అంటా పోలీసు
ఆ మారయ్య భార్య కావమ్మ యేమి కావమ్మ
నాయొక్క బట్టలన్ని పసుపుచేసింది కావమ్మ
అందరికి యీలాగే అగుపడ్డదనిరి దొరలంత
మేమేమి సత్యాలు చూపగలవమ్మ కావమ్మ

కావమ్మ కథ

కోరిన సత్యాలు చూపగలవయ్యా కావమ్మ
జగతిలో దీనిసత్యము నే జూడవలెను దుబాసి
నాకు ఆరేండ్లయెను తమ్ముడు వెళ్ళాడు దండ్లోకి
వారితపాలుగా వర్తకందలేదా కావమ్మ
మాతమ్ముడి రాకలు మాకు చెప్పితే కావమ్మ
నీ కక్కడ గుండానికి అడ్డులేకుండా నేచేతూ
పన్నెండు రేవులకు జాబుపంపేరు కావమ్మ
ఆరాత్రికలలోను తాజెప్పినాది కావమ్మ
శ్రీరంగపట్నముమీది కెళ్ళినుగా తమ్ముడు
శ్రీరంగ పట్నము తీసుకొన్నాడు మేడీసు
ఆదివారమునాడు ప్రొద్దుపొడుపూన తమ్ముడు
మాతమ్ముడుమెచ్చే మిమ్ముల గలసే దొరసాని
అంతలో దొరగారు నిద్రమేల్కొనెను దొరగారు
ఇదియెక్క దీక్ష చూతమన్నాడు దొరగారు
బుక్కమీద ఆరోజు వ్రాసేసినాడు దొరగారు
శ్రీరంగపట్నము పరుగున వెళ్ళింది కావమ్మ
మేడీసు కలలోను తాజెప్పినాది కావమ్మ
మీయన్న నీకొర్చి చింతనున్నారు దొరగారు
చెన్నపట్నానికి పైనంబుగట్టు దొరగారు
చెన్నపట్నంమీద భ్రాంతి పుట్టించె దొరగారికి
ఆరాత్రి రెండుజాములకు పంపివేసిరిగా అక్కడను
ఆదివారమునాడు తెల్లవారగట్ల మేడీసు
చెన్నపట్నములోను రంపువేసిరిగా అక్కడను
దొరలంతలేచి యెదురుగొచ్చిరిగా అప్పుడు
అన్నదమ్ములగా కౌగలించుకొని ఆవొరలు
చెల్లుజెల్లునే కావమ్మ నీకు చెల్లునమ్మ కావమ్మ
కలము కాగితము తెప్పించిరే దొరగారు
పన్నెండు దీవులకు జాబులువ్రాసె దొరగారు

ఎక్కడ గుండానికి అడ్డులేక నేను కావమ్మ
ఆనేళ మధ్యాన వేళ నిద్రలో కనిపించె దొరగారికి
మధ్యాన వేళయి కలలోజెప్పె కావమ్మ
నన్ను కలకటేరుదొర మహాకష్టపెట్టె దొరగారు
కలకటేరు దొరకు దరఖాస్తులు వ్రాయి దొరగారు
గుండాము సామాను పంపించమనెను కావమ్మ
మూడుకొయ్యల ఓడ ముస్తాబుచేసె దొరగారు
ఓడమీదను అయిదేకలాసులొద్ద దొరగారు
రవాణచేసి విడిపించి పెట్టండి ఆ యోడ
నాసత్యముంటేను సామర్లకోటలో దిగును ఆ యోడ
మూడు దొరలు దొరసానులు చూడరమ్మనెను
అంతలో దొరగారు నిద్రలేచెనుగా దొరగారు
అనుకొన్నంత కష్టపెట్టినా ఆ కలకటేరు
ఆకలకటేరుదొరకు దరఖాస్తు వ్రాసెదొరగారు
మూడుకొయ్యలఓడ ముస్తాబుచేసి దొరగారు
మంచిగంధపుచెక్క ఓడలో వేసిరిగా ఆ వేళ
నూనెగిడ్డెలువారు ఓడ పంపిరిగా ఆ వేళ
కలాసులేనిది యెట్లుపోతుంది యీం యోడ
సముద్రావత్రోసి విడిచిపెట్టిరిగా ఆ యోడ
కోట స్తంభంమీద కూర్చున్నదేమీ కావమ్మ
తెల్లవారేసరకు సామర్లకోటలో దిగెను కావమ్మ
పడోరోజుకు బొందికొచ్చింది ప్రాణముగా
తనుతియ్య రెడ్డన్న తియ్యమనెను కావమ్మ
పైట తాళాలన్ని రెడ్డితీసెనుగా ఆ వేళ
లోపల తాళాలు కావమ్మతీసె ఆ వేళ
నేను చెన్నపట్నపు సెలవు తెచ్చుకొన్నాను
అంతలో చెన్నపట్నపు జాబువచ్చి దూకెను అక్కడికి
జాబులుచూడి సంతోషపడిరి ప్రజలంతా

పోయి పెదరెడ్డి పాపయ్యా తీసికొనిరమ్మా రెడ్డన్న.
కాళ్ళులేని పాపయ్యా తీసికొనిరమ్మా కావమ్మ
పోయిన కాళ్ళు పుట్టి యిచ్చాను పొమ్మనేను
స్వప్నానతాను పరుగుజొచ్చెనుగా రెడ్డన్న
పెదరెడ్డి పాపయ్యా వచ్చినిలుచుండె అక్కడను
మా వదినె కావమ్మ రమ్మన్నదయ్యా పాపయ్య
వంగివంగి సలాముచేస్త వచ్చెనుగా పాపయ్య
నేను పట్నాంనుంచి సెల్వాలు తెచ్చితిగా పాపయ్య
పుణ్యాన గుండాలు నాకెందుకయ్యా పాపయ్య
అయిదు వరహాలిచ్చి జాగాకొన్నాది కావమ్మ
కట్టుకున్నకోక వుప్పర్లకిచ్చే కావమ్మ
కంకణాల జోడు వుప్పర్లకిచ్చె కావమ్మ
త్రవ్వేటిగుండములో గలిసిదింపిరిగా ఆవేళ
కావమ్మ గుండాన పడదంటూరు ప్రజలైన
చుట్టుపట్లవారు పొర్లంబడ్డారు ప్రజలంత
తాటిపాకసీమ ప్రజలు వచ్చిరిగా ఆవేళ
యిల్వారు పొట్నారు చూడవచ్చిరిగా ప్రజలంత
అడవిసీమ ప్రజలు చూడొచ్చినారు ఆవేళ
గోదావరినుంచి ప్రజలు వచ్చిరిగా ఆవేళ
అయిదువేయిలక్షల పదికోట్ల ప్రజలు వచ్చినారూ ఆవేళ
బంగారు కోటలోనుంచి రథమొచ్చెగా ఆవేళ
రాజమంత్రి పుత్రులు కూడావచ్చారు ఆవేళ
చెన్నపట్నపుదొరలు వచ్చిదిగినారుగా అక్కడకు
గంగిరెద్లు ఆడుతున్నారే అక్కడను
ఆట దాసరవాంళ్లు ఆడుతున్నారు అక్కడను
ఏడు శివరాత్రులు సాగినట్లుండె అక్కడను
ఏడే అగ్నిహోత్రమైన అంటించినారూ గుణ్ణాన
నూనె సిద్దెలను పగులబోసిరిగ గుణాన

భగ భగ భగ భగ మండుతున్నాది గుండాన
బాజ భజంత్రీలు తేజంబుగను యీవేళ
గుండంబు చుట్టును తెల్వారము వచ్చుచున్నది ఆవేళ
పెదపాటి యెర్రప్ప పెండ్లి పెండ్లాము చిన్నమ్మ
లోతైనమక్కడా గున్నానబడెనూ చిన్నవమ్మ
ఆ చిన్నమ్మతల్లి వరలక్ష్మి లక్ష్మమ్మ
ఆ చిన్నమ్మ సత్యాలువుండంగ బ్రతికున్నాది లక్ష్మమ్మ
నాబిడ్డసత్యాలు పోతవంటాను లక్ష్మి
మాదిగ వెంకడి యింటికొచ్చింది లక్ష్మి -
అయిదువరహాలైదు యినామిచ్చింది వెంకడికి
కావమ్మనైనాను కట్టు కట్టా వెంకన్న
యెర్రమాంమ్మను నెలకొల్పినాది లక్ష్మి
యెవరిచేతులో కట్టుపడలేదే లక్ష్మి
రెడ్డి కావమ్మచేతిలో పట్టుపడతానె లక్ష్మి
పంచ వెన్నముగ్గులు నట్టింటవేసి వెంకడు
యెర్రమాంమ్మను పంపుచేసెనుగా
పసుపు కుంకులలో పంపుచేసెనుగా
యీతబుకు అయిపోను పట్టుదిలా లక్ష్మి
కోసుడు మేరను నిన్ను చూస్తగ కావమ్మ
ఘోరము ఘోరమున తానుదుఃఖపడుతుంది కావమ్మ
యిక నేను గున్నాన బడను అంటుంది కావమ్మ
ఊరిమీదికి తాను మళ్ళిదిగుమనుట కావమ్మ
బలిమిని గున్నాన బడవోస్తి లేమి గున్నాన
మూడో రోజునా నేను వెళ్లుతాను అక్కడికి
గుండంమీదనే సీలగొట్టిస్తు అక్కడను
కావమ్మ సత్యాలు మణిగిపోతవిగా లక్ష్మి
నీబిడ్డసత్యాలు ప్రకాశిస్తాదిగా భూమిలో
ఆతబుకు అయినాను చంకబెట్టుకొని లక్ష్మి

కామమ్మ కథ

గుండముకాడికి వస్తున్నాది లక్ష్మి
కోసుడు మేరసు లక్ష్మినిచూచె కావమ్మ
చెన్నపట్నపు దొరవద్దకు వెళ్ళికావమ్మ
అన్నితబుకులు నాకు యెరువుప్పట్టించు దొరగారు
ఆ మాటలను లక్ష్మి తబుకు నాకొద్దుఅనెను కావమ్మ
పసుపుకుంకానికి అంటులేదనిరి దొరలంతా
మహాప్రభో యెర్రమ్మాను పంపజేసెనుగా వెంకడు
ఆ పసుపు కుంకమ వెంకడు పంపించె దొరగారు
యీావర్తమాన మబద్దమనిరి దొరలంతా
నామాట కెందుకు కల్లనిసెప్పేరు దొరగారూ
బిళ్ళబంట్రోతుల పంపించిచూడు వెంకడికి
మిద్దిమీాద వాడు పండుకొన్నాడు వెంకడు
పన్నెండుమందిని పంపించినారూ అక్కడికి
వెంకడు యిల్లయిన ముట్టడేసిరిగా ఆ వేళ
పంచవర్ణముగ్గులు వేసియున్నాయి నట్టింట
మంచంమీాద వాడు పండుకొనివుంటె వెంకడు
పండంగ లేదంట సెట్టుకొనెను వెంకన్న
వెంకడ్నిచూచి యేమంటుంది కావమ్మ
తాయొక్క వేడుకలు సహించలేక వెంకడ్ని
యెర్రమారమ్మను పంపుచేశావా కుంకముతో
అయిదువరహాలయిన యినామిచ్చింది లక్ష్మి
కలకాలమూ నీకు ప్రేమవుతాదా వెంకన్న
నేనుచేసిన పంపైన నిజమన్నాడు వెంకన్న
పన్నెండుమంది పయినపడ్డారు వెంకడిపైన
ఫేక బెత్తాలతో కొట్టబోతేనూ కావమ్మ
తాను కొట్టవద్దు వాన్ని తిట్టవద్దు అనెను కావమ్మ
నాలుగు ఘడియలు యిక్కడా వుండు వెంకన్న
నాయొక్క సంభ్రమములు చూచుపొమ్మనెను కావమ్మ

పండు టాకులకట్ట చేతికిచ్చింది కావమ్మ
వాడు తాంబూల వేస్తాను ఖులాసాగుండె
పదహారు పండ్లూ క్రిందపడ్డాయిగా వెంకడికి
యింకను బుద్ధిగలిగి నీవు బ్రతుకుమన్నాది వెంకణ్ణి
మందాల వెంకమ్మ చూడవచ్చె నేమి వెంకమ్మ
పన్నెండు వరసాలతో నొకటిబాయా వెంకమ్మది
యీపాడు పేరంటానికి మే మొస్తిరమ్మా
యీముండ పేరంటాలు పడకుంటె నేను గుండాన
మాయత్తమామ వద్దనంగవస్తి నేనైన
మాయింటి మగవారు వద్దనగవస్తి నేనైన
ఆ చూచేటి ప్రజలతోను యేమంటుంది కావమ్మ
తిట్టకే వెంకమ్మ నీవు తిట్టకమ్మ వెంకమ్మ
నావంటి చెల్లెలు అక్కలు లేరా నీకయిన
బిళ్ళ బంట్రోతులు పంపించినారా రమ్మని
నీకు కాటుకసీసాయి పంపించినారా రమ్మని
నీకు వాళ్ళు తెలియక పారేసుకొని వెంకమ్మ
పుణ్యానికి వేళ నన్నుపట్టవే వెంకమ్మ
ఆట దాశరివాండ్లు ఆడుతున్నారు అక్కడను
ఆటాట దాన్నిపైన జూస్తున్నాడు రాజయిన
రాజమంద్రవు కాప్పురస్తుడైన అతండు ఆరాజు
ఆముత్యాల రాజన్న చేయిపట్టుకొనెను కావమ్మ
చెలిమితో నీకు నే చెల్లెలునుగానా రాజన్న
నీ జమ్మిచెట్టుక్రింద నాను దొరికింది అన్నయ్య
వెల వెలబోయినాడు రాజన్న తాను రాజన్న
నీవు వెలవెలబోకు వెర్రిరాజన్న
నీ కుచ్చిళ్ళ చెంగునా మాటవున్నది రాజన్న
నవ్వుతూ అనాదలకు యీయవయ్యా రాజన్నా
కిలకిలానవ్వి మాటవిప్పె నపుడు రాజన్న



కావమ్మ చేతిలోపలను వుంచెనుగా రాజన్న
యిందవె వెంకమ్మ నీ నాను దొరకె వెంకమ్మ
అనాను అప్పుడు కుదువబెట్టింది వెంకమ్మ
మంచిగంధపుచెక్క తీసుకొచ్చింది వెంకమ్మ
రెండుసేర్లు పసుపు తీసుక్నొచ్చింది గుండాను
అనక సేరు కుంకుమ తీసుకొచ్చింది గుండాన
ఆ పసుపుకుంకుమ కనులార జూచింది కావమ్మ
నీ పసుపుకుంకానికి వచ్చియున్నాన వెంకమ్మ
తొలిచూరు కుమారుడు నీకుగలిగితె వెంకమ్మ
మారయ్య పేరుబెట్టి మన్నించి పిలవవే వెంకమ్మ
మలుచూరి కుమార్తె నీకు గలిగితె వెంకమ్మ
కావమ్మ పేరుపెట్టి మన్నించి పిలవవే వెంకమ్మ
మ దుకూతురును ము ద్దుకొడుకూను వెంకమ్మ
నీ గర్భమందున పుడుతారు పోమ్మా వెంకమ్మ
అపాట్భాగ్యము నాకు గలిగితే కావమ్మ
నీకు బంగారువుయ్యాల తొట్లుచేయింతు కావమ్మ
నీకు వెండితో వుయ్యాల నేను చేయింతు కావమ్మ
నీకు రత్నాల వుయ్యాల నేను చేయింతు కావమ్మ
నీకు ముత్యాల వుయ్యాల నేను చేయింతు కావమ్మ
పద్దెనిమిదేండ్లాయి పెద్దమనిషియయ్యె వెంకమ్మ
సాష్టాంగమప్పుడు దండంబెట్టె కావమ్మ
మనియుండగా నాకు దండం బెట్టవద్దు వెంకమ్మ
నేను చచ్చినతర్వాత దండం బెట్టవద్దు వెంకమ్మ
నాకు గుండాని కిప్పుడు సెలవియ్యవయ్య దొరగారు
కట్టుమోతలు యీడచానవున్నాయి
కట్టుమోతలువుంటే నీకు భయమేల కావమ్మ
కట్టుమోతలు నీవు పట్టియ్యగలవా కావమ్మ
దొంగముచ్చటల గట్టియ్యగలవా కావమ్మ

యిప్పుడు గుండాన నీవు పడితేను కావమ్మ
వెనక అసత్యమెట్లు దెలెసెను కావమ్మ
చూచేటి ప్రజలంత తిరిగిపోతారు దొరగారు
ఇక మూడురోజులు మీరు ఉండండి ఇక్కడను
నేనుగుండానబడ్డ మూడోనాడేమి దొరగారు
గుండమంతాను చల్లారిపించు దొరగారు
మారయ్యరుమాలు యట్లైఉంటుంది గుండములో
నాది మూరెడు మైజారు చెంగువుంటుంది గుండములో
మంగళసూత్రాన బొందువుంటుంది గుండాన
ఒకచేతిగాజులు యట్లేవుంటవిగా గుండములో
ఒక్కాలి మట్టెలు యట్లైవుంటవిగా గుండములో
యెర్రకలువపువ్వు పుట్టుకొస్తాది గుండములో
పువ్వుతీసి మీరు గుంటనుంచండి దొరగారు
పెదరెడ్డిపాపయ్యను పిలిపించి మీరు దొరగారూ
గుండాలు అప్పుడు పూడిపించండి దొరగారూ
ఆ గుండంమీాదనే పందిరెయ్యించి దొరగారూ
అనిచెప్పి కావమ్మ స్నానానికెళ్ళె కావమ్మ
స్నానముచేసి తా తిరిగివచ్చింది కావమ్మ
ఇంటింట విందులు భోంచేసినాది కావమ్మ
ఇంటింట కొబ్బరికాయ లందిందీ కావమ్మ
బాజాభజంత్రీలు తేజంబుతోను కావమ్మ
పెద్దబజారున వస్తున్నాది కావమ్మ
పెత్తండ్రి రామన్న యెదురుగవచ్చె రామన్న
ఘోదు ఘోదున తాను దుఃఖపడతాడు రామన్న
యెందు కేడుస్తావు వెర్రిపెదబాబు రామన్న
వింటివా మనవి వివరంబుగానూ రామన్న
నాకడుపులో తలిదండ్రు లయిపోయినారు పెదబాబు
అతిగారాబాన నను పెంచినారూ రామన్న

చిన్ననాట యపుడు గంగిరెడ్డోళ్లు రామన్న
పెద్దబజారున ఆడుతుండగ రామన్న
ఆ గంగిరెడ్ల వారిండ్ల నే జూడంగోతి రామన్న
పెత్తల్లి వెంకమ్మ యేమన్నాది నన్నపుడు
గుండానబడియేటి పేరంటాలు అనెను పెత్తల్లి
అప్పుడు అబద్దమే యిప్పుడు అబద్దమే పెదబాబు
తనయొక్క ముచ్చటలు తీరునని చెప్పూ బాబయ్యా
తనయొక్క యిష్టము యీడేరెనని చెప్పూ బాబయ్యా
తనయొక్క యత్నము సరిపోయెనని చెప్పూ పెదబాబు
పుణ్యపు స్నానము తాను ఆడెనమ్మ కావమ్మ
జనిరిగుండ్ల పేరు ఒకటి దెలిపింది కావమ్మ
పుత్తాండాలపేరు ఒకటి దెలిపింది కావమ్మ
పసుపు కుంకుమలో బోసి కలిపింది కావమ్మ
మాశివుండి బంగారు పంచిపెట్టింది కావమ్మ
పుణ్యపు సీరాణి వస్తున్నాదిగా కావమ్మ
బాజభజంత్రీలు తేజంబుగాను కావమ్మ
నేను గుండానబడ్డ పేరేమి యనెనూ కావమ్మ
నావస్తువాహనాలు యెవరిదన్నాది కావమ్మ
మాలదాసు వెంకయ్యను పిలిపించినాదీ కావమ్మ
తాను పుట్టింది పెరిగింది వ్రాయమన్నాది
కవస మేరు పంచి ప్రకాశించెయ్యి వెంకయ్యా
పాతికె వరహాలు వెంకయ్యకిచ్చి కావమ్మ
మారయ్య నగలన్ని వెంకయ్యకిచ్చి కావమ్మ
దేశాలమీదనే ప్రశస్తిచెయ్యి వెంకయ్య కావమ్మ
అప్పుడు మారయ్య ఆస్తులు విప్పుకొస్తుంది కావమ్మ
మారయ్య ఆస్తులే గుండానవేసె కావమ్మ
పెదరెడ్డి పాపయ్యనే పిలిపించినాది కావమ్మ
విన్నావా పాపయ్య వివరంబుగాను పాపయ్యా

నాకు పిల్పాను వొద్దయ్యా బోనాలు వొద్దు పాపయ్యా
నాకు తొమ్మిదితరాల రధము గట్టింప పాపయ్యా
పుత్రపవిత్రాన చేయించు మీరు పాపయ్యా
అంతర్వేదికాడ తిరునాలచెయ్యి పాపయ్యా
కాలేటి సూర్యుడా దండమన్నాది కావమ్మ
నేను తొక్కినా భూదేవి తోడు కావమ్మ భూదేవ
వేడుకతో వెంకటేశ్వరుని దలచిందీ కావమ్మ
ప్రీతితో భీమలింగానికి మ్రొక్కె కావమ్మ
చూచేటి ప్రజలెల్ల దండమన్నారు కావమ్మ
చూచేటి జనులకు దండమన్నాది కావమ్మ
దొరలంత గట్టున నిల్వబడ్డారు దొరలంత
అందరికి ఒక్కటే సలాముచేసి కావమ్మ
కుప్పించి ఆ తల్లి గుండానదూకె కావమ్మ
మంటలో నొకఝాము మాటలాడింది కావమ్మ
యెదురు తడికలువారు తెప్పించినారు గుండాన
నాలుగోసారే యేమనిపలికే కావమ్మ
కార్తీకపున్నాన తిరునాళ్ళునాకు పాపయ్యా
చూడవచ్చిన ప్రజలు వెళ్ళిరిగా ఆవేళ
మూడురోజులదాక దొరలు వున్నారు అక్కడను
మూడో నాడయిన చల్లారిపించి గుండాన్ని
మారయ్యా రుమాలు అల్లైవున్నదిగా గుండములో
మూరెడు మైజాపు అల్లైవున్నాది గుండములో
మంగళసూత్రాన బొందువున్నాది కావమ్మకు
ఒకచేతి గాజులు ఒక్కాల మట్టెలు అల్లైవున్నవి గుణ్ణాన
మొల్లకలువపువ్వు పుట్టుకొచ్చింది కావమ్మ
ఆపువ్వు తీసి తాను గట్టున వుంచె పాపయ్యా
గుండమును అప్పుడు పూజించెనుగా పాపయ్యా
ఆగుంతము మీద నే పందిరి వేసిరిగా అప్పుడు

పందిట ఆ పువ్వు పూడిపించినారూ అక్కడ
చెన్నపట్నపుదొరలు తిరిగి వెళ్ళిరిగా ఆవేళ
బంగారుకోటకు రంగ మొచ్చెనుగా ఆవేళ
కార్తీక పున్నమ వెన్నెలుండె ఇకనేమి
కలకటేరు దొరకు కండ్లుపోగొట్టె కావమ్మ
కోటలోవస్తాడు కండ్లుపోగొట్టె కావమ్మ
దరఖాస్తుమయ్యా వెళ్ళుతారేమి కలకటేరు
సామర్లకోటలో మకాముచేసె యీవేళ
కావమ్మకప్పుడు సలాముచేసే దొరగారూ
పోయిన నాకండ్లు రెండువస్తేను కావమ్మ
పోగానే పాప మళ్ళివస్తేనూకావమ్మ
నీకు చేత తాళ్ళుకొట్టి నేను చేయుస్తు కావమ్మ
యీమేడు నారునాళ్ళపేరు చేయుస్తుకావమ్మ
నెల్లూరుకాడికి వెళ్ళేవరకు దొరగారూ
ఆదొరకు అక్కడ కండ్లు వచ్చింది కావమ్మ
పోయిన చెన్నపట్నపు లార్డుకలలో చెప్పె కావమ్మ
కాకినాడనుంచి వస్తువున్నావూ కలకటేరు
మునుపటి యీపని మళ్ళియిప్పించు దొరగారు
చెన్నపట్నము తాను వెళ్ళేవరకూ కలకటేరు
మూడోనాటికి హాజరుయయినాడూ కలకటేరు
మళ్ళి కాకినాడకైనా పైనంబుకట్టె దొరగారూ
30 రోజులకు సామర్లకోటలో డేరాలువేసే దొరగారూ
చెల్లునే కావమ్మ నీకు చెల్లునమ్మా కావమ్మా
నీ మహిమలు నాకు తెలియకపోయే కావమ్మ
అగసాలబత్తుని పిలిపించినారే ఆ వేళ
ముప్పైతాళ్ళకు సెలవిచ్చినాడూ దొరగారూ
మాసమురోజులకు గుడికట్టినారే పంక్తులు
ఉత్సవా విగ్రహాలు చేయించినారూ ఆ వేళ

మంచివారమునాడు ప్రతిష్ఠచేసి పాపయ్య
తొమ్మిదిరోజులు జాగారమేమీ కానమ్మకు
అన్నప్రదానముచేయించినారూ బ్రాహ్మణులకు
తొమ్మిదిదంతాల రథముకట్టించి పాపయ్య
దేశ దేశజనులు చూడొచ్చినారూ [illegible]
[illegible] కామమ్మను
[illegible] కామమ్మ
[illegible] కామమ్మకు
[illegible]
కామమ్మ గుడి [illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible] కామమ్మ [illegible]
తొమ్మిది మాసములు [illegible]
[illegible] కామమ్మ [illegible]
[illegible]
కామమ్మ [illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible] కామమ్మ
[illegible] కామమ్మ
ఒక [illegible] కామమ్మ
ఒక [illegible] కామమ్మ
కామమ్మ చరిత్ర విన్నవారికి [illegible]ములు తియ్యగనుండును
[illegible] గలుగును నిప్పటికి కామమ్మకథ—[illegible]

ప్ర:—కాళహస్తి తమ్మారావు & సన్సు, రాజమండ్రి

శ్రీరస్తు

గోవిందనామములు

పూర్వకవుల విరచితము.



కాళహస్తి తమ్మారావు & సన్స్,

[illegible] (స్థాపితము 1882), రాజమహేంద్రవరము.

[illegible] వెల [illegible]



—♦ శ్రీ రస్తు ♦—

శాంత గోవింద నామములు

-♦ ● ♦-

(ప్రథమచరణమునకు గోవిందరామ అనియు,
రెండవ చరణమునకు గోవిందా అని పాడేది)

పాల సముద్రంమీద గోవిందారామ । భద్రాద్రీ శయను లూ గోవిందా - శేషపానుపుమీద గోవిందారామ - లక్ష్మితో షవళించెగోవిందా - ఆదిలక్ష్మిదేవి శిరసుచక్కగబట్టె - హస్తములుబట్టెను పాదములుబట్టెను - రావణునిచర్యలన్ని చెరలొచ్చివున్నవని అష్టదిక్పాలకులు ఆది దేవతలెల్ల విష్ణువుతో చెప్పిరి చెరలనుభవించియూ వారిచెరలు విడిపింతునని నోటిపట్టుపుచేతను యీయుక్తితోచె నామవభక్తులూ వారు మరిక్లేశపడుతారు మనరామమేగాని మాకు రామమెత్తరుగనరకంమీకుయే దైవంబ్రావాసెరో భూమిమీదను భూమిమీద పెరుగుచును జనకునింటబుట్టెజాతకంబ్రావాయటను మంపన్నెడేంగ్కకు విమ్ముల కలియును హరిచేలిశిలవాదిలక్ష్మిదేవి అంతఃపురమువదలి తామరకొలనలో తానుమజ్జనమాడిశన్నతల్లిన లెనుకమంటములో ప్రవేశించిమాడ రెండూకళ్ళు నుదతులకుచాలవు అంతట రావణుడు నవకోటిలింగములుకొమరొప్ప పూజించి అప్పుడు రావణుగ సేవకులబిలిపించిపుష్పములు తెమ్మనెను రాక్షసులుయెగిరికొలనులో ఎలజొచ్చి పువ్వులుగోసిరీ యెక్కడీనరులయ్యనార మముట్టారుమీరంకలొజొచ్చి మమ్ముసాధించునని రక్కసులుభీతుల [illegible] రావణునితో జెప్ప రావణుండు [illegible] మునవకర్ణ నదలించె । బసిడిసజ్జాబట్టిన సీతావచ్చుపుమమునుకోసెను యెక్కడున్నదవుర నాశిరసు [illegible] [illegible] తెగబార్చునని పలికె రావణుడు భీతిల్లి భూ [illegible] [illegible] చె ఆ శాళమూచూచి [illegible] నా [illegible]

తో సు[illegible]లు బాహువులు లేవవ్వూ [illegible]ంచిమా,
మనిసరికినంపెచ్చె ॥ శోధించిచూచి తేవక బాలకనుపించె కనని పెంచన
లకన్నులకు అగపడెను। చేడమపెంచిరి జాతకం నామిుంచె ॥ మండోదరి
పొంగిరావణునితో జెప్పె॥ దశకంఠుడువచ్చికన్యకనుజూచెను॥ ఆ బాలనూ
నాకు రెండవభార్యగా పెళ్ళిచేయుమనెను। మండోదరి దేవిఅదరిపడితామం
డె॥ సురరాజసభకేగివిప్రులనుపిలిపించె। వచ్చిరివిప్రులు తివాసులుబరచిరి
బ్రాహ్మణులుకూర్చుండెపంచాంగములుచూచి । లగ్నములుగట్టిరి వేళ్ళు
ముడిచినారు॥ వక్రప్రశ్న చూచిరి। అష్టమశని వారం అయుదుగు సియల్ల ప్రా
ప్తిక్క॥ చిత్తనక్షత్రము మాసీతపుట్టినదినము॥ నిచ్చిత్తముఅయిపోను చిన్నమెత్తు
నిలువదు॥ రాక్షసరాజొచ్చిన కరాసులుంటె ॥ తరుణినినేనిపుడుకళ్యాణ
మందుదునుఅతివయిచ్చటనుంటెమీ [illegible] అతివముట్టినఆగడి
యశిరసుపగులు ॥ జనకునియింటనుండెపేరుగావలెనుఅతివపుట్టిన వెనుక
మరిముగ్గురుపుడుదురు। ఆదివిష్ణునిసతిఅవతారమెత్తింది॥ అపుడుమండోద
రివిభీషనుబిలచిమరదితో జెప్పెను। ఆదివిష్ణునిసతిఅవతారమెత్తింది॥ లంక
వాడుఅగునురామసతిపుట్టింది॥ మనలంకపోగ్గు । మహాలక్ష్మిపుట్టింది॥ [illegible]ద
పంతెప్పించి పట్టుచీరలు దెచ్చి పక్కెబరచిరి। పల్ళ్యపంచదారపసిబాల
కిచ్చిరి ॥ ధూపములుదీపములు నయివేద్యములు యిచ్చె ॥ తల్లికినమ
స్కరించి బాలనూయెత్తుకుని పవళించనిచ్చెరి మండోదరి దేవి చేతులెత్తి
మొక్కె వైరిరావణుడుసుమీ సుతనివలెజూడుమనె చల్లగారక్షించు
లంకరక్షించుమీ, అంతటనువిప్రులు వికవికనవ్విరి ॥ లంకరక్షించుటకు
పన్నెండుయేండ్లకును ॥ మగుడివచ్చునులక్ష్మి తాళములువేసిరి ॥ [illegible]ద
మునవిడిచిరి॥ సముద్రుడుజూచేర్చుచక్కగపెంచెను । తనకుబరువయిన
[illegible]పాలసముద్రమునకిచ్చె మూడునెలలు ॥ అతను [illegible]
పాలనమ్ము దుంపంత। ఆదిశేషునకిచ్చెఆదిశేషుడంతే॥ అందముగ [illegible]
[illegible]లునయిదుగుబోగాని నేలకిచ్చె ॥ [illegible] [illegible]

తి స్నానపానంబు॥ వారువృద్ధులు అనేకదు గుణాను తుగలవాడు తల్లిదండ్రుల
కావడిభుజముపుంచుకుని॥ తీర్థములను త్రిప్పుచు ఫలములు పెట్టుచు । అరణ్య
మధ్యమునకు చేరె ॥ అంత ఆ వృద్ధులకు దాహంబులాయెను. ఆనపకాయ
బుఱ్ఱతో వుదకంబుముంచగా ॥ బుడబుడమనగాను తోఁటతోఁ జంతువని
దశరథుఁడు బాణం వేసె॥ యెవ్వడో నరుఁడీవుడు ప్రాణములు తీసెను॥ నా తల్లి
దండ్రులకు నేనొక్క తనయుఁడని । కళ్ళుమిన లేవట్టి కబోదులు వారి
కీర్ద దాహముగొనె తీర్పగా లేనైతి । మీ తల్లిదండ్రుల దాహమును మీరు తీర్చ
దయ్య॥ శాపంబులిత్తురు అనుభవించుమని ॥ సుమంత్రుఁడు శోకించె వా
ఱౌ రాజు శోకించె। యింతపాపపు వేట యెన్నడూ సేనరుగ॥ బాణంబు తీ
యుగాన దశరథుఁ తీసెను ॥ సుమంత్రుడు తెల్లె బుఱ్ఱతో నీళ్ళు॥ తా
చేతబట్టి మాటాడకుండాను। దాహములు యిచ్చాను॥ చేతమాతడినీ
పుత్రుండు కాడనిరి॥ వారంకులు పలికములు అధికముగనున్నవి॥ నీవెవ్వ
రో చెప్పు॥ సుతుడు అదే మా యొక్క వేట మృగమని వేస్తి ॥ సుతుడీల్గెనని చె
ప్ప నీవెవ్వరని యడుగ । దశరథరాజనెను ॥ ముదుసలులు శోకింప మన
తురుడు వేడెను॥ రాజ్యమంత్రాయిస్తు రమణులనుయిస్తాను। మిమ్ములను మా
ద్దరినిత్తా కెళ్ళపుంచుకుని ॥ వనము త్రిప్పించు ఫలములకోసిస్తు॥ అయో
ధ్యాపట్నానికి వెంటబెట్టుక పోదు । మొఱరు అయినాను నాకు సుతులగు
దురా అదినారాలును నీగర్భము బుట్టు । అప్పుడు పుత్రశోకుని ప్రా
ణంబుని పోగొడవని । భూసురులు శాపం బిచ్చి ప్రాణాలు వదలిరి। దశరథు వా
రిట సంస్కారములు చేసి । అయోధ్యకు వెళ్ళె సంతానవతులు భే
మృదంగములు। సిద్ధగజతురంగములు యదురుగంపెర్వాలు॥ యెదురుగా
రాగాను అవతలికి బంపించి చిన్న బుచ్చుకు రాజు అంతఃపురికే తెంచి । దే
వి కౌశల్యతో కడు వేగమె జెప్పె ॥ మాకు వేంట్రలు లేవు కాలుకు లేని వె
తంకవాలలమాచి । చిన్నబోయె మహరాజు ।చిన్నబోయి రాజా పాపమును
తలఁచె । కౌశల్యమహాదేవి పతిపాదములొత్తె॥ సుమిత్రమహాదేవి స

రటేలువేసెను। అంతటమహారాజు కౌశల్యతో బల్కె ।మొన్నిరాజ్యముల
యిన। దేలితినిసేనయిన ।మొన్నిదేశములయిన చూచితినిసేనయిన। పు
త్రులూలేనట్టి పుట్టుదట్రిమ్మాయిరి॥ పుత్రులుద్భవించి పుట్టగలేచూచిం
ను। అప్పుడుకౌశల్య మహారాజుతో యిట్లనె। పుత్రభూమిని। ఋషివ
ర్యుడన్నాడు। ఇచటకేవనువచ్చె। పుత్రులుకలుగదరు। అన్యముఅప్ర
కాము। అంతటనమహారాజు పుత్రభూమికేగి।ఋషివర్గుచూచి।పడతి
ననము పొర్లరంతేసె।రాజునుఋషిజూచి। మొన్నడూరాని వారు। రాను
కారణమేమి మీరోర్కె లీడేరు। మాటసునడెను। అంతట మహారా
జు। ఋషితోను। మొన్నిరాజ్యముయిన దేలితినేనయిన। మొ
న్నిదేశముయిన। చూచితినేనయిన। పుత్రులులేనట్టి పుట్టుదిమ్మ
అయితి పుత్రులగలుగటకు పుట్టగేచూచవను। ఇక్కణ భాగముండు
రాఋషివున్నాడు। ఇచ్చటకేగితే।పుత్రులుగలుగదరు।పుణ్యులు అవు
తారు। అరవయిఆరువేల। సంవత్సరములకచ్చుటా। లేకలేకవార్కె। పక
కన్యకజన్మించు। ఇవాలనువెంచితే। మీకు సుతులుగల్గు। యిత్తురాయివ్వ
రా। సంశయముగ బల్కె। మీవంటివారికి। తప్పకాయిత్తురనె। ఆడవారి
తోనుఅతివేగవెళ్ళింపి।అంతటదశరధుడు। అయోధ్యచేరును। కౌసల్యను
మిత్ర। పతికిఎదురుగవచ్చి। పాదంబులుకడిగి। సింహాసనంవేసి। క్షేమ
వార్తలుఅడుగ। పతితో బలిబల్కె। సతులారమీకువుతు। సమ్మతంబా
మొనా।మాకుసమ్మతమనిరి।అంతమహారాజు। కయికనగరికేజేరి।కయికతో
కాజెప్ప। అతివరావింటివా। యీదినామందునా। వసిష్టవాల్మీకులు
గౌతమాదమదాగ్ని। అత్రికశ్యపులు।మహాపురుషులుచెప్పారు।దక్షిణా
దిశయందురాజఋషివున్నాడు। అచ్చటికిచనుదెస్తె। మనకుపుత్రులుకల్గు
దురు।పుణ్యులము అవుదుమని। పతిమాటవినికయి। అదరిపడిరానుండ
అక్కడకౌశల్యవగ। అతిపరాక్రమశాలిరోదుకులకంటె।గొర్రాలున్నై
తుందు। అవలించిరాజును। అవతలికిరాబంపె। చిన్నబుచ్చుకురాజు।వగ

రిలో కేతెంచె। రాజుతో కౌసల్య॥ ఆరళ్ళకొట్టకుడి।అతివనమీరిపుడు । జో బ్జగించిచేరి॥ముద్దుగా అడగండి।వసిష్టగౌతములు। కైకనగరుకువచ్చి । తో డిగినధనమిత్తు । అతినరాసికిపుడు।కోరినధన మిత్తు । కోమలీనీకిపుడు । శు క్కరికయినాను।పుత్రులుపుడితేను।రాజ్యమునకధిపతులు । రాజులు అ వుదారు। నన్నుమట్టగరాకు।నాథుడానీవిపుడు। నన్నుఅంటగరాకు।ప్రా ణనాథాయని।వసిష్టగౌతములు।వెకవెకనవ్విరి। చిన్నబుచ్చుకురాజు। తన నగరుకేతెంచె।నాకువశమూకాదు నల్లనాయీఅది ।పాషాణమునిబల్కెను రాజుచేసినపుణ్యం।ప్రాతఫలమట్లుండె। మగువచేసినపుణ్యం మరియుమరో చిదిఅనెను। అప్పుడుకౌసల్య।కయికనగరుకువచ్చె। చెల్లెలారమ్మని ముద్దు గుమ్మారావె।మూడవభార్యరమ్మనెను అక్క మాటలువినినకైక తామం తినది। అక్కరో కౌశల్య। అతిపరాక్రమశాలి। కోరికోమకులగంటి। గో త్రాలయివుందు । పట్టమునీవేలు।బానిసనయివుందు । అదలించికౌస ల్యను। అవతలికిపంపె। చిన్నబుచ్చుకుచేసె॥ రాజుచేసినపుణ్యం । ప్రా తఫలమిట్లుండె తననగరుకేతెంచె లతితో చెప్పె। సూటిమాటలుగ లది। సుమిత్రనుబంపుమనె అప్పుడుసుమిత్ర।కైకదగ్గరకొచ్చి। రమణీవిర మ్మని। రహస్యముగజెప్పె। చెప్పినప్పినీవు చెలులూకొట్టిస్తు సుమిత్రచె ప్పగా। సుదతిసమ్మతించె। మందరతోగూడ తరలివస్తునెను।రాజుమీ వాడమ్మ।లక్ష్మిమీ దేసుమీ। రాజుతోకూడాను । రథముమీగెక్కించి తాలినదకనుమేము ।కదలివస్తమమ్మ।కాంతలారమీరు। కాలినడకవస్తెగ డియలోవత్తునని।కైకప్రయాణమాయె।సుదతివొప్పెను । సుమిత్రజెప్పె ను కౌశల్యతోజెప్పె।కైకమహాదేవికి। యేబుగ్గిప్పగ్గనని । అప్పుడుకౌస ల్య ఫణిహార్లబిల్పించి । రథముతెప్పించుమనెముత్యాల సేసలుపగడాల కుచ్చులు।నీలాలతోరణ। వస్త్రములుదాపించె । రథమునుతెచ్చిరి।కౌస ల్యాలింగించె। కైకనుబిలిపించె। రాజుకప్పగించె। అప్పుడుకౌసల్య । ఫణి హార్లనుబిలపించి। చాటించుమనిజెప్పె।పట్టజాలకుంత పదికోట్లరమ్మనిర

ముట్టుజాలకుండ|మూడుకోట్లరమ్మనిరి|తలకడిగిరమ్మనిరి| పసుపుసూనాలు పోవి|ముట్టుజాలకుండ|మూడువేలొచ్చిరి| పట్టజాలకుండపది వేలువచ్చిరి। పట్టుపేనుగు దెనుచ్చి| వాదాయవేసిరి| భమిడికెవచంపరచె| గుర్రములు తెప్పించిరి|భమిడివల్లకినచ్చె|రాజును కయికమ్మ| దంపతులురధమెక్కి జడుకరివేసిరి జగమెల్లమెా సినా|ధనరాసులు తెచ్చి | కౌసల్యతాబొట్టు పసుపుకుంకుమపళ్ళు| సుమి త తాబట్టె అనసూయరుంధతి| అవాల్యాచా యతులను| మత్యయిదువులువచ్చె॥ రామచిలుకలురెండు॥ ప్రేమతోరాదురమ్యె॥ వేశ్యస్త్రీలువచ్చె| సురబాండములువచ్చె గరుత్మంతుడువచ్చి శకునంబులుతెచ్చెనా॥నుంచివిశకునాలు|మళ్ళునన్నపయిన౦॥ అందలములెక్కి అంచలమజిలీల॥పన్నెండుగడియలకు॥పట్నంబుబయలుదేరె | అప్పుడు కౌసల్యసుమిత్రతొబల్కె|రాజపత్నులందరను॥కయికదానీలను అప్పుడుసుమిత్ర అక్కకుయిట్లనెను| మందరాతోకూచె| ముగ్గురుబాలు సల౦|అప్పుడుకయికమ్మ రాజుతోబల్కెనుసవతులయిదుగురు అందలము లెక్కి బోజోడుసల్కీలు జాడలుతీయించె॥అప్పుడుదశరధుడు ॥ భార్యతో యిట్లనెను|ఎంతవారింపలేను, యింకెతులున డచిరె॥నీకుసమ్మతమేన సమ్మతిగానుంటె| అయోధ్యయేలించు అప్పుడుమహారాజుపతితోడబల్కె ను॥వసిష్టవాల్మీకి గౌతమకశ్యపులు యెవ్వరుచెప్పెరథములు మల్లించి రి తేరుచక్రంవిరిగె అంతటమహారాజు కౌసల్యనుజేరి మనకుహానులా యె।మల్లినవిపయినాలు।కైకపోసచేసి।కార్యమ్ము కాదనిరి॥ యింతపోరా తోను॥ యింతినీ తెలేను| అయోధ్యకుమనముతిరిగివెళ్ళితేను ॥ అప్పుడ రిద్ధంవచ్చెఅప్పుడుసుమిత్ర మిత్రతోయిట్లనెచెల్లెలుకైకమ్మ అతిప తాలకములాలి ॥ మందరవినకుండ మరలఅనగండి | అప్పుడుమహారాజు కయికదగ్గరకేగి।మందరేదనిరాజు।ముగ్గియనియుపేను॥ కోరినాధనములను కోపములయితునని। పతిమాటవినిసతిభమిడికలము తెచ్చిబంగరుపట్టాలా పత్రికాకారము పెట్టె|రాముపవవాసము॥భరతుపట్నంకట్టె| పదునాలుగేం

స్నానాలు శాగిళంబుచ్చుకు॥ కైకమహాదేవి॥ చిటికిన వ్రేలితో తేరు
బొత్తి నదయ్యా॥ రథము తానడిపంది। శాంతపట్నం జేరి। చదురయిగౌర్బ్యం
బులురుషులువచ్చె భూపతులువచ్చిరీ ॥ రాజువందనం జేసెవాసా
లకు అర్ఘ్యమునబట్ట ॥ రాజ్యమునకధిపతులు రాజాయిపుట్టెదరు
దీవనలుండి॥ శాంతిపట్నంవారు। రాజు రావడంజూచి శాంతనుయత్తు
కోకిలాదేవొచ్చె। తేరాజ్యమేభూమిపమివంశముమీదిఅర్కవంశం
బన। అయోధ్యరాజనె। ముగ్గురుభార్యలతో॥ రాజ్యములుపలితి॥ నాకుసం
తతిలేక॥ శాంతికొరకువస్తిమి। శాంతిమ్మనిస్తేను ॥ కొడుకులుపుట్టుదురు
మేఘపుణ్యులమవుతాము ఆమాటలువినిగుండెగుబులుమని మూర్ఛతో
మునిగెను॥ మరిమూర్ఛతాదెలిసి॥ నినుకన్నాతల్లి సిన్నట్లుయిత్తురు॥ సిన్ను
యిచ్చినేను॥ నిమిషమోర్వగలేను అదురుచు బెదురుచు తడబడుచు। తనానగ
రుకే తెంచి॥ అప్పుడుమహామునితనతసమూచాలించికోకిలాదేవిని వెళ్ళి రుషి
తోను జెప్పె ॥ అర్కవంశబప అయోధ్యదెజప ॥ ముగ్గురు సతులతో
పుత్రులులేకను॥ సాంతనుయిమ్మనిరి॥ శాంతయిస్తేను॥ సంతతి కలుగునట
పలిమాటవినిరుషి॥ హుంకరులమండి॥ ఆడవాళ్ళుచూపు వాడిపుగింపగలే
రుఖ్రశంబులోను దాగివుండుమనె। అవతలకుపోనేల ఇరఖ్కృపడనేల
శాంతనుదాచండ్ఛిదిష్టిలీయించండి ॥ గవ్వశినలువేయండి గమిడిలియ్య
వద్దు ముగ్గురుభార్యలతో మునియాశ్రమంజేర మండువేసవిలోసుతాపం
దాబులిస్తివి। ప్రాణంబుబోయెను ॥ తెరువాణిదాహంబు త్వరలోనాయి
ష్టాండి॥ తబులుబులుతీసిరుషి కమండలంలోదిగంగబట్టుకువచ్చి॥ దాహంబు
దీర్చెను ॥ పిమ్మటదశరథుడురుషిపాదములబడె। యెంతసదవిలయిపర్తా
మునాచ్చెదను॥ సంతతిలేదిపుడు పుత్రసంతతియిచ్చె ॥ వంశంబునిల్పుమి
శాంతనిస్తేను॥ నాకుపుత్రులుకల్గుదుండెగుబులుమనిరాజుతో రుషి
వకఖాలబన్మించె ॥ ఆబాలనిచ్చి
నారిమానసు అటవిగావనిబలె। కౌసల్యా సుమిత్ర తరుషిపా

దాలపై బడిరి। మమ్ము గన్నా తల్లి మాయమ్మ వినవమ్మ । మహాలక్ష్మి త్వం
తే। కదలనివ్వరు వారు। నిలువనివ్వరు వారు కోకిలా దేవిని। రాజభార్యలు
వెదకు। రాజు రాఘవ అంత। పదపదమనుచును కై కదోడుక వచ్చి। ఆశ్రమ
మ్మున వుంచె। చెట్లచాటున వున్న। తల్లిబిడ్డల జూచి। తరుణులిద్దరు మొక్కి
శాంతను ఋష్యశృంగ ఋషి శాంతన శిగిరి అరుపై వేలేండ్లకుమారుకవక బాల పు
ట్టింది। ఆ బాలనూ యిచ్చి। యెట్లు మేముందుము। కనిగొ ద్రాలమవుదుమూ
శాంతనూ మీకిచ్చి। అప్పుడు సుమిత్ర కోకిలా దేవితో। నరునుమువో తల్లివ
క్క గర్భమున పుడితిమి మీవద్దవున్న లేమి మావద్దనుం లేమి లులుగురకూ
డుకుని అయోధ్య వెడుదుమూ। అంత ఋషిపత్ని పతిదగ్గరకువచ్చి ఆప
వారితోను అంపుడు వచ్చారు। అతివ ముయిన్నా కుంటె భూజములు నొప్పర
నె। ఆమాటవిని ముని। అతి కోపముతో బల్కె। వతివపుత్తువని అందరితో
చెప్పితివా పతివాటలు విని పతి మరలత్రాశను। కేరె కౌసల్యను జూచి। మ
గవారి యిష్టము నియిద్దరు నవివెళ్ళి ఋషి పాదము బట్టికి మానికిద యువచ్చి
శాంతను తానిచ్చి। రాజు చేతిలో పుంచిచె యప్పగించెను। తల్లిపుత్రా వెళ్ళి
తమ్ములా నెత్తుకా। అయోధ్య పట్నములో। ఆపపను మవుగమ్మ। రాజభా
ర్యలబిలిచి। చెయ్యప్పగించెను। కాయకూరంతోను। పిండివంటలతోను
పాయసాన్నములు। పణతులు వడ్డించిరి। రాజ పరివారములు। మహాపురు
షులు అంతాను। ఆరగించి లేచిహస్తములు కడిగిరి! కర్పూరవిడ జేసి! కో
కిలాను మహాముని। వగవసాగిరాల్! పరివారముకంత॥ సాంతస వ్వాగించె
శాంత రేఖలు జూడ। వసిష్టుడూ వచ్చె। అమ్మరమ్మని పిలువ అతివ వచ్చినవద్ద
చంద్రకిరణం బాయె। అతివనూ బిలిపించి। వసిష్టుడు జూపించె శంఖు చక్రము
గలదు। కౌసల్యకూతురికి వెండి వెన్నెలోను॥ వెనుక చక్రముగలదు కన్నసి
రియుగలదు కౌసల్య తనయకు అతివవచ్చిన వెనుక మరినలుగురు పుడతారు
అసురసంధ్యా వేళ। శుక్రవారము ప్రొద్దు। అతివ పుట్టినదివం। అత్త వారింట
ని। ఆరగడివ్రుాదద నెవ్వుదవ వత్సరముకంటె। అతివ యిచ్చుటనుండదని

ఆయిదవసంవత్సరంవచ్చితొమ్మిదోరోజాయె। బాలురకు మేముపుడుతొడుగు లుంచాలేదుపన్నెండులకులవి తొడగులు చేయించాము పో తొడుగులు పచ్చలపతకమిచ్చె। శాంతకళ్యాణమునకు ॥ ఇంద్రనీలపుమణినీవారి దశా లువయిచ్చె। కెంపులఅకుంతలు। భమిడిపేళ్ళాగంప । బంగారభాషికం । నవరత్నపళ్ళెంబు । మధుపర్కములు యిచ్చె । మంగళసూత్రముదే డువారపుసొమ్ములు త్రిజంధ్యంబు।అల్లుడికిఅరణాలు । ఆగాలకులుయిచ్చె పట్నపుయేనుగను మీ మామ బాలకు ఇవ్వనునె । ఇంత సొమ్ము స్త్రీనీయిం తినిమీకి స్త్రీకన్యదానంచాయ। మాకు పాపబులేదాయె మాగోత్రనా మముతో। కన్యాదానంబుచే యుడీ. అప్పుడు కౌశల్యదశరథుతో బల్కెను । ఇంతసొమ్మిచ్చాగ। ఇంతినీ ఇచ్చారు నారికి మ మేమి । ఇవ్వనలెనని పల్కె॥ అప్పుడు మహరాజు। కౌసల్యకిట్లనుకోకిలాదేవి కర్క। శాలిముట్టె లువిలువ। మారాజ్యమున్నదా । పళ్ళెంతో ధనతివ్వి । పట్టుచీలువుంచి కౌసల్యచేనండి। చేతికివగ గాగ । నర వారుస మ్మను। నాతిగోరికపుడు కోరిభిక్షంపెట్టుకొంటుబట్టెను శాంత । పుత్రభిక్షంపెట్టుమనిపుత్రికను అడిగి తిరి। పుత్రికనుయి సిమి।పచ్చిబాలింతవు।వడిబియ్యముగడుసు। మహాముని నగరిలోన నక పీటలు వేసి।పట్నపుదేవులను। ఇద్దరినిపిలిపించివడికట్టుకట్టిం చి శాంతనుబిలిపించి కౌసల్యకప్పగించి । వడిబియ్యముపరచి పచ్చిబా లింతలు। పచ్చనక్షింతలుపంపిళ్ళిచల్లండి నవ్వుచు కౌశల్య పందిళ్ళిచల్లెను అప్పుడుదశరథుడుకౌసల్యతో బల్కె । ఇంతచక్కని చేశె ఈజగతిలోలే దనెను । యెవ్వరికిత్తునని ఆలోచించెను రాజు । శుభమూహూర్తమునం త రుషిఋచూడంగానె । పట్నపేనుగ దెచ్చిహౌదాను వేయించి భమిడి వస్త్రంపరిచి శాంతదోడుకవచ్చి । అంబారిలో వుంచె జయభేరి । జ గమల్ల మోగెను కోకిలాదేవపుడు । కూతురికిదిగులాయెందె అయ పాయ మునాడు।ఆటచూడగలేదు పాట పాయమునాడు పాటవినగలేదు। వేకువ జామున లేచి తద్దివుండాలేదు । విరహము లేకుండ వకరికి విత్తం బెకిలిని ముక్క లేకుండాను ముక్క వకరికియిస్తి । వీధిలోని స్త్రీ పాపమాయెన

నెమాను. అప్పుడుమహాముని తనసతినోదార్చి, పందిళ్ళలోవున్న కైక
మ్మనుజూచె, అద్భుతంబునరుషి ఆకయికనుజూచి, అమ్మయిమ్ములమరచి
అందరూమేగిరా కౌసమ్మరమ్మనిపిలచి, శాంతమ్మనుచేతికిస్తూకూతుర్నిఇ
చ్చియూ క్రుంగియుప్పొంగేవు, పెదబొబ్బలుపెడుతు రాజువాసిననేను
కైక యిచ్చుటవుండె, మరచివెళ్ళవద్దుపరిజనము నూ ఆపినుమి తనుబంపె
కౌసల్యనూబంపె. యిందరూ వెళ్ళవుదుకయికతోడు వచ్చెరాజుకప్పగిం
చె, దంపతులిద్దమగుడిరథముయెక్కిరి, సవతులుయిద్దరు అందలముల
క్కిరి, పన్నెండుగడియలకు పట్నంబువెడలిరి, అడుగడుగుమజిలీల

— శాంతనుతీసుకొని దశరథుడు పురివెడలుట.

మేజువాణీలను విశేషమూరంబు దాటివచ్చినవారు అయోధ్యపట్నము
కుఅందరువచ్చిరీజగమెల్ల మ్రోయగ, జయభేరివేయించి లక్ష్మివచ్చెయ
ని॥ లక్ష్మిశ్రీ మోగగ యికరాజుకు డి । రథములుదిగ్గి కైకనగరికిజేర
సవతులుయిద్దరు। అందలంబులుదిగి దేవిశిముంగటను యేనుగనుఆపిరి ము
త్యాలహారతులు ముగుదలుయిచ్చి॥ వజ్రాలహారతులు । వారాంగనలు
యిచ్చె॥ శాంతనుయెత్తుకొని మహారాజుతావచ్చెఅయోధ్యఅందరికి॥గప
బెట్టుకుచనెను, అయోధ్యకు తోడుకుచను దెంచి పట్నానికి బలివేయు డనెను, బలిపెట్ట బాలుడుగాడయ్యా, పట్నమురేలు బాలుడితడు, పట్నపు రాజని పలికేటివారూ, మూకలు గూడుకు చూచెడివారూ, మునికాంతలతో జానకిదేవి వామన గుంటలు ఆడుతువుంటే ముని సుతులూ లవుడు విధమంతా జెప్పగవిని జానకి మూర్ఛిల్లె, కొంతకు మూర్ఛ అంతట తెలిసి, ఎంతో మందిశోకించగ దొడగె. వడ్డబాలుడి పాలిట కేగీ, గానక వెతుకుచు కనుమూర్ఛిల్లె, కొంతసేపటికి కొమరుగ తెలుసుకూ, శోకించి తలపొయ్యగ దొడగె.

జా న కి శో క ము

కన్నతండ్రీ నినుగన్నట్టి మోహమున లవకుమారా, కన్నులారగనిన్నూ ఏనాడు జూచితి లవకుమారా, ప్రేమతోడుత నిన్నూ పెంచితి నిన్నాళ్ళు లవకుమారా, నయమొప్ప వాల్మీకి మిమ్మాదరించెనూ లవకుమారా, దంతాలు దానిమ్మగింజలనేబోలు లవకుమారా, సంపెంగపూబంతి సొంపైన నాసికము లవకుమారా, పున్నమ చంద్రునిబోలు నీముఖమూ ల॥ అర్ధాచంద్రుని బోలు దిద్దినా నీనుదురూ ల॥ కలువరేకుల చాయాబోలు నీ కనులూ శింగిణి విల్లులబోలూ చక్కని కనుబొమ్మలు ల॥ తుమ్మెద గుంపులా బోలు నీ కురులూ ల॥ శ్రీరాములానూ బోలూనీ చెవులు ల॥ చెక్కిళ్ళుచామంతి రేకులనేబోలూ ల॥ మునిపళ్ళు ముత్యంపుచేరూలనేబోలూ ల॥ నవ్వు తేనవరత్నములురాలూ నీనోరూ ల॥ పలుకూ బలుకు తేనెలొలుకుతూఉండును ల॥ చెరకూ కోలలబోలు చక్క నీ జేతులూ ల॥ చిగురుటాకులతీగెలబోలూ నీహస్తములు ల॥ పెసర కాయలకన్నా సన్నానీ వ్రేళ్ళూ ల॥ అరటి బోదులుబోలు చక్కని పూదొడలు ల॥ మొగలి పొట్టలబోలు చక్కని పిక్కలు ల॥ వింజామరలబోలునూ నీవీపూల కెందామరం బోలు చక్కని పాదములు ల॥ మ్రిపళ్ళకన్న మిక్కిలి మదములు ల॥ అమ్మ

దొరమ్మాని వచ్చుతూ పిలిచేవు ల॥ యెన్నన్ని తలుచూకు యే
లాగుమరుచూను. పాలియ్యమని చెంగూన పైటకొంగట్టేవూ ల।
యెన్నన్నీ ముద్దులా భరియిస్తూ ల॥ పళ్ళుఫలములు తెచ్చి ఆరగించా
మని అందియిచ్చితివయ్యా ల। ఆకలివున్నా అమ్మారో తినుమూ
నీ వాదరించితివయ్యా ల॥ మునికాంతలునిన్నూ ముద్దాడ పిలిచేరు ల॥
తాతాలుయెత్తూకు వేదాలుచెప్పేరూ ల॥ నీయీడువారంతానిన్నాడ
పిలిచేరూ ల॥ సంగాడీ వారంతా చదులాకు పిలిచేరూ ల॥ యెత్తు
కొమ్మనివచ్చి, అడ్డామయితిరిగేవు ల। చంకబెట్టుకొమ్మాని పందళ్ళకెగిరే
వు ల॥ అన్నంపెట్టుమాని ముద్దడగేవ్రా ల॥ పట్నంపుదేవిపలి బాగూ
గాబడవేసి కొవ్వాపిప్పితివయ్యా ల। విరజాజులుముడిచిప్పవద్దంటివి ల।
నినుచూచినట్లుయిక యెవ్వానిని జూడూ ల॥ నీవలె ప్రేమాలునాపయిని
యిప్పుడు యిక యెవ్వారికిగలవుమాతండ్రి, ముఖమునచిరునవ్వూ ము
ద్దూలుకులుకంగా, ముఖముచూపావోయి మాతండ్రి నీముద్దుముఖము
జూపావోయినాతండ్రి, ఘనుడగ్నిసాక్షిగనన్ను పెళ్ళాడే కారడివిలో
దిగవిడిచెమీతండ్రి అష్టకష్టములు అవిమరచి మిముచూచి ఘనత
పొందితినోయిమాతండ్రి, తురగామునుదుటాను బిరుదురాశి భూపతి
తిరిగిరమ్మనిబంపెమీతండ్రి, వెరువాక ఆరాజు విభుడిగుర్రమేల కట్టితి
వోయిమాతండ్రి, మనుజులందరుగూడి మునునాకొరకై మనవిజెప్పిన
వినడామీతండ్రి సురులు రాక్షసులు వారితోగెలిచేరు మీరెంత
కలలోయిమాతండ్రి, జనకూలఅల్లుడు అయిన శత్రుఘ్నునితో సీతా
తనయూడనవద్దమాతండ్రి, దానవాంతకుడయిన రాములతమ్ముడితో
పోరేలకడితివిమాతండ్రి, దశరథాతనయూడుఅయినశత్రుఘ్నుతో జానకి
తనయూడనరాదమాతండ్రి, భానువంశమూనశరణాగతత్రాణబిరుదు
వహించెను మీతండ్రి ఆనాడు కైకమ్మ అడవులకుబంపాగా ఆరావణుడు
చెరబెట్టెమాతండ్రి, ఆరావణునిబట్టి ఆచెరలువిడిపించెమీతండ్రీ, జన
కూని మారుగా మీయడవులలోను మునినిన్ను పోషించె మాతండ్రి

ఆయజ్ఞ తురగము అందిబట్టినీవు యేలాగట్టితివోయి మాతండ్రి, నేరాలు
గూర్చుకు భూమిలో శిసుహత్యచేయఁదలచుచున్నారు మీతండ్రి, అయో
ధ్యవిడనాడి యడవులలోపలా, చంపిరమ్మనిబంపె మీతండ్రి, మీరు
గర్భమ్మునా కలిగియున్నారని, చంపకాదిగవిడిచెపిన తండ్రి, మీరుకలి
గినమీద యీమునులందరూ మిమ్ము పెంచిరోయి మాతండ్రి, మిమ్ము
చూచియితడు తన్నింతో చాలఘనతచేసిరోయి మాతండ్రి, తండ్రి
యేడనినన్ను భయపెట్టియడిగిన, తలయెత్తలేనయితిమాతండ్రి ఎన్నన్ని
తలుచూకు యేలాగుమరుతూను, యేమిచేయుదునోయి మాతండ్రి
అకటాదయయింతైనా లేదా, యేలాశిసువుని కొనిచనిరయ్యో నన్ను
కన్నతండ్రి నాముద్దు లయ్యా, బట్టియశ్వం గట్టితివేలా, నిమిష
మయిన నను యెడబాయజాలవు, యెట్లాబాసిరి లవకుమారా, అతికష్ట
ములు పొందితిగాని, ఆరునెలలు చెరనుంటినిగాని, రాముని యెడబా
సుంటినిగాని, యిట్టికష్టములు యెన్నడుయెరుగా, దడదడ గుండెలు
కొట్టుకొనుచునూ, మోసుకొనుచు నాజానకిదేవి, భూమిపైని పొర్లా
డుచుసీతా, కన్నులువర్షం కురిపించుచును, కలకలకన్నులు మూయుచు
చూచుచు, తనయుడరమ్మని తాబిలుచుచునూ, తనయుని తోటి
తనప్రాణములు, విడనాడుదునని వెడలెనుసీతా, పరుగు పరుగున
నామునికాంతలొచ్చి బట్టలేరు ఆజానకినెవరూ, వణతులపాదమ్ముల
ధూళంతా, కప్పెను జానకిపైనిండానూ, అతికష్టంబులు బడితివేసీతా,
యెన్నికారవములు జేస్తివేతల్లి, సింహవిక్రమా శూరులు యనుచు
యెన్నడుబలికితివె మాతల్లి, బాలలుతిర్గుగాడుతువుంటె నవ్వుకుందుమే
మూలోమేమూ, యెంతపుణ్యమె జానకిదనుచు, జెప్పుకుంటి మెన్న
డునుమేము, నీవులేక నొకనిమిషంబైనా, ఋషిపల్లెగో మేముండగ
లేము, యీబాలుడు నీబాలుడుగాడే వున్నవాడె సీతనయుడు
సుమీమ్మా, యెన్నివిధములా జెప్పినగాని, యేమిపుమానవుజానకి నీవు
తమపై జేర్చుకుతరుణులందరు జానకిచుట్టు నిలచుంసిరిగా మీరం

దరు ముద్దాడు టెన్నడో, తనయుడు తనదరికొచ్చుటెన్నడో, అంత దూరముననే అమ్మాయనుచు, ఆనందమ్మున అరుతువచ్చి బాలచంద్రుడువంటి ముఖము, బాలుడుకోడి యవ్వారిపికజూతు, బాలుడికన్నా ప్రాణమెక్కువా, పట్టుకొకండి మీారనిబలికె, యెంతధన్యురాలో కౌసల్యా, యెంతపుణ్యురాలో సుమిత్రా యెంతటిఘనురాలో ఆకయికా కలకలకన్ని రెరుగరువారూ జన్మజన్మములకయినాగాని శత్రుకోటికి అయినాగాని, స్త్రీలకు యిటువంటి శోకమువద్దు. యకటా దైవము యెంతజేసెనూ, అణగ్రతోక్కెనన్ పాతాళముకు యింతకొచ్చూటా యెరుగను తండ్రీ, పొంగుతుంటి మిమ్మల చూచుకునీ, యేమిసేతునింకెవ్వరుదిక్కూ, యేల్రప్రాణమునిలువుదునయ్యో, యిలపైజన్మించినదే మొదలు, సుఖమెన్నడు యెరుగను మాతండ్రి, అనేకయిడుములుబడితినిగాని, అగ్నిలోపలా జొచ్చితిగాని, అరణ్యమ్ముల యుంటినిగాని, యింతకష్టము యెరుగనుతండ్రి, పగసాధించి బ్రహ్మదేవుడు, బట్టుకుపోయెరబాలుడనిన్ను, బణతులలో పాపాత్మురాలను, పాపపుకడుపునవుడితివియేలా, యడవిలో నాగర్భమునవుట్టి అతిక్లేశమ్ములుబడితివితండ్రీ, బంగారుమేడలోవుండెడినీవ్వా, పల్లెలోపలవుండితివితండ్రీ, పట్టుపరుపులు బవళించెడినీవు, పారుటాకుల బవళించితివి, యమృతాన్నములు భోంచేసేనీవు, ఆకులుఫలములు తింటివితండ్రి, అతిమోహమ్మున పెంచితినిగాని, యింతవచ్చుటా యెరుగనుతండ్రి, మునులు ఋషులు ముని కాంతలందరు, అయోధ్యారాజుల సుతులంటేను, రాజ్యమేలుదురను కొంటినిగా, యాయువుజీవము లేదనియెరుగా, యంతటకుశుడు తానే తెంచి, తల్లిశోకము యెందుకోగాని తమ్ముడుజూడ దగ్గరలేడు, పళ్ళు ఫలములు పట్టుకువస్తే, పరుగుపరుగున యెదురుగవచ్చు, అమ్మ ఖాడు నే తెచ్చితిననుచు, ఆనందంతో యమ్మకుయిచ్చు, యీవేళను రాలేదిది యేమో, యనుచు బెదురుతూ అక్కడికివచ్చు, దరినున్నా మునికాంతల నడుగా, జెప్పిరీ శత్రుఘ్నుడివిధమంతా, అమ్మా నీవు హడలనేటికే,

యిక్కడలవుని యిప్పుడు తెస్తూ, తల్లినీవుశోకింపగనేలే, తమ్ముడులవుణ్ణి విధమున తెస్తూ, తెచ్చినీయెదుటను నిలుపకయున్నా, నత్యుతులకు నేను పుత్రునికాను, ఆనాడు సుమంతుడిచ్చిన ఆనవాలు, ఆయంగుళీయంగా కియ్యవమ్మా. శస్త్రాయుధములు జానకిదేవి, దీవించియివ్వావె అమ్మరో యనెను, ఆపలుకులువిని జానకీదేవి, నప్పుడు బాలుడి కిట్లనిబలికె, వద్దు వద్దు నీవెళ్ళగవద్దూ, నిన్నంపినేనిట్ల నిలువగలేను, యెక్కడ బాలుడు యప్పుడెపోయె, యయోధ్యానీవేమెరుగుదువు, నిన్నుజూచితే నిలువ నివ్వరు, చంపకవిడువరు శత్రువులంతా, యట్లనబోకు యమ్మరోనీవూ, యతివేగమున తోడుకువస్తా, తిరిగియింటికి రానివ్వరుతండ్రి, బరాక్ర మముగల బలవంతులువారు, పసిబాలుడ నీవేమెరుగుదువు, పట్టిగుం తురు నిముషములోను, సాహసులనగా దశరధసుతులు, తమ్ముణ్ణి చంపుట చూస్తినిగాదా, దయాశాలులుగారు యతిరయిన, నిన్నుజం పకవిడువరుతండ్రి, అమ్మాఅడలకయుండవేయిక్కడా, యతివేగముగా వచ్చెదనమ్మా, యెన్నివిధములాజెప్పినగాని, పట్టినపట్టువదలవుతనయా, శస్త్రాయుధములు జానకీదేవి, దీవించియిచ్చెను బాలుడికప్పుడు, తల్లికి మ్రొక్కెను తనయుండపుడు, పాదాలపయియున్న బాలుణ్ణి యెత్తి, కౌగలించుకుతా హడలే, ఆనాడు రాములు వడవులకేగుచు, దల్లికి మ్రొక్కిరి తగనివయమునా, అడుగులపైయన్న తన దనయున్నెత్తి హడలదొడగెను కౌశల్యపుడు, యయోధ్యలోపలవందరాదరించె, ఇక్క డయెవ్వరుతనకనిబలికె, బాలునక్కడకంపి యిక్కడతన కెవరున్నా రనెను, మునులు మునికాంతలు మృగములతోడు, హడలకబంపె యు మ్మానన్ను పులులుగనవు గోరాటవుయడవిని, పదిలముగాపోరా నా తండ్రి, ఘనసింహములు కారుమృగములు, గట్టిగ కూరము కలదుర తండ్రి రథంవెంబడి జాడచూచుకొని, జాడల నడవరతనయుడయనెను యక్కడసాకేతపురి యట్టిదియనుచు, యడుగుతు వెళ్ళరగినయుడనీవూ భూమిదేవినో యాకాశంబా, పుత్రుడుసుమ్మా మీకందరికిజయమునీక

సీతాపతికప్పుడు, దీవించి బాణంబులుయిచ్చె దనియస్త్రాదీవనలు పొందు తూ, యక్కడకదలెను బాలుండపుడు, బాటసారులా దారియడుగుతు రథజాడలవెంబడి నడచుచును, తమ్ముడికనుల చూతునుయంచు ఆజలధితీరానికివచ్చె, యడయడబలుకుతు మతిదలవుతును, చనినడ చెను దేవతగృహములకు, యిదిసాకేతపుర మిచ్చటలవునీ, యేవిధము నవే పొందుదునయ్యో, యంతలోన వొకయంగనవచ్చి, యభిషేకపు జలములకేతెంచె, యీతణ్ణిపోలినవా డతడోయనుచు చూచి యూ మందర నేరగవచ్చె, ఆవూరిలోపల విప్రకాంతలు జలధితీరానికొచ్చె యయోధ్యలోపల యాడువారందరు, చుట్టూరు చూచిరిబాలుణ్ణి యితణ్ణిబోలతడితన్నిబోలు, తేజముచూచితే రాజులవలెయుండె, యెంతచక్కనివాడెకొమ్మా, సీతాసుతు డితడవునోయమ్మా, జానకి సుతుడూ యితడయితేను, జలముపోసే బాలుడుయెవరు, యనిపలుకుచు యతివలందరు. మూకలుగూడుక చూచిరివారు, యేదేశమురబాలుడ నీది, యెక్కడనుం చిక్కడికొచ్చితివీ, యెవరిబాలుడవు యేలవస్తివి కార్యంబులేమిటి చెప్పరయనిరి, అయోధ్యా దశరథరాఘవులా, యశ్వ మేధము చూడగవస్తి, యశ్వంబట్టిన బాలునిజంపి నయోధ్యకు తోడుకవచ్చేరు, బాలునిజాడలు చూచుటకిపుడు, పరగునవచ్చితి నేననిబలికే అల్లడుగో చూడుమిబాలుండు, యభిషేకవు జలములునిలి పేరు, ఆబాలుడు నీవుయేమవుదువుగా, యిరువురొక్క పోలికనున్నా రూ, యన్నదమ్ములూ యవుదుముమేమూ, యాదరించవలె మీరంద రును, మీతలిదండ్రులు యెచటనుండిరి బాలుడవొంటిగవస్తివియేమీ తమ్ముడిజూపించిన తరువాతా, మావృత్తాంతంబు జెప్పెదమీకూ, యనుగొమందర బిందెలుముంచెనూ, వేగంబుగా వెళ్ళమాతండ్రీ, పరుగునబాలుడు వెళ్ళగచూచి, వలవలగన్నీ రొడపడిరివారు, ఆణి ముత్యంబులు రాలినయట్లుకనులజలంబులు గారుతుండనే, బిందెయెత్తి మోకాటినుంచుకొన్న సమయమందును బిందెయెత్తెదమని జేరవెళ్ళె, యతనికీనాస్త్రాయమ్మ వెనీవూ, యాదరించవలె యమ్మరొ మమ్ము,

మేమేరవికులంబున బుట్టితిమూ మా దశరథకోడలు పతివ్రతయయినా, కౌసల్యావ్రతంబులు నిజమైన మా జానకి కడుపతివ్రతయైన, సంగతి సముద్రమొప్పగదాటి, వాలిగిరిమీాటిన యుంగరముఘనా, హనుమంతుడు సీతాకానవాలిచ్చిన, వనరుగకనకవు ముద్రికయునా, తమ్ముజేరి దూరంబు యేతెంచుచు యందున బంధించును యీాశ్వరము యిందన యుంతును మనసెప్పడును, యనవంగుళ్యంబు యందులో విడచి, బెందియెత్తి మందరకవుడు, గిరులువిరగపడ్డభంగిని, మొయ్యలేక తడబడెనప్పుడూ, సింహాన్యాగంబు కడకేతెంచె, తిట్టుకొనుచు చను దెంచెనుతాను,దూష్టపుజీవము గష్టపుజంతువా,పట్టుమనియదకంచు పయి బడబోనే, నంగుళ్యయునకంబు వతనిపయునోకిన, హాయని శ్రీయని వతిడేలేచ, అంగుళ్యమంగుకు వేలధరించుచూ, నాలుగుదిక్కులు చూచెనురాజు, తమ్ముజేరినా దానవనాతిని, కరచరణంబులు గొబ్బున ద్రుంచె, చిట్టినారకమ్మ చీరినట్లుగా, చీరినాడు మందరవప్పుడు, బలిబలి మందర బలిమాకురికీ, బలిపెట్టితినని బాలుడుబలికె, సురులు మంత్రులు ప్రధానులును జూచుచువుండిరి చోద్యంబుగాను, ఆడదానినే చంపితి నన్నుచు, యనుకోకండి మీారందరును, మా యీాడునాడు నా తండ్రి, యీాడదానినే చంపివేసేడని, వంశాచారం దప్పకుండను, నిలిపితి ననుకొండి మీారనెనూ అయినదగ్గరకు తానేతెంచి తలవంచుకు కన్నీరు తెచ్చె, ఆవుకోపంబునా పడ్డలేగచందాము, యీా తెరవాయెను యున్నరొబతుకు అమ్మని కారడివిలోవిడచీ, వొంటిగ వొస్తిన అన్నరో యునెను, తల్లిని యీా కారడివిలోవిడచీ, వొంటివుంచి రాలేదనుచు అక్కడమునులు ఋషులువుండి మునికాంతల కప్పగించితినీ, ప్రాణ వల్లభుడయిన శ్రీరాఘవుడు, సతినాడడవుల చంపబంపెను బతి బాసిన దుఃఖములువిడచి, మరలజూచుకొని మరిచెను అమ్మాయిప్పుడు అమ్మను వొంటిగవుంచి, యిక్కడవుంకుట ఉచితముకాదు, అమ్మ వొంటిగా యడవులలోపల, యెట్లహాడలుతు వున్నదోయనెను యశ్వ ములిప్పుడు వతివేగమునా మనయమ్మకడకు బోదామనిబలికె యశ్వ శాలకేతెంచెనువేగ తొల్లిటి యశ్వంగునుతుగా చూడనక్కరలేద, పె

యైను ఆ యశ్వం యన్నకడకు తావేగమెవచ్చి తోరణ స్తంభమున గట్టించి, శత్రుఘ్నుడు జోదులపైయుండే నక్కడక్కడా తిరుగుతు బాలలు, యశ్వమ్మును వెదుకుతువుండిరిగా యన్నరొయిక్కడవున్నది యశ్వం బతివేగంబున రమ్మనిపిలిచె, తోరణ స్తంభంపై తరువెక్కి అశ్వంవిప్పి బాలుడుదిగెనూ, లేడాయీవూరను యీరాజు రాడా మాతో యుద్ధంబులకూ, సాటిలేకనిండారా యితడూ సేనలేక తా రాడాయనిరీ, చాలలేక తా రాడాయితడూ న్యాయం లేకా రాడా యనిరీ, సాయముకైతే మేమున్నారమూ రమ్మను మాతో యుద్ధముకి రాడయితే యుద్ధానికి, రావలెగానీ మూలనేల దాగున్నాడనిరీ, పతి లేని సతిచందంబునను, దాగియుండుటకు కారణమేమీ మందరచచ్చిన మరివార్తలును, జెప్పుమనిరి శత్రుఘ్నుడితోడను దినవారమ్ము చేసు కొమ్మని, జెప్పమనిరి వొప్పుగ రాముడికి ఘణఘణ ఘణఘణ ఘంటా రవములు, గనకపుగంటలు ఘల్లున మ్రోయూ, యశ్వమ్మును వొకచో టను నిలిపి అయోధ్యంతా చూచిరివారూ, ప్రాసాదమ్ముల చెక్కుటద్ద ములూ బద్దలుకొట్టిరి బాలలుతమకూ, అందమైన మణీరత్నములు కొన్నిట నక్కడక్కడా పారావైచె, కయికనగరుకే తెంచి గక్కునా, మేడలపైని ఆడిరివారూ సకలవిధమ్ముల సందడిచేయుచూ, కేకలు వేయుచు ఆడుతువుంటే పట్నములోపలి ప్రజలందరునూ అతియాశ్చరం బున చూచుచుండ్రి, నగరులోపలా స్త్రీలందరును విఘ్నాంగపడి, నిలు చుండిరిగా మునికాంతలు బాలలు వీరనుచూ, మాట్లాడితె శపింతురు ననుచు, వీరలు శూరులు బలవంతులంతా, వూరికెచూచుచు ఉండిరి వారు, అతివేగంబున పోవలెననుచు, యప్పటి తమ నిజపల్లెకు చనిరీ, జానకిసుతులు అరుగోయనుచు, మునికాంతలుజెప్పిరి సీతకును, అమ్మలార తనకంతటిభాగ్యమా, లతనయుతోడగతి కలుగునతనకూ వొంటితబాలుడు వచ్చెననుచును, యెదురుగ వచ్చెను జానకితాను, యశ్వముతోడుకు ఆడుతుబాలలు, యిద్దరువచ్చిరి జూడవెసీతా, తల్లిజేరి యాతనయులు మ్రొక్కిరి యెల్లరుషులుకాంతలు దీవించా

వచ్చిరివనములకు విచ్చలవిరియగను, మచ్చికకదు హెచ్చరిక కలుగాను, యెదురుకయ్యాముకు యేతెంచిరిగా, మగుడియుద్ధంబుకి మళ్ళిరివారు. యెప్పటికదళీ వృక్షంబునకూ, యజ్ఞోపవీతంబులగట్టిరి యందరచచ్చిన మరి వార్తలును, జెప్పిరిసేవలు శత్రుఘ్నునికి, ఆపలూకులువిని హుంకారంబునా, వచ్చెను శత్రుఘ్నుడు వాదముకు, ఆజాహ్నవీ తీరమందునా, యన్నాతమ్ముడు, వొకజట్టుమరీ, పంచశరంబులు బహుశంఖంబులు దేవదత్తములు ఘుమ్మనిమ్రోయా, యసురుల గుండెలు యవిశమగాలా, శశిముఖులు యుద్ధంబునకు జనిరీ, కొంచక యప్పుడు ఘోరయుద్ధమూ, చింతించకను జేసినవారు లవకుమారుని లావణ్యాము చేతా, చేకొనిలవుడా చాపమ్ముద్రుంచె, జానకిపుత్రుడు జయవీరుండు, దిక్కులేక దివాకరుప్రార్థించె, ఉదయభాస్కరా సకలగుణాకరా, సహస్రనమస్కారంబుల బలికె, మెచ్చిప్రభాకరు డిచ్చినవెనుకా, యచ్యుతుని పుత్రులు వందరిసేన, కాలాగ్నిమిడుతలచందంబునా లవరాజుచేతను గూలిరివారు, శత్రుఘ్నుడు లవుచేతను త్రుళ్ళెను జగములు నల్గడలతల్లడమందె, మూకమామిడి చందంబునను, గిరివలెగూలెను శత్రుఘ్నుండు, శౌర్యశాలి శత్రుఘ్నుండుగూలెనని, గోవిందా గోవిందా యనిరీ, ఆప్రాంతంబున ఆడేటీబాలలు, గోవింద గంతులు వేసిరివారూ, యప్పుడుఫణివార్లు తమపురికేగి జెప్పగవిని రాఘవులిట్లనిరి యెవడూర యశ్వం బట్టినవాడు, పట్టినవారికి నామములేదా, విను మీరాజా విప్రబాలలూ, గట్టిరియశ్వం ఘోరంబుగాను, చూచితె ప్రాయము లేదుగాని, జేసేటియుద్ధము జెప్పగలేము, సూర్యవంశా రాజులవలెను, జూడగవలెనేయున్నారు, మమ్ముబోలెనే వాడిందెవరని మండుచులేచెను, భరతుం డపుడు పోయెదరణ భూమికి వద్దంపరే, పోయెద యింద్రాదులతోటయినా, చొచ్చెద యమపురినెంతదయినను, తెచ్చెద ననుజుని తురంగముతోను భరతుడు పంకజమూర్తి సుతులపయి పదికోట్ల రణభేర్లను వేయించె,

దారులుళూరులు టమటమ్మలను, ధవళశంకలు కాళపజోళ్ళూ, వెండిరధంబులు కంచుయీరాటెలు, వెండాయుధంబులు భమిడికత్తులు, కురుచయీరాటెలు గొప్పకత్తులు, బాకులుబెత్తులు భల్లెంబులను, నాగ స్వరంబులు చిరికాళంబులు తిరయిసవి పదిటెక్కెంబులును, యీట్లు తుపాకులు తెల్లగొడుగులు, వింజామరలు విసరంగనప్పుడు రధమెక్కెను భరతుడు వేగంబునా, పదికోట్ల రాణువతో కదులుమురు, వానరం బులు సేనలు గూర్చుకు, వచ్చెను భరతుడు వాదంబునకు యల్లంతట వచ్చి భరతుణ్ణిచూచి, యన్నకుశిమ్మడు యిట్లనిపలికె అన్నరో ఆ వచ్చేవారెవ్వరుర, యతడేరా భరతు డనగాను. యన్నను వదినను యడవులకంపి, యెన్నగరాజ్యం యేలినవాడు, యితడేగా భరతుడన గాను, తల్లివరమడిగి తండ్రిదినిచంపితె, తగునవిరాజ్యము యేలినవాడు, ఇతడేభరతుండనగాను, పతివరమడిగి పతినిచంపించి, సుతులనడవి కంపెనుకైకా, కైకసుతు డితడేరా యనెను, నంది గ్రామములోవున్న చందము పావాలుతోడుకోకుండాను, పావాలు గుత్తాగొన్నట్టి, ప్రతాపమూ ర్తియితడొనోరీ, ఆపలుకులనువినిభరతుండప్పుడు, యతి పుగ్రుండై యిట్లనిపలికె, యేమిరబాలుడ యితిహాసంబులు, యెగ్గులె రక్క వాక్యంబులెన్నేవు, మేమీవాక్యంబులెన్నేమో, యదృ్భ తంబుగ తెలుపరయిందరిలో, గర్భిణీస్త్రీయవి కటకటమనకా, వధి యించావనములకంపెను, పతివరమడిగి పతిచంపించి, సుతులనడవికె పంపించానూ, మాయన్నను వదినను యడవికిబంపి యెన్నికతో రాజ్యంబు యేలితిమా, పావాలూతోడుకోకుండా, పావాలు గుత్తా గొన్నామా, తల్లివరమడిగి తండ్రినిజంపితె, తగునను రాజ్యము యేలితిమా, మాతల్లిరాజ్యంబు యియ్యగలేమా, జగములుమా తల్లిని జాణవలేమా, యెగ్గులనయిన పనులుయేమిజేసితిమో తేటబరచి తెలుపర యిందరిలో, యనవిని కర్ణకఠోరంపలుకులు వినభరతుడికతి వేడ్కయి దోచె, పాలువుగవిప్రులపోటులకంటె, ఘనముగు కప్పలకాటుకగలదా, బట్టుకుపోయి పారిపోయి వచ్చితె, సిగ్గులెరక్కవాక్యములాడితివి, సిగ్గు

తెరక్కమేము జేసిననేరము యెగ్గులెంచకా తెలపరయిందరికో, నీవంటి రాజొక్కడిక్కడా మిక్కిలిగాంభీర్యములతోను, వెక్కసఝంకారము తోను, యెక్కువయిన పలుకులుపలికాడు, గూలినాడు యటుజూడు మనిబలికె, పడ్డచందముచూడుమనిబలికె, పడ్డతమ్ముణ్ని పాలిటికిబోయిరా మూర్ఛిల్లెను భరతుండప్పుడు, కొంతమూర్ఛ పడియుంతట తెలిసి, శోకించివలపొయ్యాదొడగె, లాగులనడికట్లు యటువిడచి ఇందుకూలి తివా తమ్ముడా, శౌర్యక్షత్రియా ధర్మంవిడచి యిందుకూలితివా తమ్ముడా, ఒరదీసిన కత్తులు యటువిడచి, యిందుకూలితివాతమ్ముడా, యన్నా మనకోసము యజ్ఞంజేసెనా, మరవురాదుర తమ్ముడాయనెను మనతల్లి కయికమ్మ మన్నింతజేసెను, మరవురాదురా తమ్ముడాయనెను రావణాసురునికొట్టిన శౌర్యమూ, యెక్కడపోయెరతమ్ముడానీకు, యిటు వంటిబాలురచే గూలుటకు, యిట్లురాసెనా యీశ్వరుడనెను. నీపలు రాకువలేరబోయిరా, నీవేకూలితివాతమ్ముడా, యనుజుడ వినువంటిగ బంపినందుకు యనుభవించక తీరదుయనెను యనిపరిపరివిధములశోకింప గాపకపకనవ్విరిబాలలుతమకు, యుద్ధరంగమునకూలినవారికియిటువలె నేశోకింతురయనిరి యిందులకేమియుపాయంబనెను పన్నిరుపరువులు తెప్పించి బవళించపెట్టెను శత్రుఘ్నుణ్ని, ఆయుధంబులు చేతబట్టుకు వచ్చెను భరతుండు వాదంబునకు, యకవైకోట్లా అశ్వంబులను యిప్పిం చెద మాయశ్వంవిడువు, యిప్పించేవాడెవడురా వోరి యశ్వ మెవరికి పాలిచ్చునురా, గాబులనీళ్ళను పట్టించెదవా కాకున్న మీతల్లులుగవంగ మిడికావలయునావుంచెదవా, తల్లులాతలపానీవెవడవుర, తగదుర బాలుడ నీకనిబలికె, కడుపతివ్రతలు నీతల్లులనగ, తలప నెవ్వడీతరమువునోరి, సతి వరములచేతా పతిబచ్చెను, పతిజంపిన పతివ్రత తనయుడవు. భరతు డనగకడు ప్రతాపశాలివి, చిన్నలుపెద్దలు లేవగ ననెను చిన్నలుచేతులు పెద్దలూకాళ్ళూ పట్టుకోవలసినవాడవునీవురా, డీకొనిబాలురు దిక్కులు జూచిరీ, చని భరతుడు వారలకిట్లనెనూ, రోగిష్టాక్ష ప్రాయువనరుగ

పిన్నలు, బాలలుతొందరయెందుకుర, యశ్వంవిడచె మాసాకేతపురం బుకి యేతెంచండి, మాయాగంబుచూడా, కమ్మనినెయ్యాకందిపప్పులు యారగింతురు బాలుల్మురండి, ఆపలుకులువిని యాబాలులు చిరునవ్వు నవ్వుతు యిట్లనిరీ, మహారాజశ్రీ భూమండలాధిపతియో, పుండరీకాక్షుండు యజ్ఞంబుజేసె, దధిఘృతమధుదూపంబులతోనూ, భుజియించ గలిగెను మీకనెను, పేరిననెయ్యా పెసరపప్పులు భుజియించగలిగెను మీకనెను, దంతపుచందుగులు తాళ్ళపుజోళ్ళు ధరియించగలిగెను మీకనెను, ధనముపెట్టెలు తగువస్తువులు, సందడితిరుగుతు వుందురు మీరు, మీరన్నామామనవివింటేమా, మీవాక్యములుచెల్లించుతేను, యయోధ్యేలాగలుగుమీకు, ఆన్నిమాదయివుందును యనిరీ. యన్న యాలిని అడవులకంపి అతిభోగంబున వుండిరిమీకు, జున్నులువెన్నలు పాయసంబులు, పాలమీగడలు భక్షించుతును అరమర లేని యన్న కలశంబులు, ఒకహంసకలవారలుమీరు, నొక్కమాటకలవారామీరు ఆపలుకులువిని భరతుండప్పుడూ, యతియు గుండయి యిట్లనిబలికె, యింతసేపుతడవాయెయుద్ధమూ, పట్టరబాలుడబాణంఅనెనూ, యెక్కు పెట్టిబాణంబులుతొడిగి, చక్రధరుడీ తనయులపయివేసే, తొడిగినబా ణంబు విడువనూమళ్ళి, దలచుకొందీ మీయిష్టదైవంబులనూ, దయి వాలనుదలచబనియేమీ, దైవాలకుపుత్రులం మేమూ, సహతుల్యాలము నయివుండగానూ, దైవులడ్డంవస్తురయోరీ, ఓహోహోవనదేవతులార, వొప్పుగ నిలువనిబలిమాయెదుట మట్టియుండలు బాణంబులాయెనూ, మరిమరిబాలలు తమరేవేసె, ముందరసేనలు అడ్డంబుతోనూ, అంతటా కుశుడప్పుడువేసె, గుప్పించిన ముందరభరతుకు వెయ్యానూ, అందరి దాలవుడప్పువేసె, గుప్పించిన భరతుడు మూర్ఛిల్లె, మూకమామిడి చందంబుననూ, మూర్ఛిల్లెనూ కడుచమటలుబట్టె, బాహుపరాక్రమును ఐనీ; భరతుడు గూలెగోవిందాగోవిందా యనిరీ, భరతుడుపడగాపకపక

నవ్వుతూ, అన్నశిలమ్ముడు యిట్లనిబలికె, యికయిద్దరు యున్నారయో
ధ్యలో, రామలక్ష్మణులు వారలయినిరి, ఆకటంబులు ప్రాకటంబులు
జేయుచున్నూ, రఘుకులశరముల రంజిలగ్గొట్టీ, యిట్టివిధంబున పెక్కు
సేనలా, స్రుక్కణచెను కుశుడతిసంభ్రమువ, యున్నసేనలు మూకలూ
బోయి, విన్నవించిరీ రాజశిలమకూ, మేమని జెప్పదుమయ్యా మీకు,
బాలలంటే బాలలుగారయ్యా, పదునాలుగుభువనములలోన్నూ, బాలల
వంటి శూరులు లేరయ్యా, యక్షకిన్నర గంధర్వులకైనా, సిద్ధసాధ్య
కింపురుషులకయినా, యింద్రచంద్రమహేంద్రులకయినా, యిట్టిపరాక్ర
మంబులు చూడగలేమా, మాయాబలములో మంత్రబలములో,
మందులుకలవో తెలియదుమనకి, నరులుకారు వానరులుకారు, సుర
లుకారు యసురులుగారనిరి, జూచితెపిన్నాబాలలుగానీ జేసెడియుద్ధం
చెప్పగలేము, అతిసాహసులు బాలులిద్దరు, బాలులిద్దరు భరతుని
గూలవేసిరీ, వినిమూర్ఛిల్లిశ్రీరాఘవులూ కొంతసేపటికి తెలిసిల్ల
నెన్నూ, శరములశంకర మహిమోగానీ తరచుగ దానవమాయో
గానీ, భరతశత్రుఘ్నుల గూల్చినవారు పరాక్రమశాలులు వారని
బలికె, సూర్యవంశపు రాజులవలెను చూడగమీవలెన యున్నారూ
మమ్ములబోలినా వాడింకెవడో, వెళ్ళర సౌమిత్రివాదముకి, ఆపలు
కులువిని శ్రీలక్ష్మణుండు హరిక్రిమొక్కి తానిట్లుబలికె, పిచ్చికపిల్లపై
బ్రహ్మాస్త్రం, పసిబాలలతో యుద్ధంబేల, సాటిరాజులతో యుద్ధము
గానీ విప్రబాలులతో యుద్ధంబేలా, యెరుగనిబాలలు తెలియని
శౌర్యము యెందుకు రాఘవ మనకనిబలికె, పిచ్చికగుడ్డుపై చంద్రా
యుధమా, శౌర్యము నోపగ యేలను మనకు, యాపలుకులువిని
శ్రీరాఘవులు యతివుగ్రంబున యిట్లనిబలికే తాబోయి సంహారించె
దను, యయోధ్యలో యుండరనీవనెను బాలులబంపుట బ్రహ్మ
యజ్ఞమా, వొంటిగనేనే సంహారింతును, వేలురాణువాయెందుకు య

నుచు, వొంటిగాను వెడలెను సౌమిత్రి, యూరుకోట్లరాణువ జత కూర్చి తియునాతిగ బంపించెనువార్ని. ముందరసౌమిత్రి వెనుక సేన లు బుషిపల్లెకు చనుదెంచిరివారు, యల్లంతట సౌమిత్రినిజూచి యన్నకు తమ్ముడు యిట్లనిబలికె, యన్నరో ఆవచ్చేవారెవరు, యత డేరా సౌమిత్రతనగాను, యన్నకితప్పని తమ్ముడుయితడు, సత్యవాక్య ములు దప్పనివాడు, యితడేరా సౌమిత్రతనగాను, యమ్మనినాడు యడవిలోవిడిచి, మనలను గాంచిన మన్మథుడితడా, శరణుజొత్తమా శ్రీలక్ష్మన్నకి, యుద్ధంజేతమ యన్నరాయనెను, శరణు లక్ష్మణు చెంతకుజేరి, యశ్వంబును పూరికెవిడచెదమా, యటుమీదట యుద్ధం బుచేతముగాని, పూరికేయశ్వం విడువగవద్దు శ్రీలక్ష్మన్నకిచేరి మొక్క దమా, వుచితముగా పూసుకోవద్దూ, నాలుగు నడికట్లు యటువిడచి, వరదీసిన కత్తులటువుంచి, సౌమిత్రిని చేరబారగవచ్చిరివారు భక్తితో ముమ్మారుప్రదక్షిణంజేసి, పాదములపయి వోరిగెవారు, యడుగులపై యన్నతమ్ముని త్రి దీర్ఘాయువు గమ్మని దీవించి కూరిమితో గూర్చుండ బెట్టుకు, మాడపట్టుర్యాఘ్రాణించుకొని, మరికన్నుల జలము తెచ్చె సౌమిత్రి కళ్ళాజలములతోను సౌమిత్రికి పాదంబులు తడిసె వరుసతో మమ్ముల జూడగవస్త్రిరా, వదినెనుకొంపోవస్త్రిరమీరు, యేమిపనులకు యేతెంచిరో యెరిగించండి మాకనిపలికె, ఆపలుకులు విని శ్రీలక్ష్మ ణుడు, యతిదుఃఖంబున యిట్లనిబలికె, మమ్ముగన్న మాతండ్రులార, వనములలోన దాగియున్నార, యయోధ్యరాజ్యం మేమేలగను యరణ్యంబుల వుంటిరమీరు, ఆభోగములు మేమనుభవించితె యతి కష్టంబులు బడితిరమీరు, మమ్ముగన్న మాతండ్రులార మిమ్ముచూడ కన్నులులేవా మాకు, యయోధ్యరాజ్యం మీరేలగను మిము చూడకన్నులు లేవయ్యామాకు, మిమ్ముయడవులా పాలుజేసినా పాపాత్ముండ నేనేసుమ్మి, యూకులు యలములు నమలుతు సీతా

యతిక్లేశంబున మిమ్ములపెంచె పణ్య ఫలంబు భక్షింతును యీ
రీతివున్నారుమీరు, వలదు వలదు శ్రీరామునితో వాదము, గెలువ
లేరుసుమీ బాలురుమీరు, యయిదేళ్ళ వాడు యతడయినా గాశి
కుడు యాగము కాశాడు, వొకబాణముతో వాలినివేసె సుగ్రీవుని
గాచిన సుగుణుండు, యాతనితో బోరగ యెవ్వారితరమూ, రాక్ష
సాంతకుడా రాముడు యనెనూ, రణరంగంబున నిలువగ లేరూ
ఎందుకు హయము విడువండనెను, వెరచి యశ్వం విడుచుటకంటె
వెరవక ప్రాణము విడచితె మేలూ, చస్తేహరిచే చావగవలెను,
వుంటే అయోధ్యాయేలగవలెను, పోతేహరిచేతుల్లోనే బోయెదమూ
స్వర్గలోకంబులు మాకునుగలవు, యుంటె అయోధ్య వుచ్చుకొందు
మూ, వూరికె యశ్వమువిడువము అనిరి, అచ్యుతులకు మేముబుత్రుల
మయితే, అయోధ్యరాజ్యము మేమేలుదుము, యని తనయులు
బలికిన బలుకులను విని లక్ష్మణుడు వీనులమూసె, అవునురు, రామ
రామమూర్తికి పుత్రులు, ఆసత్యావతి తనయులుమీరూ అవునురాకురని
శిరిమటువుంచి, దీవించి వారికి శరములు యిచ్చె, అయోధ్యరాజ్యం
మీరేలుదురు, సందేహంబులు లేవనిపలికె, అందర్ని కూలగవేసిన
వెనుకా, మమ్ములకూలగ వెయ్యండనెనూ, మమ్ములగూల వేసిన
వెనుకా, అశ్వంగట్టుటకు, పోరగనేలా, మిమ్మగూలవేసిన వెనుకా
రాములతో రణయుద్ధంబేలా, అయోధ్యేలా రాజ్యంబేలా యెందుకు
మాకిక యివియన్నియును, సుతులచేతులలో స్వర్గము కలదని
జెప్పినమాటలు శాస్త్రంగలమూ, అన్నవింటె మాకపకీర్తియు వుం
డును, వూలబాణంబున వెయ్యండనెనూ వువుబంతులతో రణయు
ద్ధంజేసీ, వూబాణంబున వెయ్యండనెనూ అల్లంతట హరి సేనలు
జూచి, అదురుతు బెదురుతు యిట్లనిపలికె, శ్రీరాములు సేనలు
వచ్చారూ, హరితోటె అమ్ములు పన్నుదురూ అన్నతో నేరమ్ములు
చెప్పుదురు, అవతలి కేగండనీ తాబలికే తొడపయివున్నా బాలల్ని

దీవించి, చక్కనిచెక్కిళ్ళు ముద్దులుబెట్టి, సరగున బాలలు నాచరి
కంపి సేనలకెదురుగ వచ్చునతానూ, అంతట సేనలు వేగమెపోయీ
లాగులువడికట్లు బిగియించి, వరదీసి కత్తులు చేబట్టి మొనరుకయ్య
ముకు యేతెంచిరిగా, బాలలుబాణములు బట్టగానూ సంతోషించెను,
శ్రీలక్ష్మణుడు, మాటలునేర్పులు సాములుచూచి, సంతోషించెను,
సౌమిత్రపుడు. మనవంశమ్మున మనరాజ్యమ్మున యిటువంటి బాలల
చూడగగలిగె,స్వర్గమునకుమమ్ములనంపినతనయురాజ్యంయేలగగలరూ,
వీరశేఖరుడి తనయులువీరు వీరులుశూరులు అతిసాహసులు. పదిలము
గానేబలములనడచినపట్టభద్రుని వంచనచేస్తూ, రామతనయులూరాజ్య
మేలగా వైభోగములు చూడగలేకూ, శ్రీరాములకు బట్నముగట్టి
చూడగవలెనని దశరధరాజూ, తండికోరికలు యెంతచెల్లెనో, తమకోరి
కలు అంతేచెల్లూ, బాలురయుద్ధము కన్నులచూచీ పరిపరివిధములు సం
తోషించె, వుత్తరదశ ప్రాంతంబునను వుత్తరముఖమై వేసిరివారూ
వుత్తరప్రాంతమ్మున వెయ్యగనూ, దక్షిణముఖమై నిలచెను తాను
దక్షిణప్రాంతంబున వెయ్యగను, తూరుపుముఖమై నిలచెను తాను
తూరుపుప్రాంతమ్మున వెయ్యగను, పడమట ముఖమై నిలచెను తాను
బారలు బాణము లెత్తివెయ్యగా, వూరక చూచుచు తానిలుచుండె
తనచేబాణము పట్టగలేమా, తనయుల మీదను, వెయ్యంగలేమా
తగిలేటి పోటుల కోర్వగలేదూ, తప్పించుకొను ఆవలపోలేదు, అటు
యిటు తిరుగుతు సందడిజేయుచు, యిదిగో బాణము వేసెదనుచు
పడమర ప్రాంతమ్మున వెయ్యగను, బండమీద గూలెను సౌమిత్రి
లవునిచేత లక్ష్మణుడు గూలెనని, గూలెను విల్లు జగములుగూలె
గోవిందుని తమ్ముడుగూలెనని, గోవిందా గోవిందాయనిరి అంగద
హనుమంతసుగ్రీవులును, నాడలుతు కదలక పవళించిరిగా, ఆసౌమిత్రిని
గూలావేసిన వెనుక, చక్కగ తిరిగి సేనలుచూచె, అక్కడ హను

మంతుని పొడగాంచి, అన్నదమ్ముడు యిట్లనిబలికె వనచరులంటె అమ్మకు ప్రేమా, పట్టుకుపోదము అన్నరో యనెను, అన్నాతమ్ముడు యిద్దరుగూడీ, వీపులమూపుల పెట్టుకుచనిరి, అల్లంతట తమతల్లిని చూచి, అప్పుడు తనయులు యిట్లని బలికె, అయోధ్యదశరథ రాఘవులు అశ్వమేధయాగం చేశారు, యాయశ్వమును బట్టుకుమేమూ, కదుయిదుములు పెట్టిస్తిమే యమ్మా, భరతశత్రుఘ్నుల సేనలతోను సౌమిత్రిని గూలావేశామనిరి ఆపలుకులువిని జానకిదేవి మూర్ఛపోయెను అప్పుడుదాను, మూర్ఛతెలిసిరి బాలలప్పుడు, ముందరనిలిపి యిట్లనిబలికె, బాలలంటే మీరు భాలలుగారు పినతల్లికి శోకము తెచ్చారు, బాలులార మిమ్మేమన వచ్చునుగా, వ్రాన్మిశతోటే మన జెప్పుదును అనేక యినుములబడి లక్ష్మణుడు, యడవులలో మమ్ములరక్షించె, ఆటువంటి లక్ష్మణు నేలవేస్తిరి అజ్ఞానులుమీరవనె మెవ్వరుకలరు యెంతసుజ్ఞానుడు సౌమిత్రంటె జూచియెరుగ మీశోకములోను, మీరుగర్భమునకలిగియుండగా, చంపకవిడచిన చతురానతడు మనపయిప్రేమలు మరికలవాడు, మనవిజెప్పి దోడుకురాగా, సుతులారమిమ్మేమిసేయుదు, సూర్యారాధన జేసెదనేను, పట్టెముబహుపుట్టుకు తాను, గక్కున గంగాస్నానంచేసీ, దశరథపుత్రులకే దుర్దోషములు, రాముతనయులకే దుర్దోషములు, లేకుండా చల్లంగవుంటె, ఆవుపుట్లు ఆవునెయ్యినీ, అఖండిజోతయినాపెట్టెను, జపమాచరించెను జానకితాను, యప్పుడు ఫణిహారులుఘరికేగి, హంకారంబున యిటులనిబలికె, యేమని జెప్పుదుమయ్యామీకు, జెప్పనలవిగాదుమాకనిరి, చలబట్టురణయుద్ధం జేసి, బాలలు సౌమిత్రినిగూలావేసారనిరీ, యాపలుకులువిని శ్రీరాఘవులు అతియాశ్చర్యంబున అద్భుతపడెను, సౌమిత్రేమి గూలడమేమీ, సౌమిత్రయితే గూలిన వెనుక, యుగములు జగములు వొక్కటికావా, సౌమిత్రేమీగూలడమేమీ, సౌమిత్రయితేగూలిన వెనుకా, సూర్యచంద్రులు యెదురుగవచ్చు, యేడుసముద్రాలు యేకముగావా, యెక్కడి

మాటలు అనితాబలికె, అంతట బుశ్యశృంగుడువచ్చి, చింతబాపి శ్రీరాముల కిటులనెను, మనముందరవారికి మరణములెక్కడ, వనరుగ నవి మూర్ఛలుతాబోలు వొంటిగ సంహారించకలేకా, మిమ్ము సహా యం రమ్మన్నారు, అంతటమాట నిజమనితాబలికె, పోయెద రణ భూమికి నన్నంపరే, కోరెద యింద్రాదుల తోటయినా, చొచ్చెద యమపురి ఎంతదయినను, దెచ్చెద యమజుల తురగముతోను, బోవో యీాయంగదుడానీవు, నీవుబోయి స్వర్గలోకమునకు, గరుత్మంతునియతి శీఘ్రముగా, అలంకరించి దోడితెమ్మనెను, ఆపలుకులు విని యంగదు డప్పుడు, స్వర్గలోకంబుకు తానేకేంచి హరియాజ్ఞయెను అనితాబలికె, వడిగారెక్కలు విసురుకొనుచును, వచ్చెను గరుడుడు వేగముగాను, మూపుగముకు ముత్యాలుజుట్టిరి, హంసపయివి అంబారులు గట్టిరి, పచ్చని రెక్కకు బట్టుకట్టిరి, మెచ్చుగ చప్పను రెక్కలువిసర కాళ్ళకు కనకపు గొలుసులు వేసిరి, నడుమున నవరత్నంబులు మెరయా, ముక్కుకు ముత్యమ్ములు స్థాపించి మూడుకోట్ల దేవతలేతెంచిరి, అందమయిన హవుదా వేయించి, గూర్చుంసిరి కిన్నరులందరును, గరుడ ఖేచర కిన్నరవానరులు, కింపురుషాములు నారదమునులు, రంభ పూర్వసులు నాట్యమాడగా, మేనకాదులు మేళములుచాయా, నార దుకు వీణమీటగను, తుంబురుడు గానముచాయగను, కిన్నరులు పాటలుపాడగను, గంధర్వులు క్రమము తెలుపగను, కిల కిల కిల కిల చిలుకలుపలుకా, హంసలు ధగధగ నడకలువిడువా, మయూరమ్ములు మాటలాడగా మరాళంబులు మరుధ్వనిచాయా, యంజలిజేయుచు ఆటలాడుచు, ఘుళ్ళుఘుళ్ళుమని కలహంసలును, యంబారితిన్నగ సవ రించి, యలంకరించిరి ఆవాహనము, యయోధ్యకు దోడుకువచ్చిరి దేవరయిదిగో తెస్తిమియనిరి, యాపలుకులువిని శ్రీరాఘులు, హను మంతుని పిలిపించి వేగమునా, యంతఃపురమునకు వెళ్ళియపుడు, యచ్యుతులు పైనముయని జెప్పి, యమ్మలకు యెరిగించివేగమె, శాంతతోటిజెప్పుమ యనిబలికె, యతివేగంబున హనుమంతుడు యంతః

పురముల లోపలికెళ్ళి, కౌశల్య పాదములకు మ్రొక్కి, కమలనాభులు పైనంబనెను, యాపలుకులువిని గౌసల్యప్పుడు, రాముడేమి పయినము యేమి, యజ్ఞవేదికా యగ్నిహోత్రములు విడిచి, ఏక్కడికి వెళ్ళెద మనెను, మునిబాలులతో యుద్ధమ్మునకు, ముందుగ శత్రుఘ్నుని పంపించానూ. ఆవెనుకను భరతుని పంపేనూ, యావెనుక లక్ష్మణు డేగే, జేసినయుద్ధం జెప్పగలేము, భరతశత్రుఘ్నులు బడియున్నారు, లక్ష్మణుండు రామునకమ్మనెను. యశ్వంలేని యాగమెట్టిదీ, యెందుకు రాములు వెళ్ళగ వలసె, రణభూములకు రాముడెందుకు, రమ్మని జెప్పుమి రాముని యిటకు, యాపలుకులువిని హనుమంతుడు, మిమ్మ తమ్ములు రమ్మనిజెప్పె. బయినున్న శాలన దీసుకొని, సడుముకుజుట్టి నారాయణులు పచ్చలుజెక్కిన పావలు దొడగి, బంగారుబెత్తం చేత బట్టుకు యచ్యుతులంతఃపురమునకొచ్చె కౌసల్యకు నయికమ్రొక్కిరీ సుమిత్రకు మ్రొక్కిరీ సూర్యనేత్రులు. యమ్మలారా మమ్మతివేగము నా సెలవిచ్చిపంపు యనిబలికె, వద్దువద్దు మీరు యుద్ధభూమికి వెళ్ళగ వద్దూ రాఘవయనెను, యాపలుకుట యనుజయ మమ్మాసంతో పింపుతు బంపరెతల్లి యపజయంబులూ శౌకయప్పుడూ జయము యుండెవ రాఘవమునకు యిద్దరితమ్ముల యుద్ధభూమికి యప్పగించితిమి యంతేచాలు, బ్రతికియుండును బహువాళ్ళకు యతియగసుఖములు పొందగవచ్చూ. సౌమిత్రిని సేనలతోను శీఘ్రముగాను రమ్మనిజంపూ యశ్వమువద్దూ, యయోధ్యలోయుండుమి సివనెనూ, యెంతమాట నీవంటివిజెల్లి యేమనవచ్చును యన్నగానిమ్మా, తానడవి పాలుగా తమ్మునిబంపి, యయోధ్యనాకెంటికి యనెనూ, శాంతకు మ్రొక్కిరి శ్రీరాఘవులూ, సెలవియ్యావే యక్కరో వేగా, యనుగుంపయినున్న తమ్మునియెత్తి, దీర్ఘాయువు గమ్మని దీవించె, ఆదిలక్ష్మి సీతనయుల తోను,బదీముఃరారానాతండ్రీ యనుజులు సేనలు తురగము తోను, అయోధ్యకు రారానాతండ్రీ సీతతోటి సింహాసనమెక్కి రాజ్యము తేలమి రఘువయనెనూ, ఆపలుకులువిని, శ్రీరామువృలూ సిద్ధాంతమున

తానిలుచుండె, తనలోన తలవంచుకు తాను కొంతసేపు చింతించను రామాఆలోచించుచు శ్రీరాఘవులూ, అపుడు శాంతకి యిటులబలికె యెక్కడ జానకి యెక్కడి తనయుతే, యెక్కడిమాటలె యక్కడో యనెను, సత్యవాక్యంబులు తనవే అవునూ, తనయుల నెత్తుకువస్తువు యనెను ఆవత్యాదీవెనలు పొందెనూ, అందల మెక్కెను మందర ధరుడు, శ్రీరాములు రథమూ యెక్కగను, జేజేయని జనములు పొగడే శ్రీరాముల రథమూ నడవగను జయపత్రికలుయిచ్చిన వారూ జయజయమని దేవతలంతా, జయభేరి వేయించిరి. యపుడు సురదుందు భూలాఘుస్మారిమోయనూ, జేయుచుచు వానగులు నడువగను, దడదడ మని భేరీలు మ్రోయగా, దివని పుష్పాలవర్షంబు గురిసె, శుభశకునం బులుచూడగనప్పుడు, బాలయెనని బలుకుతు రామూ, శ్రీరామరాము లనుబట్టె బూరలు, సీతకు నాయుని వేయించె భేరీ, ఆరామూరాములని బట్టెబూరలు మండలాధీశుడని వేయించెభేరీ, దశరథ తనయుడని బట్టె బూరలు దశానతాగుడని వేయించెభేరీ, జనకునిఅల్లుడని బట్టెబూరలు శత్రుసంహారులని వేయించెభేరీ, కౌసల్యాతనయులని బట్టెబూరలు, కంస సంహారులని వేయించె భేరీ, కౌశికశిలకులని బట్టెబూరలు, సుమిత్ర తనయుడు వేయించెభేరీ. సూర్యవంశపురాజులని బట్టెబూరలు శాంతకు తమ్ములని వేయించెభేరీ, సేవరక్షకుని బట్టెబూరలు, లంకసాధకులని వేయించెభేరీ, వీరావతారులని బట్టెబూరలు, లక్ష్మణాగ్రజుడని వేయిం చెభేరీ అసురసంహారులని బట్టెబూరలు, హనుమంతుల గురువని వేయించెభేరీ, భేరీనాదం బోరుకొనవగా, బంట్లుబరాబరిచారులు చాయా, విచ్చుకత్తులుయీటాట్లు పాకులు శాకుసోకులు బల్లెంబు లను, తళతళ మెరసెటి దంతపుతోలు ధగధగ మెరసెటి పావపు జోళ్ళు. యింద్రులుచంద్రులు, యినకపులంతా, తగు వాహనములు దగ్గరనడువా, ముందర మ్యాగుకోట్ల రాణువ కదలగా, వెనకాల వెయికోట్ల రాణువకదలా, అసురసంహారుడు అంబుజనాభుడు కళా పూర్ణమయి కదలెను పుడు, కన్నులనిండి చూచెడివారూ,

కన్నులజలములు తెచ్చేటివారూ, మళ్ళిఅయోధ్యచూతమ యనుచూ తిరిగితిరిగిచూచిరి సేనలును. వచ్చిరి వనముకు వేగముగాను రథములు గజములు తురంగంబులతో, యుద్ధవేదికా కన్నులజూచి చింతించిరి శ్రీరాఘవు లపుడు, బడియున్న తమ్ములనుజూచి. మూర్ఛబోయిరి శ్రీరాఘవులు, కొంతతడవుకూ మూర్ఛ తెలుసుకుగోవిందుడు తావాడల దొడంగె, అంబారి ఆటుదిగి వేగమునా, బండిమీదను కూర్చుండెను రాము, కప్పినశాలువ మునుగెట్టుకొని, వొకపరియాయము శోకించెను, రాము, అడవులలో పదునాలుగు యేళ్ళు ఆహారము నిద్ర లేకుండా, సతికి తనకు సేవలు జేయుచూ, తనపతి నెడబాసివట్టి వాడు, యటువంటిసహోదరుడుకలడా, అతివక్ష తనకూ అంచరకుగా అనేకవిధముల కాసినవాడు యిటువంటి సహోదరుడు కలడా పళ్ళు ఫలములు దానారగించకా, పట్టుకొచ్చి తనకిచ్చినవాడు, యిటువంటి సహోదరుడు కలడా, జానకి నెడబాసయుత్తే చాలా అతిదుఃఖమ్ములు పొందుతుఫ్వుంటే, ధైర్యస్థయిర్యములు చెప్తూనూ, తనతోటిజోడు గూడుండే, యిటువంటి సహోదరుండు కలడా, పద్మగంధిని యగ్నిలో దొక్కస్తేవలదని యెన్నివిధముల వ్యాక్యనె, యింద్రజిత్తుని యిలపై గూర్చి, రావణశక్తికి వొర్చినవాడు, యిటువంటి సహోదరుడుకలడా భూసుతకొఱకు పుష్పకమెక్కి చన్నప్పుస్తిమి కనువేడుకగానూ తన వెనుకను ఛత్రంబు బట్టుకుని, శత్రుఘ్నుడు రాగానూ, పట్నము గట్టి నిద్రపోయెనూ, యిటువంటి సహోదరుడు కలడా, వలదు బాలలతో వాదము యనుచు, వారించితిపర తమ్ముడనీవు బలవంతముచే పంపినందుకు, బాగాయెనురా తమ్ముడా బ్రతుకు, యిటువంటి తమ్ములను విడిచేసి, యెట్లుగ నయోధ్య యేలుదు నేను, యెందుకు మాకు రాజ్యం యనెనూ, సౌమిత్రిగూడా గూలిన వెనుకా, యశ్వంపట్టుకు పోరగనేలా, బాలలతో రణయుద్ధము లేలా, లక్ష్మణుడుగూడా గూలిన వెనుకా యయోధ్యేలా రాజ్యంబేలా, యజ్ఞము లేలాయాగముతేలా, యెందుకుమాలిన యివిఘున్ని యునూ పోవోయి

యంగదుడా, నీవ్రూపోయి సౌధాంతంబులను, బాలులనూ హతమార్చ
యినాను అశ్వంబును దోడుకరమ్మనెనూ, ఆపలుకులువిని యంగదు
డప్పుడు యంతట ఋషిపల్లెకు యేతెంచి, యెవడురా యశ్వంబట్టినవాడు
యెంతటివాడురా యశ్వంబట్టి, యశ్వంబట్టని కులదస్తున్నదా, మహారాజ
శ్వం విడువరా యనెను, యెవడురా యశ్వము విడిచేటివాడు యెంతవాడురా
యశ్వంవిడువా, యశ్వంవిడువనీకులదస్తున్నదా, చెప్పకోరానీ రాజుతో
పోయీ, మర్కటచేష్టలు మానరనీ మారుబలుకగా బోరాయనిరీ,
మాటాడక నేమళ్ళిబోదునూ మా యశ్వంవిడువర యనెను మాయశ్వం
బులు విడువమంటివీ, మారిమరి నీపేరెవరో జెప్పరా నాపేరేయంగదు
డనిబలికె, యంగదుడువంటె నీవటరా యంగము లేనివాడవునీవు
యంగము లేనివాడంగదుడంచు వింటిమి చాలావినకరిమీదా. వినడమే
కానీ చూడగలేమా, చూడగలిగెగా నేటికినిన్ను, యశ్వముబట్టిన వేళ
యెట్టిదో, యన్నరావీన్ని చూచితిమనెను తండ్రిజంపిన తామసమెరు
గకా, దాసుడవయి కొలుచుతున్నావా గర్భిణిస్త్రీయనికటకటమనకా,
వధియించా వనములకంపించి యంగదుడానిభంగముజేసి అయోధ్యే
లుతున్నాడాగావా చాలురయింకాసరసమునీతో, యంతేచాలు యా
వలబోర, ఆపలుకులువినియంగదుడప్పుడు, హరికిమొక్కి విన్నవించెను
తాను వొప్పగవినితా శ్రీరాఘవులూ, యతియాశ్చర్యంబునా యుద్భ
తపడెను పోవోయి సుగ్రీవానీవ్రూ, నీవుపోయీ సౌధాంతంబులను బాల
లను హతమార్చయినాను, మనయశ్వమును దోడుకరమ్మీ యావలుకులు
విని సుగ్రీవుండుఋషిపల్లెకు చనుదెంచెను తాను, యల్లంతట హరితన
యులచూచి, యశ్వంవిడవండని తాబలికె, గాలికితరువులుకదిలినట్లుగా
కదులుతువస్తివి నీవెవడవురా, యినతనయుడ నేసుగ్రీవుడను, పవన
తనూభవుడు బంటురనాకు, సుగ్రీవుడంటే నీవేనటరా, కిష్కింధాపురి
రాజువనీవు, యన్ననుజంపి వొదినను గూడి, కిష్కింధేలుతువుంటివ
నీవు, వాలినిచంపి మగజాలగూడి, యయోధ్యేలుతున్నాడా రాజా

యీరాజుకు యీబంట్లకుగాక చెల్లిందీ యితర్లకెవ్వరికి. జెల్లదుర యీ రాజ్యానకు జెల్లెనుగాని, మారాజ్యాలకు మరిచెల్లనుర, సిగ్గుమాలి యేమనివచ్చితివి లజ్జమాలియీవలికిపోర, యీబలుకులువిని సుగ్రీవుండు, వారికి మ్రొక్కి విన్నవించెను తాను మయ్యెనుగాక మిమ్ముల యెంతో, యెగ్గులైన వ్యాజ్యములాడేరూ, యేమేమీ వాక్యములన్నారో, తేటబరచి పులుపుని యిందరితో, యీలినిజంపి యనుజులగూడి రాజ్యంబేలుచున్నాడా రాజు. కిష్కింధేలుతు యంటివ నీవు, నీరాజుకూ నీకూ జెల్లినది, యితర్ల కెవరికి జెల్లదు యనిరీ, యీ పలుకులువిని శ్రీరాఘవులు. అతియాశ్చర్యమున యద్భుతపడెనుపోవో యీవిభీషణనీవు నీవుబోయి సాధాంతింబులను, చాలులను హాతమార్పియినాను, యశ్వంబును దోడుకురమ్మనెను. యీపలుకులు విని విభీషణుడప్పుడు వారికి మ్రొక్కితు నిట్లని పలికె, హరిహరి యేమివనులు యీనతిచ్చినా, హరికార్యంబులు జేతునుగానీ, జేతునుగాని జేయుక మానను, బాలలకయి బారుగ చనుదెంచా, విప్రబాలలకు వెరచెద వేమి సాటివారు గనుకా వెరచెదవా, సూర్య చంద్ర రాజులు యున్నంతకాలమూ. మరణంబు లేకుండగ నీకు, సెలెవు లేక చలనంబులు లేవనీ దీర్ఘాయువుగ దీవించెద వెళ్ళు విధిలేకా విభీషణుడప్పుడు. బుషిపల్లెకు చనుదెంచెను తాను, యెవకుర యశ్వం పట్టినవాడు, యెంతవాడు యశ్వం బట్టు యశ్వంపట్ట నీకు కులవస్తువన్నదా విను వనర యశ్వం వేగమె యనెను, యెవకుర యశ్వం విడిచేవాడు యంత వాడుర యశ్వం విడువా, యశ్వంవిడువను నీకు కులవస్తువన్నదా, జెప్పు కోర నీదిక్కెక్కడ గలదో, పొద్దుక లప్పుడు బోవలె మాకు, యశ్వం విడుచుట లేదెప్పుడును, వోరి నీపేరెవరో జెప్పర, నాపేరే విభీషణుడనెనూ, విభీణుడంటె నీవేనటర వింటిమిరా నీయోగ్యతలన్నీ లంకగుట్టు రాముని కెరిగించి అయువు జెప్పి యన్నను జంపి లంకరాజ్యము కధికారి వనుచు తేజమీరగా యేలుతున్నావు

రా తెలుసునుర నీ శౌర్యములన్నీ జెప్పగనేలా యక్కరలేదూ లంకా పట్నము యేలిన వాడవు రావణు తమ్ముడు నీవేనటర రాముని చేత రావణుని జంపించి, లంకయేలుతూ వుంటివనీవు తమ్మునిచే యాలినిజంపించి అయోధ్యేలుతున్నాడారాజు, ఆరాజుకు యీబంట్లకు చెల్లింది, యితర్ల కెవరికి చెల్లదూర, మీరాజ్యాలకు జెల్లునుగానీ, మా రాజ్యాలకు మరిచెల్లదుర, యంతేచాలు యావలికిపోర, తిన్నగపోర తన్నులాబడకా, అని బాలలు ఆడినమాటలకు, విభీషణుడు యిట్లనిబలికె యాదిమూర్తిగనుక చెల్లెనుగానీ, యందరికి యటువలెజెల్లునా, ఆది విష్ణుయవతారమూర్తి యనంత పద్మనాభునియతడు, దశావతారుడు స్వామిభూపాలుడు దశరథరాజకుమారుడు రాముడు, యతనికిసాటెవ్వరు యీలోకమునా, పేరువిన్న బ్రహ్మాండములవణకు యాదివిష్ణుయవతార మూర్తియితే ఆదిలక్ష్మియెందునవుందనిరీ, వారిజాక్షుని వక్షస్థలమందు నావరలక్ష్మివున్నదనిబలికె, లక్ష్మిగనుకా నీవుమాపకుంటివా, నీతే బిరుదూగాదనిరవుడి నాకులంకాపట్నముకట్టుట్కైనా, రావణుతోడ యుద్ధంజేసె, యాయువుజెప్పి యన్ననుజంపి యతిక్లేశంబులు బడితివి నీవు, నేడయోధ్యపట్నముగట్టించెదను, చూపించుర శ్రీలక్ష్మినియనిరీ, లక్ష్మినిగనుక నీవుచూపకుంటివా, నీదేబిరుదుగాదనిరవుడు పట్నము గనుకా గట్టకుంటిమా మాదేబిరుదుగాదనిరవుడు, యేదిరభూలోకమా తేదిర యేదిరభూపుత్రిక సీతేదిర, మమ్ములగన్నట్టి మాయమ్మయేదిర తామరకమలమందున తిరుగేదిరా, గొప్పకన్నులు పద్మనేత్రియేదిరసిరి ముఖమునగల సీతయేదిర, యనవిని కర్ణకఠోరవచనములూ, వినివీరులకు విల్లుయిదోచె రథములు గజములు తురంగంబులను, మాపటీలమూకలు దోడుకొని, పచ్చలబెత్తంగిరగిరతిప్పి, పారజూచెను బాలలపయి రాక్ష సమూయులు తెలియవు మనకు, రణరంగంబులు నిలువగవద్దు బయువను మాలిబ్రతుకుచెడవచ్చినవాడవు, నీతోపని మాకేమిటియని, వారి తిరిగి బోయేటిబాలలు తమరూ, యంతవో విభీషణుడేతెంచి, హాకిక్కమొక్క-

విన్నవించెను తాను, యాపలుకులువిని రాఘవులూ యతియాశ్చర్యమున ఇట్లనిబలికే, పాలుపగువిప్రుల పోటుగాకంటే, ఘనమగు కప్పలకాచే మేలూ, విప్రబాలలకు వెరచివస్తివి, విభీషణా నీశౌర్యము యేది బాలలంటెను బాలలుగారు, బాలబ్రహ్మలను మించినవారు సుర లోకములోను సూర్యచంద్రులతో, బాలలరూపమును దాల్చిరి వారు, అందఱిసేనల బంపితిగాని, అందరితమ్ముల బంపితిగాని, యశ్వము తెచ్చినవారేలేరు, యెవ్వరుధయిర్యం చెయ్యగలేరు హనుమంతున్ని యంపుదమంటె. యనుజులైన తన కెవరూలేరు, హనుమంతుని పిలిచినయినా, చేగొనికార్యం జేసునుగాని క్షణమూ తమరయినా వుండగలేరు, శరములు శంకరమహామోగాని, తరచుగ దానవ మాయోగాని, యెట్టిబాలలో తెలియుకరాహా, చెప్పగవింటె శక్యము గాదు, వీరులు శూరులు శౌర్యవంతులు, గెలువలేక బోయిరి మీ రంతా, యికనెవరినంపుదు యిటుమీదా, సుమిత్రుడా బోయిరమ్మ నెను, ఆపలుకులువిని సుమిత్రుండు ఋషిపల్లెకు చనుదెంచెను తాను అల్లంతటసుమిత్రునిజూచి, యన్నకుతమ్ముడు ఇట్లనిబలికె, యున్నరొ ఆవచ్చెవారెవరు, యెవరో తెలియరాదనిబలికె, ఆలోచించెటిసమయ మందునా గ్రక్కున బాలల కడకేతెంచి, విడువువిడువు విడవండీ యశ్వం, రామునితో రణయుద్ధంబేలా ఆమేటితోటి సాటెవరు, అజరుద్రాదులు గెలువగలేరు, భీమపరాక్రమరాముభార్గవా, రాముని గెలిచిన రణవిజయుండు, యశ్వమువిడువమనుచువచ్చితివి నీవెవ్వడవుర యనితాబలికె, శ్రీరాములకు రథసారథినీ, సుమంతుడు పేరనిబలికే, రథసారథివయి రామునిగెలువగా శౌర్యం చూపవస్తివ నీవు, రాక్ష సాంతకా రామచంద్రుడు, రాయభారము బంపెరనన్ను, యాపలుకులు విని బాలలప్పుడు, పలికెను శౌర్యము ధయిర్యము చూచెదరా ఆదిలక్ష్మిని యడవులకంపిననాడు రథముదోలిన వాడవునీవు, పాప కర్ముడా యమకింకరుడా, బట్టిత్రుంచగమాననునిన్నూ, దగ్గిరనుమతి

నితరుమాకురాగా, యన్నకుతమ్ముడు యిట్టనిబలికె, నిమ్మళస్తుడు నీతిమంతుడు, మాతనుద్రుంచుటధర్మముగాదు, యన్నదమ్ములు యాలోచించుకూ, రమ్మిసుమంతుడరమ్మనిపిలిచె, రాయభారము రామునంపెనా, యేమనెనో యెరిగించరాయనిరి, ఆపలుకులువిని సుమంతుడు అతివినయంబున యిట్లుబలికె, కోరినయశ్వాంబుల నిచ్చెదము, కోటాన కోట్ల ధనమిచ్చెదమూ, రథములు గజములు రాణువనిసుమూ, రత్నంబులు మణులు యిచ్చెదమూ, యెవ్వికోరినా యిచ్చెదగాని యాగపు హాయమాని యాడిగితిమిగాని, మున్నూరుజగములు మాకేలా మాకు చోట్లా రాణువుమాకేలా, యశ్వంవిడువక బోరాడితేను తలలు త్రుంతునని రాముడుజెప్పె. తలలు త్రుంచుటతరమా తనకూ, దయిత్యుల జంపుట కానీ జెప్పవెంచీ యశ్వం విడుచుటకివ్వడు, తాపస శిరోమణి తనయులమూగాను, భూమిజనాభుడి బుత్రులమేమూ మానదు మాశూరత్వాయసిరీ, తానయితే యుద్ధానికి రావలెనుగానీ, రాయభారములు పంపడమేమి, గాజులుదొడిగించుకొన్నట్లుగా మూలనేల దాగున్నావనిరీ, గాజులుదొడిగించుకు మూలదాగినా దశరథరాజు కుమారుడుగాడా, తమ్ములజంపుట ధర్మంగాను, సేవలబంపుట శౌర్యంగాదు, రాజులతో యుద్ధముచేయవలెగానీ బంట్లతోడియుద్ధంచేయుమంటె, బంట్లతోటి యుద్ధంమాకుయేలా చెయ్యమనిరి బాలలు యపుడు యుద్ధానికిరమ్మనుమీ బిరుసుయేవిధమునా గాసిత్తివో ఆవిధంబున జెయ్యగవలెను. బట్టగట్టి పోరాడిగెలచితే, యిచ్చెదనంటివి యయోధ్యాపురము, బడలిమిజశితిమి బోరాడితిటూ ఊరకెయశ్వాం విడుచుటలేదూ, మొవరుగెలిచితె వారిదెయయోధ్యా, రమ్మనుమూమాతో యుద్ధమునకి, యుద్ధభిక్షమేమడిగితి మనుమీ, ముమ్మాటికి రమ్మనుమని జెప్పఆపలుకులువిని సుమిత్రుండు, వారికిమ్రొక్కి- విన్నవించెనుతాను యేమని జెప్పదునయ్యామీకు, యాబాలలవంటి శూరులుజగమున లేరు యింద్రదులుచంద్రదులు, మహేంద్రదులయినా. నిలిచిమాటాడ లేరనెనూ

అవుసుమంతుడ యవునంటా యంతటి బాలలు అవుదురువారు, యేలోకంబున యేదేశంబునా, యిటువంటిబాలల చూడగలేదు, యిటువంటితనయులు కలుగుటకు, తల్లిదండ్రులా, తపములఫలము, మనతురంగమును విడువమంటేనూ, యేమనినా మొగుగించుమియ్యనెను, యెన్నివిధంబుల జెప్పినగాని, యాగపుయశ్వం విడువమయనిరీ, యెవ్వ రినంపిన గార్యములేదు, మిమ్మేయుద్ధానికిరమ్మనిరీ రాజుతో యుద్ధం జేయవలెగాని, బంట్లతో యుద్ధం మాకేలా, జెయ్యమనిరి యాబాలలు తమరు ఆపలుకులువిని శ్రీరాఘవులు, అనేకవిధముల ఆలోచించె, తమ్ముల విడచిపోజాలకను తనలోనే చింతించె రామధరణిపయి తమ్మునితోడపయివుంచుకు, అనేకవిధముల హాడలెను రాము యెన్నడు యెడబాసుండగలేదు. యెడబాసితివాతమ్ముడనన్ను అప్పటికైనట్లయ్యె గాని, యిందుకేమి యుపాయమునెనూ పన్నీరుబోసిన పట్టుపరుపులు, తలగడలు జాలాదెప్పించి, దొడపైనున్నతమ్మునయె త్రిపవళించబెట్టెను [illegible]తిని యిరుగడల సేవలనేనిలిపి, వీవెనలతో విసరగజేసి, పట్టు శాలువ ముసుకుబెట్టి భరతుడికపకూ తానే తెంచి యానాడుపదునాలు గేళ్ళు యరణ్యంబులనేయుంటే, మిమువిడచినేసిలువలేనని పాదాలు బట్టుకువచ్చితివీ, మాకంటెను మరిప్రేమముగా. యరణ్యావాసంబుజేసి తివా సతితో సంసారంబులు విడచి, మానామంబులు స్మరించితివి యిప్పుడు మమ్మువిడచిపోతివా యేమినేతురతమ్ముడయనెను, కాకా సురునికొట్టిన శౌర్యమూ, యెక్కడబోయెర తమ్ముడనీకు పన్నీరుపరు పులుదెప్పించీ పవళించపెట్టెను భరతుణ్నవుకు, యిరుగడలా సేవలనే నిలిపి, వీవెనలతో విసరగజేసి పట్టుశాలువ ముసుకమరగబెట్టిపయిబడి శోకించెను శ్రీరామూకొంతసేపు చింతించినెనుకా శత్రుఘ్నునికడకు యేతెంచె ధరణిపయిగూలిన తమ్మునిజూచి, కన్నులజలములుగారుతు బలికె, కఠినమయిన యీరాళ్ళపయిన, కడతేరితిరతమ్ములుమీరారు, పెక్కుపీనుగుల పెంటలలోపలా పవళించనాయెనతమ్ముల బ్రతుకు

యీయజ్ఞము నాకెందుకొచ్చెనూ, యింతవచ్చుటా యెరుగకపోతి, శత్రు
ఘ్నుడంటె జగతికిచాలును, యనుకొని బంపితితమ్ముడ నిన్నుముఖము
కళలు దిగున్నవిర, ముద్దులతమ్ముడ మాటాడవేమీ, యశ్వమేధ
యాగంబులుగావు, తమ్ములయాగము జేసితినేనూ, మిమ్ము జంపినా
పగలుతీర్చుకు తన ప్రాణంబులు విడచెదయనుచుయని పరిపరివిధముల
శోకింపు, సీతచూచి యిట్లనిబలికె పోయెద రణభూమికి నన్నంపరే
బోరెద యింద్రాదులు యెదురయినా, చొచ్చెదయమపురి యంతదయి
ననూ, దెచ్చెదనుజులతో తురంగమును, పిలువుమనిరిగరుడనియప్పుడు
వాహనమునకు తాగానని బలికె, రెక్కలుకోడుకులొముక్కుగోకుదురో,
కంఠంబును మరిఖండింతురో యేమో, యతిసాహసులు బాలలనగను,
యనియేవారాణువనడిచారు, యాపలుకులు విని శ్రీరాములు, అంగ
దునిపిలిచి యిటులనెను, కార్యంబులు చేగూడవుగనుకా, గరుడుడు
కూడా రానని బలికెనుగనుకా, హరివాహనమునకు యేమి కావలెనూ
గజవాహనమూ గక్కున తెచ్చి, అలంకారము జెయ్యండనెనూ భద్ర
గజమును దోడుకువచ్చి నడుముకిపట్టువేయించి, కుంభస్థలమున కుంకుమ
బొట్టు, పట్టివర్ధనంబులుపొంకముతోను, బొడ్డునగంటలుపొలుపమర
గనూ యిరుదుగగంటలు యందముతోడు, గంగజలముగా కడిది తుడి
చిరీ గరుడపెక్కములు తీరుగవేసె మూపురంబుకు ముత్యాలగూర్చిరీ
పాదంబులకు భమిడిగజ్జెలుకట్టిరీ, మెడకు చంద్రహారంబులు వేసిరిగా
పిక్కలను పిడిగంటలుకట్టిరీ, పక్కపయి పట్టుపరువులునూ నవరత్న
ఖచితవుయంబారీ, నడుమధ్యంబున సవరింపగా, జరీపట్టుశాలువలే
వేసిరీ, యలంకరించిన యావాహనమూ, శాలువలు దువుదుక్కపై
కప్పుదు సీయంబారియెక్కిరి రాఘవులు, రణములుగజములు తురగంబు
లను మావటీలు ముందర నడవగను, సేనలు రాణువచేరి కొలవగా,
వచ్చెను రఘురాములు వాదముకు వచ్చిరి వనమునకు, నిచ్చవిరియగను
మచ్చికకడుహెచ్చరికగాను, యెదురుకయ్యముకు యేతెంచిరిగామగిడి

యుద్ధంబుకు మళ్ళిరి వారు పంచశరంబులు బహుసంఖ్యంబులు దేవ
దత్తంబులు ఘుమ్మనన్మ్రోయూ, యసురులగుండెలు యావిశిటులారా
శశిముఖులు యుద్ధంబుకు జనిరి కొంచక యప్పుడు ఘోరయుద్ధము,
చింతింపక యెదురుకాళ్ళసడి లవకుమారుని లావణ్యము చేయ జేకొని
లవుడు చాపమువట్టె, జానకిపుత్రులు జయవీరులుగా దిక్కులేక దివా
కరు ప్రార్థించె యుదయభాస్కరా సకలగుణాకర సహస్ర నమస్కా
రంబులని తాబలికె మెచ్చి ప్రభాకరుడిచ్చిన వెనుకా యచ్యుతుని
పుత్రులు అందరివేసె తనయులు రఘుపతిచేసెడి కయ్యమూ కడు
వేడుక చూడగ మానరు యింద్రులు చంద్రులు మహేంద్రులు
మొదలుగా దివినుండీ జూతురు వేడుకలా సురవరకిన్నెర గరుడోర
గులు విమానంబులతో వచ్చిరివారు యుల్లంతట శ్రీరాములు చూచి
యన్నకు తమ్ముడు యిట్లనిబలికె అన్నరో చూపచ్చినారెవరని యాది
మూర్తిర తెమ్ముడ యనెను తల్లిదండ్రులు దైవస్వరూపులు తప్ప
నాడుటా ధర్మంగాదు చక్రధరునికి జేరి మ్రొక్కుడమూ యుచితంబుగా
లూరకొందుమూ అరణ్యంబులో అమ్మను నాడు బాపి రమ్మని
నావాడే కాదా యిలవీగాని బ్రహ్మాండమువంటి అగ్నిలో త్రొక్కించ
డయానాడు చక్రధరునికి మ్రొక్కగవద్దు హాతమూర్చి మరివిడువగ
వలెను అని యీవిధంబున యాలోచించిరిగా అక్కడ కొచ్చిరి
శ్రీరాఘవులు పెక్కు పీనుగులా పెంటలోపలా చక్కని నందనులను
పొడగనెను చక్కనిపాపల తప్పక చూచి దుఃఖించెను తన చిత్తము
నందు: బాలువుగ రామగు బుత్రమోహంబు అతిమోహంబున
జూచెను తాను; అయోధ్య రాఘవులు చూచినా; యితడేరా
తమ్ముడ అనిబలికె; చెట్టుచాటుననుండ వాలిపి జంపినవాడు; సేవలచే
వారధిగట్టించినవాడు, యితడె శ్రీరాఘవుడనగా యితడేనా శ్రీరా
ములు యనెను యాగమువు తెలుసుకు చంపినవాడు; యాలినియడవుల
కంపినవాడు: శివుని విల్లువిరచి పెండ్లాడినవాడు; సీతను చెరలోయుంచిన
వాడు; తమ్మునిచే యాలిని చంపబంపినవాడు; యితడేరా శ్రీరాఘవు

లనెను, యీపలుకులు విని శ్రీరాఘవులు అతియాశ్చర్యంబునఅద్భుత పడెను, వ్రాసిన బూరుగ చందంబునను యేపారగ బ్రతులనిగని బలికె. వోరి చూడమీరు వనరుగ సిన్నలు బాలులార యింత వగ యెంచుకుర, యీబుద్దులు యీముద్దుమాటలు యెవ్వరు నేర్పిరీ యీ కానలలో, యీబుద్దులు యీముద్దుమాటలు మందరబెట్టిన యుగ్గులు మాకు, యీశౌర్యపు బ్రతుకులు యెవ్వరు నేర్పిరిర, యెక్కడ నేర్చి తివిర నీవనెను, మిమ్ముబోలేటి వారము మేమూ, యెన్నగ యెవరనీ అడగనేలా, వన్నెలుభావలు చక్కదనంబులు యెక్కడ వచ్చెర బాలుమీకూ, వన్నెలు భావలు చక్కదనంబులు మావంశంబున కలవని బలికె, యేవంశంబుర బాలుడా మీది యేమిటి జాతము జెప్పరయనెను, కులగోత్రంబులు రూఢిగాను, వివరించితె వియ్య ముఅందేవా, యుద్ధముజెయ్యగ వచ్చినవాడవు యెందుకు మాకుల గోత్రములు నీకు, అయినా జెప్పెద వినుమీ రాజా. అర్కవంశము మాదని బలికె, ఆదిలక్ష్మిపుత్రులము మేము, అయోధ్యాకులజులమని బలికే అస్త్రశస్త్రబహువిద్యలు మీకు, యెవరునేర్పిరి యీఅడవు లలో కులగురువగు వశిష్ఠుడనగా, యెవ్వరుజెప్పెను కారణమేమీ వశిష్టాదులు మీకెరిగించితే, వాల్మీకులు మాకెరిగించారు, పువ్వుల బంతులు బోలేటిమేను, వైరితంత్రీ వివరించితివేలా అనుకూలపు శత్రుత్వమెందుకు అయినట్లుల్లా జేయుమురండి, మీపయి యస్త్రం వెయ్యర నాకు దోచదు చిత్తము, కరుగదు జిహ్వా పన్నుగమీరటు సారిపోయితె మిము తరిమీపట్టుట నేనిలుచు పారిపోవుటకు బలవం తమా, చేకొని కార్యము జెయ్యగవలెను చనువుచాలి యిక చాలుపొమ్మనె, అయినంటను చక్రధనువును వాల్చె యెవ్వరు అశ్వం బట్టినవాడు, యంత నాడురా యశ్వంబట్ట, యశ్వంబట్టనీకు జెల్లనునన్ను దావిడువరయశ్వం వేగం యనెను, యనదురయశ్వం విప్పేవాడుయంత

లవకుశులతో శ్రీరాముడు యుద్ధము చేయుట

వాడు కావలె విప్పటను, ప్రొద్దుబోయి మేమిచ్చుటనుండె, అంగలార్చను యడవిని అమ్మా, న్యూరికెయక్కం విడుతుమానీకు, వుదయానా యుద్ధముగాకుండా, శివుడు జెప్పినా విడువము మేమూ, జెప్పుకోర నీయబ్బతో బోయీ, జపములు తపములు చేయుటగాదు, క్షత్రియ ధర్మం యిదిసుమ్మయనెను, ఝామునకొకస్నానం జేయుటగాదూ, దర్భాసనములు వేయుటకామా, జారీచెంబులు బట్టుటకామా, తలుమాయూ భుజించుటకాదూ, వప్పనేకులు ఆరిగించేటి బ్రాహ్మణ బాలలు ఏమెరుగుదురు, పలుమారూ బ్రాహ్మణసుతులంటే అనగ మాకాకానులు మ్రొక్కబోవు, తాపవశిరోమణి తనయులమిారు, భూమిజనాభుని పుత్రులమేము, జపములు తపములు గురుమంత్రంబులు క్షత్రియధర్మంబులు ఘనమంత్రములు, చెట్టుచాటునుంచి వాలిని జంపుటగామా, సేనలతో వారధికట్టించుటగామా, ఆయువు తెలుసుకు చంపుటగాదూ, ఆలినిఅడవులకంపుటగాతూ, శివునివిల్లువిరచి పెళ్ళాడుటకాదూ, సీతను చెరలోవుంచుటకామా, ఆలినియగ్నిలోదింపుటకాదూ, తమ్మునిచేజంపించుటకామా, చెయ్యవలెమాతో యుద్ధమునీవు జెప్పెదవెందుకు పరిభాషలను, వొకటంటేవొకటాడెదవేరా, నోరాడక కడతేరదుమాడు, వోరంటెవోరనియెదవేమిానీపేరెవ్వరుజెప్పుమిరాజా, మాచరిత్రలూ అన్నీదెలిపి మానామములు తెలిసుదమిాకు, నాపేరు శ్రీరాఘవులనెను, శ్రీరాఘవులంటనీపేరేనా, రఘుపతియనగాయెవ్వరు అనెను, సహస్రనామంబులుకలవానీకు, రఘుపతియనగా నేనేయనెను, సహస్రనామంబులుకలవానీకుచాలును రాజాచాలునుయనిరీ, శతనామంబులు యెందుకురాజా చక్కనినామము ఒక్కటికలదు, ఆలినితమ్మునిచేతబంపిన, అతడిపేరునాపేరనరాదా, అయోధ్యారాఘవులనుకొలుస్తు రాజ్యమేలుతువుంటివనీవు, ఆపలుకులువిని, శ్రీరాఘవులు అతిఉగ్రుండయి యిట్లనిబలికె, ఆదివిష్ణు అవతారమూర్తిని అనంతపద్మనాభుణ్ణినేను,

దశావతారుండ స్వామిభూపాలుండు, దశరథరాజుకుమారుడవనెను, ఆదివిష్ణువైతేను ఆదిలక్ష్మి వక్షస్థలంబున యేది, లక్ష్మిగనుక నీవుచూపించితివా, యశ్వమ్మని ఊరికెవిడిచెదను, ఆపలుకులువిని శ్రీరాఘవులు తలవంచుకుకావూరుకొనెను, ఆదివిష్ణునీవయితేను, శేషశాయిస్వరూపులంమేము, శేషశాయిస్వరూపులెట్లయిరో, తెలుపుమిరాజా తెలుపుమీఅనిరీ అఖిలాండబ్రహ్మాండం యేలగా, ఆదివిష్ణువునాపేరాననెను, విష్ణునాభికమలమందునా, యుద్భవించినవారముగనుకా శేషశాయిస్వరూపులముమేము బాలకులారవినుడీ మీరిపుడు, పరిపరిసంభాషణమీకేలా, అటుకాకమావంశావళి, తండ్రినాడు మాతాతలనాడు అశ్వమేధయాగమును జేసి, యశ్వంబవిడుచుట కలదెన్నడును, రాజుగారు వినుడిప్పుడును, తాతలనాడు ముత్తాతలనాడు, యేమియెరుగని యజ్ఞము చేసితె పట్టుటయశ్వం భావ్యంగలదు, బహువిధమైనమాటలెందుకు, ఒక్కటిమనవి జెప్పెదమునిరీ, అటుగాకా మావంశావళిని, తండ్రినాడు మాతాతలనాడు, యేమియెరుగనియజ్ఞములకు గట్టినయశ్వంవిడుచుట లేదా, యేమియెరుగనియజ్ఞమయునగా తెలియలేదుర బాలుడయనెను, యెరిగిందెట్టిదో యెరుగందెట్టిదో తేటతెల్లముగ తెలుపరతనకు, తెలియకున్ననావారినీకిప్పుడు, తెలిసేటట్లుగా చేసెదననెను, తెలిసితేమి తెలియకుంటేమీ, తేటబరచితే చాలురతనతోను, యెన్ని విధంబుల జెప్పినగాని విననేరని వివేకహీనులుగా సరిలేనియజ్ఞమ్ములు మీరు దానంబులుయేల• జేసితివే మహామునులంతా హర్షించిరిగా, కనకవు సీతతోగావించుమనిరీ, మండలాధిపతివినీవుగనుకా, మహామునులంతా మారాడక హర్షింతురుగా నీశాస్త్రంబునకు వొప్పదుసుమ్మీ చేసిన పనులకు చాలును అనిరీ పరమపతివ్రతాసీతనాడవ, ఫలమేజాలును రాఘవనీకు, పదివేలాయజ్ఞంబులఫలమో, గర్భిణిస్త్రీని జంపినఫలమో, శతక్రతువులూజేసినఫలమో జెప్పగనేల శ్రీరాఘవనీకు క్షత్రియవంశ

మున బుట్టగ లేదా, శౌర్యంబది లేదా నీకు, అస్త్ర యుద్ధమ్ములు లేవా నీకు అర్క వంశమున గాదా నీది, అభిమానమ్ములు లేవా నీకు తమ్ముడిచే జంపించడమేమిరా, సతి నేరములు చాల జేసితే, పతి తా చంపగవలెనే గాని, పతి కడ జచ్చుట పతులకు ధర్మం, సతులను జంపుట బతులకు ధర్మం, పురుషులు జంపుట ధర్మం గలదా, మానాభిమానములు లేవా నీకు, అర్ధరాత్రమున కేళీగృహమున, పతితో సతి భాషించిన మాటా, యనుజుడికి యెరిగింతుర యెవరయినా, ఆగ్రహమూ యేలా ఆగింది, అయోధ్యం తా రాజ్యమునుండగా, అడవిలోనికి బంపించడమేమిరా, తమ్ముడిచే జంపించడమేమిరా, నీవే చంపగరాదా యనిరీ, భూపతిని గనుకా నీకు జెల్లెను గానీ, మావంటి వాళ్ళకు జెల్లదు సుమ్మీ, ఆనాడు బదునాలుగేళ్ళూ. అడవులకూ బంపించెను కైకా, యీడదియడవుల కంపుటలా ఆటువంటి ధర్మములు మీవీ, పతులను జంపే సుతులు గాకుంటె, సుతులను జంపే ధర్మము మీది అనవిని కర్ణకఠోరపు పలుకులు విపరీతముల్ పై విల్లుముదోంచె, యేమి బాలుడ యెందుకీ మాటలు, విడువర యశ్వం వేగము యనెను, యశ్వం విడచి మా సాకేతపురముకు యేతెంచండి సూర్యాగము సూడ, బోరాడ గెలిచిన మీదటను, పోదాము మన యయోధ్యాపురమూ, నీకు వెరచి యశ్వం విడచుటకు, గాజులు దొడిగించుకోలేదు గాజులు దొడిగించుకు మూలదాగిన, దశరథ రాజకుమారుడవు గావా, అని విని కర్ణకఠోరపు బలుకులు, విని రాముడికతి వేడై దోంచె, బాలులార గాచుకొమ్మనుచూ, కోదండదీటౌధి గురులు గుణధ్వని జేసె, సప్తవారధి సహము కొచ్చినా, వృథాపోదుర నాశరమునేనూ, యీ బాణమ్మున వావినేసితి వరబలాధికుడు వాలవగానూ యీ బాణమ్మున సముద్రు నేసితి నీపనగ యెంతటివాడవుర, తొడిగిన బాణం విడువనుమళ్ళీ, ఘనముగా వేసుకొంటి యిష్టదైవాలా, తలుచుకుబనియే మీ తత్తుల్యములు అయివుంగడను, తల్లిపైనతన్ను మొక్కుటకు, తగినటువంటి తల్లులుగారు, పతిచావు సకయినా వొప్పుకుని, సుతులను యడవులకు పంపించె, మాతృదేవతలు, లేరా మాకు, వోహోహో సుర దేవతలార వొప్పున నిలుపుడి పతిమా యెదుట, మొక్కబెట్టి బాణమ్ములు దొడిగి,

చక్రధరుడీ తనయులపయివేసె, రాకేమాపయి రామబాణము, జోడు
తుమ్మెదలయి మోగుచుయుసిరీ, అదిజూచి రాము డహంకారమున,
నిలువరబాలుడ నిలువరయనెను, నారాయణాస్త్రముతీసి గ్రక్కున
నడిమికి సంధించిరి రాఘవులు, కుశుడువేసినా బ్రహ్మాస్త్రము, రఘు
రాములహస్తమ్మునకుదాకె, వేసినప్పుడె వెనువక దుందుభులు భేరీ,
రవములు మ్రోగను, రంజిల్లగను, నారాయణాస్త్రము యప్పుడు
నడిమికి నాలుగుతునకలు ఆయే, యదిచూచి రాము డహంకారమున
ఆగ్నేయాస్త్రమ్మునువిడిచె, వారుణముయునావారునారాణాస్త్రమ్ము, దరిగా
విడచెను లవుండప్పుడు యదిచూచి రాము డహంకారమున, బ్రహ్మా
స్త్రమును విడచెను యపుడు, రాకేమీదకు రామబాణమూ మూక
మూక సంహారమయి పోయెమ్మా, మూక మూక సంహరించేను,
రాముడి రాణువ గూలెను యపుడు, చేతుకోనుచెయి వేసుకు
బాలలు, చలముమీరగా నవ్విరి సుతులు, బాలలునవ్వగ రాముడు,
చూచి, అహంకారమ్మున యిట్లనిబలికె, బట్టరబాలుడ బాణం దొడ
గిరి తలచుకోర నిదైవమ్ములనూ, దైవాలను తలచిపనియేమీ తత్తు
ల్యములు అయియుండగను, తల్లినయిన తలచి మ్రొక్కుటకు తగిన
టువంటి తల్లులెకారు, అడవులకంపిన యమ్మలులేరు, పితృదేవతలు
లేకుమాకు మిమ్ముకన్నా తలిదండ్రులు యెవరూ, నిజముగ జెప్పర
బాలుడయనెను, తలివాగ్రుల మాటలనీతో, జెప్పుటకుశక్యమ్ము
గాదని, యెన్నితపములు జేసికుంటికో, యెన్నగ మీవంటి తనయులు
కలుగ, తపములు జపములు జెయ్యగలేదు బుత్ర కామేష్టులు చెయ్యగ
లేదు, భూమిలోపలా పురుషజన్మము బుడితిమి వనవాసముల కొర
కయి, వనవాసంబులు యెందుకు మీకు రాజ్యమిచ్చెదను రమ్మని
బలికె, తమ్ములమాదిరి చూచుచుందును హాయము విడచి మా
యయోధ్యకురండి, పూర్వికెరాజ్యాయిస్తున రాజాపోరాడి గెలిచితె
వచ్చెదమూ, మరియెవరుండిరి, మారాజ్యమునకు తమ్ములయిన తన
కెవరులేరు, శూరత్వముగల సుతులని మిమ్ము, చంపలేక చూచు

చుంటిమిర, చిన్నతనయులని చూడగవద్దు, శూరత్వములు మానగ వద్దు, అజరుద్రాదులు అడ్డంవచ్చిన, తప్పించుకోలేరని బలికె, చూడర బాలుడ బాణముశక్తి, చూచుకొమ్మని యస్త్రంబట్టె యాకాశంబున మంటలు మండుతు, యతియుగ్రంబుగవచ్చెనాశరమూ, యదిచూచి యదురుతు బెదురుతు, త్రొక్కిరి కాలలు బాణంబునకు, మేమే రవికులమున బుట్టితిమా, మాదశరధులతి సుకృతులయినా, కౌసల్యా వ్రతము నిజమయిన, మాజానకికను పతివ్రతయినా, ఆదిమూర్తి మాతండ్రయితేనూ, అతనికి సుతులంమేమయితేను, రాకేమాపయికి రామబాణమా రక్షించి కృపచూడుమీయనిరి, యనుజాడిమీద వేసినపిమ్మట, మళ్ళెనుశరము మహిమలకొలంది, తనశరము తనకు తిరిగినను ధరణికి నొరంగిరి శ్రీరాఘవులు, చదురుమధ్యమాన రాముడు గూలెను గూలెను విశ్వాంగములుగూలె, సేనలుయంతా చెదరి పోయెను, జగములు అల్లడగల్లడబొడిచె మండలాధిపతి మరణము చూచి,సూర్యుడ్రుగుంకెను చుక్కలుపొడిచె, ఆవివిఘ్న లేనియయోధ్యా అంధకారమయ్యెనూ అపుడు అక్కడతల్లులు పాడలుతువుండ్రి, యయోధ్యంతా పాడలుతుయుండ్రి, కనకభేరి మోయగా గోవిందా గోవిందా యనిరీ, గోవిందుడు తాగూలెయనుచు, గోవిందా గోవిందాయనిరీ, గోవిందగంతులు వేయుచువారు చూచి యప్పుడె విస్మయమందె, కడుపులో చెయ్యిబెట్టికదలినట్లుగా యతిభారంబయి దోచెనుమనస్సు చూతుమురమ్మని యిద్దరును చేరగవచ్చిరి రాముడి దరికి, నవరంధ్రమ్ములుబట్టిచూచిరి యన్నతమ్ముడు యిట్టని బలికె, శౌర్యవంతులుకారువీరు, శస్త్రవిద్యలు లేవుర వీరికి అర్కవంశమూ గాదురవీరిది, విప్రవంశమువలె వున్నదిగా,వీరినికనియెడి యప్పుడుతల్లి నిద్రబోతూన్నదిగాబోలు, పిరికిబంట్లకుబుట్టిరిగాబోలు, పట్నపురాజుకు బుట్టగలేదు, వన్నిచిన్నెలుగాబోలు, బాలీసులు లెక్కగబరిసించి, బవళిచాబెట్టి రాములను, వన్నెశాలువమునుకమరగట్టి, యిరుగడలసేనల నిలిపి వీవెనలతో విసరగజేసి, అన్నరొమాస్తిన రాముతేజము, ఆహా యని బలికివారు, మణికెంపులతో మురుగుజోళ్ళు, రత్నాలహారములు

వులు నవ్వుతుజానకి కిట్లనిబలికె, అక్కడికొచ్చి అయోధ్యలోపలా,
జేసినచిత్రము లేమనిజెవుమా ముందుగాను మమ్మందర్ని చంపిరీ,
ఆవెనుకను లగ్గలకెక్కిరిగా, భమిడిమేకలు పాడూ జేసి, గుముజాను
గూలవేసిరె, వీరూరాజు లేనిదాయీరాజ్యంబు రాజేయుంటె యుద్ధా
నికిరాడా మూలనేల దాగున్నాడనిరి, ముందరయుద్ధానికి రమ్మనిరి
దాగియుండుట శౌర్యంగామా, దాతలేనిదా యీపట్నంబూ, ఆశివ
మాటలకు యేమనిచెవుదునూ అమృతపు గుటికలవలెనే యుండే,
అత్తగారి దాదిని చంపిరా అయ్యయ్యోయని బలికెనుసీతా కైకయ
త్తకు కోపంవచ్చి యేమిసేతును యెరుగనిసుతులూ, అయిదేళ్ళప్రాయ
ము మొదలుకొని, యాడినమాటలకు యన్నిజెప్పెఅక్కడివుండియమ్మ
రోసీవు, యిక్కడకొచ్చినకారణమేమనిరీ, అక్కడ యేమీనేరంజేస్తివో
జెప్పకుంటె ఖండింతుమయనిరి బాలులుతనను యడిగినవిధమూ, పూస
గుచ్చినట్లంతా జెప్పె యాబలుకులువిని శ్రీరాఘవులు చిరునవ్వునవ్వి
యిటులనెను, నీవుజేసినా తీరువుగాదా, క్షితిసుతనీవసుతులకుయనెను
తానుజేసినా తీరువుగామూ, తండ్రులపోలిక తనయులకనెను, యెవ్వరికి
విధమని తెలిగించకు రవ్వాకాయకె బాలలనీవు, రవ్వాలు లేక యుండిర
రాఘవా మూడులోకములు మ్రోగెనుయుద్ధం, నపిలిదితేయే కెంతురా
రారో నీవేపిలవవె జానకియనెనూ యాపలుకులువిని జానకిదేవినవ్వుతు

బాలల యిట్లనిపిలచె నిర్దయులయినట్టి మీతండ్రికిదయవచ్చె నా
లారారారోయీ, కరుణాకటాక్షులూ మీతండ్రికిదయవచ్చె నాతం
లార రారోయీ, రాజరాజేంద్రులూ మీతండ్రికి దయవచ్చెనాతం
లారరారోయీ, మాతండ్రిజనకచక్రవర్తిరాజా రావోయీ మా
దశరధులూరారోయీ, అడవులలో మనముంటిమి అనుచూ, యీ
మూర్తికి దయవచ్చింది వనవాసంబులు విడపించుటకు, వనజాక్షు
కానిటకే తెంచె, సకలభోగములు కలిగెనుమీకు అతిశీఘ్రముగారమ్మని
పిలచె, ఆపలుకులువినిలవుండవ్వుడూ, యులికిపడుతుదిగ్గున లేచె, కన్నుల
నెత్తురు నిప్పులురాలగా, లేలెమ్మనిఅన్ననుతాలేపేఅన్నా, మనయమ్మ
పిలుచుచున్నది అతివేగమునరమ్మని పిలిచింది, ఆదివిష్ణుయేమి చేశాడో
అన్నరాలెమ్మని లవుండా దంతవుతలువులు చటుకునతన్నిరీ, పగడవు
ఘడియలు ఘళ్ళుమనివిడెను, చనుదెంచిరిబాలలు వేగమునాచూచి
సంతోషించిరీవారా, శీతారాములు గూడుకున్నారు జింతలేమిలేవని
బలుకుదురు,అమ్మవేగముగారమ్మన్నట్లు, స్వప్నమాయెనాకమ్మడసీత
సతిపతులు గూడుకొన్నగృహములో సరసములాడెసి సమయములను,
తనయులయున దరినుండగరాదు, చనుదెంచుటయది దోషముసుమీమ్మా,
ఆపలుకులువిని లవుండప్పుడు, అమ్మపిలుచుట నిజమేయనెను, అమ్మా
మమ్ములపిలచితి వెందుకె, చేతులుముకుచుకు నిలుచుండిరిగా, అది
చూచి శ్రీరాములవ్వుడు, నవ్వుతు సీతతో యిట్లనిబలికె, యెంత
పుణ్యామే జానకినీది, వినయవిధేయత కలిగినసుతులూ మాపయి
క్రోధము మళ్ళగలేమా మనవి చెప్పవే జానకి అనెను, బాలలు
యిద్దర్ని దోడుకువచ్చి పాదంబులపయి వేసెనుసీతా, అడుగులపయి
యున్నతనయులనెత్తి యెత్తి కౌగలించెను శ్రీరాముా, తొడమధ్యం
బున బాలులనుంచుకు, చుంచుదువ్వి ముద్దులుపెట్టుకుని, పళ్ళుఫల
ములు బళ్ళెరాలందుకు, అందియిచ్చె బాలలకవుడూ, అందుకుబాలలు
ఆనందమునా, ఆరగించిరి అతివేడుకతోనూ, యిరుగడలా బాలుల
నుంచికొని, కర్పూరవు తాంబూలంవేసె, వాకవయివున యీలవకుశ

రాజా, శోకవయిపున యాజానకిదేవి ఏవెనలచేబుచ్చుకు విసురుతూ, సౌఖ్యం చేసిరిహరి కిప్పుడూ, చాలా ప్రొద్దు మించుకపోయింది, చాలు చాలుయిక మాసేవలుయనెను గుడిభాగమున కుశలవులను, యెడమ భాగమున జానకిదేవి, బవ్వళించినా బరమాత్మునంను, తలబోసెను తిమచిత్రములోను, తల్లులమాటలు వినకజెడితిని, తమ్ములమనవులు విననయితినిగా, శాంతమాటలకు మారుబలికితీ, యెందరుజెప్పిన విననయితినిగా, బాలులకు యిడుములు పెట్టితిని, భార్యను బాధల పెట్టితివనెను, నిందలేసి నేరమాకలిపించి, సతినిజంపుమని బంపితినేను, బరమపతివ్రతా జానకిగనుకా, బగసాధించి బలికెను నాతో కనకపు సీతతో యజ్ఞంజేసి కానినిందలూ పొందితినేను, బాలులపయిని బగ సాధించి, పాపముల కొడిగట్టితినేను, పార్వతిబలమున బ్రతికిరిగాని బాతగించి నేచంపుకుసంటి, బాలులవప్పుడు బట్టిచంపితె, బాణము, కోడుదు నేనిపుడు, అని చింతింపుచు శ్రీరాఘవుడు, కన్నులవర్షంగురి పించెను సీతిమేలుకొని చివ్వున లేచి రాముకన్నులా జలములు తుడిచె, సంతోషింపసమయము రాఘవా, జింతంచుటకూగారణమేమీ, శాంత పయిని స్వప్నములా యెనా, తలచితిరా తల్లులనువిరోను, తల్లుల తల చుటలేకజానకి, లనయిలమునుమునుతలచుచుయుంటీ, దైవవశములు తప్పునస్వామి, జింతించుటకికబని లేదనెను, యిక్కడుండెనవియిడుములు లేవు, యెన్నిభాషల చేసెను వాల్మీకులు, పసపరిపిధములా ఫలభత్య ములు, బాలకిచ్చి పెంచెనుయతను, అతిరవిద్యలు ఘనమంత్రములు యనేకవిద్యలు యన్నినేరిపిరీ, జనకునిమారుగ వాల్మీకుండు, బాలకు తినబోషించె, యచ్చటనుండుటచేతజానకి, యింతప్రవీణత కలిగెను సుమ్మా, యానందమాయెను రాముడిమనసు, సతిసుతులతో సంతోష మునా, బవ్వళించె నాపరమాత్మునంను, నిద్రించెను నీలవర్ణుండు, యంత లోను వాల్మీకమహాముని యతివేగముగా లేచెను తానును, దేవేంద్రాదేవ తాదులు, ముప్పయికోట్ల మునులెల్లాను యిరువయికోట్ల సురులు తమరూ, పార్వతీశ్వరుల మేలుకొలిపే।

శ్రీరామచంద్రులచేతా పూజలుగొన్న, మధురసుందరనాథా॥ మేలుకో, జంబుకేశ్వ్రక్రిందను వెలసిన జంబూకేశ్వరలింగా ॥ మే ॥ మరిమూరిచితా బలిలో వెలసినా, మాత్రూంభూతేశ్వరుడా ॥ మే ॥ తిరుగా కావేరీనదీతీరమందునవున్నా, కుంభకర్ణేశ్వరుడా ॥ మే ॥ మరిమరి కోరికాలిమ్పనట్టి, కంచివరదరాజస్వామీ ॥ మే ॥ తిరుగా కాళహస్తి తీరమందునవున్నా వాయులింగేశ్వర ॥ మే ॥ జగములాకెల్లాను, తేజల్లా శ్రీతేజలింగేశ్వర ॥ మే ॥ ముప్పది మూడుకోట్లానూ నులు మీదరిశనము గోరి నిరీక్షించియున్నారు ॥ మే ॥ తిరుగా శివకాశీపురమందు వెలసినా కాశీవిశ్వేశ్వరుడా ॥ మే ॥ అరవయిఆరుకోట్ల అమరేంద్రాదులు నిలిచి యుండిరిస్వామీ ॥ మే ॥ తెల్లవారవచ్చె తొలికోడికూసింది తపములకు వేళాయె ॥ మే ॥ తల్లి శ్రీత్రిపురాంబజగదాంబ భ్రమరాంబా ॥ మే ॥ మహిషాసురుబట్టి మర్దించితివమ్మా మాణిక్యాంబ తల్లి ॥ మే ॥ రాజ రాజేశ్వరి మణిశ్రీవిశ్వేశ్వరీ అన్నపూర్ణతల్లి ॥ మే ॥ సోమశేఖరరాణీ త్రిపురసుందరవల్లి భూతనాథునితోడ ॥ మే ॥ బ్రహ్మసరస్వతిమిమ్ము ప్రార్థించుచున్నారు, పార్వతివమ్మా మేలుకో ॥

పార్వతీశ్వరులు పరుగునలేచిరి, సభవారంతా లేచిరి సంభ్రమముగను అందరినిచూచి అందరప్పుడు సీతారాములను మేలుకొలిపిరి.

మే లు కొ లు పు

వైకుంఠవాసుడా వరలక్ష్మీ వల్లభుడా సీతాసమేతుడా ॥ మే ॥ వాల్మీకమునులంతా నీదరిశనముగోరీ, నిరీక్షించియున్నారు ॥ మే ॥ అత్రి వశిష్టాదిమునులు మీకృపగోరీ పాత్రులయియున్నారు ॥ మే ॥ తెల్లచేనుగువచ్చి వాకిటయున్నదీ నల్లని నాస్వామీ ॥ మే ॥ కల్లగాదుర జగమెల్లాయేలెదు రఘువల్లభునికసుదా ॥ మే ॥ పరమభక్తులు నిన్నూ ప్రార్థించుచున్నారూ పన్నగాధిపతల్పా ॥ మే ॥ తూరుపూదిశఅంతా తెలుపెక్కియున్నాది భానూడుదయించెనే ॥ మే ॥ దేవేంద్రాదులు దేవతూలందరూ తెలివొందరిస్వామీ ॥ మే ॥ రాజ్యాభిరాముడా రాజీవదళనేత్రరఘురామచంద్రుడా ॥ మే ॥ పుత్రులాసతితోను బుండరీ

కాపుడా పురహరాకాతమిత్రుడా । మే । పార్వతీశ్వర బ్రహ్మసరస్వతులు
కేదిరి పాలనమున్ద్రా కోయునా । మే । మేలుగో శ్రీరామా మేలుగో జయ
రామా, సీతతో గూడుకు సింహాసనమెక్కి ప్రజల పాలించగ । మే ।
కొక్కొరోకోయని కోళ్ళుకుయ్యగను, కిలకిల కిలకిల చిలుకలుబలుకా
కలకల కలకల రాజహంసలు, గోరువంకలు కొమ్మలమీదా, చక్ర
వాకములు చెముడు కాకులు, పావురములు పక్షులుబలుకను, ఆట
లాడెడి సందడివినుచు, లవకుశగాజులు లేచిరియపుడు, సీతారాములు
మేలుగొలిపిరి అంతఃపురములకే వేయమ్మా, తనయులచుట్టునుబట్టుకు
తాను చదురులోకి చనెను శ్రీరాము, సుఖమజ్జనములు గావించి
రప్పుడు స్నానమునకు వేంచేతామనిరీ యరవై కోట్ల అమరేంద్రాదులు
ముప్పయికోట్ల మానులంకరుమ, అజున్ద్రాదులు తనయులుతమరూ
ఆ జాహ్నవీతీరమ్ముకుజనిరీ, స్నానాదులువేగముగావించి, వాల్మీకుల
గృహముకూ చనుదెంచి, సేనలతోను తమ్ములతోను, తనయులతో
భుజియించెను రామూ, ఆరగించి హస్తములు కడుక్కొని, కప్పూరపు
తాంబూలమువేసె, సింహాసనముపయి గూర్చుని యపుడు వాల్మీకుల
బిలచిట్లని బలికె, యేమండీ వాల్మీకమహాముని, తోడుకపోయెనుసీతా
సుతులా, మీగోరికలు జెల్లెనుగనుకా, మాకోరికలు జెల్లించండి,
భూమండలములో మీ ప్రఖ్యాతి, పొగడతరమా మాకందరికి బాలు
మమ్మా ప్రబతికించితిరి, బంపించుద దశార్ఘ్యకుమమ్మా, జానకి తన
యుల రక్షించుటలు, జగములకు యెరిగించెద స్వామి బాలులమీరూ
పెంచినకీర్తి, ప్రపంచములు వినగజేతు, గగిన యుపకారంజెయ్యగ
లేమూ దండంబులు దయవుంచండనెనూ, ద్రవ్యపేటులు లేవూ యీకు
దండంబులు సమర్పించెద నేనూ, ఆశీర్వాదంబులుమాకిచ్చి, నారీరత్న
మునుచోడి తెమ్మ నెనూ, యాబలుకులువిని వాల్మీకుండు,యానందముతో
స్తోత్రంజేసె మీకు మొక్కి మేమెంతవారమూ, మీకు మొక్కుటా
ధర్మంగాన, ఆదివిష్ణువౌ తారమూర్తివి అన్నిలోకములు బ్రోచెడిస్వామి
చచ్చిబుట్టుచూ జీవరాసులు, జన్మజన్మములుమిమ్ము గానగ లేమూ, యెల్ల

లోకములు యేలిన స్వామి నీదరికి సమీడికి చాలునుమా కూ, మాపుణ్య
బున మాగృహములకు, లక్ష్మీకొరకు వేంచేస్తిరి మీరూ, బాలు
పెంచిన ఫలముగనుకనే మాధవ మీపాదములుగంటి. మత్స్యావ
తారంబు యెత్తినా గోవిందస్వామి నీవె గావా, వరహావతారమెత్తినా వసు
మతిలక్ష్మణ నీవేగావా, నృశింహావతారమెత్తినా నారాయణుడవు నీవే
గావా, వామనావతారమెత్తినా, వరలక్ష్మీవల్లభుడవు నీవు; భార్గవావ
తారము యెత్తినా, పరమాత్ముడవు నీవే గావా శ్రీరామావతారము
యెత్తినా, శ్రీధర కేశవమూర్తివి గావా, శ్రీకృష్ణుడవయి గోవులు కాచిన
గోపాలుండవు నీవే గావా, బుద్ధావతారమెత్తినా భూనాధుడవు
నీవే గావా, కలికావతారము యెత్తినా కమలనాభుడవు నీవే గావా,
దశావతారములు యెత్తినా దశరధరాజు కుమారుడవు గావా, అని యిట్టివి
ధమున స్తోత్రంజేసి మన్నించీ వరలక్ష్మిని పిలిచె రావె ఇందువదనా
రావే చంద్రవదనా రావె రావె జానకి రమ్మని పిలిచె, వాల్మీకులు
రఘుపతి పాదగాంచి కలగియిట్లు విచారింపతిగునా చంపుమని మీరు
బంపినపిదప చంపగ లక్ష్మణుడుండగనూ సకలంబులు చేకూరెను
యిప్పుడు అంతా జెప్పిరి రాముడితోనూ సీతాసుతులను దోడుకవచ్చి
సమర్పించెను శ్రీరాములకు భరతశత్రుఘ్నులు బాగుగనప్పుడు,
బాలులచూచిరీ వేడుకగాను బాలురకు ఆభరణంబులుంచిరీ, వొదినకు
నమస్కరించినవారు యముగులపయినున్న మరుదులనెత్తి, దీవించి
యిట్లని తాబలికె, బాలులవంటి యజ్ఞానులు లేరు యెరుగనికూనలు
యేమనుటకునూ, యెన్నివిధములా జెప్పిన వినకా యాగపుయశ్వం
గట్టిరివీరు, నొప్పించిమిము మాటలాడిన, మనసున క్రోధంబుంచగవద్దూ
అని జానకి బలికిన బలుకులకు. అప్పుడు లక్ష్మణుడిటులని బలికె, జానకి
వొదినవు వరసకు తల్లి బాలలమేమూ వక్కాణుసుమీ, మానేర
ములు మదితలచకుమీ, మన్నింపు మాయమ్మరో యనుచూ అంత
లోను వాల్మీకమహాముని పయనంబులు వేగమే గమ్మనెనూ, వసంత

ఋతువు వైశాఖమాసము, భానువారము పంచమినేడూ, పదిఘడి యలవేళ ప్రొద్దయినదిగనుకా, బాలలనుదోడుకు వెళ్ళండనెనూ, యామాటలువిని బాలలప్పుడూ, వాల్మీకులతో యిటులనిబలికె. తల్లిగర్భమున మేముండగను చంపించలేదా, యిప్పుడు మమ్ముల రమ్మనుటేలా, యెప్పటికయినావస్తుము అనిరి, యెన్నివిధములజెప్పినగాని, యెవ్వరు జెప్పినవినుమనిబలికె వశిష్టుమొదలైన మహామునులంతా అనేకవిధముల జెప్పిరివారు శచీదేవి సరస్వతీశార్వాణీ యనేకవిధముల చెప్పిరివారు యేదునమ్ముదములు యింకినగానీ, యిప్పుడు యయోధ్య బోవమనిరి బాలలదీ భల్లూకపుపట్టు విషజాలు రెందగుజెప్పినను మునికాంతలుసుర కాంతలు దేవాంగనలునుతువ నీవెజెప్పుజానకీయనిరి, యామాటలు విని జానకిదేవి బాలురపిలిచి యిటులనిబలికె. తాను రాముతోడను దేరకబోతె తగడంపుగు మీకెవ్వరుగలరు, దారుణపంతముపెంప్రశితో మీకేలా, తనయులారమ్మని చేయిబట్టి అమ్మామిమ్ములవిడచి యుండుటా పార్థింపుచు యీలోకంబువారు సుతులనువిడచినశోకంబొందినా, పతితోటిదుములు సహధర్మంపగాసాధించెటి పతిఆయినాను ప్రాణము అక్కడవిడువవలెను, పతినెడబాసినసతులనుమాదిరి, పతివ్రతలుగా రంమరుజనులూ, ఆమాటలువిని జానకప్పుడూ, రాముని సన్నిధికి తానే తెంచి సీతనుజూచి చోద్యంబందుచుండుమ్మిణ బాలకడకే తెంచి బాలల హస్తములబట్టుకొని, బహువిధముల భాషింపదొడగె యయోధ్యదశరథమహారాజ, అరవై వేలావత్సరములు, తనయులు లేకాతపములు జేసి పుత్రకామేష్టులుచేయించెను రాజా, బుట్టిరి మీవలెనలుగురు తనయులమూ యతిగారంబులపెంచెను మయ్యా రాముకంటెను రాజుకు ప్రేమా, మితి లేని వేడుకలనుబొందె, అటువంటి రాముని అరణ్యములకు, బంపినప్రాణములు విడువగలేదా, పతికివరములు యివ్వగలేదా, తనప్రాణములు విడువగలేదా, కైకవరములు కాదనిచెప్పి కౌసల్యసుతుకుబట్టంగట్టి రాజ్యపరిపాలన రాముకుచేయగా, కన్నులారపుమామాశగ రాదా, దైవ

వశంబునుతప్పించుటకు తరముగాదు యెవరికైనానూ, మీరయోధ్యకు
చనుదెంచకపోతే, మేమేవిధమున బోగలమనెనూ, అమ్మమమ్ములవిడు
వగలేదూ, ఆలాగేనుమీ తెగండీ, యామాటలువిని శ్రీరాఘవులూ
తమ్ములతో తామిట్లనిబలికె, అందరిని యయోధ్యకు బంపించి, అరణ్యా
ములో మౌనముందాము బాలలను గావలలోవిడచి, బట్టములు మన
కెందుకుయనెను, ప్రాణత్యాగము జేసినగాని బాలలనువిడచి పోనని
బలికె, తమతండ్రి దశరధమహారాజు, తనయులబాసి బ్రాణములవిడచె
వంశాచారం కలిగియున్నది తప్పక ప్రాణములు విడుతు, యాబలుకులు
విని శ్రీలక్ష్మణుడు, బెదరుతుబాలల కడకేతెంచె, జేరదీసి తనతొడల
నుంచుకు, జిరునవ్వునవ్వుతు యిట్లనెను, ఘిమ్ములా గూలవేసిన
వెనుకా, యెందుకురాజ్యం అస బలికితిరీ, పూర్వజన్మ ఫలపుణ్యాము
చేతా బ్రతికితిమీ మిమ్ముల చూచుటకు, యాదిమూర్తి అవుతారము
విడచె, అందరము ప్రాణములువిడచెదము, విడనాడి మమ్ముల నందరినీ,
వొంటిగయుండుట గోరికకాదా, అనిలక్ష్మణుడు బలుకగ వప్పుడు
మారాడక వెరచి కుశలవులూ, మాజీవనంబులు నిలిపినవారూ ప్రాణ
ప్రతిష్ఠలు జేసినవారూ మీమాటలకు మారాడవెరతుము, వచ్చెదము
అయోధ్యకు జనిరి, తనయుల నెట్టనుబట్టుకు దాను, తమ్ములతో రథ
మెక్కుండనెను, అజరుద్రాదులు అమరేంద్రాదులు, అందరు సంతో
షించిరిచూచి, సురులు గురువులు జెప్పినకంటె సౌమిత్రిఘన తాజే
శారూ, కెలవొసగు శ్రీరామయనుచూ, వేడుకొనివచ్చిన వారంతా,
తనయులతోను తమరయోధ్యకె వెళ్ళగ దీవెన లివ్వండనెను,
మీరందరు వేంచేయుట చేతనే, సీతాసుతులు చూడగగలిగె తిరుగ
యయోధ్యకు తాచనుదెంచి, సకలసుఖములు పొంద గలిగె అని
యివ్విధమున నమస్కరించి, యందరిని వీడ్కొలిపెను రాము, వృషభ
వాహనము శంకరు లెక్కిరి హంసవాహనము యెక్కెను బ్రహ్మ
ఐరావతము దేవేంద్రు డెక్కె, తమనివాసంబులకు తర్లిరివారా.

చీనిచీనాంబ్రాల చీరెలు తెచ్చి, మహాఋషులు సీతకు సారెలు బెట్టి
అందుకొని ఆజానకప్పుడు, హంసనడకలతో అతివ వేంచేసె, మునికాంత
లు ఋషికాంతలు తమరూ, సీతనుగౌగిట చేర్చుకుయపుడు కన్నుల
జలములు తెచ్చిరివారూ, శాదస సంతోషించెటివారు, యంతలో
వచ్చెను జానకిపయనము, మొగుళ్ళమయిలిమి అమ్మగామనమూ ఎన్ని
నోములు నోచికంటివె, మెన్నిక యిటువంటి బుద్ధులునీవు, మాధవ
నీమనసు త్రిప్పుటకు, మాతరమవునా జానకిసుందరీ యెన్ని విధములా
ప్రార్థించినీవు, యేతెంచెనో మా రాముడిచ్చుటికి, పళ్ళుఫలములు పసు
పుకుంకుమా, జానకికి వడినుంచిరివారూ, జిలుకలు చీరెలు చిత్రపు
రవికెలు, సీతకుకట్టిరివారు, చక్కటి అద్దములు లక్కభరిణెలు చీరెలు
రవికెలు, సారెలుబెట్టి, వాల్మీకులచే సెలవులందుకు, వచ్చెను జానకి
వాకిటప్పుడు బాలుణ్ని దొడపయియుంచుకొని, భరతుడు బగరపు
రథమెక్కెనుగా, కుశరాజును తొడలపయి వుంచుకొని శత్రుఘ్నుడు
హేమరథమెక్కె, సీతతోటి రాముడు తేరెక్కెను, లక్ష్మణుడుతేజా
వడుపగనూ సదస్యములు కమ్య శృంగులెక్కెనూ, స్వాధ్యాయమ్ములు
చదువుతుకదిలె వారివారికి తగినవాహనము లెక్కెనూకదిలి రథమో
ధ్యను క్రమ్మన యనగా, యిట్లుధవుడు భాషాములు పొగడా
గూరిమితో భట్రాజులు పొగడా, యక్ష కిన్నెర గంధర్వులునూ
సిద్ధసాధ్యులు విద్యాధరులు మద్దెల తాళంబులు మ్రోయగను,
మరాళలు గూడుకు రాణువకదలా నారదుడు వీణ మీటగను,
తుంబురులు గానం శాయగను, రంభ వూర్వసులు నాట్యమాడగా,
మేనకాదులు మేళంశాయూ బాణాసంచులు భాములు వేయగా,
నేలబిమగులు గోలాటములు పగటి పత్తులు చంద్రజాతులు అవాయి
జువ్వలు పువ్వత్తులు బింకమయినవి లంకా పురులు, గారకాపులు
తారాజువ్వలు మతాబులు గొట్టములు మొదలుగను, చిచ్చుబుడ్లు
కాల్చిరి వారపుడు నలువు యొరపులు తెలుపులు మొదలు

గను పచ్చ మతాబులు వేసిరీ వారలు బూరలు టమటమ్ము లను బంచమా వాద్యములు పదిదినములు మ్రోయగా, భేరీ ధ్వనులు , బోరున మ్రోయా నగారపు నౌబత్తులతోను యయోధ్యకు పయనంబులు అయిరి, ముందర నృత్యపుదొానుగుల వారూ వెను కనురత్నపు తొానుగులవారూ, పచ్చిబెత్తులు పటాసులు బట్టుకు నడచిరి వైభవమునకు నెమలి పీవెనలతో, నేర్పుతో విసరగా నాలుగు వీధులు యూరేగి గా అనుగు యనుగు మేళం జేయుచును, అయోధ్యపట్నముకు వచ్చిరి యల్లంతట, అయోధ్యనగరం చూచీ ఆనందమాయెను జానకి మనసు యెదురు యెదురుగ మంగళహారతులు బట్టుకవచ్చిరి పురజనులంతా, కర్పూరపు హారతులు బాలందుకొని కట్నములు వారందరిచ్చి వజ్రపుగొడుగులు వాల్చిబట్టగా, సింహ ద్వారమునందిగిరి యజ్ఞశాలలు వేదికచూడు, హోమగుండ ములు వొప్పుతో చూడు బణితెచ్చిన బంచపాత్రలు, తామ్ర పాత్రలు పడతిరొ చూడు, యూప స్తంభములు యువిదరొ చూడు పావకుడికి నమస్కారం చెయ్యి, యిది క్రతువుగాదు మనకిప్పుడు యిదియే మంగళప్రదమాగాకా, యనుచు బలుకుచూ యానందము తొ లక్ష్మణునిపిలిచి యిటులనెను, బట్ట రాణువ బట్నము లోను వీధులలో విందులు జేయించూ, వేగ శ్రీరాములు ఆనతియ్యగాఅని లవుడు గ్రక్కున యేతెంచి, పేకబెత్తములు, జేతబుచ్చుకు బారెడు తీరును యుంజపినుతుండు, అదిచూచి లక్ష్మణుడు యప్పుడు వద్దు వద్దని వాదించెనుగా, ముమ్మచూడ మహోత్సవములు చూడావచ్చిరి వారలు వేడుకచేతా, హింసచేయుటా ధర్మంగాదూ హితమ్ము జేసి బంపుడివారని, గుప్పెళ్ళతో వరహాలు బట్టుకు చల్లిరి రాణువ పయనవుడు, ముందుగాను హనుమంతుని బిలిచి జెప్పెను శాంతా దేవితో యనిరి, యనుగులు తడపడ అంజలి జేయుచు అంతఃపురమున లోపలకొచ్చి, సీతాసుతులును వెంట బెట్టుకు రాజద్వారముకడ

కొచ్చిరి మార్చిజెప్పెను హనుమంతూడు యదివిని శాంతా గ్రక్కున లేచె, యానందమును బొందుతు శాంతా, యందరికి యెరిగించెను తాను యంతలోను ఋష్యశృంగుడువచ్చి, చెల్లెళ్ళకు యెరిగించెను తాను శాంతకడకు గ్రక్కునచనుదెంచి, చిరునవ్వునవ్వుతు యిటు లనెను జానకిసుఖమునయున్నదియాంటె నమ్మవయితివి, నామాటయినా చూచి సంతోషించిన వెనుకాయేమియిస్తువు తనకనిబలికె, వెన్న రసెలు అప్పములుచేసి యారగించపెడుదును నీకనెనూ, గౌసల్య కయికాసుమిత్రలు శాంతజానకి జెల్లెలంతా, కర్పూరహారతులుబట్టుకు యెదురుగ వచ్చిరి వారవుడు, బచ్చకూళ్లు యత్రకూళ్ళు బట్టుకుదే తెంచెను గౌసల్యాప్పుడును, యత్రనక్షంతలు బచ్చ నక్షంతలు బట్టుకు వచ్చెను సుమిత్రప్పుడు వసంతముల గుమ్మెడుబట్టుకువచ్చెనుకయికా సంతోషముతోను యత్రగూళ్ళు యెగరబోయించిరి పచ్చకూళ్ళు దీసివేయించిరి వసంతములు దిగమడిదిరిగా కుశరాజు చంకబెట్టు కొని గౌసల్యా నగరకుయేతెంచె, లవకుమారుని చంకబెట్టుకు సుమిత్రా నగరుకి చనుదెంచెజానకి చెట్టాబట్టుకుశాంతా, జెల్లెలూ వెనుకనురాగాను, యందరినిచూచి బాలలప్పుడు తల్లితోటి తమరిటు లసిబలికె, అమ్మాయిరా స్త్రీలందరిలోను, యడవులకంపిన అవ్వేదనిం నాడుబంపుట నమ్మికలేమా, నేనుబంపితె నాకుయిమేమూ ధర ణిజను యెవరేమయినా, యంటే తల్లత్తులంకను యిప్పటిమాటలుతే నాడుసీతకు దిక్కెవ్వరువేరూ, నవ్వుకొబంపిరి వనములోకి, ధరణిజ తన తనసుతులను చూచీ, కళ్ళెర్రగజేసెను కోపమునా యది చూచీ శాంతమ్మయప్పుడు, తగదెజానకి తనయులమీదా తన యులు చేసిన తప్పెరుగదా తగదనేజెప్పుదుర ధర్మంచూచి, కినుక జేసినమిన్నది, కారణమీలాగున యుండగను, గరుడ కిన్నెర కింపురుషోత్తమా, సుందరులు తెయ్యనీకూడా, కోటాన గోటిదీప ములు వెలుగగా, కుమాళ్ళతో గృహప్రవేశంబుజేసిరీ, సీత శివాలక్ష్మి

యిల్లుచేరగానే, ఘంటవలెదీపము కలకలనవ్వె. యయోధ్యలోపల ఆడవారలు, జానకిగూడను సంభ్రమమునా, వోకర్ని వోకరు రమ్మనిపిలుచునూ, కాంతలంత కడు వేడుకతోను, మృతినొందిన సీత మళ్ళివచ్చినది, సీతను చూతము వేగమురారే అందమయిన ఆభరణములను, పొందుగా శృంగారించుట వారు. వడివడిగా నడువవగర్చుకొనుచు, పరుగునవచ్చిరి బణతులు తిమురు వచ్చిన వారందర్నిచూచి జానకిప్రేమతో జేర్చెనుయపుడు, ఘనమగు తివాసుల బరిపించి కాంతలను గూర్చోమని బలికె, జానకితనయులు యెదుట నుండిరో, కనబరచని మాకందరికిని, యాపలుకులువిని కాంతమ్మప్పుడు యతిగారంబున రమ్మనిపిలచె హంసలు వాలిన చందమునను యత్తదొడలపయి, గూర్చుండిరివారు యపునేసీతా తనయులు నీకు తేజవంతులే చక్కనివారు, కళాపూర్ణమయి నిండియుండినా, కాంతులు ముఖమున చంద్రునిబోలు, విరులుసముఖములు నక్షత్రములు ముక్కులు తిలపుష్పములబోలు, చారడేసి కన్నులు కనుబొమ్మలు, పుష్పశరములబోలును సుమ్మీ, కంఠము శంఖము గళము వుదరమూగందు తుమ్మెదలే కురులనగాను, పాదములు పద్మములయుంమా, మరిపళ్ళు బుణేములకె తగును, చక్కనిబాలల వొక్కరీతిగ, యెన్నితపములు జేసితెకలిగె, యామాటలువిని కాంతయప్పుడు, పదమని బాలల యావలికంపె జానకి సీతనయులకీ వేళా చారెడు వరహాలు దిగదుడిచీ కాంతాసీవు బాలలతో, మాకందరికి యియ్యవెయనిరీ, యాబలుకులు విని జానకప్పుడు యందరితో తానిటులనిబలికె, అడవులతిరిగేటి నాతనయులకు యంగరక్షలూ యెందుకుయనెను, కాంతతమ్ములకు చారడేసి వరహాలూ, దిగదుడిచి మీకందరికిచ్చు, యాపలుకులువిని కాంత నవ్వుతు యంగరక్ష మాతమ్ములకేనా, యక్కచెల్లెళ్ళూ చక్కనివారు, చక్రవర్తిగుమార్తెలు మీరు, యన్నకు గూరలు యతిరసములూ,

యింగరత్న కావించెదమీకు శాంతజానకి సరసములాడగ, సంతో
షంబున చూచిరివారు యడవులకూ నను బంపినదే మొదలు నిద్ర
హారములు యెరుగమె తల్లీ, తనయులకని నీవున్నావనుచూ, తరువాతను
వింటిమెమూయమ్మా, మొగవారయితే జెప్పవగానీ, నమ్మలేదె
యోయమ్మ రోషేమూ, నిన్నుకనులా చూచినదాక, నిజమని యను
కోలేదేమేమూ, బుత్రరత్నముల చూచుగొంటివా, మరచితివా
మమ్ములనందరనీ, యాపలుకులువిని జానకప్పుడు అతివినయమున
యిట్లనిబలికె, యడవులకు బంపినవిధమూ యడవులనుంచీ వచ్చిన
విధమూ, యతిక్లేశంబులు పొందితిననుచూ, యంతాజెప్పెను వారల
తోను, శాంతమ్మయితే మరచెనుగానీ, మిమ్ములమరచి నేనుండగలేనూ,
తెల్లవారగ దినదినంబునా, తలచుకొనుచుంటిని మిమ్ములనేనూ, విని
బడతులు విచారింపగను, యప్పుడు శాంతా యిట్లనిబలికె, తనయుల
చూచుకు మనము మరి స్త్రీలిగాని, తానేవిధమున మనుపగగలను,
యాపలుకులువిని నవ్వుకొనుసీతా, తమ్ములమూచుకు మరచితివ నెను,
కనకపుసీతను కన్నులచూచీ, ను వేడుక యజ్ఞములుచూచీ, రాఘవ
సోమయాజులుచూచీ, మరచిరి మమ్ములనందరినీ, యజ్ఞశాలలూ
యెక్కడ యుంచెనో యెరుగ జానకియెన్నడు మేమూ, కనకపుసీతను
కన్నులతోనూ, చూచి తెసుందరీవిడనెనూ, శాంతజానకి భాషింపగనూ,
చక్రధరుడు వేగముచనుదెంచె, వచ్చినరాముని కన్నులచూచీ సెల
వియ్యవెజానకియనిరీ పచ్చలురత్నములు పట్టుచీరలూ యిచ్చిబంపవె
జానకిచేసెలవుల యుంచుకొనీ, నవ్వుచు తమగృహములకేచనిరీ, జానకి
సుతులాసౌందర్యములూ, చెప్పుకొనుచును చనుదెంచిరివారు, యంత
లోను కౌసల్యవేగమె శాకపాకములు గొబ్బునజేసె, పాలమీగడజున్ను
చక్కెరాఘృత మధుమాషములను రాజాన్నములూ, పిండివంటలూ
యందరికివడ్డించెను కౌసల్య, జన్నియావుల మంచిఘృతమూ, అందము

తోవడ్డించెను సుమిత్రా, యన్నదమ్ములూ సేనలుబంతి, యానంద ముతో గూర్చుండిరివారు, యక్కచెల్లెళ్ళూ శాంతబంతినియుందముతో గూర్చుండిరివారూ కౌసల్యకైయికా సుమిత్రలు చూడగ కన్నులు చాలవుయనిరీ తల్లులు తమతో సంతోషింపగ యారగించిరీ, శ్రీరాఘ వులు, తనయులతోనూ తమ్ములతోనూ యారగించి హస్తములతోడిగ కర్పూరవూ తాంబూలములు యందరికిప్పించె శ్రీరాము తనయు లునూ దొడలవయివుంచుకొని సేనలకు సెలవిచ్చెనురాజు సేనలకూ సెలవిచ్చినపిమ్మట తమ్ములకుశలవిచ్చెను రాగాలక్ష్మణదగ్గిరకనుచూ తమ్ముడిహస్తము బట్టుకొని చంపిరమ్మని సీతనుబంపితినేనూ చంపకనీవు సకలంబులు సమకూడెను యివుడు వేడుక సుఖములు పొందితిమనెను యానాడు పద్నాలుగువళ్ళు, యాహారనిద్రలు లేకుండా యడవుల యిడుమల బడితివిమాతో మేముసుఖంబున యుంటిమిగాన, నీవుండగ సతితెచ్చుకొని అనేకవయిభవములు బొందితినాడు జానకినెడబాసింది మొదలు నీసేవలుజేస్తివి సతినెడబాసి, యికనయినా నీవుసతితో గూడి యిష్టభోగముల యుండుమితండ్రి యాపలుకులు విని శ్రీలక్ష్మణుడు యన్నకు వొదనెకు ౹ మొక్కుతువెడలె, కేళీగృహమునకు చనుదెంచె నప్పుడు యూర్మిళొచ్చెలక్ష్మణుసన్నిధికి, వచ్చినసతిని చూచియప్పుడు, కౌగలించె కన్ను ప్రేమలుతీరా దొడలపయి నుంచుకు ముద్దుబెట్టుకు సరసములాడుతుసంతోషమునా, కలకలనవ్వుతుయిట్లనిబలికె అక్కను చూస్తివ యతివరోనీవు, తనయులచూస్తివ తరుణిరోయనెను చూస్తి మీకృప చాలకలిగుండగ, కలిసితిమీ మేమందరమనూ అలగరాదు మీతో నెప్పుడు, చంపుమన్న దిక్కువరుమాకు, దిక్కెక్కడ గలదని బలికెదవా, యన్నదమ్ములూ మేముండగనూ, నమ్మరాదు మీయన్న తమ్ములా నవ్వుతు చంపించె రాఘవులు, యని యూర్మిళొబలికిన బలుకులకు జిరునవ్వు నవ్వెనూ లక్ష్మణుడు సీతారాములు గూడి


యుండిరి భరతుడుయుండెను మాళవితోనూ శత్రుఘ్నుడు శృతకీర్తి వేడుకసరసములాడుతుయుండిరీవారూ సతులు బతులు. సంతోషమున సుతులతోటి సుఖమున యుండిరిగ వరుసగయిది వాల్మీకిరామాయణమూ తరవున వ్రాసెనూ యీ కవితాను యిదిచదివి వ్రాసినవారలకు ఆయురారోగ్యభాగ్యంబులు గలుగూ, పాపములించుక చేరవుసుమ్మీ భక్తితో యీపాటను బాడినవిన్నా, రామరాఘువా మీకుమ్రొక్కెద వ్రాసిరి యీకథ రమ్యముగానూ నేర్చినదంతను జెప్పితిగాని కూర్చి యిచ్చినావాడవునీవు, కోరికలుకొనసాగించుసుమ్మీ, గోవిందా కృప చూడుముమమ్మూ, చరణములకు చేరిమ్రొక్కెదా శంకరసుత రక్షించుమి నన్ను ఘనవైకుంఠాపురమునందునా కదలకనిలిచిన కమలాక్షుడవు రమ్యముగా మీనామస్మరణా, రాత్రిపగలు నేగోరుచు నాంటీ భక్తులుగూడి బాడగనాకు శక్తిలేమా శ్రీరామచంద్రా తల్లిదండ్రిపయి తప్పులనెంచక వొప్పులుగా భావించుమి స్వామీ.

సంపూర్ణము



శ్రీ రాజేశ్వరి ప్రెస్, రాజమహేంద్రవరము. — 1951





శ్రీరస్తు

శ్రీగురుగణపతయేనమః

షట్త్రింశత్తత్వకీర్తనలు.

శ్రీగణనాథునిపాదము । బాగుగభజియించిభక్తిభావమునందున్।
అగమసుధామయోక్తులు । వేగమెదెల్పుటకు శరణువేడెదనిపుడున్॥

శంకరాభరణము—అటతాళము.

శ్రీగణనాథునీపాదములూ। సిరులిచ్చిరక్షించుపాదములూ।వేగామెమదిలోనూవేడీనవారికి।భోగభాగ్యములిచ్చూపాదాములూ ॥శ్రీగణా॥ ఆదిదేముడైనాపాదాములూ । ఆదిపూజితమైనాపాదాములూ ఆదిమూలమాధారచక్రమునందూ।ఆదిగణపతిదివ్యాపాదాములూ । శ్రీగణా॥ కార్యాకారణమైనాపాదాములూ । కార్యాసిద్ధినిజేయూపాదాములూ, ఆకోరినావిద్యాదులుకోదువాలన్నిదీర్చికోరికలీడేర్చుపాదాములూ ॥శ్రీగణా॥ మూలవిరాట్గురుపాదాములూ । మూషాకావాహనునీపాదాములూ। వాలాయాముగనీరాగురుకృపానందాబ్ధి' మేలూగలుగజేయూపాదాములూ॥శ్రీగణా॥ అఖిలానుగార్చితాపాదాములూ । సకలవిభవమొసగూపాదాములూ । ప్రకటీతాముగద్గిపతీనుబ్రహ్మణ్యాభక్తాని పోషించూపాదాములూ ॥శ్రీగణా॥

కం॥ శ్రీరాజయోగిమద్గురు । ధీరుండగుతుమ్మిడీరదేశికకరుణన్।
గౌరీశిపుగణనాథుని ॥ భారతిఅజుహరినిలక్ష్మిబ్రస్తుతేతున్॥

కళ్యాణీ—ఆదితాళము.

శ్రీగురుదేవునిపాదాబ్జంబులు స్థిరమతినుంచేదెన్నటికో।బాగుగదివ్యజ్ఞానముశాశ్వతభాగ్యముగలిగేదెన్నటికో ॥శ్రీగు॥యిష్టలింగపరబ్రహ్మముసవ్యాపునిష్టనుగాలచేదెన్నటికో।సృష్టిలోనశివభక్తులతోనద్గోష్ఠినిసలిపేదెన్నటికో। శ్రీగురు॥ అయిదక్షరములుఅమృతపానముఅనుభవమొనగేదెన్నటికో

ఐదై దిరువై అయిదింటికిపై సంగించేదెన్నటికో ॥శ్రీగురు॥ ఆరిటవై సహా సములోపల మేరువదరిశనమెన్నటికో । ఆరులింగములుసకల సౌఖ్యము అర్పణజేసేదెన్నటికో । మరవులా రెంటినందునా మెరు కనుమెరిగేదెన్నటికో। మరుపు మెరుకలో మర్మము గనోనిమునక యుండేదెన్నటికో। శ్రీగురు॥ వీరగురుచరణారవిందమకరందము గ్రోలేదెన్నటికో । చేరువ సుబ్రహ్మణ్యముజెప్పిన సారముదెలసేదెన్నటికో ॥శ్రీగురు॥

హిందూస్తానికాఫీ ఆటతాళము.

నమశ్శివాయనమ్మినానయ్యా । నందివాహనను బ్రోవనయ్యా ॥నమశ్శి వాయనమ్మినానయ్యా ॥ యెన్నిజన్మములెత్తితినయ్యానిన్ను దెలియనినీ చూడనయ్యా ॥నమ॥ పాపజన్మబాధలకోపాలేనూ॥ఆపదలుబాపుహరుడా వనుచునూ ॥నమ॥ ఆదారించూమునాదస్వరూపా।అనేదై నమాలమితా ప్రితాపా ॥నమ॥ భావాతీతాకాశభవబంధనాశా । శేవజేశేవాశ్రీగిరీవాసా ॥నమ॥ శుభ్రసుఖదేహసుజ్ఞానసారా। సుబ్రహ్మణ్యమునుజూచీబ్రోచిన రా ॥నమ॥

కామాచీరాగము ఏకతాళము.

జ్ఞానముదెలియానిమానవజన్మమెందుకు ! జ్ఞానహీనమైన నాజన్మ మేలనేమనసజ్ఞానము॥ కానక అజ్ఞానమనేకారు చీకటిలోనుమూనకా శేయు దోషామమతజిక్కినవారిజన్మమెందుకూ॥జ్ఞానము॥ పుడమిలోనరుడై బుద్ధి పుణ్యమునెరుంగలేక కుడితెలోబడ్డిఎకవాలెకూడి మోసపొయ్యేవారిజ న్మమెందుకూ॥జ్ఞానము॥ మూలమైనగురునిబోధ మోక్షమార్గమెరుగజే క। పూలనిష్టలింగమూర్తి పూజసేయలేనివారిజన్మమెందుకూ ॥జ్ఞానము॥ తుమ్మిపూడీరలింగగురునినమ్మిభజన శేయుచున్న ఇమ్మహిలోభక్తవరులసమ్మ తించలేనివానిజన్మమెందుకూ॥జ్ఞానము॥

ధన్యాసిరాగము-అటతాళము.

యేదియాం స్వామిమాసీదయా।శ్రీశైలవాసా। నమశ్శివాయయేనయా స్వామిసీదయామేనయానామీదనీదయా కాదయా నేనింకేవేడెద । లేద యా।సామపాదములకూ । మోదమూతో మొక్కినామనేవమార్గముగా నాదమూ॥ శ్రీశైలసిక్కమునగలోకంబులకుసీవొక్కడవుదైవంబటంచును

చక్కగానద్గురునిపాదముదిక్కనినెరనమ్మియున్నా యెుక్కనా లేకతక్కవా॥శ్రీశైల॥ సారమగుపంచాక్షరిజపసారసన్మార్గంబు జూపియుఘోరదురితయలెల్లబాపియుగారవముచే బ్రోవుమన్నా భారమాసీకూదూరమా। శ్రీశైల॥పొంకమగుమీభక్తపాదాపంకజంబులధూళినాపై యింకజేశేమార్గమేదోశంకలేకను జూపుమంటినిశంకరాపాపభయంకరా॥శ్రీశైల॥ వందనముమీభక్తభక్తుడు సుందరంబుగసుబ్రహ్మణ్యము నుడు దేము డవనుచు బ్రొమొక్కెసు। యింమధరముకుందపూజితయిందురా శ్రీగిరిమందిరా॥శ్రీశైలం॥

నాదనామక్రియరాగము ఆటతాళము

రంతులాడిగదరా।యీమనసు యెంతో। తంతులాడిగదరా॥ రంతులాడిగదరాగుణమంతులను గనిచెంతజేరదు అంతకంతకు తెలివినొందదు శాంతముతోసద్గుణముగానదు । యెంతజెప్పినవినదుమనసు॥ రంతు॥గట్టిగాగురునిలుపదూ। గారడివిద్యలునట్టినని తాదెలియదూ పట్టుమనిపరమాత్మకళయిదియిట్టిదనితనదారితెలియదు। దిట్టముగలోకీలుతెలియదు యెట్టిదోగురుసూత్రమెరుగకనట్టిమాటలవాదులాడును॥ రంతు॥నిల్కడగనిలుచుండదూ।నాలుగుతోనంచదుమచాయలా మెలుగదూతోలుకొంపలాతంత్రకారుని మెలుకువతాళక వెదకిచూడదు పలుకులోపలుకాలకించదు। కుల్కుచునుకైలానవాసునిసులభమునతనలోనజూడదు ॥ రంతు ఆశపాశమువిడువదూ నాసాగ్రవీథినికాశియూశునిజూడదు భాసురంబుగభావమందున వసుధపైనవాంఛనలువిడువదు వాసిగావంచనలుమానక మోసగుణములురోసితనలో దోసములుయడబాసిచూడదు॥రంతు। యెరుకమార్గమువెదుకదూ యీవెర్రిభ్రమలనుగూడిదుర్గుణము విడువదూ అగపముతోమరిఅనుభవార్థము వీరగురుపాదారవిందముగరిగిపరిసుబ్రహ్మణ్యముమరువక మదిలోననమ్మి తెసారనిర్మలదారిదొరుకును। రంతు॥

శ్రీరాగం—ఆటతాళము.

హరహరహరహరహరయిందురారా హరయిందురారా శంకరయిందురారా॥ హరహర॥ నగధరవందితానమ్మి యున్నారనాగాచర్మాంబరానన్నేలుకోరా॥ హరహర॥ దీనారక్షకుడావ్రూదిక్కునీవంటి మా

నాసాముననాలామరివేడుకుంటి ।హరహర। నీలాకంఠత్రినేత్రినేత్రానిఖి
లాలోకేశా కాలాకంధరసర్వేశలుషావినాశా ।హరహర। అరమార
శేలానామొరవినూకోరా శరణూశరణుశ్రీశయిలామందిరా ।।హరహర

ఆనంద భైరవి–ఆదితాళము.

చూడపోదామూరారోయమ్మా శ్రీశయిలవానునిచూడబోదా
మూరారోయమ్మ ।।చూడాబోదామురారేయిడాపింగళా మధ్యాకూడి
అడూచూనున్నకోటిసూర్యప్రకాశుని।చూడా।వట్టిదేహాము గుట్టూదెల
నీగట్టిగామననూకట్టివేయా వలెనానీదంచీ దిట్టావముగానుదృష్టిపట్టించెద
రానివ్యాకాయిట్టిమూలావునద్గురునిష్టాదెలానీవేగా ।చూడా।।మూవులా
కందానీవాడాటా మూవులోచూప్తేసూహ్మా రూపమైయ్యున్నాడాటా
రేవూమావనకానూకనుబాపాలసందూనానొక దీపామూవాలెదిన్మయు।।
రూపమైయున్నావాడని ।చూడ। అందాపిందామూలందూనాట బ్ర
హ్మాండామంతట నిండివెలుఁగూచూనుండేనాటా - మొండానీడయుకేశా
నుండేస్థలామునందు । వంతువెన్నెలా కన్నులపండూగై యున్నావాడ
ట।చూడా। అజ్ఞానలాకూచిక్కాడాటా। అపరబ్రహ్మము। సుజ్ఞానులా
కూదక్కూనటా । ప్రజ్ఞానామూనూ దెలిపిన పరమాగురుదూవీరయ్య
అజ్ఞావర్తూతూ నుబ్రహ్మణ్యామునుతు నేలినవాడట ।చూడ।

నాదనామక్రియరాగము-అటతాళము

సూక్ష్మములోపలమోక్షముసద్గురు సూత్రముదెలపింపదదే గదా
సాక్షాత్కారుడు ఆత్మలోపలను రక్షకుండుండేదిదేగదా ।సూ।। యిష్ట
లింగవేదాంతరహస్యము మొరుకనుమొరిగందదేగదా । ఇుష్టముపాణ
ముభావమేకమై నిష్టనుబొందింది దేగదా సూ। మూడేరులనడినాళము
లోపలమూలముదెలిపిందదేగదా అదుచునున్నాహంసను గూడుక । అ
నుభవమొరిగిందిదేగదా ।సూ। దిర్విషయేంద్రియదోషరహితమైదృక్కై
నిలచిందదేగదా । సర్వముకల్పితబ్రహ్మమనుచు మదిసంశయముడిగింది
దేగదా।సూ।అణువులోపలా అఖిలజగంబులు అమరిన తత్వంబదేగ
దా ప్రణవాక్షరిలోపరబ్రహ్మమైపలుకుచునుండేది దేగదా ।సూ। ౪

మలములారిటపైగావెలిగె కారణయోగంబదేగదాఅమలమైననుజ్ఞాననుధారన అమృత పానంబిదేగదా ॥నూ॥ సప్తకోటి మంత్రంబులలోపలసారము దెలిపిందదేగదా గుప్తమయినపంచాక్షరిమంత్రము గోప్యంబెరిగించిదేగదానూ। తుమ్మిడీరగురు పాదాబ్జంబులు బ్రహ్మానందంబదేగదా యిమ్మహిలో పలసుబ్రహ్మణ్యము సమ్మతినుంచిందిదేగదా సూక్ష్మం॥

దర్బారురాగం—రూపకతాళము

స్మరణశాయవేమనసా శివస్మరణ శాయవే స్మరణశాయసర్వపాప హరణమాయె సాంబశివునిస్మరణశాయవే సర్వజ్ఞుడు సర్వమయుడు సర్వాత్ముడు సర్వసాక్షీశ్వరుడుశంకరుడుశివుడు సర్వేశ్వరుడనిదెలసియు ॥స్మరణ॥ శ్రీపతిపూజితుడు లోకసృష్టికిసర్వాధికుండు ఆవన్నులరక్షింపనుహరనుర బ్రహ్మాదులగని ॥స్మరణ॥ పరతత్వాదితుడఖిల। పరిపూర్ణుడు । పరమాత్ముడు నిరతముశ్రీమల్లేశ్వరనీవేగతియనిమరిస్మరణ । సుస్థిరముగగర్తిపర్తి సుబ్రహ్మణ్య హృదయమందు విస్తరముగవేడుకున్న విశ్వేశుని వీరగురుని । స్మరణశాయవే॥

ఆనందభైరవి- అటతాళం.

చూడజీవచూడరా । బ్రహ్మంబు నీలోచూడరా జీవాచూడరా॥ చూడరాబ్రహ్మంబునీలోచూపురూపావకటిజేసి మూడుమూర్తులమూలమయిున వాడునేడనరాని బ్రహ్మము ॥చూడరా॥ కమలమూలరింటపైగావిమలమాగా వేయి రేకుల । కమలమధ్యాయోనవెలిగేకారణాబ్రహ్మంబునీలో ॥చూ। కోటిసూర్యప్రకాశమైన నాటకూడుండేటిచోటూ । మాటికిచిన్మయానందానూటిగానున్నట్టిబ్రహ్మముచూ। వంటిస్తంభము మేదమీదను కంటిపాపను కరసిమెలసిమింటిమంటి రెంటినందున । అంటంటాకున్న బ్రహ్మముచూ ।తొమ్మిదికిటికీలలోనా। తుమ్మిదిరాగురునిపాదము॥ యిమహిమలోసుబ్రహ్మణ్యము నమ్మినానాదబ్రహ్మముచూడరా।

హిందుస్థానికాఫి—అటతాళము

సాంబశివాయని సన్నుతిజేసెద। సాంబశివాయనిసన్నుతిజేసెద సంభ్రమముతోశివచదణముగొలిచెద ।సాంబ। పాలలోచనామునిబాలుసేరి

తీవనిజాలనమ్మి తియికజాలము నేయకు॥సాంబ॥అనుదినమున నినుమనమున వేడితినీ। కనికరమున ననుకరుణతో జూడుము॥సాంబ॥ తాళముమద్దెలను మేలనజేసూకొని తాళీమీభజనలు తప్పక జేసెద ॥సాంబ॥ నగలేశుపాదాములు। నతభక్తరతపాయన తగుసుబ్రహ్మణ్యాయముకు తండ్రివి నీవేనని ॥సాంబ॥

శంకరాభరణము-ఆటతాళము.

యెందుకేవినవూసద్గురుబోధానందామూకనవూ॥ యెందుకేమనసా । నీకెంతిజెప్పినవినవూ। ముందుగతులెరుగుగాక మోసమునొందేవు॥ యెందుకు॥ దేహమస్థిమాని దెలిసీయుండియునీవుమోహా । వారధిమణిగిమోతుమునొందేవు ॥యెం॥ సారములేనిసంసారములోబాడ ఘోరాదుర్విషయాదుర్గుణమూలతో గూడి॥ యెందుకేవినావూ వెర్రిమనసా॥ మాతగర్భమునందు మలమూత్రిముట్టు। జాతాకామిదిగో నీజన్మామాయను గుట్టు ॥యెం॥ యెరుకాలోపల యెరుకాయెరిగి యెరుంగావు మురికీజన్మముజూచి మొరసేవుమరీనీవు ॥యెం॥ వీరాగురుని సేవావీనూలందున బోధాకోరిసుబ్రహ్మణ్యమునకు దారిజూపూనట్టిమేధా॥యెం॥

కుప్రాంభోజి- ఆటతాళము.

శ్రీకారాముగభక్తిచ్చాకిరులిచ్చి శ్రీగిరిభ్రమరాంబమాతల్లి శ్రీకంఠుశ్రీశయలామల్లిఖార్జునూమము ముడేమాతండ్రి ॥శ్రీకారా॥ శంభూనీనామాంకమునందూనున్నట్ట శాంభావిమాతల్లి- సంభారముగభక్తాజనులరక్షించేటి శాంభూడేమాతండ్రి ॥శ్రీకారా॥ పదునాల్గుభువనములావ్రిభువాగూశివురాణిపార్వతిమాతల్లి॥ పదమూలూకొలచీనావారికీవరమిచ్చుపరశివముడేమాతండ్రి॥శ్రీకారా॥ గిరులాకెల్లనుహిమగిరిరాజాపుత్రి శ్రీగౌరీయుమాతల్లి॥ హరినేత్రికమలా పాదార్చితుడైనట్టిహరుడేమాతండ్రి॥ శ్రీకారా॥ సర్వాజీవులనెల్లా సలిలాముపోషించు శర్వాణిమాతల్లి॥ సర్వాధారుడగుచు సర్వేశుడయినట్టి॥ శర్వూడేమాతండ్రి॥శ్రీకారా॥ భక్తిముక్తిభక్తిభాగ్యమిచ్చు సర్వాశక్తియు మాతల్లి ॥ కృతమైన సుబ్రహ్మణ్యమును దయనేలుభర్గుడేమాతండ్రి ॥శ్రీకారా॥

నాదనామక్రియరాగము-ఆదితాళము.

జీవానినునీవ్వూ దెలుసుకోవా। పావానాసద్గురు బాదాపద్మములు గొలువాలేవా। కావరమునననీను గానకనుంటివి। చావనిపుట్టనితావునుదెలియవు॥జీవా॥ మూలామూమ్మూటి నెరుగాలేవా ముందూగతిగానవు. మేలూనీలోనాగనుకున్నావా। కాలముగడుపుచు గారడీజేయుచు।జాలములోబడి జన్మమెరుంగవు ॥జీవా॥ మాయాలోపలాచిక్కినావామర్మా మెరుగావా। కాయూదుర్గుణము విహవాలేవా। చాయ[illegible]నినీకుచ్ఛేష్టలుజేయుచు। మోయరానిమోహంబునబడితివి ॥ జీవా॥ బొమ్మాలాటానెరుగకున్నావా ॥ బూటకమాడించే అమ్మా అయ్యానూదెలియలేవా తుమ్మెదిరగురుపాదంబులు మదినమ్మిన సుబ్రహ్మణ్యముచెప్పగ ॥జీవా॥ నినునీవ్వూ తెలుసుకోవా।

ముఖారిరాగము-ఆటతాళము.

నమ్మితినీనశంకరా హరాహరానమ్మితిని భోహరా॥నమ్మితిమి పాదానాళీకములు చాలానమ్మితి సదాశివా॥ హీనుమ్మీజ్ఞానహీనును పామరుడాను ఈశ్వరా పరమేశ్వరా ॥సదాశివా॥ పుడమిలోనరునిగాపుట్టినందుకు భక్తిపుణ్యావంతునిజేయుమా। బడలేనిబహుజన్మబాధలన్ని భవబంధాదులెడబాపుమా ॥సదాశివా॥ నమ్మితి పాలానదలివిష్ణుబ్రహ్మాదీసురలెల్లా పట్టికేరుచు తిరునాగా కాలాకూటముబట్టి। కల్లోలామును బొందిశాపాదూమనివేడగా ॥నమ్మిని॥ [illegible]నాసు[illegible]నయనట్టి। కరుణాసముద్రాహాశరణాగతబిరుదు[illegible]యించినాశివాశరణు చంద్రశేఖరా ॥సదాశివ॥ శ్రీకారాభక్తవశీకారానామనవిచేకొనినన్నేలుమా నీకేలాదయరాదూ నీలకంఠ దీనులాలకుపెన్నిదానమా ।నమ్మితి॥ నిత్యూలైరిమునులునిన్నూ పూజించికృతార్థూలైయ్యున్నారుగా ।ప్రత్య[illegible]ముగశివుడే[illegible]తత్వమనిశ్రుతులుపలుకుచున్నవిగా ॥నమ్మితి॥ కావవేరాజామహేం[illegible] మా[illegible] దే[illegible]జగదీశ్వరా। శేవా కూడను సుబ్రహ్మణ్యభక్తునియివ్వుడూభోగ్రవుమయ్య శంకరా ।నమ్మితి॥

ఆనందభైరవిరాగము-రూపకతాళము.

కల్లగాదునిజమునిజమురా । సద్గురునికరుణమళ్ళి జన్మబాధలేదురా॥కల్లగాదుగురునికరుణవల్లతన్ను దెలుసుకొన్న । మళ్ళిజన్మబాధనున్న మముగన్న వారలకును॥కల్లగాదు॥ అందరానిచెట్టువండురా సద్గురుని కరుణఅందరికిని అలవిగాదురా। యింద్రియములుగా సిలోనచంగమామ వెలుగునొంది ముందుమూడుకళలుదెలసి ముక్తిగన్నవారలకును ॥కల్ల॥గాదు॥ అయిదుఅక్షరములు చదువురాసద్గురునికరుణ అయిదుయిరువై అయిదుఆయరా।అయిదుఅండపిండ బ్రహ్మాండమయిన విధమునెరిగి కైదువదలి భర్గురునికైదుచేయువారలకును॥కల్లగాదు॥ మట్టితనువునాటకంబురా। యీమాయబ్రతుకుయిట్టిదాయబూటకంబురా। పొట్టకొరకువేషములనువట్టివనుచు దెలుసుకునదిట్టమైన గురునిబోధధీరులైనవారలకును। కల్ల॥తుమ్మిడీరగురుపిపాదము।హృదయాబ్జమందునమ్మియున్నసుబ్రహ్మణ్యమూ ఇమ్మహిలోభక్తనరుల నమ్మతిని సౌఖ్యమందిబొమ్మలాట జగముపరబ్రహ్మముగనువారలకును॥కల్లగాదు।

యదుకులకంభోజిరాగము. ఆటతాళము.

పాలించరాప్రాణలింగా - ఆలించునామనవిఅమితాధరధంగా పాలించరాప్రాణలింగా॥ మూలామూనీవానేచాలానమ్మితినీ- ఫాలాలోచనభక్తపాలాయీక్షితిని ॥పా॥ ముందూమార్కండేయూ మునులారక్షించినందూ వేడితినీనాయందూదయయుంచి।పా। శరణన్నసురలానూకరుణించాలేదా । శరణాగతత్రాణా శరణూ దయరాదా ।పా। ప్రొక్కినావ రామిచ్చ్వా చక్కనిదేవా । దిక్కుయింటిని సర్వాధీనులాత్రోవా ।పా॥ మహాదేవా రాజరాజాముప్పాశాలింగా। సహాయూడవై మాకుసౌఖ్యామొసగంగా ।పాలించు।

నాదనామక్రియ—ఆదితాళము.

నకారమకారశికారవకారయకారములుచ్చరించుచూ। నమఃశివాయనుమంత్రమునావర్తములను జేగన్నామా । అనంగమూపునియాలకరక్షకునీఆదిదేవునుతియించుచూ। అనంతజన్మములందునచేసినఅఘములన్ని

హరియించు॥న॥ పంచవింశతితత్వనాథుడగుపంచముఖుడువరుడంచు । పంచ లింగములపంచామృతము ప్రసాదంబులుసేవించు ॥న॥ మానవజన్మంబెత్తి నందులకుమహాదేవునర్చించు దీనులపాలిటపెన్నిధిమాకుదిక్కు-నీవేగతియంచు॥న॥ శ్రీకరుండగు శ్రీగిరిమల్లేశులశివుడెదైవమటంచు యేకాలంబును మరువకుమీ యల్లప్పుడుమదిలోనుంచూ॥నకార॥ శివచరణులసన్నిధికన్న ప్పుడెశిరమువంచిశరణంచూ । శివసాయుజ్యముసిద్ధిగల్గునని శీఘ్రముగామ దినెంచూ ॥న॥ వీరగురునిచరణారవిందములువిడువకగురిగానుంచూ ।సారె కునుబ్రహ్మణ్యహృదయమున సదాశివుని పూజించూ ॥ నకార॥

జంఝూటిరాగము—ఏకతాళము.

దేవమహాదేవదేవదేవశంకరా - శివకుడను గావుమయ్యచంద్రశే ఖరా॥దేవమహాదేవ ॥ నీరజాక్షుపూజితనిగమాత్మ గోచరామారవైరిత్రి పురహార వుమామహేశ్వరా ॥దేవ॥ హరహరగిరిజాకళత్రహారీసాయకా మొరవిని రక్షింపుమయ్యమోక్షనాయకా ॥దేవ॥ భానుకోటిదివ్యతేజపా పనాశనాగానలోల మానససుజ్ఞానపోషణా ॥దేవ॥ పరిమివెలయురామ లింగపాదపద్మమా గర్తిఃత్రిణసుబ్రహ్మణ్యసుకవినిబ్రోవుమా॥

ధన్యాసిరాగము—ఆదితాళము.

యెందుకయ్యాజన్మా మెందుకయ్యా । అజ్ఞానజన్మామెందుకయ్యా జన్మామెందుకయ్యా ॥ యెందుకయ్యాజన్మతనగతిముందుగానాలేక బ్ర హ్మనందమూనెరుగాకసతులాహొందమున్ జనాజన్మామెందుకయ్యా ॥జ॥ ముట్టులోనా బుట్టిపెరుగుచు ముట్టులోనాముణిగితేలచు-వట్టిమోహ మూనజిక్కి-గుట్టుతెలియాలేనిజన్మామెందుకయ్యా ॥జ॥ అంగమూలో అడదానిసంగమూగూడాక అంతరంగమునవేడుంగుచున్నాలింగిమూ దెలియానిజన్మామెందుకయ్యా ।జన్మా॥ పెద్దలదూషించియేమోనుద్దు లూచెప్పూచుకోయ్యామొప్పులావలెను డి మోక్షసిద్ధిబొందానిజన్మా మెందుకయ్యా ॥జన్మా॥ సుందరి బుగిపి కరుమా- సుబ్రహ్మణ్యామూకు దెలుపగ-అందరిలోనున్నయుందూ శివునిదెలియాని జన్మామెందుక య్యా-॥జన్మా॥

జంఝూటిరాగము ఆదితాళము.

యెన్నివిధంబులనన్ను తిజేసిన-యెన్నటికిదయరాదుగదా - శివయెన్నివిధంబులనన్ను తిజేసినయెన్నటికిదయరాదుగదా ॥ కన్నతండ్రివనికరిచర్మాంబరనిన్నే నమ్మినవాడనయ్యా పన్నగభూషణపాపవిమోచన - విన్నపమునువినవేమయ్యాశివ ॥యెన్ని॥ ఆజహరిసురబృందరుశరణనగా నిజముగరక్షించితివయ్యా - భజనతోడమీాపాద్ధనజేసిటి భక్తుడనూపలుకగదయ్యా ॥యెన్ని॥ శరణాగతబిరుదాంకుడవనిమీాచరణము లేగతియంటినయా-కరుణాసాగరకారణవిగ్రహ శరణుశరణుశరణంటినయ్యా ॥యెన్ని॥ సర్వసాక్షివే సర్వేశుడవయి సర్వమునీవై యుంటివయా మరువనట్టిశివమంత్రిసారమును-మరిమీాదరిశనమివ్వవయా ॥యెన్ని॥ ధవళవర్ణబెజవాడపురీశ్వర-దైవశిఖామణిదయతోడా - ఘనగణేశ్వరసుబ్రిమణ్యమునుశేవకుడను బ్రోవగదయ్యా ॥యెన్ని॥

ధన్యాశిరాగం-ఆదితాళం.

సదాశివనమఃశివాయనుమనసుస్మరణశాయవేవోమనసా - నిధానముఃగనిజమిదేగదా- గురుపదంబుగొల్వవేవోమనసా - పదంబుగొలిచితేపరమపదంబై పావనమవునెవోమనసా- ముదంబునను యీావిధంబుగా- మదిపదిలముశాయవేవోమనసా- పదిలపరచగాప్రాణాయింకోనపలుకుయున్న దేవోమనసా-పదిఅయిదింటనుపల్కుచు- నుండేశ్వరనామునవేవోమనసా - ప్రిణవములోపల సాక్షాదృష్టాను అణుకైయున్న దెవోమనసా-అణవులోపలాఅఖిలజగంబులు-అమరియుండెనోవోమనసా - వీగగురుచరణారవిందమకరందముగ్రోలవేవోమనసా - సారమాసుబ్రహ్మణ్యహృదయమునసాధనశాయవేవోమనసా ॥సదాశివనమః శివాయ॥

శంకరాభరణము-ఆదితాళం

కోటప్పకొండాకనుగొంటిమీా కన్నులారానింపా . సాటిదైనము లేదూనప్రమీాయల్లమండకోటీశ్వరునిబుధుఃలకొనియాడుచున్నట్టి ॥ కోటప్పా॥ కోటీపరిధలనేకాకోటాజనులుగొల్వా- కోటిప్రకాశమై కొమరొప్పుచున్నట్టి॥కో॥ యెదికూచూచినా యెదలేనివింతాలు . నాదీనిశివరా

త్రినాటిఅమరులుజేయు ॥కో॥ చెప్పాతరముగాదుగొప్పామేళముత్వనులు యెప్పుడుబ్రోగూచుయెన్నశక్యముగాని ॥కో॥ శరనన్నావారినికరుణించుననిబిరుదుధరించియున్నట్టి దైవాశిఖామణి ॥కో॥ సుజనభక్తవరుల సుబ్రమణ్యమూను. నిజముగారక్షించునిత్యానందమైనా॥కోటప్పా॥

హిందూస్తానికాపి-ఆదితాళము.

కోటీశ్వరామిముకోరిభజించెద - కోటీశ్వరామిముకోరిభజించెద- సాటివారెవ్వారనిసన్నుతిజేసెద ॥కో॥ శరణనివేడితినికనిరుణనుజూడూమని- వరములొసగినావాంఛలీడేర్చుమని ॥కో॥ కోటీప్రభాలుతమకొండనుయుండాగను- పాటిగాకైలాసముప్రత్యక్షమిదేనని ॥కో॥ యెక్కడజూచీనను- యేకసంభ్రాములను - పిక్కటిల్లూచుమిముప్రేమతోగొల్వాగనూ ॥కో॥ యుల్లమునందుననూ । చల్లనిదయూగల । గొల్లపేరంటాలునుగొలచెదలచెద ॥కో॥ భక్తుడుసుబ్రమణ్యాభావమూనందుననూరక్తిగబ్రోవుమనిరక్షణ కతాఽవని ॥కోటీ॥

నాదనామక్రియరాగము-ఆదితాళము.

సర్వముకల్పితబ్రహ్మమయంబని శద్గురుకృపనుసౌఖ్యమురా . దుర్విషయేంద్రియదుర్విత౯నులకు గర్వులకిదిమరిగానదురా ॥సర్వము॥ కామక్రోధములుగానిదిరాయిదితామసగుణులకుతగులదురా । నామరూపములునటననెరుంగనిపామరులకుయిది పట్టదురా ॥ సర్వముచిక్కుచీకటిలేనిదిరా తనముక్కుకుపైగానున్నదిరా । ముక్కుతోయీమాయనుకూడినిక్కుమోతులకుచిక్కదురా ॥సర్వము॥ దగ్గరతనలోనున్నదిరాయిదియెగ్గులుసిగ్గులులేనిదిరాముగ్గురులోనిమూలముదెలిసిన నిర్గుణబ్రహ్మమునిత్యముదురా ॥సర్వము॥ గారడివిద్యలుగలుగదురా వీరగురునికృపనున్నదిరా । సారమునుబ్రహ్మణ్యహృదయమునకు సద్గురుపాదప్రసాదమురా ॥సర్వము॥

ఆనందభైరవి-ఆదితాళము.

మాయలోపలబుట్టిమాయలోపలబెరిగి మాయదెలియవుగదేమనసా॥ మాయాజాలమునందు మమతలోబడినిన్ను మరచితినిగదవెర్రిమన

...వర్గము [illegible] శ్రీగిరిరాయపూరకే
[illegible] దెదవు పాట్టకారకే
[illegible]! పృష్ట [illegible] దెలియవు వెఱ్ఱి
మనసా॥ మాయ॥ [illegible] సగినా। అక్షరముమరు
వకేమనసా। దీక్ష [illegible] మహ్యామువ్యాదయను ము పంచాక్షరమువతి
యించుమనసా॥ మాయ॥

శంకరాభరణము—అటతాళము.

యేదిరాలింగా నీదయనాపై రాదాయవళాంగా॥ యేదిరా లింగానీవా
దిదేముడవాని పాదాముననిమ్మాత్రి పాలానాశాయూవు॥ యేది॥ పన్నాగాధర
రమాపావానానామాఅపన్యాడానయి యిటులాప్రార్థనజేసితి॥ యే
దీప॥ కొండయిల్లుయొండికొండానివాసామ దండిదైవమా నీఅండాజేరితివ
య్యా॥ యేదీ॥ శరణానిమీపాదస్మరణాజేయువాడ। కరుణింతువనిశరణాబి
రుదూగలిగినతండ్రి॥ యేది॥ దీనూలారక్షింపాదిక్కూనీవై యుండి। ఓంన
మశివాయంటిమానిపలుకావూ॥ యేదీ॥ అతిభక్తితో గర్గిపతిసుబ్ర
హ్మణ్యామతిని శ్రీగిరిలింగాస్తుతిజేయుచుంటిని॥ యేదీ॥

హిందూస్తానికాఫి—ఆదితాళము.

అంతావట్టిదిరాభగవంతునిచింతేగట్టిదిరా। అంతావట్టిదిరా॥ సంత
కూటాసంసారములోబడిఅంతరంగమానందముదెలియవు॥ అంతా। మూట
లేలపదరామాయనాటకమిదిగదరా। కోటిధనంబులు కొల్లబుచ్చనాకూ
టికేగదాకోరగ [illegible]॥ అంతా॥ మోసపోకవినరా దగ్గిరమోక్షము
కనుగొనరావాసిగభక్తివైరాగ్యమున శేషతిరివిధప్రసాదమునొంద॥ అం
తా॥ కూటమైనచోటానీలోసూటిగలుగుబాటా। యేటిజన్మమిదిమెంత

కెంచినా కాటికేగదా కానుసేయదుర|| అంతా|| తోమ్మిదికంతలురా దేహా మునమ్మిక లేనిదిరా తుమ్మిడీరగురుపాదంబులు నిజబ్రహ్మమును బ్రహ్మణ్యం తెలియగ||అంతా||

ఆనందభయిరవి—ఆటతాళము.

నాయనానందివాహనా నన్నుగన్నతండ్రి శ్రీశైలవాసనమశ్శివాయ|| నాయనానందివాహనా|| నాయనాయీలోకమున అన్యాయము గజన్మింపజేసీ-కాయమునెకాగృహంబును కల్పితముగా జేసితివిగా|| నాయనా||సారహీనమైనయీసంసారమనెసంకిళ్లువేసి| ఘోరభీకరులైనఅర్గరిదాటికావలినుంచితివిగా|| నాయనా|| యింద్రియాపంచముహాస్థములందునాఅరదండమేసి - ముందుగతులెరుగానివ్యసనాబంధమూనానుంచితివిగా||నాయనా|| ఆశపాశములనేటిఅడవికితోసి విషయావరగమందున మోసిమోయనికోర్కెశిరమునదోసమనేబరు వేసితిరిగా||నాయనా|| కన్నతండ్రిసర్వలోకకారణాధైవంబునీవే- విన్నపముసర్వాపరాధివి వున్నతప్పు క్షమింపుమంటిని||నా|| యీశ్వరామీపాదభక్తుని శాశ్వతముగాజేయుశ్రీగిరీశ్వరార్చిత సుబ్రిమణ్య కవీశ్వరుని రక్షింపుమంటిని||నాయనా||

ధన్యాసి—ఆటతాళము.

వట్టిదీమాయాశరీరముగుట్టూదెలసూకోండయా- బట్టబైలైనట్టి శాశ్వతబ్రహ్మమునుగనరేమయా వట్టిదైపోతుందిదేహాము మట్టిదైపోతుందయా||వట్టి||వున్నదేదోలేనిదేదోవ్వూహాజేసూకోండయా- కన్నతల్లితండ్రిగురునికరుణదెలియారేమయా||మ||మెన్నివిద్యలుమెన్నిపరీక్షమెన్నినేర్చిననేమయా - కొన్నిదినములెగాని నిక్కంబన్నపదవిగానయా||వ|| యల్లబాంధవులన్నదమ్ములుయందరుండిననేమయా - తర్లిపోయేనాడుమెవరూ తనకుసాయముగారయా||వ||యిల్లుమేడలుధనమునాదని- యేలభ్రిమజెందేదరయా- కల్లసంసారంబువెంబడి- కాసువీసమురాదయా||వ|| వేరులేనీచెట్టునానొకపేరులేనీపండయా | పేరులేనీపండుగన్నా | ప్రేమదీరీపోనయా|వ|సిద్ధుడయినా తుమ్మిడీరా| గురుని శిష్యూడానయా| శిద్ధముగా సుబ్రిమణ్యము జెప్పినావినరేమయా|వట్టిదీ||

మాయా దెలియవు న్యాయమా యీ దేహమూ ఛాయా ముగాదా సుమా॥ మాయమ్మా మాయయ్యా మాయన్నాదమ్ములూ మాయిల్లువాకిళ్ళూ మాయా నీబలుకూచూ॥ మా॥ వలలోనా బడ్డట్టి వనమృగా రీతినీ॥ బలుచిక్కూలో బడ్డా పక్షి విధమై మెలివి॥ మా॥ గాలామామిగ్రింగినా మీనామూవలెసీవూ॥ పాలుమాలినట్టి భ్రమలాగూడిలివయ్యో॥ మా॥ కలలోనా గన్నట్టి కలిమీ సంసారామూ॥ కల్లప్రపంచాము॥ కాసంతానెరుగావు॥ మా॥ ఇమ్మహితుమీ మ్మాడివీ నా గురుని మాదీవమీ॥ సుబ్రహ్మణ్యసమ్మూర్తి దెలుపాగా॥ మాయా దెలియవు॥

హిందూస్థాని తోడి-ఆదితాళము.

లింగనీకు నామీదా లేదూగదా దయా॥ మంగళప్రదాయా కరుణాంతరంగూడావయా॥ లిం॥ అఖిలాసురలూ క్షీరాబ్ధి దరచీనా వేళా॥ సకలభీతినొందా సరగున బ్రోవా లేదా ॥లిం॥ రావణకుంభకర్ణాది రాక్షసులాను ద్రుంచీ॥ పావనరాముడు పూజింపా పాపము బాపా లేదా॥ లిం॥ వెన్నాదు భక్తితోడ॥ వేయూ పిథంబులా కన్నా అర్పించీనంతా కాంక్షలీడే ర్చా లేదా ॥లిం॥ శరణానీ మీపాదస్మరణ జేయూచున్న ధరను సుబ్రహ్మణ్యామునీ వరములో సగుమన్నా ॥లింగనీకు॥

నాదనామక్రియ-ఆదితాళము.

గురుప్రసాదము గురుపక్షము నపా గురునిపాదము॥ ఒరయుమొనబడి నాల్గుయోనులలఖిలజన్మాబాధలన్నీ॥ వరుసతో సంసారమాయా॥ వారధినిదాటించునట్టి॥ గు॥ అంగలింగజ్ఞానదీక్షానందమును బొందించి అంతారంగమందు వెలింగెయిష్టాలింగమును సేవించునట్టి ॥గు॥ కోటిసూర్యప్రకాశమెమనానాటకూడుండేటిచోటూ॥ మాటికీ చిన్మయానందా మూటిమది నాటించునట్టి ॥గు॥ అక్షరద్వయమందు పరమహంస సద్గురుపాదపద్మము॥ సాక్షి సర్వాధారుడగుజగ ద్రక్షకుని జూపించునట్టి ॥గు॥ పరగురుచరణారవిందము॥ గిరిగిపత్రీ మబ్రహ్మణ్యము॥ కోరిమది భజియించు భక్తిసారమును యిరిగించునట్టి ॥గురు॥

నాదనామక్రియరాగము ఆదితాళము.

బండగుణముగల మొండిపామరుడు భక్తుఁడౌనా- దండిగసద్గురు పాదమునమ్మక థైవముగ నుపదునా॥ బం॥ పతివ్రత మెఱుగనివణతులుమరితనపతినిగొల్వగలరా। మతిహీనములేటిరేటి వెకవలుమనసునిలుపగలరా॥ బండ॥ అంధునిచేతికి అద్దముయిచ్చితె సుందరముగుపడునా చందనంబు మోసేటిగార్ధభముసుగంధము కనుగొనునా ॥బం॥ మకుటవతో స్త్రీజాలములో బడిమాయ దెలియగలరా। కుక్కలోక మరిచక్కగగట్టుచు। కుదురుపరచగలరా॥ బం॥ అంగమునార్గురుదొండలుబట్టక లింగముగనగలరా। ముంగలగతులముదంబున దెలియక ముక్తిబొందగలరా॥ బం॥ వీరగురుకృపవేనిను కదెలియక వేదాంతుండౌనా। సారముసుబ్రహ్మణ్యహృదయమునసాధనగురుకరుణా। బండగుణముగల మొండిపామరుడు ॥

హిందూస్థాని కాఫీ-ఆటతాళము.

మంగళామయ్యా యిష్టాలింగా। అంగాజావయికిఅమితాబడభంగా। మంగళామయ్యా॥ యిష్టా॥ చూపులోపాలచూపూమీరూపూ। పాపాహరకారాదాపూమీప్రాపూ। మం। యిాడాపింగాళా నాడీవిలాసాకూడా వాడీనాకూడాలివాసా। మం॥ అండాపిండా బ్రహ్మాండతత్వాసా। నిండీవెలిగేయఖండా స్వరూపా ॥మం॥ మధురామయినట్టి సునసూమీయందో చదరానివ్యాక సౌఖ్యమే చుచూ ॥మం॥ నిప్పరామూగానిజశివయోగా। సుబ్బరామస్వామునుచూఘూపేగా॥ మంగళామయ్యా॥

కం॥ బ్రాలాతప్పులుశబ్దము। సాలాంగాలేనిశబ్దసంగతివెలతుం।
గేలంబెట్టకతిట్టక। పోలంగాదిద్దరయ్యాబుధజనులారా।

శ్రీగురుచరణారవిందార్పణమస్తు.

షట్త్రింశతత్వకీర్తనలు-సంపూర్ణము.

శివకీర్తనలు

క. శ్రీగణనాథా యని నే, బాగుగ శ్రీగురుని గొలిచి భారతిఁ దలతున్
యోగాత్మురి శివతత్త్వము, మాకెఱుఁగఁగ దెలుపవయ్య మహితోగురువా.

కీర్తన. ముఖారిరాగం—ఏకతాళం.

పాహిమాంశివా పాహిమాంశివా పాహిమాం నమశ్శివాయ పాహి శివశివా । దయా జూడుమీ దైవమా శివా దయాసాగరా మీదయా యే దయా । పాహిమాం॥ నీమవ్రతక్రియానిష్ఠ లెరుగనూ నీనామమే సదా శివాయ నమ్మినాడనూ। పాహిమాం । కష్టకర్మమూ కడతేర్చి దోలుమా యిష్టకామ్యములు మాకిచ్చి బ్రోవుమా। పాహిమాం॥ పరాకేలరా పరమేశ్వరా పర్వతశ్రీశైలలింగ పార్వతీశ్వరా॥ పాహిమాం।

క. పలుకులకు నందరానిది, తలఁపను నిలుపంగ వశమె తనుతా గనకన్
నిలకడ నిర్మలజ్ఞానికి, వెలుపలలోపల వెలుంగు వెన్నెల శివాత్మా.

కీర్తన ఝంఝూటిరాగం—ఆదితాళం.

శివశివాశివా శ్రీగిరీశ్వరా సేవకుని నాచింత దీర్చరా ॥శివశివా శివా॥ నందీవాహనా నమ్మియుంటిరా యిందుశేఖరా యిష్టలింగమా॥ శివశివాశివా॥ యెన్నివిధముల యెంతో వేడినా పన్నగాధరా పలుకవేమిరా ॥శివశివాశివా॥ ఫాలలోచనా పాపనాశనా బాలునేలినాథ భక్తపోషణా భావజాంతక భక్తపోషకా కావ బ్రోవ నీకన్నా లేరురా। శివ శివా॥ సుందరంబుగా సుబ్రహ్మణ్యమూనము నీదయానంద మివ్వరా। శివశివా॥

క. జననము మరణము లేనిది, ఘనగురుకరుణారసమున గనుఁగొన మీఁదన్
మనమునఁ యింద్రియజాలము, గనుచూపును వశముజేయుగ నరాశివాత్మా

అరహరాహరా ఆదిదైవమా। మదిమదీ సదా మది భజింతురా। హరహ । మొరాలించరా మొక్కుచుంటిరా ధరాపైనగీ దైవామేది । హరహరాహరా। ఫాలలోచనా పాపనాశనా। బాలునేలినా భక్తపోషణా। హరహరాహరా॥ శూలధారణా శుద్ధవిగ్రహా। మూలకారణా మూర్తినీవెరా। హరహరాహరా॥ మమ్మేలుశ్రీవరా మార్కండేశ్వరా అమ్మా అయ్యా నన్నాదరించరా। హరహరాహరా॥

క. ఇష్టము షాణ్మము భావము, నిష్టను తనలోననిలిపి నిశ్చల బ్రహ్మం
కష్టము కర్మము లన్నియు, నష్టంబయిపోవుగదర నమ్మమ శిష్యా.

కీర్తన, బేహాగ్ రాగం—ఆదితాళం.

శివశివ బోధివరా శ్రీగిరీశ్వరా భువనిబోసీసరి అధిశాలెవ్వారురా శివశివబోవర మనవిని మార్కండేయమునులను బ్రోచిన ఘనుడవనుచు మానినను గొని యాడితి శివశివబ్రోవర॥ దీనులారక్షించే మహాదేవుడావానీ నిన్నే మా నసాముసా బతిమాలితి భక్తినోనూ శివశివబ్రోవర॥ సుకవిగొకిపర్తి సు బ్రహ్మణ్యము యిక నీదయాకోర్కె లీడేర్చ్వావేగ శివశివ బోధివర।

క. అన్నది విన్నది కన్నది, నున్నదియెూ లేదా యనుచు నుర్వీస్థితిలో
మెన్నివిథంబులు దెలిపిన, చిన్నది గతియేమెరుంగు సిద్ధము శిష్యా.

కీర్తన ఝుంఝూటి రాగం—ఆదితాళం.

నిన్నే నమ్మియుంటిరా సదాశివ నిన్నే నమ్మియుంటిరా। నిన్నే న మ్మియుంటి పన్నగభూషణ విన్నపమాలింపు కన్నతండ్రి వాని ॥నిన్నే॥ యీక్షితియందు ప్రత్యక్షమై వరమూలు సాక్షాత్కరించి క టాక్షించరావేగ॥ నిన్నేనమ్మి॥ మందరశిఖరై లమల్లేశ్వరా లింగ యిందు దర సుబ్రహ్మణ్యమందూని దయజూడు॥నిన్నే నమ్మి॥

క. గురువనగ గుణరహితుడు, మరిషుల్లేకను లోకమందునుదమత్సరుడా
తరువును తెనేమెరుగును గురుకును జూపెటివాడు గురుడో శిష్యా.

కీర్తన. ఝుంఝూటి రాగం—ఆదితాళం

యెంత వేడుకుందూను శివా। అంతరాత్మ నీవే ఆదిదైవమానీ ॥యెంత॥ సంతతామునే నీస్మరణజేయుచుంటి। అంతరంగము నీకింత నిర్ద యయేలా॥యెంత॥ బావజాంతకా నీ పాదపంకేరుహా శేవకూడనా నీశర ణుజేయుచుంటి ॥యెంత॥ దయను జూడుమాని దైవరాయయని భయ ముదీర్చుమాని భక్తరక్షణానీ॥ యెంత। శుభగిరీశా సుజనపోషణాయా ని సుబ్రమణ్యమూనుజూచిబోవుమాని॥ యెంత వేడుకుందునుశివశివా॥

క. గురుశిష్యాపులు చేయని, నరుడా పామరుడుగాని నమ్మముధరలో
కరగని చిల్లపురీతిగ, దొరుకను తెలియంగ లేదు నోమిర శిష్యా.

కీర్తన. నాదనామక్రియరాగం—రూపకతాళం.

శివశివయనేటి మంత్రసిద్ధి యెట్లుగల్గురా। యేవిధమున శివుని భక్తసేవ మాకుదొరకురా। భువనములకు సర్వకర్త భుజగభూషణుండురా। అవనియందు అధికులైన ఆదిమునులెరుంగురా ॥శి॥ కళ్యాణపట్టణమున కారణాచార్యులైన అల్లమా ప్రభునిగన్న వారుడు బసవడెరుగురా ॥శి॥ క్రూరదానవులనుద్రుంచి కోటిశివునిపూజజేసి సారమైనలింగనిష్టదారి రాముడెరుగురా ॥శి॥ గట్టిగానుమనసువేగ కట్టివేసి యింద్రియములు। పట్టివ్రతము జరిపినట్టి ప్రమదులే యెరుంగురా ॥శి॥ అంగలింగజ్ఞానదీక్ష అయిదు అక్షరముల మహిమ జంగమయ్యతుమ్మిడీశలింగగురుడెరుంగురా ॥శి॥

క. అంగములోపల నుండే, లింగము తెలియంగ ముక్తిలేశంబైన
దొంగలకు దొరకనేరడు, ముంగలగతిదెలియవలయుముఖ్యముశివా

కీర్తన. ఆనందభైరవి—ఆదితాళం.

బసవలింగేశ్వరుని భక్తిభజనా చేయండి। పశుపతివరములొసంగేటి ప్రభువునిగనుగొండి। తనువులుఅస్థిరము నిజము తెరచిచూడండి। జననమరణములులేని ప్రభువుని గనుగొండి ॥బస॥ పాలలోచనుని మీరు ప్రార్థనచేయండి। బాలునిమార్కండునిబ్రోచిన। భర్గునివేడండి ॥బస॥ నందివాహనునిహృదయ। మందునిలుపండి। సమయివ్వక యుల్లపువ్వాదు స్మరణచేయండి ॥బస॥ కామక్రోధలోభములు కడకుదిమ్మండి। తామసూలతోటి పొత్తు తగలనివకండి ॥బస॥ మదనవైరి పాదములు మరువకండండి। సదమాలచార గురులింగార్చనము సాధనచేయండి ॥బస॥ శరణములకుశిరమువంచి। శరణుచేయండి ధరసుజ్ఞానము మోక్షము వారిదయను గలదండి ॥బస॥ రాజమహేంద్రమున వెలసినరాజిల్లుచుండి రాజశేఖరుభక్తుల రక్షించుటయిటుకండి ॥బస॥ యిష్టలింగమూర్తి సమముకాదేదిగాదండి శ్రేష్టముసుబ్రమణ్యముజెప్పిన నిష్టనుండండి ॥బస॥

క. అయిదక్షరములు గదుపుచు, అయిదింటిని పదిలపరచి ఆనందముతో
కయిదువదలించుకొనివిను, కైదారింటిచేయు ముక్తిగలదుర శివా.

కీర్తన, శంకరాభరణం—ఆదితాళం.

శ్రీకర కైలాసము శ్రీశైలము శిఖరదర్శనముజేసితినీ। పాపకటబహువిధ జన్మదుఃఖములు। పాపములను యెడబాసితిని॥శ్రీక॥ విశ్వాధికరుద్రోయని శృతులను। విశదపరచగానామదిని। శాశ్వతవైభవ మోక్షమొసగుశ్రీశైలలింగమని దెలిసితినిముందుగశివసుతు। సాక్షిగణపతికి వందనంబుగావించినీ। నందిభృంగిచండీశ్వర ప్రముఖులు నమోనమో। స్తుతిజేసితిని ॥శ్రీక॥ ప్రమదగణంబుల పాదపద్మములు। ప్రణుతిజేసి నుతియించితిని అమితానందము శ్రీగిరీశ్వరుని ఆహాకన్నులజూచితిని ॥శ్రీక॥ ఒప్పుగాను పాతాళగంగలో। తెప్పునతీర్థములాడితిని। అప్పుడె హారినేత్రాబ్జపూజితున కభిషేకంబులు జేసితిని ॥శ్రీక॥ భూరిదయాకర భూతనాధునకు భూతిగంధమర్పించితిని-దారిబిల్వదళ ధూపదీపములు। ధవళాక్షంతలు ధరించితిని ॥శ్రీక॥ రంగుగమది నుప్పొంగుచునూ। బంగారుపూలపూజించితిని। జంగము శ్రీగురు లింగమూర్తికిని। జయమంగళమని పాడితిని॥శ్రీక॥ నారికేళ ఖర్జూరఫలములును। నయివేద్యంబులు యిచ్చితిని। సారెకు సరిగమపదనిస। యనిసంగీతనృత్యములు సల్పితిని ॥శ్రీక॥ శంభోహరహర। యని ఖర్జూరపు తాంబూలంబు లొసంగితిని। సాంభమురారికిని సర్వకర్తకును సాష్టాంగంబులు చేసితిని ॥శ్రీక॥ సర్వలోకమాతకు భ్రమరాంబకు। సర్వాణికి మొక్కితిని సర్వేశ్వరుడగు మల్లికార్జునుని సన్నుతిజేసి భజించితిని ॥శ్రీక॥ ముందుగ తాతముత్తాతలరములకు ముక్తియివ్వమని వేడితిని కనిపెంచిన తలిదండ్రికి శాశ్వతకైవల్యము కరుణింపుమని ॥శ్రీక॥ నగకంకణధర నమశివాయని నానావిధముల గొలచితిని। బాగుగ భక్తిజ్ఞానమార్గమున। ఆగమార్థ మార్పించితిని ॥శ్రీక॥ సువర్ణమందిర శుద్ధవిగ్రహుని శుభ్రమణ్యానువ బ్రోవుమని। అవనిలోభక్తుల కాధారుండని।అడిగితి కోర్కెలీడేర్చుమని ॥శ్రీక॥

లింగాలాలీ ధవళాంగలాలీ భృంగీవృషభ శ్మాశానరాయా ఫాలనేత్రా లాలీ। శూలింతా పాలింతా మననుందానాంగికి యీలీలాబుట్టూటా మొంతో బుణ్యామాయెనూ॥లింగా॥జోలాబాడీ జోకొట్టితే కేళవేళవూ

లింగా నీకూ ప్రొక్కేదానంటే నిదురాబోయేవ్రా ॥లింగా॥ యెత్తుమరగీ నావ్రా నిన్నూ యేమిసేతూరా లింగా పొత్తూలాలో పవ్వాళించూ ఫుణ్యా మాయానూ ॥లింగా॥ నందీనక్కే ప్రమదూలాతో అందమల రాగా పొందూగాదేవాతూలంతా పువ్వులుగొయ్యాగా ॥లింగా॥ కోడ వఖూరీవావ్రూడావై కోర్కెమీరాగా యడబాయాకా శిరులొనగూమీ మొలమీతో వేగా ॥లింగా॥ భళ్యానారాయూనీ వ్రితమూచెల్లిస్తీ వారా యిల్లాలీకిబిడ్డాడవై యిమిడీనావ్రూరా ॥లింగా॥ బాగూగా కైలాసామూ నా భక్తూలాతోనూ వేవేగా మేవేంచేస్తిరా నెలమీాదయతోనూ ॥లిం॥ మహీనీకాలాలింటీ సుభ్రమ్మాణ్యామునేలీనా। సాహసామయినట్టీ గిరిజా సారంగానయనా ॥లింగా॥

మంగళహారతి—సురటకేదారగౌళరాగం.

జయమంగళం నిత్యశుభమంగళం సద్గురుమూర్తికి జయమంగళం నిత్యశుభమంగళం। జయమంగాళము వీరాశైజంగామాగురులింగా జయభక్తాహృదయాబ్జాభృంగా జయసర్వాపానాంగా ॥జయ॥ అష్టావరణాశిష్యూలాకూ అఖిలాము భోదించి సద్గతి యిష్టలింగామూర్తి యందూనిష్టనిలిపినా గురునాకూ ॥జయ॥ పంచభూతాశరీరా పంచ విషయేంములు పంచలింగార్పణమూ గావించినా సద్గురునాకూ ॥జయ॥ షడ్చక్రామూలయుఃదూషల్లింగాసందానా పరవశమశస్తలాసుజ్ఞానియైనా సర్వజ్ఞమూర్తికివుడు ॥జయ॥ శ్రీకరాగోకర్ణసిద్ధ వీరయ్యగురునకు శ్రీకంటశ్రీశైలీశునకూ శివలింగామూర్తికివుడు॥జయ॥ గర్కపత్రివంసామూనా గలిగినా సుబ్రమణ్యామును కరుణించి యిరువై యొక్కదీక్షా క్రమమిద్చి రక్షించినగురునకు ॥జయమంగళం॥

సంపూర్ణము.



[illegible] వచనం	1—0
[illegible]	[illegible]
[illegible]	[illegible]
[illegible]	[illegible]
[illegible]	[illegible]
([illegible]	
[illegible]	0—[illegible]
[illegible] వచనం	1—0
[illegible]	1—0
[illegible] పద్యం	0—8
[illegible] ,,	0—[illegible]
[illegible] వచనం	[illegible]—0
[illegible] ,,	[illegible]
[illegible]	1—[illegible]
[illegible]	
([illegible])	1—[illegible]

[illegible]	[illegible]
[illegible]	[illegible]
[illegible]	[illegible]
[illegible]	0—[illegible]
[illegible]	0—[illegible]
[illegible]	0—[illegible]
[illegible]	0—[illegible]
[illegible]	0—1
[illegible]	0—[illegible]
[illegible]	0—[illegible]
[illegible]	0—[illegible]
[illegible]	0—[illegible]
[illegible]	1—[illegible]

[illegible]